శ్రీమతే రామానుజాయ నమః.

శ్రీ భాగవతము.

ప్రథమ - ద్వితీయ స్కంధములు

మొదటి సంపుటము.

సంస్కృత శ్రీభాగవతానుసారము.




శతావధాని సంపన్ముడుంబ సింగరా

ప్రణీతము.



ప్రథమ ముద్రణము : 1,000 ప్రతులు.



1930.


వెల రు. 2-0-0.

బెజవాడ:
ఆంధ్రగ్రంథాలయ ముద్రాక్షరశాలయందు
క. కోదండరామయ్యగారిచే ముద్రింపఁబడియె.
1930.

విషయసూచిక.

ప్రథమస్కంధము—ప్రథమాశ్వాసము.

ప్రథమస్కంధము—ద్వితీయాశ్వాసము.



ప్రథమస్కంధము—తృతీయాశ్వాసము.

ఇ

ద్వితీయస్కంధము—ప్రథమాశ్వాసము.

ద్వితీయస్కంధము—ద్వితీయాశ్వాసము.

విజ్ఞాపనము.

శ్రీ వేదవ్యాసాది మహర్షులచే లోకానుగ్రహకాంక్షం జేసి చతుర్విధపురుషార్థప్రదంబులుగా గీర్వాణభాషయందు రచింపఁబడిన మహాగ్రంథములలో భారత భాగవత రామాయణంబులు బరమప్రమాణంబులై నన్నయాద్యాంధ్రకవిశిఖామణులచే నాంధ్రీకృతంబు లయ్యును, యథామూలంబుగా లేమిం జేసి యందు భారత రామాయణంబులు వెండియు నాధునిక కవిపుంగవులచే నాంధ్రీకరింపఁ బడుటయు, భాగవతంబును బరమభక్తాగ్రేసరుం డగు బమ్మెర పోతనామాత్య కవిశేఖరుం డాంధ్రీకరించుటయు గ్రంథపాతంబులను నారయాదులు పూరించుటయుఁ బూరింపబడిన భాగంబులు మూలాతిరిక్తంబులును దర్శనవిరుద్ధంబులును నై సంగ్రహింపంబడి యుండుటయు, సర్వజనవిదితంబైన విషయంబ.

భాస్కరకృత రామాయణంబునకన్నను నన్నయాదివిరచితభారతంబునకన్నను బోతనామాత్యప్రణీతభాగవతం బాంధ్రదేశంబునం దాబాలగోపాలముగ మహావ్యాప్తిం గాంచియు మోక్షైకఫలసాధనం బగు నాగ్రంథరాజంబున వ్యత్యయ వినిమయాదులచేతను బూరణంబులచేతను నందందు యాథార్థ్యంబు మఱుగువడి పూర్వోత్తరసందర్భంబు దుర్గ్రాహ్యం బగుటం దిలకించియు, శ్రీ భాగవతంబునం గల యాదరాతిశయంబునం జేసియు, భాగవతాజ్ఞం బురస్కరించుకొనియు మఱలఁ దెలిఁగింప సంకల్పించి శ్రీ వీరరాఘవీయవ్యాఖ్యానానుసారంబుగా నిప్పటి కీరెండు స్కంధముల నాంధ్రీకరించి యాంధ్రమహాజనుల సన్నిధానంబున సమర్పించుకొనం గల్గితిని.

శ్రీ పోతనామాత్యుల సహజమనోహరకవితామృతప్రవాహంబునందు నాకుం గల గౌరవాదరంబు లనన్యాదృశంబు లనియు, దానం జేసియ యీపునారచనంబున కుపక్రమించితి ననియు నాస్వభావం బెఱింగినవారును నిందలిక్కృతిప్రశంసం దిలకించినవారును గ్రహింపకపో రనియు భగవద్భక్తులును రసగ్రహణపారీణులును బక్షపాతవిరహితులును నగు విద్వత్కవీంద్రులు దీని నాదరించి దోషంబులను క్షమింతురుగాక యనియుఁ బ్రార్థించుచున్నాఁడను.

ఈ మొదటి సంపుటమును వ్రాయఁ బ్రారంభించినది మొదలుకొని ముద్రణము ముగియువఱకును నాకుఁ బెక్కుగతుల నాధివ్యాధులు సంభవించినను వాని నన్నింటిం బోఁద్రోలి కృతకృత్యుం గావించిన శ్రీ ధనాచల రామచంద్రునకుఁ గృతజ్ఞతాభివందనంబులను సమర్పించుచు నింతతో విరమించుచున్నాఁడను.

ఇట్లు,

శ్రీ భాగవతచరణపరమాణువు,

గ్రంథకర్త.

శ్రీమతే రామానుజాయ నమః.

శ్రీ ధనాచల రామచంద్రపరబ్రహ్మణే నమః.

శ్రీ భా గ వ త ము.

—* శ్రీ భా గ వ త ధ్యా న ము *—

సీ॥ క్రమ మొప్పఁ జక్కఁగా ♦ గ్రహియింపఁదగు నెన్ని, యన్ని యంశంబులు ♦ నమరునట్లు
శ్రద్ధతో వినునట్టి ♦ జనుల కెఱుంగఁగాఁ దగిన వేవియు నింక ♦ మిగులనట్లు
అరయ నాధ్యాత్మికా ♦ ద్యఖిలతాపములఁ బోఁ, గార్చి యానందముఁ ♦ గూర్చునట్లు
పావనస్వాంతులు ♦ భాగవతోత్తముల్, ప్రేమఁ గన్గొని యాద ♦ రించునట్లు
గీ॥ అఖిల హేయప్రతిభటంబు ♦ లగుచు నెపుడుఁ। బరమమంగళమయములౌ ♦ పరమపురుషు
గుణగణంబులఁ బొగడుచుఁ ♦ గూర్పబడిన। భాగవతసత్పురాణంబుఁ ♦ బ్రస్తుతింతు.

—* శ్రీభాగవతకృతిపతి శ్రీరామధ్యానము *—

శా॥ శ్రీమంతుల్ ప్రియభాషణుల్ పరిణత ♦ ప్రేమావతారుల్ త్రిలో
కీమాతాపిత లస్మదన్వయనిధుల్ ♦ క్లేశాపహుల్ సాత్త్విక
శ్రీమాంగల్యమనోజ్ఞముగ్ధమధుర ♦ స్మేరాననుల్ జానకీ
రాముల్ చల్లనిదంపతుల్ మముఁ గృపన్ ♦ రక్షింతు రశ్రాంతమున్.

—* శ్రీభాగవతప్రతిపాద్య శ్రీకృష్ణధ్యానము *—

చ॥ పరమపవిత్ర! దుష్టనర ♦ పాలకులాటవివీతిహోత్ర! భా
స్వరతరశౌర్య! గోద్విజసు ♦ పర్వమహార్తిహరావతార! సు
స్థిరకరుణాంబుధీ! యఖిల ♦ దేశిక! యోగిజనైకవల్లభా!
నరసఖ! కృష్ణ కృష్ణ! యదు ♦ నాయక! నీ కివె మ్రొక్కు లచ్యుతా!

—* శ్రీభాగవతాచార్యపరంపరాధ్యానము *—

మ॥ పరికించెం బరిదృశ్యమాన సకల ♦ బ్రహ్మాండభాండంబు శ్రీ
హరిరూపంబుగ గండడంచె నరిష ♦ ట్కాహంకృతిన్ మించె వే
దరహస్యజ్ఞుని బాదరాయణు సమ ♦ త్వజ్ఞానసంపత్తి న
ప్పరమజ్ఞానతపోమయాత్మకు శుకున్ ♦ భావించి సేవించెదన్.

ఉ॥ మానితసౌమ్యమూర్తు లగు ♦ మానివరేణ్యు లతృప్తచిత్తులై
యానుచునుందు రెవ్వనిము ♦ ఖాబ్జమరందము జ్ఞానరూపమున్
ధ్యాన మొనర్తు నచ్యుతుని ♦ యంశమునన్ జనియించి సర్వవి
జ్ఞానముఁ గన్న యప్పరమ ♦ సత్త్వపరాయణు బాదరాయణున్.

[illegible] హరి కారుణ్యమునన్ నిరంతరముఁ దా ♦ సవ్యాపేతోద్యద్గతిన్
హరినామంబుల నుచ్చరించుచు నఖండబ్రహ్మచర్యవ్రతం
బుదార స్వరవేద్యుచుం క్షణములో ♦ సంతర్బహిర్భాగ[illegible]
చరణంబుం బొనరించునారదున కశ్రాంతంబుఁ గే లోడ్చెదన్.

[illegible] హరి నా[illegible] మలంబు [illegible] చక్ర [illegible]
[illegible] యవ్విభు దయావాల్లభ్యలాభంబునం
[illegible] మునం ♦ బ్రావీణ్యముం గన్న య
[illegible] ద్భుతమహీయఃప్రాభవుం గొల్చెదన్.

[illegible] సర్వకావ్యములు స ♦ ర్వామ్నాయముల్ సర్వశా
[illegible] సర్వపురాణముల్ మొదలుగా ♦ సారస్వతంబెల్ల రూ
[illegible] గ నచ్యుతుం బొగడుచున్ ♦ భాసించు [illegible] మ
[illegible] భాగవతార్థము దెలియు భాగ్యమ్మం [illegible]

[illegible] భాగవత[illegible]ములందు నొక్కఁడగుచున్ ♦ బ్ర[illegible]
[illegible] దద్గుణంబుల స్పృశింపం బోక తేజంబునం
[illegible] యోగీశ్వరదర్శనీయుఁ డగుచున్ ♦ నానావిధానూనభ
[illegible] ననిరుద్ధు విశ్వమయు నశ్రాంతంబు [illegible]
[illegible]
[illegible] గన్నము [illegible] కల్పపర్యంతముం
[illegible] భద్రాత్ముల
[illegible] ♦ దత్తాత్రిని మ్రొక్కెదన్.



శ్రీమతే రామానుజాయ నమః

శ్రీ ధనాచల రామచంద్రపరబ్రహ్మణే నమః.

శ్రీ భాగవతము.

ప్రథమ స్కంధము - ప్రథమాశ్వాసము

ఇష్టదేవతా ప్రార్థనము.



ధనశైలశృంగమునఁ ♦ జెన్నలరారి దయారసామృతాం
భోధి యనన్ నిజాశ్రితస♦మూహసమీహితసర్వకామనా
సాధకుఁడై నిరంతరముఁ ♦ జల్లనిచూపుల నేలుజానకీ
నాథు ననాథనాథుఁ గృతి♦నాథు భజించెద మోక్షసిద్ధికిన్.

॥ సకలచరాచర♦సంధాత్రి ధాత్రికిఁ, బొడము నయోనిసం♦భూతురాలు
కర్మచేతనె సిద్ధిఁ ♦ గాంచిన జనకుఁడు, "గోముమీఱఁగఁ బెంచు♦కొన్నబిడ్డ
కూఁకటివ్రేళ్ళతోఁ♦గూడ రావణవంశ,వృక్షముం గూల్చిన♦వీరపత్ని
గనగన మండెడు♦ననలంబునకుఁ జల్లఁ,దనము నేర్పినసతీ♦జనమతల్లి

గీ॥ జనకు మించినకొడుకులఁ♦గనినయమ్మ।శపథముదీర్ప నెల్లర♦సముఖమందుఁ
దల్లియొడిలోన దాగిన ♦ ధన్యచరిత।సీత దయచేత మమ్ము ర♦క్షించుఁగాత.

చ॥ స్థిరతరమైన ప్రేమమున ♦ శ్రీరఘురామునిపాదసేవయం
దొరులకుఁ బాలొసంగుటకు ♦ నొల్లక యెక్కుడ యొట్టిలోపముం
బొరయక యుండుచందమునఁ ♦ బూని యొనర్చి కృతార్థుఁడైన భా
స్వరతరభద్రలక్షణు వి♦చక్షణు లక్ష్మణు నాశ్రయించెదన్.

చ॥ తృణముగఁ జేతఁ జిక్కిన మ♦హీతలరాజ్యము నుజ్జగించి స
ద్గుణమణిరామచంద్రపద♦తోయరుహంబులకున్ సమస్తమ
ర్పణ మొనరించి నిర్మమతఁ ♦ బ్రస్తుతి కెక్కిన శ్లాఘనీయల
క్షణకరుణాయశోవిభవ♦సంభరితున్ భరతున్ భజించెదన్.

సీ॥ భగవదనుసేవనముకన్న ♦ భాగవతపా।దాబ్జపరిచర్య మేలుగా♦నాత్మఁదలఁచి
యర్థి భరతు భజించి కృ♦తార్థుఁడైన।నిత్యశత్రుఘ్ను శత్రుఘ్ను ♦ నే దలంచు

ఉ॥ శ్రీరఘురామకీర్తనము ♦ జెల్లుచు నుండెడు నెల్లతావులన్
జేరి శిరంబు నమ్రముగఁ ♦ జేతులు రెండును జేర్చి బాష్పముల్
భూరితరప్రహర్షమునఁ ♦ బొంగి కనుంగవ నిండఁ జొక్కు న
మ్మారుతపుత్త్రు దివ్యదస♦మానపవిత్రచరిత్రుఁ గొల్చెదన్.

వ॥ అని సీతాలక్ష్మణ భరత శత్రుఘ్న హనుమత్సమేతంబుగ సమస్తభక్తజన నయన చకోరచంద్రుం డగు శ్రీధనాచల రామచంద్రుని పాదారవిందంబుల కమందానందంబున వందనంబు లాచరించి.

మ॥ కరుణన్ భారతవర్షమందుఁ బ్రజకుం ♦ గల్యాణముం గోరి ని
ర్భరమై ధర్మము జ్ఞానమున్ శమము నొ♦ప్పం గల్పపర్యంతముం
బరమాశ్చర్యకరంబుగాఁ దపమునన్ ♦ భాసిల్లు భద్రాత్ములన్
నరనారాయణులన్ మునిప్రవరులన్ ♦ దత్త్వార్థి మ్రొక్కెదన్.

మ॥ భగవద్వ్యూహములందు నొక్కఁడగుచున్ ♦ బ్రహ్మాండభాండస్వరూ
పగుఁడై యొప్పియుఁ దద్గుణంబుల స్పృశిం♦పం బోక తేజంబునం
దగి యోగీశ్వరదర్శనీయుఁడగుచున్ ♦ నానావిధానూనభ
ద్రగుణుం డౌ ననిరుద్ధు విశ్వమయు న♦శ్రాంతంబుఁ జింతించెదన్.

మ॥ హరినాభీకమలంబునం బొడమి ది♦వ్యాంచత్తపఃప్రౌఢిమం
బరితో[illegible]ంచి [illegible] ♦ వాల్లభ్యలాభంబునం
బరిపూర్ణంబుగ విశ్వకల్పనమునం ♦ బ్రావీణ్యముం గన్న య
య్యరవిందోద్భవు నద్భుతాద్భుతమహీ♦యఃప్రాభవుం గొల్చెదన్.

శా॥ [illegible] సర్వకావ్యములు స♦ర్వామ్నాయముల్ సర్వశా
స్త్రమ్ముల్ సర్వపురాణముల్ మొదలుగా ♦ సారస్వతంబెల్ల రూ
పమ్మై యొప్పఁగ నచ్యుతుం బొగడుచున్ ♦ భాసింతు వ్యాసింతు [illegible]
[illegible]మ్మున్ భాగవతార్థముం దెలియు భా♦గ్య[illegible]ం బ్రసాదింపుమా.

[illegible] హరికారుణ్యమున న్నిరంతరముఁ దా ♦ నవ్యాహతోద్యద్గతిన్
హరినామంబుల నుచ్చరించుచు నఖం♦డబ్రహ్మచర్యవ్రతం
బరుదార న్నెరవేర్చుచున్ క్షణములో ♦ నంతర్బహిర్భాగసం
చరణంబుం బొనరించు నారదున♦శ్రాంతంబుఁ గేల్మోడ్చెదన్.

ఉ॥ మానితసౌమ్యమూర్తు లగు♦మౌనివరేణ్యు లతృప్తచిత్తులై
[illegible]మునందు నెవ్వనికి ♦ ఖాబ్జమరందము జ్ఞానరూపమున్
[illegible] నచ్యుతుని ♦ యంశమునన్ జనియించి సర్వవి
[illegible] గన్న యప్పరమ♦సత్త్వపరాయణు బాదరాయణున్.

శ్రీ భాగవతము - ప్రథమస్కంధము.

1. పరికించెన్ బరిదృశ్యమాన సకల♦బ్రహ్మాండభాండంబు శ్రీ
హరిరూపంబుగ, గండడంచె నరిష♦డ్వర్గాహంకృతిన్, మించె వే
దరహస్యజ్ఞుని బాదరాయణు సమ♦త్వజ్ఞానసంపత్తి, న
ప్పరమజ్ఞానతపోమయాత్మకు శుకున్ ♦ భావించి సేవించెదన్.

2. అని యివ్విధంబున సత్సంప్రదాయక్రమంబున శ్రీ భాగవతాచార్యపరంపరం
బ్రస్తుతించి.

సీ॥ "రామరామ"యనుచు♦రమియింతు రామతో।రామునందు,నొక్క♦ రామనామ
మది సహస్రనామ♦ సదృశం బటంచుఁ బా।ర్వతి కెఱుంగఁ జేయు♦భవుని దలఁతు.

చ॥ అలఘుదయాతిరేకమున ♦ నాత్మవిభుం డుపదేశ మీయ మం
గళకరరామనామమును♦ గైకొని భక్తి జపించి సర్వమం
గళయయి యాశ్రయించిన య♦కల్మషచిత్తుల కట్ల సర్వమం
గళము లొసంగు నయ్యచల♦కన్యక మా కిడు మంగళంబులన్.

ఉ॥ అమ్మురవైరికిన్ గృహము ♦ నాసనముం శయనమ్ము నాతప
త్రమ్మును నంశుకమ్ము నుప♦ధానముఁ దొట్టి విశిష్ట శేషభా
వమ్మును దెల్పు సర్వవిధ♦వస్తువులై [illegible] శేషనామధే
యమ్మునఁ గీర్తిఁ గాంచిన య♦నంతు నరాతికృతాంతు నెంచెదన్.

మ॥ హరికిన్ వాహనమై ప్రపన్నజనర♦క్షార్థంబు విచ్చేయు న
య్యరవిందాక్షు మనోజవంబునకుఁ దు♦ల్యంబై జవం బొప్పఁగా
స్థిరశౌర్యంబునఁ గ్రూరదైత్యవితతిం ♦ జెండాడు పక్షీంద్రు న
క్షరతేజోబలసాంద్రు సర్వగుణని♦స్తంద్రుం బ్రశంసించెదన్.

మ॥ ఇభవక్త్రాదు లసంఖ్యసభ్యులు సతం ♦ బెవ్వాని యాజ్ఞప్తి వి
ఘ్నభయంబుం దొలఁగించి లోకములకుం ♦ గావింత్రు కల్యాణముం
బ్రభు నా సూత్రవతీవిభున్ విబుధసం♦భావ్యప్రభావప్రభున్
శుభసంధానమతిం జమూపతి దయా♦స్తోకోన్నతిం గొల్చెదన్.

గీ॥ ఆర్తు లగుభక్తజనులభ♦యంబుఁ దీర్ప। నింతయు విలంబ మోర్వని♦ యిందిరేశు
హస్తములఁ గ్రాలుచుండు పం♦చాయుధంబు।లస్మదార్తిహరంబులై♦యమరుగాక!

క॥ ప్రశమంబుఁ గొనక ప్రకృతికి।వశులై చెడునరులఁ బ్రోవ ♦ భగవన్మహిమన్
విశదముగఁ దెల్పిన పరాం।కుశ పరకాలాది దేశి♦కులఁ బ్రణుతింతున్.

మ. హితసత్యార్థవివేచనప్రవణులై ♦ యింపొందు భాష్యత్రయా
మృతముం గ్రోలఁగఁ జేసి యోపరమయో♦గీంద్రుండు జీర్ణశ్రుతి

స్మృతిసూత్రంబులయాంతరజ్వరము ని♦శ్శేషంబుఁ గావించె మ
త్కృతి యాలక్ష్మణదేశికో త్తమునియం♦గీకారముం గాంచుతన్.

చ॥ [illegible]గణితప్రమాణనఖ♦భగ్నము లై ప్రతివాదిమ త్తకుం
[illegible]రములవాదకుంభములు ♦ జయ్యన వ్రయ్యలుగాఁగ సర్వది
[illegible]చరితంబుగా నిగమ♦గర్జితముం బొనరించునప్పరా
[illegible]రమ్యగరాజు మాకుఁ బద♦సౌష్ఠవముం గరుణించుఁగావుతన్.

క॥ [illegible]రమణకథా♦పారము వివరింప వ్యాస♦భట్టారకుఁ [illegible]
[illegible] [illegible] [illegible]పాకు♦పారున్ వినుతింతు వ్యాస♦భట్టారకునిన్.

క॥ మాతాపితృహీనుని ననుఁ జేతము రంజిల్లఁ జెంతఁ♦ జేరిచి [illegible]
[illegible] నొనర్చినయస్మ ♦ న్మాతామహుఁ గృష్ణగురుని ♦ మతి మతిఁ దలఁతున్.

సీ॥ రామకథాసుధా♦[illegible]నయశోల్ [illegible]చరిత్రు వ♦ల్మీకపుత్త్రు
[illegible] [illegible] ♦ [illegible]సాతిసమర్థు, భవ్యప్రభావవి♦భాసు వ్యాసు
[illegible]వక్త్రనాటకఘటీచమత్క్రియా, కలనాఽసమవిలాసుఁ ♦ గాళిదాసు
రామచరిత్ర [illegible]కథావిధావవి, ఖ్యాతభారవి భవ♦భూతిసుకవిఁ

గీ॥ [illegible]పిండ్రిసమాత్ట్టు ♦ బాణభట్టు నమృతనిష్యందిసరసశ♦బ్దాఘు మాఘు
[illegible]కర్ణ♦పూరుఁ జోరు । బుద్ధి నెంచెద మృదుపద♦సిద్ధికొఱకు.

క॥ [illegible] గులికెడు తెలుగుంబద్దెంబులఁ దొల్లి సత్ప్ర♦బంధము లెన్నే
[illegible] వన్నయముఖ్యులఁ । దద్దయు నొద్దిక భజించె♦దం జిత్తమునన్.

ఉ॥ [illegible]పత్రనేత్ర♦ సన♦వద్యపవిత్రచరిత్రు నెమ్మనం
[illegible] నిల్పి విమ♦లాంతరభావపరీమళంబుచే
[illegible]వాక్ప్రసూనముల ♦ నర్చితుఁ జేయు సనాతనాఽధునా
[illegible]విసార్వభౌములప♦దంబుల కేను నమస్కరించెదన్.

ఉ॥ [illegible] లేనివా రొరులఁ ♦ దప్పులువట్టిన నెట్టివారునుం
[illegible] [illegible] గుప్పలుగఁ ♦ దప్పులు గల్గిన యస్మదాదులుం
[illegible] దప్పుగాదె? సమ♦తం గనియేనియు నాప్రబంధపుం
[illegible] దలంపకుండు రసు♦మం గుకవీంద్రులఁ బ్రస్తుతించెదన్.

కృతిప్రశంస.

ఉ॥ [illegible]పోతరాజు కవి♦పట్టపురాజు ప్రతిజ్ఞఁ జేసి జ
[illegible] సార్థకమ్ముగ నొ♦నర్చెఁ బునర్జననమ్ము లేనిచం
[illegible] [illegible]త్ముని సు♦ధామయవాణిని నాయశక్తి భా
[illegible] [illegible] ♦ భాగవతమ్ము రచింపఁ జేసెడిన్.

క. కాలమున కంతు లేదు, వి।శాలము భూతలము, బుధులు ♦ సారగ్రాహుల్,
పాలకుఁడు రాఘవేశ్వరుఁ। డేలా భాగవతరచన ♦ కే వెనుదీయన్.

ఉ॥ పోతనసత్కవీశ్వరుని♦పోకడలం గడుఁ దృప్తిఁ గొన్న మీ
చేతములందు నా తెలుఁగు♦సేతయు నించుక సొచ్చుఁగాక ల
క్ష్మీతరుణీమనోహరుని ♦ జెప్పెడుపొత్త మదెట్టిదైన సం
ప్రీతి గ్రహింపకుండుదురె ♦ పెద్ద లటం చెద నూఱడిల్లెదన్.

మ॥ రసభావంబులు లేక దోషశతసం♦రంభంబునం బొల్చుచుం
బసదూలం గనుపట్టు మత్కృతి లస♦ద్భాషావిశేషార్భటీ
ప్రసృతంబై తగుపోతనార్యులమహా♦గ్రంథప్రబంధోచితిం
బొసఁగం జేయునుగాక రత్నమహిమం♦బుం దెల్పు కాచం బనన్.

ఉ॥ నారకలోకబాధల న♦నారతముం దలపోసి కుందు న
న్నారసి సర్వపాపపరి♦హారముగా నిటు దారిఁ జూపె నే
కారణముం గ్రహింపక య♦కారణబంధుఁడు మా ధనాచల
శ్రీరఘురామమూర్తి దయ ♦ చిత్రము దుష్టుని శిష్టుఁ జేసెడిన్.

ఉ॥ వాగితి నెన్నియో పరుష♦వాక్కులు జేసితి నెన్నియో మహా
భాగవతాపచారములు ♦ బాపము సర్వముఁ బక్వమయ్యె నిం
కేగతియంచుఁ జింతపడు♦నిత్తటి రామునియాజ్ఞ యయ్యె నీ
భాగవతప్రబంధమున ♦ బంధముఁ ద్రెంచెద ముక్తిఁ గాంచెదన్.

చ॥ ప్రతిపదమందుఁ గుప్పలుగ ♦ భాసిలుచుండును దప్పు లిందు మీ
మతి నటు వోవనీక మురమర్దనునద్భుతసచ్చరిత్రసం
గత మిది యంచుఁ గాంచుఁ, డటు ♦ గాంచిన నాకుఁ బ్రయత్నమెల్ల న
ప్రతిహతమయ్యెడుం బరమభాగవతోత్తములార! మ్రొక్కెదన్.

వ॥ అని శిష్టాచారప్రకారంబుగ, నిష్టదేవతానమస్కారంబును సకలభాగవతపుర
స్కారంబును దుర్జనతిరస్కారంబునుం గావించి.

ఉ॥ ఘోరతరాఘకూపమునఁ ♦ గూలినమాదృశులన్ వివేకసం
స్కారమునం దరింపఁగ న♦కారణకారుణికత్వమొప్ప న
ర్స్మారమణీయరూపమునఁ ♦ గ్రాలుచు సేవమొసంగుచుండు నీ
హారమనోజ్ఞకీర్తికి ధ♦నాచలవర్తికి రామమూర్తికిన్.

ఉ॥ తాతలనాఁటనుండియు సు♦ధామయదివ్యకటాక్షలక్ష్మిసం
ప్రీతి జనింపఁజేయుచు న♦రిష్టములన్నియుఁ ద్రోయుచున్ శుభ

వ్రాతము సంఘటించుచు ని♦రంతరముఁ మము నాదరించు న
త్యాతతభద్రకీర్తికి ధ♦నాచలవర్తికి రామమూర్తికిన్.

ఉ॥ అక్షరశూన్యుఁ జేసి పశు ♦ వట్లొనరింపక, రెండుబాసలన్
దక్షు నొనర్చి, యందుఁ గవి♦తాపటిమంబు ఘటించి, యంతఁబో
కక్షర మైనభాగవత ♦ మాంధ్రమునన్ రచియింపఁ జేయు న
య్యక్షయదివ్యకీర్తికి ధ♦నాచలవర్తికి రామమూర్తికిన్.

ఉ॥ అంచితభక్తియోగ మల♦రారఁగఁ జిత్తము నిల్వరించి భా
షించిన నాలకించిన ర♦చించినఁ బాతకమున్ హరించి ని
శ్చంచల మైనసౌఖ్యము నొ♦సంగెడుభాగవతప్రబంధ మ
ర్పించెద ఘోరసంసరణ♦భీతిఁ ద్యజించెద మేలుఁ గాంచెదన్.

౧-వ అధ్యాయము

మంగళాచరణము.

౧ సీ. జగతి కెవ్వని నుండి ♦ జన్మాదికము దలి, ర్చెడు నన్వయ వ్యతి♦ రేకములను
వివిధార్థములయం ద ♦ భిజ్ఞుండును స్వయంప్ర, కాశమానుండునై ♦ గ్రాలు నెవఁడు
యద్దర్శనమున మో♦హముఁగాంతురి సూరు లా, శ్రుతిఁ దెల్పెవిధికి స♦న్మతి నెవండు
తేజఃకబంధమ్ము ♦ ద్వినిమయరీతిఁ ద్రి, సర్గ మెవ్వని యం ద♦సత్యమగును
గీ. స్వీయధామవిశేషము♦చేత నెపుడు, కుహకము నెవండు నిరసించి ♦ కొమరుమిగులు
వానిఁ గొల్తుము సత్యుని♦ బరుని బరము, భక్తి ధీమహి పదమునఁ♦ బ్రత్యహంబు. శ్లో ౧.
౨ సీ. వేదవేదాంతార్థ ♦ విజ్ఞాననిధియైన, ఘనుఁడు వ్యాసమహర్షి ♦ గ్రంథకర్త
నిత్యుఁడై శుభదుఁడై ♦ నిఖిలతాపము లార్చు, విభుఁడు లక్ష్మీభర్త ♦ వేద్యవస్తు
వెంతయుఁ గపటంబు ♦ నెడలించి నిర్యాణ, సాధనం బగు భక్తి ♦ సాధ్యధర్మ
మనిశంబు శమముఁ గై ♦ కొని మచ్చరింపఁ బో, నట్టి సజ్జనుఁడు ము ♦ ఖ్యాధికారి
ఏల శాస్త్రాంతరములతో, ♦ నాలకించి, నంత శ్రీభాగవతముధ♦ న్యాత్ము లగుచుఁ
గట్టివేయుచు నుద్రుహృ♦త్కమలముందు, నఖిలలోకేశుఁ దత్కాల♦ ముందనరులు. శ్లో ౨.
3 సీ. ఆశ్రయించిన వారి♦ కఖిలార్థము లొసంగు, వేదకల్పక మందుఁ♦ బ్రోదిఁగాంచి
శ్రుతిభూషణంబుకొ♦ సొబగుఁ బలుకుల చేత, నొప్పు శుకముఖంబు♦ నుండి జాతి
యద్భుతానంతమ ♦ హానంద మొనఁగూర్చు, నమృతద్రవంబున♦ నతిశయిల్లి
త్యజియింపఁ దగినప♦ దార్థంబు లేక కే, వలము రసస్వరూ♦పమునఁ బరఁగి
గీ. భవ్యమైన యట్టి♦ భాగవతఫలంబు, సారెసారెకును న ♦ హోరసజ్ఞు
లార! భగవదనుభ♦వైకాత్ములార! మేఁ, ద్రావలువఱకు భువిని♦ ద్రావరయ్య. శ్లో 3.
క. భగవత్సాన్నిధ్యంబునఁ, దగి దేవక్షేత్ర మనఁగఁ♦ దజ్ఞుల చేతం
బొగడొందినైమిశము పొ, ల్పగు సంయమిజనుల కెల్ల♦ నావాసంబై, శ్లో ౪.
౪ గీ. అందు గోవిందపాదార♦ విందయుగళ, మధురమకరందరసపాన♦ మత్తచిత్తు
లగుచు నిరతిశయానంద♦ మందఁ జేయు, పరమపదమును గాంక్షించి♦ పరమమునులు. శ్లో ౪.
ఉ. శౌనకముఖ్యు లూర్జితులు♦ సత్యరతుల్ శ్రుతమున్, దపంబు, వి
జ్ఞానము, శీలమున్, సమము ♦ గాఁదనరారెడు సాధుపుంగవుల్,
మానులు, స్వీయులన్ రిపుల ♦ మధ్యములన్ మది భేదభావనన్
గానని వారు కేవల మ♦కారణకారుణికుల్ మహామహుల్. శ్లో ౪
మ. తమలో నొక్కఁడు వక్తగా, నితరులుం ♦ దచ్ఛ్రోతలున్నా, నన
ల్పమతిన్ శ్రీభగవద్గుణానుభవరూ ♦ పంబైన యాబ్రహ్మ స

త్రము సాగించిరి వేయి వత్సరము ల ॥ త్యంతంబు దీక్షించి చి
త్తమునం దత్తఅపా టొకింతయును జెం ॥ దం బొక సానందులై. శ్లో ౪.

ఉ. అమ్మునిచంద్రు లొక్కదిన॥మందు హరిస్మరణంబుతోన క
ల్యమ్మున మేలుకాంచి నది ॥ యం దవగాహన మాచరించి య
ఘ్యమ్ముఁ దమోపహ ర్త యగు ॥ నాగమమూర్తికొసంగి యగ్నిహో
త్రమ్ముల వేల్చి స్వాంతము ని ॥ తాంతము శాంతము గాఁగ నంతటన్. శ్లో ౫.

సీ. అఖిలపురాణ ర॥హస్యార్థజాలంబు, కరతలామలక ॥ మే ॥ పరమమునికి
కొంగుబంగార ॥ మే ॥ కోవిదునకు రమా, వల్లభుం డాశ్రిత ॥ వత్సలుండు
సత్యశమ దమాది ॥ సద్గుణౌఘం బేమ, హోదారశీలున ॥ కుగ్గుఁబాలు
పట్టుఁ గొమ్మ యఖండ॥భవఖండ నోద్దండ, మై యొప్పు భక్తి కే॥యమలమూర్తి

గీ. అతఁడు నిగమాగమైకవి ॥ ద్యావినోద
రతుఁడు కూర్మి శిష్యుఁడు బాద ॥ రాయణునకు
సూతుఁడు సమస్తలోకవి ॥ ఖ్యాతుఁ డేఁగు
దేర నెదు రేఁగి తెచ్చి యా ॥ తిథ్య మిచ్చి. శ్లో ౫.

—* శౌనకాదులు సూతుని గాంచి మోక్షోపాయమును బ్రశ్నించుట *—

గీ. ఆదరంబు తోడ ♦ నర్ఘ్య శ్రమము నివ
ర్తింప మిగుల సత్క ♦ రించియును, బ్రి
యోక్తు లాడియును సు ♦ ఖోపవిష్టు నొనర్చి
పలికి రిట్టు లపుడు ♦ పరమమునులు. శ్లో ౫.

మ. ఇతిహాసంబుల నీ వెఱుంగనిది క ♦ ద్దే? ధర్మశాస్త్రంబులన్
బ్రతిపాదింపఁగ నీకుఁ బోలె నిపుణ ♦ త్వం బేరి కుండున్? బురా
ణతతుల్ దెల్పెడు నప్పు డయ్యమృతముం ♦ ద్రావించు రీతిన్ సమం
చితసారస్వతమాధురీఝురులతోఁ ♦ జేకూర్తు వానందమున్. శ్లో ౬.

౫ చ. నిరుపమశీల! వేదముల ♦ నేర్చెఱిఁగా కటు లాచరించుచుం
బరఁగెడు వారిలో ఘనుఁడు ♦ వ్యాసమహర్షియునుం, దదన్య లీ
శ్వరచిదచిత్స్వరూపములఁ ♦ జక్క నెఱుంగు మునీంద్రులున్ సతం
బరయుదు రెన్ని యొప్పు నవి ♦ యన్నియు నీమది ముద్రితంబులై. శ్లో ౭.

మ. భగవానుం డగు బాదరాయణునకుం ♦ బాదాబ్జకైంకర్యముం
దగఁ గావించి యగణ్యపుణ్యమునఁ ద ♦ త్కారుణ్యము న్గాంచుటన్
సుగమంబౌ నిగమాంతవేద్య మగుచున్ ♦ శోభిల్లు తత్త్వంబు, స
త్త్వగుణాగ్రేసర! నీ వెఱుంగుదు సమ ♦ స్తంబున్ బ్రశస్తంబుగన్. శ్లో ౮.

సీ. పరిచర్యన్ బరికించి భక్తియును సం ♦ భావించి శ్రద్ధాసమా
దరముల్ గైకొని బుద్ధియుం దెలిసి య♦త్యంతంబు సంతుష్టులై

కరుణాసాంద్రులు దేశికేంద్రులు మహా ♦ గాఢోపగూఢంబులౌ
పరమార్థంబులు నాత్మశిష్యులకు సం ♦ భాషింతు రశ్రాంతముఁ. శ్లో ౯.

వ. మఱియు నస్మత్ప్రశ్నంబులకుఁ బ్రత్యుత్తరం బొసంగ నీవ సమర్థుండ వగుటం జేసి. శ్లో ౯.

౬ శా. ఆయాశాస్త్రము లాత్మ యుం దరయఁగా ♦ నందందు సందేహముఁ
బాయం జేసియు నీదు నిశ్చయమునఁ ♦ భాసిల్లు నే శ్రేయ, మహా
శ్రేయం బిమ్మహి దేనఁ బూరుషులకుఁ ♦ సిద్ధించు సిద్ధాంతమై
దాయం బేద నుపన్యసింపుము సుధా ♦ ధారానుకారోక్తులఁ. శ్లో ౧౦.

౭ ఉ. సందియ మింత లేదు బుధ ♦ సన్నుత! డిందెడు నాయు వల్పమై
మందమ పో స్వభావ, మతి ♦ మందము బుద్ధియు, మూఁడుతాపముల్
గ్రందుకొనం గడుం దఱచు ♦ గా నిటు గ్రమ్ముచు నుందు రింక నే
మందము మందభాగ్యులక ♦ టా! కలికాలమునందు మానవుల్. శ్లో ౧౦.

౮ గీ. వినుము పౌండరీకము వాజ ♦ పేయము సన
వఱలు నామభేదంబులున్ ♦ వాని యం దె
సంగెడుకలాప భేదంబు ♦ లుం గడంగి
వినఁ దగిన కర్మ లెన్నియో ♦ విస్తరిల్లు. శ్లో ౧౧.

౯ గీ. తెలియఁ దగి నది యెంతయో ♦ గలదు శాస్త్ర
మా యనంతము, కాలమా ♦ యల్పతరము
భంగములు పెక్కులు, గ్రహింప ♦ వలయు సార,
మంబుమిశ్రితదుగ్ధంబు ♦ నంచ వోలె. శ్లో ౧౨.

ఉ. కావునఁ జెల్వ మిష్టమును ♦ గల్గఁగఁ జేసి యనిష్ట మంతయుం
దోలఁగఁజాలి సంతసము ♦ దోకొనఁగా నొనరించి సర్వశా
స్త్రావళిసారభూత మన ♦ నైన యుపాయము సూక్ష్మబుద్ధిచే
నోవిబుధాగ్రగణ్య! దధి ♦ నుండి ఘృతం బటు లేర్పఱించుచుఁ. శ్లో ౧౩.

౯ గీ. శ్రద్ధ తోడ నిన్ను ♦ సంప్రార్థన మొనర్తు
మయ్య! పరమపదము ♦ నందఁ దగు న
పాయ మాన [illegible] ♦ మహాత్మ ప్రసన్నత్వ
మంద మాకుఁ బాడి ♦ తావతంస. శ్లో ౧౩.

వ. మహాత్మా! త్రివర్గసాధనంబు లశాశ్వతంబులు, తత్త్వజ్ఞానంబునం దగులు వారికి శ్రోతవ్యంబులు బహుళంబులు. తాపత్రయవశత్రయతృష్ణం జేసి మందభాగ్యులై మానవులు నశించు చుందురు, గావున సర్వశాస్త్రార్థసార భూతం బైన ముక్తిసాధనంబు నెఱింగింపుము. మఱియు. శ్లో ౧౭.

మ. అసమానంబు లమానుషంబు లగు నే ♦ యానందలీలారస
ప్రసరంబుల్ హరి భక్తవత్సలుఁ డొన ♦ ర్పం గోరి శ్రీ దేవకీ
వసుదేవాత్మజుఁ డయ్యె నయ్యది భవ ♦ ద్వాచో విధేయంబు, సం
తస మొప్పన్ వచియింపు ధుంతయును సూ♦తా! నీకు మేలయ్యెడున్ శ్లో ౧౨. ౧౩

మ. పరులన్ శిక్ష యొనర్చి తత్క్షణము కై ♦ వల్యంబు సంధించుచున్
నిరతిన్ గొల్చెడు వారికిం జెలిమి సా ♦ న్నిధ్యంబుఁ గల్పించుచున్
గరుణాసాగరుఁ డిందిరావరుఁడు యో ♦ గక్షేమముల్ గూర్చుఁ దా
నిరతం బీగతి నెల్ల భూతములకున్ ♦ లీలావతారంబులన్. శ్లో ౧౪.

ఉ. స్ఫారతరాఘసంకలిత ♦ జన్మజరామరణాదిరూపసం
సారమహాసముద్రశత ♦ సంగతదుఃఖతరంగపంక్తి బి
ట్టారక యీఁద్చి కొట్టుఁ గడు ♦ నుక్కఱి బిక్కఱి యై నరుండు త
త్తారకనామమున్ నుడివి ♦ తత్క్షణ మంద విముక్తి నందెడున్. శ్లో ౧౪.

౧౦ ఉ. అమ్మహనీయనామము మ ♦ హాత్మ! భయమ్మున నైనఁ, బారవ
శ్యమ్మున నైన, వైరమున ♦ నైనఁ బ్రియమ్మున నైనే, మానవుం
డెమ్మెయి నెట్టి వాఁ డయిన ♦ నేతటి నెచ్చట నుచ్చరించినన్
బిమ్మటఁ జెంది తత్క్షణమ ♦ మృత్యువు కాలికి బుద్ధిఁ జెప్పదే. శ్లో ౧౫.

శా. ఏనామంబు వికుంఠనామనగరీ ♦ శృంగారసౌధాంతరా
రామానస్థితకీరరాజమధుర ♦ వ్యాహారనీహారమో
యేనామం బఘముల్ హరించి సకలా ♦ భీష్టంబులున్ గూర్చు నో
శ్రీనిత్యం బలకృష్ణనామము జగ ♦ త్క్షేమం కరంబయ్యెడున్. శ్లో ౧౬.

సీ. ఆశ్రితాభీష్టక ♦ ల్యాణసంసిద్ధిఁ గూ, ర్పఁగ నేదిముంగిలి ♦ పారిజాత
మధికదుర్దాంతదుస్తరంతదుర్భరకలి, దోషంబులకు నేది ♦ ధూమకేతు
వమృతధామముఁ జేర ♦ నరుగు ముముక్షు సం, తానంబులకు నేది ♦ దారిబత్తె
మఖిలజ్ఞులైన వ్యా ♦ సాదికవీంద్రుల, విమలవాక్కులకేది ♦ విడిదిగృహము
గీ. పావనంబులకును నేది ♦ పావనంబు, ధీవిశారదులకు నేది ♦ జీవనంబు
ధర్మతరువున కేది యుత్ప ♦ త్తిబీజ, మట్టి హరినామ మహిమంబు నరయఁ దరమె.
శ్లో ౧౭.

సీ. చిదచిదీశ్వరతత్త్వ ♦ సిద్ధాంతరాద్ధాంత, బద్ధాంతరంగులై ♦ ప్రబలువారు
శ్రీరమావిభుని పా ♦ దారవిందములె ప్రా, ప్యప్రాపకములుగాఁ ♦ బరఁగువారు
స్వాంతంబునం దను ♦ క్షణము నేమఱక సం, తతముఁ దన్మననం బొ♦నర్చువారు
అంచిత శమదమా ♦ ద్యఖిల సద్గుణముల, కాశ్రయభూతులై ♦ యలరువారు
గీ. తెలిసి తమునాశ్రయించి వ♦ర్తించునరులఁ, జరణ సంస్పర్శచేత జే♦సదయులగుచు
నప్పుడె పవిత్రులను జేయు♦నట్టివారు, వాసుదేవుని దాసాను♦దాసులనఘ. శ్లో ౧౮.

ఉ. అమ్మహనీయమూర్తివిను ♦ లాంఘ్రిసరోజమునందుఁ దొల్లి జ
న్మమ్మును గాంచి భక్తిగరి ♦ మమ్మున స్వీయజలమ్ములందు స్నా
నమ్మును జానముర్ దగ నో ♦ నర్చుజనమ్ములకల్మషమ్ము నా
శమ్మొనరించుచుండు నని ♦ శమ్మును గంగ దయాంతరంగయై. శ్లో. ౧౫.

ఉ. కోరినకోర్కెలెల్ల సమ ♦ కూర్చుచు నిక్కలికల్మషంబులన్
వారణసేయునట్టిభగ ♦ వానునిభూరిభవాబ్ధితారకో
దారకథాసుధారసము ♦ నాత్మకు శుద్ధిని గోరునట్టియే
పూరుషుఁ డాలకించుటకు ♦ బుద్ధిమొనర్పకయుండు నిద్ధరన్॥ ౧౬.

౧౧ గీ. ధరణి ననతారములు లీలఁ ♦ దాల్చుచుండు
కృష్ణునియుదారచరితంబు ♦ లించువేడ్క
నారదాములు గానం బొ ♦ నర్చుచుందు
రిచ్చ జనియించె వినఁదెల్పు ♦ మీ మహాత్మ! ౧౭.

వ. అదియునుగాక.. ౧౮.

మ. హరి సర్వేశ్వరుఁ డిచ్చవచ్చినటు స్వీ ♦ యాశ్చర్యశక్తిన్ మనో
హరముల్ దివ్యము లద్భుతంబులు నగ ♦ ణంబుల్ భవాంభోధిని
స్తరణంబుల్ శుభవర్ధకంబు లగుచే ♦ ష్టల్ పెక్కు సేయున్ నిరం
తరముం గావునఁ దెల్పఁ గోరెదము త ♦ త్సర్వం బఖర్వంబుగన్॥ ౧౮.

మ. హరిపైఁ జిత్తము నిల్పుచున్ హరియెడం ♦ బ్రాణంబు లర్పించుచున్
హరికళ్యాణగుణంబు లొండొరుల క ♦ త్యాంతంబు బోధించుచున్
హరిదివ్యాద్భుతవిక్రమక్రమముల ♦ న్భావించుచున్ సజ్జనుల్
నాఁభక్తిం జరియింత్రు రక్తియును శ్రీ ♦ డాసక్తియుం గిల్కొనన్॥ ౧౯.

గీ. ఎన్నిమాఱులు వినిన శ్రీ ♦ కృష్ణదివ్య
చరితము రసజ్ఞులకు క్షణ ♦ క్షణము వెల్లి
గొల్పుచుండును మాధుర్య ♦ గుణముఁ గానఁ
దనివిఁ జెందదు డెంద ము ♦ తయు మహాత్మ॥ ౧౯.

౧౨ గీ. కపటమానవుండు ♦ గా నొప్పి, భగవానుఁ
డైన కేశవుండు మ ♦ హావిభూధుఁ
డగుచు రాముతోడ ♦ నతిమానుషంబులౌ
చేష్టితములు మున్ను ♦ జేసెఁగాదె॥ ౨౦.

౧౩ క. ఒకమాఱువినిన మఱిఁ గ । ల్గకయుండునె బుద్ధి మనుజ ♦ కార్యములను సా
రెకు భగవదమానుషకృ । త్యకలాపములందుఁ గోర్కె ♦ యగు నధికంబై॥ ౨౦.

చ. తపమున కంతరాయము ♦ దాప్పను హాకలి వచ్చె నంచు మే
మిపుడు గ్రహించి బద్ధభవ ♦ మెల్ల నడంపఁగఁ జాలునిందరా

ధిపునిచరిత్రమున్ వినుచు • నింబొనరింతుము బ్రహ్మసత్త్రమున్
గృపదలఁకొత్త శ్రీహరి వ • సించుకతంబున నిందుఁ బొందుగన్ శ్లో. ౨౧.

చ. పురుషుల సత్త్వమంతయును • బోకముఁ బెట్టఁగఁ జాలి చాలదు
స్తరమయి పాపరూపమున • సాగెడు నీకలి నిస్తరింపఁగా
స్థిరమతినున్న మే మిపుడ • దృష్టవశంబునఁ గంటి మిందు నిన్
గురుతరవార్ధి దాఁటుటకుఁ • గోరుజనమ్ములు నావికుం బలెన్॥ ౨౨.

ఉ. ఇంచుకయైన హానిఁ జొఱ • నీకుక, వాయక ధర్మముం బ్రతి
ష్ఠించియు నించియున్ మిగులఁ • జెల్మి మహీసురులందు భక్తియో
గాంచితుఁడైనకృష్ణుఁడు మ • హామహుఁ డాత్మపదంబుఁ జేర ర
క్షించెడు నింక ధర్మమును • జేపడకుండగ నెవ్వఁ డండయై॥ ౨౩.

౧౩ చ. పనివడి నేఁడు ధర్మపరి • పాలకుఁ డెవ్వఁడు లేనియిజ్జగం
బునఁ గలి నోర్వలేక కడు • ముచ్చిరియున్నది ధర్మ మట్లగా
వున భగవద్గుణానుభవ • ముం బొనరించినచో ననఘ మొం
దును నిలువంగలేక కలి • త్రుంగెడు గోంద్రని యంగలార్చెనన్ ౨౩.

౨వ యధ్యాయము

వ. అని యివ్విధంబున మోక్షసాధనంబును దదనుగ్రాహకతమంబునైన శ్రీకృష్ణచరిత్రంబును నెఱింగింపు మనిన నాలకించి యుత్తమంబులైనయమ్మునిసత్తముల ప్రశ్నంబుల కానందించి సూతుం డభినందించుచుఁ బ్రత్యుత్తరంబు నొసంగ నుపక్రమించి తన మనంబున ౧

౧౪ సీ. యోగీశ్వరులలోన • నుత్తముఁ డనఁగ బ్రహ్మోపాసనంబున • నొప్పువానికి
యొప్పింటఁ గృతకృత్యుఁ • డైయుంట మొదలాట, దేహానుబంధములఁ • బ్రేమించి విడిచి
జనకుండు మొదలుగా • సర్వంబు విడనాడి, యతిదీక్ష సన్న్యాస • మవలంబించి
యజ్ఞానమూలదే • హాత్మభ్రమముఁ దూల్చి, నిస్సహాయుండయి • నిర్గమించి

గీ. యరుగునెడఁ "బుత్రపుత్రా" య • టంచు విరహ
భీతి నెవ్వాని వ్యాసుఁడు • పిలుచుచుండ
మాఱుమ్రోసెను దరులు త • న్మయము లగుచు
నఖిలభూతహృదయు నమ్మ • హర్షి నెంతు ౨

సీ. తొలుఁదొల్తఁ బరమసం • తోషంబు సంభ్రమం, బును దలిర్పఁగ సన్ను • తంబగుచు
మాధవారాధనా • త్మకకర్మబోధచే, సకలవేదంబులకు • సారమగుచు
భగవత్స్వరూపరూ • పవిభూతివర్ణన, వ్యాప్తిచే నిరుపమా • భ్యాసమగుచు
నాత్మపరాత్మయా • థాత్మ్యవిజ్ఞానంబు, జూపింపఁగా మహో • దయమగుచు

గీ. నతిరహస్యమైన ♦ యది యీ పురాణము
నరులు భవము దాటఁ ♦ గరుణఁ జేసి
సత్త్వవాని మునుల ♦ కాచార్యుఁ డగువాని
నాశ్రయింతు శుకుని ♦ వ్యాససుతుని. శ్లో. 3

౧౫ గీ. మునిపరాయణు నారాయ ♦ ణుని భజించి
నరులలో నుత్తముం డగు ♦ నరుఁ దలంచి
ననరుహాసనుసతిని వ్యా ♦ సుని నుతించి
పలుకఁదగు ధూతదురితము ♦ భాగవతము॥ ౪

వ. అని యివ్విధంబున నాచార్యవందనంబును దేవతానమస్కారంబును గావించి సూతుండు శౌనకాదుల కిట్లనియె.

ఉ. ప్రాణిహితైకవర్తనులు ♦ పావనమూర్తులు సర్వశాస్త్రపా
రీణులు ధర్మపాలనధు ♦ రీణులు మీరలు నేఁడు విశ్వక
ల్యాణము నాత్మ నెంచి ప్రియ ♦ మారఁగఁ జేసినప్రశ్న మెంతయుఁ
రాణఁదలిర్పఁ బాతకప ♦ రంపర నేర్చు నొనర్చు భద్రముల్. ౫

చ. అనయము నొక్కమాట విని ♦ నంతన నెంతయు శాంతిఁ గూర్చు కృ
ష్ణునిజగదేకమంగళము ♦ నోహరదివ్యకథాసుధారసం
బున నిలఁ గల్గునల్లజన ♦ ముల్ కృతకృత్యులుగాఁగఁ గోరి చే
సినతమప్రశ్నకన్న నిఁక ♦ శ్రేయము గల్గునె యెందుఁ జూచినన్. ౫

చ. ఎఱిఁగినవారు శాస్త్రముల ♦ యెల్లవి శేషము లుల్లమందు మీ
యెఱుకకురాని దించుకయు ♦ నేని రహస్యము లేదు నాఁడయిం
బఱపి కృపారసంబు హరి ♦ పాదపయోజనుతిన్ శుభంబు నే
కుఱఁ గృతకృత్యుఁ జేయుటకుఁ ♦ గోరి యొనర్చిన రిట్టిప్రశ్నముల్. ౫

గీ. పరమభాగవతోత్తముల్ ♦ పావనాత్ము
లైనమీయాజ్ఞ శీఘ్రము ♦ నంగఁ దాల్చి
మీసముఖమందు విజ్ఞప్తిఁ ♦ జేసెదొందుఁ
గరుణఁ వినుఁడయ్య మునులు వి ♦ జ్ఞానఘనులు. ౫

—* సూతుఁడు భగవత్కథాప్రశంసఁ గావించుట *—

వ. అని పలికి సూతుండు వెండియు నిట్లనియె. ౫

శా. హాయిం బాపెడుగర్భజన్మమరణా ♦ ద్యత్యంతసంతాపముల్
వాయుఁ శ్రీభగవద్గుణానుభవమా ♦ పం బైనమోక్షంబె సు
శ్రేయంబంచు ముకుందుపాదములపైఁ ♦ జెల్వొందుసద్భక్తి త.
చ్ఛ్రేయసాధనధర్మమంచు మునిరా ♦ ట్సిద్ధాంతరాద్ధాంతముల్. ౫

చ. ఫలమునఁ గోర్కి యించుకయుఁ ♦ బాల్పడనీయక యెట్టివిఘ్నముల్
దలకొనినన్ జలింపక స ♦ తంబును స్వాంతమునందు శాంతి నె
క్కొలిపెడుభక్తి నేది యొసఁ ♦ గూర్చెడు శౌరిపదాంబుజంబులన్
దలఁపఁగ దానినే పరమ ♦ ధర్మముగా వచియించు శాస్త్రముల్. శ్లో. ౬

ఉ. ఆశ్రితవత్సలుం డయిన ♦ యంబుజపత్ర విశాలనేత్రుపైఁ
బ్రశ్రయవృత్తి యేర్పడఁగ ♦ భారము సర్వము నిల్పి సర్వవా
విశ్రుతవేదమార్గ   నః ♦ వీడక వీడి ఫలాభిసంధి వ
ర్ణాశ్రమధర్మముం జలుప ♦ నో, నది భక్తిని గూర్చు గావునన్. ౭

౧౬ మ. భగవానుం డగువాసుదేవునిపయిన్ ♦ భాసిల్లుసద్భక్తితో
ప్రగతిన్ దద్వ్యతిరిక్తసర్వవిషయ ♦ వ్రాతంబునం దొప్పుఁ జ
క్కఁగ వైరాగ్యము సంఘటిల్లు హరిసా ♦ క్షాత్కారవిజ్ఞానమున్
నెగడుం బో దది కారణాంతరములన్ ♦ నిక్కంబు వాక్రుచ్చితిన్. ౮

చ. తలఁప ఫలాభిసంధిరహి ♦ తంబుగఁ జేసెడునట్టిధర్మమే
యలభగవత్కథాశ్రవణ ♦ మందు రుచిం గలిగించి భక్తి నె
క్కొలిపెడుఁ గాక తత్ఫలముఁ ♦ గోరి నిరంతర మెంతచేసినన్
ఫలము శ్రమంబె కేవలము, ♦ భక్తి జనింపదు దాన నింతయున్. ౮

౧౭ చ. అనఘమనోజ్ఞమంగళగు ♦ ణౌఘమహార్ణవుఁ డైనవాసుదే
వునిచరితంబులందు రుచి ♦ పుట్టక ధర్మము నెంత చక్కఁగా
నొనరిచినన్ మహీజనుల ♦ కొక్క శ్రమంబె ఫలంబు గాక యిం
కను గికురించి మించినయ ♦ గాధభవాబ్ధిని ముంచి వైచెడున్. ౮

వ. అని పలికి సూతుండు మఱియు నిట్లనియె. ౯

సీ. ధర్మంబుచేఁ బొందఁ ♦ దగియుండుకతన నర్థంబు తత్ఫలముగాఁ ♦ దనరుచుండు
నర్థంబుచేఁ సతఁ ♦ బన భావ్యమగుటఁ గామంబు తత్ఫలముగా ♦ మలయుచుండుఁ
గామంబుచేఁ గల్గుఁ ♦ గావున నింద్రియతృప్తి తత్ఫలముగా ♦ నెసఁగుచుండు
నింద్రియతృప్తిచే ♦ నేర్పడఁగాన జీవనము తత్ఫలముగా ♦ వఱలుచుండు.

గీ. జీవనముచే లభింపఁగాఁ ♦ జెల్లియుంట
ధర్మమే తత్ఫలంబుగాఁ ♦ దగును మరల
నిట్టి చక్రంబుపగిది నా ♦ వృత్తియొప్పు
ననుచుఁ గొందఱువల్కెద ♦ రజ్ఞులగుచు. ౯

గీ. కేవలముగ ముక్తి ♦ కిని సాధనంబులు
గావు గాని ముక్తిఁ ♦ గలుగఁ జేయఁ
దగినభక్తి కెపుడు ♦ ధర్మార్థకామముల్
కారణంబు లగుచుఁ ♦ గాలుచుండు. ౯

క. అనఘాత్ములార! తమయం । తన పురుషార్థములుగాక ♦ ధర్మము నర్థం
బును గామమును బరంపర । నొనఁగూర్చును ముక్తిఁగూర్చు ♦ చుండెడిభక్తిన్. ౧౭

ఉ. ఎడఁద ఫలాభిసంధి యొక ♦ యించుక యేనియు లేక చేయఁగాఁ
బడియెడుధర్మ మెప్పుడును ♦ భక్తిని గూడిచి దానిచే ఘటిం
చెడు సకలాపదల్ వెస న ♦ శింపఁగ మోక్షము నిట్టివానికిన్
గడకొని యర్థ మేపగిఁ ♦ గాఁదగునో ఫల మూహసేయుడీ. శ్లో. ౧౮

గీ. ఫలముఁ గోరక యొనరింపఁ ♦ బడుచునుండు
ధర్మమె ప్రయోజనంబుగాఁ ♦ దగినయర్థ
మునకు నన్నాదిరూపమై ♦ తనరుకామ
మేవిధంబున ఫలమగు ♦ నెంచిచూడ. ౧౯

గీ. అన్నపానాదిరూప మై ♦ నట్టికామ
మును దనదుజీవధారణం ♦ బునకుఁ దగిన
యంతమాత్రమ కైకొన ♦ నగును గాన
నెట్టు దానికి నింద్రియ ♦ తృప్తి ఫలము. ౧౦

గీ. తత్త్వజిజ్ఞాసయే సేయఁ ♦ దగును గాన
నట్టిజీవధారణమున ♦ కనవరతము
నిహమునం గర్మసాధ్యమై ♦ యొసఁగుధర్మ
మెట్లు ఫలమగుఁ బరమము ♦ నీంద్రులార!. ౧౦

క. అటుగావున ధర్మాదుల । కెటులు ఫలంబు లన నొప్పు ♦ నిఁక నర్థాదుల్
పటుతరమనీష వినుఁ డీ । చ్చట విజ్ఞాపన మొనర్తు ♦ సారాంశంబున్. ౧౦

మ. ఫలకాంక్షన్ విడనాడి విత్తమున సం ♦ పాదించి ధర్మంబు ని
ర్మలుఁడై పొందఁగ నొప్పు మోక్షమును గూ ♦ ర్పన్ భక్తియోగంబుఁ గే
వలము న్గామము దేహమాత్రమును ని ♦ ల్పన్ దానిచేఁ దత్త్వముం
దెలియం గోరికఁబూని పూరుషుఁడు వ ♦ ర్తింపందగు న్నిత్యమున్. ౧౦

ఉ. అంతియగాని కామమున ♦ కై వ్యయముం బొనరింపరాదు కా
సంతయునైన నర్థము న ♦ నర్థము లొప్పెడు దాన నెప్పుడున్
జింతలు గూడుఁ గామమునఁ ♦ జేకొని యింద్రియతృప్తిఁ జేయ జ
న్మాంతముదాఁక న ట్లగుట ♦ న ట్లొరింపఁగరాదు మేదినిన్. ౧౦

వ. అని యిట్లు జననమరణాద్యనర్థరూపం బగుసంసారంబు నివర్తించిన లభిం
చెడుబ్రహ్మానందానుభవాత్మకమోక్షంబ నిరతిశయం బైనశ్రేయంబనియుఁ, బరబ్ర
హ్మోపాసనాత్మకంబును దైలధారావ దవిచ్ఛిన్నస్మృతిసంతానరూపంబును బ్రత్య
క్షతాపన్నంబును బ్రీత్యాత్మకంబును నైనతద్భక్తియోగంబ శ్రేయస్సాధనధర్మం
బనియు, ననభిసంహితఫలంబు లైనవర్ణాశ్రమధర్మంబులచేతను జ్ఞానయోగశమదమా

దులచేతను సత్సంగాదులచేతను భగవద్గుణంబులయందు శ్రవణమననాదిరుచిం గలి గించుచు నాభక్తియోగంబు సిద్ధించుననియుఁ, గావున భక్తియోగానుగ్రాహకం బైనవర్ణాశ్రమధర్మంబ శ్రేష్ఠంబనియు, నభిసంహితఫలం బైనతదతిరిక్తంబు సర్వంబును బునస్సంసరణకారణం బగుట ననర్థావహం బనియు, నెఱింగించి సూతుండు శౌనకాదులం గాంచి వెండియు ని ట్లనియె. శ్లో. ౧౦

గీ. తత్త్వజిజ్ఞాసయనుట క ♦ ర్థంబుగాదె
ధర్మజిజ్ఞాస, యటుగాన ♦ ధర్మము ఫల
మునఁ దప్పెమి జీవనం ♦ బున కటంచుఁ
దగదు వచియింప ధర్మము ♦ తత్త్వమగును. ౧౦

మ. "భగవంతుం" డనుచుఁ "బరాత్మ" యనుచుఁ ♦ "బ్రహ్మం" బటంచుఁ సదా
నిగమంబుల్ బలుకం దనర్చి కలితా ♦ నిర్వాచ్యవిజ్ఞానమై
సుగుణాఢ్యంబయి నిస్సమాభ్యధికమై ♦ శోభావిశేషంబుసం
దగునారాయణరూపవస్తువును ద ♦ త్త్వం బండ్రు తత్త్వార్థగుల్. ౧౧

సీ. అటుగాన భక్తిని ♦ హరిపాదములపై ని,రంతరప్రీతిగా ♦ సంతరించి
యాభక్తి నొడఁగూర్చు♦నదియాట వర్ణాశ్ర,మాదిధర్మము శ్రేష్ఠ♦మని గ్రహించి
ధర్మార్థకామముల్ ♦ తనరఁ బరంపరా,శక్తి మోక్షముఁగూర్చు ♦ సరణి నెంచి
యపవర్గమునకన్న ♦ నధిక మహాపురుషార్థ, మనఁ బరంబు లే దని ♦ యవధరించి

గీ. శ్రద్ధధాను లగుచు ♦ సంయమీశ్వరులు య
జ్ఞాదిరూపధర్మ ♦ మాచరించి
జ్ఞానమును విరక్తి ♦ గలిగి సద్భక్తి జీ
వాత్మయందుఁ గాంతు ♦ రంతరాత్మ. ౧౨

శా. భ్రాంతిం జెందక వేదచోదితము లౌ ♦ వర్ణాశ్రమాచారసి
ద్ధాంతంబు ల్గుఱుతించి తోవనమునన్ ♦ ధర్మంబుఁ గావించినన్
సాంతత్యం బొనఁగూడఁ దజ్జననవి ♦ ఘ్నంబుల్ విదారించి య
త్యంతంబుల్ హరి డెందమందు ముదనుం ♦ దన్ భక్తిఁ గల్గించెడున్ ౧౩

క. తమతమ వర్ణాశ్రమముల క్రమ ము ననుసరించి నడుపు నే గావించెడు ధ
ర్మములకు సంసిద్ధి రమా రమణుని హృదయాంబుజాత♦ రంజన మరయన్. ౧౩

సీ. చిదచిత్స్వరూపమై ♦ చెలఁగునిజగమునం, గనులాఱురూపంబుఁ ♦ గాంచనలయు
సత్యసంకల్పతంబులై ♦ యలరారు శౌరిలా,లితచరిత్రంబు లా♦లింపవలయు
నఖిలకల్యాణాశ్ర♦యములైన పురుషో,త్తమునినామమహిమములు♦పొగడవలయు
వాచామగోచర ♦ వైభవంబున నొప్పు, నిత్యస్వరూపు ధ్యా ♦ నింపవలయుఁ

గీ. జిత్త మట్టిటు పోకుండఁ ♦ జేసి యెపుడు
తలఁచినంతనె యాపదల్ ♦ తొలఁచి చెంత

నిలిచి చూపుల భక్తుల ♦ వలచి కరుణఁ
జిలుకుచుండెడుహరిని బూ ♦ జింపవలయు. శ్లో. ౧౪

చ. ఎవ్వనిభక్తిఖడ్గము గ్ర ♦ హించి నిరంతరముల్ మహామహుల్
నెవ్వగలెలఁ దీర విద ♦ ళింతురు కర్మముపేరిబంధనం
బవ్వనజాక్షుభక్తిఁ దన ♦ రారఁగఁ జేయుకథాసుధారసం
బెవ్వఁడు దా శ్రవోంజలుల ♦ నేర్పడఁ గ్రోలుట కొంచకుండెడున్. ౧౫

వ. అట్లగుటం జేసి ౧౬

మ. కలకాలంబును ధర్మముల్ తగుగతిం ♦ గావించి శుశ్రూషకుం
గలబాధంబులఁ బాసి శ్రద్ధమిగులం ♦ గాంక్షించి నిత్యంబుఁ బె
ద్దల సేవించినఁ బుణ్యతీర్థముల సం ♦ దర్శించినన్ జక్కఁగా
నలరారున్ హరిసచ్చరిత్రములపై ♦ నాసక్తి నిర్ముక్తికై. ౧౭

క. వినినం బాడినఁ బున్నం । బును గూర్చెడు తనదుచరితములు వినియెడుస
జ్జనులమది నిలిచి యఘభం । జనమును గావించు శౌరి ♦ సౌహార్దమునన్. ౧౮

౨౦ సీ. సతతంబు నిటు భాగ ♦ వతసేవఁ జేయుచు, విష్ణుచరిత్రముల్ ♦ వినెడుకతన
నించుమించుగ నశి ♦ యించును బాపంబు, లంతఁ దనమ్మాలంబు ♦ లై మనంబుఁ
గ్రమ్మెడుతామస ♦ రాజసంబులు గామ, లోభమాత్సర్యాదు ♦ లును నడంగ
విడివడి వానిచే ♦ నెడఁదయు శుద్ధస, త్త్వమునందు స్థిరముగాఁ ♦ దగి ప్రసన్న

గీ. మగుఁ బ్రసన్నచిత్తుఁ ♦ డై ముక్తసంగుఁడై
పరఁగుపురుషునకును ♦ భక్తి గలుగు
నపుడు దానివలన ♦ హరిస్వరూపగుణాదు
లెల్ల నున్నరీతి ♦ నెఱుఁగవచ్చు ౧౯, ౧౯, ౨౦

౨౧ సీ. మాధవుండిట్లు దృష్టమాత్రుఁడైనంతఁద, త్త్వాపికెంతయుఁ బ్రబలబాధకముగఁ
బొసఁగెడు సత్త్వర ♦ పూర్వఘమూపక, ర్మసమూహ మంతయు మాయమగును
బిమ్మటఁ దనమ్మాల ♦ కమ్మ సంస్యధా, నాదు లన్నియు ♦ నాశ మొందు
నంతట ముడివడ్డ ♦ యట్లు పొందఁబున, విడిచిపుచ్చఁగరాని ♦ విధిఁ జెనంగి

గీ. "నేను" "నాయది" యనునట్టి మాన మంత
మందు వేయేల సంసార ♦ మంతయును స
మూలకంబుగఁ బంచబం ♦ గాళ మగుచు
దూరదూరంబుగా భీతిఁ ♦ దొలఁగిపోవు. ౨౧

. తృప్తిగఁ బరమాత్ముఁడై పర । మాపురుషు గాంచుచుంట ♦ సగుణబ్రహ్మ
ప్రాప్తియు బ్రహ్మానుభవప్రాప్తియుఁ దనుయుంతఁ గల్గు ♦ నప్పురుషునకున్. ౨౧

. కావున నింతయుఁ జక్కఁగ । భావించి మహాత్ము లెపుడుఁ ♦ బద్మాక్షునిపైఁ
గావింతురు భక్తిఁ జిత్తము । నావిలమై యుండునట్లు ♦ అత్యాహ్లాదమునన్. ౨౨

వ. అని పలికి నారాయణుండె హిరణ్యగర్భుండును రుద్రుండును ననుజీవుల కంతరాత్మయయ్యును స్వావతారరూపంబునను జగంబులకు జన్మస్థితిలయంబుల నొనర్చుననియు, నందు సాక్షాద్వాసుదేవభక్తియే మోక్షోపాయం బనియు, దచ్ఛరీరభూతు లైనచతుర్ముఖాదులయందలిభక్తియోగం బంతవంతంబు లైనసత్యాది లోకంబులం బొందించు ననియు, జీవశరీరకుండై తద్రూపంబునం గానంబడినను గర్తృత్వభోక్తృత్వాదికర్మంబులు జీవగతంబులుగాని పరమాత్మగతంబులుగా వనియు, శరీరధర్మంబులు శరీరికిం జెల్ల వనియు నెఱింగింపం దలంచి సూతుండు వెండియు ని ట్లనియె. శ్లో. ౨౨

క. ఇల సృష్ట్యాదు లొనర్చెడు । నలినజరుద్రాదు లుండ • నారాయణునం
దలిభక్తియె మోక్షంబును । గలిగించునుపాయ మెట్లు • గాఁ దగు ననిన౯. ౨౨

౨౨ ఉ. ప్రాకృతముల్ గుణంబు లట • వాని శరీరముగాఁగఁ గూడి తా
నేకవిధిం జెలంగుచు ర • మేశుఁ డుమేశుఁడు భారతీశుఁ డం
చాకృతు లాఖ్య లొప్ప నవ • నాదులఁ జేయుఁ బురాణపూరుషుం
డాకమలేక్షణుం డొసఁగు • నందు శుభంబులు సత్త్వమూర్తియై. ౨౬

చ. పొగ జనియించుఁ దొల్దొలుతఁ • బుట్టెడుఁ బిమ్మట నగ్ని పార్థివం
బగునొకకట్టెనుండి యటు • లయ్యు ననర్హము ధూమ మూర్ధ్వలో
కగతికి వహ్ని యర్హుఁడగు • నట్టులె ప్రాకృతమయ్యు సత్త్వ మొ
ప్పుగ నిడు ముక్తి నట్టు లిడఁ • బోవు రజస్తమముల్ దలంపఁగ౯. ౨[illegible]

గీ. అట్లుగావునఁ దొల్లి మ • హర్షు లెల్ల
దారితరజస్తమస్క స • త్త్వప్రవిష్టు
హరిని గొల్చిరి వారల • కరణిఁ గొలుచు
ఘనులు తప్పక శ్రేయంబుఁ • గాంచఁగలరు. ౨౯

౨౩ చ. అమితరజస్తమోగుణమ • యంబులు ఘోరతరాకృతుల్ మహో
గ్రములు సమగ్రసాధ్వసని • కారవికారవిచారహేతుభూ
తము లగుభూతరాజములఁ • దాగ్గమునఁజేసి యసూయఁ బాసి మో
క్షము మదిఁ గోరి కొల్చెదరు • సాధులు శౌరిశుభావతారముల్. ౩౦

౨౪ మ. తమచందాన రజస్తమోగుణములం ౯ దళ్కొత్తుచుంట౯ సతం
బు మనంబందు రజస్తమోగుణమయా ౯ త్మల్ గొల్తు రత్యంతసం
భ్రములై భూతగణేశుల౯ బితరుల౯ ౯ బ్రహ్మాదుల౯ మానవుల్
దమకు౯ శ్రీయును నాధిపత్యమును సం ౯ తానంబుఁ గాంక్షించుచు౯. ౨౬

వ. మఱియుఁ బూర్వోత్తరభాగంబులు తత్ప్రతిపాదకంబు లగుటంజేసి వేదంబులు వాసుదేవపరంబు, లగ్న్యాదిదేవతాశరీరకతదారాధనస్వరూపంబు లగుటంజేసి, యాగంబులు వాసుదేవపరంబులు, రుద్రేంద్రాద్యసంభావ్యమానంబులును దదేక

విషయంబు లగుటంజేసి యోగంబులు వాసుదేవపరంబులు. వైదికపూర్వ
భాగోపబృంహణాత్మకంబులు గానఁ దదారాధనాత్మకంబు లగుటంజేసి స్మార్త
కర్మంబులు వాసుదేవపరంబులు. ప్రకృతిపురుషశరీరకతద్విషయకంబు లగుటం
జేసి కపిలాద్యాగమోక్తజ్ఞానంబులు వాసుదేవపరంబులు. తదేకారాధనస్వరూ
పంబు లగుటంజేసి మన్వాదిస్మృత్యుక్తములును కృచ్ఛ్రచాంద్రాయణప్రాయో
పవేశాదికంబులు నైనసకలతపంబులును వాసుదేవపరంబులు. పెక్కేల వైదిక
స్మార్తంబు లగుసమస్తధర్మంబులును దత్ప్రాప్యంబు లగుగతివిశేషంబు
లును వాసుదేవపరంబులుగా నెఱుఁగునది యని చెప్పి సూతుండు వెండియు
సమ్మునుల కిట్లనియె. శ్లో. ౨౮ ౨౯

౨౯ గీ. అతఁడే సూక్ష్మచిదచిత్స ♦ మేతుఁ డగుచు
సృష్టికిం దొల్లి యొక్కఁడై ♦ చెలఁగి గుణమ
యంబుఁ దనకు శరీరంబు ♦ నైనప్రకృతి
యందుఁ జొచ్చియుఁ దా నంత ♦ రాత్మ యగుచు. 30

గీ. కార్యకారణరూపము ♦ గా మహత్తు
మొదలుకొని పృథ్వివఱకు మా ♦ ర్పున నెసంగు
మాయఁ జొచ్చి యాగతి సృష్టిఁ ♦ జేయుచుండు
జగము దానిగుణంబులం ♦ దగులువడక. 3౧

మ. తనమాయన్ రచితంబులై యెసఁగునీ ♦ దైవాదిదేహంబులం
దును జీవాత్మలతోడఁ గూడుకొని త ♦ త్తన్మూలంబునం జొచ్చి య
వ్వనజాక్షుండు తదీయధర్మములతో ♦ వర్తించువాఁడుం బలెన్
దనరుం గావున వాసుదేవపరమై ♦ తత్సర్వముం గ్రాలెడున్. 3౨

సీ. వినుఁడు ప్రాకులకన్న ♦ వేఱయి విశ్వాత్ముఁ డగునగ్ని యన్నింటి ♦ యందు నొక్క
విధమువాఁ డయ్యుఁ దన్ ♦ వెలయుచున్ ప్రాకు,లాదిగాఁ దగువాని ♦ యందుఁ బెక్కు
గతుల వెలింగెడు ♦ కరణి జీవుండు జ్ఞా, నానందరూప మొ ♦ప్పార నొక్క
పగిది నొప్పారియుఁ ♦ బ్రాకృతదేహంబులను బెక్కువిధములఁ ♦ దనరుచుండు

గీ. నట్లు జీవశరీరుఁడై ♦ యచ్యుతుండు
నొక్కఁడయ్యును జీవాత్మ ♦ నొంది ప్రకృతి
నమరి దేవాద్యనేకభే ♦ దములు గల్గు
వాని చందంబునం గాన ♦ వచ్చుచుండు. 3౨

3౨ గీ. సంతతంబు విశ్వాత్ముఁడౌ ♦ శౌరి భూత
ములును సూక్ష్మంబు లింద్రియం ♦ బులును నాత్మ
యనుపదార్థంబులను గొని ♦ తనయొనర్చి
నట్టిదేవనరాదిదే ♦ హంబులందు. 33

గీ. చొచ్చి జీవశరీరుఁడౌ ♦ చు మఱి జీవ
మూలమునన పృథివ్యాది ♦ భూతగుణము
లైనగంధాదివిషయంబు ♦ లనుభవించు
నట్లు పుణ్యపాపంబులు ♦ నాచరించు. శ్లో. 33

గీ. అనయము లోకకర్త యగు ♦ నయ్యఖిలేశుఁడు శౌరి కర్మబం
ధనములఁ గ్రాఁగుజీవసము ♦ దాయముఁ బ్రోవఁగ శుద్ధసత్త్వముం
దనరఁగఁ బూని లీలమెయి ♦ దైవతమానుషతిర్యగాదులం
దెనయుశుభావతారముల ♦ నెత్తి జగమ్ముల నేలుచుండెడిన్. 34

3 వ యధ్యాయము

వ. అని యిట్లు సత్త్వప్రవర్తకుం డైన పుండరీకాక్షునియందలి భక్తియోగంబు మోక్షప్రదంబగుట భగవదీయ ప్రబంధంబు శ్రోతవ్యం బని ప్రతిష్ఠించి యవతారప్రయోజనంబు నెఱింగించి యనంతంబు లైనయయ్యవతారవిశేషంబులును దచ్చరిత్రంబులును దెలుపువాఁడై సూతుండు శౌనకాదులం గాంచి వెండియు నిట్లనియెఁ.

గీ. జగముల సృజింప నెంచి యా ♦ శౌరి జీవ
కలితమై యొప్పి పదియాఱు ♦ కళలచేతఁ
దనరి మహదాదికసమష్టి ♦ తత్త్వరూప
మైనరూపమునం బొందె ♦ నాదియందు. ౧

ఉ. అంబుధిఁ బవ్వళించి యఖి ♦ లాత్ముఁడు శ్రీరమణుండు యోగని
ద్రం బొలుపొందుచుండఁగ ♦ హరి దప్రతిమానతదీయనాభిప
ద్మంబునఁ బుట్టె లోకసము ♦ దాయము సృష్టియొనర్చువారి కె
ల్లం బతియై పితామహుఁ డై ♦ లర్చెడునాలుగుమోముదమ్ములన్. ౨

చ. తనకు శరీర మౌప్రకృతిఁ ♦ దార్కొనునాపరిణామజాతముల్
మునుకొని యిమ్మహాభువన ♦ ముల్ సకలంబు నొనర్చె నీశ్వరుం
డను వగువానిరూప మది ♦ యంతయుఁ గేవలముల్ విశుద్ధస
త్త్వనిభృతమై తనర్చు సత ♦ తం బనిరుద్ధసమాఖ్య నొప్పుచున్. ౩

సీ. అలరారు నెయ్యది ♦ యద్భుతంబై భుజా, చరణోరుముఖసహ ♦ స్రములతోడఁ
దనరారు నెయ్యది ♦ దర్శనీయంబయి, శ్రవణకంధరసహ ♦ స్రములతోడఁ
గొమరారు నెయ్యది ♦ యమలినంబై విలో, చననాసికాసహ ♦ స్రములతోడఁ
బొలుపారు నెయ్యది ♦ లలితమై విలసిత, స్వర్ణభూషణసహ ♦ స్రములతోడ

గీ. నట్టిదేవాదిదేవు ది ♦ వ్యానవధిక । నిరతిశయనిత్యకళ్యాణ ♦ నిర్మలాని
రుద్ధరూపంబు విజ్ఞాన ♦ రూఢబుద్ధి।సూక్ష్మదర్శులు నిరతంబుఁ ♦ జూచుచుంద్రు. ४

వ. సకలావతారంబులకు నిదానం బైనయయ్యనిరుద్ధరూపంబు జగత్కర్త యగు పితామహుని జన్మంబునకును గారణ మగుటం జేసి సర్వలోకాంకురంబు నప్రాకృతంబు నవ్యయంబు నై ప్రకాశించుచుండు. నయ్యనిరుద్ధుండు స్వకీయంబు లైన యంశాంశంబులచేత సురనరతిర్యగాదిసకలజంతుసృష్టిం గావించుచుండు. నదీయావతారంబు లనంతంబు లం దేకవింశత్యవతారంబుల వక్కాణించెద నాకర్ణింపుండని సూతుండు మునీంద్రుల కిట్లనియె. శ్లో. ౫

—* సూతుండు భగవంతుని యేకవింశత్యవతారములను వర్ణించుట. *—

౨౮ సీ. నాభిపద్మమున జ ♦ న్మంబుఁ గన్నచతుర్ముఖుని శరీరంబుగా ♦ ననుగమించి యనఘసనత్కుమా ♦ రాదిమునీంద్రుల, యాకారముం గొని ♦ యవతరించి యఖిలదోషనిధాన ♦ మని నిరూపింపఁగ, సంసారఘోరపా ♦ శములఁ ద్రుంచి కామరోషాదులం ♦ గదలనీయక పట్టి, యూర్ధ్వరేతస్కుఁ డై ♦ యొప్పుఁ గాంచి

గీ. యంతరాయములకు ♦ నలఁగక తొలఁగక । జ్ఞానమూర్తి యగుచు ♦ లోనఁగనుచు నవని బ్రహ్మచర్య ♦ మాచరించెను బ్రహ్మ । ధరుఁడు దొల్తటియవ ♦ తారమందు. ౬

౩౦ సీ. లోకంబు లన్నియుఁ ♦ జీకాకునొందఁ జ, రించుదుష్టులను శి ♦ క్షించుకొఱకుఁ దనయంద భారమం ♦ తయు వైచి భక్తిఁగా, వించుసజ్జనుల ర ♦ క్షించుకొఱకుఁ బరిపాలకుఁడు లేమిఁ బరితాపమున దేవు, రించుధర్మమును బా ♦ లించుకొఱకుఁ బాతాళమునఁ గూలి ♦ పలవించుభూదేవి, లీలఁ బైకెత్తి లా ♦ లించుకొఱకు

గీ. నఖిలలోకవిభుఁడు ♦ యజ్ఞేశ్వరుఁడు శౌరి । ఘోరఘుర్ఘురాతి ♦ ఘోషభీష ణోరువీర మొప్పు ♦ వారాహరూపంబుఁ । దాల్చె రెండవయవ ♦ తారమందు. ౭

సీ. పరిదృశ్యమానమై ♦ పరఁగు నీజగ మెల్ల, నారాయణునకు శ ♦ రీర మంచుఁ దద్వ్యతిరిక్త మిఁ ♦ త యు లే దగుట వాని, గొల్చిన ముక్తి జే ♦ కూరు నంచు నిష్కామచిత్తులై ♦ నిరతంబు వైదిక, స్మార్తకర్మలు సేయఁ ♦ జను నటంచు మహితనివృత్తి ధ ♦ ర్మపరాయణులకుఁ బ్ర, వృత్తిధర్మము సేయు ♦ టె గ్గటంచుఁ

గీ. దెలుపుపాంచరాత్ర ♦ దివ్యశాస్త్రముఁ బ్రవ । ర్తింపఁ జేసె జగతి ♦ దివ్యమౌని యైననారదునికు ♦ భాకారమును బూని । శౌరి మూఁడవయవ ♦ తారమందు. ౮

సీ. ధర్మాత్ముఁ డై యొప్పు ♦ ధర్మునివలన న, మూర్తిగర్భంబునఁ ♦ బుట్టి వంది నరు లెల్లరు "నరుండు" ♦ "నారాయణుం" డను, పేరులం బిలువగాఁ ♦ బెంపుఁ గాంచి కారుణ్యవాత్సల్య ♦ గాంభీర్యశౌర్యాది, మంగళగుణముల ♦ మహిమఁ దనరి తగ శిష్యగురువులుఁ ♦ దానయై మంత్రమం, త్రార్థముల్ గృపఁ దెలి ♦ యంగఁ జెప్పి

గీ. శమదమాదిసత్త్వ ♦ సంపన్నులై మహా । ద్భుతము భూతహితము ♦ దుశ్చరంబు నైనమేటితపము ♦ నాచరించె రమావి । హారి నాల్గవయవ ♦ తారమందు. ౯

సీ. కర్దమువలనఁ ద ♦ త్కామిని యగుదేవ, హూతిగర్భంబునం ♦ దుద్భవించి మునులు "జేజే" యని ♦ వినుతు లొనర్పఁగాఁ, గపిలనామంబున ♦ ఘనత కెక్కి

స్వస్వరూపంబున ♦ భాసిల్లుసిద్ధుల, కందఱ కధిపతి ♦ యై దలిర్చి
కాలక్రమమున సాం♦ఖ్యము ప్రవర్తకులు లేమిని దిరోహితమౌట ♦ మిగులఁ దెలిసి
గీ. ప్రకృతిమహదాద్యనేకత ♦ త్త్వములనున్న। రూపున నెఱుంగ సిద్ధవ ♦ ర్యుఁడయి యొప్పు
నాసురికిఁ దెల్పె నచ్యుతుం ♦ డరసి సాంఖ్య। తంత్రమెల్లనైదవయవ ♦ తారమందు. ౧౦

సీ. అత్రిమహర్షి సం ♦ ప్రార్థింపఁ దత్పత్ని, యనసూయకుఁ గుమారుఁ ♦ డై జనించె
నఖిలజనంబు మే ♦ లని సన్నుతింప ద, త్తాత్రేయుఁ డనఁ గీర్తి ♦ వతిశయిల్లెఁ
బ్రహ్లాదముఖ్యుల ♦ కాహ్లాద మెసఁగ న, ధ్యాత్మవిద్యను దెలి ♦ యంగఁ జెప్పె
నాత్మపరాత్మయా ♦ థాత్మ్య మలరఁ గన, గల్గ యెఱింగించి ♦ యలరఁ జేసె
గీ. నిగమనిగమాంతవిజ్ఞాన ♦ నిరతిఁ జూపి। యార్యనివహంబునకు విస్మ ♦ యంబుఁ గూర్చెఁ
గరుణఁ గాపాడె ధర్మమా ♦ ర్గంబు నెల్ల। వారిజాక్షుఁ డాఱవయవ ♦ తారమందు. ౧౧

సీ. "రుచి" యనువానిచం ♦ ద్రునకుఁ దద్భామిని, యాకూతికి సుతత్వ ♦ మందినాఁడు
యజ్ఞస్వరూపుఁడు ♦ యజ్ఞేశ్వరుండౌట, "యజ్ఞుడు" నాఁ బేర ♦ నలరినాఁడు
పుంభావ మరదిన ♦ భూతదయ యనంగ, నెల్లదిక్కులఁ గీర్తి ♦ నెసఁగినాఁడు
ధర్మమార్గంబు సుం ♦ తయుఁ దప్పిపోకుండు, రీతిఁ జక్కఁగఁ బ్రవ ♦ ర్తించినాఁడు
గీ. యాముఁ డాదిగ సురసమూ ♦ హంబుతోడ। సర్వవిధముల స్వాయంభు ♦ వాంతరంబుఁ
బాలన మొనర్చినాఁడు పా ♦ పంబులెల్లఁ। దలఁగ శౌరి యేడవయవ ♦ తారమందు. ౧౨

సీ. ఆగ్నీధ్రునకుఁ బుత్రుఁ ♦ డై యొప్పు నాభికి, మేరుదేవికిని గు ♦ మారుఁడయ్యె
మునిజనర్షభుఁ డీతఁ ♦ డని తెల్పువిధమున, ఋషభుఁ డనెడు పేర ♦ నెసక మెసఁగెఁ
బరమయోగులలోనఁ ♦ బరమోత్తముఁడు నాఁగ, నధ్యాత్మయాథాత్మ్య ♦ మధికరించె
నింద్రుఁ డోర్వక యనా ♦ వృష్టిఁ గల్పింప యో, గబలంబున సువృష్టిఁ ♦ గలుగఁ జేసె
గీ. సకలకర్మిష్ఠులకు ననుష్ఠాన యోగ్య। మగుచు సకలాశ్రమస్థులు ♦ నభినుతింపఁ
దనరు ధర్మమార్గముఁ దెల్పె ♦ దయను బరమ। పూరుషుం డెన్మిదవయవ ♦ తారమందు. ౧౩

సీ. హుంకారమున వేను ♦ నింకించి నట్టిమ, హర్షులప్రార్థనం ♦ బాదరించి
ధర్మముఁ బాలింపఁ ♦ డగినవారలు లేమి, నవయుచుండెడు లోక ♦ మువధరించి
వీరాధివీరుఁడై ♦ విమలశీలుండైన, పృథుచక్రవర్తియా ♦ కృతి వహించి
గోరూపధారిణి ♦ యై రహించెడుభూమి, వలన సమస్తౌష ♦ ధులను బితికి
గీ. దాన దండంబునం దమం ♦ దముదమందు। ప్రియతముఁ డటంచు నెల్లరుఁ ♦ బ్రేమపడఁగ
లోచనోత్సవమెంతయు ♦ నాచరించె। దయను హరి తొమ్మిదవయవ ♦ తారమందు. ౧౪

సీ. మహితమహాచాక్షుష ♦ మన్వంతరంబున, భయదమై వర్తిల్లు ♦ ప్రళయ మరసి
కనుచుండఁగా క్షణ ♦ క్షణము నంతంతకుఁ, బ్రబలినమత్స్యరూ ♦ పంబు నొంది
సత్యవ్రతుండైన ♦ సత్యవ్రతునియందుఁ, గరుణాకటాక్ష వీ ♦ క్షణముఁ బరపి
తనర వైవస్వత ♦ మనువుగా నతని స, మగ్రచిత్తమున న ♦ నుగ్రహించి

గీ. ధాత్రితలంబెల్ల నొకనావ♦గా నొనర్చి। యందు నాతని నెక్కించి ♦ యఖిలలోక
మూలకారణుఁడగుమహా♦పూరుషుండు। శౌరిరక్షించెదశమావ♦తారమందు. శ్లో. ౧౧

సీ. ఖలహాలాహలసమ♦గ్రఫణాగ్రములతోడఁ, దనరువాసుకి దరి♦త్రాడుగాఁగ
దరులతాభారబం ♦ ధురమైనమంధర, వసుమతీధరము క♦వ్వంబుగాఁగ
నత్యంతదీక్షాస ♦ మంచితుల్ దేవదే,వారాతులును ద్రచ్చు ♦ వారుగాఁగ
సమయోచితముగ స♦ర్వముఁ దెల్పుచుం దాను, సకలకార్యోపదే♦శకుఁడుగాఁగ

గీ. లోలకల్లోలమాలికా ♦ కీలితంబు । పాలసంద్రంబుఁ ద్రచ్చెడు ♦ పట్టునందు
నచ్యుతుఁడుకూర్మమైక్రుంగుకొనట్టినగముఁ। దాల్చెఁబదునొకండవయవ♦తారమందు. ౧౬

సీ. క్రొక్కారుమెఱుఁగులఁ♦ గ్రుమ్మరించెడుమేన, నలరారుపచ్చని ♦ వలువతోడ
నందమ్ముగాఁ దమ్మి♦లం దమ్ములనిపించు,కందమ్ముల వెలార్చు♦కరుణతోడఁ
బున్నమచందురుఁ♦బోలునెమ్మొగమున, సొగసులూరెడు చిఱు ♦ నగవుతోడ
దగదగమెఱయునం ♦ దంపుబంగరుకుండ,లముల నొప్పారు క♦ర్ణములతోడఁ

గీ. గరమునందు నమృత ♦ కలశంబు రాణింప। విమలవైద్యవిద్య ♦ విస్తరింప
జలధినుండి వెడలెఁ ♦ జక్రి ధన్వంతరి । పేర ద్వాదశావ♦తారమందు. శ్లో. ౧౨

సీ. తొంగలిఱెప్పలం ♦ ద్రోయుకన్నుంగవ, సొగసుగాఁ గ్రేగంటఁ ♦ జూచిచూచి
కులుకుబిత్తరిగబ్బి ♦ గుబ్బలఁబయ్యెదఁ, జానొప్ప నపుడప్పు ♦డార్చిజార్చి
నిండుజాబిల్లివె ♦ న్నెలలఁ జల్లెడుమోముఁ, జిఱునగవులఁ గూర్మి♦ నెఱపినెఱపి
పవడంపుఁగెమ్మోవిఁ ♦ బానకం బూరించు, చెలువునం గెంగేలుఁ ♦ జేర్చిచేర్చి

గీ. మోహినీస్వరూప♦మునుబూనియసురుల। కెల్ల మఱపుఁగూర్చి♦ యిచ్చె నమృత
మమరులకుముకుందు♦డాత్మానందమొం।దఁగ త్రయోదశావ♦తారమందు. శ్లో. ౧౨

సీ. నాకంబుమీఁద దు ♦ ర్లోకదౌష్ట్యమున దం,డెత్తినాఁ డమరుల♦ మొత్తినాఁడు
అలఘునిష్ఠాగరి ♦ ష్ఠులు మునీంద్రుల సమీ,పించినాఁ డెంతయు♦నొంచినాఁడు
విష్ణుధర్మంబులు ♦ విన్నంతనే యాడుఁ,గఱచినాఁ డన్నియుం ♦ జెఱచినాఁడు
హరిభక్తుఁ బ్రహ్లాదు ♦ నాత్మసుతుం జెడఁ,దిట్టినాఁ డాయాస ♦ పెట్టినాఁడు

గీ. కనకకశిపుఁ డట్టి♦ఖలుని దుఃగను జూప । లల్లువాఁడు జీల్చు ♦ నట్లు జీల్చె
నఖములనుముఖారి♦నరసింహుఁడైను హా।ధ్ధతిఁజతుర్దశావ♦తారమందు. శ్లో. ౧౮

సీ. అసురులు చెలరేగి ♦ యఖిలసంపదలకుఁ, బాప వేల్పులు పడు ♦ పాట్లు జూచి
కొమరులగతికినై ♦ కుంది తపించిన,యదితిభక్తికిఁ జాల ♦ హర్షమొంది
వామనమూర్తియై ♦ ప్రేమను దొల్కాడ, నామెగర్భంబునం ♦ దవతరించి
బలిచక్రవర్తియ♦ధ్వరవాటికకు నేగి, ధీరవాక్యముల సం ♦ తృప్తిఁ గొల్పి

గీ. మూఁడడుగులర్థిఁగోరి తో♦డ్తోడవిష్ణు। వంతకంతకు నధికుఁడై ♦ యఖిల మాత్ర
మించి త్రైలోక్యరాజ్యము♦ర్వించె నృత్ర। వైరికెలమిఁబొంచదశావ♦తారమందు. ౧౯

సీ. మహితసాత్త్వికశిఖా ♦ మణి యైనజమదగ్ని, మునికిఁ బుత్రుండుగా ♦ జననమొంది
వేదంబు మఱి ధనుర్వేదంబు నిది బ్రాహ్మ్య, మిది క్షాత్ర మని జగం ♦ బెన్న నేర్చి
యనదయాగోమాత ♦ నపహరించిన మదో, న్నతకార్తవీర్యకం ఠంబుఁ దఱిగి
యనపరాద్ధుని దన ♦ యనుఁగుఁదండ్రిని వధిం, చినతత్కుమారులఁ ♦ జెండివైచి

గీ. బ్రహ్మకులము నేఁచు ♦ పాపుల నృపుల ము । య్యేఁడుమాఱులడఁచి ♦ యిలను క్షత్ర
రహితఁ జేసెఁ బరశు ♦ రాముఁడై శ్రీజనా । ర్దనుఁడు షోడశావ ♦ తారమందు. శ్లో. ౨౦

సీ. సర్వజ్ఞుఁ డగుపరా ♦ శరమహర్షికి సత్య, వతియందుఁ బుత్రరూ ♦ పమునఁ బొడమి
జన్మంబుతోన వి ♦ జ్ఞానస్వరూపుఁడై, బాదరాయణుఁడు నాఁ ♦ బ్రథితి కెక్కి
పరమార్థ మెఱుఁగంగ ♦ నరులకు బుద్ధు, లత్యల్పంబు లైయుంట ♦ నాత్మఁ దెలిసి
ఋగ్యజుస్సామాద్య ♦ నేకశాఖలతోడ, వేదవృక్షంబును ♦ వెలయఁ జేసి

గీ. స్వస్వరూపానుసంధాన ♦ సరణిఁ దెల్పి । యుద్ధరించె జగంబు న ♦ చ్యుతుఁడు పెక్కు
వ్రాసె నితిహాససూత్రపు ♦ రాణములను । దయ దలిర్ప సప్తదశావ ♦ తారమందు. ౨౧

సీ. అవతరించె సమస్త ♦ దివిజకార్యముఁ దీర్ప, భూమిపై దశరథ ♦ రాముఁడగుచు
గార్హస్థ్యధర్మ సం ♦ గతికిఁ దా మార్గద, ర్శకుఁడయ్యె జానకీ ♦ రాముఁడగుచు
నాచరించెను బెక్కు ♦ లబ్ధిబంధాదివి, క్రమములఁ గోదండ ♦ రాముఁడగుచు
దశకంఠకంఠని ♦ ర్దళనంబుఁ గావించి, రాణించెఁ జయరమా ♦ రాముఁడగుచు

గీ. సకలజనులకు లోచనో ♦ త్సవముగాఁగ । గ్రాలె రమణీయపట్టాభి ♦ రాముఁడగుచుఁ
బ్రణతసద్భక్తహృదయాభి ♦ రాముఁడైన । శౌరి పదునెన్మిదవయవ ♦ తారమందు ౨౨

సీ. శీలసంపన్నమై ♦ చెలఁగుయాదవవంశ, వనధిఁ జద్రుం డన ♦ జననమంది
యనయంబు బలముచే ♦ నభిరాముఁడై యుంట, బలరాముఁ డనుపేర ♦ బాగుమీఱి
లోకకంటకులై వె ♦ లుంగుప్రలంబాది, దైత్యులశిరములం ♦ దఱిగివైచి
హలధారియై మనో ♦ హరమహాద్భుతవిచి, త్రములైన పెక్కుకృ ♦ త్యము లొనర్చి

గీ. సాధుజనులపాలిటిపారి ♦ జాతమై య । రాతిజనులపాలిటిధూమ ♦ కేతువై ది
గంతములయందుఁ గీర్తివి ♦ శ్రాంతుఁడయ్యె । శౌరి పందొమ్మిదవయవ ♦ తారమందు. ౨౩

సీ. మృద్భక్షణవ్యాజ ♦ మెసఁగించి తల్లికి, వదనంబుఁ దెఱచి వి ♦ శ్వంబుఁ జూపె
నటుకులం దినువ్యాజ ♦ మమరించి యఖిలార్థ, సిద్ధిఁ జేకూర్చెఁ గు ♦ చేలునకును
బాండవరక్షణ ♦ వ్యాజముఁ గల్పించి, దుష్టభూజానులఁ ♦ ద్రుంచివైచెఁ
బార్థుని బురికొల్పు ♦ వ్యాజముఁ బూని య, ధ్యాత్మరహస్యంబు ♦ లానతిచ్చె

గీ. గోపబాలురతో లీలఁ ♦ గూడువ్యాజ । మెలమిఁ గొని భక్తసౌలభ్య ♦ మెల్లఁ దెలిపె
యదుకులంబున శ్రీకృష్ణుఁ ♦ డన జనించి । శౌరి యిర్వదియవ యవ ♦ తారమందు. ౨౩

సీ. అఖిలకల్మషముల ♦ కాస్పదంబై క్రమ, క్రమముగాఁ గలి వచ్చు ♦ గతి నెఱింగి
యం దాస్తికజ్ఞాన ♦ మనుసరింపక యుండు, సురవిరోధులయిన ♦ నరులఁ దెలిసి

యంతములేనిమ ♦ హామోహావారాశి, నవ్వారిముంపఁగా ♦ నాత్మఁ దలఁచి
యనువుగా మధ్యగ ♦ యా ప్రదేశమునందు, జినసుతుఁడనయుఁడై ♦ జననమంది
గీ. వెడలి తజ్జనములనెల్ల ♦ విమతబోధ|సలిపి ముగ్ధులఁ గావించి ♦ కలఁచినైచు
బుద్ధుఁ డను నామమున మహా♦పూరుషుండు|తనర నేకవింశత్యవ♦తారమందు. ౨౪
వ. ఇయ్యవి భగవంతునియేకవింశత్యవతారంబు లని పలికి సూతుండు మఱియు
ని ట్లనియె. ౨౫
చ. జలజదళాయతేక్షణుఁడు ♦ సర్వజగత్పతి శౌరి యాపయిం
గలికృతసంధిఁ బ్రాయికము ♦ గా ధరణీశ్వరులెల్లఁ జోరులై
యలరుటఁ గాంచి విష్ణుయశుఁ ♦ డన్ ద్విజవర్యునకుం గుమారుఁడై
చెలఁగుచుఁ గల్కిమూర్తియనఁ ♦ జెందు నఖండపరాక్రమంబునన్ ౨౬
మ. విమలాంభస్సుల నాసరస్సువలనన్ ♦ విచ్చేయునాకాల్వ ల
ట్లమలాత్ముం డనిరుద్ధమూర్తివలనన్ ♦ హార్యోంఁదుదివ్యావతా
రము లుర్విం దనరారుచుండు వివిధా ♦ ర్థంబుల్ విశిష్టంబు లు
త్తమముల్ పెక్కు లసంఖ్యముల్ శుభదముల్ ♦ ధరైకవర్మంబులై. ౨౭
సీ. మహనీయులై మహా ♦ మంత్రమంత్రార్థంబు, లరసినయవ్వసి♦ష్ఠాదిఋషులు
నాత్మపరాత్మయా ♦ థాత్మ్యంబుఁజక్కఁగా, నవధరించినశ్రీశు♦కాదిమునులు
విధివిధానంబుగా ♦ వివిధాధ్వరంబుల, నాచరించినమహేం ♦ ద్రాదిసురలు
ధర్మమార్గంబు నిం♦తయును దప్పక చరిం, చినప్రియవ్రతముఖ్య♦మనుతనయులుఁ
గీ. బావనస్వాంతు లగుపితృ♦దేవతలును|సాధులై నదక్షాదిప్ర ♦ జాపతులును
వేయునేటికి నెల్లరున్ ♦ వెలసి రిట్టు|లఖిలకారణుఁడగుహరి♦యంశములను. ౨౮
గీ. హరికి నంశావతారము ♦ లైనవీరు|నరయఁ బూర్ణావతారమై♦యలరుచుండు
కృష్ణభగవానుఁడును దేవ♦రిపులఁ ద్రుంచి|జగముఁ బ్రోచుచుండురుయుగ♦యుగమునందు.
గీ. వారిజాక్షునియీయవ ♦ తారములర|హస్యమును రేపుమాపు స♦మాహితైక
మానసంబునఁబఠియించు♦మానవుండు|భయదసంసారదుఃఖముల్ ♦ బాయుచుండు. ౨౯
వ. అని పలికి కేవలము రామకృష్ణాద్యవతారాత్మకం బగు రూపంబుగాక ప్రకృతి
గుణవైషమ్యమూలకంబు లగుమహదాదులచే విరచితం బైనపరిదృశ్యమాన
ప్రపంచం బంతయు భగవద్రూపం బని యెఱింగించువాఁడై సూతుండు మఱియు
ని ట్లనియె. ౩౦
౩౧గీ. అరయఁబ్రకృతిగుణంబులైపరఁగెడుమహదాదులరచింపఁబడిపరమాత్మయందుఁ
గానఁబడునీప్రపంచము♦జ్ఞానరూపుఁ|డై యరూపుఁ డౌవానిరూ♦పై యెసంగు.
౩౨ గీ. ఆకసమునందు మేఘంబు ♦ లట్టు లనిల|మందుఁ బార్థివధూళియ♦ట్లజ్ఞజనుల
చేత నారోపితంబగు ♦ జీవునందు|దృశ్యమంతయుఁద త్తచ్ఛ ♦ రీరముగను. ౩౧

సీ. ప్రకృతికిఁ బ్రత్యగా♦త్మకుఁ బరబ్రహ్మ మచ్యుతుఁ డాత్మగాఁడను♦చుండువారి
నమరత్వమానవ ♦ త్వాదిక ప్రకృతియే, యాత్మగా మనమునం♦దరయువారి
నారాయణునకు శ ♦ రీరంబుగాఁడు జీవుఁడు స్వతంత్రుం డని ♦ నుడువువారి
ధరియించుచుండు ని♦త్యంబును బ్రత్యగాత్మయె ప్రకృతి నటంచుఁ♦దలచువారి

గీ. నెఱుకలేనివారలనుగా ♦ నెంచవలయు। జీవులును దేహములును ల♦క్ష్మీమనోవి
హారునకు శరీరంబగు♦న నెడువారి। నెఱుకగల్గువారలనుగా♦నెంచవలయు ౩౧

33 సీ. అచిదాత్మకంబయి ♦ యలరారునీదృశ్య,విశ్వంబుకన్నను భిన్నమగుచుఁ
బ్రకృతివిధంబున ♦ బహువిభక్తగుణాళి,చేత స్థూలత్వంబుఁ ♦ జెందఁబోక
కార్యకారణదశా ♦ గతమహాప్రధానంబు,గతిని దృష్టంబును ♦ శ్రుతముఁ గాక
యక్కారణమున బా ♦ హ్యంబులైతనరునిం,ద్రియములకును గోచ♦రింపరాక

గీ, యలరువస్తువు జీవాత్మ♦యనగ నొప్పు।నదియుఁ బ్రకృతిసాంగత్యము♦నంది సారె
సారె జన్మించు వినుఁడుత♦జ్జనన హేతు। వైనప్రకృతిబంధము వీడు♦నట్టితెఱవు. ౩౨

గీ. కేవలాజ్ఞానమునఁజేసి ♦ జీవునందు। సరగ నారోపితంబులౌ ♦ జన్మనాశ
వములుహరియాత్మయనెడుజ్ఞా♦నమ్ము చేతఁ। బాయుముక్తాత్మరూపంబుఁ♦బడయనగును

గీ. మఱియు మహదాదికార్యస♦మగ్రమాయ। యునుదదీయాభిమానముం♦జనగుణాష్ట
కమునఁదనరిబ్రహ్మానంద♦మమర ముక్తుఁ। డలరుఁబరమపదనివాసు♦లభినుతింప. ౩౩

వ, కావున నేతాదృశజీవస్వరూపస్వభావంబుఁకన్నఁ బరమాత్ముం డగువాసుదేవునిస్వరూపస్వభావంబులు విలక్షణంబులై యొప్పుచుండు నని యెఱుంగునది మఱియు. ౩౪

మ. అనయంబుక్ హరి ప్రత్యగాత్మలటు క♦ర్మాయత్త జన్మంబులక్
గనఁబోఁ డట్టులె పుణ్యపాపమయముల్ ♦ కర్మంబులక్ జేయఁబోఁ
డెనయక్ లీల నొనర్చెడుక్ సకలముక్ ♦ స్వేచ్ఛానుసారంబుగాఁ
దనుహృద్భావల నిల్వరించు చఖిలాం♦తర్వర్తియై నిత్యముక్ ౩౫

౩౪ గీ. సర్వలోకాంతరాత్ముని♦జన్మములును।గర్మములు నిట్లు తనరారుఁ♦గానవాని
నఖిలవేదరహస్యంబు♦లనుచు నెపుడు।నిరుపమజ్ఞానఘనులువ♦ర్ణించుచుంద్రు. ౩౫

౩౫ సీ. నిర్విఘ్నలీలల ♦ నిఖిలప్రపంచంబుఁ, బుట్టించుఁ బోషించుఁ♦ బొరినశించుఁ
గర్తయైయుండియుఁ ♦గామలోభాదుల,తగులం బెఱుంగకెం ♦ తయుఁ దలిర్చు
నఖిలభూతంబులం ♦ దంతర్గతుండయ్యు, నవ్వాని కజ్ఞాతుఁ♦డై యెసంగు
ననయంబుఁ గాలక ♦ ర్మాదులక్ లోఁగొని, సర్వస్వతంత్రుఁడై♦సాగుచుండు

గీ. స్వామియగుచు జ్ఞాన♦శక్తిబలైశ్వర్య।వీర్యతేజములను ♦ వెలయుచుండు
నెఱి షడింద్రియముల♦నెఱుగంగఁ దగినశ।బ్దాదికముల లీల♦ననుభవించు. ౩౬

శా. సంకల్పంబున రూపముల్ శ్రుతిమయాం♦చద్వాక్కులన్ నామముల్
పంకేజాక్షుఁ డొనర్చెడుక్ నటునిలీ♦లక్ వానిలీలాగతుల్

శంకాతంకము లేక యెంతటిమహా ♦ సామర్థ్యముం జూపియుం
బొంకం బారఁ గుబుద్ధి నేపురుషుఁడుం ♦ బోలింప లేఁ డెప్పుడున్. 3౭

3౬ ఉ. మాయకు దూరమై పరమ ♦ మంగళమై నిరతంబుఁ దైలధా
రాయత మైనభక్తి దన ♦ రార నపారపరాక్రముండు నా
రాయణుపాదపద్మమక ♦ రందముఁ గ్రోలుజనుం డవక్రచ
క్రాయుధపాణివిక్రమము ♦ నంతయు స్వాంతమునం దెలింగెడిన్ 3౮

వ. అని పలికి సూతుండు మఱియు ని ట్లనియె. 3౯

మ. జననంబున్ మరణంబు ము న్నగు నెగుల్ ♦ సంధించుసంసారపుం
బుఁగరావృత్తికిఁ బాపుభక్తి ననిశం ♦ బున్ సర్వభూతాత్మయౌ
వనజాతాక్షునియందుఁ బొందుగ మనో ♦ వాక్కాయకర్మంబులన్
దనరం గొల్చుచునుందు) మీరలు మహా ♦ ధన్యుల్ మునీంద్రోత్తముల్ 3౯

క. వినుఁ డిది శ్రీభాగవతం । బనఁ నొప్పమహాపురాణ ♦ మాగమములతో
నెనయగు శ్రీమన్నారా । యణునిచరిత్రానుస్మృతమున ♦ నను రెసుకతసన్ ౪౦

మ. మనసారన్ వినువారికెల్లరకు స ♦ మ్యగ్జ్ఞానముం గూర్చి పా
వనులన్ జేయుచు మంగళావహముతై ♦ భాసిల్లు శ్రీవాసుదే
వునిచారిత్రములెల్లఁ దెల్లములుగా ♦ బోధించుటన్ మంగళా
యనమాదీనిని లోకమోక్షమునకై ♦ వ్యాసుండు జేసెన్ గృపన్ ౪౧

గీ. సద్వివర్శఁ జేసి ♦ సర్వవేదేతిహాసములలోననుండి ♦ సార మొత్తి
చేసి దీని మాని ♦ చెప్పె విజ్ఞానులం దధికుఁడైనశుకున ♦ కాత్మజునకు ౪౧-౪౨

గీ. అనశనవ్రతదీక్షితుం ♦ డగుచు గంగ నునుఁ దన్ బరివేష్టింపఁ ♦ దనరునాప
రీక్షిదవనివల్లభునకు ♦ ఋషివరుండు శ్రీశుకుఁడు దీనినంతయుఁ ♦ జెప్పెఁ గరుణ ౪3

చ. అనుపమతేజుఁ డాశుకమ ♦ హర్షి యటుల్ వినిపించుచుండ నే
నును నట నుండి వింటిఁ దద ♦ నూనకృపం దగ నీపురాణమున్
వినినవిధంబునన్ దెలివి ♦ వెంటను మీ కిదె విన్నవించెదన్
వినుఁడు మహావిచిత్రముఁ బ ♦ వి త్రము శ్రీహరిసచ్చరిత్రమున్ ౪3-౪౪

గీ. ధర్మమూర్తియు విజ్ఞాన ♦ దాతయు నగు । కృష్ణుఁ డాత్మపదంబున ♦ కేగినంత
జ్ఞాననేత్రంబుకలి రాత్రిఁ ♦ గ్రమ్మఁబడిన । నీపురాణార్కుఁ డుదయించె ♦ నిందు [illegible]

౪ వ యధ్యాయము.

వ. అని యిబ్విధంబున సకలపురాణరహస్యజ్ఞానసమేతుం డగుసూతుండు సంభా
షించుటయు బ్రహ్మసత్త్రదీక్షితు లగుసమ్మునులలో [illegible] గులపతియు జ్ఞానవయో
వృద్ధుండును ఋగ్వేదియు నగుశౌనకుం డభినందించుచు నతనిం గాంచియిట్లనియె

త్కరుణాసాగరుతోట విశ్వమునకుం • గల్యాణమున్ లక్ష్మియున్
స్థిరపూర్ణాభ్యుదయంబుఁ గల్గుటకునై ♦ జీవింత్రు ధాత్రీస్థలిన్. ౧౨
చ. అనయము నట్ల యన్యులకు ♦ నన్నివిధంబుల మేలుసేయుచుం
దనరుచునుండు నీతఁడును ♦ దద్దయు నెమ్మనమందు హాయ మం
చనుచుఁ బరోపకారమున ♦ కాకరమై యలరారుదేహమున్
మునివర యేమిహేతువున ♦ భూరమణుండు త్యజించెఁ జెప్పవే ౧౨
క. కడకొని యిద్యోడలను మా।యడిగినయర్థములు మఱియు ♦ నజ్ఞానముచే
నడుగని యర్థములును నే।ర్పడ నన్నియు నింక మాకుఁ♦బలుకుము తండ్రీ! ౧౩
క. శ్రుతివాక్యంబులఁ దక్కఁగ।నితిహాసపురాణపంక్తినెంతయుఁ బారం
గతుఁడ వటంచని నిను సం।తతమును స్వాంతంబునందుఁ♦దలఁచెద సూతా! ౧౩
వ. అనిన విని సూతుం డమ్మహామునుల కి ట్లనియె. ౧౩
మ. ఘనవిజ్ఞానముఁ గూర్చి విశ్వహితమున్ ♦ గావింపఁగా నెంచి సద్
దనుఁడై సత్యవతీపరాశరుల కా♦నందంబు సంధించుచున్ .
జననంబందెను ద్వాపరాంతమున నం♦చద్వేదవేదాంతచిం
తనపారీణుఁడు బాదరాయణుఁడు శ్రీ♦నారాయణాంశంబునన్. ౧౪
ఉ. అమ్మునిచంద్రుఁ డొక్కదిన♦మందు హరిస్మరణంబుతోన క
ల్యమ్మున మేలుకాంచి విమ♦లంబయి యొప్పుసరస్వతీప్రవా
హమ్మునఁ దానమాడి యఘ♦మంతయు నేగఁగ నాచమించి య
ర్ఘ్యమ్ముఁ దమోపహార్తయగు♦నాగమమూర్తి కొసంగి భక్తితోన్. ౧౫
ఉ. చిత్తము సుప్రసన్నమయి ♦ చెన్నలరారఁగ నేకతంబునం
దత్తటభూమి నొక్కవిజ♦నస్థలమందు వసించి దా మహా
ధాత్ముఁ డుపాత్తసర్వనిగ♦మార్థవిదుండు పరావరజ్ఞుఁ డ
త్యుత్తముఁ డత్తబోధనుఁ డ♦నూనజగద్ధిత మూహసేయుచున్. ౧౫, ౧౬.
చ. సతతము వానివాని కను♦సారముగాఁ బరికించి చూచి నం
త్రతియుగమందుఁ గన్గొనఁగ♦రానిజవంబున నేగుకాల మా
యతమయియొప్పుధర్మమున♦కప్పుడునప్పుడు హానివృత్తులన్
క్షితితలమందు నెంతయును♦ జేకుఱఁజేయుచు సాగుచుంటయున్ ౧౭
ఉ. అమ్మహనీయధర్మమున♦కట్లు ఘటించినవ్యత్యయమ్ముచే
నిమ్ముగఁ బంచభూతముల♦నేర్పడుదేవనరాద్యనేకదే
హమ్ములకుం దదన్వితము♦లై తనరారుచునుండుజీవసం
ఘమ్ములకుం గ్రమక్రమము♦గా నిల శక్తి క్షయించుచుంటయున్. ౧౭
సీ. స్వస్వవర్ణాశ్రమా ♦ చారధర్మంబులఁ, గావింప నశ్రద్ధ ♦ గలుగువారు
శ్రద్ధగల్గియుఁ దదా ♦ చరణంబునకు నన,ర్హాత యేర్పడ నశక్తు ♦ లైనవారు

శక్తియుండియు ననుష్ఠానంబువంకఁ బోక, దుష్టబుద్ధులై పరఁగువారు
సద్బుద్ధినొప్పియుఁ గొ జక్కఁగాఁ జేయఁజాలినయంత యాయువు లేనివారు
గీ. నట్లగుట మందభాగ్యులై యనవరతము ఘోరసంసారవారాశిఁ గూలికూలి
దారియుండెన్నఁగానక ధరణిజనములురకదుఃఖంబుచేఁ గ్రస్త చుంపుటయును. ౧౭
ఉ. కాంచి జగజ్జనంబులకుఁ గల్గెడు నెట్లు హితం బటంచు యో
గాంచితదివ్యచి[illegible] సమ్యగ్విస్తృతముఁ [illegible] యోని యో
జించి తలంచి[illegible] [illegible] జేకుఱున[illegible] ప్రశా[illegible]
మి[illegible] [illegible] ౧౮
వ. శ్రేయస్సాధన[illegible] [illegible] [illegible]భాగం,
బుచే బోధనీయంబు[illegible] [illegible] ప్రకాశ్యం
బును, బహుశాఖ[illegible] [illegible]విధు
లనే బోధితంబును [illegible] ప్రజల [illegible]గా నిశ్చ
యించి యంత. ౧౯
శా. భూమిన్ యాగకలాపపద్ధతులు సం[illegible]ంబుగాఁ జెప్పవాఁ
డై మానీశ్వరుఁ డేకరూపమయి యశ్వంతంబుఁ దత్కార్మిక
స్థేమత్వంబును వెల్లడింప విభజంచెన్ వేదమున్ ఋగ్యజు
స్సామాథర్వణనామభేదములతో సార్వజ్ఞ్య మేపారఁగన్ ౧౯-౨౦
గీ. ఇట్లు నాలుగువేదంబు లేర్పరించె। విశ్వహితమును గోరి మునీశ్వరుండు
వ్రాసె నితిహాసములును పురాణములును। విబుధులి[illegible] బంధము వేదమంత్రము. ౨౦
సీ. [illegible] [illegible] [illegible]లాభిధానుల, [illegible] మౌని [illegible]గ్వేదమును
[illegible]
[illegible]
[illegible]
గీ. [illegible]
[illegible] సను నోపు[illegible] ౨౧-౨౨
ఉ. వారికి వారిశిష్యులకు వారలు వారలశిష్యకోటి క
వ్వారలు వారిశిష్యులకు వారలు నిట్టులు వారి వారి క
వ్వారికి శిష్యులై పరఁగువారికిఁ జెప్పిరి స్వీయవేదముల్
వారు విభాగముల్ సలిపి వ్యాప్తిని బొందఁగఁ బెక్కుశాఖలన్ ౨౩
గీ. ఏకవింశతిశాఖల నెసఁగె ఋక్కు। వినుతిఁ గనె నేకశతశాఖలను యజుస్సు
చెలువుమీఱె సహస్రశాఖలను సామ। మొప్పె నవశాఖ లూని నథర్వణంబు. ౨౩
గీ. ఇట్లు దీనవత్సలుఁ డామునీశ్వరుండు। పూని సామాన్య లగుమందబుద్ధులకును
సులభమైనేర్వఁదగునట్లు శ్రుతిని జక్కఁ। గా విభాగించి వ్యాసుఁడై గ్రాలె జగతి. ౨౪

3౮ శా. పాదప్రోద్భవులుం బడంతులు ద్విజ♦ప్రాయుల్ దగ న్నేర్వఁగా
రా ద ప్లాటను వైదికం బయినక♦ర్మప్రాప్యభద్రంబు సం
పాదింపం గల రెట్టు లంచుఁ దలఁపో♦వ్వన్ భారతాఖ్యానమున్
వేదవ్యాసమహామునీశ్వరుఁడు గా♦వించెన్ దయాంభోధియై ౨౫

ఉ. ఆయతినాథుఁ డందఱకు ♦ నన్నివిధంబుల నీవిధంబునన్
శ్రేయము నెల్లకాలమును ♦ జేయుచునుండియు మానసంబునం
బాయనిసంతసంబు గను♦పట్టమి లోకహితానురాగజా.
తాయత మైనయట్టికరు♦ణాంబుధి నెట్టన ముంచివేయగన్ ౨౬

వ. అంతరంగం బప్రసన్నం బైనం గలంగి యమ్మునిపుంగవుండు పరిశుద్ధం బగు సరస్వతీ తీరంబునకుఁ జని యం దొక్కచో విజనప్రదేశంబున వసించి తన విచారంబునకుఁ గారణంబు నూహించుచు నాత్మగతంబున. ౨౭

—* వ్యాసుఁడు తన యసంతృప్తినిగూర్చి విచారించుట *—

మ. వ్రతముం గైకొని భక్తియుక్త మగుని♦ర్వ్యాజాంతరంగంబునన్
హితముం గూర్చెడుదేశికప్రవరులన్ ♦ వేదంబులన్ వహ్నులన్
సతతంబుం బరిచర్యలం దనిపితిన్ ♦ శాఖోపశాఖాసమ
న్వితమై యందఱ కందుబా టగునటుల్ ♦ వేదంబు భాగించితిన్. ౨౮

ఉ. కొంచక శూద్రులున్ సతులుఁ గూడఁ గడున్ గుఱుతించి యున్ విమ
ర్శించియు స్వీయధర్మములఁ ♦ జేకొని యాగతిఁ జక్కఁగా నను
ష్ఠించియు నెల్లచందముల ♦ శ్రేయము లొంద సముంచితోక్తులం
బంచమవేదమున్ దెలియఁ ♦ బల్కితి భారతనామ మొప్పఁగన్. ౨౯

క. నిరతముఁ గొలువడినట్టుల। యరయుదు దేహమున నుండు♦నాత్మయు నంతః
కరణమును బ్రహ్మవర్చస। భరితం బై పావనముగఁ ♦ బరఁగుచునున్నన్. 30

గీ. అక్కటా భారతాఖ్యాన♦మందు మున్న। భాగవతధర్మములఁ గొన్ని ♦ పలికియుంటి
నైన సవిశేషముగఁ దెల్ప♦నైతి నాదు। హృదయవేదనకును కది♦హేతు వేమొ. 3౧

మ. తలఁపన్ శ్రీహరి సంతసించు నెడ స్వాం♦తం బెంతయు న్వేగ, నా
నలినాక్షుం డఖిలాంతరాత్ముఁ డెద నా ♦ నందంబునం బొంగు భ
క్తుల్లకున్ మోదమెలర్ప, వా రెపుడు సం♦తోషింత్రు తద్ధర్మసం
కలనం, దాదృశధర్మ మెల్లఁ బలుకం ♦ గా నైతి నజ్ఞాత్మనై. 3౧

చ. కడకొని నాయమూల్య మగు♦కాలము సర్వము నిట్లు వమ్ముగాఁ
గడపితి నైహికంబు లగు ♦ గాథలు మోసముఁ దెచ్చె నేగతిం
బొడమెడు శాంతి యంచు ముని ♦ ముఖ్యుఁడు తన్ను గళంకితాత్ముఁగా
నెడఁదఁ దలంచి యాకరణి ♦ నెంతయు వంత నలంగుచున్నెడన్ 3౨

—* నారదుఁడు వ్యాసునిచెంత కేతెంచుట *—

3r మ. అరుదెంచెన్ మునినాథునాశ్రమము డాయన్ హస్తపంకేజభా
స్వరదివ్యస్మహతీనినాదమధురవ్యాహారసీహారముల్
హరిచారిత్రమహత్త్వముం దెలియఁజేయన్ భక్తివిద్యానిరం
తరసమ్మాని జితాభిమాని సురవీణామాని విజ్ఞానియై. 33

క. అరుదెంచునట్టినారదు । సురపూజితు దూరమంద చూచి యపుడు తోం
దరతో లేచి మునీపురం । దరుఁ డెదురేతెంచి తెచ్చి తగఁ బూజించెన్. 33

౫వ యధ్యాయము.

వ. అట్లు పూజించి సుఖాసనంబు సమర్పించి నిజాజ్ఞం గొని యుపవిష్టుం డైన బాద
రాయణుం గని పరమభాగవతోత్తముం డగునారదమునిసత్తముండు మందహాస
సుందరవదనారవిందుండై యి ట్లనియె. ౧

ఉ. నీయనుభావమెల్ల గణనీయము నీయఖిలజ్ఞశక్తి యూ
హా యనఁ జెల్లు నిట్టిమహితాత్ముఁడ వీ వటుగాపునం బ్రమో
దాయతమై దలిర్పఁదగు నాత్మయుఁ జిత్తము నీకుఁ దగ్గతిం
బాయక యొప్పనయ్య హరిభక్తిపరాయణ! బాదరాయణా! ౨

మ. తెలియంగాఁ దగు నెన్ని యన్నియును సందేహంబు సర్వంబునం
దొలఁగన్ ధర్మవిశేషముల్ దెలిసి యెంతో నత్సలత్వంబునం
గలకాలంబును శిష్యసంఘములకుం గావించి బోధంబు ని
ర్మలకీర్తిం దనరారుచుందువు మహాత్మా! వేదవిద్యానిధీ! ౩

మ. చతురోదారగభీరవాఙ్మధురిమన్ సర్వార్థముల్ గూడ నా
యతమై సర్వగుణాన్వితంబు లగుశబ్దార్థంబులం జాల న
ద్భుతమై పంచమవేద మంచు విబుధుల్ భూషింప భాసిల్లుభా
రతమున్ ధీరత నేర్చి కూర్చుకవిమూర్ధన్యుండ వీ వెన్నఁగన్. ౩

శా. సాంతత్యంబున సాంప్రదాయికవిశేషంబుల్ వికాసింప నా
ద్యంతంబుల్ గనరాక దోషరహితంబై సర్వశాస్త్రార్థసి
ద్ధాంతంబై సకలప్రమాణగణనీయం బైనయుప్వేదవే
దాంతగ్రంథము నేర్చి కూర్చితివి ధీవార్థంబు సిద్ధింపఁగన్. ౪

శా. హింసాదూరుఁడవై శమంబుఁ గొని మాయానిద్రుండవై యీటివి
ద్వాంసుల్ గాంచి ప్రశంసఁ జేయుపగిఁదిన్ వర్తింతు వశ్రాంతమున్
సంసారాంబుధిసంభృతోరులహరీసంతారకం బైనశ్రీ
కంసారాతిపదారవిందయుగళైకాంతక్రియాధుర్యతన్. ౪

చ. కలఁగవు కామలోభములఁ గ్రాఁగెడు మేటివి కారకోటికిన్
మెలఁగవు దుష్టభావమున మించెడు వారల చెంత నేనియున్
నలఁగవు కామ్యకర్మకలనంబునఁ జిత్తము దత్తరింపఁగాఁ
దొలఁగవు వాసుదేవపదతోయజయుగ్మపవిత్రభక్తికిన్.

ఉ. ఇట్టిమహానుభావుఁడ వహీనతపోవిభవంబు సర్వముం
గట్టడఁ జేసికొన్న యతిగాఢవివేకివి ధన్యమూర్తి వి
ప్పట్టున వ్యర్థజీవివలెఁ [illegible] నిచేటికి [illegible] నీ
విట్టులు చింతచేతఁ గృ[illegible]యించెడు [illegible]

వ. అని యిట్లు [illegible] సాదరిం[illegible]
డి ట్లనియె.

క. అనఘా! నీ విపుడు వచిం [illegible]
గనుఁగొని [illegible] బుధులఁ గొలి[illegible] వర్తింతుర్
[illegible] చేసియుండిన వి చిత్ర మిద్ది
[illegible] సంతసింప దయ్యెఁ దత్కారణం బెఱుఁగఁ జాలకుంటి ఋషికులేంద్ర

ఉ. నీవు. మహానుభావుఁడ వనిందితదివ్యతరాత్మ[illegible]సం
భావనపావనుండవు కృపామయమూర్తివి లోకకర్త[illegible]
నావనజాతసంభవుని కంకమునన్ జనియించుమేటివిం
[illegible] నిను గారణమున్ వివరించి చెప్పవే

సీ. ఉత్తము లన [illegible] భోగ[illegible]మహాసనాదులకన్న నధికుఁడగుచు
సచరాచరంబయి [illegible] ప్రాభవ శాలియగుచు
[illegible] నిర్వి కారుఁడగుచుఁ
[illegible]సంకల్పుఁ[illegible] జగజ్జన్ముఁడు [illegible]

గీ. [illegible]జీవాంతరాత్మయై [illegible]
నెల్లజగములమానస[illegible]వృత్తములను [illegible]నెఱుంగుదువు [illegible]సంయమీంద్ర.

చ. [illegible]లుపుగ లోకబాంధవుఁ[illegible] త్రిలోకములన్ జరించుచున్
వెలుపలివస్తుజాతమును వీక్షణఁ జేయుచు వాయువట్లు ని
ర్మల మగుజ్ఞానశక్తిని నిరంతరమున్ సకలాంతరాత్మలన్
[illegible] హృద్గతార్థముల వీక్షణఁ జేయుదు వీవు ధీమణీ.

ఉ. [illegible]యమ్ము నయమ్మునయున్ నివృత్తిధ
ర్మమ్ములు వేద[illegible] మానితరీతి మహావ్రతమ్ములున్
సమ్మతి నాచరించి [illegible] బ్రవర్తిలునట్టి వాడ[illegible]
[illegible]మ్మునఁ దృప్తిలేమికిఁ [illegible] వచింపు మింపుగన్.

వ. అని యిట్లు వినయవినమితాంగుండై విన్నవించు వ్యాసభట్టారకుం గాంచి నారదుం
డి ట్లనియె.

ఉ. వ్రాసితి వెన్నియో పుటల♦పైఁ బుట లొప్ప మహాప్రబంధముల్
జేసితి వందు నుం గడు వి♦చిత్రము లార్థిక శాబ్దికంబుగా
వేసటయే ఫలం బనుభ ♦ వించుచునుంటివి సర్వ మక్కటా
వ్యాసమహామునీంద్ర యిటు ♦ వ్యర్థముఁజేసి తమూల్యకాలముల్ ౭

చ. తెలిసినవాఁడ వన్నియుఁ బ♦దింబది యే మని నీకుఁ దెల్పుదున్
బలికిన నాలకించినను ♦ బాపములన్నియుఁ బాపఁ జాలు శ్రీ
జలరుహనాభునిర్మలవి♦శాలమనోజ్ఞయశోవిశేషముల్
బలుకనియట్లు చేసితి ప్ర♦బంధమునంతయు నించుమించుగన్. ౮

చ. తగుగతి శౌంవృత్తముఁ బ్ర♦ధానముగాఁగొని తత్స్వరూపరూ
పగుణవిభూతులన్నియుఁ బ్ర ♦ బంధమునం గలరూపునన్ వచిం
పఁగ ముదమొందరే పరమ♦భాగవతోత్తము లట్లు సేయఁబో
కగణితరీతి నేవియో య♦నర్థకరంబులు వ్రాసితంతటన్. ౮

ఉ. భారతసంహితారచన ♦ పద్ధతిఁ జూచిన నందు నుద్ధతిం
బూరణఁజేసి తెంతయు న♦పూర్వముగాఁగఁ ద్రివర్గసంభృతో
దారకథాపరంపరల ♦ నంతియగా కొకయింత కేమి శ్రీ
దారకథాసుధామధుర♦ధారల నెల్లెడఁ గ్రుమ్మరించితే ౯

క. అదికారణంబుగా నె । మ్మది నీకానందమెల్ల ♦ మాన్పి విచారం
బుదితంబయ్యె ఘనంబై । విదితంబుగ దీనివిధము ♦ వింటివె తండ్రీ! ౯

వ. అని పల్కి నారదుండు మఱియు ని ట్లనియె. ౧౦

చ. నిరతముఁ జిత్రశబ్దముల ♦ నిగ్గులు దేలుచు నెంతయొప్పినన్
బరమపవిత్ర మైనభగ♦వానుని దివ్యకథాసుధాఝరిం
బరఁగని కావ్య మెప్పుడు న♦పారగభీరత నెంతయొప్పినన్
స్ఫురితవినిర్మలాంబువులఁ ♦ బొందనిగర్తమువోలె నుండెడున్. ౧౦

శా. ఆగర్తంబును గాకకోటివలె న♦త్యంతంబు నాకావ్యముల్
రాగాంధుల్ వడి నాశ్రయింతురు మహా♦రమ్యంబుగా నెంచుచున్
బ్రాగల్భ్యంబునఁజేసి మానససరో♦వాసైకహంసక్రియన్
సౌగుణ్యంబున నొప్పునప్పరమహం♦సల్ జూడ రింతేనియున్ ౧౦

మ. ప్రతిపద్యంబునఁ గూడి యర్థములు శ♦బ్దంబుల్ మహాదోషదూ
షితరీతిం గనుపట్టుచుండినను "ల♦క్ష్మీనాథనారాయణా
చ్యుతకృ"ష్ణాదిపవిత్రనామములతో ♦ శోభిల్లుటన్ బాపసం
గతి భంగించి యొసంగు విశ్వమున శ♦శ్వత్కావ్యంబు భవ్యంబులన్ ౧౧

ఉ. కావున నెవ్వరేనియును ♦ గానమొనర్చిన నాలకించుచున్
గోవిదులొటఁ జేరి వినఁ♦గోరెడువారికి నిర్వచించుచున్

భావనచిత్తులై యెవరుఁ ♦ బాల్పడకుండినఁ దామె చక్కఁగా
నావనజాక్షునామసుధ ♦ నార్యులు గ్రోలుచునుందు రెప్పుడున్ ౧౨

వ. మఱియు ధర్మార్థకామంబులును దత్సాధనంబులును బురుషార్థాభిలషితంబులగుటం జేసి హితంబులగుటవలనఁ దన్నిరూపణంబును సార్థకం బని శంకింపఁ జన దైశ్వర్యకైవల్యతత్సాధనంబులు సాక్షాత్పురుషార్థంబులును బురుషార్థసాధనంబులును గానేర వట్లగుటఁ దన్నిరూపణంబు విషమిశ్రపయఃప్రశంసాసదృశం బని యెఱుంగునది యని పలికి వ్యాసభట్టారకుం గాంచి నారదుండు వెండియు ని ట్లనియె. ౧౨

చ. కనుఁగొన నేవికారముల ♦ గానక కర్మముకన్న భిన్నమై
తనరుచునుండియు న్నిఖిల♦తాపనివారకుఁ డైనశ్రీజనా
ర్దనుపదభక్తియోగమునఁ ♦ గ్రాలకయుండిన జ్ఞానయోగమున్
మునివరులార! శోభఁ గనఁ♦బోవ దొకించుకయైన నెంచఁగన్ ౧౨

క. అయ్యయి ఫలకాంక్షారహిత మ్మగుకర్మమ్ముఁగూడ ♦ దామోదరభ
క్తి మ్మహితముగాకుండిన వమ్మై చెడిపోవు నిక్కు♦వమ్ముగ నెపుడున్ ౧౨

మ. కమలాక్షోత్తమభక్తిశూన్యతమమై ♦ కామాదికాల్పాస్థిరా
ధమలాభైకవిచారసంభరితమై ♦ తత్తన్మహాదుఃఖదు
ర్దమదర్వీకరకాలకూటహతమై ♦ ప్రధ్వంసి యాకామ్యక
ర్మము శోభింప దటంచు వేఱె యిఁక సంభాషింపఁగా నేటికిన్ ౧౨

గీ. అట్టు లగుటఁ జేసి ♦ హరికథారహితము లైనసీదుకృతులు ♦ వ్యర్థము లని
యించుమించుగా వ♦చింపనా నీకనైనఁ దెలుపు మబ్జనాభు దివ్యమహిమ ౧౨

సీ. అఖిలకారణుఁ డైన♦యచ్యుతునంశము, వలనఁ బుట్టినమహా♦భాగ్యశాలి
వామూలముగ నిగ♦మార్థంబులన్నియుఁ, జక్కఁగా నెఱిఁగిన♦జ్ఞానమూర్తి
వెల్లభూతములకు ♦ హిత మాచరింపఁగా, నతిదీక్షఁ గొన్నద♦యామయుఁడవు
తలఁచినయంతయుం ♦ దప్పక నెరవేర్చు, సామర్థ్యమున నొప్పు♦ధీమహితుఁడ

గీ. వవని నవతారపురుషుఁడ♦వంచుఁ గీర్తి నెంతయుఁ దలిర్చెదుఘనుండ♦విట్టినీ క
నర్థసందోహగర్భితం ♦ బగుత్రివర్గ మభినుతించుట కేవల ♦ మనుచితంబు ౧౩

గీ. ఇంక నేనియు మానవు ♦ లెల్ల సకలబాధములు వీడునట్లు ప్ర ♦ బంధమును ర
చింపుము త్రివిక్రముని లీల♦లెన్నియన్ని హృదయమునఁ జక్కఁగా విచారించి యనఘ.

మ. హరినామాకృతులం దనన్వితములౌ ♦ నన్యార్థముల్ బూని త
త్పరతన్ వర్ణనసేయుదేని విను నీ ♦ స్వాంతంబు ఝంఝానిల
త్వరచేఁ దూలెడునావచందమున క్షు♦బ్ధంబై సతం బొక్కచో
స్థిరతన్ గాంచక వ్యాకులత్వమున వ♦ర్తించున్ మునీంద్రోత్తమా! ౧౪

చ. హరిగుణవర్ణనావసర । మందుఁ బ్రసంగవశంబునన్ మునీ
శ్వర! యితరంబు నేదయిన ♦ వర్ణనసేయఁగ మానసంబునం
దరసినచో సదా భగవ ♦ దాత్మకమై యలరారుచుండు నం
చరయుచుఁ జక్కఁగాఁ దెలుపు ♦ మయ్య సమస్తముఁ దద్విభూతిగన్ ౧౪

వ. మఱియు స్వాభావికంబుగ నర్థకామాసక్తు లగుటంజేసి తాపత్రయాభితప్తు లగు జనుల కయ్యర్థకామంబులందు యన్వయించునట్లు తత్సాధనంబుగ ధర్మం బాచరణీయం బని భారతంబున భాషించితి వక్కారణంబున హితైషివయ్యు నహితంబ యొనర్చినవాఁడ వైతి వదియునుంగాక. ౧౫

గీ. అర్థకామంబులను జెప్పి♦తందు నందు।హేయము లటంచు నట్లయ్యు♦ఋషివరేణ్య!
తనరు ధర్మార్థకామవ♦ర్ణనమె యందు।విస్తృతము సుగమంబునై♦వేయు నేల.౧౫

గీ. అర్థకామంబులను బురు♦షార్థములుగ । ధర్మమును మఱి వానిసా♦ధనముగాఁ ద
లంత్రుగాక త్రైవర్గికో♦ల్లంఘనంబె।నీయభిమతంబుగ నెఱుంగ♦నేర్తు రెట్లు. ౧౫

ఉ. ప్రాపయి భక్తకోటికిఁ గృపానిధి యాహరి సేయుమేటిలీ
లాపరిపాటినంతయుఁ గ♦శంకము మాని నివృత్తిధర్మని
ష్ఠాపరుఁ డావిచక్షణుఁడు ♦ సంతతము న్గుఱుతించుఁగాని యా
హా పరికింపఁగా నరిది ♦ యట్టిఘనుండు లభించు టెన్నఁడున్ ౧౬

౪౦ చ. తెలియఁగలేరు మాధవుని ♦ దివ్యవిలాసములన్ గుణానుర
క్తులయి నిజాత్మరూపమును ♦ గుర్తిడ లేనిజనుల్ సుఖంబుగాఁ
దెలిసినవారికిం దెలియుఁ ♦ దెల్పినఁ దెల్పకయున్నఁ గావునన్
దెలియనివారికిం దెలియు♦తీరునఁ దెల్పఁగదయ్య ధీమణీ! ౧౬

వ. అని పలికి నారదుండు మఱియు ని ట్లనియె. ౧౭

౪౧ చ. హరిచరణారవిందముల ♦ కర్పణఁజేసి సదా స్వధర్మమున్
వెరపఁగనా నటంచుఁ గన ♦ నేరక ధర్మము నుజ్జగించి శ్రీ
హరిని భజించుచుండి విష ♦ యంబులు వీడక మున్నె చన్న య
న్నరులకు మాఱుపుట్టువున ♦ న ల్వగుసిద్ధి ఘటించి తీరఁడున్ ౧౮

ఉ. అంతియగాని శ్రీహరిప♦దాంబుజముల్ భజియింపఁ బోవక
త్యంతము శ్రద్ధఁ గైకొని స్వ♦ధర్మముఁ జేయుచునుండుమానవుం
డింతయునైన సిద్ధిని గ్ర♦హింపఁగఁ జాలఁడు జన్మజన్మజ
న్మాంతరముల్ శతంబులు స♦హస్రములుం జనినన్ మునీశ్వరా! ౧౮

మ. పరికింప న్నిరతంబుఁ గర్మవశులై ♦ బ్రహ్మాండభాండంబులన్
బరివర్తించెడునెల్లజీవులకు స♦ద్భక్తైకసంయుక్తి శ్రీ
హరిపాదాంబుజభక్తిఁగాక యితరో♦పాయప్రసక్తిన్ నిరం
తరమున్ ముక్తి లభింపఁబోవ దిది స♦త్యం బింక వేయేటికిన్ ౧౯

గీ. అట్లుగావున నిపుణున ♦ కనిశ మట్టి|పరమసుఖమును గూర్చెడుభక్తియోగ
మొరులకెఱిఁగింపయత్నించు♦టొప్పునిది యొ|విశ్వహితకార్యమననింక ♦ వేఱులేదు ౧౭

ఉ. కోరకయున్న నెట్లు సుఖ♦కూర్చుచునుండెడు దుఃఖమట్ల చే
కూరును సర్వజీవులకుఁ ♦ గూడుచునుండెడుపూర్వజన్మసం
స్కారముచే మహాజవము ♦ గల్గినకాలముచే సుఖంబునన్
ధీరున కట్లుగానఁ బ్రయ♦తింపఁగ నక్కఱలేదు దానికై . ౧౮

క. హరిభక్తి యెవ్వనియెడం|బరిపక్వంబై యెసంగుఁ ♦ బరికింపఁగ దు
స్తరభవమునఁ బడక శుభా|విరతుండై యన్నరుండు ♦ విడివడు సనఘా ౧౯

౪౨ చ. కనుఁగొనఁ గామ్యకర్ములకుఁ ♦ గల్గెడుజన్మముఁబోలుజన్మముం
గనఁడు రసస్వరూపుఁడగు♦కంజదళాక్షు గ్రహించియుంటచే
వనరఁడు పూర్వజన్మపుఁబ్ర♦వృత్తిఁ దలంచుచుఁ బక్వభక్తిచే
నెనయని పూరుషుండును ద్య♦జింపఁడు శ్రీహరిపాదసేవనన్

౪3 మ. జననస్థానవినాశములనలిపి విశ్వంబయ్యు విశ్వంబుక
న్నను భిన్నుండెయగున్ ముకుందుఁడగుటన్ ♦ దద్భాసురానంతపా
వనకల్యాణగుణౌఘముల్ తెలియు సర్వంబీవ గుర్తింతువై
నను నన్గోరుటఁజేసి నీ కిపుడు ది♦జ్మాత్రంబు సూచించితిన్ ౨౦

మ. కలరూపంబున సర్వముం దెలుపువి♦జ్ఞానమ్ము నీసొమ్ము కే
వలకర్మంబునఁగాక విశ్వహితమున్ ♦ భావించి స్వేచ్ఛన్ మహీ
స్థలి జన్మించినవానిగా నెఱుగుమీ ♦ ధర్మజ్ఞ నిన్నాట లోఁ
గలుమంబేదఁగ వాసుదేవునిగుణ♦గ్రామంబు వర్ణింపుమా ౨౧

సీ. అతిదీక్షఁ గైకొని ♦ యనశనవ్రతము ము, న్నగుతపంబులఁ జేసి♦నందులకును
ఆచారపరిశుద్ధుఁ ♦ డై నదేశికునొద్ద, నధ్యయన మొనర్చి♦నందులకును
విధివిధానంబుగా ♦ విఖ్యాతబహుశాధ్వ,రాదులఁ గావించి♦నందులకును
ఉపకారబుద్ధి నె♦ల్లప్పుడుఁ గూపము మొద,లగువాని నిర్మించి♦నందులకును

గీ. జ్ఞానమును దానమునుగల్గి♦గ్రాలినందు|లకును జెఱుపులేనిమహాఫ♦లంబు పరమ
పురుషసుమనోజ్ఞమధురసుం♦దరగుణాను|వర్ణనంబని తెల్పిరి♦ప్రాజ్ఞులెల్ల ౨౨

మ. అదిగాన న్విను మెన్నియుండినను నీ♦స్వాంతంబునన్ సంతతం
బుదితంబై తగుచింత యెంతయు నను♦స్యూతంబుగా శాంతికిం
దుదిఁ జెప్పన్ దురితాతితాంతజనతా♦దుర్దాంతసంతాపదు
ష్పదవిం బాపెడుశౌరిసద్గుణముల న్♦ వర్ణింపఁబోకుండినన్ ౨౩

—* నారదుఁడు వ్యాసునకుఁ దనపూర్వజన్మవృత్తాంతము నెఱింగించుట *—

వ. మునీంద్రా తపఃప్రముఖక్రియాకలాపంబువిధంబున, భగవద్గుణవర్ణనాదికంబును
స్వతఃప్రయోజనంబుగాకుండియు భగవద్భక్తియోగంబున రుచిం గలిగించి

తన్మూలంబుగ మోక్షసాధనంబగుటం జేసి యవిచ్ఛిన్నాత్మార్థం బైయొప్పు నిందులకు మదీయజన్మవృత్తాంతంబును దృష్టాంతంబుగ నాకర్ణింపుము. ౨౩

గీ. అనఘ కడచినకల్పము • నందు నొక్క । పట్టణంబున వసియింత్రు • పావనాత్ము
లుత్తములు సర్వశాస్త్రార్థ • వేత్తలైన। వేదవాదులు శ్రోత్రియ • విప్రవరులు.

మ. అనిశంబుం జనులెల్లరుం వినుతిం జే • యన్ వారిగేహంబునన్
బనులం దీర్చుచు నొక్కదాసి భగవ • ద్భక్తిన్ స్వజాత్యర్హమై
చనుకృత్యంబున సత్యమార్గనిరతిన్ • సంసారచక్రంబు నొ
య్యన సాగించుచునుండెఁ గామమదమో • హాదివ్యథాదూరయై.

సీ. మద్యపానంబుచే • మత్తెక్కి తైతక్క, లాడువారికి దూర • మరుగుచుండు
లజ్జాభిమానము • ల్వర్జించి తిరిగెడు, వ్యభిచారిణులఁ విని • యైననెఱుఁగ
దశ్రాంతమును నవ్వు • లాటకునే నాత్మ, విభువియోగమునకు • వెఱచుచుండు
భర్తృసేవాపర • త్వంబును విడనాడి, స్వేచ్ఛావిహారంబుఁ • జేయఁబోవ.

గీ. దధికుఁడైనను స్వప్నము • నందుఁగూడ। నన్యు నీక్షింప దధిపతి • యాజ్ఞలేక
పొరుగువారింటఁ గాలైన • మోప దహహ । దివ్యసద్గుణవల్లి స • తీమతల్లి.

ఉ. కామముఁ గ్రోధము న్మొదలు • గాఁగలదుష్టవిరోధిషట్క మె
ప్డో మొదలంటఁ ద్రుంచి గుణ • భూషణయై ప్రియభాషణంబులన్
స్వామికిఁ జిత్తరంజనము • సల్పుచు శ్రీహరి నా నొకండు లేఁ
డీమహినీయఁడే యనుచు నెంచి భజించుచునుండు నిచ్చలున్

క. శీలము వినయంబును ముఖ్యా । లంకారములుగాఁగ • నఖిలజనంబుల్
మే లని పొగడుచునుండగఁ । గ్రాలెడు నాదాసి ద్విజుల • కరుణకు నెలవై.

గీ. జన్మమును గాంచితిని బూర్వ • జన్మమందు। నమ్మహాసాధ్వికి సుతుండ • నగుచు నేను
లేమ తనశక్తికిని లోటు • లేకయుండ। నాదరంబున నను బెంచె • నన్నివిధుల.

గీ. పిన్నతనమందె నను వీడి • కన్నతండ్రి। నాకమున కేగెఁ దల్లియు • నాఁటనుండి
శోకమునఁ గ్రుంగియును దిక్కు • లేకయుంట। దాస్యమున నెట్టులో జీవి • తంబుఁగడపె.

వ. అక్కాలంబునఁ దురీయాశ్రమప్రవిష్టు లగుకొందఱు భాగవతోత్తములు సమాయాతం బైనవర్షాకాలంబును గాంచి సంచారంబుఁ జాలించి చాతుర్మాస్యదీక్ష నిర్వర్తింప సంకల్పించి భగవన్నామసంకీర్తనపూర్వకంబుగ విచ్చేయుటం గని యింగితజ్ఞులైనయవ్వేదవాదులును స్వాగతంబుఁ బలుకుచుఁ దోడి తెచ్చి శ్రమాపనోదనంబుఁ గావించి సంతృప్తహృదయుల నొనరించి రంత.

ఉ. వారలయింట బాల్యమున • వర్తిలుచుండిననన్నుఁ గాంచి య
వ్వారలు జేర బిల్చి యిటు • వల్కిరి నీ కిఁక శ్రేయ మయ్యెడుం
గారణజన్మ మందినయ • కారణబాంధవు లిమ్మహాత్ము లి
వ్వారికి భోజనాదుల స • పర్య లొనర్పుము జాగుమాకతన్. ౨౩

ఉ. ఏనును "చిత్త" మంటి నది ♦ యేమివిశేషమొ? వారిదర్శనం
బైనదియాది బాలకుఁడ♦నయ్యును నంత జితేంద్రియుండనై
మానితి బొమ్మలాటలు స♦మస్తవిధంబుల శ్రద్ధఁ బూని వా
రానతియిచ్చునట్లు పను ♦ లన్నియుఁ జేయుచు మెప్పుఁ గాంచితిన్ ౨౪

సీ. అదియిదియనక యె♦ల్లపుడుఁ గారులుగూయు, నాలుకకును గట్టి ♦ తాళముపడె
సంసారవిషయవాం♦ఛలయందు వింతగాఁ, బసితనంబయ్యును ♦ విసుగు దోఁచె
నాటలాడెడువారి ♦ నరయ నైహికమెల్ల, గోవిందునాటగా ♦ గోచరించె
నెపు డేమి మును లాన♦తిచ్చెదరో యని, చిత్తముత్సాహియై ♦ చిందులాడె

గీ. నెవరు గాంచి యింక ♦ నేమందురో యని। మదిఁ గలంచుమర్భి ♦ మానమెల్లఁ
దొలఁగి తొలఁగి పోవ♦ నెలుఁగెత్తి హరికథల్। పరవశుండనగుచుఁ♦ బాడుకొంటి.

చ. సమముగ సర్వముం దలఁచు♦సాధువరేణ్యులు గావునన్ విశే
ష మనుచు న్యాసమంచుఁ దత్త్వ♦స్వాంతమునం దలపోయ రైన బా
ల్యమునన భక్తి గల్గి తమ ♦ కట్లు సపర్యలొనర్చునాపయిన్
విమలకృపారసంబు ప్రభ♦వించెను వారికిఁ దాపసోత్తమా ౨౪

గీ. చక్కఁగా నారగించి యా♦సాధు లొసఁగ। విమలతత్పాదతీర్థంబు ♦ స్వీకరించి
భుక్తశేషముఁగుడువ న♦ద్భుతముమఱపు। రాదు నేఁడునుదదుపకా♦రంబుతండ్రి. ౨౫

చ. తడయక దాన భాగవత♦ధర్మమునన్ రుచి గల్గకుండ నె
ప్పుడుఁ బ్రతిబంధకంబగుచుఁ ♦ బొల్చెడుపాతకసంఘమంతయుం
బొడవడఁగన్ నిరంతరముఁ ♦ బూర్తిగఁ దాదృశధర్మమంద యె
క్కుడురుచి గల్గెఁ జిత్తమున♦కుం బరిశుద్ధి లభించియుండుటన్. ౨౬

మ. దినమున్ బావను లమ్మహాత్ము లతిభ♦క్తిన్ గానముం జేయఁ ద
ద్ఘనకారుణ్యమునన్ శ్రవోంజలుల న♦త్యంతంబు నేఁ గ్రోలుచుం
దును దుర్భావభవాతితాంతజనతా ♦ దుర్దాంతసంతాపభం
జనకంజాక్షలసత్కథామయసుధా♦సారంబుఁ దోరంబుగన్. ౨౭

ఉ. వీనులవిందుగా నిటులు ♦ విన్నకొలంది మనోహరంబులై
తేనియలూనలం గురియు♦తీయనికృష్ణకథాసుధారసం
బానుచునుంటఁ గానఁ దన♦రారెను నాకుఁ గ్రమక్రమంబుగా
మానికులాగ్రగణ్య! విను ♦ మాధవునం దనురాగ మయ్యెడన్ ౨౮

గీ. అట్లు ప్రియకీర్తియై యల♦రారుచుండు। పుండరీకాక్షుపైఁ గూర్మి♦పొడమెఁగాన
బుద్ధియును వానియందు స♦పూర్ణమగుచు। సుస్థిరంబుగ నెలకొనెఁ♦జుమ్ము నాకు

౩౦ సీ. నిఖిలహేయప్రత్య♦నీకమంగళగుణా, ర్ణవుఁ డైనశౌరి ధా♦రకుఁ డటంచుఁ
బరికింప నాపర♦బ్రహ్మంబునకును జీవుఁడ నైననేను ధా ♦ ర్యుఁడ నటంచుఁ

దగఁ గార్యకారణాత్మక మహాచున నాకువి, శ్వము ధార్మమునఁ గూర్పఁబడెనటంచు
నాకు జగద్ధారణాం బిది ప్రకృతిచేఁ, గాక స్వయంబుగఁ గా దటంచు

సీ. సకలదేహాత్మకోటికి నెనఁగుభేద। మాత్మలకుఁ బరమాత్మకు ననవరతముఁ
గలుగుసంబంధ మంతయుఁ దెలిసికొంటిఁ। బూని హరియందుఁ దనరు నా బుద్ధివలన

మ. భ్రమదూరు ల్మునివీరు లట్టులు శరద్వర్షర్తులందుం ద్రికా
లములన్ గాన మొనర్చుచుండ హరిలీలాజాల మాలించుటన్
శమితాఘుంబయి మాఁగి ళ్రపచురమై స్వాంతంబునం దారజ
స్తమము ల్వాల్చెడు భక్తి గల్గె నటమీఁదన్ నా కవిచ్ఛిన్నమై. ౨౮

ఉ. ఈవిధి భక్తియున్ రుచియు నేర్పడ బాలుఁడనయ్యు నశ్రుతన్
సేవలొనర్చి పాపములఁ జెండి సతంబు జితేంద్రియత్వమున్
బావనబుద్ధియున్ వినుగుఁ బట్టని శ్రద్ధయు నుప్పతిల్లఁగా
నే వశవర్తినై తిరుగ నింతట నమ్మును లేగువారలై. ౨౯-౩౦

క. పరమమునీంద్రులు వారలు। హరి స్వయముగఁ దెలుప నతిరహస్యంబగుచున్
బరఁగెడు జ్ఞానముఁ దెల్పిరి। పరమకరుణ నాకు దీనవత్సలులగుటన్. ౩౦

౮౫ గీ. అనఘ! తజ్జ్ఞానమునఁ జేసి యఖిలకర్త। యైన వాసుదేవుని త్రిగుణాత్మకప్ర
ధానమహిమంబుఁ దెలిసితి జ్ఞానులెల్ల। దానసే చెందెదరు సుమ్ము తత్పదంబు. ౩౧

గీ. వాసుదేవునిగుణగణవర్ణనంబు। వినుటచేతనె నా కిట్లు దనరె భక్తి
యని యెఱుంగుము సరసీరుహాక్షుభక్తి। వలని లాభంబు నీ కిప్డు దెలిసెఁగాదె.

వ. అని యివ్విధంబునఁ దనపూర్వజన్మవృత్తాంతంబు దృష్టాంతంబుగా భగవద్గుణ
శ్రవణాదికంబు తద్భక్తియోగంబునకు సాధనం బగు నని యెఱింగించి నారద
మహామునీంద్రుండు బాదరాయణునకు వెండియు నిట్లనియె. ౩౧

చ. అరయుము నీవు మున్న హరి కర్పణచేసినకర్మముల్ నిరం
తరముగఁ భక్తియోగమును దప్పక కూర్చి మూఁడుతాపముల్
బోరిగొనఁ గారణంబగుచుఁ బొల్పెడునం చటుగానిచో మునీ
శ్వర మఱి వాని గూర్చుచు భవంబు ఘటించెడునంచుఁ జక్కఁగన్. ౩౧

౮౬ క. సతతము నవ్విభునం దర్పితమై యలరారుకర్మవిసరమె తాప
త్రితయము మఱలించెడునని। శ్రుతులును స్మృతులును గరంబు సూచనఁ జేయున్. ౩౨

వ. మఱియు వ్యాధిజనకంబు లగునపథ్యపదార్థంబు లౌషధంబులుగ సేవింపంబడిన
నుపశాంతింబొందక తత్ప్రవర్ధకంబు లగునట్లు సంసారకారణంబు లగు ప్రవర్తక
కర్మంబులు ఫలాభిసంధిరహితంబులుగ నాచరింపంబడని యెడఁ దత్సంపాదకం
బుల యగుననియు, నామయజనకం బగునావస్తుసమూహంబ కతిపయపదార్థ
మిశ్రం బైన నౌషధసదృశంబై తన్నివర్తకం బగునట్లు మానవులకర్మకలాపంబును

ననభిసంహితఫలంబును భగవదర్పితంబు నైనం దాపత్రయాభిహతం బగుభవంబును నివర్తింప సమర్థం బగుననియు నెఱుంగునది యని పలికి నారదుండు వెండియు నిట్లనియె. 33-3౪

౪౭ చ. ధరణి శరీరపాత మగు♦దాఁక నొనర్పఁగ నిట్లు కర్మముల్
హరి పరితోషమందు హరి ♦ కౌపరితోషము భక్తి కడ్డులై
పరఁగెడువాని ద్రుంచు నటు♦పై విను దర్శనతుల్యరూప మా
నిరుపమభక్తియోగము జ♦నించుఁ దరించు నరుండు దానిచేన్ 3౫

౪౮ మ. హరిశాసించెడునట్లు కర్మముల ని ♦ ట్లశ్రాంతముం జేయుచున్
హరి నారాయణ వాసుదేవ యని త♦న్నామంబులున్ దన్మనో
హరకల్యాణగుణంబులున్ బొగడుచున్ ♦ ధ్యానించుచుం బొల్తు రా
హరిపాదాంబుజభక్తియోగమున కై యత్యంతమున్ సాధువుల్ 3౬

౪౯ సీ. వాసుదేవుఁ దలంతు♦నీసమస్తంబున,కాధారుఁ డగునంత♦రాత్మయనుచుఁ
బ్రద్యుమ్ను ని భజింతు ♦ భవ్యనిర్మలమహా,నిరతిశయప్రభా♦న్వితుఁడనుచుఁ
సంకర్షణు నుతింతు ♦ సత మతీంద్రియవస్తు,గూఢవిజ్ఞానమ్ముఁ ♦ గూర్చుననుచుఁ
ననిరుద్ధుని గణింతు ♦ నంశాంశములతోడ,మించి సర్వమ్ము వ్యాపించుననుచుఁ
గీ. ప్రణవపూర్వంబుగా నిట్లు ♦ ప్రాకృతంబు।గాని మంత్రశరీరంబుఁ ♦ బూనుయజ్ఞ
పురుషునచ్యుతుఁబొగడుచుఁ♦బూజసేయు।నట్టిధన్యాత్ముఁడేయుత్త♦మాధికారి 3౭ 3౮

౫౦ గీ. అనఘ!యిట్టిసమ్యగ్దర్శ♦నునకులభ్య।మగునుభక్తియోగము విను♦మట్లునేను
భగవదనుశాసనమునొన♦ర్పఁగగ్రహించి।పరమపురుషుఁడుకారుణ్య♦భరితుఁడగుచు
గీ. భవభయంబుఁ బాపు♦భక్తియు భక్తిసా।ధ్యంబు దర్శనాత్మ♦కంబునగుచు
నలరుజ్ఞానమును సు♦రర్షిభావమునకు।దగుసమర్థతయును ♦ దా నొసంగె 3౯

౫౧ సీ. కావునఁ జక్కఁగాఁ గ్రహియింపఁదగునెన్ని,యన్నియంశంబులు♦నమరునట్లు
శ్రద్ధతో వినినట్టి♦జనుల కెఱుంగఁగాఁ,దగిన వేవియు నింక ♦ మిగులనట్లు
నరయ నాధ్యాత్మికా♦ద్యఖిలతాపములఁ బో,కార్చి యానందముఁ♦గూర్చునట్లు
పావనస్వాంతులు ♦ భాగవతోత్తముల్, ప్రేమఁ గన్గొని యాద♦రించునట్లు
గీ.నఖిలహేయప్రతిభటంబు♦లగుచునెపుడు।బరమమంగళమయముతో♦పరమపురుషు
గుణగణంబులఁబొగడుచుఁ♦గూర్పుమయ్య।చక్కనిమహాప్రబంధమ్ము♦సంయమీంద్ర

౬ వ య ధ్యా య ము

వ. అని యివ్విధంబున నిజపూర్వజన్మవృత్తాంతంబును దత్కాలకృతకృత్యంబులును నెఱింగించిన నాకర్ణించి యువ్విరించినందనునకుం బరాశరనందనుం డి ట్లనియె. ౧

౫౨ క. మునినాథ! సంసృతిభ ♦ యోతుభయమ్ము హరింపఁ బాపమున్
బ్రోవుజ్ఞానమున్ గరుణ ♦ బైకొనఁగా నుపదేశమిచ్చి వా

రామెయి నీకుఁ, దా మహాగుణినప్పటికిం బసివాఁడ వప్పు డీ
వేమియొనర్చినాఁడవు వచింపుము వీనుల కింపు నింపఁగన్ ౨

క. ఏయేవృత్తిం గైకొని । పాయనివిజ్ఞానమొప్ప ♦ భవబంధంబుల్
బాయఁగ నాయంబుగ నీ । ప్రాయంబును గడపి తీవు ♦ పరమమునీంద్రా. 3

ఉ. ఈయఖిలాండకోట్లను వసించెడుచేతను లెప్పుడో యొక
ప్దైమెడనైన నెట్లయిన ♦ నేతటినైన గతింత్రు గాన నే
తోయముచేతఁ గాల మది ♦ దోకొనివచ్చినయప్పు డీవు నీ
కాయము నుజ్జగించితివి ♦ గౌతుకమయ్యెడుఁ దెల్పు మంతయున్ ४

గీ. పూర్వకల్పమందుఁ బురాణ♦పురుషుఁగూర్చి। భిక్షు లుపదేశమొసఁగ ల♦భించినట్టి
జ్ఞానమీజన్మమందునుమఱగాలుఁగాని। మఱపురా దేమి హేతువో♦యెఱుఁగఁజెపుము

క. కాలముచే సర్వంబును । బోలింపఁగ నాశమొందు ♦ మునినాయక త
త్కాలము నీపూర్వజ్ఞా। నాలాపము మఱపుఁగూర్చి ♦ హాయింపదొకో ४.

వ. అనిన బాదరాయణునకు నారదుం డి ట్లనియె. ౫

చ. తెలియఁగ విన్ము సర్వమును ♦ దెల్పెదఁ జక్కఁగ నవ్విధంబునన్
గలుషములన్నియుం దొలఁగు♦ కైవడి జ్ఞానముఁ దెల్పి సత్కృపా
విలసితు లుత్తమోత్తములు ♦ భిక్షుకు లేగిన బాలకుండనై
చెలఁగుచు నే నొనర్చినవి♦ శేషము లింకఁ బరాశరాత్మజా! ౫

గీ. స్త్రీస్వభావంబుఁబట్టి యో♦చించిచూడ। నార్య! చాల యమాయకు♦రాలు దల్లి
యందుపై నన్నులగృహంబు♦నందుఁబనులు। సేయు నిఁక నస్వతంత్రతఁ♦జెప్ప నేల. ౬

ఉ. ఇందును లేక లేక జని♦యించిననాపయి నేకపుత్రుపై
నెందును లేనిమోహము జ♦నించెను వే రొకదిక్కు లేకయు
న్నందున నన్ను నెంతశ్రమ♦మైన సహించుచుఁ బాలనంబు నే
యం దలపోయు డెందమున ♦ నమ్మ తలంపద యాత్మదుర్దశన్ ౬

చ. ఘనుల నహర్నిశంబు లెడఁ♦బాయక సేయుచునుండి యెట్టులో
కనుఁగొని యించుకంతయవ♦కాశముఁ జయ్యన నేగుదెంచు ర
క్షణుని చెయిఁ జూచుచుండు నొడికోయం దిడు నవ్వుచుఁ జుంచు దువ్వు నో
య్యనఁ [illegible] ముద్దుఁగొను ♦ నమ్మతు నాయెడఁ గూర్మి యెట్టిదో! ౬

గీ. ఎట్టికూర్మియున్న ♦ నేమి ప్రతిరాజనం। బొరులపంచ బ్రతుకు♦చుండెఁ గాన
నాకుఁ బోషణంబొ♦నర్పఁగ నసమర్థ। యయ్యెఁ గొయ్యబొమ్మ♦యట్లు దల్లి ౭

గీ. శ్రమఁపడుచు నెట్టులో తల్లి♦సాక నిట్టు। లైదువత్సరములప్రాయ ♦ మప్పె నాకు
బాలకుఁడనాట దిక్దేశ♦కాలతత్త్వ। మెఱుఁగఁజాలుజ్ఞానంబు జ♦నింపదయ్యె ౮

వ. మునీంద్రా! యకారణంబున నాసియుఁ బ్రాణాధికంబుగ నన్నుం బ్రేమించు
చున్న కన్నతల్లి జీవంబులతోడ నుండి వీడిపోవుటకు మనసొప్పమియు నెందేనిం

జనుటకు సంకల్పింపక గృహకృత్యంబులను నిర్వహించుచుఁ గొంతకాలం బే నమ్మహీసురులగృహంబునంద నివసించుచుంటి

క. ఇటులుండఁగ నొకదిన మొప్పటివలె నాతల్లి గోవు♦పాలుఁ బితుకఁ జీ కటివేళయందు నేగుచుఁ। దటుకున నొక త్రాచుపాము ♦ తల నడు గిడియెన్ ౬

గీ. ఇడుటయే తడవుగఁ గడు♦నొడిసి పట్టి। కఱచెఁ గాలశరీరుఁడౌ♦కమలనాభు ప్రేరణంబునఁ బెనుబాము♦భీకరోగ్ర।ఘనవిషానలజ్వాలలఁ♦గ్రక్కుకొనుచు ౭

చ. కనులను నన్ను బెట్టుకొని ♦ కాలముఁ బుచ్చెడుతల్లి భూమిపై జననముఁగాంచుటాది యొక♦సౌఖ్యముఁ గాంచనిమందభాగ్య నె మ్మనమున మాయ మర్మముల♦మాట యెఱుంగనిముద్దరాలు తో డనె యిల వ్రాలెఁ గ్రూరవిక♦టప్రకటాహివిషాగ్నికీలలన్ ౮

గీ. వ్రాలి యట్లు విషము ♦ వ్యాపింప రోజుచు। నిలువ నీడలేక ♦ ఘుల్లుకరించు దిక్కులేక తల్లి ♦ పొక్కుచు నచ్చోట।నొంటిపాటునఁ దన♦యుసురు [illegible]

ఉ. ఆవిధిఁ దల్లిచావుఁ గని ♦ యాత్మ విచారము బూన కింతయుం బావనులై తనుంగొలుచు♦భక్తులకెల్ల సుఖంబులిచ్చునా శ్రీవనజేక్షణుండు నను ♦ జేకొని దాఁ గృపఁజూపినట్లుగా భావనఁజేసి తచ్చరణ♦భక్తి దృఢంబుగ బాదుకొల్పుచున్ ౧౦

ఉ. ఉత్తరదిక్కుగా వెడలి ♦ యోమునిసత్తమ యేను సస్యసం పత్తిఁదలిర్చుదేశములు ♦ భాసురసాధసమంచితంబులౌ పత్తనరాజముల్ సుఖనివాస మొసంగెడునట్టిగ్రామముల్ చిత్తమునన్ ముదంబెసఁగఁ ♦ జేరి విశేషములెల్లఁ జూచితిన్

గీ. అల్లన నట్టులేను జనునప్పుడు జూడఁగనొప్పె నెన్నియో గొల్లలపల్లెలున్ సుఖము ♦ గూడఁ గృషీవలు లుండుతావులున్ భిల్లులవాసవాటికలు ♦ వింతమణీఖననాదిదేశముల్ చల్లనిపూవుఁదోటలును ♦ జక్కని మేటియరణ్యభూములున్ ౧౧

చ. కరికరభగ్నవృక్షములఁ ♦ గ్రాలుచు నెంతయు గైరికాదిధా తురచననొప్పు శైలవిత♦తుల్ విమలోదకపూరితంబులౌ సరసులు సారసంబుల నె♦సంగుచు దేవవిలాసభూములై హరుసముఁగూర్చుచుండుకమ♦లాకరముల్ గననయ్యె నయ్యెడన్ ౧౨

సీ. చిత్రస్వనంబులఁ ♦ జెలఁగుపక్షులతోడ, భ్రమియించుభృంగసం♦ఘములతోడ వింతవింతలతృణ ♦ సంతానములతోడ, సమధికవేణుదం♦డములతోడ నిశితాగ్రములఁ గ్రాలు♦కుశసమూహముతోడఁ, దోరంపుబొంగు వె♦దుళ్ళతోడ శైలసన్నిభగజ ♦ సంఘాతములతోడ, సర్పజంబుకఘూక♦సమితితోడ

ఉ. నతిభయంకరంబు ♦ నతిదుష్ప్రవేశంబు। నంధకారపటల♦బంధురంబు
నద్భుతంబనంత♦మగుమహారణ్యము।నందుఁ జొచ్చి యొంటి♦నరుగనరుగ. ౧౩-౧౪

చ. అవశములయ్యె నింద్రియము ♦ లన్నియు నాకలి దప్పియున్ సము
ద్భవమయి నిల్వనీక కడు ♦ బాధ యొనర్పఁగఁజొచ్చె నెంతయే
నవిరళఘర్మతోయముల ♦ నార్ద్రితఁబొందె శరీరమెల్ల ని
ట్లవుట మునీంద్ర యొక్కయెడ ♦ నైనను ముం దిడలేక డస్సితిన్. ౧౫

ఉ. అమ్మెయి డస్సి నిర్మలప ♦ యఃపరిపూరితవాహినీప్రవా
హ మ్మొకచోఁ గనంబడిన ♦ నందు నిమేషములోన నెల్లతా
పమ్ములువాయఁ గ్రుంకులిడి ♦ పైకొనునాకలిదప్పు లంత మా
యమ్మయిపోవునట్లు గడు♦పారఁగ నీరముఁ గ్రోలి తేఱితిన్. ౧౬

సీ. ఒండొంటి నొరసి యొక్కుమ్మడి భగ్గుభ, గ్గనుదవాగ్నిని రేఁచు♦నవనిజములు
కతముఁదీడ్రించుచుం♦గాండ్రుగాండ్రు మటంచు, విపులగర్త లొనర్చు♦పెద్దపులులు
భుస్సుభుస్సు మటంచు♦బుసకొట్టుచుం జెడు,విషపూరితములు ద♦ర్వీకరములు
ఘుర్ఘు రనుచుఁ బిట్టు ♦ ఘుర్ఘురించుచునుండు, భీకరోగ్రారణ్య♦సూకరములు

గీ. నెసఁగ విజనమగుచు ♦ నెట్టిధీరులకైనఁ। జేరినంత గుండెఁ♦ జెదరఁజేయు
నమ్మహావనంబు ♦ నందు నశ్వద్ధమ।హీరుహంబుక్రిందఁ ♦ గూరుచుండి. ౧౭

శా. సన్యాసుల్ గరుణావిలాసు లుపదే♦శం బిచ్చు సంసంబుగా
నన్యాలోచనలెల్ల మాని మది యే♦కాగ్రంబుగా నే ననా
మాన ప్రాభవమొప్పు నాత్మ మయి యా♦త్మాం బొల్చునవ్వేశు నా
జన్యాం బేర్పడ ధ్యానమున్ సలిపితిన్ ♦ జన్మంబు ధన్యంబుగన్. ౧౮

వ. ఇట్లు క్రమంబుగ నభ్యాసవశంబునఁ జిత్తంబును నిల్వరించి శ్రీహరిచరణార
విందంబులం బాదుకొల్పి ధ్యానించినంత. ౧౯

మ. పరమప్రేమభరంబుతోడఁ బులకిం♦పన్ మేను హర్షాశ్రువుల్
దొరలన్ గన్నులఁ బారవశ్యము సము♦ద్భూతంబుగా గద్గద
స్వరమొప్పారఁ గృపాపయోధియగుచున్ ♦ సాక్షాత్కరించెంజుమీ
యరవిందేక్షణుఁ డల్లనల్లన మదీ♦యస్వాంతమం దంతటన్. ౨౦

క. సమధికసౌఖ్యముతో సం। యమివర! యేమని వచింతు ♦ నానందతరం
గములందు మునుంగుచు దే।హము నాత్మయుఁ గాంచనైతి♦నాసమయమునన్ ౨౧

చ. కరము మనోహరంబగుచుఁ ♦ గ్రన్నన దుఃఖములెల్లఁ దూల్చు నా
కరణి మదీయచిత్తమునఁ ♦ గానఁగవచ్చిన తత్స్వరూపముం
దిరిగి కనంగలేక పరి♦దేవనమొందుచుఁ జాలబాన్కితో
నరసియు లాభ మించుకయు♦నైనను గాంచక సంతపించుచున్ ౨౨-౨౩

గీ. కనులవెంబడి ధారలు♦గట్ట నశ్రు।వులు మహాదుఃఖ మాత్మను♦బొంగిపొరలి
యాక్రమింపఁగ నున్మత్తుఁడట్టు లెదియు।లేనియట్ల తటాలున ♦ లేచి నిలచి

చ. స్థిరముగఁజేసి చిత్తమును ♦ శ్రీహరిరూపము నెట్టులేనియుం
దిరిగి మఱొక్కమాఱుఁ గను♦తీవర మొప్పఁ గుతూహలంబునన్
బరఁగుచుఁ జూచిచూచి కను♦ఘట్టక యుండిన నెలతావులం
దరయుచు నుస్సురంచు విమ♦యాతురుఁడట్టు లతృప్తిఁ జెందుచున్ ౨౦

౫౩ ఉ. మానుషశూన్య మైనవన♦మధ్యమునం దనధిప్సరూపముం
గానఁగ మాటిమాటికి న♦ఖండముగాఁ బ్రయతించుచున్న నా
మానసదుఃఖముం దొలఁచు♦మాదిరి వాక్కుల కందరాని శ్రీ
జాని గభీరవాఙ్మధుని♦సర్గమనోహరమాధురీఝరిన్ ౨౧

౫౪ మ. వినుమో బాలక! నీ వనస్యుఁడవు న ♦ న్వీక్షింప నీజన్మమం
దు నన్నుం జూడఁగనీనికర్మసమితిం ♦ దూలించి విజ్ఞానమూ
ర్తన్నుయోగీంద్రులుగాక తద్వశమునన్ ♦ సంధిల్లువా రెల్లరున్
నను దర్శింపఁగ లేరు నిక్క మిది య♦త్నం బెంత గావించినన్ ౨౨

క. మనమున ధృఢముగ నేర్పడి।యనయము ననుజూచుకోర్కి ♦ యనపాయంబై
దనరార నీకు నన్నుం।గనఁ జేసితి నొక్కమాఱు ♦ కారుణ్యమునన్ ౨౩

గీ. ఒక్కపరినామదర్శనం♦బొసఁగజనుఁడు।మఱవఁజాలక యెప్పుడు♦మఱియుమఱియు
గాంచఁ గోరుచుసద్వృత్తి♦గలిగియల్ల।నల్లమదినుండిరాగాదు♦లెల్లఁదొలఁచు ౨౩

౫౫ ఉ. ఇంచుకకాలమైనను ము♦నీంద్రులకుం బరితృప్తిగాఁగ సే
వించితి వారి శేషమున ♦ వీడక నీకుఁ దిరంబుగా మదిన్
మించెను భక్తి నాయెడల ♦ మే లిది శూద్రశరీరమున్ విస
ర్జించి జనింతు వీవయిని ♦ భృత్యుఁడవై పరిశుద్ధమూర్తితోన్ ౨౪

గీ. పూని నాయందు సుస్థిరం♦బై ననీదు।బుద్ధి యెప్పుడును జలింపఁ♦బోదు ప్రళయ
కాలమందైన విస్మృతి ♦ గలుగ దింక।నాయెడల నీకుఁ గరుణించి♦నాఁడవత్స ౨౫

వ. అని యివ్విధంబున ౨౬

౫౬ సీ. అప్రాకృతంబైన♦యట్టినిర్మలదేహ,మున నొప్పు నేపురా♦పూరుషుండు
గ్రాలుచునుండు నా♦కసము శరీరమై, యరయ నేవిశ్వవి♦శ్వాత్మకునకు
నఖిలంబు నియమించు♦చఖిలంబు వ్యాపించు, చేము ప్రభుపుద్మా♦నెనక మెసఁగు
నివసించు నేభర్వ♦నిలయునివశమందు, సత్త్వాదు లన్నియు ♦ సంతతంబు

గీ. నారమాధిభుఁ డిటులాడి ♦ యూరకున్న। నప్పుడు దత్కృపాపాత్రుఁడ♦నైన నేను
దేజమున నొప్పువానికిఁ♦దేజ మొసఁగు।నానిఖిలదివ్య తేజున ♦ కర్థిమ్రొక్కి ౨౬

మ. అభిమానంబును లజ్జయుం ద్రోలఁగిపో ♦ నన్తానంత షే నమ్మహా
౭౧ ప్రథానామధేయంబుల నుచ్చరించుచు జన♦దృష్టాదంబుల్లున్ సర్వదా

సుభగంబుల్ నిగమైకవేద్యములునై • శోభిల్లునయ్యందిరా
విభుజన్మంబులఁ గర్మముల్ గుణముఖుల్ • వేమాఱుఁ జింతించుచున్. ౨౭

చ. మనమున మోదము న్నిలిపి • మచ్చరము న్విడనాడి యైహికం
బును విషయాదివాంఛలను • బోకడఁ ద్రెట్టి శరీరపారవ
శ్యనిలయ మైనదుర్మదము • నంతయు నంతము నర్చి కామముం
దునిమి యసూయఁ బాసి పగ • దూలిచి క్రోధము నట్టి నట్టినన్.

క. భ్రమియించుచు భూమండలి సముచితముగ దేహపాత • సమయమునకుఁ జి
త్తమునఁ బ్రతీక్షించుచుఁ గల్పము ముగిసెడువఱకు నుంటి • ప్రాణంబులతోన్.

సీ. అనిశమును బుద్ధిఁ గృష్ణుని • యందు నిల్పి దానఁ జిత్తంబు నిర్మల • త్వంబుఁ గాంచఁ
బూనిశబ్దాదులం దాసక్తి • బోనడంచి దృఢతరం బగుభక్తి వ • ర్తించుచుండ. ౨౮

గీ. మునికులోత్తమ దేహస • మూహహేతు వైన ప్రారబ్ధ మవసాన • మందునంత
మెఱుఁగుమెఱిసినచందాన • మెఱిసియపుడు ప్రళయకాలంబు వేగసం • ప్రాప్తమయ్యె.

మ. తనివిం జెంది సమస్తభూతవిలయా • ధారంబు నప్రాకృతం
బును నానయ్యనిరుద్ధుమేనున లయం • బుం బొంద యత్నించునం
తన మాసీశ్వర! పంచభూతమయమ • త్కాయంబు ప్రారబ్ధమే
తన కంతంబుగ నొప్పుచుండుకతనన్ • ధాత్రిం బడె న్నష్టమై. ౨౯

క. మునివర! తొల్లిఁటికల్పంబున నత్తనువునకు జనన • మును మరణము న
బ్బినచంద మిట్టు లిప్పటితనువువిధము వినుము సావ • ధానుఁడవగుచున్.

మ. తనయం దీజగమంతయున్ లయముఁ బొం • దం జేసి కల్పాంతమం
దనిరుద్ధుండు శయానుఁడయ్యె లయకా • లాంభోధినీరంబులన్
వనజాతాసనుఁ డంత తొల్లియుఁగఁ ద • న్నాభీసరోజంబునం
దనువొప్పన్ శయనించె చిత్తమున న్హా • షాం జేయుచున్నంతటన్. 30

వ. నేన్నును సంభ్రమించుచు నయ్యంభోజాసనునిప్రాణంబునం బ్రవేశించి యుగసహ
స్రం బట నివసించితి.

ఉ. అంతట లేచి వ్యష్టిమయ • మైనజగంబు సృజింప భారతీ
కాంతుఁ డిచ్ఛయించినపుడు • నాతని ప్రాణములందు నుండి ని
శ్చింతమతిన్ మరీచియు వ • సిష్ఠుఁడు నాదుగఁ గాంతులున్ గత
భ్రాంతులు నార్యులైనముని • వర్యులతోడ జనించితిమ్ముగన్. 31

మ. హరికారుణ్యమున న్నిరంతరము నే • నవ్యాహతం బోగతిన్
హరినామంబులె యుచ్చరించుచు నఖం • డబ్రహ్మచర్యవ్రతం
బరుదారన్ నెరవేర్చుచున్ క్షణములో • నంతర్బహిర్భాగసం
చరణంబుం బొనరింతు ముజ్జగములన్ • సర్వంబు గుర్తించుచున్. 32

సీ. ఇందిరావల్లభుం డెద్దాని కరుణాసమగ్రబుద్ధిని నా కనుగ్రహించె
నరయ నెయ్యది నిషాదాదిస్వరబ్రహ్మమున నలంకృతమయి తనరుచుండు
మధురమాదేనిసమ్యక్ఛ్రుతినాదమున నెమ్మనము బ్రహ్మానందమున లయించు
ననయంబు నెద్దాని యందు సప్తస్వరంబులు దమయంతన మ్రోగుచుండు
గీ. నట్టి యీ వీణియను హస్తమునఁ దాల్చి యఖిలజగదేకవిభుఁ డైన యబ్జనాభు
చిత్రచిత్రపవిత్రచరిత్రములను సంతతముఁ బాడుకొనుచుఁ జిటు సంచరింతు. 33
ఉ. "ఓయఖిలేశ యచ్యుత యదూత్తమ" యంచు నిరంతరంబు నేఁ
బ్రాఁయక తచ్చరిత్రములఁ బాడుచునుండఁగ నాలకించి యో
హో యని తీర్థపాదుఁడు ప్రియుండు వెసం దను బిల్చునట్లుగా
నేయెడ లేక కానఁబడు నేయెడ నాహృదయాంతరంబునన్. 3౪
చ. భవ మనువార్ధిపైఁ జనుచు ద్వంద్వము లన్ సుడిగాడ్పు తాఁకులన్
నవసి కుటుంబరక్షణమునన్ గడుభారము నొంది క్రుంగి తు
చ్ఛవిషయతోయమధ్యమున జారి మునింగెడువారి కెల్ల మా
ధవగుణవర్ణనంబ నిరతంబును బారముఁ జేర్చు నావయై.
చ. అవిరళమైనసంసృతిమహాటవిలో మదలోభసత్త్వముల్
దవిలి భయంబుఁ గొల్ప నెటు దారి యెఱుంగక యంగలార్చుచుం
బ్రవితతమత్సరత్వ మను బాధనిదాఘమునం దపించుమా
నవులకు శౌరిసద్గుణగణస్తుతి చక్కనిబాటఁ జూపెడున్. 3౫
ఉ. సారెకుసారెకున్ సరభసంబుగఁ గామముఁ గ్రోధమున్ దిర
స్కారమొనర్చి లోఁగొనఁగఁ గ్రాఁగుమనంబునకున్ బ్రసన్నతన్
శౌరిగుణానువర్ణన మొసంగు నొసంగఁగలేవు దానికిన్
మారుగ నయ్యమంబు నియమంబును మున్నగు యోగమార్గముల్. 3౬
మ. ఫలితం బెయ్యది తీర్థయాత్రలకు లాభం బెద్ది నానావ్రతం
బులకున్ సిద్ధి ఘటించు నేవిధమునన్ భూ[illegible]
బుల కెవ్వారికి నైన సర్వదురితంబుల్ బాపి భద్రంబులన్
గలుగం జేసెడు వాసుదేవునికథాగానంబు లేకున్నచోన్.
క. మునివర! నను నీ వడిగిన యనువున వినిపించినాఁడ నస్మజ్జన్మం
బును కృత్యంబును సర్వంబును సరహస్యంబుగాఁగ ముదము దలిర్పన్. 3౭
గీ. మనమునందుఁ నీకు జనియించినవిచారమంతయును దొలంగు నట్టివిధముఁ
దెల్పినాఁడ మిగులఁ దేటతెల్లంబుగా దాన సంతసంబు దవులునట్లు.
క. అని నారదభగవానుం డనవద్యవికాసు వ్యాసు నామంత్రణముం
బొనరించి స్వేచ్ఛ నరిగెన్ వినిపించుచు హరిగుణములు వీణియ కెలఁకన్. 3౮
వ. అని పలికి సూతుండు శౌనకాదిమునీంద్రులం గాంచి వెండియు ని ట్లనియె. 3౯

౫౭ శా. మించెన్ గానము మున్నుగా రిపులకున్ మీఁదై నిరోధించి ప్రే
మించెన్ భాగవతాగ్రగణ్యులను నెమ్మిం జెంగటం జేరి కా
వించెన్ శ్రీహరినిత్యనిర్మలయశోవిజ్ఞానగానమ్ము భా
వించెన్ దన్మహితానుభావకరుణావిశ్రాంతు లశ్రాంతమున్.

మ. సమయస్ఫూర్తిగ రాగముల్ గలిపి విజ్ఞానాంతరంగంబు గా
నమయానందతరంగభంగములలో నం దేలి సో[illegible]ండఁ గృ
ష్ణమహోదారకథాసుధారసము వీణానాదదివ్యస్మరం
దమునుం బొందుగ మేళవించు మునిమూర్ధన్యుండు ధన్యాత్ముఁడై.

క. ఘనవీణానాదామృత। వినుతానందమునఁ జొక్కి వికలమగు జగం
బునుగూడఁ జొక్కఁజేసెడు। ననిమిషముని నారదుఁడు కృతార్థుఁడు బళిరా!

ఆశ్వాసాంతము.

ఉ. ఏపగిఁదిన్ గణించిన నొకించుక లెక్కకు లొంగిరారు మా
తాపితలింక జన్మములకొదండడి సందడిఁ జెప్ప నేల? క్రీ
డాపరిపాటి పావకకటాహమునం దలియాడులాట నా
కీపెనుబాధ మర్త్యమున నేని దొలంగఁగఁ జేయు మచ్యుతా!

ఉ. ఘోరకృశానుమధ్యమునఁ గూలినపోలిక భుస్సుభుస్సరవ
స్ఫారభుజంగదంష్ట్రికలఁ బాల్పడినట్టులు నిర్జనోగ్రకాం
తారమునందుఁ జిక్కినవిధంబున నా కెటు దోఁపకుండె నే
దారియుఁ గానరాదు మమతం గృశియించెదఁ బ్రోవు మీశ్వరా!

గద్యము:— ఇది శ్రీధనాచల రామచంద్ర చరణారవింద
సేవాసమాసాదిత శతవధానాది కవితావిచిత్ర, శ్రీవత్స
గోత్ర పవిత్ర సింగరాచార్యపౌత్ర, శఠగోపాచార్య
పుత్ర, సమధిగత సకల భాగవతదాస్యానుభావ
భాగధేయ, సపన్ముదుంబ సింగరాచార్య
నామధేయ ప్రణీతం బైన శ్రీ భాగవత
ద్వితీయస్కంధమునందుఁ
ప్రథమాశ్వాసము.

శ్రీమతే రామానుజాయ నమః

శ్రీ ధనాచల రామచంద్ర పరబ్రహ్మణే నమః

శ్రీ భాగవతము.

ప్రథమస్కంధము - ద్వితీయాశ్వాసము.

౭ వ అధ్యాయము.

శ్రీ జానకీమనోహర! సౌజన్యాధార! సకలజన[illegible]ధాధారా!
రాజితగుణగణధామా! సామ్రాజ్యసంపూర్ణకామ! ధనగిరిధామా!

వ. అవధరింపు మవ్విధంబున సంభాషించుచున్న నాకన్నించి నారదుం డేగినయనంతరంబున సత్యవతీనందనుండు తదుపదేశంబు గ్రహించి యెట్లు ప్రవర్తించె నెఱింగింపు మనిన శౌనకమునిసత్తమునకు సూతపౌరాణికోత్తముం డిట్లనియె. నట్లమరముని నిర్గమించిన వెనుకఁ బారాశర్యుండు సరస్వతీపశ్చిమతీరంబున బదరీమహీరుహసమంచితంబును మునీశ్వరసత్త్రయాగార్హంబును శాంతినికేతనంబు నైనశమ్యాప్రాసనామకనిజాశ్రమంబున కరిగి యందేకాంతంబున నుపవసించి జలంబులు వార్చి యన్యవిషయపరాఙ్ముఖంబుగాఁ జిత్తంబు నాత్మాయత్తం బొనరించి యంత. ౧-౭-౩-

చ. నిరుపమభక్తియోగమున నిర్మలమై హృదయం బెలర్పఁగాఁ
బరమమునీశ్వరుండు నవపద్మదళేక్షణుఁ బుణ్యవీక్షణున్
సురరిపుశిక్షకున్ సకలసూరికదంబకరక్షకున్ రమా
వరుఁ గరుణాకరున్ వినుతవైభవుఁ గేశవుఁ గాంచి ముందఱన్ ౪

క. కనుఁగొన్నె దద్దనంతరమున మునివల్లభుఁ డుల్లమందు ముదము దలిర్పన్
వనజాక్షున కెల్లప్పుడు ననపాయశరీరభూత యగు నాప్రకృతిన్.

౫॥ చ. అరసె మునీంద్రుఁ డాప్రకృతిచేఁ దన [illegible]
నిరతము మోహితుండగుచు నేనమ్మదిఁ దాను గుణత్రయాత్మతన్
బరఁగుశరీరమంచుఁ దడుభావన సేయుచుఁ దానఁ గల్గెడు
ర్భరతరతాపముల్ గనుచుఁ గ్రాగెడుజీవుని రీతి నంతయున్ ౬

చ. మనమున నిశ్చయించె మునిమండనుఁ డెంతయు నట్టితాపముల్
జనఁగ నుపాయ మొం దెలియఁ జాలక జీవుఁడు గుందుచుండఁ బా
వన మగు నమ్ముకుందుపదభక్తి యదొక్కటి యయ్యనర్థముం
దుదిని సుఖంపఁ జేయఁగల [illegible] మటంచుఁ జక్కఁగన్ ౭

గీ. ఆదినచ్యుతునిమహత్త్వంబు విష్ణుటఁ బ్రకృతిరీతి నంతఁ బ్రాణికోటి
తాపములను మీఁదఁ దన్నివారణ మిట్లు సాత్త్వనంబునందు నిశ్చయించి

మ. వినినంతన్ భయమంతయుం దలఁగఁగా విజ్ఞాన మేపారఁగా
ఘనశోకంబును మోహముం దొలఁగఁగాఁ గామంబు పర్వెత్తఁగా
వనజాతాక్షునియందు భక్తి జనియింపన్ జేసె వ్యాసుండు భూ
జనులెల్లం దరియింప భాగవతశాస్త్రంబున్ దయాంభోధియై ౬-౭

ఉ. వేనిని గూర్చుకున్నఁ బ్రభవించును జిత్తమునం దశాంతి య
వ్వానిని జక్కఁగా విశదవాక్కులఁ గూర్చి మునీశ్వరుండు పె
న్పూనికఁ జేసి భాగవతమున్ సకలం బుపదేశమిచ్చె, మే
లౌ నని యెంచి శ్రీశుకున కాత్మతనూజున కాదరంబునన్ ౮

గీ. అఖిలసంసారధర్మములందు విముఖుఁడై మనంబును నిల్పి నిరంతరము ని
వృత్తినిరతుండు మునియైన వెలయుశుకుఁడు కరణమొనరించె భక్తి శ్రీభాగవతము

వ. అనిన విని సూతునకు శౌనకుం డిట్లనియె. ౯

సీ. అనిశంబు శమదమాద్యఖిలనివృత్తిధర్మములందు నిరతుఁడై గాలువాఁడు
ప్రతినిమేషంబును బరమాత్మయాథాత్మ్యమునసఁ [illegible] లుండయి తనరువాఁడు
శ్రోతవ్యమందు నధ్యేతవ్యమందు సుంతైన నాదరబుద్ధి లేనివాఁడు
సర్వాంతరాత్ముఁడౌ సర్వేశ్వరునియందు నాత్మార్పణ మొనర్చినట్టివాఁడు

గీ. శుద్ధసత్త్వమూర్తి శుకుఁ డట్టివరయోగి [illegible] భంగ నైన యట్టి
యింత భాగవతము నేల పఠించె వచింపుమనిన సూతుఁ డిట్టు లనియె

క. భగవద్గుణవర్ణనమే యగుఁగావున భాగవతము ధ్యానమునకు వై
రిగ నుండక పోవుటగా కగణిత మగువృద్ధిఁ జేయు సతతంబున్ ౧౦

చ. తలఁపఁ బరాత్మనిష్ఠు లగు తాపసవర్యులు లౌకికార్థముల్
దెలిపెడు ప్రబంధమందు నిరతిం గొనఁబో కనపేక్షులయ్యుఁ గే
వలము [illegible] గను పట్టని భక్తిని వాసుదేవుపై
నెలకొనఁ జేసి తన్మయత నిర్వృతిఁ గాంచుచునుందు రెప్పుడున్

మ. కలకాలంబును భక్తికి న్విషయమై గాంతి న్విడంబించువాఁ
డలకల్యాణగుణాకరుం డయినకంజాక్షుండె యౌఁ గాన దా
[illegible]ంబులం దెలుపునా దివ్యప్రబంధంబులం
దలరారున్ [illegible] సాత్త్వికంబునన్.

౬౦ మ. నిరతంబున్ బరమాత్మనిష్ఠయును ద[illegible]ఖిలానంతసుం
దరకల్యాణగుణానురక్తమతియున్ ద[illegible]దున్ సమా
దరభావంబున [illegible] శుకుండు [illegible]ల న్నేర్చె శ్రీ
ధరమాహాత్మ్యము దెల్పు భాగవతశాస్త్రంబున్ సమగ్రంబుగన్ ౧౧

గీ. అట్లు శ్రీభాగవత[illegible]నర్చి పరమభాగవతాగ్రణికిఁ బరీక్షి
దవనినాయకునకుఁ [illegible]

వ. అని పలికి సూతుండు వెండియు ని ట్లనియె. ౧౨

౬౧ గీ. అన్న రేంద్రుని జన్మక♦ర్మాదికంబు। దచ్చరిత్రంబునకు నుపో♦ద్ఘాతరూప మగుచుఁగృష్ణకథామిశ్ర♦మైనపాండు।వేయులయుదంతమును దెలి♦పెదనువినుఁడు

ఉ. భారతవంశవర్ధనులు ♦ పాండుకుమారులు ధార్తరాష్ట్రులుఁ
బోరనఁ బోరుఁ సల్పునెడఁ ♦ బొంపిరివోవనివిక్రమక్రమో
దారపరాక్రమం బెసఁగ ♦ నం దిరుపక్షమువీరులుఁ మహా
వీరవిహారముల్ సలిపి ♦ వీరగతిం జనియుండ వెండియుఁ ౧౩

చ. ఎడఁదఁ దలంచి మున్ను దమ♦కేర్పడఁ జేసినకీడు లన్నియుం
గడఁకయు రోసముం బొడమఁ♦గాఁ గదనంబున గిరుగ్గిరునఁ
సుడిగొనఁ ద్రిప్పి చయ్యవిల♦సూనుఁడు బెన్గద వైచినఁ దొడల్
బొడిపొడిగా సుయోధనుఁడు ♦ భూమిపయిం బడె భగ్నసత్త్వుడై

క. తనకుం బ్రభు వగుధృతరా।ష్ట్రిన కప్రియమనుచు నైనఁ ♦ జాటక నిద్రిం
చిన పాంచాలీతనయులఁ। దునిమెఁ ద్రోణాత్మజుండు♦దుష్టుండగుచుఁ. ౧౪

గీ. [illegible]యయ్యుఁదనకునిం♦ద్యమని యైనఁ।దలఁపకిట్టు ఘోరకర్మము♦సలిపె ద్రోణి
నిందఁ జేయుచునున్నారు♦నేఁడు నద్దు।రాత్ముకుత్సితకర్మంబు♦నవనిజనులు.

ఉ. పాపుఁడు బ్రాహ్మణాధముడు ♦ బాలురగొంతులు గోసి యవ్విధిం
బాపముఁ గట్టుకొన్న చెడు♦పల్కులు ముల్కులువోలె వీనులం
దాపముఁ గూర్ప ద్రోవది వి♦తావితయై హృదయంబు వంతకుం
బ్రాపుగ బోరుబోరు మని ♦ బాష్పము జెక్కుల రాల నేడ్చుచుఁ ౧౫

సీ. ఘనఘనాఘనము పైఁగప్పిన నెఱిఁదప్పి, రేయినొప్పెడు చంద్ర♦రేఖవోలెఁ
దొలుకాడుమంచుబిం♦దువులు గ్రమ్మ వికాస,మును పీడునట్టిప♦ద్మినివిధమున
శ్యామలధూమచ్ఛ♦టామాలికలు బర్వఁ, గాంతిఁ దీరినదీప♦ కళికభంగి
దుర్భరతరధూళి ♦ ధూసరితంబయి, దీప్తి మాసినసున్న♦ధీ వెయట్లు

గీ. తరుణి సహజ లావణ్యామృ♦తంబుఁ గ్రుమ్మ।రింపుమని[illegible]రీతమెల్ల
మలినదశఁజెందఁగామాటి♦మాటికవనిఁ।బొరలుచుఁగరంబులందల♦మోదుకొనుచు

వ. విలపించు నప్పాంచాలిం గాంచిధూళిం బ్రుంగినయయ్యంగనామణిముంగురులం గరంబున సవరించుచు సంక్రందనతనయుండు బాష్పపూర్ణనయనుండై యిట్లనియె. ౧౬

ఉ. కంపము లేక నీకడుపుఁ ♦ గాల్చినవాఁడు ద్విజాధముండు ని
ద్రింపఁగఁ జిన్నిబిడ్డలను ♦ దెంపున నేఖలుఁడై న నీగతిం
ద్రుంపఁగ వింటిమోటుకే నినుఁ♦నో రెటు లాడెదు నన్నాడింపఁ బెఁ
టింపవుఁగోత యట్టి దశ రానిది యే మన గర్భశోకముఁ

చ. [illegible] యన్వయంబునకు ♦ శౌక్యకుమారకుఁడై వఁగాని నీ
కడుపునఁ గన్నబిడ్డలను ♦ గట్టిడిమ్మన్నఁడు వొట్టఁబెట్టుకో

నడలునఁ గూలికూలి యకటా! యిటు గుందెదునిన్ను గాంచి యే
వడువున నూఱడిల్లఁగల వారము మే మిఁకఁ జెప్పు మంగనా
ఉ. కన్నులనీరు కాలువలు గట్టఁగ నీగతి నేల్పవాలి యో
యన్నులమిన్న! యొక్కగతి నక్కట కుందుచునుండు నిన్ను నా
కన్నులఁ జూడఁజాల నిదె! గాండివము క్తనిశాతసాయక
చ్ఛిన్నమొనర్చి యచ్చనఁటి శీర్షముఁ దెచ్చెద వేగఁ జూడుమా!
౭౨ గీ. ఇట్లు నీగర్భశోకము నెల్లఁ దొలఁగ జేయుదునుగాక నీవును జింత విడిచి
నెమ్మినయ్యాతతాయిశిరమ్ముఁ ద్రొక్కి స్నానమొనరించెదవుగాక జలజనయన!
వ. అని యిట్లు పాంచాలి నాశ్వాసించి కుమారమరణ జనితశోకంబు గ్రోధంబుగాఁ బరిణ
మించుటయుం జన్వానినిలిచి యక్కవ్వడి భయంకరాకారుండును దుర్నిరీక్ష్య తేజో
విరాజమానుండునునై యం దుండి వెడలి యంత ౧౭
సీ. పగ్గముల్ గొని కృష్ణ పరమాత్మ సారధియై లీల నరదంబుఁ దోలుచుండ
సింహనాదంబులు జేయుచు హనుమ ధ్వజాగ్రంబునందుఁ జెల్వారుచుండఁ
సకలాస్త్రశస్త్రదుస్సాధ్యమై యిం పైన కవచంబు మేనునం గ్రాలుచుండఁ
దనమనస్సంకల్పమున రెక్కడగుజవం బెసఁగ నశ్వములు పర్వెత్తుచుండ
గీ. నిష్ఠురనినాదనిర్ఘాతనిర్ఘృణోగ్ర గాండివోద్ధసముద్దండకాండజలధ
రావళుల ముంచి వైవఁగ నాత్మ నెంచి వెంబడించెను గురుపుత్రు విజయుఁడపుడు.
చ. తనపయి నెత్తివచ్చెడు నుదగ్రబలార్జితు నర్జునుం గనుం
గొని పసిపాపలం దునుము క్రూరుఁడుగావునఁ దత్తరించుచుఁ
గనలున వచ్చునాహరుని గన్గొని దక్షుఁడువోలె ద్రోణనం
దనుఁడు పఠించె దేరిపయి దండి పలాయనమంత్ర మత్తఱిన్. ౧౮
ఉ. ప్రాణము నెట్టులైన నిలుపం దలపోయుచు నిర్విధంబునం
ద్రోణకుమారుఁడుం బఱచె రొంజుచు నోపినయంతదూరమున్
క్షీణజవంబులై హరులు చెమ్మట లూర్చుచు లాలఁ గార్చుచున్
ప్రాణ మొకింతయైనఁ గనరాక లసిన్ గడు లేటమోములన్ ౧౯-౨౦
గీ. ఎంతదూరంబు పోయిన నొకయెడ నేని ముందు వెవక హయంబు లెంతయుం బడలుటయును
నిలు నిలుమటంచుఁ గ్రీడి వెన్వెంటఁ దగిలి పటురయంబున వచ్చుచుండుటయు నరసి
మ. గురుపుత్రుం డమితార్తిఁ గుందుచు మహా క్రోధం బసామర్థ్యమున్
బరువుల్ వెట్టఁగ నెందుఁ బోవుటకునుం బాల్వోక శాల్గాలి న
ట్లరిసంహార మొనర్చు బ్రహ్మశిరమే ప్రాణరక్షలం గావఁగాఁ
బరమోపాయ మటంచు నెమ్మనమునన్ భావించి సంభ్రాంతుడై.
చ. జలముల వార్చి ద్రోణజుఁడు చయ్యన మానసమున్ గరంబు ని
శ్చలముగ నిల్వరించి యుభసంహారణంబు నెఱుంగకుండియున్

నిలువుగ మంట లాకసము నిండఁగ బ్రహ్మశిరంబుఁ బార్థుపై
నలమఁగ నేసెఁ బ్రాణములకాపద వచ్చుటఁ జేసి యాసునన్ ౨౦

వ. అట్లేసిన నయ్యస్త్రంబును నిజప్రభాపటలంబు సర్వతోముఖంబై వ్యాపింపఁ
దన కభిముఖంబుగాఁ జనుదెంచుచుండుటం గాంచి ప్రాణభయపీడితుండై విజ
యుండు పుండరీకలోచనుం గని యిట్లనియె. ౨౧

౬౩ సీ. సకలలోకములకు సతతంబుఁ బరమసౌఖ్యోదయం బొనఁగూర్చు చతురుఁడీవు
ఆశ్రితులకు నభయప్రదానంబును, సలుపు మహాబాహుశాలి వీవు
తాపత్రయముచేతఁ దగ్ధులౌ మనుజుల, భవపారమునఁ జేర్చు ప్రభుఁడ వీవు
అఖిలాంతరాత్మవు నఖిలేశ్వరుండవు నఖిలాదికారణం బగుదు వీవు
గీ. సకలమును నియమించుచు సకలహృదయములనువర్తించుచుండుటం బురుషుఁడనుచు
బ్రాజ్ఞజనములచేఁ జెప్పఁబడుదు వీవు వాసుదేవ! పార్థసారథి! వరద! కృష్ణ! ౨౨

౬౪ గీ. చేతనాత్మకము నచేతనాత్మకము నైనపరఁగు ప్రకృతికన్నఁ బరుఁడ వీవు
జ్ఞానశక్తిచేత దానిధర్మంబులఁ దోలఁచి శుద్ధమూర్తి నలరు దీవు. ౨౩

౬౫ సీ. అనిశంబు మఱి యితరాధార మేదియు, నెద నపేక్షింపక యొసఁగుచుండు
విట్టిసర్వేశుఁడ వీవు దేహాత్మభ్రమాదిప్రధానకార్యముల చేత
మోహితులైనజీవులకుఁ జతుర్విధపురుషార్థరూపమై పరఁగు శ్రేయ,
మరయఁ దద్వ్యతిరిక్తమైనయశ్రేయమును, దత్తత్పురారచితంబులైన
గీ. యఖిలకర్మములకు ననుగుణంబుగ వానికంతరాత్మవగుచు నాత్మమహిమ
నెసఁగుచుందు వీవు వసుదేవపుత్త్ర! జగత్పవిత్ర! వికచకమలనేత్ర! ౨౩-౨౪

మ. అవనీభారముగాఁ జరించుచు దురంతాత్యంతదర్పాంధులై
యవమార్గంబునఁ బోవుదుష్టులను సంహారంబుఁ గావింప, భ
క్తివిశేషంబున నాశ్రితుల్ నిరతముం గీర్తించి ధ్యానింప నీ
వవతారం బిటు దాల్చినాఁడవు మహాత్మా! దేవకీనందనా! ౨౫

ఉ. ఎయ్యది యిద్ది? వచ్చు నిది యెచ్చటనుండి? శమించు టెట్లొకో
యయ్యరొ యే నెఱుంగ భువనాతిభయంకరమై శిఖావళుల్
జయ్యన భూనభోంతరములం గడు నిండఁగ నేగుదెంచుఁ దా
ని య్యెడ్డ తేజ మొక్కఁ డని యింత యెఱుంగుదుఁ దెల్పు మాత్రయున్ ౨౬

వ. అని యివ్విధంబున ప్రాణభయసమ్మాన్యులుండైన విన్నవించిన నాకర్ణించి యాశ్రిత
వత్సలుండును సర్వజ్ఞుండును నగువాసుదేవుండు డర్జునుం గాంచి యిట్లనియె ౨౭

మ. ఉపసంహారము నెఱుంగకుండియును బ్రాణోపద్రవ బాటచే
నుపమాతీతమహాప్రభాభరితమై యొప్పారు బ్రహ్మాస్త్రమున్
గృపణస్వాంతుఁడు ద్రోణపుత్త్రుఁడు ప్రయోగించెం దదంచన్మహా
గ్రపుఁదేజం బిది వచ్చునం చెఱుఁగుమీ కౌంతేయ స్వాంతంబునన్. ౨౮

శా. ఆరన్ మంటలు మింటఁ బైఁ బడెడు నీ యస్త్రంబు బ్రహ్మాస్త్రమే
వారింపంగ సమర్థ మింక నెదియున్ వారింపఁగా లేదు త
త్ప్రాకారత్వంబును దేజమున్ బ్రతిభయుం బ్రగ్గంగన్ బ్రయోగోపసం
హారాభిజ్ఞుఁడ వేయుమేయు మిఁక బ్రహ్మాస్త్రంబు శీఘ్రంబుగన్. ౨౭

చ. అని భగవానుఁ డీకరణి నాజ్ఞయొసంగఁగ మౌళిఁ దాల్చి యొ
య్యన విజితారివీరుఁ డగు నర్జునుఁ డంతట నాచమించి య
వ్వనజదళాయతాక్షునకు భక్తిఁ బదక్షిణ మాచరించి గ్ర
క్కునఁ దనచాప మందుకొని కూర్చి గుణంబున నొక్క బాణమున్. ౨౮

మ. గురుపుత్రుండును నన్నదమ్ములును లోకుల్ చెడ్డ సంగాక దు
ర్భరమై వచ్చెడు బ్రాహ్మణాస్త్రము శమింపం గోరి బ్రహ్మాస్త్రమున్
గరుణాధారుఁడు విశ్వవీరుఁడు సమగ్రప్రౌఢ బాహాబలో
ద్ధురవిఖ్యాతి సురేంద్రసూతి ప్రతిగాఁ దొడ్తోఁ బ్రయోగించినన్.

శా. ఒండొంటిన్ సమయింప నొంపు మహనీయోత్సాహ మేపార నా
రెండస్త్రంబు లఖండతేజ మెసఁగన్ జృంభింపఁగాఁ జొచ్చె బ్ర
హ్మాండంబంతయుఁ బిచ్చలించుగతి భూమ్యాకాశము ల్గప్పుచుం
జండార్కాగ్నులు వోలె నుజ్జ్వలధురజ్వాలాకరాళంబులై. 3౦

క. అలఘుగతి నట్టు లస్త్రం।బుల తేజ మమోఘమై యపుడు ముల్లోకం
బులఁ గాల్చి పేల్చుచుండఁగఁ।బ్రలయాగ్నియటంచుఁ దోఁచెఁ బ్రజయెల్లరకున్ 3౧

మ. అపు డారీతిఁ బెనంగి లోఁగక యుదగ్రాస్త్రద్వయం బొక్కటన్
విపరీతంబయి ముజ్జగంబుల బ్రజన్ వేధింపఁగాఁ గాంచియున్
గృపచే నిండెడు వాసుదేవుని మనమ్ము వీక్షించియున్ వెంటనే
యుపసంహార మొనర్చె రెంటిని నరుం డోఘోద్యునన్ దంటయై 3౨

క. కోపారుణలోచనుఁడై।యాపార్థుఁడు తోడ నరిగి యర్భకహంతన్
వే పెనఁగి పట్టి రథమున।యూపంబున యాగపశువు నోజం గట్టెన్ 33

వ. అట్లు రథంబున రజ్జుబద్ధుం గావించి యశ్వత్థామం గొని శిబిరంబునకుం దెచ్చుచుండు నంతఁ దదీయహృదయధర్మంబును బరీక్షింపం దలంచి పుండరీకాక్షుండు రోషతామ్రాక్షుండై పాండవమధ్యముం గాంచి యి ట్లనియె. 3౪

మ. ఎదపైఁ జేయిడి హాయిగా నిదురలో నేపాపముం బున్నెమున్
మది రానీయని పాపలన్ దనపయిన్ సామర్థ్య మేపారఁగా
నెదురే రానియదోషులం దునిమె నీ హీనుండు నిర్బాధముం
డదయుం డేటికిఁ జూచెదు రార కిటు సంహారంబుఁ గావింపుమీ. 3౫

ఉ. ఇంచుకయైన జాలియును నేదాక్షిణ్యముం గని యాత్మతాయి నె
త్తెంపు మనుష్యునప్పుడె వధించుట యొప్పు నటంచు నెంచి శా

సించెడు ధర్మశాస్త్రము లేసీ యకృతాస్త్రులఁ ద్రుంచె నీఖలుం
గొంచక కండకండలుగఁ గోసినఁ బాపము లేదు ఫల్గునా!

సీ. మద్యపానంబున మదముఁ జెందినవాని, బ్రామాదికావస్థఁ బరఁగువాని
జైత్త్యాదికంబుచేఁ బైకొనఁబడువాని, హాయిగా నిద్రితుం డైనవాని
జేపట్టు మని చ్రొక్కి చెంతఁ జేరినవాని, నర్భకుండై యాటలాడువాని
బ్రథనరంగంబున రథముఁ బాసినవాని, భయముచే వెన్నిచ్చి పఱచువాని

గీ. జడుఁడయినవాని గామినింజంపఁబోరు ధర్మవిదు లట్టిధర్మముఁ దలఁపఁబోక
పిన్నపాపల సుప్తుల భీతమతులఁ దునిమె నీదుష్టు నింకను మనిచెదేల? 36

మ. కరుణాలేశములేక యేఖలుఁడు లోకంబందు స్వప్రాణముల్
బరిరక్షించు నకారణంబుగఁ బరప్రాణంబులన్ ధారుణీ
శ్వరుచే వానికిఁ జావు గల్గిన యెడన్ భద్రం బగున్ లేనిచోఁ
బరితాపంబునఁ గూలెడున్ నరకకూపంబందు నత్యుగ్రుఁడై. 37

క. విను మటుగావున శిరముం దునిమినచో నిక్క మగు గురు ద్రోణసుతునకుం
దనరారు శుభము నృపదం డనమున నరకానుభవము నం బడకుండున్.

చ. కపటవిధమ్ముఁ బూని కృపి కన్నకుమారుఁడు నీకుమారులన్
గృప యొకయింత లేక నిదురించుచునుండఁగఁ ద్రుంచివైచె నా
కృపణుశిరంబుఁ దెత్తు నని యే వినఁ గృష్ణకుఁ జెప్పి వచ్చి తా
శపథముఁ దీర్ప కేల యిటు జాగొనరించెద విప్పు డర్జునా! 39

చ. పఱపఱఁ గత్తిచేతఁ బసి పాపలగొంతులు గోసినాఁడు వీఁ
డెఱిఁగి యెఱింగి విప్రియము నెంతయు జేసి కొనర్చినాఁడు దాఁ
బఱచుచుఁగూడ నీపయిని బ్రహ్మశిరోస్త్రము నేసినాఁడు నీ
వఱగొఱలెల్ల మాని తెగటార్పుము గావకు వంశపాంసనున్ 39

చ. అని తనధర్మముం దెలియ నచ్యుతుఁ డీగతి నెంత చెప్పినన్
మనమున దేశికోత్తముఁ డొనర్చిన యుయ్యుపకార మెంచి య
ర్జునుఁ డటు లర్థరాత్రమున సూనుల నెల్లరఁ గూల్చియుండినన్
మనుకొనఁడయ్యెఁ ద్రుంప గురుపుత్రకు నెంతటి సత్వమూర్తి యో. 40

వ. అట్లు వాసుదేవసహాయుండై విజయంబు సంపాదించి విజయుండు గురుపుత్త్రుని
వధింప నొల్లక బద్ధుంగావించి యతిజవంబున శిబిరప్రవేశం బొనరించి యంతలఁ

గీ. పొరలిపొరలి వచ్చు పుత్త్రశోకముచేత గుమిలికుమిలి యట్లు కుందుచున్న
ద్రుపదరాజసుతకు ద్రోణాత్మజుని దెచ్చి యప్పగించె నప్పు డర్జునుండు.

గీ. అల్లనల్లన వచ్చి యయ్యతివ యప్పు డతిజుగుప్సితకర్మము నాచరించు
కతన సిగ్గుచే దలయెత్తి కాంచ లేక పశువువలెఁ గట్టఁబడినయొప్పులితుఁజూచి కృ

గీ. సుస్వభావమంతయు నామె సాధ్వి గాన నంత నెంతయు నపరాధి యైన నింద

నలుప కాగురుపుత్త్రుపై • జాలిఁ బూనిఁ। వనిత యొనరించె సాష్టాంగ। వందనంబు ౮౩

వ. అనంతరంబున నుదారగుణభూషణ యగునద్దేవి యత్యంత పరుషబంధనంబునం దపించుచున్న గురుకుమారునవస్థం జూడఁజాలక కనుగొలంకుల నశ్రువులు జాలువారుచుండఁ బాండవమధ్యముం గాంచి సంభ్రమించుచు ని ట్లనియె.

చ. విడుఁడు విడుండు మీరు వెను•వెంటనె యిమ్మహానీయు నయ్యయో
యెడఁద తపించెడుం బిగుల• నేనిటు జూచి సహింపఁజాల ని
క్కడఁ బెడరెక్కలన్ విఱిచి•కట్టితి రక్కట నిర్దయాత్ములై
గడకొని బ్రాహ్మణుం గురుని•కన్నకుమారుని నొవ్వఁజేతు రే.

ఉ. ఎంత తపించుచున్నదియొ • యీగురుపుత్త్రునియంతరంగ? మ
త్యంతముఁ బాశబంధమున • నంగము లెంతగ నొచ్చుచున్నవో?
సుంతయు నేనియుం గరుణఁ•జూడక వీడక యిమ్మహాత్మపై
నింతపరాక్రమించితి రిఁక•కేని విడుండు విడుండు మ్రొక్కెదన్.

మ. జనమాన్యంబగు బ్రాహ్మణాన్వయమునన్ • జన్మించినాఁ డయ్యయో
ధనురాచార్యునకుం బ్రియాత్మజుఁడు వే•దంబున్ ధనుర్వేదమున్
వినయం బొప్పఁ బఠించు శ్రోత్రియుఁ డహో • వీరాధివీరుండు మీ
కనుమానంబును లేదు బద్ధునిగఁ జే•యన్ జేతు లె ట్లాడెనో.

ఉ. కన్నకుమారునైన నర•కంటెఁ గనుంగొనుచుండుఁగాని మీ
యన్నలఁ దమ్ములం దనదు•ప్రాణములట్టులు సూచుచుండు మీ.
కెన్నఁడు భద్రము ల్గలుగు • నెన్నఁడు జూతు నటంచు నాసతోఁ
జన్నమహామహుండు గురు • సత్తముఁ డాతనిపుత్త్రు నొంతు రే. ౮౪

మ. తనయుత్సంగమునందుఁ జేర్చుకొని య•త్యంతంబు లాలించుచున్
బనుల న్నేర్పుచుఁ గంటనైన బెదరిం•పంబోక మీ కిచ్చె నొ
య్యన నస్త్రవ్రజమున్ బ్రయోగ ముపసం•హారంబు బోధించె నా
ధనురాచార్యున కాత్మశాంతి యని యో • తత్పుత్త్రు బాధించుటల్.

మ. ఎర వోటుం బొడసూపకుండునటు ప్ర•త్యేకాభిమానంబునన్
విరతిం జైకొనఁబోక యెంతయు ధను•ర్వేదంబు సాంగంబుగా
సరహస్యంబుగ మీ కెఱుంగ నుపదే•శం బిచ్చి రక్షించె నా
గురుపుత్త్రుం బశువుం బొనర్చినకృత•ఘ్నుల్ మీర లింకేమనన్.

మ. అనిశంబున్ జనకుండె ధాత్రిపయిఁ బు•త్త్రాకారముం బూని యొ
ప్పు నటంచున్ వచియించు శాస్త్రనివహం•బుల్ సర్వ శాస్త్రజ్ఞ శీ
రనఘాత్ముండు మహామహుం డితఁడు పు•త్త్రాకారుఁ డా ద్రోణుఁ డే
మని బంధించితి రింతదైన మదిలో • నాలోచనం బొప్పదే. ౮౫

చ. అటమటమయ్యెడున్ గురున • కర్థశరీరము వీరమాత య

చెలఁగు కృపి యాత్మవర్యాదఁ దన కన్నులు చల్లఁగఁ జూచుఁగాక [illegible]
[illegible] కొడుకుఁ జూచి [illegible] ఖండమున [illegible] యున్నది
ప్పటికి సజీవనై కొడుకుఁ [illegible] భాసిన నెట్లు భరించుఁ బ్రాణముల్.

క. నిరతముఁ బ్రాణంబులతోఁ । బరిరక్షితుఁ డయిన యితని వధియించిన నో
గురుపుత్త్రకు గురుపత్నికి । నరయఁగఁ బరమాపకారు లగుదురు మనకున్.

చ. అరయుదు వెల్లధర్మముల సక్కట చక్కఁగఁ బూజ్యులైన యుం
గరములు మోడ్చి యుం గలుగు కష్టములం బెడఁబాపియున్ నిరం
తరమును భక్తి నొల్చు టది ధర్మవుగాకిటు లాసురక్రియన్
గురుకులమంత్రియుం గుమిలి క్రుళ్ళి కృశింపఁగఁ జేయు టర్హమే. ౫౬

చ. కొడుకుల నెల్లఁ జంపుకొని కుందుచుఁ గన్నుల నీరు నిండ నే
నుడికెడుమాడ్కి గౌతమి గుణోత్తర యాత్మనిఁ జూచి శాల్యముం
గడపెడుతల్లి సాధ్వి కృపి కన్నకుమారుని [illegible]
దుడుకు [illegible] పుంగడు పుత్త్రదుఃఖ మెఱుఁగకయుండుఁ గావుతన్. ౫౭

మ. తొలి నెత్తల్లికి గర్భదుఃఖమును దోడ్తోఁ గూర్చి యే నంటినో
నిలువెల్లన్ దహియింపఁగాఁ గుడుచుచుం గోటిం దాని నీపుట్టునన్
వల దోవల్లభ! మెట్టిశత్రులకునైనం బుత్రశోకాగ్ని యం
జలిఁ గావించెదఁ గాళులం బడెద నశ్వత్థామ వీడ్కొల్పవే.

క. ధరణీశులు క్రోధంబున । బరఁగరు లై బ్రాహ్మణులను బాధించిన వ
న్నరపతులవంశమంతయుఁ । బరివారముతోడఁ గూల్పు బహుదుఃఖాగ్నిన్. ౫౮

వ. అని యివ్విధంబున ౫౯

మ. పరితాపంబునఁ బొంది ధర్మయుతములు సంభావ్యంబులున్, సత్యముల్
కరుణాయుక్తములుం బ్రియంబులు మహాగంభీరముల్ పూజ్యముల్
పరమ [illegible] పుత్త్రవంతులు [illegible]
బరమార్థంబులు నై [illegible]

వ. ధర్మజభీమార్జుననకులసహదేవులును వాసుదేవుండునుం దక్కంగల స్త్రీపురుషులెల్లరు
నాకర్ణించి మేలుమే లని యంత భీమసేనుండు సమ్మతింపక యిట్లనియె. ౬౦

ఉ. [illegible] వెం ట్లనఁగన్ ద్రుపద సంభవపల్కిన పల్కు మేటిగ
ర్వమ్మున [illegible] ధృత [illegible] దనకే [illegible]
భ మ్మది [illegible] బాలుర [illegible]
ర్థమ్ముగఁ ద్రుంచినాఁ [illegible] దా [illegible] యుర్వరుఁ [illegible] ౬౧

వ. అని [illegible] బలుకుచున్న [illegible]
వాక్యంబు లాలించి [illegible] వసుదేవనందనుం డంత
సంక్రందననందనుం [illegible]

— * అర్జునుఁ డశ్వత్థామను బరాభవించుట *—

శా. అత్యాచారియు నాతతాయి యగుటన్ ♦ హంత్యార్హుఁడున్ బ్రాహ్మణా
పత్యంబౌట నవధ్యుఁడున్ సమముగా ♦ భాషింతు నీరెండు మ
త్ప్రత్యాదిష్టపథంబు నీప్రతినయుం ♦ బాంచాలివాక్యంబు మా
రుత్యుక్తుల్ నెఱవేఱునట్లుగఁ గ్రియా♦రూఢిం బ్రవర్తింపుమా! ౧౩-౧౪

౧౫ మ. అని యీచందమునన్ సరోజనయనుం♦డాజ్ఞాప్తిఁ గావింపఁగా
విని భావజ్ఞుఁడుగాన నాతనిమనో♦భిప్రాయమున్ సర్వమున్
గని ఖడ్గంబునఁ బార్థుఁ డంతటఁ గడం♦కం గేశపాశంబుతోఁ
గొనియెన్ ద్రౌణిశిరోమణిన్ విపులత♦ద్గూఢార్థచింతామణిన్ ౧౧

క. కొని యట్లు మణిని భూసురుఁ|డనియునుదనగురుకుమారుఁ♦డనియునుహృదయం
బునఁ గరుణించుచుఁ ద్రుంపక| వెనువెంటనె యరిగి కట్లువిప్పి కడంకన్ ౧౬

గీ. బాలహత్యచేతఁ♦బ్రతిహతతేజుఁడై|మణిని గోలుపోయి ♦ మఱియు నిహత
తేజుఁడైనగురుత♦నూజుని శిబిరంబు|నుండి తఱిమె ఫల్గు♦నుండు నపుడు

గీ. తలగొఱిగుటొండె ద్రవ్యము♦నొలుచుటొండె|నింటనుండితఱుముటొండె♦యిం తెగాని
బ్రహ్మబంధుని ద్రుంచుట♦పాడిగాదు|ధరణినాథున కిట్లు శా♦స్త్రము వచించు ౧౭

౨౦ క. క్రుద్ధుఁ డగుపార్థుచే నటు | బద్ధుండై కృత్తకేశ♦పాశుండు హృతశో
త్యుద్ధతమణియు నగుచు నశ్వత్థామ విషాదభరిత♦భావముతోడన్.

క. అరిగె నవమానితుండై | కరము విచారమున నింత♦కన్న నికెందుం
బరిభవము సంభవించెడు? | మరణంబే యుత్తమంబు♦మానధనునకున్ ౨౧

వ. అట్లశ్వత్థామ యేగినవెనుకఁ గ్రమ్మఱ పుత్రశోకం బెల్లరం గ్రమ్ముకొనిన దుఃఖం
చుచుఁ బాండవేయు లంత ద్రౌపదీ సహితులై మృతులైనతమవారి కెల్లరకుం
దహనాదికృత్యంబులు నిర్వర్తించిరని పలికి సూతుండు వెండియు నిట్లనియె.

తృ తీ య ధ్యా య ము.

కం. పాండుతనయు లంతట నట|నుండి కదలి ప్రేతరూప♦మొందుటఁ దమకుం
బిండోదకములఁ గోరుచు|నుండెడుజ్ఞాతులకు నట్లు♦యొసఁగెడుమతితోన్ ౧

మ. పరమాత్ముం డగుదేవకీసుతునితోఁ ♦ బాంచాలియున్నానతీ
పరివారంబులతో [illegible] ♦ బంధుప్రియాఘంబుతో
వరుసన్ వెల్వడి యేగి రంతఁ గరుణా♦భాస్వన్నిజాపాంగకున్
సరసోత్తుంగతరంగకున్ దురితశి♦క్షాచంగకున్ గంగకున్.

మ. తమకై ప్రాణము లీగి యేగినమహా[illegible]ప్రభావంతులున్
విమలస్వాంతులు నైనబందుగులకై ♦ [illegible] జంటించి చి
త్తములన్ వెండియుఁ బాండుపుత్రులు [illegible]చటన్ ♦ ధ[illegible]
గ్రమతోన్ బిండములుం దిలోదకము లా♦రంగూర్చి [illegible].

మ. హరిపాదాబ్జరజఃపవిత్రమగుచున్ హర్షించి యశ్రాంతమున్
గరముం బావనతం బరంగెడుమహా♦గంగాప్రవాహంబునన్
గురుపాపంబులు రూపుమాసి చనఁ గ్రుం♦కుల్ వెట్టి శుద్ధిం గనన్
బరివేష్టించి తటంబునందు నొకచోఁ ♦ బద్మాక్షుఁ డవ్వారితోన్ 1-3

క. సుతశోకంబునఁ జిత్తస్థితిఁ గోల్పడి యడలుద్రోప♦దిని గాంధారీ
ధృతరాష్ట్రులఁ గుంతిని గని|దితిజాంతకుఁ డంత వగపుఁ ♦ దీర్చుచుఁ బలికెన్. 3-4

ఉ. సర్వము మీ రెఱుంగుదు రశేషజనము నెందును మారులేక యీ
యుర్వర నెల్లప్రాణులకు ♦ నోలి ఘటించుచు జన్మమృత్యువుల్
పర్వుచునుండు కాలముస్వ♦భావము యిట్టిది చన్నవారికై
యార్వఁగ నేల మీకు మన♦కందఱ కిందుఁ దిరంబె? యెప్పుడున్.

క. అని వారల కీవిధమున|వనజాక్షుఁడు మునులుఁ దానుఁ [illegible]
త్వనవాక్యంబులచే నొ|య్యన నంతశ్శోక మెల్ల నడఁగించెఁ గృపన్.

సీ. కొలువునఁ బాంచాలి♦కొప్పుఁ దాకినయప్డె, విగతాయువులను గా♦వించినాఁడు
కలన సుయోధనా♦దులను వృకోదరా,దులు నిమిత్తములుగాఁ ♦ దునిమినాఁడు
కల్లజూదంబునఁ♦గైకొన్నఁ బోనీక, తిరిగి రాజ్యంబు సా♦ధించినాఁడు
పరమభక్తుండయి♦పరఁగుధర్మజునకు, మెచ్చి సామ్రాజ్యము ♦ నిచ్చినాఁడు

గీ. ఎట్టిలోపంబు గల్గఁగానీక యశ్వ,మేధములు మూఁడు జేయించి♦మించి యతనికి
యశము నమరేంద్రయశమునా♦నఖిలజగము|లందు వ్యాపింపఁ జేసినాఁ♦డచ్యుతుండు.

వ. ఇట్లు సర్వకార్యవిజయంబు సంపాదించి 2

సీ. నినుఁ బాయఁజాల నై♦నను సేమముగఁ బోయి,రమ్మనియమసూతి♦సమ్మతింప
నత్యంతభక్తి సా♦త్యకియు నుద్ధవుఁడును, బలఁగమ్ముతోఁ దన్నుఁ♦గొలిచిరాఁగఁ
దను బాసి వెనుకకుఁ♦జనలేక చనలేక,యర్జునాద్యులు దూర ♦ మరుగుదేరఁ
దనపూజలకు మెచ్చి ♦ ధర్మజ్ఞులైనవ్యా,సాద్యులు ప్రతిపూజ ♦ లందఁజేయ

గీ. ద్వారకాపురమున కేగు♦తలఁపుతోడఁ|గాంచనస్యందనం బధి♦ష్ఠించునపుడు
తనరథము వెంబడించి య♦త్యంతభయము|గదుర నేతెంచునుత్తరం♦గాంచె శౌరి 2-5

—* భగవంతుఁ డుత్తరాగర్భమును రక్షించుట *—

క. ఉత్తరయుఁ దత్తరించుచుఁ|గుత్తుక గద్గదరవంబు ♦ గొనసాగఁగ న్వా
యత్త మొనరించి యెట్లో|చిత్తంబును విన్నవించె ♦ శ్రీకృష్ణునకున్.

క. రక్షింపుము రక్షింపు మ|పేక్షించితి నీదుకరుణ ♦ నిత్తఱి నాకే
రక్షకులు లేరు సరసీ|జేక్షణ!నాదిక్కుఁ జూడవే శరణంటిన్

క. నను గన్నతండ్రి కృష్ణా!నినుగా కేవేల్పు నెఱుఁగ ♦ నిజముగ నన్నున్
ఘనిచిన మానిన నీపద|వనజంబులె దిక్కు నాకు, ♦ వదలకు నన్నున్.

ఉ. నీదయ నమ్మి వచ్చితిని ♦ నిక్కము నీ వొకదిక్కు లేదు దే

వాదుల కాదిదేవుఁడ వనంతుఁడ వీయఖిలప్రపంచమున్
బాదుగ నిల్పఁ గూల్పఁ జలుపం దొలికారణమౌదు వీవు నీ
కేది యెఱుంగరాదెపుడు నెందు గ్రహించెద వెట్టి సూక్ష్మముల్.

చ. జగములయందు నెల్లరును జన్మజరామరణాదిరూపభీ
తిఁ గలఁగి వేసటం బడి పదింబడిఁ జిక్కుచునుండు రట్టివా
రిఁగఁ దలపోయ మృత్యుభయ మెట్లు హరించెద రీ వొకండవే
తగుదువు నిర్భయుండవయి తండ్రి! ననుం గృపఁజూచి కావవే.

౭౧ శా. నాకై వచ్చెడుఁ జూడుచూడు మిదిగో నాతండ్రి నాతండ్రి హా
హా కాలానలమట్లు మండెడు భయం బౌ నయ్యయో యెంతయు
గ్రాకారంబిదె యీశరంబునకు లక్ష్యంబయ్యె నోకృష్ణ! కృ
ష్ణా! కృష్ణా! నను జంపుఁగాక యుదరం బైనం గటాక్షింపవే. ౧౦

చ. అని యిటు లేడ్చుచుం బలుకు నప్పలుకుల్ విని నిశ్చయించెఁ గ్ర
క్కున భువనం బపాండవము గా దురితాత్ముఁడు ద్రోణనందనుం
డెనయు నఖర్వగర్వమున నేసిన బ్రహ్మశిరం బటంచు నె
మ్మనమున దీనవత్సలుఁడు మాధవుఁ డొక్కనిమేషమాత్రలోన్. ౧౧

వ. పదంపడి తమ కభిముఖంబుగా వచ్చుచున్న బాణపంచకంబును గాంచి భయభ్రాం
తులై పాండవేయులు కరంబులం బ్రతిశరంబులం బూని రంత. ౧౨

ఉ. చక్రధరుండు పాండవు లజస్రము నే యొకదిక్కు లేనిని
ర్వక్రమనస్కు లట్లు పడుపాట్లు గనుంగొని జాలిఁ జెందుచున్
విక్రమ మొప్ప ద్రోణిశరభేదనముం బొనరింపఁ బూపెఁ దాఁ
జక్రము నిర్జితారిజనచక్రముఁ బోషితదేవశక్రమున్. ౧౩

గీ. పంపుటయును మింటఁ బలుమంట లెగయ జాజ్వల్యమానమగుచుఁ జక్ర మపుడు
ద్రోణసుతుశరములఁ దుత్తునియ లొనర్చి ప్రాణదాన మొసఁగెఁ బాండవులకు.

సీ. తనయందు భారమం తయు వైచునెడల యోగక్షేమములఁ బూని కాచువాఁడు
సచరాచరం బైన జగమునందు నిరంతరము నంతరాత్మ యై యమరువాఁడు
పరమాద్భుత ప్రభావమున లోనం బ్రవేశించి సర్వమును ధరించువాఁడు
సూక్ష్మాతిసూక్ష్మ [illegible] గ్రక్కునఁ [illegible] గాంచువాఁడు

గీ. నగుట శ్రీకృష్ణపరమాత్ముఁ డపుడు గరుణఁ [illegible] వంశ మభివృద్ధిఁ జెందఁ జేయఁ
దానె యుత్తరగర్భము లోనఁ జొచ్చి యస్త్రమున నొవ్వకుండున [illegible] ౧౪

గీ. విలయకాలవహ్నివలె దుర్నిరీక్ష్య [illegible] బ్రహ్మశిరముఁ [illegible]
కాచె నపుడు పడఁతి గర్భంబు [illegible] దర్శనంబు [illegible]

౭౨ చ. అరయఁ బ్రతిక్రియారహిత [illegible]
బరఁగఁగనయ్యె బ్రహ్మశిర [illegible]

యురువిలయోజ్జ్వలజ్వలనమో యన మంటలఁ గ్రమ్ము ధూమ గడుం
బరుసన నేగుదెంచుభగవానునిదివ్యసుదర్శనంబునన్ ౧౫

మ. అమితాశ్చర్యమయుండు మాధవుఁడు కర్మాయత్తమై యొప్పదే
హమునం బొందక నిర్మలుండయి స్వకీయాశ్చర్యశక్తిం బ్రపం
చము సర్వంబు సృజించుఁ బెంచుఁ దడఁచున్ జక్రంబుచే బ్రాహ్మణా
స్త్రముఁ దానట్లు శమింపఁజేయు టొకయాశ్చర్యంబె చింతింపఁగన్. ౧౬

23 వ. అట్లు తదీయ దారుణం బైన బ్రహ్మాస్త్రంబునుండి విముక్తిం గాంచినకొడుకులుం
గోడలుం దోడురా గమనోన్ముఖుండై యున్న పుండరీకాక్షుం జేర నరిగి కుంతీదేవి
యత్యంతభక్తిభావంబు దీపింప నిట్లనియె ౧౭

౨౪ చ. ఎవఁడు ప్రపంచమంతయు సృజించి భరించి హరించుచుండునో
యెవఁడు ప్రధానతత్త్వమున కెంతయు వేఱుగ నొప్పుచుండునో
యెవఁడు సమస్తభూతముల కీశ్వరుఁడై [illegible]
ప్రవిమలదివ్యరూపుఁ డగువానికి నీ కివె మ్రొక్కు లచ్యుతా! ౧౮

౨౫ చ. వెలుపల లోపల న్నిలిచి వెల్గుచు సర్వము నిర్వహించుచున్
దెలియఁగ వీలుగాక తెరతీరున నుండెడుమాయమాటునం
జెలఁగుచు భక్తియోగమున సేవయొనర్పనివారియింద్రియం
బులకును గానరా కెపుడుఁ బొల్చెడునీ కివె మ్రొక్కు లచ్యుతా!

౨౬ చ. వివిధము లౌవికారముల వీడ్వడఁబోవక మాయమాటునన్
దవిలి శుభావతారములఁ దాల్చుచు నాట్యకళానుకూలవే
షవిలసనాథుఁ డైననటు చందమునన్ సతతంబు నజ్ఞమా
నవుల కగోచరుండయి తనర్చెడునీ కివె మ్రొక్కు లచ్యుతా! ౧౯

ఉ. మననము సేయుచున్ భవదమానుషరూపము నిర్మలాత్ములై
యనయముఁ గొల్చునప్పరమహంసలభక్తికి గోచరుండవై
తనరెడునిన్ను సర్వశుభదాయకు జ్ఞానలవంబు లేనియా
గనలము చింతదీర నెటు గన్గొన నేర్తుము భక్తి నచ్యుతా! ౨౦

చ. నటనకళానుకూల మగునామము రూపముఁ దాల్చి వానిచే
నటులిటు నటుండు సెప్పఁబడు నీయవతారముఁ దాల్చియున్ననీ
వటులె [illegible]బడుదు వాస్తవ మెఱుంగుదు వానిమాత్రమే
యిట నటులొ[illegible] సేద సేసె నవి[illegible] నిను గూర్చి యచ్యుతా! ౨౧

ఉ. పొందుగఁ గృష్ణ [illegible] ముని పుంగవు[illegible] వేళఁ బిల్వ నా
నందము[illegible] దేవకీ నందనుఁ డయ్యు యశోదకుట్టిఁడై
మంద[illegible]ంచరించుచు న[illegible]విలాసము లొప్పమీఱ గో
విందు[illegible] జలిర్భుజ[illegible] నిన్ను భజింతు నచ్యుతా!

ఉ. పంకజ మొప్పునాభియును ♦ బంకజమాలలఁ గ్రాలువక్షముం
బంకజపత్రతుల్యమయి ♦ భాసిలుచుండెడు నేత్రయుగ్మముల్
బంకజసన్నిభంబు లగు♦పాదములుం గలనిన్ను నాదుహృ
త్పంకము బాసిపోవుటకుఁ ♦ బల్మరు నేఁ బ్రణుతింతు నచ్యుతా! ౨౨

చ. ప్రకృతివిలక్షణుండవయి ♦ వర్తిలుచుందువు గాన నీవు నీ
యకలుషనిత్యదివ్యపర♦మాద్భుత మైనస్వభావ మెల్లఁ బా
యక యవతారకాలముల♦యందును లోకములోన నెంతయుం
బ్రకటనఁ జేయుచుండెద వ♦మానుషధర్మము లెల్ల నచ్యుతా! ౨౩

చ. ఖలుఁ డరిషట్కి తన్ను జిర♦కాలముఁ గంసుఁడు హింసపెట్టఁగా
వలదురు దేవకిన్ గరుణ♦ వర్తిలఁగా విడిపించి ప్రోచిన
ట్టులు సుతసంయుతంబుగఁ గ♦డుంగడు నాసలతం బ్రభుండవై
కలఁచువిపత్పరంపరలఁ ♦ గ్రాఁచి ననుం దగఁ గాచి తచ్యుతా!

చ. అడరక కాలకూట మని♦లాత్మజు నన్నమునందుఁ బెట్టిన
ప్పుడు జతుగేహమం దనల♦ముం దగిలించెడునప్పు డుగ్రతన్
వడివడి రక్కసుల్ బయికి♦వచ్చెడునప్పుడు వల్వ లూడ్చిన
ప్పుడు వనులందుఁ గష్టములఁ ♦ బొందెడునప్పుడు గాచి తచ్యుతా! ౨౪

చ. విడువక యుద్ధయుద్ధమున ♦ వీరులు పైఁబడి నేఁగుదెంచి మిం
చెడుగరువమ్మునం జెవులు♦ చిల్లులువోవఁగ సింహనాద మే
ర్పడ నొనరించుచున్ వివిధ♦బాణపరంపర లేయుచుండున
ప్పుడు మముఁ బ్రోచి తీవు సెగ♦పూవును వాడకయుండ నచ్యుతా!

చ. కొడుకుల బిడ్డలం దగిలి ♦ క్రూరమహాసురుభంగి ద్రోణి య
ట్లడరఁగఁ ద్రుంచి యంతటను ♦ కంతట నేనియు దుష్టచిత్తుఁడై
పుడమి యపాండవం బగుట ♦ బుద్ధిఁ దలంచుచు బ్రాహ్మణాస్త్రముల్
విడిచెడునప్పుడుం గరుణ ♦ వీడక ప్రోచితి మమ్ము నచ్యుతా!

చ. కలుషభవంబు వెండియును ♦ గల్గఁగనీయని నీదుదర్శనం
బలవడుచుండు నేని యశ♦యంబును మాకు విపత్పరంపరల్
దలకొనుఁగాక నీవు దయ ♦ దార్కొన వానిని బాపుచుందుగా
కెలమి నుతింతుఁగాక సక♦లేశ్వరు నిన్నటు లెప్పు డచ్యుతా! ౨౭

చ. ధనము నఖండవిద్యయును ♦ ధన్యకులప్రభవంబు గల్గుటన్
మనుజుఁ డఖర్వగర్వమున ♦ మత్తిలి స్వాత్మపరాత్మతత్త్వముం
గనుఁగొనలేక యొప్పు గత♦కాములకే తగ గోచరుండవౌ
నిను భగవానుఁగాఁ బలుక♦నేర్చుట కెట్లగు నర్హుఁ డచ్యుతా. ౨౮

ఉ. కామములేనివారు నిను ♦ గాంత్రు గుణత్రయవృత్తి మానయ

క్కామముఁ గ్రోధముఁ మొదలుగాఁ గరిమట్కా మెఱుంగ వెన్నఁడు
ద్దామమదూర్మిశూన్యుఁడ వుదారనిజానుభవైకసంస్ఫుర
ద్ధాభిమివి మోక్షదాతవును ♦ మ్రొక్కెద నీకిదె భక్తి నచ్యుతా.

౮౦ ఉ. పోలఁగ నాదియుం దుదియుఁ ♦ బూనఁగఁ బోక సమప్రవృత్తితో
నోలిఁ బరస్పరంబుఁ గల ♦ హాదయమ్ముం బొనరించు చెల్లభూ
తాలికి బ్రహ్మరుద్రమరు ♦ దాదుల లోఁ గొని సాగుచుండున
క్కాలము నీశరీరముగఁ ♦ గాంచెద నెమ్మనమందు నచ్యుతా! ౨౫

౮౧ ఉ. ప్రీతి మనుష్య నీ వనుకరించుచునుందువు నీదులీలలన్
జేతమునందు నెవ్వఁడును ♦ జిత్ర మొకింత యెఱుంగ లేఁడు నీ
కేతటి ద్వేష్యుఁడుం బ్రియుఁడు ♦ నెవ్వఁడు నుండ డనుగ్రహంబుగా
నైతగి నీదునిగ్రహము ♦ నంతమునన్ శుభ మిచ్చు నచ్యుతా! ౨౬

ఉ. భూరిమదంబునం దనరు ♦ పూతనయున్ శకటాసురుండు జా
ణూరుఁడు ముష్టికాసురుఁడు ♦ నున్ యమళార్జునకంసకేశులుం
బోరున నీవు గూల్పఁ దను ♦ వుం ద్యజియించి విముక్తిఁ గాంచరే
యూరయఁ బక్షపాత మిసు ♦ మంతయు నీమది లేద యచ్యుతా!

చ. విషయములందు ముగ్గి నిను ♦ వీడినవారును భక్తులైనపూ
రుషులును సంతతంబు నొక ♦ రూప తలంపఁగ నీకు నీమతిన్
విషమమటంచు మించి పల ♦ వించుచునుందురుబుద్ధిబుద్ధియే
విషమముసుమ్ము సత్య మిఁక ♦ వేయి వచింపఁగ నేటి కచ్యుతా.

౮౨ చ. చలమునఁ గర్మచేఁ గలుగు ♦ జన్మము లేక యనాదికర్మసం
కలనసమాప్తబుద్ధికృత ♦ కర్మము లేక ఖిలాంతరాత్మవై
యలరుచుఁ దిర్యగోఘములయందు మునీంద్రులయందు ధర్మని
శ్చలు లగుమర్త్యులందు జల ♦ జంతువులందు జనింతు వచ్యుతా.

చ. ధరణిమహాభరం బుడుప ♦ ధర్మము నిల్పఁగ దుష్టచిత్తులం
బొరిగొన శిష్టులన్ మనుపఁ ♦ బుట్టువు నందుచు నప్పుడప్పు డీ
వరుదుగఁ జేయుకర్మ మది ♦ యంతయు నైజముగాదు లోకముం
గరముఁ దరింపఁ జేయుననుకారముమాత్రమెగాని యచ్యుతా! ౩౦

ఉ. అమ్మయశోద నీదుడుకు ♦ లారసి గట్టిగఁ ద్రాడుఁ గొన్న బా
ష్పమ్ముల నంజనమ్ము గలు ♦ షమ్ముగఁ జేతుల సారె నుల్మికొం
చు మ్మొగ మెంతయుం బెదరు ♦ చూపుల మిత్తికి భీతిఁ గొల్పునీ
వమ్మెయి భీతి నొందినటు ♦ లాడుట మోహముఁ గూర్చు నచ్యుతా! ౩౧

౮౩ చ. మలయమహామహీధరస ♦ మంచితకీర్తి దిగంతరంబులన్
బొలయఁగ జేయుచందనము పోల్కి నజుండవునయ్యు నీవు ని

ర్మలమతియుఁ స్వభక్తుఁడును మాన్యుఁడు నాయదుకీర్తి యంతటన్
వెలయఁగఁ జేయఁ బుట్టె తని వేడ్క వచింతురు గొంద అచ్యుతా! ౩౨

ఉ. నీచులు దుష్టచిత్తులవి నీతులు క్రూరులు నాసురారులన్
బీచమడంప భక్తులకుఁ బ్రీతి నిడన్ వసుదేవదేవకీ
యాచితుఁడై పురాభవమునం దిటు కృష్ణుఁ డనన్ ధరిత్రిపై
గోచరుఁ డయ్యెనంచు నిను గొందఱు వల్కుచునుందు రచ్యుతా! ౩౩

చ. సరసిజసంభవాదిసురసంఘము సంస్తుతు లాచరింప సా
గరగతనాకభారమును గ్రక్కున డించెడురీతి దుర్భర
స్థిరతరధారణీభరము డింపగఁ నెమ్మది నెంచి యీగతిం
బరమకృపన్ జనించితని పల్కుచునుందురు గొంద అచ్యుతా! ౩౪

ఉ. జ్ఞానములేమి దుర్విషయ సౌఖ్యముఁ గోరుచు బాధఁజెందు చ
న్యానభవాంబుధి న్మునుఁగుచున్న మనుష్యులు నీచరిత్రముల్
వీనుల నాలకింపఁ గడు వేడుకఁ గూర్చు భవత్స్వరూపమున్
ధ్యానమొనర్పఁ బుట్టె తని యందురు విజ్ఞులు గొంద అచ్యుతా! ౩౫

చ. అనయము నీచరిత్రముల నన్యులచే విని చెప్పి యుద్ధరుం
దనివిసనంగ గానము నొనర్చి స్మరించి నుతించి ధన్యులౌ
ననఘులె చూడఁజాలుదు రుదంచితసంసరణోరుపాశబం
ధనములఁ ద్రెంచునీయడుగుఁదమ్ముల నన్యులు చాల రచ్యుతా! ౩౬

చ. అనఘము నీపదాంబుజము కన్నను బ్రాప్యము బ్రాపకంబు లే
దని భజియించి దుఃఖముల నన్నియుఁ బోకడఁబెట్టె యంతకున్
నిను మది నమ్మకొన్నమము నీ శ్రితులన్ సఖులన్ త్యజించి పో
మన మొనరింతె స్వార్థమున మక్కువ యుండునె నీకు నచ్యుతా ౩౭

చ. కనుఁగొన జీవదర్శనము గల్గకయుండిన నింద్రియంబు లె
ట్లనిశము నిల్చు నట్ల వినుయాదవ లేమును నీదుదివ్యద
ర్శనము లభింపకున్న నవశస్థితి నిల్తుము సుంత సేయలే
మెసగినసామరూపముల నెంతటివారము నిక్క మచ్యుతా! ౩౮

చ. సలలితమౌల పవిత్రములు సర్వవిలక్షణలక్షణంబులై
యలరెడునీపదాబ్జముల నంకితమై తనరారువప్పుడే
కలకలలాడుఁగాని త్రుటి కాలము నీ వెడఁబాసి యేగినన్
వెలవెలఁబోవు నీధరణి నెంజలిఁ గూడినయట్లు లచ్యుతా! ౩౯

చ. ప్రణతశుభప్రదంబులయి భాసిలుచుండెడునీకటాక్షవీ
క్షణముల చేతనే సఫలసస్యములన్ సుమవల్లు లోషధీ
గణములుఁ బూవుఁదోటలును గట్లును వాహినులుం దలిర్ప ధా

రణి యిది మాకుఁ గోర్కి సుకరం బొనరించుచునుండు నచ్యుతా! ౮౦

చ. అమలమనీష సర్వమున ♦ నాత్మవు సర్వనియామకుండ వీ
వమరెడు నాకుఁ బాండవుల♦యందును యాదవులందు దేహమం
దు మమత గాఢమై తొలఁగఁ♦ద్రోసిన వీడక, యట్టిస్నేహపా
శము మొదలంటఁ గోయు మిఁక ♦ స్వాంతము జేటకొనంగ నచ్యుతా! ౮౧

చ. పెనఁగిన స్నేహపాశమును ♦ భిన్నముఁ జేసిన నన్ను లందు నా
మనము చొఱంగఁబోక సుకు♦మారమనోహరనిత్యనిర్మల
ప్రణతపవిత్రమై తగుభ♦వత్పదపద్మమునందు సొచ్చి య
వ్వననిధియందుఁ జొచ్చుసుర♦వాహినిపోలె సుఖించు నచ్యుతా! ౮౨

చ. పరమపవిత్ర! దుష్టనర♦పాలకులాటవివీతిహోత్ర! భా
స్వరతరశౌర్య! గోద్విజసు♦పర్వమహార్తిహరావతార! సు
స్థిరకరుణాంబుధీ! యఖిల♦దేశిక యోగిజనైకవల్లభా
నరసఖ కృష్ణకృష్ణ యదు♦నాయక నీ కిదె మ్రొక్కు లచ్యుతా ౮౩

వ. అని యిట్లు మంజుళంబులును మధురంబులు నైనవాక్యంబులఁ గుంతీదేవి తన మహత్త్వంబును బ్రస్తుతించినం గని వాసుదేవుండు హాసాత్మకమైననిజైశ్వర్య శక్తిం జేసి మోహజనకంబుగా మందస్మితంబుఁ గావించి పృథాద్యంగనాసమూహంబు నూఱడించి ప్రయాణవిరామంబుఁ గాంక్షించుధర్మజువాక్యంబున కనుమతించి క్రమ్మఱ హస్తినాపురిం బ్రవేశించి సకలజనంబులుం దనవిదీర దనదివ్య మంగళవిగ్రహంబును సందర్శించి ధన్యత్వంబు గ్రహింపఁ దత్పార్థివభవనంబునం జేసి కొన్ని వాసరంబు లట నివసించె నంత ౮౪-౮౫

ఉ. ఆదివసంబులందుఁ బృథ♦యాత్మజుఁ డాత్మ వెతం బడియున్నవాఁ
సాదిమహామునీశ్వరులు♦ నచ్యుతచేష్టితుఁ డైనకృష్ణుఁడున్
సాదరబుద్ధిఁ బెక్కు లితి♦హాసములన్ వినిపించి పుత్త్రమి
త్రాదివధార్తిఖిన్ను ని♦జమహాత్ముఁ దేర్పఁ దొడంగి రెవ్వగన్, ౮౬

గీ. ఇట్టు లితిహాసముల నెవ్వ♦రెంత చెప్పి|చంచములఁ దెల్పినను ధర్మ♦నందనుండె
బంధువధసంజనితదుఃఖ♦భరము చేత|నిట్టి దని కాలగతిని దా♦నెఱుఁగకుండె.

ఉ. ఆలములోన నట్లు దనకై సకలంబుఁ బరిత్యజించి చు
ట్టాలును మిత్రులున్ గురులు ♦ నాప్తులు భృత్యులుఁ బుత్త్రులెల్లరుం
గూలుట యెంచి శోకకలి ♦ కుందుచుఁ బైకొన స్నేహమోహముల్
తాలిమిదూలి యజ్ఞవివి♦ధంబున ధర్మతనూజుఁ డిట్లనున్. ౮౭

ఉ. పాపుఁడ బాలఘాతకుఁడ ♦ బంధువినాశకుఁడన్ దురాత్ముఁడన్
గోపనుఁడన్ ఖలుండ నతికుత్సితుఁడన్ బతితుండ భృత్యసం
తాపకుఁడన్ కులాంతకుఁడ ♦ దర్పితచిత్తుఁడ నాతతాయి నా

పాపముఁ బాప నేనరక ♦ బాధలఁ జాలవు చాల వక్కటా.

చ. తనయులఁ బాపి తల్లులను ♦ దాఁగ మొనర్పఁగఁ జేసి మిత్రులం
దునుమ నొనర్చి పెద్దలకు ♦ ద్రోహముఁ గూర్చి సతుల్ సుతుల్ హితుల్
కనులను నిండ బాష్పములు ♦ కాల్వలు గట్టఁగ భోరుభోరునన్
నను శపియించుచుం బొగుల ♦ నాశ మొనర్చితి నెల్లవారలన్. ౭౮

ఉ. అక్కట యెట్టి నిర్భయుఁడ ♦ నన్యుల ధన్యుల లోకమాన్యులన్
గుక్కలు నక్కలుం గుడువఁ ♦ గూలినయా చెడుమేను నిట్లు పెం
పెక్కఁగఁ జేయ లోభినయి ♦ యిట్టి యసంఖ్య చమూసమూహముం
గ్రక్కునఁ గూలఁ జేసితిని ♦ గాంచుఁడు నాదగు మౌఢ్య మెట్టిదో?

ఉ. బాలుర బ్రాహ్మణోత్తముల ♦ బంధుల జ్ఞాతుల మిత్రులం దనూ
జాలిని సోదరవ్రజము ♦ నాప్తసమూహము నార్యవర్గముం
గూలఁగఁ జేసినాఁడఁ గదఁ ♦ గ్రూరుఁడ మత్తుఁడ నింక జన్మముల్
వేలకు వేలు దాల్చినను ♦ పీడునె యీదురితంబు నన్నయో. ౭౯

ఉ. చిత్తము సత్వమార్గమునఁ ♦ జెందఁగనీయక యెందుఁ జూడ కు
న్మత్తుఁడనై మహాగ్రహమునన్ ♦ సివమెత్తి దయారసంబు నా
నెత్తి నెట్టిదో యెఱుఁగ ♦ కెల్లర గొంతులు గోసి యక్కటా
నెత్తురుఁ ద్రావు నాకడుపు ♦ నిరడఁగ జుత్తితి రాక్షసుండనై.

వ. అని విచారించి వెండియు.

చ. చలమున ధర్మయుద్ధమున ♦ శత్రులఁ ద్రుంచుట పాడియౌ మహీ
తలపతి కంచు నెన్నియొ వి♦ధంబులఁ జెప్పెద రెల్లి పాడియౌఁ
దలపఁగ ధర్మయుద్ధమునఁ ♦ దార్కొను శ్రేయముఁ గన్న గొంతుకో
తలను లభించు నుత్కృష్టమె ♦ తదయు నెక్కుడటంచు నెంచెదన్. ౮౦

చ. జనులను వేచు శాత్రవుని ♦ జంపినఁ బాపము లేక యుండుఁగాఁ
కెనసి సుయోధనుండు బ్రజ ♦ నెంతయుఁ జక్కఁగ నేలుచుండఁగాఁ
దునిమితి రాజ్యలోభమున ♦ దుష్టుఁడనై యతని రయుండనై
మునుకొని యుద్యమించి నను ♦ ముంచు కలంపక యెటు మానెదన్.

చ. పురుషులఁ జంపు టొక్కటని ♦ బుద్ధిఁ దలంచిన వారిచావుచే
నిరతముఁ గుందు కాంతలకు ♦ నే నొనరించిన ద్రోహ మక్కటా
కరము గృహస్థు సేయఁదగు ♦ కర్మములన్నియు నాచరించినన్
నరకములందుఁ గష్టము ల♦నారతముం గుడిపింపకుండునే. ౮౧

చ. ఎఱిఁగి యెఱింగి యంగనల♦ కే నటు చేసిన ద్రోహపుఁ బెత్తయుం
దఱుఁగని పెక్కు బాధలను ♦ దార్చి చిరమ్ముఁ గలంచుఁ గాక యె
త్తెఱఁగున నల్పకాలమున ♦ దీర్పఁగ నైన గృహస్థకర్మలం

గలకతోఁజెంది నాశనముఁ ♦ గాంచు సమూలముగాఁ దలంచినన్.

౨౬ చ. తిరముగఁ బంకిలంబయిన♦దేహము పంకిల మైననీట, ము
మ్మర మగుమద్యభాండ మది ♦ మద్యమునన్, శుచిగానియట్టి లీ
ధరఁ బశుమారణాఘసహి♦తం బగుయాగకలాపకర్మచే
గురుహితబంధువర్గమును ♦ గూల్చినపాపము బాయకుండెడిన్. ౧౨

౯ వ యధ్యాయము.

—* ధర్మరాజు భీష్మునొద్ద కరుగుట *—

వ. అని యివ్విధంబునం బ్రజాద్రోహంబునకు విచారించుచు నన్యులయుపదేశవాక్యంబుల నాత్మశాంతిం బడయఁజాలక చింతాదోధూయమానాంతరంగుఁడై యుంత. ౧

గీ. ధర్మపుత్త్రుఁడు స్వర్గీయ♦ధర్మములను|గలవిధంబున నెఱుఁగఁగాఁ♦దలఁచి యుద్ధమునఁ గురుక్షేత్రపతితుఁడై♦తనరుభీష్ముఁ|బరమధర్మజ్ఞు దర్శింపఁ♦బయనమయ్యె.

గీ. అట్టు లగ్రజుఁడు ప్రయాణ♦మైనఁ గని మ|హాశ్వములతోడ హేమభూ♦షాళితోడఁ దనరురథము లధిష్ఠించి♦తమ్ము లెల్ల|రంత వెడలి రమ్మహీయు♦ననుసరించి. ౨

క. అది చూచి వ్యాసధౌమ్యులు|మొదలుగ వెడలిరి సమస్త♦భూమీసురు ల
య్యదనునఁ గ్రీడియుఁ దానును|ముదమున రథమెక్కి వచ్చె♦మురమర్దనుఁడున్. ౨-3

గీ. అఖిలపరివారపరివృతుం♦డగుచు నవ్వి|ధమునఁ బ్రస్థితుఁడై ధర్మ♦తనయుఁ డపుడు యక్షపరివేష్టితుండయి♦యలరునక్క|బేరుఁడట్లు ప్రకాశించెఁ ♦ బెంపుమిగిలి.

క. ప్రమదంబున ధర్మక్షే|త్ర మగుకురుక్షేత్రమునకుఁ ♦ దాఁ జని నృపుఁ డీ
క్షమను దివినుండి వచ్చిన|యమరునివలె నున్నభీష్ము♦నరిభీష్ముఁ గనెన్. ౪

ఉ. ఆయమనందనుం డనుజు ♦ లచ్యుతుఁ డాప్తులు గూడిరా "నమ
స్తే" యని మ్రొక్కి కేల్చి రిల ♦ శీర్షము మోవఁగఁ గ్రూరశాత్రవా
జేయు ముకుందపాదసర♦సీరుహయుగ్మసదావిధేయు గాం
గేయుని సర్వమానిగణ♦గేయుని సజ్జనభాగధేయునిన్.

సీ. బాదరాయణుఁడు పర్వతుఁడు వసిష్ఠుఁడుఁ, గౌశికుండు శుకుండు♦గౌతముండు
పరశురాముఁడు భరద్వాజుఁ డంగిరసుండు, ధౌమ్యుఁడు త్రితుఁడు సు♦దర్శనుండు
దేవసంయమియుఁ గ♦క్షీవంతుఁ డత్రియు, బృహదశ్వుఁ డసితుండు♦గృత్సమదుఁడు
నింద్రప్రమదసన్మ♦నీంద్రుండుఁ బైలుండు, గణ్వుం డగస్త్యుండు♦కశ్యపుండు

గీ. మున్నుగా నెంద ఱెందఱో మునులు శిష్యు|లును బ్రశిష్యులుఁ గొలువఁగా ననఘు లపుడు
కరుణ నరుగుదెంచిరి దేశ♦కాలభాగ|విదుఁడు ధర్మజ్ఞుఁ డైనయా♦భీష్ముకడకు. ౫-౭

క. హర్షమునఁ గృపామృతమును| వర్షించుచుఁ దనదుకడకు♦వచ్చినయారా
జర్షుల దేవర్షుల బ్ర|హ్మర్షుల గంగాతనూజుఁ ♦ డర్చించెఁ దగన్.

మ. వనజాక్షుం డగువాసుదేవుని మహా♦త్త్వంబెల్ల గుర్తించియుం
ఢీనధీరుం డగుఁగాన భీష్ముఁడు శుభ♦స్నేహంబుఁ గాంక్షించి లీ

లను మర్త్యాకృతిఁ బూని యట్లు తన ప్రేమోత్కర్ష వెల్గ శ్రీకృష్ణు నా
ద్యు నఁ జిత్తంబునఁ జేర్చి భక్తియుతుఁడై యర్చించె నత్యంతముగ్. ౧౦

వ. పదంపడి నయవినయభక్తివిశ్వాసప్రేమగౌరవంబు లుప్పొంగఁ దన చెంగట నిలిచియున్న పౌత్త్రులం భరమానురాగబాష్పభరితంబు లైనశీతలకటాక్షవీక్షణంబులం గాంచుచుఁ జేరం బిలిచి యాదరించి దేవవ్రతుం డిట్లనియె. ౧౧

క. నిరతము ధర్మముఁ బాయక ధరణీదేవులను భక్తిఁ దన్పుచు దామో
దరునాశ్రితు లగుమీ రీకరణిం గష్టించుట విచారకరమగు నకటా. ౧౨

చ. అడవులలోన నట్లతిరథాగ్రణి పాండువిభుండు ప్రాణముల్
విడిచిననాఁటనుండియును బిడ్డలఁ గాంచినతల్లియయ్యుఁ దా
బుడుతలుగాన మీకొఱకుఁ బుణ్యసతీమణి కుంతి సారెఁ బె
క్కిడుమల నందెఁగాక యొకయింతసుఖంబు నెఱుంగ దక్కటా. ౧౩

క. అనిలంబున కెట్లు ఘనాఘనము వశంబగుచునుండుఁ గాలంబున క
ట్లనిశము సర్వము వశమగుఁ గని యెద మీకష్ట మట్టికాలవశముగన్. ౧౪

సీ. ధర్మదేవతకుఁ బుత్త్రుఁడు ధర్మజ్ఞుఁడ,జాతశత్త్రుఁడు ధరానేతయగుచు
ఘనగదాగాండీవకలితులై యొప్పుభీమార్జును లెపుడు సహాయులగుచు
నఖిలలోకేశ్వరుం డగుకృష్ణపరమాత్మ, మేలుఁగూర్చెడు ప్రాణమిత్త్రుఁడగుచుఁ
జిత్తానుసారవర్తిని సతీతిలకంబు, పాంచాలియును ధర్మపత్నియగుచుఁ

గీ. బరఁగ ధర్మబలము దేహబలము నస్త్రబలము దైవబలము గల్గు స్థలమునందె
కష్టములు సంభవించుటఁ గనుఁగొనంగఁ గాలవశమనుటకు శంకగలదె యింక. ౧౫

చ. హరి భగవానుఁ డచ్యుతుఁ డనంతుఁ డమోఘుఁ డతీతుఁ డాఢ్యుఁ డీ
శ్వరుఁ డెపు డేమిసేయుటకు వాంఛయొనర్చెను నవ్విలాసముల్
సరసిజసంభవాదులును స్వాంతమునందు నెఱుంగ నెంచి యు
బ్బురపడి మోహవార్నిధిని మున్గఁగ నింక నెవం డెఱింగెడిన్. ౧౬

సీ. కావునఁ గష్టసౌఖ్యంబు లశాంతంబుఁ, గాలవశంబునం గ్రాలుననుచు
సకలకర్మంబులు జగదీశుఁ డైనయా,హరి కధీనంబులై యమరుననుచు
హరియుఁ బ్రభుండయి యరయఁ గాలాదుల, కనువర్తియౌతనరారుననుచు
నటుగాట నీవిశ్వమంతయు శ్రీకృష్ణ,భగవానువశమునం బరఁగుననుచు

గీ. మదిని నిశ్చయించి మఱిపాక శ్రీకృష్ణు నఖిలలోకనాథు ననుసరించి
దిక్కులేనిప్రజల మక్కువతోఁ జూచి ప్రోవుమయ్య ధర్మపుత్త్ర నీవు. ౭

వ. అని పలికి భీష్ముండు వెండియు నిట్లనియె. ౧౮

శా. సాన్నిధ్యంబు ననుగ్రహించుచు మహాసౌహార్దముం జూపుచున్
ఖిన్నత్వంబును బాపుచున్ మిముఁ గృప న్వీక్షించుకృష్ణుండు సా
క్షాన్నారాయణుఁ డాత్మమాయఁగొని విశ్వంబెల్ల మోహింపఁగా

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

నుపకారముల [illegible]

గీ. సచివుఁ గావించి [illegible]

మనుజమాత్రుని [illegible] ౨౦

సీ. [illegible]

దేహాత్మ [illegible]

తన [illegible]

[illegible]

గీ. [illegible]

[illegible]

గీ. [illegible]

[illegible]

[illegible]

యుక్తి [illegible]

రక్తి [illegible]

ముక్తియుఁ [illegible] ౨౩

సమ్మతి [illegible]

[illegible]

[illegible]

[illegible]

చ. [illegible]

[illegible]

[illegible]

బరమును వీడు దాఁక నెడ [illegible]

వ. అని యివ్విధంబున [illegible] గాంగేయాది

ధర్మజ్ఞుండైన [illegible]

హించి [illegible]

విగతసందేహుం డగుచుండె నయ్యవసరంబున. ౨౫

గీ॥ తెలిసికొనె౯బావురులుఁబండి♦తులునశక్తు।లునుసశక్తులుమున్న గాఁ♦దనరుభూజ
నమ్ములకు నెల్లవిధి-చోది♦తమ్ములైన। ధర్మములఁజక్కఁగా ధర్మ♦తనయుఁడపుడు. ౨౬
గీ॥ బ్రహ్మచర్యాదికాశ్రమ♦బ్రాహ్మణాది। వర్ణముల కంచితంబులై ♦ వఱలి కామ
మును నకామం బుపాధిగాఁ♦దనరుచుండు। నలప్రవృత్తినివృత్తిథ♦ర్మాళి నెఱిఁగె.
గీ॥ తగ సతీధర్మములు రాజ♦ధర్మములును।దానధర్మములును మోక్ష♦ధర్మములును
భాగవతధర్మములును♦విభాగపూర్వ।కముగఁబ్రశ్నించిమెఱిగెనా♦విమలగుణుఁడు. ౨౭
క॥ పురుషార్థచతుష్టయమున। కిరవగు ధర్మంబు లప్పు ♦ డెఱిఁగె నృపుఁడు వి
స్తరముగ సంక్షేపంబుగ। సరగున ధర్మంబు లెల్ల ♦ సాధనములతోఁ౯. ౨౮
క॥ ఇతిహాసంబుల నాఖ్యా।నతతుల నెఱిఁగించె ధర్మ♦నందనునకు స
మ్మతి ధర్మములన్నియుఁ గురు।పితామహుఁడు విశదవాక్య♦విన్యాసమున౯.
వ॥ ఇవ్విధంబున స్వేచ్ఛానియమితమరణుండును బరమయోగీంద్రుండును సర్వశా
స్త్రార్థతత్వజ్ఞానపరిపూర్ణుండును ధర్మాచార్యుండును నైన భీష్మాచార్యుం
డౌదార్యంబునం జేసి ధర్మనందనున కఖిలధర్మంబులం గలతెఱంగున నెఱింగించు
నాసమయంబున. ౨౯
క॥ చిరముఁ దనమానసంబునఁ। గరము శుభప్రదము పుణ్య♦కాలం బని వా
విరిఁ గోరు నుత్తరాయణ। మరుదెంచుటఁ గాంచి భీష్ముఁ ♦ డాసమయమున౯.
సీ॥ జనకసౌఖ్యమునకై ♦ శాశ్వతబ్రహ్మచ,ర్యమును సాధించిన ♦ విమలబుద్ధి
పలుకుతోడన కరా♦మలక మౌసకలరా,జ్యమును ద్రోసినమహా♦త్యాగమూర్తి
పటుశక్తి రాముతో♦తటివాని నేడాట, లాడించినట్టి వీ♦రాధివీరుఁ
డవసానకాలమం ♦ దాత్మసన్నిధికి శ్రీ,పతిని రప్పించిన ♦ భక్తవరుఁడు
గీ॥ పలుకు లుజ్జగించి ♦ పవనంబు బంధించి। దేహబంధమెల్లఁ ♦ దెగించి తెంచి
మలయునింద్రియముల♦మనమునియమించి।యమ్మనంబుబుద్ధి♦యందు నుంచి. ౩౦
సీ॥ మధురమనోహర♦మందహాసముతోడ, ముగ్ధమోహనముఖాం♦బుజముతోడ
నందమౌసరిసరి♦యవయవంబులతోడ, లావణ్య మొలుకుచూ♦లమ్ముతోడ
నాశ్రితులను బ్రోచు♦నభయహస్తముతోడ, రమణీయపీతాంబ♦రంబుతోడఁ
గరుణామృతంబును ♦ గురియుచూపులతోడ, నంబుదశ్యామలాం♦గంబుతోడ
గీ॥ నాల్గుభుజములతోడ నా♦నందమొప్ప। నెదుట వేంచేసియున్న శ్రీ♦కృష్ణునందుఁ
జక్కఁగామానసంబును♦సంఘటించి। కన్నుఁగవమూసిధ్యానింపఁ♦గాఁదొడంగె.
మ॥ పరిశుద్ధం బగుధారణాబలమునం ♦ బ్రాగ్బ్రహ్మముం బాసి శ్రీ
హరి వీక్షించుటఁజేసి యాయుధచయ♦ప్రాప్తార్తిఁ బోఁదోసి, జే
మార్గతిలోఁ రోసి జితాఖిలేంద్రియమహా♦వ్యాసంగుఁడై వేడ్క న
క్కురువృద్ధుండు శరీరము౯ విడుచుచు౯ ♦ గోపాలచూడామణి౯. ౩౧

—* భీష్ముఁడు శ్రీకృష్ణుని స్తుతించుట *—

సీ॥ అశ్రాంతమును భర♦న్యాసంబుఁ గావించి, తను వేఁడుభక్తుల ♦ మనుచువాఁడు
అఖిలవాగాదుల♦కన్నను జీవుల,కన్నను భిన్నుఁడై ♦ యమరువాఁడు
సతతాపరిచ్ఛిన్న♦సదమలస్వాభావి, కానంద శాలియై ♦ యలరువాఁడు
అటులయ్యు నేకతా♦నందమున విహరింప, లీలాశరీరుఁడై ♦ గ్రాలువాఁడు
గీ॥ తనదుసంకల్పమాత్రంబు♦నన సమస్తజీవులకు సంసరణవృత్తిఁ ♦ జేర్చువాఁడు
నైన శ్రీకృష్ణునందు న♦నన్యమగుచు । సుస్థిరంబుగ నామతి ♦ సొచ్చుఁగాక. ౩౨
సీ॥ కనుఁగొనునంతనే ♦ కన్నులు చల్లఁగా,భువనమోహన మైన♦మూర్తివాఁడు
స్పృహణీయసౌందర్య♦విమలలావణ్యమై, గ్రాలుతమాలవ♦ర్ణంబువాఁడు
ప్రభాతసూర్యసు♦వర్ణకిరణభాస,ణం బగుపీతాంబ♦రంబువాఁడు
మోముపైఁ గోమల♦శ్యామలసుస్నిగ్ధ,కుటిలకుంతలములు ♦ గునియువాఁడు
గీ॥ నగుచు నాశ్రితవాత్సల్య♦మాదరించి । పార్థసారథి యైనయ♦ప్పరమపురుషు
నం దనన్యప్రయోజనం♦బైన ప్రేమ। మెప్పుడనపాయమగుచునా♦కెసఁగుఁగాక. ౩౩
సీ॥ అశ్వఖురోద్ధూత♦మైన పరాగంబు, కుటిలాలకములతోఁ ♦ గూర్మినెఱప
నాయాసజనితంబు♦లైన ఘర్మాంబువు, లాననాంబుజముపై ♦ నభినయింప
మామకసునిశిత♦మార్గణాళికిఁ దను,త్రాణంబు శీర్ణమై♦దారిఁజూపఁ
దత్కవచమున కెం♦తయు నసృగ్ధారలు, పూచినమోదుగు♦పోలుపుఁ దెలుపఁ
గీ॥ బగ్గములఁ జేతఁ గైకొని♦పార్థురథముఁ।గడపు చనిలోన నాముందుఁ♦గానవచ్చు
నట్టి శ్రీకృష్ణభగవాను♦నందు నెపుడు। నిశ్చలంబుగ నాబుద్ధి♦ నిలచుఁగాక. ౩౪
సీ॥ భక్తవాత్సల్యంబు♦పైకొన నీచంబు,నాక సారథ్య మం♦గీకరించి
కమనీయతరదివ్య ♦ కరపల్లవములతోఁ, గఠినంబు లైనప♦గ్గములఁ బూని
కవ్వడి శాసించు♦కైవడి నుభయసే,నామధ్యమున స్యంద♦నంబు నిలిపి
ప్రబలదృష్టిప్రసా♦రముచేతన యరాతి,సైనికాయుష్యంబు ♦ సంహరించి
గీ॥ సంగరారంభసమయము♦నం గడంగి।సమధికోత్సాహభరితుఁడై ♦ శంఖనాద
మాచరించెడు శ్రీకృష్ణు♦నందు నాకు।నిరవధిక మైనప్రేమంబు♦నెగడుఁగాక. ౩౫
సీ॥ కలన నెందును దేశ♦కాలను తండ్రులను దా,తలనుబంధులనుమి♦త్రులను గాంచి
బోధతంబున స్నేహ♦భరమున ధర్మభీ,తిని దద్వధము పాప ♦ మని వచించి
యాత్మయాథాత్మ్యంబు♦నరయఁజాలక దేహ,ము నె యాత్మగామనం♦బునదలంచి
క్షత్రియాన్వయులకు ♦ సద్ధర్మ మైనయు,ద్ధమును గేవలమధ♦ర్మముగ నెంచి
గీ॥ విముఖుఁడై యున్నపార్థుని♦కుమతినెల్ల । నాత్మవిద్యోపదేశంబు ♦ నాచరించి
తెరలఁజేసినయట్టియ♦ప్పరమపురుషు।నంఘ్రులం దనురక్తి నా♦కమరుఁగాక. ౩౬
సీ॥ తనప్రతిజ్ఞను ద్రోసి♦యును నాదుశపథంబు,సఫలం బొనర్చువా♦త్సల్యగుణము
శితశరంబులను నొ♦చ్చినయట్లు కలఁగి తో,డనె చేతఁజక్రంబుఁ♦గొనెడుమహిమ

పగ్గముల్ విసరి కో♦పమునం దటాలున, ధరణిపై దుముకు ను♦త్సాహశక్తి
యుత్తరీయముజార ♦ హుమ్మని పుడమిఁ గ్రక్కదలఁ బాదము లుంచు♦కార్యదీక్ష
గీ॥ క్షతజపూర్ణంబు నిర్భిన్న♦కవచమయ్యు । మాటికినిజూడ నూరించు♦మధురమూర్తి
యలరఁ గరిపైకి సింగమ♦ట్లురుగుదెంచు । నట్టికృష్ణుండు నాకుఁ ది♦క్కగును గాక. ౩౭-౩౮

సీ॥ ఒకకేల మునికోల♦నొకకేలఁ దేజీల, పగ్గముల్ విడువక♦పట్టుకొనుచు
మొనసినయుత్సాహ♦మున నశ్వములసారె, లీల ధే యని యద♦లించుకొనుచు
నేపరిమాదంబు రా♦నీయక తనసవ్య, సాచిని జక్కఁగాఁ ♦ జూచుకొనుచుఁ
గమనీయమందహా♦సములతో సైనిక, శ్రేణినంతయుఁ గటా♦క్షించుకొనుచుఁ
గీ॥ బరఁగునెవ్వానిదివ్యరూ♦పంబుఁ గనుచు । ననిఁ బడెడువారికి లభించు ♦ నష్టగుణము
లట్టి శ్రీకృష్ణునెడఁ బ్రయా♦ణాభిముఖుఁడ । నైన నాకెంతయును బ్రేమ♦ మమరుఁగాక. ౩౯

సీ॥ సర్వకాలము సర్వ♦సందర్భముల సర్వ, భావంబులను సమ♦ర్పణ మొనర్చి
లలితకటాక్షవి♦లాసగమనహాస, ములఁ బ్రేమభరితలై ♦ పూజఁ జేసి
యతిమానుషంబులై ♦ యఘశోషణంబులై, యలరారు చర్యల♦ననుకరించి
జ్ఞానశక్త్యాదిమ♦హానన్యసామాన్య, నిలసితదివ్యలీ♦లలు స్మరించి
గీ॥ యద్భుతానందపారవ♦శ్యమున గోపతరుణులందఱు నెవనిసా♦ధర్మ్య మంది
రట్టి శ్రీకృష్ణపరమాత్మ♦యందుఁ దవిలి । ప్రేమనామానసము విహ♦రించుగాక. ౪౦

సీ॥ అఖిలయాగములయం♦దద్వితీయంబైన, రాజసూయమహాధ్వ♦రంబునందు
నత్యద్భుతాలంక్రి♦యాలంకృతంబై పరఁగువిశాలసభాంత♦రాళమందు
సర్వాతిశాయితే♦జస్సముంచితమహో, న్నతరత్నసింహాస♦నంబునందు
వ్యాసనారదభర♦ద్వాజవసిష్ఠాది, మహర్షివర్యుల సన్ని♦ధానమందు
గీ॥ ధన్యుల మటంచు నృపవరుల్ ♦దలఁచుచుండ । ధర్మవిజ్ఞాతయగుధర్మ♦తనయుచేత
నగ్రపూజ గ్రహించిన♦హరిస్వరూప । మంతయును నాకు గోచరం♦బగును గాక. ౪౧

సీ॥ సర్వాంతరాత్మయు ♦ సర్వశక్తియు నైన, తన్ను ఝంఝామారు♦తంబుఁ జేసి
ప్రబలపాండవధార్త♦రాష్ట్రవంశంబుల, సముద్ధతవేణుదం♦డములఁ జేసి
తనమహత్వంబు నెం♦తయుఁ బరస్పరము ఘర్షణముఁ గూర్చెడిమహా♦జవముఁ జేసి
యతిభయంకరభార♦తాహవంబును భగ్గు, మని మండునట్టి♦చండాగ్నిఁ జేసి
గీ॥ ఖలు లనెడు వేణువనములఁ♦గాల్చి భూభరంబు దీర్చిన కృష్ణపా♦దాంబుజంబు
లాశ్రితార్తిహరంబులే♦నాశ్రయించి । యీమనుష్యదేహమును ద్య♦జింతుగాక. ౪౨

సీ॥ ఏకరూపంబున ♦ నెసఁగు నెవ్వఁడు నభంబున నొప్పునంబుబా♦ష్పనివిధమునఁ
బెక్కురూపములఁ బెం♦పెక్కుజీవులఁ జొచ్చి, యొనఁగు జలాదులం♦దును నిమాడ్కి
నంట వెవ్వాని జీ♦వాత్మదోషములు జలాదిదోషంబు ల♦య్యర్కునట్లు
నిరుపమశుభగుణా♦న్వితుఁ డగు నెవ్వఁ, డద్భుతదీప్తి న♦ర్యముఁడువోలె
గీ॥ గాఢమైనయబ్రహ్మాత్మ♦కస్వతంత్ర । వస్తుమోహము దేహాత్మ♦భావమోహ

మెంతయుఁ ద్యజించి యట్టి శ్రీకృష్ణదేవు నిపుడె పొంది సతంబు సుఖంతు రాక.
వ॥ అని యిట్లు శ్రీకృష్ణపరమాత్మయందు మనోవాగ్దృష్టివ్యాపారంబులఁ బ్రత్య గాత్మ ననుసంధానంబుఁ గావించి ప్రాణవాయువు నంతర్లీనం బానరించి పాంచ భౌతికం బైనశరీరంబును విసర్జించి యర్చిరాదిమార్గంబున దేవవ్రతుం డప్పరమ పురుషునిసన్నిధానంబునం జేరె నంత. ౪౩
క॥ అట నున్నవారు భీష్ముఁడు । పటుగుణసంభరితు డోష ॥ భంజకు హరిఁ జే రుటఁ గని రాత్రిం బక్షుల।యటు మౌనముఁదాల్చి రెల్ల ॥ రాసమయమునన్. ౪౪
చ॥ మొరసెను మంగళస్వనస ॥ మున్నతముల్ సురమర్త్యదుందుభుల్ దొరసెను గర్ణపేయము ల ॥ లూనరసంబులు దేవగానముల్ నెరసెను జిత్తసౌమ్యములు ॥ నిర్మలహర్షమహాతరంగముల్ పొరసెను మంజుళంబులు ప్రఫుల్లమనోహరపుష్పవర్షముల్. ౪౫
క॥ ఆడిరి యచ్చరలుం గొని।యాడిరి భీష్మునిపరాక్ర ॥ మాదికమును గొం డాడిరి హరికారుణ్యముఁ । బాడిరి తన్మహితనిత్య ॥ భాసురలీలల్.
క॥ తరువాత ధర్మసుతుఁ డ।బ్బురముగ దహనాదికృత్య ॥ ము లొనర్చి యటన్ గురువృద్ధుఁడౌ పితామహు।మరణమునకుఁ గుందెనిమిష ॥ మాత్రము మదిలోన్. ౪౬
మ॥ చని రంతన్ నిగమాంతవేద్యమగుచున్ ॥ జానొందులీలావిధం బును బోధించెడిదివ్యనామములచేఁ ॥ బూర్ణుం బురాపూరుషున్ ఘను శ్రీకృష్ణు నుతించి యవ్విభు నెదన్ ॥ హత్తించుకొంచుం దదా జ్ఞను మౌనీశ్వరు లాశ్రమంబులకు నా ॥ నందంబునం బొందుచున్. ౪౭
గీ॥ ధర్మతనయుండు కృష్ణసో ॥ దరులతోడ । హస్తిపురిని బ్రవేశించి ॥ యంత నాత్మ సుతులకై యేడ్చువృద్ధదం ॥ పతులఁ దల్లి।దండ్రులను జేరనరిగి వం ॥ దన మొనర్చె. ౪౮
మ॥ హితముం గూర్చెడుమంచిమాటలను దా ॥ నెన్నెన్నియో చెప్పి యు న్నతభావంబునఁ దల్లిదండ్రులకు నం ॥ తశ్శోకముం బాపి శ్రీ పతియున్ వారు నను జ్ఞనీయ ధరణీ ॥ పాలుండు కౌంతేయుఁడున్ బితృపైతామహరాజ్య మేలెఁ బ్రజలం ॥ బ్రేమించి కాపాడుచున్. ౪౮-౪౯
క॥ ధర్మాత్ముఁడై తలిర్చెడు । ధర్మతనూభవుఁడు తనదు ॥ ధరణీప్రజలన్ ధర్మమతిన్ వర్ణాశ్రమ।ధర్మంబులు దప్పకుండఁ ॥ దగ రక్షించెన్.

10 వ య ధ్యా య ము.

వ॥ అనిన విని ధర్మపుత్రుని ధర్మపరిపాలనంబును సవిస్తరంబుగ నాకర్ణింప నెంచి శౌనకమునిసత్తముండు సూతపౌరాణికోత్తముఁ గాంచి యిట్లనియె. ౧
శా॥ అన్యాయంబుగ సంగ్రహించి తమరా ॥ జ్యాంశంబు సర్వంబు దా ర్జన్యంబేర్పడ నాతతాయులగుదు ॥ ర్వ్యాపారులన్ వైరులన్ జన్యంబందు వధించి సోదరులతో ॥ సద్ధర్మవిన్మాన్యమా

ర్ధన్యుం డైతగుధర్మనందనుఁ డెటుల్ ♦ రక్షించె ధాత్రీప్రజన్? ౧

గీ॥ రాజ్యపాలనంబు ♦ రమణీయధర్మసం।యుక్తముగ నొనర్చి ♦ యుత్తమోత్త
ముండు పాండవాగ్ర♦జుం డూర్జితుఁడు తద।నంతరమున నేమి ♦ యాచరించె?

వ॥ అనిన శౌనకుం గాంచి సూతుం డి ట్లనియె. ౨

మ॥ అరయన్ వేణువనాతిఘర్షణజదా♦వాగ్నిన్ విడంబించుచున్
విరతిన్ బూనని ఘోరవంశకలహా♦గ్నిం దగ్ధ మైపోవు న
క్కురువంశంబు సముద్ధరించె విజితా♦ఘుండౌ పరీక్షిన్నరే
శ్వరుప్రాణంబులు నిల్పి కృష్ణుఁడు జగ♦ద్భద్రైకవర్ధిష్ణుఁడై.

గీ॥ కృష్ణుఁడుదయామయుఁడుపరీ♦క్షిన్నృపుండు।పెద్దవాఁడగువఱకు నీ ♦ పృథివినేలు
మనుచుఁబాండవాగ్రజునకు♦నానతిచ్చి।హర్షితుండయ్యెఁగృతకృత్యుఁ♦డగుటఁజేసి.

మ॥ హితముం గూర్చెడు భీష్మపల్కులును శ్రీ♦కృష్ణోక్తులుం జక్కఁగా
మతి నూహించి త్యజించి మోహమును స♦మ్యక్జ్ఞానియై యేలె శ్రీ
పతిసాహాయ్యంబున ధర్మనందనుఁడు గో♦ల్వం దమ్ము లిందు ప్రిండటుల్
చతురంభోధిపరీవృతాఖిలమహీ♦చక్రం బవక్రంబుగన్. ౩

చ॥ సమయముఁ దప్పకుండ నని♦శంబును వర్ష మొసంగ మేఘముల్
ప్రమదముమీఱఁ గోరుకొను ♦ పంటలఁ బండగఁజేయు భూమి క్షీ
రము లిడుచుండు ధేనువిస♦రంబులు మేల్పొదుగు ల్దలిర్ప భూ
రమణుఁడు ధర్మనందనుఁడు ♦ రాజ్యము నేలెడునప్పు డొప్పుగన్. ౪

మ॥ ఫలియించున్ వివిధౌషధీప్రకరముల్ ♦ బాగొప్ప నెల్లప్పుడున్
విలసించున్ బహుచిత్రరత్ననిచయా♦న్వీతంబులై తోయధుల్
తులకించున్ విమలాంబుసంభరితక♦ల్లోలంబులై వాహినుల్
బలభిద్వైభవ మొప్ప ధర్మజుఁ డిలం ♦ బాలించుకాలంబునన్. ౫

గీ॥ అవిరళంబుగ సప్తధా♦తువుల చేత । ధారుణీధ్రంబులన్నియుఁ ♦ దనరుచుండు
వనములు సుపుష్పఫలముల♦ వఱలుచుండు।మించిధర్మజుఁడిలనుబా♦లించునప్పుడు.

గీ॥ ధర్మవిదుఁడైనధర్మనం♦దనుఁడుధరణి । నేలుచుండెడునపుడొక్కఁ♦డేని దపము
ధర్మమునుదీర్థయాత్రయుఁ♦దలఁపనట్టి।ఖలుఁడువిప్రోత్తములయందుఁ♦గానఁబడఁడు.

చ॥ భవములఁ బాపి భద్రము ల♦భంగురభంగి నొసంగి యేలు కే
శవుఁడు రమామనోహరుఁడు ♦ సర్వశరణ్యుఁడు తృప్తిఁ బొందున
ట్లవనివిభుల్ యథావిధిగ ♦ యాగములం బొనరింతు రిద్ధవై
భవమున ధర్మనందనుని♦పాలనమందు సమంచభక్తితోన్.

గీ॥ పరమధర్మపరాయణ♦త్వమున వైశ్య।జనులు మురజిత్పదాంబుజా♦సక్తచిత్తు
లగుచుగోరక్షణ మొనర్చి♦ఖ్యాతిగాంచి।రుర్వినాధర్మసుతుఁ డేలు♦చుండునపుడు. ౭

గీ॥ అన్యకామినులను దల్లు♦లనుచు నన్య।ధనముమృత్తికయనుచు డెం♦దవమునఁదలఁచి

పెద్దలకుఁ బ్రీతిసేవగా♦వింత్రుశూద్రు । లనయము నజాతశత్రురా♦జ్యంబునందు.

క॥ అతివృష్టి యనావృష్టియు । క్షితిజనులకుఁ దెలియ దెపుడుఁ ♦ జింతాకులులై
గుతిలపడరు పరమసుఖాన్వితు లాదురు ధర్మపుత్త్రవిషయమునందున్.

౯౦ గీ॥ ఆధిదైవికంబు ♦ లాధ్యాత్మికంబులు । నాధిభౌతికంబు లైనవ్యాధు
లాధులాదిగలుగు♦బాధ లెన్నఁడెఱుంగ । రామహీశురాజ్య♦మందుఁ బ్రజలు. ౬

వ॥ అని చెప్పి సూతుండు వెండియు ని ట్లనియె.

—* శ్రీకృష్ణుఁడు ద్వారకానగరమున కేగుట *—

చ॥ సుగుణవిభూషణుండు ప్రియ♦సోదరి యైనసుభద్రకోర్కెఁ దీ
ర్పఁగఁ బరమాప్తులై పరఁగు♦పార్థులకు న్వగపుఁ శమింపఁజే
యఁగ నివసించి కొన్ని నెల ♦ లచ్యుతుఁ డాగజపట్టణంబునన్
దగువిభవంబుతో నపుడు ♦ ద్వారక కేగుతలంపు గల్గినన్.

మ॥ తనకుం బ్రాయమునందుఁ బెద్దయగుటన్ ♦ దైత్యారియున్ ధర్మనం
దనుఁ డాజ్ఞప్తియొసంగి వీడ్కొలుప నా♦ధర్మజ్ఞు సాష్టాంగవం
దనపూర్వంబుగ గౌరవించి యటమీఁ♦దన్ వాయుపుత్రాదులన్
మనసారం బిగికౌఁగిటం బొదివి పిన్నల్ మ్రొక్క దీవించుచున్. ౭

ఉ॥ మందిరమందునుండి సుకు♦మారపదంబుల మెల్లమెల్ల నా
నందము వెల్లిగొల్పుగమ♦నంబుల నేగి విచిత్రకాంచన
స్యందనమెక్క నందఱును ♦ సందడిజేయుచు నందుఁజేర గో
విందుఁడు మందహాసస ము♦పేతమనోజ్ఞముఖారవిందుఁడై. ౮

సీ॥ ద్రౌపది కుంతి గాం♦ధారి యుత్తరసుభ,ద్రయు మున్నుగాఁగల♦రాజముఖులు
ధృతరాష్ట్రుఁడునుధర్మ♦సుతవాయుసుతులుమా,ద్రేయు లాదిగధరి♦త్రీరమణులు
సర్వశాస్త్రార్థవి♦జ్ఞానసంపన్నులు, ధౌమ్యుఁడు మొదలైన ♦ ధరణీసురలు
పెద్దల సేవించి ♦ వివిధధర్మములల గ్రహించుసంజయముఖ్య♦భృత్యవరులు

గీ॥ పరమపురుషుఁ డైన ♦ వసుదేవతనయు వి।యోగ మించుకైన ♦ నోర్వలేక
నడచి రెల్లవారు ♦ నానావిధంబుల । నరదమేగుమార్గ ♦ మనుసరించి. ౯౦

చ॥ దొరకొనుసాధుసంగమున ♦ దుర్జనసంగతిఁ బాయుచున్ మనో
హర మగుతద్యశంబు విని♦నంతన వీడఁగ లేఁడు మర్త్యుఁ డా
దరము దలిర్పఁగా శయన♦దర్శనభోజనభాషణాదులం
బరఁగి యనన్యులైన నిఁకఁ ♦ బాయుదు రెట్లు ముకుందుఁ బాండవుల్? ౧౧-౧౨

చ॥ అరయుచుఁ గుంతి మున్నయిన♦యంగనలున్ యమపుత్రుఁ డాదిగాఁ
బురుషులు బాంధవంబుఁ బరి♦పూర్ణసుహృత్త్వము వీడలేక యా
నరసఖుతోడఁ జిత్తము చ♦నన్ గనురెప్పలువాల్ప కత్తఱిన్
దిరుగఁగఁజొచ్చి రాహరిఁ బ♦దింబదిఁ జూచుచు నచ్చటచ్చటన్. ౧౩

క॥ వెడలెడునప్పుడు హరిపై। నడరెడు ప్రేమంబుచేత ♦ నశ్రులు గ్రమ్మం
దడయక యతికష్టమునం। బడఁతుక లరికట్టి రగు న♦మంగళ మనుచున్. ౧౪

మ॥ హరివచ్చేసెడునప్పు డొప్పెఁ దుములం♦బై యేక కాలంబునం
గరతాళధ్వనులున్ విపంచిరవముల్ ♦ ఘంటానినాదంబులున్
వరభేరీనినదంబులున్ మురజని♦క్వాణంబులున్ గోముఖో
త్కరశబ్దంబులు దుందుభిస్వనములున్ ♦ శంఖప్రజారావముల్. ౧౫-౧౬

క॥ ప్రియుఁ డైనఫాల్గునుఁడు వి।ప్రియము సమస్తము హరించి ♦ ప్రియ మిడుప్రాణ
ప్రియతమునకు నాసత్యా।ప్రియునకుము త్రెంపుగాఁడుగు♦ప్రియమునఁబట్టెన్. ౧౭

క॥ ప్రేమమయుఁడు హరి కప్పుడు। భూమానందమున నుద్ధ♦వుఁడు సాత్యకియున్
శ్రీమంతములై తగువిం।జామరలను బూని వీవ♦సాగిరి వేడ్కన్. ౧౮

ఉ॥ ఇమ్మగ హేయదూతకుల♦లైక్షగుణాశ్రియుఁ డైనశౌరి కా
మమ్ము లవన్నియుం గలుగ ♦ మానితుఁడై తగియుంటచే నన
ర్ఘమ్ములు ప్రేమభక్తివిన♦యమ్ములచే నొనరింపనోట న
ర్ఘమ్ములు నైనబ్రాహ్మణుల ♦ యాశిషవాక్యము లొప్పె నెల్లెడన్. ౧౯

వ॥ అయ్యవసరంబున.

క॥ హరిపైఁ జిత్తముదవులఁగఁ। బురసుందరు లెల్లఁ గగ్గ♦ముల కధికమనో
హరముగ నీరీతిఁ బర।స్పరమును భాషించుకొనిరి ♦ ప్రమదాన్వితలై. ౨౦

౯౧ సీ॥ ప్రళయకాలమునస♦త్త్వరజస్తమోగుణ,ప్రభవంబునకునుబూ♦ర్వంబునందు
సకలకర్మాకార♦శక్తులు పూని కా,ర్యమ్మునందుఁ బ్రవృత్తి♦నందకున్న
నతిసూక్ష్మచిదచిన్మ♦యజగచ్ఛరీరుఁడై, యఖిలనియామకుం♦డగుచు నెవఁడు
కడఁక సృష్ట్యాదిసం♦కల్పమొనర్పమి, నవిభక్తనామరూ♦పాఖ్యుఁడగుచు

గీ॥ నరయ నొక్కరూపున నిమి♦త్తాంతరంబు। లేక యలరారు నయ్యతి♦లోకమూర్తి
యైనవాసుదేవుఁడితండె♦యనుచునొక్క।పడఁతిసద్భక్తిహరిఁజూచి♦పల్కెనపుడు. ౨౧

౯౨ సీ॥ కారణావస్థ నొ♦క్కఁడు నద్వితీయుఁడై, తనదుసంకల్పంబు♦సన శరీర
భూతులైతనరుజీ♦వులకుఁ దిరోధాయ,కంబు సృష్టికి సుసు♦ఖంబు నైన
ప్రకృతి ననుసరించి ♦ పరికింప నామరూ,పాదులు లేని జీ♦వాత్మయందు
నతులశక్తిని నంత♦రాత్మయై చొచ్చి యు,వ్వానికి నామరూ♦పములఁ గూర్చ

గీ॥ హృదయమునఁ దలంచి♦యెవఁడు వేదముఁబ్రవర్తింపఁజేయుచుండు♦దివ్యమహిమ
నమ్మహాత్ముఁ డైన♦యచ్యుతుఁ డీకృష్ణుఁ।డే యటంచుఁబలికె♦నింతియొకతె. ౨౨

చ॥ విరియఁగ బ్రాణవాయువుల ♦ వే యరికట్టి జితేంద్రియత్వమునుం
బరఁగ వినిర్మలంబయిన ♦ భావముతో దృఢభక్తియుక్తులై
ధరఁ గనుచుండ్రు పండితవ♦తంసులు నిత్యము వేనిరూప మా
దరమున నమ్మహామహుఁడి♦తండె యటంచనె నొక్కకాంతయున్. ౨౩

సీ॥ గానం బొనర్తు రె♦వ్వనిసత్కథలు వే,దాంతంబులందు వే♦దాంతవేత్త
లెవఁ డొక్కఁడయ్యుఁ దా♦నీప్రపంచంబును, బుట్టించుఁబోషించుఁ♦బొడవడంచు
జగదంతరాత్మమై♦తగియు నెవ్వాఁడు త,ద్దోషసంబంధాతి♦దూరుఁ డగును
నాశ్రయించినమాత్ర♦నశ్రాంతమెవఁడు యో,గక్షేమములఁబూని♦కాచుచుండు
గీ॥ నట్టిదివ్యమూర్తి ♦ యైన లక్ష్మీమనో।హరుఁడు వాసుదేవుఁ♦డనఁగ నిట్టు
లవనియందుఁదాను♦భావతారముఁబూని। పరఁగునంచునొక్క♦పడఁతిపల్కె. ౨౪

మ॥ అనయంబుల్ విషబుద్ధులై నృపులు గ♦ర్వాంధ్యమ్మునన్ నీచవృ
త్తినిఁ గైకొంచు నధర్మమార్గమున వ♦ర్తింపన్ జగంబంతయున్
మనుపం గృష్ణుఁ డితండ కైకొని మహా♦మత్స్యాది రూపంబులన్
ఘనసాడ్గుణ్యముఁ గీర్తియుం గరుణయున్ ♦ ధర్మంబు స్థాపించెడున్. ౨౫

మ॥ ముదితా! యెవ్వనిపాదసంస్మరణ మం♦భోజాసనేంద్రాదిక
త్రిదశాధీశులకెల్లఁ బావనత సం♦ధించున్ సతం బట్టిచో
నదయుం డీహరి యీపరాత్పరుఁడు దా ♦ జన్మించుటం జేసి యీ
యదువంశంబు పవిత్రమయ్యె నని పు ♦ ల్లాబ్జాక్షి యొక్కర్తనెన్. ౨౬

క॥ మధురాలోకనముల ని।మ్మధుసూదనుఁడడుగు లిడుట ♦ మహిత సుకృతధా
మధురంధరమైయొప్పెడు,।మధురాపుర మనుచు నొక్క♦మగువ వచించెన్.

సీ॥ ఈకృష్ణపరమాత్మ♦నీక్షించి యానంద మునఁ బొందు నేపుర♦ంబున జనంబు
లీన్యాయమూర్తి పా♦దన్యాసములచేత ధ,న్యంబులై తనరు నే♦నగరభూము
లీసర్వలోకేశు♦వాసంబుచే మించు,నింద్రపురమునైన♦నేపురంబు
ఈవాసుదేవులీ♦లావిశేషములు గ,న్నట్టు నశ్రాంతమే♦పట్టణమున
గీ॥ నట్టి ద్వారక సర్వలో♦కైకవినుత। భాగ్యసౌభాగ్యవైభవప్రాభవములు
గలిగికలిగించునిలకున♦ఖండపుణ్య।మునుయశంబుననియొక్క♦వనితపలికె. ౨౭

చ॥ తమతమయంతరంగములఁ ♦ దద్దయు నొద్దికతోడఁగూడి యే
సుమహితమూర్తిపాదములఁ♦జొన్పి వ్రజాంగనలెల్ల సారె మో
హముఁ గనుచుండు రాసరసి♦జాక్షునితీయనిమోవి తేనె భై
ష్మీ మొదలుగాసతీజనము ♦ బొల్పుగఁ గ్రోలుచునుండు నెప్పుడున్. ౨౮

శా॥ తాపధ్వంసకు శౌరిఁగూర్చి తొలి నే♦దానంబుఁ గావించిరో
యేపుణ్యంబు లొనర్చిరో మఱియుఁ దా♦మేనోముల నోచిరో
యీపద్మాక్షుని యోగివంద్యుఁ గనుఁగొం♦చేదుర్లభం బద్దిరా!
ప్రాపింపంబడె నంచితాధరసుధా♦పానంబు నవ్వారికిన్.

ఉ॥ అంకిత మౌస్వయంవరము♦నం దతిమత్తులఁ జైద్యముఖ్యులం
బొంకమడంచి మించిన య♦పూర్వపరాక్రమవిక్రమంబు నే
యుంకువఁ జేసి తెచ్చెఁ గమ♦లోదరుఁడీతఁడు భైష్మిమున్న గాఁ

బంకజపత్రనేత్రలను ♦ భాసురదివ్యవిలాసగాత్రలన్. ౨౯

చ॥ ప్రకటితదుష్టసత్త్వమునఁ ♦ బైకొని శత్రుసమూహమున్ వికా
వికలొనరించి యెల్లరను ♦ పీడకఁ దాఁజెఱఁబట్టుమానిమా
రకు నరకున్ వధించి కడుఁ ♦ బ్రాభవమొప్పఁ బదాఱువేలక
న్యకలను దెచ్చె నీసరసి ♦ జాక్షుఁ డుదంచితకార్యదక్షుఁడై.

మ॥ ఉవిదా! మార్దవముం బవిత్రతయు లే ♦ కున్నన్ సతీధర్మమున్
సవిశేషం బొనరింతు రాగరిత ల ♦ శ్రాంతంబు నయ్యిందిరా
ధవుఁ డవ్వారిగృహంబుల న్నిలిచి "కాం ♦ తా రుక్మిణీ! యింతి జాం
బవతీ!" యం చిటు చక్కఁగాఁ బలుకుచున్ ♦ వర్తించు, రాఁ డీవలన్. ౩౦

వ॥ అని యివ్విధంబున సంభాషించుపౌరాంగనలవాక్యంబు లాకర్ణించుచు మందస్మితామృతభరితంబు లైనకటాక్షవీక్షణంబుల వారి కానందంబు సంధించుచు మధుసూదనుండు మత్తమాతంగంబు తెఱంగునం గమనవిలాసంబు దీపింప నల్లనల్లనం గదలి చనుచుండె నయ్యవసరంబున. ౩౧

ఉ॥ పాయనిప్రేమపెంపున నృ ♦ పాలుఁడు ధర్మతనూభవుండు నా
రాయణుఁ డంచుఁ జూడక య ♦ రాతులమూకలు పైకొనన్ మహా
పాయ మదేమి వచ్చునో య ♦ టంచుఁ గడుంగడు శంకసేయుచున్
సాయముఁ బంపె నావిజయ ♦ సారథికిన్ జతురంగసైన్యమున్. ౩౨

చ॥ నుడువఁగరాని ప్రేమమున ♦ నూర్గొని యెప్పు డనన్యచిత్త మే
ర్పడ వసియించువారగుటఁ ♦ బాంధవు లప్పుడు వెన్క కేగఁగా
నడుగులురాక దీనముఖు ♦ లై యొకమాటయు నాడకుండనే
నడచిరి చాలదూరము జ ♦ నార్దను తేరును వెంబడించుచున్. ౩౩

వ॥ అట్లు సంపూర్ణానురాగంబునం జేసి తనవియోగంబునకు దుఃఖితులై కడుదవ్వరు దెంచినవారలం గాంచి పద్మనేత్రుండు బాష్పపూరితనేత్రుండై యకుటిలంబులు, నుదారప్రేమగర్భితంబులు నైనసాంత్వనవాక్యంబుల నెట్టకేలకు వెనుకకు మరల్చి యటనుండి కదలి క్రమక్రమంబునఁ జనిచని

సీ॥ సకలసంపత్కళా ♦ సౌమ్యంబు, లగుకురుదేశంబులెల్ల న ♦ తిక్రమించి
యఖిలసౌఖ్యమ్ముల ♦ కావాస మనఁ గీర్తి, నలరుపాంచాలరా ♦ జ్యమును దాటి
మహితశూరులకు జ ♦ న్మప్రదేశంబులౌ, నలశూరసేనభూ ♦ ములను గడచి
దీపితయమునాన ♦ దీప్రాంతములఁ గాంచి, నెగడుపురంబుల ♦ న్నిర్గమించి

గీ॥ యనఘమైనబ్రహ్మావర్త ♦ మునుమఱియును। గురుక్షేత్రమునుమత్స్య ♦ దేశములనుస
రస్వతీదివ్యవాహినీ ♦ ప్రాంతములను। తృణజలవిహీనవిషయంబు ♦ లెల్లమిగిలి. ౩౪-౩౫

గీ॥ అంతఁ గృష్ణుండు సౌవీర ♦ మాది పెక్కు। దేశములు మీఱి ద్వారావ ♦ తీపురంబు
నకు సమీపించియున్న యా ♦ నర్తదేశ। ములనుజొచ్చునప్పటికి కొంత ♦ యలసిహయములు

సీ॥ అయినఁ బయనంబు మానక ♦ యుండు నందు । జను లొసంగెడు కానుకల్ ♦ గొను చు సూర్యుఁ
డపరగిరిశిఖరాలంబి ♦ యైన జలంబులందుఁ గ్రుంకెడు వేళకు ♦ నరిగె నటకు. ౩౬

11 వ యధ్యాయము.

వ॥ అంత నాభగవంతుం డఖిలసంపత్సమృద్ధంబులును నతిసుందరంబులును నాత్మీయంబులు నైనయానర్తంబుల కరిగి యనంతరంబున. ౧

౯3 ఉ॥ అన్య మెఱుంగ కెవ్వఁ డన ♦ యంఘ్రులె నమ్మి యటుల వసించు సౌ
జన్యమయుల్ ప్రజల్ విరహ ♦ జన్యవిషాదము వీగ దేవమూ
ర్ధన్యుఁడు చక్రి యొత్తె నతి ♦ ధన్యము మాన్యము నంది తేష్టరా
జన్యము భంజితారిజన ♦ జన్య మజన్యముఁ బాంచజన్యమున్.

చ॥ హరిముఖమున్ గూర్చి శౌరియరు ♦ ణాధరకాంతులఁ జాలవింతగా
నరుణిత మైనశంఖ మది ♦ హస్తపయోరుహభాసమానమై
యరుణసరోరుహప్రకర ♦ మందుఁ దగన్ ధ్వని సేయుచున్ మనో
హరరుచి నుల్లసిల్లు కల ♦ హంసము చాడ్పున దర్శనీయమై.

వ॥ అనంతరంబున.

ఉ॥ క్రమ్మి జగద్భయంకరవి ♦ కారములం బొనరించు దుష్టసం
ఘమ్ము నడంచు భయంబు నొసఁ ♦ గంగల యమ్మహనీయశంఖరా
జమ్ము వినంబడం బ్రజలు ♦ తామురసాక్షుఁడు వచ్చుచుంటఁ జి
త్తమ్మున నిశ్చయించి ప్రమ ♦ దంబును సంభ్రమముం దలిర్పఁగన్.

శా॥ తత్సందర్శనభాగ్య మబ్బె నని వా ♦ త్సల్యంబుతో నప్పు డ
త్యుత్సాహంబున గేహగేహముల న ♦ న్యోన్యంబు సంప్రీతి శ్రీ
వత్సాంకుం జూడ వచ్చి వచ్చి ననుచున్ ♦ భాషించుకొంచుం దగన్
వత్సల్ వృద్ధులుఁ గూడి తా నెదురుగా ♦ వచ్చెన్ జనంబంతయున్.

శా॥ స్వానందానుభవైకలాభమున నా ♦ త్మారాముఁడుం బూర్ణుఁడౌ
నానీరేజదళాయతేక్షణుని వా ♦ రర్చించెదరని యర్పించి రెం
తే నీలోకము దర్ వెలార్చు రవికిన్ ♦ దీపంబు నర్పించుచం
దానన్ గానుకలన్ యథోచితము ప్రీ ♦ తస్వాంతులై యందఱున్. ౪-౫

వ॥ అట్లు కానుకలొసంగిన వారిం గని హీనంబులుగాఁ దలంపక భక్తవత్సలుం డగు పుండరీకాక్షుండు పరిగ్రహించిన వారును నానందకందళితవదనారవిందు లై రంత.

చ॥ మనమున నింపుసేసి [illegible] మానము లేక యొకేవిధంబునన్
[illegible] ప్రేమవిశాలఁ గలకాలముఁ గాచుచునుండు తండ్రితోఁ
[illegible] నాథ [illegible] కల్లనఁ జేరి శౌరికి

ట్లనిరి మహానురాగమున నత్తఱి గద్గదకంఠ మేర్పడన్.

క॥ శరణంబులు సంసృతిభయహరణంబులు సంతతాశ్రితాఖిలజనతా
భరణంబులు నీసుందరచరణంబులు మాకు దిక్కు సర్వేశ హరీ! ౬

క॥ శ్రీదంబులు త్రయ్యంతవినోదంబులు భవభయాపనోదంబులు సా
హ్లాదంబులు నీయాశ్రితపాదంబులుఁ గొలుతు నెపుడు పద్మదళాక్షా!

క॥ పదములు సంపదలకు నాస్పదములు సముదారదాసజనములకు భయ
ప్రదములు దుర్మతులకు నీపదములు మ్రొక్కెదము మౌళివంచి మహాత్మా!

చ॥ సనకసనందనాదిమునిసంఘము సారసగర్భవాసవా
ద్యనిమిషసంచయంబు ననయంబు సమంచితభక్తియుక్తులై
కనకకనత్కిరీటమణికాంతులచేత నలంకరించుచుం
బ్రణతులొనర్చు నీచరణపద్మములన్ భజియింతు నచ్యుతా!

ఉ॥ ఆదరమొప్ప శ్రేయముల నాత్మఁ దలంచుచు మ్రొక్కువారికిన్
మేదురమైనసంపద నమేయముగా నిడి క్షేమలాభముం
బ్రోదియొనర్చి పాపముల బోకడఁబెట్టి సుఖింపఁ జేయు నీ
పాదపయోరుహంబులకు భక్తి బ్రణామ మొనర్తు నచ్యుతా!

చ॥ సరసిజసంభవాదిసురసంచయమున్ స్వవశీకరించుచున్
గరము నమోఘవేగమగు కాలము నైతము వేనినిన్ వశీ
కరణముఁ జేసికోఁ దరముగాక యశక్తి వహించు నట్టి నీ
చరణసరోరుహంబులకు సాగిలి మ్రొక్కెద మెప్పు డచ్యుతా!

శా॥ నీవే తల్లివి తండ్రివిన్ గురుడవున్ నీవే సుహృన్మిత్రమున్
నీవే దాతవు నేతవున్ బ్రియుఁడవున్ నీవే నిదానంబవున్
నీవే నాథుఁడవున్ మహాప్రభుఁడవున్ నీవే సమస్తంబు మా
కీవే భద్రము లెల్లఁ బ్రోద్దుఁ గరుణన్ వీక్షించి విశ్వాధిపా! ౭

ఉ॥ సతతము నిన్ను నమ్మి పరిచర్యలొనర్చుచు ధన్యులైన మా
కితరుల వేడనేల సకలేశ్వరుఁ డాద్యుఁడు విశ్వభావనుం
డతులదయాపరుండు నగునట్టి మహాత్ముఁడ వీవ యెప్పుడున్
హితమగు నేది మా కొసఁగు మెంతయుఁ బ్రేమముతోడ నచ్యుతా!

చ॥ శుభకరుణావలోకనము సుందరమందరమందహాసమున్
సుభగముఁ బ్రేమపూర్ణ మతిశోభితమైనముఖాంబుజంబుతో
త్రిభువనదుర్లభం బయిన దేవరరూపముఁ గాంచు మా కహ
ప్రభుఁడవు నీవ చెప్పవలె భాగ్యము మెట్టిదొ భక్తవత్సలా! ౮

క॥ నిరతిశయసుఖము లొసఁగుచు బరఁగుచుం ద్రిభువనప్రభుఁడవు గలుగఁగా దేవ రవిసన్
ధర మేమిగాక యింక నెవ్వరు పరులు గలా రహో మాకు భాగ్యముల మప్పురా.

క॥ కురుదేశము మధుదేశము । యరిగెదు నీ వాప్తజనుల ♦ నరయఁగ నపుడో
హరివారి క్షణమైనను వత్సరములు లక్షలును గోట్లు♦వలె నగు మాకున్.
క॥ తమమంతయుఁ బాపెడునా।కమలాప్తుని గననిచో జ♦గంబులకుఁ బలెన్
సుమనోహర మగునీరూ।పముఁజూడకయున్న మాకుఁ♦బ్రజ్ఞ నశించున్.
వ॥ అని యిట్లు ప్రేమగౌరవాదరభరితంబుగ భాషించుచున్న ప్రజలవాక్యంబు
లాలించి సంతుష్టచిత్తుండై భక్తవత్సలుండు ప్రఫుల్లకమలదళమిత్రంబులైన నేత్రం
బుల ననుగ్రహంబును బ్రకటించుచుఁ బురప్రవేశంబుఁ గావించె నయ్యె
డియును. ౧౦

చ॥ అగణితసత్త్వసారమున ♦ నమ్మురమర్దను బోలి కీర్తి నొ
ప్పగు యదుభోజనందకద♦శార్హ్ణముఖాఖిలవీరు లెప్పుడున్
సుగముగ నప్రమాదమునఁ♦జూచుచు నేలఁగఁ గ్రాలు ద్వారకా
నగరము నాగపాలనము♦నందగు భోగవతీపురం బనన్. ౧౧
ఉ॥చ॥ సరగున నెప్పుడున్ మదృతు♦సంభవపుష్పఫలాభివృద్ధిచేఁ
బరఁగెడు పారిజాతముఖ♦పాదపబృందములున్ లతావిక
స్వరవరమండపంబులును ♦ వర్తిల నొప్పెడు పూవుఁదోటలన్
విరచితపుష్పవాటులను♦వెల్గుఁ బురిన్ కమలాకరంబులున్. ౧౨
క॥ భూరిపురద్వారగృహా।ద్వారంబుల వారిజాక్షు♦వచ్చుట విని శృం
గారముగ నడుపు మంగళ।తోరణములు గట్టఁబడియెఁ♦దోరఁపుఁగూర్మిన్. ౧౩
గీ॥ వింతవింతలధ్వజము ల♦నంతములుగఁ।గ్రంతలను బొంతలను దారి♦సంతలను ని
రంతరము నిల్పఁబడినధ్వ♦జాగ్రముల సు।గంధశీతలచ్ఛాయమై♦గ్రాలెఁ బురము.
మ॥ రథమార్గంబులు రాచబాటలును వా♦ర్తాశాలలున్ మేల్చతు
ష్పథముల్ వాణిజవీధులు న్మొదలుగా ♦ భాసిల్లుపీ డంతయున్
బ్రథితామోఘుయశుండు కృష్ణుఁ డిదె చే♦రన్వచ్చు నంచున్ సుగం
ధధురీణం బగుశీతలోదకమునన్ ♦ సమ్మార్జితంబై తగెన్. ౧౪
క॥ కలకలలాడెడు పురమున । నలరారె మనోహరముగ ♦ నపుడు కిసలయం
బులుఁ గుసుమంబులుఁ దీయని।ఫలములు నక్షతలు వాడ♦వాడల యందున్.
క॥ జలపూర్ణకుంభములు వ।ర్తిల దధ్యాదులును ధూప♦దీపాదులు రా
జిలుచుండనిఖిలఖండము । లలరఁగ నలరారెఁ బ్రతిగృ♦హద్వారంబున్. ౧౫
వ॥ అంత నగరపాలకు లగుపరిచారకులు సంభ్రమించుచుఁ ద్వరితగమనంబుల నరిగి
వసుదేవాదులకు హరిరాక నెఱింగించుటయు. ౧౬
ఉ॥ ధీరజనోత్తముండు వసు♦దేవుఁడు భాగవతాగ్రగణ్యుఁ డ
క్రూరుఁడు నుగ్రసేనుఁడు న♦కుంఠితవిక్రమశాలి రేవతీ
దారుఁడుఁ జారుదేష్ణుఁడు సు♦దారుఁడు భీష్మసుతాకుమారుఁడున్

సారబలుండు సాంబుఁడును ♦ శౌరిని గన్గొన వేగిరించుచున్. ౧౬-౧౭

గీ॥ అంత నగ్గలంపు ♦ సంతోషవశమున । భోజనములు శయన♦ములు మహాస
నములు విడిచి వేగ♦నడచి రొండొరులను।మీఱి వారు హరి న♦మేయుఁ జూడ.

సీ॥ స్వర్ణమాణిక్యభూ♦షణభూషితంబయి, మొనయుమత్తేభంబు ♦ ముందునడువ
బ్రాహ్మణప్రవరుల♦పావనస్వస్తివా,చనమహావేదఘో♦షములు సెలఁగ
మహితనానావిధ♦మంగళవాద్యస,మ్మిళితనాదంబులు ♦ మిన్నుముట్టఁ
బరిమళభరితపు♦ష్పములును దీయని, ఫలములు నొగిఁ గరం♦బులఁ దలిర్పఁ
గీ॥ బ్రణయజనితమైన♦భయమున హృదయంబు।తెల్లఁ గంపమంద ♦ నెల్లవారు
"రండురం"డటంచు♦రథము లధిష్ఠించి।ముదముగ దురహరికి♦ నెదురుచనిరి. ౧౮-౧౯

కం॥ కుండలములమణికాంతులు । గండస్థలములను గ్రమ్మఁ♦గా హృదయమునన్
నిండినమోదంబునఁ జను।చుండెను యానముల వార♦యోషాజనమున్.

ఉ॥ ఆడెడువారుఁ దాండవము♦లాడెడువారు మనోహరంబుగాఁ
బాడెడువారు స్తోత్రములఁ ♦ బాడెడువారుఁ గులక్రమంబుఁ గొం
డాడెడువారు మంగళము ♦ లాడెడువారు మురారిగాథలం
బాడఁగఁజొచ్చి రప్పు డొక♦వారును వీ రన కెల్లవారలున్. ౨౦

వ॥ ఇట్లు నిరతిశయంబై నమహావైభవంబున నభిముఖులై యరుదెంచుపురజనంబులు బాంధవు లాప్తులు మిత్రులుమున్నుగా నెల్లగం గాంచి దేవకీనందనుం డానందంబు నొందుచు నెదురుచనియె నంత. ౨౧

సీ॥ గురుపరేణ్యులచెంత ♦ కరిగి శిరమువంచి, సాష్టాంగవందనం ♦ బాచరించి
సదృశవయస్కులౌ ♦ జనుల సమీపించి, గాఢాదరంబునఁ ♦ గౌఁగిలించి
గౌరవం బెసఁగఁ జెం♦గటఁజేరి యధికారి, వర్గంబునకుఁ గర♦స్పర్శ మొసఁగి
తన ప్రేమమును జూడ♦గోనినమిత్రులఁ గాంచి, నర్మంబుగాఁ జిఱు♦నవ్వునవ్వి
గీ॥ బాలు రాదిగఁదక్కిన♦వారియందుఁ । బ్రేమవీక్షణములఁ బ్రస♦రింపఁజేసి
శౌరితనతండ్రిమొదలుపం♦చములవఱకు।నందఱనుయథోచితముగ♦నాదరించె. ౨౨

సీ॥ "నాయనా వచ్చితి♦వా"యని వసుదేవ,జనపతి ప్రేమబా♦ష్పములు విడువ
నభ్యుదయం బౌత ♦ మనుచు నాచార్యసం,ఘము మంగళాశాస♦నములు సేయఁ
బరమపవిత్రముల్ ♦ బ్రహ్మవాక్కులతోడ, ద్విజులు చేయెత్తి దీ♦వెన లొసంగ
"జయవిజయీభవ ♦ జయవిజయీభవ", యని వందిమాగధు ♦ లనువదింప
గీ॥ మోముదమ్ములందు ♦ ముసిముసినగవులు।మొలకలెత్త స్నేహి♦తులు గనంగ
నంద అనుసరింప ♦ హరి సౌధమునకుఁ బో । నెంచి రాజవీథి♦నేగుచుండె. ౨౩

కం॥ అనివార్యవైభవంబున । వనజాక్షుఁడు రాజవీథి ♦ వచ్చుచునున్నాఁ
డని విని మేడలపై నెక్కి నిక్కిగనుఁగొనిరి సతులు ♦ కృష్ణుఁ జిష్ణున్. ౨౪

ఉ॥ ద్వారవతీపురంబున స♦తంబు వసించి ప్రతిక్షణంబుఁ గ

న్నారఁగ శ్రీనివాసు సము♦దారవికాసుఁ బ్రమోదమాధురీ
పూరితమందహాసు జల♦పూర్ణఘనాభశరీరభాసు శృం
గారవిలాసుఁ గాంచినను ♦ గల్గదు వారికిఁ దృప్తి యింతయున్. ౨౫

సీ॥ వసియించు నెవ్వాని♦వక్షంబునం గల్మి, పడఁతి లావణ్యాబ్ధి♦భవము గాఁగఁ
గ్రోలుచుందురు దిశా♦పాలకు లెవ్వాని, బాహుసౌందర్యంబు ♦ భద్రమనుచు
నాసతీరకయుండు ♦ రసభూతమ్ము లెవనిము,ఖారవిందమరంద ♦ మానియాని
తృప్తిగాఁ దేలుదురు ♦ రెవనిపాదాంబుజ,చింతనామృతపాన♦సిద్ధి మునులు

గీ॥ నతిమనోజ్ఞ మదభ్ర♦తానందమయము వా । చామగోచరంబు ♦ ప్రేమమధుర
మనుభవైకవేద్య ♦ మాకృష్ణరూపంబుఁ । గనినవారి కెల్లఁ ♦ దనివి దీరు. ౨౬

ఉ॥ అమ్మెయి రాజమార్గమున ♦ నాజగదేకమనోహరుండు ఛ
త్రమ్మును జామరంబులును ♦ దాలిచి కొందఱు గొల్చుచుండ సౌ
ధమ్ములనుండి యంగనలు ♦ దండడి సందడి మీఁదఁ బుష్పవ
ర్షమ్ము లవారిగాఁ గురియఁ ♦ బ్రాభవమొప్పఁగ మందహాసుఁడై. ౨౭

౯౧ సీ॥ రమ్యకాంతుల నీను ♦ రత్నకిరీటంబు, వనజాతబాంధవు ♦ ననుకరింప
స్నిగ్ధమౌక్తికసర♦శ్వేతాతపత్రంబు, నమృతాంశురూపంబు ♦ నవఘళింప
నిరుపమశీలరదుసు ♦ బరఁగువింజామరల్, గురుశుక్రకులవిధంబుఁ ♦ బరిఢవింపఁ
గుందమందారాది ♦ కుసుమపరంపరల్, తారకాశ్రేణియం♦దము వహింప

గీ॥ కనకపీతాంబరము మెఱుం♦గును హసింప । భవ్యవనమాలయింద్రచా♦పరుచి నింప
నీలమేఘంబు బోలి వ♦ర్ణింప నొప్పె । నఖిలభువనైకమోహనుం♦డచ్యుతుండు.

వ॥ ఇవ్విధంబున. ౨౮

క॥ ముదమునఁ జని చని జనకుని సదనంబునఁ జొచ్చి మ్రొక్కె ♦ సాధువినయసం
పద నేడ్వురు తల్లులకును । యదుకులకమలాకరప్ర♦భాకరుఁ డంతన్.

క॥ పేర్మి నాలింగనములచే । నామాధవుఁ జేరదీసి ♦ యంకతలములం
దామగుడ నిడుకొని "సుఖమా! బేమాతండ్రీ" యని వచించిరి కూర్మిన్. ౨౯

క॥ మానుగఁ బాలు స్రవింపఁగ । నానతిపోయుసును జేసి ♦ రప్పు శుభమేశం
బానందబాష్పములచే । నానసమును దుద్దుఁగొనుచు ♦ నందఱుఁ బ్రీతిన్.

మ॥ పితృగేహంబునఁ గొంతకాల మటు దా ♦ విచ్చేసి యవ్వారికిన్
వితతానందమొసంగి వందనములన్ ♦ విస్ఫోరులు గైకొంచు న
చ్యుతుఁ డంతస్సౌగ [illegible]
ప్రతిసాధారితమంతకాంతసుఖవి♦శ్రాంతంబు శుద్ధాంతమున్. ౩౦

౯౬ ఉ॥ అంతఁ బ్రవాసమందు నతివి ♦ యాత్మవిభుండు తనుదెంచు నవ్విధం
బంతయు దూరమందు గని♦యుద్భుతహర్షములోడ సప్పు ద
త్యంతము సిగ్గుచేఁ గనులు ♦ హాసనపద్మము వంచి లేచి ర

కాంతలు స్వాశయంబు ప్రత♦కర్మునఁ బీరము నుజ్జగించుచున్. ౩౧

౯౭ గీ॥ కౌఁగిలించి రగాఢమై♦ప్రేమ♦ప్రేమఁ|గనుల చేనంత శాత్మతోఁ♦గన్న సుతుల
మూలమున నుబడంతులు♦మోహనాంగుఁ|డైనతమ ప్రాణవల్లభు♦నందరపుడు. ౩౨

గీ॥ గాఢమగు ప్రేమమును సిగ్గు♦కల్గుకతన|వనిత లెంతనిరోధించి♦నను నిలువక
సరగున నదార్ఢ్య మేర్పడ♦జారె నశ్రు|కణములప్పుడు నునువాలు♦గనులనుండి.

మ॥ సరసీజాక్షుఁడు ప్రాణనాథుఁడు రమా♦స్వస్థానమం దుండినన్
మురిపెంబౌరఁగఁ బ్రక్కనుండిన సొ♦ప్పున్ వారికిఁ వాని శ్రీ
చరణాబ్జద్వయము న్సూత్నసూత్న విలస♦త్సౌందర్యమై గానరాఁ
బరదేశాగతుఁడైన వేళ యెంక సం♦భాషింపఁగా నేటికిన్? ౩౩

చ॥ పరమపతివ్రతామణులు ♦ వారు త్రిశుద్ధిగ వాసుదేవు నే
వరునిగ నెంచి కొల్చెదరు ♦ పాయగఁజాలుదు రెట్టులింకఁ ద
చ్చరణసరోరుహంబులును ♦ జంచలయయ్యును లక్ష్మి సైతమున్
నిరత మొకప్పుడున్ విడువ♦నేరక సారెకుఁ గొల్చుచుండగన్.

వ॥ అని పలికి సూతుండు వెండియు నిట్లనియె. ౩౪

మ॥ అవనీభారముగా నిరంతరదురం♦తాక్షౌహిణీసైన్యముల్
దవులం దేజమునందలిర్చు నృపులన్ ♦ దైత్యారి వైశ్వానరున్
సవిశేషంబు జనింపఁజేసి వెస వం♦శవ్రాతముం గాల్చుగా
డ్పువలెన్ దగ్ధులఁజేసెఁ గేలను శరం♦బుం బూనకే లీలతోన్.

గీ॥ అట్టు లన్యోన్యమును గల♦హాగ్ని చేత|ధరణిధవవంశములనుద♦గ్ధములుగా నొ
నర్చి ప్రబలుభూభారమం♦తయును సంహ|రించి కృతకృత్యుఁడై విర♦మించె శౌరి.

మ॥ తనసంకల్పముచేత భూతలమునం ♦ దా నిట్లు జన్మంబుఁ గై
కొని సామాన్యమనుష్యుఁడట్టులు మహా♦గూఢస్వరూపంబుతో
ననయంబుం జరియించుచున్ యువతి వ♦శ్యత్వానుకారంబునం
గన్నసై వర్తిలుచుండుఁ బామరుఁ డనన్ ♦ గంసారి సంసారియై. ౩౫

మ॥ అతిగంభీరతరాత్మభావలలితో♦ద్యన్మందహాసంబులన్
గృతలజ్జామధురావలోకనములన్ ♦ గ్రీడ న్విడంబించు న
చ్యుతభామాజనసౌకుమార్యము మరుం ♦ డోర్క్కున్మదిం జూచి యు
ద్ధితుఁడై చే విలు జారిపోవ మఱచున్ ♦ దేహంబు మోహంబునన్. ౩౬

ఉ॥ అంగజుఁడైన నట్టులన♦యంబును గాంచుటతోన చిత్తము
ప్పొంగఁగ హావభావంబుల ♦ మోహమహాంబుధి ముంచి వైచుచు
య్యంగన లేమి చెప్ప హృదయం♦గమమై జవిలాసవంచనా
భంగి నశక్తలైరి తమ♦వల్లభు మోహితుఁ జేయు నెంతయున్.

గీ॥ సంగదూరుఁ డయ్యుఁ ♦ జకి ప్పదయాంభాగ్య్య|రీతి దాంచి వరుడ♦శీలి తునిట్లు

నరయ తేక సంగి♦యని యెంచితమతో డ। బోల్చుకొనెడువారు♦మూఢమతులు. ౩౭

సీ॥ సర్వాంతరాత్మయౌ ♦ సరసీరుహాక్షుండు, మూలప్రకృతియందుఁ♦ గ్రాలుచున్న
నాప్రకృతిగుణంబు♦లైనసత్త్వరజస్తమస్సులచేతను ♦ మఱియుఁ బ్రత్య
గాత్మగుణంబులౌ ♦ నజ్ఞానఖేదమోహాదులచేతను ♦ ననవరతము
నేమాత్రమును స్పృశి♦యింపఁగాఁబడకుండు, నిరతిశయంబును ♦ నిత్యము నయి

గీ॥ తనరుతనజ్ఞాన మెన్నఁగ ♦ దద్గుణముల। చేత స్పృశియింపఁబడకుండు♦రీతి నిట్లు వెల
ప్రకృతిఁ జొచ్చియుఁ దద్గుణ♦ప్రకరదూరుఁ। డగు టెయీశ్వరునీశ్వర♦త్వాతిశయము.

గీ॥ వల్లభుస్వరూప మెఱుఁగని♦వారు గాన। గామినీవశుఁ గా నెంత్రు♦కాంతలెల్ల
హరిని గలరూపున నెఱుంగ ♦ కన్యరీతిఁ। బోల్చు సంసారబద్ధుల♦బుద్ధులట్లు. ౩౯

౧౨ వ యధ్యాయము.

౯౦ వ॥ అని పలుకుచున్న సూతుం గాంచి శౌనకుం డిట్లనియె. ౧

గీ॥ ఈర్ష్యఁ గొని ద్రోణిబ్రహ్మాస్త్ర♦మేసెననియు। నద్దియుత్తరాగర్భము♦నడఁచెననియు
గృష్ణుఁ డాగర్భమును బ్రతి♦కించె ననియు। నీవలన విన్నవార మో♦ నిపుణబుద్ధి.

సీ॥ పరమాద్భుతముగఁ గ♦న్పట్టుపరీక్షిన్మహారాజు జన్మవృ♦త్తాంత మెట్లు
పావనమూర్తి కృ♦పాశాలి కృతకృత్యుఁ, డతఁ డేమికార్యము ♦ లాచరించె
వ్యాసాత్మజుఁడు శుకుం♦డమ్మహాత్మునకు నే, తీరున జ్ఞానంబు ♦ దెలియఁ జెప్పె
నఖిలోపకారకం ♦ బగుశరీరము నామ, హాత్ముఁడు విడచుట ♦ కేమికతము

గీ॥ భౌతికం బైనదేహంబు ♦ బాసి భాగ। వతశిఖామణి యతఁ డెట్టి♦గతి లభించె
శ్రద్ధధానులమగు మాకు♦సందియంబు। లన్నియుఁ దొలంగ వివరింపు♦మయ్య సూత! ౨-౩

వ॥ అనిన శౌనకాదులకు సూతుం డిట్లనియె. ౪

గీ॥ ధర్మపాలనంబుఁ ♦దప్పక యెంతయు। నట్లు ధర్మతనయుఁ ♦ డచ్యుతాంఘ్రి
కమలసేవచేతఁ ♦ గలుషంబు లన్నియుఁ। దొలఁగిపోవఁ గామ♦దూరుఁ డగుచు.

క॥ జనకుఁ డగు పాండుభూపతి। యనువున రాజ్యంబు నేలె ♦ న్యాయము విన్నయం
బును బ్రేమయు దయయు దలిర్ప నిరంతరముగఁ బ్రజాను♦రంజకుఁ డగుచున్.

ఉ॥ ఏమని చెప్ప ధర్మజు న♦హీనమహావిభవంబు. దేవతా
గ్రామణులైనఁ గోరుకొనఁ♦గాఁదగు నద్భుతవస్తుసంపదల్
కామితదాయకంబులు మ♦ఖంబులుఁ గానుకలిచ్చు సత్ప్రజల్
కామునకేనిఁ గామమును ♦ గల్గఁగఁ జేసెడు కామినీమణుల్. ౫

ఉ॥ దీపితవిక్రమాఢ్యులయి ♦ దిగ్విజయం బొనరించు సోదరుల్
వ్యాపకమైన దివ్యయశ ♦ మప్రతిమానధరిత్రి జాంబవ
ద్వీపమహాధిపత్యము సు♦ధీజనసంగము నరాయమీశ్వర
శ్రీపదపద్మసేవనము♦ చెప్పఁగనేల సమృద్ధమంతయున్.

చ॥ వినుఁ డిటు లెన్నిసందలు ♦ వెల్గుచునున్నను గృష్ణపాదచిం
తన మదితక్క వేఱెదియుఁ ♦ దన్వదు ధర్మజుఁ గృష్ణసేవకుల్
వనరుచు నాకటం బడిన♦వానిని నన్నముదక్క యింకఁ జం
దనమును బుష్పమాలలును ♦ దన్వని కైవడి నించు కేనియున్. ౬

—* సూతుఁడు పరీక్షిజ్జన్మవృత్తాంతము నెఱింగించుట *—

౯౯ వ॥ అంతం గొంతకాలంబునకుఁ బ్రతిహింసాపరాయణుం డైనదోణాత్మజుండు గండుమీఱి ప్రయోగించిన యమ్మహాస్త్రంబు జాజ్వల్యమానంబగుచు నుత్త రాగర్భస్థుం డైనయర్భకు నాక్రమించుటయు. ౭

గీ॥ దహ్యమానుఁడగుచుఁ ♦ దహతహఁ జెందుచు। నెవఁడు నాకు శరణ♦మిప్పుడనుచు గర్భమందు రుద్ధ♦కంఠుఁడై యెంతయుఁ । గుంది శిశువు బాధ♦ఁ జెందుచుండ.

సీ॥ మగరాలచే నిగ♦నిగలాడుచుఁ బసిండి,డాలు డీలెడు కిరీ♦టంబుతోడఁ
గోమలనీరద♦శ్యామలకాంతిచే, నవఘళించెడు మేని♦హాసుతోడఁ
గనులకు మిఱుమిట్లు ♦ గలిగించుమెఱుఁగు నా, రమణీయపీతాంబ♦రంబుతోడ
మహనీయమాణిక్య♦మకరకుండలముల, రహిఁ నిగ్గులీనుక♦ర్ణములతోడఁ

గీ॥ బ్రవిమలాజానుదీర్ఘబాహువులతోడఁ।గొనలలోఁ గెంపు గదిరిన కనులతోడ
నెమ్మిస్పృహణీయమైనరూపమ్ముతోడఁ।బరఁగునంగుష్ఠమాత్రుఁడుపురుషుఁడొకడు. ౮

ఉ॥ చండతరాగ్నికీలలను ♦ జల్లుచు భీకర మైనపెన్గదా
దండము గిఱ్ఱుగిఱ్ఱుమని ♦ తద్దయునుం దనుజుట్టి యంతటం
గొండొకకాలమున్ విడక ♦ కూడి పదింబదిఁ ద్రిప్పుచున్ మహా
త్మ్యం డతఁ డండమై కనుల♦ముందటఁ గానఁగవచ్చె వానికిన్. ౯

౧౦౦ క॥ బ్రహ్మను గలిగించుపర।బ్రహ్మము నారాయణుండు ♦ బాలునిఁ బ్రోవన్ బ్రహ్మబుద్రిపు వైచిన యా। బ్రహ్మాస్త్రము నొంచె నుద్ధు♦రగదాహతిచేన్.

క॥ మంచును మార్తాంఢుఁడు మ।ర్దించెడుచందమున నస్త్ర♦తేజమును బటా
పంచలుగావించి సమీ।పించి వసించె శిశుచెంతఁ ♦ బ్రియమున నంతన్. ౧౦

క॥ దశమాసపరిచ్ఛేద్యుఁడు । శిశు వమ్మహనీయదివ్య♦చిత్రాకారున్
శశిసూర్యసదృశరుచి నా।త్మశరణ్యుని గాంచి సమ్మ♦దంబు జనింపన్.

శా॥ అంతన్ బాలుఁ డనూన తేజుఁ డితఁ డా♦హా యెవ్వఁ డంచున్ నిజ
స్వాంతంబందుఁ బరీక్ష సేయుడిదె [illegible]♦యాత్మ్యం [illegible]ఘుం డనా
ద్యంతపాభవశాలి ధర్మపరిర♦క్షాధ్యక్షుఁ డక్షోభ్యుఁడుం
డంతర్ధానముఁ జెందె నర్భకున క♦త్యాశ్చర్యమ్మే పారఁగన్. ౧౧

వ॥ ఇట్లు నారాయణుం డంతర్హితుం డైన[illegible]నంతరంబున. ౧౨

క॥ సకలగుణాధికమై తగు । నొకశుభలగ్నంబునందు ♦ నుదయించె [illegible]
రకుఁ డకుతోభయుఁడై గ్రహ।నికరం బనుకూలభావ♦నిచయమొదవ దనరన్.

ఉ॥ పాండవవంశవర్ధనుఁడు ♦ పార్థివలోకవిభుండు విస్ఫుర
త్పాండురకీర్తిమండలుఁడు ♦ భండనపండితమూర్తి వెండియుం
బాండుమహీశుఁడో యనెడు♦భంగి వెలుంగుచుఁ దేజుతోడఁ గ
న్పండువుగాఁ గనంబడియె ♦ బాలుఁడు ముద్దులుమూటఁగట్టుచున్.

శా॥ ఉత్సాహాతీతమహాప్రమోదమునఁ బౌ♦త్రోత్పత్తి మాలించి యు
త్సాహం బుప్పతిలంగ ధౌమ్యుఁడుఁ గృపా♦చార్యుండుమున్నాద్విజ
వ్యూహంబుం బిలిపించి వారికిఁ దగం ♦ బూజల్ ప్రకల్పించి పు
ణ్యాహంబుం జదివించె ధర్మతనయుం ♦ డాచారమార్గంబునన్. ౧౩

ఉ॥ అమ్మనుజేశ్వరుండు విన♦యమ్మున విప్రులఁ గూడి జాతక
ర్మ మ్మొనరించి యంత నతి♦మాత్రము పాత్ర మెఱుంగుఁగాన స్వ
ర్ణమ్ములు ధేనుసంతతులు ♦ గ్రామసమూహములున్ గజమ్ము ల
శ్వమ్ములు మున్నుగా నొసఁగె ♦ బ్రాహ్మణజాతి కనేకదానముల్.

ఉ॥ మన్నన నన్న రేందుఁడు ద్వి♦జానమహావిభవైకసాంద్రుఁడై
గ్రన్నన బట్టుపుట్టములఁ ♦ గట్టఁగనిచ్చి యపూపసూపసం
పన్నములు న్మహామధుర♦పాకములుం దగునట్లు హృష్టపు
ష్టాన్నము లారగించి తని♦యం బొనరించె సమంచితంబుగన్. ౧౪

క॥ పాత్రములకు దానములును । జిత్రాన్నంబులును దివ్య♦చేలంబులు నా
ధాత్రీశ్వరుం డొసఁగి తన । పౌత్త్రనిజన్మోత్సవంబు ♦ బాగుగఁ జేసెన్.

క॥ దీనులు బధిరులు లోచన।హీనులు బంగువులు భిక్షు ♦ లిత్యాదులకున్
మానవనాథుఁడు దయన।న్యానాన్నాంబరములొసఁగి♦యూఱటఁగూర్చెన్. ౧౫

వ॥ ఇట్లు సదయాంతఃకరణుం డైనయమ్మహీరమణుం డఖిలభూతతృప్తిం గావించినం గనుంగొని భూసురులు సంతసించి యి ట్లనిరి.

ఉ॥ పాండుమహామహీశ్వరుని♦వంశము సర్వము నంతరింపఁబో
నుండఁగ గర్భపిండము న♦నూనకృపం బ్రభవిష్ణుఁ డైన వి
ష్ణుండు నిరంకుశప్రతిభఁ ♦ జూపి శుభంబుగఁ బ్రోచెఁ గాన బా
లుం డిఁక విష్ణురాతుఁ డన ♦ లోకమునం జరియించుఁగావుతన్.

ఉ॥ శ్రీగణనీయుఁడై యరులఁ ♦ జెండు నఖండపరాక్రమంబునన్
ద్యాగము భోగముం గలిగి ♦ తద్దయుఁ గీరితిఁ గాంచు నెమ్మదిన్
రాగము ద్వేష మించుకయుఁ ♦ గ్రమ్మఁగనీక విరక్తుఁడై మహా
భాగవతాగ్రగణ్యుఁడన ♦ బాలుఁ డితండు దరించు జన్మమున్. ౧౬-౧౭

వ॥ అని యివ్విధంబునం బలికిన పుడమివేల్పుల నుడువు లాకర్ణించి పౌత్త్రని భావిగుణంబులం దెలియం దలంచి పాండవాగ్రజుండు వారలంగాంచి యి ట్లనియె. ౧౮

చ॥ హిమకరుఁడాదిపాండుధర♦ణీశ్వరుదాఁక నవక్రివిక్రమ
క్రమమున శత్రువీరులను ♦ గ్గైవసముం బొనరించి తుచ్ఛభో
గములఁ ద్యజించి కీర్తియెసఁ♦గం గృపతో బుధు లెట్టు లట్లు ని
ర్మమతఁ జరించుచుండి రిటు ♦ మాకొలమందలిపెద్ద లందఱున్.

ఉ॥ ఆలరిమూకలం దఱిమి ♦ యార్యులధర్మము నానృశంస్యమున్
మేలుగ నెంచి మాధవుని♦మీఁదిమనంబున నిర్మమత్వమున్
శీలము నార్జవంబు శుభ♦చింతనముం దనరారఁ గీర్తితో
బాలుఁ డితండు వారివలె ♦ భాసిలునే చిరకాలజీవియై?

క॥ ఈతని భావిఫలం బది । యేతెఱఁగుననుండు? విబుధు ♦ లెన్నడుగతి వి
ఖ్యాతుం డగునో తెల్పుఁడు । జాతకకోవిదులు మీరు ♦ సర్వము మాకున్.

వ॥ అని యడిగిన విని సకలశాస్త్రపారంగతు లైనభూసురులు జాతకఫలంబును జక్కఁగా విమర్శించి ధర్మనందనుం గాంచి యి ట్లనిరి. ౧౯

క॥ అనితరసాధారణమై । చనుగుణ మొక డుండు నొక్క♦సజ్జనునకు నీ
మనుమని కన్నియు నొప్పెడు । విను మిదె విన్పించెదము స♦విస్తారముగన్.

సీ॥ ప్రజలఁ గాపాడు వై♦వస్వతమనువున, కాత్మజుం డైనయి♦క్ష్వాకువట్లు
బ్రాహ్మణోత్తములందు♦భక్తియు సూనృత,వ్రతమునొప్పఁగనొప్పు♦రాముడట్లు
లాశ్రితరక్షకుఁ ♦ డఖిలార్థదాతయు, నైమించు శిబిసార్వ♦భౌముఁడట్లు
లాత్మీయులందును ♦ యాగకర్తలయందు, నధికుఁడై యలరు దు♦ష్యంతుఁడట్లు

గీ॥ లస్త్రవిద్యయందు ♦ నద్వితీయుండయి । వెలయుఁ బార్థకార్త♦వీర్యులట్లు
దుస్సహాప్రతాప♦దుర్నిరీక్ష్యుండయి। యొప్పుమీఱునగ్ని♦హోత్రుఁడట్లు. ౧౯ . . . ౨౧

క॥ పారావారమువలె గంభీరుఁడు దుస్తరుఁడు నగుచుఁ ♦ బెంపెక్కు మహో
దారపరాక్రమశీలుం । డై రాణించును మృగేంద్ర♦మట్లు నరేంద్రా! ౨౧-౨౩

క॥ సతతంబు జంతుసంసే । వితుఁడైయమరున్ హిమాద్రి♦విధిని క్షమాసం
యుతుఁడై యలరు వసుంధర।విధమున నీయర్భకుండు ♦ విశ్వమునందున్.

క॥ తలిదండ్రులచందంబునఁ । గలకాలము మిగులఁ గరుణ ♦ గడలుకొనగ లో
కు లొనర్చెడు నపరాధం।బుల నోర్చుచునుండు నితఁడు ♦ భూవర! వింటే. ౨౩

సీ॥ చతురాననుడువోలె ♦ సర్వభూతములకు, సముఁడయి విమలయ♦శంబుఁగాంచుఁ
బార్వతీవల్లభు♦పగిఁది ననుగ్రహం,బున జ్ఞానదాతయై ♦ తనరుచుండు
హరిచందమున మహా♦పురుషార్థకాంక్షులౌ, వారి కాశ్రయుఁడయి♦వఱలుచుండుఁ
గృష్ణుని కైవడి ♦ నిట్టిసద్గుణముల, కన్నింటికి నిదాన♦మై తలిర్చు

గీ॥ దానమున రంతిదేవస♦మానుఁడగును। మునసిధర్మంబునయయాతి♦యనఁగ నొప్పు
ధీరతను బలిచక్రవ♦ర్తికి నెనయగు। భక్తిచేతనుబ్రహ్లాదుఁ♦బరిఢవించు. ౨౩ . . . ౨౪

క॥ మించును సద్యశమున నోనరించును హయమేధములను ♦ బ్రియమొప్పఁగ సే
వించును వృద్ధజనుల గాలించునుదనుబోరెడుకృత♦కృత్యులసుతులన్. ౨౫-౨౬

క॥ పాలించు సత్పథంబును । స్థాపించు ధరిత్రియందు ♦ ధర్మములెల్లన్
రూపించు విష్ణుమహిమము। దాపించు దురాత్ముఁ గలి ని♦తండు మహీశా! ౨౬

చ॥ గురుతరవిప్రశాపమున♦కుం గుఱియై తన కేడునాళ్ళలో
మరణము సంభవించు నను♦మాట యెఱింగి సమస్తసంగముల్
పరువడి నుజ్జగించి హరి♦భక్తిని విష్ణుపదీతటంబునన్
నిరశనుఁడై లభించుఁ గరు♦ణింపఁగ శ్రీశుకుఁ డాత్మతత్త్వమున్ ౨౭-౨౮

క॥ దక్షుఁ డగుతాపసునిపరు।షాక్షరముల వెడలు శాప ♦ మతిఘోరంబై
తక్షకసర్పాకృతిఁ గొని । యక్షీణజవంబుతోడ ♦ నరిగి పఱుగునన్. ౨౮

క॥ హాలాహలమును గ్రక్కుచు । వ్యాళము తనుగఱచి పఱవఁ ♦ బ్రాణముల విని
ర్మూలించి నిత్యనిర్మల । హాలక్ష్మీనాథుపదము ♦ నందు నరేంద్రా!

వ॥ అని యిట్లు వచించి యథోచితసత్కారంబులం బరిగ్రహించి [illegible] ముఖం
బును బ్రశంసించుచు నమ్మహీనాథుని వీడ్కొని భూసురు లాత్మభవనంబుల
కేగినయనంతరంబున. ౨౯

మ॥ జననీగర్భములోన నుండఁ దనకున్ ♦ సందర్శనం బిచ్చు న
య్యన తేజస్కుఁ దలంచుచు న్మది నతం ♦ డీలోకమం దెన్నఁ గ
ల్గినవాఁడో మఱి గల్గఁడో యని పరీ♦క్షింపం బరీక్షిత్తు నాఁ
జనునామంబునఁ బ్రస్తుతింపఁబడె న♦శ్రాంతంబు నబ్బాలుఁడున్. ౩౦

గీ॥ తనరు శుక్లపక్ష♦మునయందుఁ బదునైదు । కళల వృద్ధిఁజెందు♦నెలవిధమున
బుడమివృద్ధిఁబొందఁ♦దొడఁగెనంతటఁబి తా।మహుల చేతనక్కు♦మారకుండు. ౩౧

వ॥ అని పలికి సూతుండు వెండియు నిట్లనియె. ౩౨

౧౦౧ ఉ॥ అమ్మెయి బంధుమారణమ♦హాఘముఁ బాపుకొనంగ నశ్వమే
ధమ్మున నచ్యుతుం గొలువ ♦ ధర్మసుతుం డిద నిశ్చయించి వి
త్తమ్ముఁ బ్రజాసమూహమును ♦ దండనఁజేసి కరంబుఁ గొన్నఁ గా
కిమ్మగ నింక నొక్కట ల♦భింపఁగ రామికిఁ గుందుచుండగన్.

చ॥ నలువురు తమ్ములుం గమల♦నాభుననుజ్ఞ నుదఙ్ముఖంబుగా
బలములతోడ నేగి యటఁ ♦ బైకొనునప్పుడు నిర్జితావనీం
ద్రులు విడనాడి పోయిన య♦నూనధనంబు లసంఖ్యముల్ గరం
బ్బలరఁగఁ దెచ్చి యిచ్చి రఖి♦లన్నకు మన్ననఁజేసి యంతయున్. ౩౩

౧౦౨ [illegible]అరసి వాని ధర్మజుఁడు ♦ హర్షము నొంది ప్రశస్తవస్తుసం
భారమ్ములెల్లఁ గూర్చుకొని ♦ మాటికిమాటికి జాగరూకుఁడై

శ్రీరమణుఁ భజించెఁ బెఱచింతలఁ బోవిడి యశ్వమేధముల్
గోరిక మీఱఁ జేసె నెటఁ గూడఁ గొఱంత ఘటింపకుండఁగన్. ౩౪

శా॥ ఆహూతుండయి యధ్వరంబులకు నాజ్ఞాతుండు విచ్చేసి తా
స్నేహంబొప్ప మఖత్రయం బతనిచేఁ జేయించి సన్మిత్రసం
దోహప్రీతి వసించి కొన్నినెల లందుం ధర్మజాజ్ఞాతుఁడై
యాహాపుట్టఁగఁ జేయుమేల్విభవ మత్యంతంబు దీపింపఁగన్. ౩౫-౩౬

సీ॥ ద్రుపదపుత్రియుఁ దక్కు బంధుగులు వీడు | కొలుపఁ బాండవమధ్యముం గూడి శౌరి
యాదవులతోఁ బ్రవేశించె నంత సిరికి | గాపురం బగుతన ద్వారకాపురంబు. ౩౬

13 వ యధ్యాయము.

వ॥ ఇది ద్వారకానగరవృత్తాంతం బింక హాస్తినాపురోదంతం బెఱింగించెద నాకర్ణింపుం డని సూతుండు వెండియు నిట్లనియె. ౧

ఉ॥ కౌరవపాండవాహవముకన్నను ముందుగ నంధరాజు దాఁ
గోరుచు మంత్రకార్యమునకు న్విదురుం బిలిపించె నాతఁడున్
వారక యర్ధరాజ్యమును బాండుకుమారుల కీయుఁ డంచుఁ బెం
పార వచించి తత్సుతుఁ డహంకృతిఁ గ్రూరులఁ గూసి నొంచినన్.

గీ॥ అచట నింక నుండు టర్హంబుగా దని | పోయి తీర్థయాత్రఁ జేయ విదురుఁ
డందు నొక్కచో ముకుందవిధేయు మైత్రేయు మౌనిభాగధేయుఁ గాంచి.

౧౦౩ గీ॥ అమ్మహానుభావుఁ డాత్మతత్త్వంబు సమగ్రముగను దన కనుగ్రహింప
వేద్యమెల్ల నెఱిఁగి విదురుండు వెండియు | హాస్తినగరమునకు నరుగుదెంచె.

వ॥ బుద్ధిమదగ్రేసరుం డగు నవ్విదురుండు నిజప్రశ్నంబులందు మైత్రేయునివలనఁ గతిపయప్రత్యుత్తరంబు లాకర్ణించినంతన నారాయణచరణారవిందంబులయం దనన్యప్రయోజనం బగు భక్తియోగంబు సిద్ధించుటం జేసి ధన్యుండై పరిశిష్టప్రశ్నంబు లన్నియు విరమించె నిట్లు కృతార్థుండై విచ్చేసిన యమ్మహాత్ము నెఱింగి ధర్మజభీమార్జుననకులసహదేవులును ధృతరాష్ట్రసంజయయుయుత్సు కృపాచార్యులును గాంధారికుంతీద్రౌపదీసుభద్రోత్తరాకృపులును, దక్కంగల పాండురాజసంబంధులు నంతఃపురాంగనలును మున్నుగా నిష్టులు బంధువు లాప్తులు సఖులు పరిచారకు లెల్లవారునుం బోయినప్రాణంబు గ్రమ్మఱ వచ్చినట్లుగా భావించి సమ్మోదసంభ్రమసంపూర్ణచిత్తంబులతో నెదురేగి మూగి యాలింగనవందనాదులచే గౌరవించి నేత్రంబులం గ్రమ్ముకొను నానందబాష్పంబుల నాత్మీయప్రేమబాహుళ్యంబుఁ బ్రకటించి రంతఁ గొంతేయుం గ్రమ్మఱ [illegible] నిజమందిరంబునకుం గొనిచని యథార్హంబుగఁ బూజించి యుచిత [illegible] బర్పించి షడ్రససంపన్నంబు లగునన్నంబులం బరితృప్తహృదయుం గావించి [illegible] యొక్కచో సుఖవిశ్రాంతిం గల్పించి వినయవినమితగాత్రుండై సన్నిధి [illegible] యంజలి

దోయిలించి తమవారందఱు నాకర్ణించుచుండ నౌదార్యభూషణంబు లగుభాష
ణంబుల నవ్విదురుం గాంచి యి ట్లనియె. ౨...౭

ఉ॥ కారుణికత్వ మేర్పడఁగఁ ♦ గష్టములన్నియుఁ దీర్చుచున్ మహో
దారతఁ దండ్రిలేనికొఱఁతం బడనీయక చేరఁదీసి యా
తీరున నుద్ధరించితిరి ♦ దేవర మమ్మటుగాకయున్నచో
నూరును పేరు లేక యెపుడో గతియింపకయుండువారమే. ౮

చ॥ చినతనమందు మమ్ము నెడఁజేసి సుయోధనుఁ డింటనుండి పొ
మ్మని జతుగేహమం దనల ♦ మట్లు రగుల్పఁగ నిశ్చయించుటం
గనుఁగొని యమ్మహాగ్నిఁబడి ♦ కాలఁగనీయక మాకు మీరయొన
ర్చినయుపకార మింత యని ♦ చెప్పఁగ శక్యమె? సత్కృపానిధీ!

చ॥ ప్రియమునఁ దండ్రిలేని పసిబిడ్డలు వీరని నెమ్మనంబునన్
దయ దయివార నంకమునఁ దార్చుచుఁ గోరినవెల్లఁ గూర్చుచున్
భయమును దీర్చుచున్ మఱి శుభంబు లొనర్చుచు నెత్తిపెంచి యెం
తయు మము నుద్ధరించితిరి ♦ దైవముపోలికఁ దొల్లి తల్లితోన్.

ఉ॥ సమ్మతిఁ జూపఁబోక విషసర్పమహాగ్నుల నొవ్వఁజేసి స
ర్వమ్ము గ్రహించి కానలకుఁ ♦ బంపిన నింతయు నల్లకుండ మే
మిమ్మెయి నుంట యించుక గణింపఁగ మీకృపగాదె జన్మజ
న్మమ్ములకైన మీఋణము ♦ మా కెటు దీర్పఁగ శక్యమయ్యెడున్.

క॥ నానాకష్టము లట్టులు । కాననమున మందిరమునఁ గల్గినఁ గరుణన్
మీనీడఁ జేర్చి ప్రోచితి । రో నాతండ్రీ! తలంతు ♦ రో మ మ్మెపుడేన్.

శా॥ గర్వాంధుండు సుయోధనుండు దమకుం ♦ గాలంబు దా పొటచేఁ
బౌర్వాపర్యము లేమియుం గన కటుల్ ♦ భావించె దుర్భావమల్
నిర్వేదంబునఁ బొంది యప్పులుకులన్ ♦ మీ రాగతిం బోవుచో
నిర్వర్తించితి రేవిధానమునఁ దండ్రీ! దేశసంచారమున్.

శా॥ అం దందుం జరియించునప్పుడు సమ ♦ స్తాఘంబులుం బాయ నా
నందంబుం దనరార జన్మమునకుం ♦ ధన్యత్వముం గూడ ధీ
సౌందర్యంబును బావనత్వమును విజ్ఞానంబు నొప్పం దగన్
సందర్శించితి రెన్నిముఖ్యతమముల్ ♦ సద్వైష్ణవక్షేత్రముల్.

చ॥ హరిపదభక్తులైనమహాత్ములు మీరు స్వతఃపవిత్రులై
యొప్పుఁగుదు రట్టులౌట నిటఁ ♦ బావనులౌటకు వేఱ యత్నముం
జెప్పఁగ నేమికార్య మయినన్ హరి మీకడ నుంటఁజేసి మీ
దరియుచునుండ్రు తీర్థములకావటఁ బావనతన్ ఘటింపఁగన్. ౧

మ॥ వనజాతాక్షుఁడె రక్షకుం డని మనో♦వాక్కాయకర్మంబులుం
దనరారన్ నిరతంబుఁ గొల్చెడుమహా♦ధన్యుల్ వదాన్యుల్ దయా
వనధుల్ మిత్త్రులు బందుగుల్ యదువు లా ♦ ద్వారావతీపట్టణం
బున నిత్యంబు సమస్తసౌఖ్యములతోఁ ♦ బొల్పొందఁ గన్గొంటిరే? ౧౧

క॥ ద్వారవతీనగరమునకు । మీ రరుగనియెడల నందు ♦ మేలుగ వా రు
న్నా రనుశుభమైనను వి।న్నా రుగదా తెలుపరయ్య ♦ నా కఖిలంబున్.

వ॥ అని యి ట్లడుగు నప్పుడమితేనివాక్యంబు లాకర్ణించి యత్యంతసంతుష్టాంతరం
గుండై యప్పుడు. ౧౨

క॥ ఘనుఁ డాధర్మజునకుఁ దాఁ । గనినవియును వినినవియును♦గ్రమమున యదునా
శన మొందుఁ దక్క విదురుఁడు । వినిపించెను సర్వమును స♦విస్తారముగన్.

ఉ॥ తానయి వచ్చి పైఁబడెడుఁ ♦ దప్పదు మృత్యువ యోర్వరాని ద
శ్లైన యదుక్షయంబు విని♦నంతన యెంతయుఁ గుందుపాండుసం
తానముదుఃఖపాటును గ♦నన్ మనసొప్పమిఁ జెప్పఁడయ్యె వి
జ్ఞాని దయామయుం డతఁడు ♦ సజ్జను లన్యులదుఃఖ మోర్తురే? ౧౩

చ॥ అగణితభక్తి దైవముగ ♦ నర్చనసేయఁగ, నాతఁ డగ్రజుం
డగుధృతరాష్ట్రభూపతికిఁ ♦ బ్రాణవియోగము జ్ఞప్తిరా, విర
క్తి గలుగ ముక్త్యుపాయమును ♦ దెల్పుచుఁ గొన్నిదినంబు లచ్చటం
దగ నివసించె నెల్లరమ♦నంబులకుం బ్రమదంబుఁ గొల్పుచున్. ౧౪

వ॥ అనిన విని మానవమాత్రుం డైనయవ్విదురుం డెట్లు ధృతరాష్ట్రవసానంబుఁ
గానంజాలె నని యడుగుటయు నాకర్ణింపుఁ డని సూతుండు శౌనకాదులం
గాంచి వెండియు ని ట్లనియె. ౧౫

మ॥ సకలప్రాణుల మృత్యుకాల మెఱుఁగన్ ♦ శక్తాత్ముఁ డౌదండధా
రికి మాండవ్యమహర్షిశాపమున శూ♦ద్రీపుత్త్రభావంబు ద
ప్పక రా నాతఁడు స్వాధికారభరముం ♦ బద్మాప్తుపై నున్చి కొం
చక లోకుల్ విదురుం డనం దనరు వి♦జ్ఞానంబునన్ వెల్గుచున్.

గీ॥ విదురుఁడై దండధరుఁ డుర్వి ♦ వెలయునూఱు।వత్సరంబులదాఁక ది♦వాకరుండు
బాప మొనరించుజనముల♦పాపములకు । ననుగుణంబుగ దండము ♦ నాచరించు.

క॥ ప్రతిభామూర్తి విదురుఁ డీ।స్థితిదండధరుండె గాన ♦ ధృతరాష్ట్రమహీ
పతి కాసన్నమరణసం।గతి వక్కాణించుశక్తి ♦ గలిగెఁ దెలియఁగన్.

వ॥ అని పలికి సూతుండు వెండియు ని ట్లనియె. ౧౬

సీ॥ అరులచేఁ జిక్కిన ♦ యాత్మీయసామ్రాజ్య, మంతయు స్వాధీన ♦ మైనపిదప
బ్రాభవంబున లోక♦పాలుర కెనయగు, సోదరుల్ సేవించు♦చుండ జేసి
కుల ముద్ధరింపఁగా ♦ గుణరత్ననిధి యన, మించుపౌత్త్రుండు జ♦న్మించుకతన

బదనైన సకలసం♦పదలచేఁ బొదలుచుఁ, దులఁదూగుచుండెడు ♦ బలిమికలిమి

గీ॥ ధర్మమార్గంబుఁ దప్పక ♦ ధరణిజనులు । తనయనుజ్ఞ శిరంబునఁ♦దాల్చి కొలువ
నేకొఱంతయు లేక కుం♦తీకుమారుఁ । డిట్టు లానందమున రాజ్య♦మేలుచుండె.

క॥ సముదారవైభవంబును । బ్రమోదమును మీఱ నిట్లు ♦ పాలింపఁ గ్రమ
క్రమముగఁ గొన్నాళ్ళు కతిక్రమించె వారలకు భోగకాలంబెల్లన్. ౧౭

చ॥ అరయక గేహమం దభిమ♦తార్థులు బద్ధులునై తదిచ్ఛచే
మరలక మృత్యుకాలనియ♦మంబును గుర్తిడ లేక యజ్ఞులై
నరుల కెఱుంగరాకయె జ♦నంబును లోఁగొని లోనుగాక తాఁ
బరఁగుచునుండు కాల మది ♦ వచ్చి పయింబడు నాక్రమించుచున్.

వ॥ అవిలంఘనీయం బగునక్కాలంబు ధృతరాష్ట్రాదులను సమీపించుటయుఁ గాలజ్ఞుం డైనవిదురుండు గుర్తించి యగ్రజుం గాంచి వైరాగ్యసంపాదకంబు లగు వాక్యంబుల నిట్లనియె. ౧౮

క॥ వెడలుము వెడలుము కింతయుఁ । దడయక గేహంబునుండి ♦ [illegible]
బడుచుండె మృత్యుభయ మి।య్యెడలఁ బ్రతీకారమును గ♦ణించుట యొప్పున్.

ఉ॥ ఎందును నెవ్విధంబునను ♦ నింత ప్రతిక్రియ లేక సంతతా
మందజవాన్వితం బగుచు ♦ మాధవుచేత నియామ్యమానమై
యందఱ లోనుగాఁ గొనెడు ♦ నట్టిది లోఁబడ దెట్టివారికిం
గ్రిందుగ మృత్యుకాల మది ♦ గ్రమ్ముకొనెన్ మనలన్ మహీశ్వరా! ౧౯

క॥ కాల మనునగ్ని యిటు లా।భీలజ్వాలాసమూహ♦విపులంబై భూ
పాలకులోత్తమ! క్రమ్మఁగ । నాలోచింపవు ప్రతిక్రి♦యాసాధనమున్.

మ॥ అరయం గాల మ దెంతవారికి నవ♦శ్యంభావియౌఁ గాన దు
స్తర మద్దానికి మారు లే దిఁకఁ దనూ♦సంగంబుఁ బోనాడి యీ
పురమున్ వీడి విరక్తిఁ గూడి శమసం♦పూర్ణుండవై కాననాం
తరమందుం దప మాచరించుటయె క♦ర్తవ్యంబు రాజోత్తమా!

చ॥ కనుఁగొన నద్భుతం బయినది ♦ కాలముచేత నిమేషమాత్రలో
ననవధికప్రియంబు లగు ♦ ప్రాణము లే యెడఁ బాసి పోవఁగా
ధనములు ధాన్యముల్ సుతులుఁ ♦ దమ్ములుఁ గొమ్మలు లెక్క యేమి? నె
మ్మనమున నిత్తెయుం దెలిసి ♦ మానవనాథ! త్యజింపు మోహమున్. ౨౦

సీ॥ తండ్రులుఁ దాతలుఁ ♦ దమ్ములు పుత్రు లం, దఱు నట్లు నిహతులై♦నాక మేగి
రే కార్యమునకు నెం♦తో కౌతుకముఁ గూర్చు, యౌవనమున్ భుక్త♦మై గతించె
ముదుత ముత్తల్ల[illegible]♦[illegible]తో ముక్కాలి; ముదుసలివై యొక♦మూలఁ బడితి
ప్రిథు[illegible] శేఖరుండవు ♦ [illegible]కై, పశుల పంచలఁ జేరి ♦ బడలుచుంటి

గీ॥ కన్నులు[illegible] కానరావు సౌ♦ఖ్యంబు సున్న । యుండియును లేనియట్టుల♦యున్న వాఁడ

వందమాచందమా దేని ♦ కాసఁజేసి। బ్రిదుక నెంతువు పుడమిపైఁ ♦ బార్థివేంద్ర! ౨౧

క॥ కొండంతబలగ మొప్ప నఖండమహావైభవంబుఁ ♦ గాంచినరాజేం
ద్రుండవు పొట్టకుఁ బిండము। నిండని యొరునింటఁ జేరి ♦ యిటు లుండుదువే? ౨౨

మ॥ మనపాలం బడె నీమహాత్ముఁడు జగ ♦ న్మాన్యుండు మే లెంతయుం
బొనరించెన్ మనకుం గుమారులును దాఁ ♦ బూర్వంబునం, దప్పదం
చని భీముం డిడుపిండముల్ శునకమ ♦ ట్లాసించి జీవింతు విం
దనుకన్ జీవితతృష్ణ యెంతబలవం ♦ తం బద్దిరా జీవికిన్!

సీ॥ హాయిగా నిదురింప ♦ నరసి పాశములఁగ,ట్టించి విషంబుఁ బె ♦ ట్టించినాఁడు
స్వపురంబుఁ దప్పించి ♦ జతుగేహమునకు గెం,టించి యం దనల మం ♦ టించినాఁడు
కల్లజూదం బొండు ♦ గల్పించి వేగ ర,ప్పించి రాజ్యంబుఁ ద ♦ ప్పించినాఁడు
మాద్రౌపదిని సభా ♦ మందిరంబునకు నీ,డ్పించి యంబరము లూ ♦ డ్పించినాఁడు
గీ॥ కొడుకు; వానిచేతల కోడం ♦ బడినగ్రుడ్డి। యిపుడు మాకూటి కాసించె ♦ నెంతసిగ్గు
లేనివాఁ డని పాండవు ♦ ల్విసువ కొనుచుఁ। బెట్టుపిండంబుఁగుడిచెద ♦ వెట్టులధిప. ౨౩

క॥ అత్యంతవిహీనాన్నము। నిత్యం బిటు గుడిచి కడుపు ♦ నింపుటకన్నన్
సత్యముగఁ దత్క్షణమ ప్రాణత్యాగముసేత మే ల ♦ నం దగదె నృపా!

క॥ విభవేంద్రుఁడ వైనమహా। ప్రభుఁడవు దీనునివిధానఁ ♦ బ్రాణంబుల ని
ట్లు భరించుట కింతేనియు। నభిమానంబును జనింప ♦ దా నరనాథా!

మ॥ క్షితినాథోత్తమ! దీనవృత్తికిని నం ♦ గీకారముం బూని యే
స్థితిలోనైనను బొట్ట నింపుకొనుచున్ ♦ జీవింప నీ వెంతుగా
కతిజీర్ణం బగునంబరంబువలె ని ♦ త్యంబున్ జరాభారబా
ధితమై జీర్ణతఁ బాడువారిన భవ ♦ ద్దేహంబు పోకుండునే? ౨౪

వ॥ అని పలికి లోకజ్ఞుం డైనవిదురుండు ధృతరాష్ట్రునకు వెండియు ని ట్లనియె.

సీ॥ దేహంబునందును ♦ దేహానుబంధుల,యందును ననురాగ ♦ మవలఁ ద్రోసి
సంసారఘోరపా ♦ శములందుఁ దగిలించు, తతపుణ్యపాపబం ♦ ధములఁ ద్రెంచి
జ్ఞాతిలోకమున క ♦ జ్ఞాతంబు లగుతను,త్యాగలోకాంతర ♦ ప్రాప్తిఁ గలిగి
సాత్త్వికవేషంబు ♦ సముకుత వని కేగి, తాపసవృత్తిచేఁ ♦ దప మొనర్చి
గీ॥ తనయపేక్షించుపురుషార్థ ♦ మునకుమిగుల। ననుపయుక్తమైనశరీర ♦ మునుద్యజించు
నేమహాత్ముఁడులోకమం ♦ దెపుడునట్టి। వాఁడె యోగియటంచుఁ జె ♦ ప్పఁబడుచుండు. ౨౫

మ॥ తనుఁదాఁగాని, పరోపదేశమును బొం ♦ దంగల్గికానీ, మహా
ఘనవైరాగ్యమునం జితేంద్రియుఁడు ని ♦ ష్కాముండునై భక్తబం
ధనసంహారు హరిన్ మది న్నిలిపి స ♦ న్న్యాసంబు దీపింపఁగాఁ
జని ముక్తుం డగువాఁడె యుత్తముఁడు భూ ♦ చక్రంబునన్ భూవరా!

మ॥ వినుము ప్రాట నరేంద్ర తత్త్వపథముల్ ♦ వీక్షించి ప్రేమానుబం
ధనముల్లన్ దెగఁగోసి యెంతయు విర♦క్తం బైనచిత్తంబునన్
జని నీ వుత్తరదిక్కుఁగూర్చి స్వజనా♦జ్ఞాతుండవై యన్యచిం
తనముం బోవిడి వీరమూర్తివయి క♦ర్తవ్యంబు సాధింపుమా. ౨౬

గీ॥ అవనినాథ! యింక ♦ నరుదెంచు కలికాల । మతినికృష్ట, మెప్పు ♦ డపహరించుఁ
బురుషు నాత్మగుణస ♦ మూహంబుఁ గావునఁ। దడవుసేయ నీకుఁ ♦ దగదు తగదు.

—♦ గాంధారీధృతరాష్ట్రులు వనంబున కగురుట ♦—

మ॥ అని యిట్లవ్విదురుండు విజ్ఞుఁడు మహో♦దారప్రసంగంబులన్
ఘనవైరాగ్యముఁ గొల్పువాక్యము లనే♦కంబు ల్వచింపన్ సుధీ
జను లెన్నన్ ధృతరాష్ట్రభూవిభుఁడు ప్ర♦జ్ఞాచక్షుఁడై దుఃఖవా
ర్థినిమగ్నాత్ముఁడుగాక యెంతయును ని♦ర్వేదంబు నిండారఁగన్. ౨౭

గీ॥ విదురదర్శితమార్గము ♦ విడక దేహ।మందు దేహానుబంధుల♦యందు గాఢ
మైనమోహపాశము మొద♦లంటఁగోసి । గృహమునుండి వెడలెనమ్మ♦హీశ్వరుండు.

ఉ॥ భూరివివేకమొప్ప నటు ♦ పోవుచునుండెడు భర్తవెంట గాం
ధారియు నేగె దుర్గమప♦థం బగుకాననసీమ, కయ్యెడన్
ధీరజనాభినంద్య మగు ♦ దివ్యచరిత్రము నాభిజాత్య మా
చారము శీలముం గలుగు ♦ సాధ్వుల కియ్యది యుక్తమే కదా! ౨౮

గీ॥ అఖిలభూతసుహృన్మణు♦లైనమునుల । కాత్మనానంద మొసఁగుహి♦మాలయమున
కట్లు వా రేగుచుండుట♦యార్యజనుల । కద్ది యుద్బోధకము గాదె♦ యరయనయ్య.

వ॥ ఇవ్విధంబున గాంధారీధృతరాష్ట్రులు విదురసహితంబుగ గహనాంతరంబున
కరిగినమఱునాఁడు పాండవజ్యేష్ఠుండు ప్రత్యూషంబున నుత్థితుండై స్నాన
సంధ్యావందనంబులును నిత్యహోమంబును నిర్వర్తించి పండితోత్తము లగు
బ్రాహ్మణసత్తములకు గోభూతిలహిరణ్యాది దానంబులు గావించి నమస్క
రించి తదాశీర్వచనంబులం బరిగ్రహించి యనంతరంబున నిత్యవత్సలుం డగు
టం జేసి యథాపూర్వంబుగ వృద్ధదంపతు లగుగాంధారీధృతరాష్ట్రులకు వందనం
బొనర్పఁ దన్మందిరంబున కరిగి యందు వారిం గానక వ్యాకులచిత్తంబున
నొక్కరుండు గూరుచుండియున్న సంజయుం జూచి యిట్లనియె. ౩౦-౩౧

గీ॥ వృద్ధులగుపెద్దతండ్రి ♦ ముక్కాలిముదుసలి । కానరాఁడు మూండుఁ ♦ గదలలేడు
వందనంబుఁ జేయ♦వచ్చితిఁ గానరా । రెందుఁబోయె నకట♦ యెఱుఁగఁ జెపుమ సూత -

చ॥ కడుపునఁ గన్నబిడ్డలటు♦ కాలము చేరువయౌటఁ బోరునం
బడుటఁ దలంచి యెప్పుడును ♦ 'ప్రాణము పోవ' దటంచు నెంతయో
యడలుచు నన్నపానములఁ ♦ నైనఁ దలంపక యేడ్చి యేడ్చి పె
న్వడి యిల వ్రాలుఁ దల్లిఁ గను♦పట్టదు నేఁ డిట నెందుఁ బోయెనో?

గీ॥ పరమకరుణతోడఁ బసితనంబుననుండి । యింతదాఁక మమ్ము నిట్లు ప్రోచెఁ
బ్రేమమయుఁడు ఘనుఁడు పినతండ్రి విదురుండు। గానరాఁడు నేఁడు కతమదేమొ?

శా॥ జ్ఞానం బింతయు లేక కన్నసుతులన్ ఖండించుటన్ దుఃఖితుం
డై నిత్యంబు మహాపరాధి యని నా యందున్ విరక్తాత్ముఁడై
హా నాతండ్రి మహాత్ముఁ డుత్తముఁడు భార్యాయుక్తుఁడై గంగలోఁ
బ్రాణత్యాగముఁ జేసియుండఁడుగదా భావింపు మో సంజయా! 33

గీ॥ కన్నతండ్రి దివముఁ జన్న పిమ్మటఁ జేరఁ। దీసి మమ్ముఁ గరుణ దిద్ది తీర్చి
పెంచి పెద్దఁజేసెఁ బినతండ్రి పెదతండ్రి। యెందుఁ జనిరొ చెప్పు మీ మహాత్మ. 34

క॥ అని యడుగు ధర్మపుత్రు వ। చనముల నాలించి యపుడు సంజయుఁ డధిపుం
గనుఁగొనమి నెమ్మనంబున । ఘనమై దుఃఖంబు గ్రమ్మఁగా బెగ్గిలుచున్. 35

గీ॥ స్వామివిరహాకర్శితుఁడయి సంజయుండు। స్నేహవైక్లబ్యమును దయాస్నిగ్ధమతియు
నతిశయింపఁగఁ గన్నుల నశ్రు లురుల। నోపఁడయ్యెను జెప్పఁ బ్రత్యుత్తరంబు.

గీ॥ కొంతతడ వూరకుండి ధీమంతుఁ డతఁడు। పొడముకన్నీరుఁ దుడిచి స్వబుద్ధిబలము
చేత నెమ్మది ధైర్యముఁ జిక్కఁబట్టి। ప్రభుపదంబులఁ దలచుచుఁ బలికె నిట్లు. 36

క॥ అతివృద్ధులు గాంధారీ। ధృతరాష్ట్రులు విదురుతోడ నెం దేగిరొ ని
శ్చితమేమొ యెఱుఁగఁ గనుఁగొన। చితుఁ జేసిరి నన్ను సాధుచిత్తులు తండ్రీ. 37

వ॥ అని యిట్లు పలికి దుఃఖించుచుండు సమయంబునఁ దుంబురుసహితుండై కరుణామయుం డైన నారదుం డచ్చటి కేతెంచుటయు, ధర్మపుత్రుండు గాంచి సానుజుండై యెదురేగి తోడ్కొనివచ్చి యుచితసపర్యలసంతుష్టహృదయుం గావించి మ్రొక్కి దుఃఖాకులుం డగుచు ని ట్లనియె. 38

సీ॥ పినతండ్రి పెదతండ్రి విదురుఁడు ధృతరాష్ట్రుఁ, డెం దేగియుండిరో యెఱుఁగఁజాల
కొడుకులందఱుఁ బోవఁ గడుపుదుఃఖంబుచేఁ, దపియించు తల్లి గాంధారి సాధ్వి
యెచ్చటి కేగిరో యేనిశ్చయముతోడ, నున్నవారలొ వారలో మహాత్మ!
యత్యంతదయనీయు లావృద్ధదంపతు, లను దలంచిన దుఃఖ మినుమడించు

గీ॥ జలధి దాటనున్న జనులకు నావికుఁ। డట్లు దుఃఖవార్ధి యందు మునిఁగి
యున్న మమ్ముఁ బార మొందింప నరుదెంచి। హాహా! యఖిలవిదుఁడ వైననీవు 39–40

వ॥ అని పలుకుచున్న యుధిష్ఠిరేంద్రున కమ్మునీంద్రుం డిట్లనియె. 41.

మ॥ అవనీవల్లభ! వేసగూర్చియును నీ వా వంతయుం జింతలోఁ
దవులం జేయకు లోకలోకపతులుం దా సత్త్వమున్ బూనఁ గ
ర్మవిశేషానుగుణంబుగా ఫలము నాకారం బొనర్చు నయ్యెందిరే
కువశంబై జగమింతయున్ నియమితస్ఫూర్తిన్ విడంబించెడున్. 42

సీ॥ ధారుణీశ్వర! నాసికారంధ్రములయందున్, ద్రాడు గ్రువ్వంగ నా త్రాటితోడ
మెడ త్రాళ్ళు బంధింపఁబడ మానవుల కధీ,నం బగుగోసమూహంబు వోలె

లోకపాలురతోడ ♦ లోకంబులెల్ల వేదం | బనురజ్జుబం♦ధనముఁ గలిగి
వర్ణాశ్రమాదిరూ♦పము లైనయుపదామ,ములుగలయద్దాని♦వలనఁ దగిలి
గీ॥ యెల్లవేళలందు ♦ నిందిరాసుందరీ|ప్రాణవల్లభునకు ♦ వశములగుచు
దాసభావ మూని ♦ తత్పరతంత్రంబు | లగుచుఁ బూజనంబు ♦ లాచరించు. ౪౩
క॥ కావున బ్రహ్మ మొదలొక్కని | భావింపఁగ క్షుద్రజంతు♦పర్యంతము ల
క్ష్మీవిభునకు వశమై పూ|జావిధు లొనరించుననుచు♦జగము నెఱుఁగుమా.
సీ॥ మనుజుండు క్రీడింప♦మదిఁ దలపోసి క్రీడాసాధనంబులై♦డంబు మీఱు
కందుకాదులకు నే♦కరణి సంయోగవి,యోగంబులను గూర్చు♦చుండు నరయ
నావిధంబుననె శ్రీ♦హరియుఁ గ్రీడాసాధ,నం బైనజంతుసం♦తానమునకు
నొనర సంయోగవి♦యోగంబులను సంఘ,టించుచు మిగులఁ గ్రీ♦డించుచుండు
గీ॥ నట్లుగాన నరుల ♦ కనిశంబుఁ గలుగుసం|యోగమును వియోగ♦ముర్వియందు
భగవదిచ్ఛచేతఁ♦బరఁగుచుండునటంచుఁ | దలఁపుమయ్య యెపుడు♦ధరణినాథ. ౪౪
౧౦౪సీ॥ ధ్రువ మని యెంతువా ♦ ధ్రువ మైనజీవాత్మ, కెన్న ... [illegible]
దధ్రువం బని యెంతు♦వా? యధ్రువంబు దేహాదికంబెల్ల నా♦శైకరూప
మరసి ధ్రువాధ్రువం♦బని యెంతువా?విరు,ద్ధము లవియొక్కచో♦నమర వెపుడు
గాన నట్టిది యుంట ♦ కల్ల లోకం బిట్టిదగుట శోకింప నే♦లయ్య నీకు
గీ॥ నధిప!యజ్ఞానవశత దే♦హము నె,యాత్మ|యనితలంచియా సక్తుఁడ♦వైనకార ౪౫
ణమున నా దేహమునశించు♦సమయమందు|బాడముచుండునుదుఃఖంబు♦పూర్ణమగుచు.
క॥ దేహాత్మభ్రమమూలక | మూహింపఁగ దుఃఖ మగుట♦నుర్వీశ్వర! సం
దేహంబు విడచి తద్భ్రమ | మీహం దొలఁగింపు శోక ♦ మెల్ల నడంగున్.
క॥ విను మట్లుగాన జ్ఞానం|బునఁ దద్భ్రమ మెల్లఁ దూల్చి ♦ భూమీశ్వర! నె
మ్మనమునఁ దన్మూలక మగు | ఘనదుఃఖము నింక విడువఁ♦గాఁ దగు నీకున్. ౪౬
వ॥ అని పలికి నారదుండు వెండియు ని ట్లనియె.
క॥ అతిదీనులు నగతికు లగు | ధృతరాష్ట్రాదులు నను వ్య♦జించిన నెటు జీ
వితముఁ గడుపఁగల రని భూ | పతి! నీమతిఁ జింత సేయఁ ♦ బని లేదుసుమీ.
సీ॥ హాలాహలముగ్రక్క♦వ్యాళంబు చేమింగఁ,బడుచుండుపురుషుండు♦పరులఁ బ్రోవ
జాలనివిధమునఁ ♦ గాలంబునకును బ్రా,క్తనపుణ్యపాతక♦కర్మసావహ
మునకు సత్త్వరజస్త♦మోగుణంబులకును, వశమయి యెప్పుడు♦బంచభూత
ముల నేర్పడినదేహ♦ము సమర్థ మగు నెట్లు, లన్యుల రక్షింప ♦ నరసిచూడ
గీ॥ నిట్లు నీదు దేహ♦మే నీవు రక్షించు|కొనఁగ లేనియపుడు ♦ మనుజనాథ!
"యేను బ్రోచువాఁడ♦ధృతరాష్ట్రముఖ్యుల"|ననుట తెల్వి లేమి♦యగునుగాదె? ౪౭
సీ॥ కరములు గలయట్టి ♦ నరులకు నాహార, మగుఁ గరహీనమ్ము♦గాదులెల్లఁ
బాదము ల్గలిగిన♦ప్రాణికి భోజ్యంబు, లగు బాదశూన్యంబు♦లైనజంతు

లరయ వ్యాఘ్రాదిమ♦హాజంతులకు భక్ష్యముగుక్షుద్రతరకురం♦గాదికంబు
వేయు నేల? సజీవ♦మైయెసంగెడు జీవ, మునకు జీవంబె జీ♦వనముసుమ్మి
గీ॥ యిట్లు సర్వేశ్వరుండె తా ♦ నెల్లజీవు।లకును జీవనవిధముఁగ♦ల్పనముఁ జేసెఁ
గావున ధృతరాష్ట్రాదుల♦జీవనవిధ।మాత్మఁ దలపోసి చింతించు♦టనవసరము. ౮౮

౧౦౫ సీ॥ చిదచిదాత్మకముగాఁ♦జెలువారుప్రపంచక మెల్లభగవానుఁ♦డొకఁడె గాన
సత్త్వాదిగుణపుర♦స్సరముగాఁ గల్పితంబైన దేహాదిదే♦హములఁ దాల్చి
నాత్మలయందం దంత♦రాత్మయై చొచ్చి వానికి శాసకుఁడును దా♦రకుఁడు నగుచు
నాత్మయాథాత్మ్యంబు♦నరయువాఁడగుటఁ దద్గతదోషదూరుఁడై♦తనరునంత
గీ॥ రాత్మయయ్యు బహిర్భాగ♦మందు నలరు। నరయఁగ ననేకవిధములఁ♦బరిణమించు
నదియుఁ దనకు శరీరమై♦నదియు నైన।ప్రకృతిచేఁ బెక్కులైనట్లు♦వానిగనుము. ౮౯

౧౦౬ గీ॥ కానఁ జిదచిదాత్మ♦కానేకదేవన।రాదిదేహాభేద♦మమర నాప
రాత్పరుం డొకండె♦గ్రాలుచుండు నటంచు।మనుజనాథ! తెలిసి♦కొనుము నీవు.

సీ॥ జగదంతరాత్మయు♦స్వవశీకృతానంత,భువనత్రయుఁడు సర్వ♦భూతభావ
నుఁడు నైనపురుషోత్త♦ముఁడు నేఁడు ద్వారక,యందుఁ గృష్ణుండన♦నసురనాశ
మొనరింప నెంచి మృ♦త్యుస్వరూపంబున, నవతారమంది నాఁ♦డధిప యతఁడు
దేవకృత్యంబు సా♦ధించి కర్తవ్యాక,శిష్టంబునకుఁ బ్రతీ♦క్షించుచుండె
గీ॥ నీశ్వరుండు కృష్ణుఁ♦డెందాఁక భూమిపై। వెలయు నంతదాఁక♦వేచియుండి
ధీరులగుచుఁ బిదప♦ధృతరాష్ట్రముఖ్యుల।యట్లు మీరు నడవి♦కరుగరయ్య. ౯౦-౯౧

వ॥ అని యుపదేశించి యమరమునీంద్రుండు మఱియు ని ట్లనియె ౯౨

క॥ విను మిప్పుడు ధృతరాష్ట్రుఁడు। దనరఁగ హిమవంతమునకు♦దక్షిణభాగం
బున సప్తస్రోతం బనఁ। జనునాశ్రమమున వసించు♦సహజసతులతోన్.

శా॥ సప్తర్షుల్ ప్రమదంబు నొందుటకుఁగా♦స్వర్గంగ యుప్పొంగుచున్
సప్తస్రోతములం దగ న్విడలుచున్♦సర్వాఘము ల్గూల్చుచున్
సప్తాకారములన్ వహించెఁ దొలి నా♦స్థానంబునం గావునన్
సప్తస్రోతము నాఁగ నయ్యది ప్రశం♦సాపాత్రమౌ ధాత్రిపై. ౯౩

సీ॥ సంధ్యాత్రయమునందు♦స్నానంబుఁ గావించి, యర్హవిధంబున♦నగ్ని వేల్చి
నీరమాత్రంబ యా♦హారంబుఁగాఁ గొని, కామాదిదుర్గుణ♦గ్రామ మడఁచి
యామత్రయముఁ దద్య♦జించి జితాసనుం,డై వాయునిర్బంధ♦మాచరించి
చటులశబ్దాదివి♦షయసంఘములనుండి, యాజేంద్రియంబుల♦నడ్డగించి
గీ॥ పరమపురుషస్వరూపధ్రు♦వస్మరణము। కలిమి సత్త్వరజస్తమః♦కార్యములును
మోక్షబంధకములు నైన♦పుణ్యపాపకర్మములనెల్లభస్మంబు♦గా నొనర్చి. ౯౪-౯౫

సీ॥ విజ్ఞానరూపుఁడై♦వెలయుజీవాత్మయు,న్దింద్రియంబులఁగూర్చి♦యొసగుచుండుఁ
గావున నింద్రియ♦గ్రామంబునకు సదీ,నంబుగాకుండ చి♦త్తంబు నిలిపి

తలఁప నుపాధిభూతఘటంబును నశింపఁ, గాఁజేసి లోనియాకాశమును మ
హాకాశసదృశమానాకారముగలట్టి, దనుచు యోజించెడున ట్లుపాధి

గీ॥ దూరునొనరించిజీవునాధారభూతహరిసమానమహాకారుఁడనుచునిశ్చయించి
యాహారమునువీడియిపుడు మొఱడుపగిఁదినున్న వాఁడింద్రియబలమునడఁచి. ౯౬-౯౮

ఉ॥ ఇమ్మెయి సర్వకర్మముల నేఁచినతండ్రికిఁ జేయ కంతరా
యమ్మును, విన్ము నేఁడు మొద లైదవనాఁడు త్యజించుఁ దా శరీ
రమ్మును, దచ్ఛరీరమును గ్రమ్ముచుఁ బైపయి యోగవహ్ని భ
స్మమ్మొనరించు నంచితసమగ్రశిఖావళిఁ బర్ణశాలతోఁ. ౯౯-౯౯-౬౦

ఉ॥ ఆరహి భర్తదేహ ముదితానలదగ్ధముగాఁగఁ జూచి గాం
ధారి పతివ్రతామణి యుదారచరిత్ర తదగ్నిఁ జొచ్చుఁ దా
నారసి యమ్మహాద్భుతము హర్షము శోకము నెమ్మనంబునం
గూరఁగ నంతమీఁద నరుగుఁ విదురుండును దీర్థయాత్రకుఁ. ౬౦-౬౧

గీ॥ అనియిట్టులుధర్మసుతునకువినిచిస్వర్గమునకరిగెదుంబురుసహితుండగునారదుండు
పాండవేయాగ్రజుండుఁదద్వాక్యమునుమనంబునం బాదుకొల్పి తుదఖంబువిడిచె. ౬౨

ఆశ్వాసాంతము.

చ॥ ఇతరము నేదియుం దలఁప కెప్పుడు విద్యఁ బఠించుచున్న న
న్నతులగభీరదుస్తరభవాబ్ధిని ముంచితి వంతఁబోక ది
వ్యతమభవత్పదాబ్జములపైఁ బరిపక్వముగానిభక్తి ని
చ్చితి విపు డిట్టిసంకటముచేతఁ గృశించెద నేలు మీశ్వరా!

చ॥ గృహవిషయంబు నించుక స్మరించిన మోహముగల్గుఁ దోడనే
యిహము తిరంబుగా దనుచు నెంచ విరక్తి జనించు నంత దు
స్సహతరకార్య మడ్డుపడ జారు విరాగము దాన నిట్టు ల
న్వహమును ఘోరసంకటమునఁ దపియించెదఁ బ్రోవు మచ్యుతా!

గద్యము:— ఇది శ్రీధనాచల రామచంద్ర చరణారవింద
సేవాసమాసాదిత శతవధానాది కవితావిచిత్ర, శ్రీవత్స
గోత్రపవిత్ర సింగరాచార్యపౌత్ర, శఠగోపాచార్య
పుత్ర, సమధిగత సకల భాగవతదాస్యానుభావ
భాగధేయ సంపన్నుఁడుంబ సింగరాచార్య
నామధేయ ప్రణీతంబైన శ్రీ భాగవత
ప్రథమస్కంధమునందుఁ
ద్వితీయాశ్వాసము.

శ్రీమతే రామానుజాయ నమః
శ్రీ ధనాచలరామచంద్రపరబ్రహ్మణే నమః.

శ్రీ భాగవతము.

ప్రథమస్కంధము — తృతీయాశ్వాసము.

14 వ యధ్యాయము.

క॥ శ్రీహనుమదీయ భక్తిసమాహిత దివ్యాంతరంగ! ♦ మనుజాశనసం
దోహామదభంగ! జనకసుతాహృత్కమలాభిరామ! ♦ ధనగిరిరామా!

వ॥ అవధరింపు మంత నొక్కనాఁడు ధర్మనందనుండు బంధుసందర్శనార్థంబును
బరమపురుషలీలావలోకనార్థంబును ద్వారకాపురంబున కరిగి యర్జునుండు మాస
సప్తకం బతిక్రమించుచుండినం దిరిగి రాకుండుటయు నాలసించుచుండుటయుం
దలపోసి విచారించుచుండె నయ్యవసరంబున. ౧-౨

సీ॥ అతిఘోరమగుచు వ్యత్యస్తవిధంబునఁ, గానవచ్చుచునుండు♦కాలగతియు
నెప్పు డెట్లుండనో♦నవ్వ డట్లుండని, ఋతుధర్మముల విప♦రీతరీతి
క్రోధలోభావృత♦క్రూరులై స్వార్థైక,పరులైనమనుజుల ♦ పాపవృత్తి
లోనఁ గాపట్యంబుఁ♦బూని పైకి వినిర్మ,లాకార మగువ్యవ♦హారవిధము

గీ॥ స్నేహితులవంచనాన్విత ♦ సౌహృదంబు। భర్తతోఁ బోరుసల్పెడు ♦ పడఁతిబుద్ధి
తల్లితండ్రుల హింసించు♦తనయుచేత। లన్నదమ్ములద్వంద్వయు♦ద్ధాఖిలామ. ౩-౪

చ॥ కడుపునఁ గన్నబిడ్డలను ♦ గాసుల కమ్ముచునున్నతండ్రియుఁ
గడకొని తల్లిదండ్రులను ♦ గావఁగ నెంచనియాత్మజుండు నె
య్యెడలను వేదపాఠముఁ ద్య♦జించి చరించెడునగ్రజన్ములుఁ
దడయక యాగమాధ్యయన♦తత్పరులై పఠియించుశూద్రులుఁ. ౫

గీ॥ కలుగ విపరీత మగుకాల♦గతి నెసంగి। దుఃఖసూచకారిష్టముల్ ♦దోఁచుటయును
మానవుల కెల్లలోభంబు♦మచ్చరంబు। మొదలుగనధర్మబుద్ధులుపొడముటయును. ౬

—* ధర్మరాజు దుర్నిమిత్తములను గాంచి విచారించుట *—

వ॥ గుర్తించి ధర్మనందనుండు డెందంబునం దత్యంతసంతాపంబునొందుచుఁ బవన
నందనున కిట్లనియె.

క॥ మనపార్థుఁడు బంధుజనంబును జూడఁగఁ బుణ్యమూర్తి ♦ పురుషోత్తము న
త్యనుపమలీలలఁ దెలియఁగఁ। జనియెం ద్వారకకుఁ బరమ♦సంతోషమునన్. ౭

మ॥ తెలియన్ రాదొకవార్తయున్ మనము సం♦దేహాకులం బయ్యె న
గ్గల మానందమె చెందుచుండెనొ మహా♦కష్టంబు ప్రాప్తించెనో

నిలు మంచున్ జలజాక్షుఁడే ప్రియమునన్ ♦ నిర్బంధముం జేసెనో
నెల లేడయ్యెను బోయి ఫాల్గుణుఁడు తండ్రీ! రాఁడు నేఁ డేనియున్. ౮

క॥ కారణ మేమియుఁ దెలియం। గా రాదు కిరీటి యింత ♦ కాలంబైనం
దా రాఁడు నారదుఁడు ము। న్నారసి వచియించుకాల ♦ మరుదెంచెనొకో. ౯

శా॥ శ్రీలోలుండు జనార్దనుండు ఖలులన్ ♦ శిక్షించి సద్భక్తులం
బాలింపన్ జనియించెఁ గృష్ణుఁ డనునా ♦ మం బూని యమ్మాధవుం
డాలోచించుఁ గృతావతారచరితుం ♦ డై యుంట నేఁ డుర్వికిన్
లీలామానుషదేహమున్ విడచి వి ♦ శ్లేషంబుఁ గల్పింపఁగన్.

క॥ మనసంపద మనరాజ్యము। మనకాంతలు మనకులంబు ♦ మనప్రాణంబుల్
మనప్రజలు బ్రతుకులన్నియు। మనకిడు మనకల్పకంబు ♦ మాధవుఁ డెపుడున్. ౧౦

మ॥ పరమోదారపరాక్రమక్రమకళా ♦ పాండిత్యముం గూర్చి య
ట్లరిసంహార మొనర్పఁ జేసి సకల ♦ జ్యాచక్రమేలించె స్నే
హరసం బేర్పడ వశ్యుఁడై తిరిగెఁ గ ♦ ట్టా! కల్గునో కల్గదో
హరిపాదాబ్జములం గనుంగొనెడు భా ♦ గ్యం బింక నా కిమ్మహిన్.

క॥ పాపాత్ముఁడఁ గించిజ్ఞుఁడఁ। గాపురుషుఁడఁ బెక్కుయజ్ఞ ♦ కర్మలు నాచే
గోపాలుఁడు సేయించి యహహా! పరలోకంబు లొంద ♦ నర్హు నొనర్చెన్.

వ॥ అని పలికి దుర్నిమిత్తంబులకుం గలంగుచుఁ గాంతేయాగ్రజుండు మఱియు ని
ట్లనియె. ౧౧

క॥ అవిరళముగ దివియందును। భువియందును దేహమందుఁ ♦ బొడమెడుఁ గట్టా
నవశకునంబులు, వికలం। బవుఁ జిత్తము భయము దొడరు ♦ నతిశీఘ్రముగన్.

క॥ ఇదె వామభాగమునఁ గడు। నదరుచునున్నయవి యూరు ♦ వక్షులు, భుజముల్
హృదయము కంపించెడు నే। య్యదియో విప్రియము మనక ♦ గు నచిరమునన్. ౧౨

క॥ వఱభులు సూర్యున కెదురుగ। నఱచుచునున్నయవి చూడు ♦ మగ్నివిధమ్మునన్
మెఱసెడుమోముల నియ్యది। యొఱఁగించెడుభయముజగతి ♦ కెంతయుఁ దండ్రీ. ౧౩

క॥ మొఱఁగుచున్నది నాముం। దఱ మ్రాటికి మోర యెత్తి ♦ తారుచు శునకం
బెఱఁగించుచు విప్రియముం। దఱచుగ భీకరరవంబు ♦ దైవారంగన్.

క॥ సోదర! కనుఁగొమ్ము గవా। శ్వాదులు చను నాకు మిగుల ♦ నపసవ్యముగా
నీదెస సవ్యముగా మహి। పాదులు విప్రియము నిశ్చ ♦ యంబుగఁ గలుగున్. ౧౪

ఉ॥ మే లగు నశ్వసంచయము ♦ మేటిగజోత్కరముల్ మొగంబులన్
వ్రాలిచి జాలివుట్టఁ గను ♦ పట్టుచునున్నవి మూలమూలలన్
దూలుచు సోలుచు న్మృగులు ♦ దుఃఖముఁ జెందుచు, వాని కోరకే
కాల్పువ గట్టుచున్నయది ♦ కన్నుల నెంబడి నీరు సోదరా! ౧౫

క॥ ఏతఱి నాకస్థులము౯ దే । తిరుగుచు నెందుఁబోక ♦ యిదె చూడుము మ-
చ్చేతముఁ జలింపఁ జేయుఁ గ। పోతము సమవర్తి దూత ♦ పోలికఁ దండ్రీ! ౧౫

గీ॥ మదికి నొకఘూక మధికకం♦పంబుఁ గూర్చు। నభిముఖం బగు దానికి ♦ నన్యఘూక
మివిగొ యివి రెండుఁ గూర్కు లే ♦ కెలుఁగఁ జేయు । శూన్యముగనీస్థలంబు నె♦చ్చుగ
నఱచుచు.

గీ॥ తేటలేక యిదిగొ ♦ దిగ్భాగములు గప్పఁ। బడుచునుండె ధూళి ♦ పటలిచేత
నాకసంబునందు ♦ నవె పరివేషముల్ । గానవచ్చుచుండెఁ ♦ గనుము వత్స! ౧౬

క॥ కనుఁగొన నెంతయుఁ దీవ్రం। బును దారుణమైన వేగ ♦ మున వీచుచు ధూ
ళి నెగఁజిమ్ముచు లోకం। బును గాడ్పులు తిమిరమందు ♦ ముంచుచునుండెన్. ౧౭

క॥ ధరణీధరములతోడన్ । ధరణియుఁ గంపింపఁ దొడఁగె ♦ దడదడ మనుచుం
బోరిఁబోరి నకాలధారా। ధరములతోఁ బడుచునుండెఁ ♦ దద్దయుఁ బిడుగుల్.

క॥ ధారాధరములు సారెకు । బోరున నిర్ఘాతపాత ♦ ములతో ఘనగ
ర్జారవభీభత్సావ్యా। పారములై భువిని రక్త ♦ వర్షముఁ గురిసెన్.

క॥ అరయఁగ సహస్రకిరణుని । పరమాద్భుతదీప్తియెల్లఁ ♦ బాసిన నెఁ బర
స్వరము నభంబున గ్రహములు। ఖరయోద్ధతిఁ బొడమి పోరు ♦ ఘోరంబయ్యెన్. ౧౮

క॥ ఆతతకలకలరవములు। చేత దివియు భువియుఁ గాల్చు ♦ చేవ దలిర్పన్
భూతప్రేతపిశాచ। వ్రాతంబులు పెచ్చు పెరిగి ♦ పైకొనఁ జొచ్చెన్.

వ॥ అని పలికి ధర్మనందనుండు వెండియు నిట్లనియె. ౧౯

క॥ నదములు నంభోనిధులును। నదులును గొలఁకులును నొకఁడ ♦ నఁగ నేటికి ని
య్యెదె సంక్షోభముఁ జెందెడు । ముదమేదఁగ సకలభూత ♦ ములమానసముల్.

క॥ అనఘం బాహవనీయా। ద్యనలం బాజ్యంబుచేత ♦ నైనను జ్వలనం
బెనయకయున్నది యేకీ। డొనరించునొ యిట్టికాల ♦ ముగ్రం బనుజా!

క॥ గోవులు దూడలకుం బా। లీ వాదూడలును గుడువ ♦ నేగవు మఱి యా
గోవులు గన్నులఁ గాలువ। లై వాఱఁగ నశ్రుజలము ♦ లాక్రోశించున్. ౨౦

క॥ ఏచి ముదంబున అంకెల। వైచుచు గోవులను గూడఁ ♦ బాఱవు మఱి బా
ష్పాంచితము లైనమోములఁ। దోఁచెడువృషభములు వగలఁ ♦ దూలెడుపోల్కిన్.

గీ॥ అద్భుతంబుగ దేవాల♦యంబులందు। దేవతావిగ్రహంబులు ♦ దేవురించు
చున్నయట్టుల భాష్పములురులఁ జెమటఁ। గార్చు నాగిరిప నెడురీతిఁ ♦ గానుపించు. ౨౧

క॥ కోటలుఁ బేటలుఁ దోటలు। బాటలు ముఖ్యక్షేత్రములు ♦ పట్టణములు నే
యేటికి లోకంబున నెచ్చోట నొకింతయును గాంతి ♦ చూపట్ట దహో. ౨౨

క॥ ఎక్కడఁ జూచిన దుఃఖము। లెక్కడఁ జూచినను నార్పు ♦ లేడ్పులు [illegible]సల్
డక్కులు డొక్కులెగాని। యొక్కడను గనరాదు మోద ♦ మింతయును వత్సా!

క॥ ఈదుర్నిమిత్తములు స। మ్మోదోన్మూలకము లార్తి ♦ [illegible]

ర్యాదాపాదకములు ధర। కేదుఃఖము గలుగగలదొ ♦ యెరుగము వత్సా!

చ॥ పరుల కసంభవంబు లగు♦పంకరుహాంకుశముఖ్యరేఖలన్
బరఁగెడుపాదపద్మములఁ ♦ బైఁ నిడి శౌరి పవిత్రఁ జేయఁగా
నిరుపమకాంతితోడ రమ♦ణించెడుభాగ్యము ధాత్రి కింతతో
సరి యగు నంచుఁ జిత్తమున ♦ సందియ మయ్యెడు నేఁడు సోదరా! ౨౩

వ॥ అని యి ట్లరిష్టంబులఁ గని ధర్మజుండు బెగడుచుండు సమయంబున ద్వారకా నగరంబునుండి ఫాల్గునుండు విచ్చేసి విషాదధూయమానమానసుండై యగ్రజుచరణంబులం బడియె, నంత. ౨౪

సీ॥ ఒకమాటయైన నా♦డక తటాలున వచ్చి, పాదపద్మంబులం ♦ బడినవాని
నపరాధ మొనరించి♦నట్లు నిర్వేదంబు, దనరారఁ దలవంచు♦కొనినవాని
బొంగి పొరలుదుఃఖ♦మున మునుంగుచు వెక్కి, వెక్కి యూరక విల♦పించువాని
మున్నీరుగ స్రవించు ♦ కన్నీరు రోజుచు, మాటిమాటికిఁ గోట♦మీటువాని

గీ॥ నట్టి దివ్యకాంతి♦యంతయు నరుగ వె। ల్వెల్ల నైనమేని♦విధము వానిఁ
బూర్వమట్లు గాక ♦పొక్కుచుండెడుపిన్న। తమ్ముఁగాంచిధర్మ♦తనయుఁడపుడు. ౨౫

వ. నిర్ఘాతపాతంబునం బలెఁ జేతంబు గంపించుచుండ దిటవు చెడి నారదోక్తంబుఁ దలంపునకుఁ దెచ్చుకొని నానావిధంబుల సందేహించుచు నాధర్మనందనుండు మందస్వరంబునం దమ్మునిం గాంచి యిట్లనియె. ౨౬

ఉ॥ కోరుచునుండు రెప్డు మన♦కున్ శుభముల్ కరుణామయుల్ మహో
దారులు బాంధవోత్తములు ♦ యాదవభోజదశార్హు లంచితా
కారము లొప్ప నేఁడు నినుఁ ♦ గాంచినఁ గన్నులఁ గట్టినట్లుగా
సారెకుఁ గానవచ్చెదరు ♦ సౌఖ్యమె యందఱకున్ ధనంజయా! ౨౭

క॥ గంధర్వసములు శాత్రవ। సింధురమదవారణోగ్ర♦సింహులు యదువృ
ష్ణ్యంధకముఖ్యులు మనసం। బంధులకందరకు సేమ♦మా ద్వారకలోన్?

క॥ కనుఁగొనలఁ గార్చు జలజల। మని యశ్రుకణంబు లస్మ♦దాయాసము నేఁ ౨౮
డును దలఁచి తలఁచిశూరుఁడు। మనమాతామహుఁడుప్రేమ♦మయుఁడు కుశలియే?

౧౦౭ మ॥ అసురప్రాయుఁడు గంసుఁ డాగతి మహా♦యాసంబుఁ జేకూర్చినన్
విసువుం బొందని తత్త్వవేత్త సుతులం ♦ దీవ్రాసికిన్ జంకఁబో
క సమర్పించినసత్యసంధుఁడు హరిం ♦ గన్నట్టిధన్యాత్ముఁ డా
వసుదేవుండు సహానుజుండు సుఖియై ♦ వర్తించునే ద్వారకన్.

౧౦౮ క॥ మనమేనమామ వసుదే। వుని యంగన లుగ్రసేన♦భూపతిచెల్లెం
డ్రనఘచరిత్రలు దేవకి। మునుగాఁగల యేడ్వురకును ♦ మోదమె విజయా! ౨౯

క॥ కొడుకులఁ గోడండ్రను నొ। క్కడు మక్కువఁ గలిసి మెలసి ♦కొంకక యనయం
భఁశరథ గడలుకొనఁగ నె। ప్పుడు వారలఁగొలిచి సుఖముఁ♦బొందుదురు గదా?

గీ॥ అఖిలధర్మవేత్త ♦ యత్యంతదయనీయుఁ। డుగ్రసేనుఁడు సుఖ ♦ మున్నవాఁడె
తండ్రి యనుచునైనఁ ♦ దలఁపక క్రూరుండు।గంసుఁడమ్మహాత్ముఁ♦గష్టపెట్టె. ౩౦

సీ॥ ఆతనియనుజన్ముఁ ♦ డద్భుతవిక్రమో,ద్దీప్తుఁడు కుశలమే ♦ దేవకునకు
హృదికునికొడుకు శ్రీ♦కృష్ణభక్తుఁడు మహా,దారుఁడుసుఖమెయ♦క్రూరునకును
వసుదేవసుతులు పా♦వనమతుల్ నిశ్శ్రేయ,సంబెగద జయంత♦సారణులకు
వారితోఁబుట్టువుల్ ♦ వైరిసంహారులు, భద్రమే శత్రుజి♦త్ప్రముఖులకును

గీ॥ దుష్టజనులపాలి ♦ ధూమకేతువు భక్త।జనులపాలిపారి♦జాతమనఁగ ౩౦-౩౧
మెలఁగువాఁడు సేమ♦మే? రామునకుఁ బ్రలం,బాంతకునకుఁ దెల్పు♦మయ్య పార్థ!

శా॥ విద్యాజ్ఞానములం గడించె విలస♦ద్విక్రాంతి నార్జించె దు
ర్భేద్యాస్త్రార్థములం గ్రహించె సమరో♦ర్విన్ వైరులం ద్రుంచె స
ర్వద్యావాపృథివీతలాంతరమహా♦ప్రఖ్యాతి సాధించె నా
ప్రద్యుమ్నుండు నిరంతరంబు సుఖియై ♦ భాసిల్లునే? ఫల్గునా! ౩౨

క॥ అనితరసాధారణమై। తనరార మహాద్భుతప్ర♦తాపము రిపులం
దునుమాడినశూరవరుం। డనిరుద్ధుఁడు హర్షయుక్తుఁ ♦ డగునే యెపుడున్.

క॥ జాంబవతీపుత్త్రుం డగు। సాంబునకు సుషేణునకును ♦ సౌఖ్యమె? యారో
గ్యంబగునె చారుదేష్ణు।కుం బెఱవారలకు సుఖము ♦ గూడునె? పార్థా! ౩౩

గీ॥ కృష్ణసుతులలోన ♦ నెంతయు మంచివా। రరయ ఋషభముఖ్యు♦లరదటును గు
మారసహితముగ స♦నారతంబును సుఖం।బున్నవారె తెల్పు♦మోయి తండ్రి!

క॥ అనుచరులై కృష్ణునకుం। జనివినియెడివారు యాద♦వశ్రేష్ఠులు ధీ
ఘనులు శ్రుతదేవుఁ డుద్ధవుఁ।డును నందుండును సునందుఁ♦డును హర్షితులే? ౩౪

క॥ ఆయాదవులెల్లరు ని।శ్శ్రేయసముం గోరి రామ♦కృష్ణులబాహు
చ్ఛాయ నివసించి తత్కరు।ణాయుక్తి సుఖంబునం ద♦నర్తురె యచటన్? ౩౫

క॥ అనవధికం బతినిర్మల। మనుపమ మగుస్నేహ మొప్ప ♦ యాదవులెల్లన్
మనకుశలముఁ దమచిత్తం।బునఁ గోరుచునుందురయ్య ♦ పూర్వమువోలెన్?

వ॥ అని పలికి ధర్మజుండు సంభ్రమించుచు వెండియు నిట్లనియె.

మ॥ దనుజానీకము నొంప ధర్మమును సం♦స్థాపింప సాధువ్రజం
బును బాలింప మహీభరంబు సకలం♦బుం డింప దేవర్షిసం
ఘనుతుండై యవతారముం గొనినసా♦క్షాదిందిరానాథుఁ డా
మనశ్రీకృష్ణుఁడు భక్తవత్సలుఁడు బ్ర♦హ్మణ్యుండు భద్రాత్ముఁడే? ౩౬

ఉ॥ ఆదరమేదురం బగుక♦టాక్షపరంపరయున్, నిరంతరా
హ్లాదసనాథమైనవచ♦నామృతధారయుఁ బెంపుగా సుఖ
శ్రీ దయివారఁజేయుచు సు♦హృన్మణులన్ సభలోన రాముతో
నాదిమమూర్తి యాదవకు♦లార్ణవపూర్ణసుధాంశుఁ డొప్పునే? ౩౭

మ॥ జగతీరక్షణదక్షదక్షిణభుజా♦స్తంభంబునం ద్వారకా
నగరంబుం నిలఁ జేసి యవ్విభుఁడు వి♦న్యాణంబుమైఁ బ్రోవ య
క్షగణంబట్టులు యాదవప్రకర మ♦శ్రాంతంబు లోకార్చితం
బగుచుం బొల్పుచునుండు సౌఖ్యము శుభం♦బానందముం బొందుగన్. ౩౮

మ॥ అనిశం బచ్యుతపాదపద్మపరిచ♦ర్యాముఖ్యకార్యంబుగా
వినతిం జేయుట సత్య మున్నగఁబదా♦ర్వ లంగనల్ వేల్పుమా
కను గోల్పుచ్చి విభుండు దెచ్చియిడఁగాఁ ♦ గైకొందు రిందాంగనా
జనసౌభాగ్యంబులు పారిజాతముఖచం♦చద్వస్తుసౌభాగ్యముల్. ౩౯

౧౦౯ ఉ॥ యాదవపీరు లాహవమ♦హాభుజదండము లాశ్రయించి స
మ్మోదము నిర్భయత్వమును ♦ బొందుచు విక్రమనిర్జితంబు నిం
ద్రాదిసురోచితంబు నిఖి♦లార్థయుతంబును సౌసుధర్మయం
దాదర మొప్ప నొప్పుదు ర♦నారతముం హితవర్తనంబులన్. ౪౦

క॥ శ్రీమంగళములు యోగ।క్షేమంబులు లోకములకుఁ ♦ జేయఁగఁ గృష్ణ
స్వామి బలరాముతో నట । సేమంబుగ నున్నవాఁడె? ♦ చెప్పుము తండ్రీ! ౪౧

ఉ॥ సేమమె నీకు? నీముఖము ♦ చెన్ను దొలంగినయట్లు దోఁచు నే
యామయముం ఘటింపదుగ♦దా? వసియించితి పెద్దకాల మం
దేమివిశేష? మెవ్వరికి ♦ నెట్టి దొసంగును జేయకుండుగా
దే? మరియాద నిల్పుకొని♦యే యరుదెంతుగదయ్య తమ్ముఁడా!

ఉ॥ యాదవులెల్ల నిన్ను ముద♦మారఁ గనుంగొనుచుండు రోటు శ
బ్దాదు లమంగళావహము♦లందు వడిం బడకుండువే? శ్రమం
బేదఁ బ్రతిజ్ఞఁ జేసి ప్రియ♦మీయఁగ నర్థికిఁ జాలవైతివో?
సోదర! యేల యీపగిది ♦ శోకమునం గడు నుమ్మలింపఁగన్. ౪౧-౪౨

క॥ శరణాగతవత్సలుఁడవు । శర ణను బాలురను వృద్ధ♦జనులను ధరణీ
సురులను గోవుల రోగులఁ । దరుణుల రక్షింపలేక ♦ తలడిల్లుదువో? ౪౩

గీ॥ పొందొనర్పఁదగని ♦ పొలఁతుల నాసింప । కుందుగాదె? మఱియుఁ♦బొందఁ దగిన
యట్టిసతులఁబొంద♦కవమాన మొనరించి।యుండవుగద? తెల్పు♦మోయితండ్రి. ౪౪

సీ॥ మార్గమధ్యమున దు♦ర్మార్గు లెవ్వరిచేత, నెట్టియోటమియు ఘ♦టింపదుగద
పంక్తి నుండినవృద్ధ♦బాలురం దెవ్వని, నేని ద్యజించి భు♦జింపవుగద
మా కప్రియంబుగా ♦ మన్నింపఁ దగనిదు,ర్వ్యసన మేదియు నాచ♦రింపవుగద
దండింపఁ దగనియు♦త్తముని దండించి దు,శ్చిత్తు దండ్యుని విస♦ర్జింపవుగద

గీ॥ యేకహృదయుఁ బ్రియసు♦హృన్మణిఁ బరమాత్ము।గృష్ణు సదయు విడచి♦యేగుదెంచు
కతన నిట్లుకరముఁ♦గాంతిఁ బాయవుగద।తండ్రి! తెల్పు మేల♦తల్లడింప. ౪౪ ... ౪౫

15 వ యధ్యాయము.

వ॥ అని యిట్లనేకవిధంబుల సందేహింపం దగి తేజోహీనంబై యున్న నిజరూపంబుఁ గని భయసంభ్రమంబుల నగ్రజుం డడిగిన నయ్యర్జునుండును. ౧

సీ॥ ప్రాణాధికప్రియుం♦డగు కృష్ణపరమాత్మ, యెడఁబాటుచే మనం♦బెరియుచుండఁ
గోమలం బైన నే♦మ్మోము దామర దుఃఖ,మునఁ జేసి వెలవెలఁ♦బోవుచుండఁ
గాంతి యెంతయుఁ దొలం♦గఁగ శుష్కభావంబు, హృదయంబునందువ♦ర్తించుచుండ
హరిమూర్తి హరిప్రేమ ♦ హరిలీలలన్నియుఁ, దలఁపునం బడి మాట♦నిలచుచుండ

గీ॥ నెట్టులో కష్టమున నరి♦కట్టి దుఃఖ। మడరు కన్నీరుఁ గరములం ♦ దుడిచికొనుచు
నెదుట లేకుండిన నుప్రియ♦హితుని దయయుఁ। బ్రణయమాహాత్మ్యముఁ నుభయ♦భ్రాంతిఁ గొలుప. ౨-౩

శా॥ సారథ్యంబును గౌరవంబును మహా♦సాచివ్యముం దొట్టి నా
నారూపంబుల శౌరి గన్పఱచు నా♦నందంబు సఖ్యంబు శృం
గారంబుల్ హితచింతనంబు హృదయై♦క్యంబుం బ్రియంబుం దలం
పారన్ సారెకు గొంతు రాల్పడ విషా♦దాక్రాంతచిత్తంబునన్. ౪

వ॥ పాండవాగ్రజం గని పరిదేవనంబుఁ గావించుచుఁ బార్థుం డిట్లనియె. ౫

—* అర్జునుఁడు ధర్మరాజునకు శ్రీకృష్ణనిర్యాణము నెఱింగించుట *—

గీ॥ పోయెఁ బోయె నకట♦పురుషోత్తముఁడు మన। హితుఁడు సఖుఁడు మిత్రుఁ♦డింగితజ్ఞుఁ
డాత్మబంధుఁ డధిపుఁ♦డాచార్యుఁ డధ్వర్యుఁ। డన్న! నేను శోక♦ యున్నవాఁడ.

గీ॥ మధురభాషణముల ♦ మహనీయలీలావి। లాసపోషణముల ♦ నాసఁ గొల్పి
హృదయమును హరించి♦యింతలోఁ గటకటా। వాసుదేవుఁ డిట్లు ♦ మోసపుచ్చె.

క॥ పరికించి వేల్పులేనియుఁ। బరమాశ్చర్యంబు నొంద ♦ భాసిల్లి మహా
త్తరమైన నాదు తేజము। హరియించెను నేఁడు కృష్ణుఁ ♦ డంతయు నధిపా!

చ॥ ఒకక్షణమైన నెవ్వని వి♦యోగమునన్ సకలప్రపంచమున్
వికలము నప్రియంబు నయి ♦ వేగుచుఁ బ్రాణవిహీన మైన మే
నుకరణి దోఁతఁ గొల్పెడుఁ గ♦నుంగొన నట్టి యుదారదర్శనుం
డకటకటా! ముకుందుఁ డిపు♦డందఱ వీడి చనెన్ మహీశ్వరా! ౬

సీ॥ ఆపదపాలుగా ♦ కరిగి పాంచాలీస్వ, యంవరసభలోన ♦ నధివసించి
మన్మథోన్మాదంబు ♦ మైకొన విచ్చేయు, నవనీశ్వరుల తేజ ♦ మపహరించి
సజ్యీకృతంబుగా ♦ సవదరించి శరాస,నంబున మత్స్యయం♦త్రమును దునిమి
సకలజనంబు లా♦శ్చర్యంబు నొందఁగా, జయలక్ష్మితోడఁ బాం♦చాలిఁ దెచ్చి

గీ॥ మించినాఁడ నేయ♦మేయప్రభావుని। యంఘ్రిపంకజంబు ♦ లాశ్రయించి
మసల నిందు విడిచి ♦ మనుజేంద్ర! యరిగె న। మ్మాధవుండు గరుణ♦మాలి నేఁడు. ౭

ఉ॥ ఎవ్వని సన్నిధానము ల♦భించుటఁ జేసి మహీశ! యింద్రు శా

దప్పుల సర్వదేవసహి♦తంబుగ నుద్ధతసంగరంబునం
గ్రొవ్వడఁగించి ఖాండవముఁ ♦ గ్రమ్మని యగ్నికొసంగినాఁడ ము
న్నవ్విభుఁ డక్కటా! మనల ♦ నందఱ ముంచె విచారవారిధిన్. ౯

మ॥ పరమాశ్చర్యకరంబు లైనప్రతిమా♦బంధంబులన్ శిల్పచా
తురియున్ మీఱ మనోహరం బగుచు నెం♦దుం జూడఁగా రాక దు
ష్కరమై యొప్పుసభన్ మయుం డొసఁగె నే♦కారుణ్యవారాశి యా
దరలబ్ధిన్ ధరణీశ! యేగె నిపు డా♦దామోదరుం డేమనన్.

క॥ హయమేధమందుఁ గాన్కలు! భయమున నర్పించి రెల్లపార్థివవరు లే
నయమూర్తిసాయమున నీ కయయో చనె నమ్మహాత్ముఁ ♦ డవనీనాథా!

చ॥ అయుతమహాగజప్రబలుఁ ♦ డౌననిలాత్మజుఁ డాజరాసుతున్
భయ మఱి చీల్చి చంపి మును ♦ భైరవపూజకుఁ దెచ్చినట్టిభూ
దయితులకున్ విముక్తి నిడి ♦ తత్సముపాత్తధనంబు లేరమా
ప్రియుకరుణన్ భవత్సవన♦వృద్ధి కొసంగె నతండు రాఁ డికన్.

మ॥ శ్రమచే ద్రౌపది కంటనీ రిడినఁ జం♦చద్రాజసూయాభిషి
క్తము వేణీభరముం గ్రహించి సభ కా♦కర్షించు దుష్టాత్ములన్
బ్రమదారత్నశిరోజశోభ దొలఁగన్ ♦ భంజించె నేపూరుషో
త్తముసాయంబున భీముఁ, డేగె నిపు డా♦దైత్యాంతకుం డగ్రజా!

౧౧౦ మ॥ మును దుర్యోధనుఁ డంపవచ్చి పదివే♦ల్భూమీసురౌఘంబుతోఁ
దన కన్నం బిడు మంచు నేగ నది కం♦తన్ శిష్టశాకాన్నమున్
దిని దుర్వాసునకుం ద్రిలోకములకుం ♦ దృప్తిం బ్రకల్పించి యే
యనఘుం డాపదఁ బాపె వచ్చి, మన క♦య్యబ్జాక్షుఁ డేగెం గటా. ౧౧

వ॥ అని పలికి యాత్మవిషయకం బైనభగవదుపకారంబుఁదలంచుకొని యర్జునుండు విలపించుచు మఱియు ని ట్లనియె ౧౨

మ॥ కపటవ్యాధుఁడు శంభుఁ డద్భుతమెస♦గం దాకినన్ మెచ్చి పా
శుపతంబున్ మఱి యట్ల యన్యదివిజ♦స్తోమంబు దివ్యాస్త్రముల్
గృప నందీయ గ్రహించినాఁడ ననియం♦దేదేవు తేజంబు న
న్నుపసర్పించుటఁ జేసి, యట్టిమహనీ♦యుం డింకఁ గన్పట్టునే?

గీ॥ నాఁడు తేజోవిహీనమై ♦ వాడియున్న । యీశరీరంబుతోడన ♦ యెక్కినాఁడ
నింద్రునర్ధాసనమున నే ♦ హితుని తేజ । మావరించిన, నతఁ డేగె♦నయ్య నేఁడు.

మ॥ అనఘుం డాహరిసత్ప్రభావమున నే ♦ యానాఁడు శక్రాదిదే
వనికాయంబునకున్ నివాతకవచ♦ధ్వంసక్రియార్థం బోగిన్
ఘనగాండీవధనుఃప్రచండభుజదం♦డం బాశ్రయం బౌట హా!
నను వంచించెను వాసుదేవుఁడు రమా♦నాథుండు నేఁ డగ్రజా! ౧౩

సీ॥ శకునివాయువుచేతఁ ♦ జలియించుధార్తరాష్ట్రమహాతరంగసం♦చయముగల్గి
కర మగాధం బైన ♦ గంగాతనయకుంభసంభవాద్యావర్త♦సమితిగల్గి
ప్రాణముల్ చనుదాఁక ♦ పట్టువీడక పోరు, కర్ణశల్యాదిన♦క్రములుగల్గి
పరమగంభీరకృ♦పద్రోణనందన, సైంధవాదిదురంత♦జలముగల్గి
గీ॥ చటులమై యొప్పుకౌరవ♦సైన్యజలధి।నంతయును నిస్సహాయుఁడ ♦ నగుచు నీదఁ
గంటి నెవ్వఁడుబంధుఁడై♦యుంటఁజేసి।వ్రీలుచున్నదిహృదయమ♦వ్విభునిదలఁప. ౧౪
గీ॥ శత్రువీరుల నిర్జించి ♦ సర్వధనము । నొడిచి తేజఃప్రదంబులై ♦ యొప్పుమణుల
శిరములందుండి యేదేవు♦కరుణఁ గొంటిఁ। దలఁప నాదేవుఁ జిత్తంబు♦దత్తరించు.
మ॥ కృపుడుం ద్రోణుఁడు ద్రోణనందనుఁడు గాం♦గేయుండు గర్ణుం డిలా
ధిపయూధాతిరథప్రధానులగుచుం ♦ దీపింప ముం దుండి త
ద్విపులాయుర్బలచిత్తముల్ హరి గొనుం ♦ దృష్టిప్రసారంబునం
దపియించున్ హృదయంబు హా! ప్రియసఖున్ ♦ ధ్యానింప నిర్భిన్నమై. ౧౫
మ॥ గురుగంగాసుతకర్ణశల్యశలము♦ఖ్యుల్ మీటి యేయం బ్రభా
భరితోగ్రాస్త్రసమూహ మింతయు స్పృశిం♦పంబోదు ప్రహ్లాదు నా
సురబాధల్ బలెఁ దద్భుజాశ్రయుఁడనై ♦ శోభిల్లుటంజేసి యా
కరుణాసాగరు నీశ్వరుం గనెదుభా♦గ్యం బింకఁ జెల్లం గటా! ౧౬
౧౧౧ సీ॥ భజియించు నెవ్వని ♦ పాదపద్మంబులు, ముక్తి నపేక్షించి ♦ మునిగణంబు
సచరాచరంబైన♦జగమెల్ల నెవ్వాఁడు, పుట్టించుఁ బోషించుఁ♦బొడవడంచు
నెవ్వానిమహిమంబు♦నింతయు బ్రహ్మరుద్రాదులు గుర్తింప♦కలయుచుంద్రు
ప్రార్థించి సేవించు ♦ భక్తుల కెవ్వాఁడు, తన్నైన నిచ్చెడు ♦ దైవతంబు
గీ॥ అట్టివేదాంతవేద్యు న♦నాదినిధను।సారథిగఁ గుర్చితుండనై ♦ స్యందనమున ౧౭
నిల్పిననునన్నుక్షమియించి♦నెనరుఁ జూపె।నింతటియుదారహృదయునిం♦కెట్లుమరతు?
ఉ॥ సైంధవుఁ జంపునాఁడు రథ♦సైంధవముల్ గడు డస్సి మొగ్గుచుం
డం ధర డిగ్గి తేరుపఁగ♦డంగితి నత్తఱి వేనిమాయచే
బంధురవృత్తి శత్రువులు ♦ బాణము వేయఁ దలంప రా విప
ద్బంధు దయైకసింధు నెడఁ♦బాసియుఁ బ్రాణము లేగ వగ్రజా!
సీ॥ జగదేకకల్యాణ♦సంధాయకంబులై, యలరుచున్నతగభీ♦రాశయములు
నవ్యనిగూఢనా♦నావిధభావప్ర, ధానంబులైనమం♦దస్మితములు
వాత్సల్యసౌలభ్య ♦ వాల్లభ్యసతతసం, భావ్యంబు లగునర్మ♦భాషణములు
కార్యప్రసంగసం♦ఘటితంబు లగుపాండు, పుత్రమిత్రాదిసం♦బోధనములు
గీ. మధురమధురంబు లానంద♦మంజుళములు।నిఖిలహృదయంగమంబు లా♦నీరజాక్షు
ప్రేమమయసన్నివేశంబు♦లే మనందు। నెంచియెంచిమనంబు క్షో♦భించునకట. ౧౮
సీ॥ "నీయందె సత్యంబు♦నిండియుండె"నటంచు, మెత్తన నొక్కమా♦రెత్తిపొడచు

మమతతో నొకయెడ♦"మఱఁది రార"మ్మని, కడు గారవంబునఁ♦గౌఁగిలించు
"నవ్వుర వీరుండవా"♦యని గుణం బొక తేప, చేదట్టుచుం బ్రశం♦సించుచుండు
"నా ప్రియమున కీవె యెం♦తయుఁ బాత్ర"మనుచునొ, కప్పుడు హృదయంబు♦విప్పిచూపుఁ

గీ॥ కుమతి నై యేది యేసిన బా♦పము నొనర్ప । సఖుని మిత్త్రుఁడు పుత్త్రుని♦జనకుఁ డట్టు
ఓర్చి యపరాధము క్షమించు♦నమ్మహాత్ముఁ । దలఁచిన కొలందిఁ జిత్తము♦తాప మొందు

సీ॥ శయనించితిమి పెక్కు♦సరససల్లాపముల్, సాగిపోవఁగ నొక్క♦శయ్య యందుఁ
గూర్చుంటిమి ద్రోసి♦కొనుచు నొండొరులము, ప్రేమ పెంపున నొక్క♦పీఠమందుఁ
బోవుచుంటిమి దేహ♦మును దేహమున రాయు, చొరగుచుఁ బై నొక్క♦యరదమందు
నారగించితిమి య♦న్యోన్యంబుఁ బంతము, లాడుచు మున్ముం దొక్క♦పొత్తునందు

గీ॥ కటకట! శరీరములె వేఱు♦గాని యిర్వురకును భేదంబు లే దట్టి♦ప్రాణమయుని
మిత్రు నెడఁబాసి చావక♦మిగిలియుంటిఁ । గఠినహృదయంబు బ్రద్దలు♦గాదు తండ్రి!

సీ॥ కలితమత్ప్రేమగం♦గాప్రవాహమున కే యక్షీణశోభమూర్తి ర♦త్నాకరంబు
సంతతంబును భావ♦సర్వస్వమున కేని, రహితమార్గము శశ్వ♦దాహారంబు
అజ్ఞానతాపంబు♦నడఁప నేయనఘువా, క్యంబు చల్లని చంద్రి♦కామృతంబు
ప్రబలమైత్రీవిహా♦రమున కేకరుణాస, నాథు చిత్తంబు ఘం♦టాపథంబు

గీ॥ అట్టిమాధవు నెడఁబాసి ♦యమ్మహాత్ము । నంగనల నిడికొని వెంట♦నరుగుదెంచు
చడవి మొఱకులు గోపకు♦లడ్డపడిన । నంతలో నిర్జితుఁడ నైతి ♦ నబలవోలె. ౨౦

గీ॥ చవిటినేలను బడినబీ♦జంబుభంగి । భస్మమున వేల్వఁబడిన హ♦వ్యంబుపగిది
హీనవిప్రున కొసఁగిన♦దానమట్లు । బలము సర్వంబుఁ బోయె మ♦త్ప్రభుఁడు లేమి. ౨౧

సీ॥ జగదేకగణనీయ♦మగు ధనూరత్నంబు, గాండీవ మింకను ♦ గదల లేదు
కఠినశాత్రవవీర ♦ కంఠలుంఠాకముల్, బాణంబు లింకను ♦ బాయ లేదు
ప్రబలవేగంబునం ♦ బైపయిఁ బఱతెంచు, తురగంబు లింకను ♦ దూలఁగ లేదు
కపికేతనంబుతోఁ ♦ గనుపండువై యుండు, స్యందనం బింకను ♦ సాగ లేదు

గీ॥ ఫాలనేత్రు నెదిరి పాశు♦పతము గొన్న । విజయుప్రాణంబు లింకను♦వెడల లేదు
మాధవుఁ డొకండు లేకున్న♦మాత్రమునను । యంతయును వ్యర్థమయ్యె నే♦మందు నధిప!

ఉ॥ ద్వారకయందుఁ గల్గు మన♦బంధుగు లందఱు సేమమున్ వినం
గోరితి వీవు బ్రేమము బు♦గుల్కొన నక్కట! మందభాగ్యుఁడన్
నేర వచింప మంగళము ♦ నీప్రియబంధుహితవ్రజంబునం
బేరున కున్నవారు పృథి♦వీవర నల్వురొ యేవురో సుమీ. ౨౨

ఉ॥ యాదవవీరు లొక్కదిన♦మందు మదంబున మద్యపానస
మ్మోదము మీఱ మైమఱచి ♦ భూసురశాపమునన్ స్వకీయ దు
ర్వాద మతిక్రమించి వెను♦కాడక యొండొరులపైఁ బ్రహారవి
చ్ఛేదవిధానముల్ నెఱపి ♦ చిక్కిరి కాలున, నేమి చెప్పుదున్. ౨౨-౨౩

వ॥ అని పలికి యర్జునుండు పాండవాగ్రజునకు వెండియు నిట్లనియె.	౨౩

క॥ భూతము లెటు హరిసంకల్పాతిశయమువలనఁ బుట్టు ♦ నభివృద్ధిఁ గనుఁ
నీతముగ నిదియుఁ దలఁపఁగ । నాతనిసంకల్పమునన ♦ యయ్యె మహీశా! ౨౪

సీ॥ జలమందుఁ బెద్దమ♦త్స్యంబులు మానక, చిన్నచేపలను భు♦జించుభంగి
బలముగల్గినజంతు♦వులు దుర్బలంబు లౌ,జంతువులను బట్టి ♦ చంపునట్లు
పూని ప్రబలసత్త్వ♦ములు మహాసత్త్వము,లును బరస్పరమువా♦లినవిధమున
నెంతేసివారికి ♦ 'నిదమిత్థ' మని గ్రహింపఁగరాని సంకల్ప♦బలమువలనఁ

గీ॥ బెక్కుకలఁతలువ్యూహముల్ ♦వివిధగతులు।గల్పనమొనర్చియన్యోన్యకలహమందు
మ్రిందఁగాఁజేసె నీశుఁడు♦మాధవుండు।దా నుదాసీనుఁడైయిట్లు♦ధరణినాథ! ౨౫

మ॥ సరసీజాక్షుఁడు కృష్ణరూపమున సం♦స్థాపింప ధర్మం బిటుల్
భరితోద్యద్బలు లైనయాదవులచే ♦ భంజింపఁగాఁ జేసి ముం
దొరులన్ దుర్బలులం బదంపడి రణ♦వ్యూహంబు మీఱం బర
స్పరమున్ యాదవులెల్లఁ బోరి చన భూ♦భారంబుఁ బాపె న్నృపా!	౨౬

గీ॥ దేశకాలములను ♦ దెలిసి కర్తవ్యంబు । దిద్ది తీర్చువాసు♦దేవుమధుర
భాషణములుహృదయపరితాపశమనంబు।లాత్మఁదలఁపమోహమావరించు. ౨౭

వ॥ అని యిట్లు పలికి నిరుత్తరుండై నిరతిశయం బైనప్రేమంబునం జేసి వాసుదేవ దివ్యచరణారవిందధ్యానంబుఁ గావించుటయు నప్పు డప్పాండవమధ్యముని మానసంబు నిర్ధూతరాగాదికం బై నిర్మలత్వంబు నొందె నిట్లు తద్భగవత్పాదకమల చింతనంబునఁ బ్రవణ్యంబును దాన నవిచ్ఛిన్నస్మృతిసంతానరూపం బై ప్రేమాకారంబు నైన భక్తియోగంబును నద్దానఁ గామరోషాది నిర్మోచనంబును సిద్ధించుటయు నప్పార్థునిబుద్ధి నిశ్చంచలం బై యొప్పె నంత సంగరారంభంబున భగవద్గీతం బైనస్వాత్మ పరమాత్మ యాథాత్మ్యంబును దత్ప్రాప్తి సాధనాదియాథాత్మ్యంబును దెలియఁజేయువిజ్ఞానంబు పెద్దకాలంబు గడచుటం జేసియుఁ దమోగుణంబునం జేసియుఁ గార్యాంతరాసక్తిం జేసియు నవరుద్ధం బై యుండినను గామాదినిర్ముక్తుం డైనకారణంబునఁ దత్త్వావధారణపటిష్ఠుం డైన పార్థుండు వెండియు నవగతంబుఁ గావించుకొనియె నిట్లు లబ్ధం బైన బ్రహ్మజ్ఞానంబునం జేసి దేహగతం బైనదేవాది నానావిధభేదం బాత్మీయంబుగా దని యెఱింగి స్థూలదేహవియోగానుసంధానంబును సూక్ష్మప్రకృతి వినష్టం బైనం గుణత్రియవియోగానుసంధానంబును గావించుచు నక్కారణంబునన పునర్జన్మ రాహిత్యంబునకు నపహతపాప్మత్వాదిగుణాష్టకయుక్తం బైనస్వరూపంబునకును నర్హుం డై యుండె నంత.	౨౮...౩౦

గీ॥ శౌరి వైకుంఠలోకముఁ♦జనుట యాద।వాన్వయంబు నశించుట ♦ నాలకించి
యపుడుధర్మాత్మజుఁడునిశ్చ♦లాత్ముఁడగుచు।బరమపదమునకరుగ భావము నదల్చె.

శా॥ అంతం బార్థునిచేతఁ గుంతి యదువం♦శాంతంబు గోవిందువృ
త్తాంతంబున్ విని వంత సుంతఁ గొనఁబో♦కైకాంతికాత్యంతికా
క్రాంతంబై తగుభక్తి స్వాంతము రమా♦కాంతాంఘ్రిపద్మంబులన్
సంతోషంబునఁ బాదుకొల్పి వదలెన్ ♦ సంసారసంబంధమున్. 33

తే॥ కంటకమును వేఱొక కంటకమునఁ బెఱికి। విడుచుగతి నిట్టులజుఁడు శ్రీవిభుఁడు ఖలుల దునిమి తన మానవశరీర♦మును ద్యజించె। సమము లైయుండు రెండు నీశ్వరున కెపుడు. 34

మ॥ నటనంబుం బొనరించుమానవుఁడు దా ♦ నాట్యోపయుక్తంబుగా
నెటు వేషాంతర మూని పిదుఁ బిదపన్ ♦ వీక్షింప సర్వేశ్వరుం
డటు లీలాలోకహితోపయుక్తముగ మ♦త్స్యాద్యాకృతుల్ వ్యాప్తిఁ బి
మ్మట వానిన్ విడి భాసిలుం దన యసా♦మాన్యస్వరూపంబునన్. 35

క॥ కావున నావిధమున నే। శ్రీవనితావిభుఁడు శౌరి ♦ క్షితిభారంబుం
బోవిడిచిన దేహంబును। దా విడచి స్వరూప మూని ♦ తగ విచ్చేసెన్. 36

మ॥ అనఘుం డాద్యుఁడు శౌరి శ్రావ్యచరితుం♦డాకృష్ణుఁ డావిష్ణుఁ డే
దినమం దీధర వీడి యేగెఁ దనదా♦దివ్యస్వరూపంబుతో
ఘనధర్మంబుల రూపుమాపునశుభా♦కారంబు దీపింప నా
దినమందే చొరఁబాఱెఁ దాఁ గలి మదో♦ద్రేకంబుఁ రేకెత్తఁగన్. 37

—* ధర్మరాజు పరీక్షిత్తునకుఁ బట్టముఁ గట్టుట *—

వ॥ ఇట్లు భగవన్నిర్యాణానంతరంబున సకలపాపస్వరూపుం డైనకలిపురుషుండు దేశంబులు పురంబులు గృహంబులు దేహంబులు నాక సర్వస్థలంబు లాక్రమించి ప్రవిష్టుం డగుటం జేసి యంత నసత్యలోభంబులును నసూయాహింసా కౌటిల్యంబులును నాదిగా ననేకదుర్గుణంబులు ప్రవృద్ధంబులై కలహకార్పణ్యంబులం గలిగించుచు వ్యర్థదూషణంబు, నశాంతియుం బురికొల్పుచు దేవబ్రాహ్మణానందానైచ్యంబుల కాకరంబులై గానవచ్చినం గాంచి యింక నుండుట యనుచితం బని నిశ్చయించి నిఖిలధర్మస్వరూపుం డైనపాండవేయాగ్రజుండు గేహంబునుండి నిర్గమింప సంకల్పించి. 38

మ॥ సతతంబున్ వినయాదిసద్గుణములన్ ♦ జానొందుచున్ మించి స్వ
ప్రతిరూపం బననొప్పువాని ననఘుం ♦ బౌత్త్రుం బరీక్షిన్నృపుం
జతురంభోధిపరీతభూతలమహా♦సామ్రాజ్యసింహాసన
స్థితుఁ జేసెన్ యమసూతి హస్తినపురిన్ ♦ దేజంబుఁ దీపింపఁగన్. 39

క॥ జనవిభుఁడు ధర్మనందనుఁ। డనిరుద్ధకుమారు వజ్రుఁ♦డనువాని మహా
త్మునిఁ శూరసేనములకుం। బొనరించె నధీశుఁగాఁగ ♦ ముదమున మధురన్. 40

—* ధర్మరాజాదులు మహాప్రస్థానముఁ గావించుట *—

గీ॥ ఆచరించి ప్రాజాపత్యమ నెడియిష్టి। నాత్మయందు నారోపించి ♦ యగ్నులెల్ల

వస్త్రములు భూషణములు స♦ర్వము ద్యజించి। మమత యును నహంతయును బాసి♦ మనుజ విభుఁడు. ౭౯

౧౧౩ సీ॥ వివిధబంధంబుల♦విచ్ఛేద మొనరించి, యుభయేంద్రియవ్యాప్తి నొగి మనంబు నందు మనంబును♦బ్రాణంబునందుఁ బ్రాణంబును మఱి యపానంబునం ద పానంబు వ్యానము♦నందును వ్యాన ము, దానంబునందు ను♦దానమును స మానంబునందు స♦మానంబుఁ బ్రాణాది, పంచక హేతువౌ♦వాయునందు

గీ॥ వాయుసంయుతమగు భూత♦పంచకంబు। నింద్రియసమూహము నుదగ♦నెనసి త్రివిధ మగు నహంకారమందున♦య్యదియుఁ బ్రకృతి। యందు లీలంబులుగ నెంచి♦యవనివిభుఁడు. ౮౦...౮౧

సీ॥ అరయ నచేతన♦వ్యాపారమంతయుఁ, జేతనాధీనమై ♦ చెల్లుఁ గాన వాక్కు మొదల్కొని ♦ ప్రకృతిపర్యంత మీ, యఖిలంబు తదధీనమని తలంచి హరి కధీనుండయి ♦ పరఁగుఁ గావున జీవు, నర్పించి యప్పర♦మాత్మయందు నారలు దొడి నిరాహారుఁడు మౌనియు, నై కేశపటలి జీ♦రాడుచుండ

గీ॥ వెఱ్ఱివోలె జడుని♦విధిఁ బిశాచగ్రస్తుఁ। డట్లు సంచరించు♦చంత నంధు ౮౨...౮౩ కరణిబధిరుసరణిఁ♦గనఁబోక వినఁబోక। ఱెడలిచని యెగ్గ్రహము♦వీడిన్నపుడు.

గీ॥ ఏదెసకుఁ బోయి మరలి రా♦రెల్లజనులు। మున్ను మునులు లగు వారు♦వోయునట్టి యుత్తరపుదిక్కుగు జేచియ♦య్యుర్విభుఁడు। వనజనాభుని ధ్యానించు♦కొనుచు నడచె. ౮౪-౮౫

క॥ అగ్రజుగమనముఁ గాంచియు। వ్యగ్రం బగు కలిప్రవేశ♦మరసియుఁ బ్రజయు త్యుగ్రతరవృత్తిఁ గనియు స। మగ్రవివేకమునఁ జనిరి ♦ యందఱుఁదమ్ముల్. ౮౬

వ॥ అట్లు చని పాండవులందఱుఁ బరిదృశ్యమానంబు లగుపదార్థంబులన్నియుఁ దుచ్ఛంబులుగాఁ దలంచి, కాలంబు సమీపించుట గ్రహించి సముచితం బైన ధారణావిశేషంబున వాసుదేవునిచరణారవిందంబులను డెందంబులఁ బ్రతిష్ఠించి ధ్యానాతిశయంబున సముద్రిక్తం బైభక్తియోగంబు దీపింపఁ బరిశుద్ధం బైనబుద్ధి యుం బరమాత్మయందు నిబద్ధంబుఁ గావించి తత్ప్రాప్తిప్రతిబంధకంబు లగు పూర్వోత్తరాఘంబులను బంచపంచలొనరించి నిరస్తరజస్తమోగుణులై విషయ లంపటులకు దుష్ప్రాపం బైనపరమపురుషునిపరమపదంబును బ్రాపించి రంత. ౮౭...౮౮

సీ॥ విదురుఁడు గొన్నాళ్లు♦విడువక తీర్థాట, నముఁ జేసి కొనుచుఁ బాం♦డవులతోడ నాలించి భగవత్స♦మాహితచిత్తుఁడై, తత్పదాంబుజ♦ద్వయము దక్క నన్యంబుఁ దలఁపక♦యంతఁ బ్రభాసతీ, ర్థంబునఁ దనశరీ♦రంబు విడిచి వెండియు యముఁడయి♦పితృదేవతా సముదా, యము గొల్వ స్వీయులతో♦[illegible]

గీ॥ బతుల వైరాగ్య మరసి ద్రౌపదియుం నప్పుడు। వాసుదేవుని శ్రీపాద♦[illegible]

నందు నైకాంతికాత్యంతి♦కాంతరంగ।భక్తి దనరారఁ బ్రాపించె♦బరమపదము. ౨౯-౩౦

మ॥ అమలంబుల్ శుభదంబు నైనహరిని♦ర్యాణంబుఁ గొంతేయయా
నము నేమానవుఁ డాలకించుఁ జదువుల్ ♦ శ్రద్ధావధానంబులన్
గమలానాధునిపాదపద్మములపై ♦ గాఢానురాగస్వరూ
పమహాభక్తి జనింపఁ జూఱఁగొను నా♦భవ్యుండు గైవల్యమున్. ౩౧

16 వ యధ్యాయము.

వ॥ అని పలికి సూతుండు వెండియు ని ట్లనియె. ౧

ఉ॥ ఆగతిఁ దాత లేగినయ♦నంతరమందుఁ బరీక్షితుండు ము
న్నేగతి జన్మవేళ వచి♦యించిరి జాతకవేత్త లాగతిం
ద్యాగము భోగముల్ వినయ ♦ మాస్తికబుద్ధియు నాదిగాగుణ
శ్రీల గొమరార భాగవత♦శేఖరుఁడయ్యె ద్విజోపదిష్టుఁడై.

క॥ ధరణీమండలమంతయుఁ । బరిపాలించుచుఁ గురుకుల♦వర్ధనుఁ డతఁ డు
త్తరునికుమారిత యగున।య్యిరావతిని బెండ్లియాడి ♦ యిపుడదలిర్పన్. [illegible]

సీ॥ జనమేజయాదులఁ♦దనయుల నల్వురఁ, గని యామెయందు భూ♦కాంతుఁ డంత
నాచార్యుఁగాఁ గృపా♦చార్యుని వరియించి, యమరులు స్వస్వరూ♦పములతోడ
బఱతెంచి తమహవి♦ర్భాగంబుఁ గైకొని, తనివిఁజెందఁగ గాంగ♦తటమునందు
భూరిదక్షిణలతోఁ ♦ మూఁ డశ్వమేధంబు, లొనరించి చక్కఁగా ♦ నొక్కనాఁడు
గీ॥ దిగ్విజయముఁ గోరి ♦తిరుగుచు రాజచిహ్నములఁ దాల్చి శూద్రుఁడయ్యు నొక్క
చో మహోగ్రహామున♦గోమిధునముఁ గాలఁ దన్ను కలిని బట్టి♦దర్ప మడఁచె. ౩-౪

వ॥ అనిన విని దిగ్విజయంబునం బరీక్షిన్నరేంద్రుండు కలిపురుషు నేల నిగ్రహించె
శూద్రుండయ్యు రాజలాంఛనంబులను ధరించి గోవృషభంబులం గాలఁ దన్నిన
యాబాలిశుం డెట్టిగుణంబులవాఁ డని పలికి శౌనకుండు సూతుంగాంచి వెండియు
నిట్లనియె. ౫

చ॥ పరమపవిత్రమైనభగ♦వంతుని దివ్యకథాసుధా ఝరిం
బరఁగుచునున్న లేక మఱి ♦ వానిపదాబ్జమరందమాను స
త్పురుషుల దివ్యవృత్తమునఁ ♦ బూరితమై పొలుపొందుచున్న నా
చరితము మాకుఁ దెల్పఁ దగు ♦ సర్వ మఖర్వముదంబు చేకుఱన్. ౬

క॥ కోరిరి వీ రనిభగవ।చ్చారిత్ర విహీనమగుచు♦సద్భక్తిరసో
దారంబు గానిదుర్వ్యా।పారులచరితంబు సూత! ♦ వర్ణింపకుమీ!

సీ॥ వెను వెంటనంటియుం♦డినమృత్యువెఱుఁగక, తనువు శాశ్వతముగాఁ♦దలంచువారు
తమచేయుచుండుక♦ర్మములయం దెంతయో, ఫలము నపేక్షించి ♦ పరఁగువారు
తనయులుఁ దండ్రు లం♦గనలు మున్నుగమహా, ప్రకృతిబంధంబునం♦బడినవారు
అసమర్థులయ్యు మే ♦ మఖిలంబు సాధించు, వీరుల మని విఱ్ఱ ♦ వీగువారు

గీ॥ మరణశీలు రల్పాయువు ♦ లమత్తు లిట్టి క్రూరులచరిత్రముల నెన్ని ♦ మాఱులు వచి
యించినను వినినను ఫల ♦ మేమి? కాల మంతయును వ్యర్థపరచుట ♦ కన్న ననఘ! ౭

ఉ॥ నిత్యము గాదు దేహము గ ♦ ణింపఁగ నెన్నటికైన మృత్యువే
సత్యము ప్రోవ రెవ్వరును ♦ స్వల్పము నాయు వటంచుఁ జిత్తమం
దత్యయ మెంచి మోక్షమున ♦ కాసయొనర్చినమాకు శ్రావ్యమున్
స్తుత్యముఁ గానియన్యకథ ♦ తో నిఁక నేమి ఫలంబు ధీమణీ!

క॥ సార్థక మొనరింపక యత్యర్థ మమూల్య మగుజీవి ♦ తము నల్పంబున్
వ్యర్థ మొనరింపలేము కృతార్థులఁ గావింపు హరిక ♦ థాలాపములన్.

సీ॥ పాపము ల్బాపెడు ♦ భగవంతునిఖిలహే, యప్రత్యనీకక ♦ ల్యాణగుణము
లన్నియుఁ దెలుపుచు ♦ నాలకించుచునుండు, భాగ్యంబుఁ గూర్చుట ♦ బ్రహ్మసత్రి
మనఁబడునియ్యాగ ♦ మందుఁ గృతాంతుఁ డా, హూతుఁడై విచ్చేసి ♦ యుండెనదుగొ
వసియించు నతఁ డెంత ♦ వఱ కొక్కఁడైనను, మరణింపఁడందాక ♦ మనుజుఁడిందుఁ
గీ॥ బరమపురుషుదివ్య ♦ చరితంబుఁ జక్కఁగా వినుచుఁ దనదువృత్తి ♦ వీడి యిందు
నంతకుండు నస్మ ♦ దధ్వరంబు సమాప్తిఁ జెందువఱకుఁ దా వ ♦ సించియుండు. ౮

గీ॥ ఈస్థలంబున నివసించు ♦ నెల్లజనులు మృత్యు వాక్రమింపక యిప్పు ♦ డెడఁదొలంగి
యుండుకొఱకె ఋషీశ్వరా ♦ హూతుఁడగుచు నరుగుదెంచివసించెని ♦ య్యంతకుండు

మ॥ హరిలీలామయమై మహామధురమై ♦ యానందముం గూర్చుచున్
దురితంబుల్ బరిమార్చుచున్ భవమహా ♦ దుఃఖంబుఁ బోకార్చుచున్
బరఁగంజాలినయట్టిసచ్చరితమే ♦ వర్ణింప నాలింప నా
నరయన్ మోక్షముఁ గోరువారలకు న ♦ న్యాలాపముల్ బాపముల్. ౯

సీ॥ మందభాగ్యుఁడు మంద ♦ మతియు నల్పాయువు, నైనమందుఁడు హీన ♦ మానసుండు
రాత్రికాలమున ని ♦ ద్రామూలకంబుగఁ, బగట సాంసారిక ♦ బహుళకర్మ
మూలకంబుగ నాయు ♦ వునుసమస్తమునమూ, ల్యముగఁగన్గొనకవ్య ♦ ర్థముగఁ బుచ్చు
నవ్వాని కథమకృ ♦ త్యములఁ గావింపఁగా, నెంతకాలముఁ జాలు ♦ దే మనందు
గీ॥ నంతెకాని యించు ♦ కంతయు నేని గోవిందమృదుపదార ♦ విందములమ
రంద మాని మది న ♦ మంద మానందముఁ బడయ నకట తీరు ♦ గడయె లేదు. ౧౦

క॥ ఎత్తఱి భగవద్భాగవతోత్తమచరితములఁ బొగడి ♦ యును వినియుఁ దదా
యత్తు లగువారిభాగ్య మియత్తాదూరంబు తెలుప ♦ నగు నెవ్వనికిన్.

వ॥ అని యివ్విధంబున రమానాథునికథాసుధారసంబు నాస్వాదింప నభిలషించి యడుగునమ్మునీంద్రులఁ గాంచి సూతుం డిట్లనియె. ౧౧

గీ॥ మించి కురుజాంగలముల వ ♦ సించుచుఁ గలి స్వపరిపాలితమైనదే ♦ శమునఁ జొచ్చె
ననుచు నత్యంతమప్రియం ♦ బయినవార్త నాలకించిమహోగ్రుఁడై ♦ యవనివిభుఁడు.

ఉ॥ హీనరవోనిరోసమున ♦ వెల్గుచు విశ్వహితంబుఁ గోరి యు
ద్భాసిత మైనశౌర్యమును ♦ ధైర్య మవార్యముగాఁగ బాణబా
ణాసనముల్ ధరించి సమ♦రాంగణపండితుఁ డైనయమ్మహీ
వాసవుఁ డాజి సేయుటకు ♦ వాంఛయొనర్చుచు సేనఁగూర్చుచున్.

మ॥ చతురంగధ్వజినీసమేతుఁడగుచున్ ♦ సాగించెఁ బ్రస్థాన ము
న్నతపంచానన కేతనస్ఫురితమున్ ♦ నానావిధాలంక్రియా
ద్భుతమున్ శ్యామతురంగసంగతమునై ♦ పొల్పారు తేరెక్కి యా
క్షితినాథాగ్రణి సర్వదిగ్విజయల♦క్ష్మీసిద్ధి సిద్ధింపగన్. ౧౨

గీ॥ భారతము జయించి ♦ భద్రాశ్వ మోడించి । కేతుమాల మడఁచి ♦ కింపురుషముఁ
బొడిచి యుత్తరకురు♦భూముల నిర్జించి। కొనియెఁ గప్పములను♦మనుజవిభుఁడు. ౧౩

క॥ అట నట ఘను లగుతమతో । ల్లిఁటిపెద్దలయశముఁ గృష్ణ♦లీలలు జనముల్
స్ఫుటతరముగ గానము సే।యుట నాకర్ణించి భూపుఁ♦డొందె ముదంబున్. ౧౪

సీ॥ కేల శస్త్రముఁ బూన♦కే లీల శౌరి భూ,భరముఁ దీర్చినమహా♦ప్రతిభ వినుచు
ద్రౌణియస్త్రంబునఁ♦దపియించుచుండఁ ద, న్నని చినహరిదయా♦మహిమ వినుచు
యాదవపాండవు ♦ లన్యోన్యమును స్నేహ,కలితులై వర్తించు♦కథలు వినుచుఁ
బ్రేమసర్వస్వ మ♦ర్పించి వారెల్లరుఁ, బరమాత్ముఁ గొల్చిన ♦ భక్తి వినుచుఁ

గీ॥ బ్రీతిచేతఁ గనులు ♦ వికసింప నమ్మహో।దారమూర్తి నృపుఁడు ♦ వారికెల్ల
భూషణములుఁ బెక్కు♦ముత్తెంపుహారంబు।లంబరంబు లిచ్చి♦యాదరించె. ౧౫-౧౬

సీ॥ సచరాచరప్రపం♦చనియామకుండయి తన్నమస్కృతికిఁ బా♦త్రమగు శౌరి
భక్తవత్సలుఁడౌటఁ ♦ బరమసౌలభ్యంబు, దీపింప నెప్పుడు వి♦ధేయుఁడగుచు
సచివుఁడై దూతయై ♦ సభికుఁడై సారథి,యై సేవకత్వము ♦ నాచరించి
భయము భక్తియును గ♦న్పఱచి యనుసరించి, స్తవముఁ గావించి వం♦దన మొనర్చి

గీ॥ ప్రేమచేఁ బాండవులఁ బ్రో♦చువిధముఁ దలఁచి। ధర్మజాదులసత్ప్రవ♦ర్తనమున ననుస
రించి హరిపాదపద్మముల్ ♦ హృదయమందు। నిల్పి ధ్యానించుచుండె నా♦నృపవరుండు. ౧౭

గీ॥ ఇట్టు లుండ నాన♦రేంద్రసమీపప్ర।దేశమందు సంయ♦మీశ! యొక్క
యద్భుతంబు జరిగె ♦ నద్దానినంతయు । విస్తరింతు నిపుడు ♦ వినుఁడు మీరు. ౧౮

వ॥ వృషభరూపధారియై యేకపాదంబున నడచుచు ధర్మపురుషుండు దనయుపాం
తంబున వివత్స యైనజనయిత్రి తెఱంగున నంగలార్చుచుఁ జింతాసంతప్త
స్వాంతయై కాంతిం గోల్పోయి గోరూపధారిణియై యున్న ధారుణిం గని యి
ట్లనియె. ౧౯

ఉ॥ కాలువ గట్టుచున్నయది ♦ గన్నుల వెంబడి నీరు చింతతోఁ
వాలకనై ముఖాంబుజము ♦ వాడినఁ దెంతయు గాంతిహీనయై
త్రాల్చితివేల దేహమును ♦ దోఁచుచునున్నది శోకము నీదు చు

ట్టాలకు నెట్టికీడు నకటా! యెట లేదుగదమ్మ చెప్పవే. ౨౦
శా॥ నీరీతిం గనుఁగొన్న నీమనమునన్ ♦ నిక్కంబు నేఁ డేదియో
తీరం బైనవిచారభారము సముద్భూతంబుగా దానిచేఁ
గారింపంబడుచున్నయట్టు లరయం ♦ గన్పట్టు నిప్పట్టునం
దారోగ్యంబుగదమ్మ దేహమున నేలా యిట్లు చింతింపఁగన్?
శా॥ సమ్మోహం బనృతంబు నిర్దయయు మించన్ మూఁడుపాదంబులున్
వమ్మై పోవఁగ నేఁచి పాపు లధముల్ ♦ న న్నేకపాదంబుతో
నిమ్మై వర్తిలఁ జేయుచుండి రనియో ♦ యీరీతిఁ జేతంబునం
దమ్మా! యేటికి మాటి కుస్సు రని యత్యంతంబు నిట్టూర్పఁగన్. ౨౧
౧౧౪ మ॥ జననీ! సంకరజాతిరాజులు నినున్ ♦ సాధించి పాలింతు రం
చనియో? రక్కసు లుక్కుమీఱి సురయాగార్థంబుఁ గై కొందు రం
చనియో? బాధితు లైనవేల్పులును జింతాక్రాంతు లై యుందు రం
చనియో? యీరక యొక్కరీతి నిటులేలా నేఁడు వాపోవఁగన్?
సీ॥ భయమును భక్తియుఁ ♦ బ్రిభవింప మానవుల్, చేమోడ్చి సురల భజింపరనియొ
పూజాదివిధులెల్లఁ ♦ బోవుట సంతుష్టిఁ, జెంద కిందుఁ డింద్రుఁడు వర్షింపఁ డనియొ
విపరీత మగు ననావృష్టిదోషంబునఁ, బంటలన్నియుఁ బాడువాఱు ననియొ
"యన్నమో రామచంద్రా" యన నీబిడ్డ,లకుఁ బెక్కుకష్టములగలుగుననియొ.
గీ॥ యాఁకటఁ దపించుబాలురనంగనలను । గఠినచిత్తులు గ్రూరరాక్షసులువోలెఁ
జేరి పీడింప నెవరురక్షింతురనియొ।తలఁచితలఁచితపించెదుతల్లి చెపుమ. ౨౧-౨౨
మ॥ క్షితిదేవుల్ పతితాత్ము లై ఖలులకుం ♦ జేమోడ్పు లర్పించి కు
త్సితకర్మంబులమీఁద నాస్థఁ గొని వర్తింపన్ సతంబుం దదా
యతమై యెప్పుడునాగమంబునకు లేదాధార మంచున్ భవ
న్మతి యోజించితియొ యొక్కరీతి నిటు లమ్మా! యేల జాలిం బడన్? ౨౨
మ॥ నరనాథుల్ ఖలు లై పదింబది మదోన్మాదంబునన్ మీఱి భూ
సురసంరక్షణ మాచరింప రనియో? ♦ సొం పేది యవ్విప్రులుం
గర మాయాసముఁ జెందుచుందు రనియో? ♦ గాకున్నఁ జిత్తంబునన్
ధరణీ! యీకరణిన్ దురంత మగుసంతాపంబు నీ కేటికిన్?
గీ॥ తపియింతువా? కలిధర్మానుసారు లై, దర్పించుక్షత్త్రియాధములఁగూర్చి
విలపింతువా? రాష్ట్రముల కుపద్రవముఁగూ, ర్తురటంచుదుష్టభూవరులఁగూర్చి
దుఃఖింతువా? భక్తితోఁ దల్లిదండ్రుల, మన్నింప రనుచు నాత్మజులఁగూర్చి
శోకింతువా? ప్రేమ లేకయే వంచనా, మయు లౌదు రని యాలుమగలఁగూర్చి
సీ॥ దేవుదించెదవా? యశాస్త్రీయవిధుల । నశనపానభోజనశయ్యాసనాంబ
రాభరణమజ్జనాదులనాచరింపఁ । గడఁగుదు రటంచు జీవలోకంబుఁగూర్చి. ౨౩

౧౧౫. మ॥ అవనీ! నీఘనభారమంతయును బా♦యం జేయఁగా మర్త్యుఁడై
యవతారంబు ధరించి డెందమున క♦ళ్యానందముం గూర్చుమా
ధవుఁ డాకృష్ణుఁడు వీడిపోవుట మహా♦దారంబు మోక్షప్రదం
బవగీర్ణంబును నైనతచ్చరితముల్ ♦ ధ్యానించి చింతింతువో? ౨౪

శా॥ ముల్లోకంబులయం దలభ్యము మహా♦మోదప్రదంబుల్ సమ
ద్వల్లీలానిలయంబు నిర్జరగణ♦ స్తవ్యంబు భవ్యంబు నా
త్వల్లావణ్యధనంబు నేఁ డతిబలో♦త్తాలంబు గాలంబుచేఁ
దల్లీ! సర్వము సంగ్రహింపఁబడెనే ♦ దైన్యంబు దైవారఁగన్. ౨౫

క॥ ఇమ్మాడ్కిఁ జిక్కి సగమై । సమ్మోదము వీడు నట్లు ♦ సంభవమగుచున్
నెమ్మదిఁ గలఁచువిచారము । నమ్మా! దయయుంచి తెల్పు♦మంతయు నాకున్. ౨౬

వ॥ అని యిట్లు మాటిమాటి కాదరంబున నడుగుచున్న ధర్మపురుషుం గని భూదేవి యిట్లనియె. ౨౬

మ॥ అనఘా! నన్నిటు గ్రొత్తగా నడిగె దే♦లా? ధర్మముల్ నీ వెఱుం
గని వే మున్నవి? నీకు సర్వమును వి♦జ్ఞాతంబ సౌఖ్యైకవ
ర్ధనముల్ నాలుగుపాదము ల్గలిగి పూ♦ర్వం బొప్పి నేఁ డొంటికా
లను నీ వీగతిఁ గుంటుచుండుటయె మూ♦లం బస్మదీయార్తికిన్. ౨౭

సీ॥ సత్కృప యపరాధ♦సహనభావము భూత, హితవర్తనము బలం ♦ బెవని కమరుఁ
ద్రికరణశుద్ధి యిం♦ద్రియనిగ్రహము జగ,త్సృష్టిసంకల్పము ♦ నెవని కెనఁగు
విషయనిస్పృహతయు ♦ విఫలకార్యనివృత్తి, హేయప్రతిభటత్వ ♦ మెవని కలరు
శౌర్యంబు నప్రధృ♦ష్యత్వంబు వీర్యంబు, నితరానపేక్షత్వ ♦ మెవని కొప్పు
గీ॥ మార్దవంబు శీల♦మహిమంబు సకలార్థ। గౌరవంబు గార్య♦కౌశలంబు
నెవని కడరు నట్టి♦కృష్ణుండు ననుఁ బాసి । యేగె వగవకుందు♦నెట్లు తండ్రీ! ౨౮

సీ॥ కోరినఁ దన్నైనఁ♦గొను మని యిడువాఁడు, లేశంబుఁ గ్లేశంబు ♦ లేనివాఁడు
ఊర్మిషట్కంబుచే ♦ నుమ్మలింపనివాఁడు, ద్వంద్వంబులకును లోఁ♦బడనివాఁడు
శాస్త్రార్థతత్త్వంబు ♦ సంగ్రహించినవాఁడు, మించి సర్వము సయ♦మించువాఁడు
ఆశ్రితానిష్టంబు ♦ లడఁచు జ్ఞానమువాఁడు, నిత్యనిర్మలకాంతి ♦ నెగడువాఁడు
గీ॥ ఎన్నియపచారము లొనర్చి♦యున్నవాని। దలఁప కుపకారలేశంబె♦తలఁచువాఁడు
వినయమున నార్యజనుల సే♦వించువాఁడు కృష్ణుఁ డెడఁబాసె ననుచు దుః। ఖించుచుంటి. ౨౯

సీ॥ పరిభుసభాస్థలములం♦బ్రకటించుసామర్థ్య, మన్నాదిజనిత♦విఖ్యాతశక్తి
ప్రాణంబునకును స్వా♦భావికం బగుసమ,ర్థతయు శాస్త్రీయవా♦క్ప్రత్యయంబు
నత్యంతదురవగా♦హం బైనభావంబు, యశము విక్రమముఁ బూ♦జార్హతయును
మహితదేహాత్మాభి ♦ మానరాహిత్యంబు, నవికార మక్రోధ♦మాత్మసుఖము

గీ॥ నాదిగాఁగ ననంతక♦ల్యాణగుణము।లన్ని యుమహత్త్వమునుగోరునట్టివారి. ౨౯-౩౦
కందఱకుఁ బ్రార్థనీయంబు♦లగుచుఁ గృష్ణు।నందుసత్యంబుగానిత్య♦మమరియుండు.
గీ॥ అట్టిసద్గుణరత్నర♦త్నాకరుండు। కృష్ణుఁ డిప్పుడు నను వీడి♦యేగుకతనఁ
బాపికలిచేత నాక్రమిం♦పఁబడియున్న।జీవలోకంబుఁగనుఁగొన్న♦జింతవొడమ్రు. ౩౧
సీ॥ తాపసోత్తములకుఁ♦దపము సాగ దటంచు, జేజేల మ్రొక్కులు♦చెల్లవంచు
సజ్జనులకు బాధ ♦ సంప్రాప్త మగునంచు, గోవులకు భయంబు♦గూరు నంచు
వర్ణాశ్రమాచార♦పద్ధతి చెడు నంచుఁ, బితృదేవతల కార్తి ♦ పెరుగు నంచు
బాదహీనత నీవు ♦ పడుచుఁ గుందెద వంచు, నధముల కే వశ్య♦నగుదు నంచు
గీ॥ తలఁచుకొన్న గుండె ♦ జలదరించుచునుండె। సంభ్రమంబు సాధ్వ♦సంబునిండెఁ
జివికి చివికి చింత♦చేఁ గ్రుంగవలెఁగాక। యింక నాకు సౌఖ్య♦మేడ తండ్రి! ౩౨
మ॥ కమనీయైకకటాక్షవీక్షణముఁ గాం♦క్షుం జేసి బ్రహ్మాదులే
ప్రమదారత్నము నాత్మయం దిడి తపో♦వ్యాసక్తులై కొల్తు రా
కమలావాసిని యాత్మవాసకమలా♦గారంబు వర్జించి ని
త్యము ప్రేమించుచు శౌరిపాదకమల♦ద్వంద్వంబు సేవించెడున్. ౩౩
మ॥ అరవిందాంకుశవజ్రకేతుముఖరే♦ఖాలంకృతంబై రమా
పరమప్రేమముఁ జూఱగొన్నతనశ్రీ♦పాదారవిందంబులం
బరమానందముతో ముకుందుఁ డటు నా♦పై మోపి క్రీడించి నేఁ
డరిగె న్నాకిఁక నట్టిభాగ్య మెటు సం♦ప్రాప్తించు భావింపఁగన్. ౩౪
మ॥ నరవేషంబున నిందిరావిభుఁ డటుల్ ♦ నాయందు వర్తించుటన్
బరమాశ్చర్యకరప్రభావ మెసఁగన్♦భాసిల్లుచున్ నాఁ కిఁకన్
సరిరా వీభువనంబులెల్ల ననుచున్ ♦ స్వాంతంబునం దెంతయో
గరువం బందుదు నాదుగర్వ మది భ♦గ్నంబయ్యె నీనాఁటికిన్.
మ॥ సతతం బాసురభావపూరితమహీ♦శప్రాపితాక్షౌహిణీ
శతముల్ నా కతిభారమైనఁ దొలచెన్ ♦ సర్వేశ్వరుం డీగతిన్
హతపాదుండవు దుఃఖితుండ వగుని♦న్నాత్మీయసామర్థ్యముం
బ్రతిపాదించుచు నిల్చెయాదవుఁ డనన్♦రంజిల్లి రమ్యాకృతిన్. ౩౫
ఉ॥ ఆదరహాసభాసురముఖాంబుజమ్ముం గని యామనోహ్లా
హ్లాదకరావలోకనము ♦ లారసి యాఁయుధరీకృతామృతా
పాదితమాధురీమధుర♦భాషితముల్ విని తాల్మిఁ దూలగా
యాదవకాంతలెల్ల హరి♦కాత్మసమర్పణ మాచరింపరే॥ ౩౬
చ॥ అడుగులు మోపి నాపయి మ♦హాత్ముఁ డతండు చరించుచుండుట
ప్పుడు గడుఁ గౌరవశ్యమున ♦ బొందుచు మైఁ బులకాంకురంబులు
ట్లడరుసమస్తసస్యనివ♦హంబులతోఁ దులదూగుచుండు ఁ

య్యొడయని బాసి యేసతి వి♦యోగభరంబు భరింపఁజాలెడున్? ౩౬

వ॥ అని యివ్విధంబున వృషభగోరూపంబులను ధరించి ధర్మదేవుండును భూదేవియును బ్రాక్సరస్వతి యనం బరఁగు ప్రభాసతీర్థంబున సంభాషించుచుండ నాసమీపంబునకు మహాధనుర్ధరుండును, ధర్మపరిపాలకుండును నైనపరీక్షిన్మహీవల్లభుండు విచ్చేసె నప్పుడు. ౩౭

౧౭ వ యధ్యాయము.

క॥ అమలిన మృణాళనాళము। క్రమమున నతిధవళమగుచుఁ ♦ గష్టుఁడు శూద్రా
ధముఁ డగసి తన్న నెవ్వఁగఁ। గుమిలి తపింపఁగ నెఱేఁగు ♦గోమిథునంబున్. ౧

సీ॥ అధమాధముఁడు దండ♦హస్తుఁడై యెప్పుడు, చెందునో యని భీతి♦ జెంది చెంది
కఠినమహాత్వదా♦ఘాతంబు నోర్వక, బడిబడి మూత్రంబు ♦ విడిచి విడిచి
దేహంబునం దెల్లఁ ♦ దెగఁ జెమ్మటలువోయ, నెడనెడ గడగడ ♦ వడఁకి వడఁకి
పడుచు లేచుచు మూఁడు♦పాదంబులున్న బోవ, భూమిపై నొంటికా♦లొప్పి నొంపి

గీ॥ యొక్కరీతి నశ్రు♦తోలుక దిక్కేది సం।తాపతప్తమగుచుఁ ♦ దల్లడిల్లు
వృషభరాజమును న♦రేంద్రలక్షణములం। దాల్చి శూద్రుఁ డగసి♦తన్నె మఱల. ౨

ఉ॥ ఆమదమత్తుఁ డంత వెను♦కాడక యశ్రులు జాలువాఱ నె
మ్మోమును గంప మొందు తను♦వుం దృణముం దినఁ జూచు నాల్కయుం
గా, మొఱవెట్టుచుం బడలి♦కం గృశియించు వివత్సధేనువున్
వామపదంబుచే నపుడు ♦ వచ్చి పడిం బడఁదన్నె దుష్టుఁడై. ౩

శా॥ హంకారంబున సాధుజంతువుల ని♦ట్లత్యంతగర్వంబు ని
శ్శంకాటోపము నుద్ధతాచరణముం ♦ సంధిల్ల బాధించు రా
జాంకాలంకృతుఁ గాంచి భూపతి ధను♦ర్జ్యావల్లరీఝల్లరీ
టంకారంబులు దిగ్గజశ్రుతుల కా♦టంకంబుఁ గల్పింపఁగన్. ౪

క॥ బంగారు పరికరంబుల। రంగారు రథంబు నెక్కి ♦ రాజేంద్రుం డు
ప్పొంగుచుఁ బలికె జలధరా।భంగురగర్జాగభీర ♦ పటువాక్యములన్. ౫

శా॥ సప్తద్వీపపరీవృతాఖిల మహా♦రాజ్యచక్రమ్ము మద్భుజా
గుప్తంబై కొమరారుచుండ బలిమిం ♦ గ్రూరుండవై దుర్బలా
వ్యాప్తాంగంబగు సాధుజంతుచయముం ♦ బాధింతు విబ్భంగి సం
ప్రాప్తించెన్ లయకాలుఁ డట్టు లిదిగో ♦ పౌరవ్యుఁ డో దుర్మతీ! ౬

ఉ॥ దండినటుండువోలె మెయిఁ ♦ దాల్చిన వేసము నంచి చూడ భూ
మండలనాథుఁ డట్లు, నతి♦మానుషభంగి నొనర్చు ధార్ష్ట్యముల్,
గండతనంబు గర్వమును ♦ గన్న ద్విజేతరుఁడట్లుఁ దోఁచె దె
వ్వండవు నీవు నీవిధముఁ ♦ బల్కుము సర్వము మాకు దుర్మతీ!

ఉ॥ మొండుగ ధర్మము న్నిలిపి ♦ మేదిని వీడి జనార్దనుండుఁ బా

ర్థుండును బోవ సాధువులదోష మొకించుకయైనఁ గానరా
కుండ నకారణంబ మద ♦ ముప్పతిలన్ బరిహారింతు విట్లు వ
ధ్యుండవు గాన ని న్నిపుడె ♦ దుస్మద నీబలగంబు లార్వఁగన్. ౬

వ॥ అని యిట్లు భర్త్సించుచుఁ బరీక్షిన్మహేంద్రుండుతనసమక్షంబున నత్యంతబాధానుభవంబునంజేసి పరితపించువృషభముం గని కనికరంబు జనింప సమీపించి లాలించుచు ని ట్లనియె. ౭

మ॥ రమణీయంబు మృణాళనాళమువలెన్ ♦ రంజిల్లు నీమ్మేను పా
దములు న్నాలుగు నుర్వి మోప కిటు లత్యంతంబు సంతప్తచి
త్తమునం బోయెద నొంటికాల నకటా ♦ దర్పించి యేమానవా
ధముఁడాపంతయు జాలి లేక యిటు బాధం గూర్చె గోరాజమా!

క॥ నీ వెవ్వండవు ధర ని(చ్ఛావశమున వృషభమగుచు ♦ సంచారంబుం
గావింపఁ గోరి తిరిగెదు । దేవుండ వటంచుఁ దోఁచుఁ ♦ దెలుపుము మాకున్.

ఉ॥ ఎన్నఁడు నెట్టియాపదయు ♦ నెవ్వరికిం బొనరింప వక్కటా
కన్నుల నీరు కాలువలు ♦ గట్టఁగ నొట్టిపదంబుతోడ ని
ట్లున్ననినుం గనుంగొనిన ♦ నో వృషభోత్తమ! మాకు ఖేద ము
త్పన్నమగున్ దురాత్ము నిదె ♦ పట్టి వధించెద నూఱడిల్లుమా.

ఉ॥ పౌరవవంశసంభవనృపాలభుజాపరిరంభణాఢ్యయై
భూరితరప్రమోదమున ♦ బొందెడు నీధరయందు నీవుగో
కేరును నింతకాల మొక ♦ హీనుఁడు దమ్ముఁ దపింపఁ జేయఁ గ
న్నీ రిడియుండలేదు మది ♦ నెవ్వగ దీరెడు నీకు నీపయిన్. ౯

చ॥ కడకొని నీపదత్రయముఁ ♦ గొట్టియ పట్టిన యద్దురాత్ము ని
ప్పుడ దునుమాడుదున్ గరముఁ ♦ బొంపిరివోవుచు నేడ్చుచున్న నీ
యశ్రు లుడిగింతుఁ గన్గొనల ♦ నశ్రువు లేటికిఁ జార్చె దింక నిన్
నడుమవగఁజేయుదుం గనుము ♦ నాలుగుపాదములన్ వృషాధిపా!

వ॥ అని యూరడించి పరమదయాపరుం డైన యప్పార్థివోత్తముం డనంతర మత్యంతముం బరిదేవనం బొనరించు గోమాతం గని యి ట్లనియె.

క॥ ఏతావన్మాత్రమె, నీ । కేతావున నింక నెపుడు ♦ నెకష్టము ను
ద్భూతంబుగాదు గావున । మాతల్లీ! యూరడిల్లుమా యుల్లమునన్.

మ॥ తనరాజ్యంబున దుర్జనుల్ ప్రజకు బాధం గూర్చి వేధించుచుం
డినచందంబు నెఱింగి క్రూరజనులన్ ♦ శిక్షించి సన్మార్గులన్
మనుపంబోక మదోద్ధతిం బరఁగుభూనాథుండు సౌభాగ్యమున్
ధనముం గీర్తియు నాయువుం జెడఁ దుదం దప్పుం డగుం దల్లిరో! ౧౦

మ॥ జననీ! దుష్టులు పాపవర్తనులు నీచస్వాంతు లార్యేతరుల్

ఘనులన్ శిష్టుల సాధులన్ విబుధులం ♦ గష్టంబుపాల్సేసినం
గని రక్షించుట మాకు ధర్మహితమా ♦ కర్తవ్య మారీతిఁ జే
యనిచో ధారుణి నింక మా బ్రతుకు లే♦లా? నిప్పులం గాల్పనా? ౧౧

ఉ॥ సఖ్యముఁ గూర్మియుం దయయు ♦ సంధిలఁగాఁ బ్రజ నేలుచుంటయే
ముఖ్యము రాజలక్షణస♦మూహ మునం దటు గానిచో నృపా
భిఖ్య కనర్హుఁ డల్లపృథి♦వీతలనాథుఁ డెఱుంగుడుం బ్రజా
సౌఖ్యమె రాజుజీవితము ♦ సంతతముం బలుమాట లేటికిన్.

క॥ కావున నీభూతద్రో। హావిలమత్తుం దురాత్ము ♦ నధమాధము దు
ర్భావుని వధింతు నిదె యే।లా వెఱవ ఖలాంతకుండ ♦ నగు నే నుండన్.

వ॥ అని యిట్లు పలికి పరమదుఃఖదుఃఖి యగు నప్పాండవపౌత్రుండు వెండియు వృష
భంబున కిట్లనియె. ౧౨

మ॥ అవని న్నాలుగుపాదముల్ నిలిపి యొ♦య్యారంబు దీపింప ని
త్యవిహారం బొనరింపఁగాఁ దగుదు నీ♦ వ్యా[illegible]
యవినీతుం డధముం డనార్యుఁ డదయుం♦డై యుష్మదంఘ్రిత్రియం
బు వినష్టం బొనరించెఁ దెల్పు మిదె య♦మ్మూర్ఖున్ విదారించెదన్.

మ॥ పరిపూర్ణం బగుభక్తిఁ గృష్ణు నెడఁదన్ ♦ భావించి సేవించి త
త్కరుణావర్ధిత సౌఖ్యసంపదలతో ♦ దైవారుమారాజ్యమం
దురులం గన్నుల నీరు నద్దుకొను చీ♦యోజన్ నిరానందు లె
వ్వరు నుండం దగ దూఱటం గను మిఁకన్ ♦ భద్రంబు నీ కయ్యెడున్.

క॥ నినువంటి నిరపరాధుల। ననయము బాధించి యిట్టు ♦ లపరాధంబుం
బొనరించువాఁడు దుర్జ్ఞ। వనుండు వధ్యుండు వాఁ డ♦వశ్యము మాకున్. ౧౩

క॥ ఆపాపి నీ కొనర్చిన। యీపాదత్రితయభంగ♦మిత్తరిఁ బాండు
క్ష్మాపాలవంశ్యరాజమ।హాపాండురకీర్తి భంగ♦మగుఁ దెలియంగన్.

చ॥ ఎచట నొకింత కీఁడు ఘటి♦యింపక పచ్చికతోనె తృప్తిఁ గాం
చుచు నదులందు స్వచ్ఛమగు ♦ తోయముఁ ద్రావుచు లోకసేవఁ జే
యుచుఁ దగ సస్యసంపదకు ♦ నూతయనం దగునీకు నిట్లు మూఁ
డుచరణముల్ హరించిన జ♦డున్ వధియింపుము మేలు గల్గెడున్.

ఉ॥ పాడి దొఱంగి యింతయుఁ గృ♦పామహిమంబును ధర్మమార్గముం
జూడక నిర్నిమిత్తముగ ♦ శుద్ధమనస్కుల కెగ్గు సేయ నె
వ్వాఁడు మదోద్ధతుండగుచుఁ ♦ బాలుపడున్ విను మెన్నఁడేనియున్
గూడియె తీరు నావలన♦ఘోరతరంబు భయంబు వానికిన్. ౧౪

మ॥ అపరాధం బొకయించుకంతయును జే♦యంబోనిశుద్ధాత్ములన్
విపరీతాచరణప్రవీణుఁడగుచున్ ♦ వేధించు నే ధూర్తుఁ డ

యవ్యపరాద్ధుం డధముం డమర్త్యుఁ డగుఁగాక స్మత్కరాగ్రస్థితో
గ్రపరితాసిఁ గడఁగి తద్భుజములన్ ఖండింతు నుద్దండతన్. ౧౧

క॥ అనఘాత్ముల రక్షించుటయును దుర్మతులైనజనుల నొంచుటయును బ్రా
క్తనధర్మము స్థాపించుటయును నెప్పుడుఁ బరమధర్మ ముర్వీశులకున్.

గీ॥ ప్రజలఁ బాలించుటయుఁ జోరశత్రుపార్థివులకు ధర్మవిహితంబులైనకృత్యములు రెండు
చెనఁటుల నధర్మపరుల శిక్షింపుటయును [illegible] శాస్త్రులగువారి భయముఁ బోకార్చుటయును.

వ॥ అని యిట్లు [illegible] కారుణ్యంబున నాదరించి సంభాషించుచున్న పరీక్షిన్నరేంద్రు
[illegible] వృషభరూపధారి యగు ధర్మపురుషుం డతని నభినందించుచు నిట్ల
నియె. ౧౭

ఉ॥ దండితదుష్టదైత్యుఁ డగు తామరసాక్షుఁడు భక్తవత్సలుం
డొండు వచింప కెవ్వరికి నోత్కరముం గొని దూతయయ్యె న
ప్పాండవవంశమందుఁ బ్రభవంబును గాంచిన మేటిరాజమా
ర్తాండుఁడ వార్తకోటి కభయం బిడె దిట్లనురూపపద్ధతిన్.

క॥ అరయఁగ నెవ్వనివలనన్ ధర నెప్పుడు దుఃఖకారణంబులు వొడమున్
నరనాథ! నిక్కముగ నాపురుషు నెఱుంగము గర్థంబు ముగ్ధులమగుచున్. ౧౮

క॥ ఇల నట్టిదుఃఖకారణములఁ గూర్చి విభిన్నవాక్యముల మోహితులై
పలువురు పలువిధముల నెదఁదలఁపఁగ నిదియేయటంచుఁ దగు నెటు దెలుపన్.

సీ॥ ఎంచిచూడఁగ నాత్మయే కారణము దుఃఖములకంచుఁ గొందఱు పలుకుచుందు,
రెపుడు జీవాదృష్టమే కారణము దుఃఖములకంచుఁ గొందఱు పలుకుచుంద్రు
ప్రాచీనకర్మోత్కరమె కారణము దుఃఖముల కంచుఁ గొందఱు పలుకుచుంద్రు
ప్రాకృతంబగుస్వభావమె కారణము దుఃఖములకంచుఁ గొందఱు పలుకుచుందు.

గీ॥ రీశ్వరుం డొకండె యెల్లప్పుడు ఘటించుచుండు దుఃఖములకు నూహసేయఁ
గాఁ బ్రధానమైన కారణం బని కొందఱాడుచుందు రుర్వరాధినాథ. ౧౯

గీ॥ ఎన్నయు వాక్కుచేత నిద మిత్థమని నిర్ణయింపరాక యూహకెందు నంద
రాక యుండు నేగియో కారణంబు దుఃఖాళి కంచుఁ గొంద ఱాడుచుంద్రు. ౨౦

క॥ ఈదుఃఖకారణములం దేదియు నిశ్చితముగా గ్రహింప వలనుగా
దాదట దమతమయభిమానాద్యుల్లపే దీనివిశ్వయము సేయఁదగున్.

క॥ క్షితినాయక! కావునఁ బ్రస్తుతమిం చందమున మాకుఁ దొడరినదుఃఖో
న్నతికిం గారణ మీవే। యతిసూక్ష్మం బైనబుద్ధి నరయుఁగవలయున్.

వ॥ అని పలుకు ధర్మపురుషువాక్యంబు లాకర్ణించి సమాహితమనస్కుండై తదభి
ప్రాయంబు సర్వంబు నిశ్చయించి యానందాశ్చర్యంబు లుప్పతిల్ల నవ్వ డమ్మ
హీవల్లభుం డిట్లనియె.

చ॥ అతులితదివ్యధర్మనివహంబు సమస్తము నీ వెఱుంగు దీ [illegible]

గతి వృషభస్వరూపమును ♦ గైకొని వర్తిలుచున్నాఁడు ధర్మదే
వత, వటు గాకయున్న వృష♦భం బది యెక్కడ ధర్మబోధనాం ౨౨
కితవచనామృతంబు నోలి ♦ కించుటయెక్కడ చోద్య మత్యుగ్రుల్.

క॥ ఆపద యెంతయు నివ్విధిఁ । బాపించినఁ గారణంబు ♦ బలుకవయితి వా
హా! పరితాపముఁ గూర్చి సమీరాపరంబునఁ బాపకారి ♦ మెలఁగుచునున్నల్.

చ॥ కడఁగి యధర్మకారి యగు ♦ కష్టునకే నరకాదిబాధ ల
య్యెడు నటే యరయ్యధర్మ 'మిద♦మిత్థ' మటం చెఱిఁగించువానికిం
గడకొను నట్టికష్టములు ♦ గావున నీపరితాపకారణం
బడిగినఁ జెప్ప వైతివి హృ♦దంతరమందు నెఱింగియుండియున్.

ఉ॥ స్వల్ప మెఱుంగుజంతువుల ♦ వాక్యములున్ హృదయంబులున్ జగ
త్కల్పనరక్షణప్రళయ♦కారణ మైనమురారిదివ్యసం
కల్పము నెఱ్ఱుఁగు నటు ♦ గావున నేను సధర్మకారిగాఁ
దెల్పుట పాడిగా దనుట ♦ తెల్ల మగున్ భవదీయ [illegible]. ౨౩

గీ॥ తెలిసెనయ్యా ధర్మ♦దేవత వీ వట్లు । గాన నీకుఁ గలుగు ♦ కార్శ్యమూఁడ
శంక లేదు లోక♦సామాన్యవృషభపా।దములు గావుసుమ్ము ♦ ధర్మపురుష! ౨౪

గీ॥ తపముశౌచంబుదయయుస♦త్యంబు నాఁగఁ।దనరుచుండును నీకుఁ బా♦దములు నాల్గు
స్మయమునంగంబుమదమునాఁజనునధర్మ।కాంశములచేతమూఁ డం♦ఘ్రులడఁగెనందు

గీ॥ మూఁడు పాదంబు లీక్రియఁ♦బోఁ జతుర్థ। పాదమగునత్యమును గూఁడఁ♦బాపమూఁడు
కలియనత్యంబు చేవృద్ధిఁగాంచిమించి। నాశ మొనరింప నెంచుచు♦న్నాఁడు నేఁడు. ౨౫

క॥ భూదేవిగాని ధేనువు।గా దీయమ కలిని బ్రజలు ♦ కలుషీతమతులై
పోదు రని నేఁడు వంతకుఁ । బాధై యొనరించు నిట్లు ♦ పరిదేవనమున్. ౨౬

చ॥ కలుషమనస్కు లౌనృపుల ♦ గండడఁగించి స్వకీయభారముం
దొలఁగఁగఁ జేసి యున్న దయ♦తో నవతారము చేతఁ బ్రియంబుఁ జేతుఁ గ్రిం
పలరఁగ శంఖచక్రకలి♦శాంకుశకల్పకముఖ్యదివ్య రే
ఖలఁ దగుపాదముల్ నిలిపి ♦ కౌతుక మెంతయుఁ గూర్చె నీమెరుల్.

ఉ॥ అట్టి మనోహరుండు నళి♦నాక్షుఁడు దగ్ విడనాడి పోవగాఁ
జెట్టలు సంకరులై నృపతి♦చిహ్నములం ధరియించి బాధలం
బెట్టెడు నంక న న్ననుభ♦వించెద రం చని మందభాగ్య నా
నిట్టులు పృథ్వి శోకాభరణో♦మెంతయుఁ గన్నుల నీరుఁ దెచ్చెనున్. ౨౭

వ॥ అని యిట్లు గోవృషభరూపధారు లైనధారుణీ ధర్మపురుషుల నుదారవాక్యంబుల
నాదరించి యమ్మహీనాథుండు నానావిధంబు లైనదుర్మతంబులకు నధర్మంబుల
కును మూలకందం బైనకలిపురుషుని కంఠంబు నుత్తరించుటకుఁ గరంబున ఖడ్గం
బును గ్రహించినం గని కరంబు భయంబునం గంపించుచు పాదంబుల రాజులాంఛ

నంబులను విసర్జించి యమ్మహారాజుపాదపద్మంబులం బడిన నంత. ౨౮-౨౯

గీ॥ పాదపతితుఁ డైన ♦ పతితాత్ము నా కలిం। గని దయార్ద్రసంబు ♦ గడలుకొనఁగ
దీనవత్సలుండు ♦ మానవేంద్రుఁడు వీరా।వరుఁడు చంపకిట్లు ♦ పలికె నగుచు. 30

మ॥ విహితాచార్యుఁ డవక్రవిక్రమకళా♦విఖ్యాతుఁ డస్మత్పితా
మహుఁ డయ్యర్జును నార్జితాంచితయశో♦మాహాత్మ్యముం బూని య
ద్వహమున్ వృద్ధి యొనర్చు నాకథ భయం♦బా వంతయున్ లేదు నీ
కహహా, యంజలి దోయి లింతు కపట ♦ వ్యాపారముల్ సేయుచున్. 31

ఉ॥ తత్పరబుద్ధి ధార్మికపథం బణుమాత్రము వీడ కిట్లు ల
స్మత్పరిపాలితంబును బ్రశస్తసమృద్ధము నైనభూమి నా
ద్యప్పద మెంతమాత్రమును ♦ వర్ధిక మొప్పి చరింప సంతతా
పత్పరికల్పనాత్ముఁడవు ♦ పాపమయాత్ముఁడ వీవు దుర్మతీ! 31

ఉ॥ క్రమ్మి నృపాలదేహముల ♦ గ్రాలెడు నీవెనువెంటనే యస
త్యమ్మును లోభమున్ బగయు ♦ దంభము శాఠ్యముఁ గ్రోధమున్ మహా
ఘమ్మును నిర్దయున్ బహుళ♦గర్వము మాయయుఁ జోరవృత్తి పె
ద్దమ్మయు మున్నుగాఁగల య♦ధర్మములన్నియు వచ్చి చేరెడిన్. 32

కం॥ పావనమై ధర్మమునకుఁ । దావలమై సత్యమునకుఁ ♦ దానకమై భ
ద్రావహమై యొప్పెడు బ్రహ్మావర్తం బిద్ది దీని ♦ నల్లవి పొగడన్. 33

కం॥ విజ్ఞానమూర్తులు మహా । యజ్ఞానుష్ఠానవిదులు ♦ నగుముని లిచటన్
యజ్ఞము లొనర్చుచుందురు । యజ్ఞేశ్వరుఁ డైనవిష్ణు♦ నారాధింపన్.

సీ॥ ఆరాధనీయు లై♦నట్టియగ్నీంద్రాదు, లెవనిశరీరమై ♦ యొసఁగుచుందు
రప్పరమాత్మ స♦ర్వాధ్వరఫలదాత, శౌరి యీరీతి య♦జ్ఞములచేత
నారాధితుండయి ♦ హర్షించి స్థావర, జంగమంబులయంత♦రంగమందు
బహిరంగమందును ♦ వాయువువిధమున, వ్యాపించి సంపూర్ణుఁ♦డై సతంబు

గీ॥ ధారకుఁడు శాసకుండు నా♦త్మయును నగుచు। నట్టులారాధన మొనర్చు♦నమ్మహాము
నీంద్రులకునీప్సితార్థము♦లెల్లఁ గూర్చు। కరుణ నవసానమందు మోక్షము నొసంగు నెర

కం॥ కావున నద్ధర్మబంధుఁడ । నావిలమా ద్రిపి ఖలుండ♦ నగు నీవు నిజం
గా వల్లదు గడియయును బ్రహ్మావర్తమునందు నుండ♦ నైన దురాత్మా! 35

వ॥ అని యివ్విధంబున

ఉ॥ విందుమనంబులో దయఁ గరు♦ణించి నృపాలుఁ డనుజ్ఞ నీయఁగా
నాం డా కచేష్టయుం జలుప♦నోపక యేపు దొలంగి కుందుచున్
దండధరుండు బోలె భయ♦దం బగుఖడ్గముఁ ద్రోసియున్న యా
ఖండలపుత్రపౌత్త్రుఁ గని♦కంపమునన్ దగిలి భీతచిత్తుఁడై.

మ॥ బెడిదంబౌనడిదంబుఁ బూని పరిశయ్యా♦భీల్యాంతకుండో, యనన్

గడు భీతిం గలిగించుచుండెదునినుం♦గన్గొన్నమాత్రంబునన్
వడఁకున్ దేహము గుండియ ల్వగిలెడున్ ♦ వాక్యంబు రాదయ్యె, నె
క్కడకుం బోవుదు నేడ నుందు నకటా ♦ కౌరవ్యచూడామణీ. ౩౬

క॥ మందుఁడను హీనుఁడను నను । మ్రందింపకు నాదొసంగు ♦ మన్నింపుము నీ
వెందుండు మనిన నీయా । జ్ఞం దల నిడి యుందు నంఘు♦సంతత మధిపా!

గీ॥ ఎచట నెచట వసింతు నే♦నచట నచట । భూరిభయదమహాధను♦ర్ధారివగుచు
నడరునిన్ను సమక్షము♦నందుఁ గాంచు। చుండెదనుగాక స్వేచ్ఛ మై♦నుండనింక.

గీ॥ చంపకుము చంపకుము నన్ను♦సంతతంబు । నీయనుజ్ఞను బాలింతుఁ♦జేయ నింక
నిందుసంచారమకట! నా♦కించుకంత।నిలువనీడ యొసంగుము ♦నృపవరేణ్య! ౩౮

వ॥ అని యిట్లు ప్రార్థించునక్కలిపురుషున కప్పుణ్యపురుషుండి ట్లనియె. ౩౯

సీ॥ మోసమే జీవనం ♦ బుగఁ బాపవృత్తులై, యశ్రాంతమును జూద♦మాడుచోట
మద్యపానంబుచే ♦ మత్తెక్కి దేహము, నరయక తైతక్క ♦ లాడుచోట
సిగ్గుఁ బోవిడి పర♦స్త్రీపురుషు లధర్మ,రీతి సంగమ మొనరించు♦చోట
స్వార్థపరాయణు♦లై దయాశూన్యులై, యన్యులహింసించు♦నట్టిచోట

గీ॥ నిలచియుండు మెపుడు ♦ నీ వీచతుర్విధాఽ।ధర్మసహితము లగు♦తావులందుఁ
బ్రార్థనంబుఁ జేసి♦ప్రాణంబులను నిల్పు।కొంటి వింకఁబొమ్ము♦కుత్సితాత్మ! ౩౯

వ॥ అని పలికి యింకనుం గొన్ని ప్రదేశంబులను దయసేయు మని మఱి మఱి విన
యంబునం బ్రార్థించిన నప్పరీక్షిన్నరేంద్రుండును హిరణ్యంబును గామక్రోధ
మదంబులును ననత్యవైరంబును నివాసభూములుగా నిర్దేశించి పొమ్మ్మా తావు
లం దక్క తక్కినచోటుల నిలువ వల దని శాసించినం గంపించుచు సకల
పాపస్వరూపుం డైనయక్కలిపురుషుండును దచ్ఛాసనంబును శిరసావహించి
యాస్థలంబులంద నివసించుచుండె న ట్లగుటం జేసి. ౩౯-౪౦

సీ॥ ఆస్థలంబున మహి♦తాత్ములార ! యధర్మ, సంభవం బగుకలి ♦ సంచరించుఁ
గావున నాత్మస♦త్త్వాంఛ యొనరించు, వాని శాతావున ♦ వలదు నిలువ
నిలిచినయెడల వా♦నికి నిశ్చయముగ నం,తంబున స్థావర♦త్వము ఘటించుఁ
బ్రజలఁ గాపాడుభూ♦పతి విశేషించియు, ధర్మంబునఁ జరింపఁ♦దగును గాన

గీ॥ నట్టిచోటుల వర్తించు ♦ టనుచితంబు । ప్రాతలేంద్రుండు ధర్మమా♦ర్గంబు విడిచి
యట్లు నడచిన నాతని ♦ ననుసరించి । యట్లు నడచుచుఁ బ్రజనాశ♦మందుఁదుదకు. ౪౧

వ॥ ఇట్లు కలినిగ్రహంబుఁ గావించి వృషభరూపధారి యైనధర్మపురుషునకుం గోల్పో
వడిన తపశ్శౌచదయాఖ్యపాదత్రయంబుఁ గ్రమ్మఱ ననుగ్రహించి గోరూప
ధారిణి యగుభూదేవి కమందానందంబు ననుసంధించి యమ్మహీవల్లభుండు. ౪౨

గీ॥ గహనమున కేగుచుం బితా♦మహుఁడు ధర్మ।తనయుఁడిర్మలిఁ దన కిచ్చి♦చనినసార్వ
భౌమసింహాసనంబునఁ♦బ్రాభవంబు।గ్రాల నివసించి విపులవి♦ఖ్యాతిఁ గాంచి. ౪౩

గీ॥ సార్వభౌమలక్ష్మి ♦ సమకూర నాపరీక్షిన్మహీమహేంద్రుఁ ♦ డున్మదారి
మూకలెల్లఁ గొలువ ♦ మొన్న మొన్నటి దాఁకఁ గరిపురంబునందుఁ ♦ బరగుచుండె
ఉ॥ ఇట్టిమహానుభావుఁడు ము ♦ నీశ్వర! యయ్యభిమన్యుపుత్త్రుఁ డి
ప్పట్టున నమ్మహీశ్వరుని ♦ భౌతికదేహము లేకయుండినన్
గట్టడ జెల్లుచుంటఁ గలి ♦ కంపము నొందుచు నిందుఁ జేరరా
డిట్టులు విఘ్నబాధఁ బడ ♦ కీ రొనరింతురు దాన సత్త్రముల్. ౪౫
క॥ ఘనసారము పేటికఁ గ్రొ ♦ న్గొన డాకుండినను గుబులు ♦ కొని పరిమళ మె
ట్లనయంబుఁ బర్వు నటు ల ♦ య్యనఘుఁడు గనరాకయున్న ♦ నాజ్ఞ వెలుంగున్.

౧౬ వ యధ్యాయము.

వ॥ అని పలికి సూతుండు వెండియు ని ట్లనియె. ౧
క॥ మునివర్యులార! కలుషా ♦ త్మ నధర్మప్రభవు దుష్టు ♦ దుర్వృత్తు గలిన్
మునుకొని దర్ప మడంచిన ♦ యనఘుఁ బరీక్షిన్నరేంద్రు ♦ నలవియె పొగడన్. ౧
మ॥ జననీగర్భమునన్ వసించుతఱి నం ♦ చద్రోణపుత్త్రోద్ధతిన్ దాదోణనం
దనుబ్రహ్మాస్త్రప్రభవానలోగ్రశిఖలన్ ♦ దగ్ధాంగుఁడయ్యున్ మృతిం
గన కాభూరమణుండు ప్రాణములతోఁ ♦ గ్రాలెన్ మహాశ్చర్యపా
వనలీలామయుఁ డైనకృష్ణునికృపా ♦ వాల్లభ్యలాభంబునన్.
శా॥ ఆనందంబునఁ గృష్ణునందు హృదయం ♦ బర్పించి విజ్ఞానియై
ప్రాణోన్మూలకవిప్రశాపవచనో ♦ ద్యత్తక్షకక్రూరదం
ష్ట్రానిర్ముక్తమహాహాలాహలము తీం ♦ డ్రించబై విడంబింప నా
భూనాథుం డొకయింతయుం గొనఁ డహా! ♦ మోహంబు దేహంబునన్. ౨
గీ॥ అరసి దేహంబునందు దే ♦ హానుబంధులందు సంబంధమును విడ ♦ నాడి శుకుని
గురునిగ గ్రహించితనకళే ♦ బరము విడిచె గాంగతటమున హరిభక్తి ♦ కలితుఁ డగుచు. 3
గీ॥ భగవదాస్తిక్యమెఱిఁగినవారు మోహ ♦ మొందరిఁకఁ దత్పదాంబుజయుగము గొలుచు
వార్తుఁ దత్కథామృతమాను ♦ వారు నెట్లు కలఁకఁ జెందుదు రవసాన ♦ కాలమందు ౪
గీ॥ కలి యిలఁ బ్రవిష్టుఁడయ్యు ని ♦ స్తులచరిత్రుఁ డా పరీక్షిత్తు పాలించు ♦ నంతవఱకు
నతనియానతి వర్తించు ♦ నంతవఱకు జగతిఁ దనయిచ్చఁ దిరుగన ♦ శక్తుఁ డయ్యె. ౫
క॥ ఏనాఁడు వీడె శ్రీభగ ♦ వానుఁడు లీలార్థ మవనిఁ ♦ బడసిన నెమ్మే
నానాఁడె యిందుఁ బాపా ♦ జ్ఞానాధర్మాత్ముఁ డైన ♦ కలి చొఱఁబాఱెన్. ౬
౧౧౬ చ॥ హరిభజనాదికర్మనివ ♦ హం బచిరంబ ఫలించు నంచు దు
ర్భరతర పాపకర్మవిస ♦ రంబు చిరంబు ఫలించు నంచు ము
మ్మరుఁ గలిఁ ద్రుంపఁడయ్యె నృప ♦ చంద్రుఁడు తేనియఁ గ్రోలి పుష్పముల్
విరవిరఁ ద్రెంపఁ బోనిమద ♦ భృంగము చందమునన్ గుణజ్ఞుఁడై. ౭
చ॥ అనఘుఁడు నవప్రమత్తుఁడగు ♦ నట్టివివేకి కడన్ భయంబునన్

జెనఁటి ప్రమత్తుఁ డౌనరుని ♦ చెంగట శౌర్యమునన్ మెలంగుఁ గ్రి
క్కునఁ గలి యప్రమాదమునఁ ♦ గూడినఁ గొఱ్ఱెలఁ జేరఁబోక, మైఁ
గనక చరించు మేషమును ♦ గాంచి హరించు వృకంబుచాడ్పునన్,

క॥ అదిగావునఁ గలి యుండిన। నొదవదు హాని యని చంప♦నూహింపఁడు భూ
తదయాపరుఁడు మహాత్ముఁడు। మదమును మాత్రము హరించి♦మన్నించెఁ దగన్.

వ॥ అట్లగుటం జేసి కలిప్రవేశంబున విశిష్టకర్మంబులు నష్టంబు లగు నని శంకింప
వల దని పలికి సూతుండు మఱియు నిట్లనియె. ౭

ఉ॥ ఆమహితానుభావుమహి♦మాతిశయం బది యిట్టి దిందు ల
క్ష్మీమహిళామనోహరవి♦చిత్రకథామృతమాధురీయుతం
బై మహనీయ మైన తదు♦దార పవిత్రచరిత్రమంతయున్
ధీమణులార! మీ రడుగఁ ♦ దెల్పితిఁ దోఁచినవట్టు మీకృపన్. ౮

క॥ సంతాపహారి యగుభగ।వంతుని చరితంబు వినియు ♦ వర్ణించియు సం
భ్రాంతిఁ దొలఁగించుకొనఁ దగు।నింతకు మించిన యుపాయ♦మెయ్యది యొకటన్. ౯

క॥ శ్రీమన్మంగళగుణలీ।లామాధుర్యంబు నిష్క♦ళంకము నగు శ్రీ
దామోదరు చిత్రచరి।త్రామృతమంతయును గ్రోల♦నగు సాధులకున్.

వ॥ అని యివ్విధంబున నిజవచనామృతధారల నానందసాగరంబునం దేలించుచున్న
పౌరాణికోత్తముం గాంచి శౌనకమునీంద్రుం డిట్లనియె.

చ॥ మరణభయంబునం బడిన♦మాకు సమంచితసౌహృదంబునన్
నిరవధికంబు నిర్మలము ♦ నిత్యమునై యలరారు నిందిరా
వరుని కథాసుధారసముఁ ♦ బానమొనర్చి సుఖించి ధన్యతం
బరఁగ నుపన్యసించితి వ♦భంగురమంగళమంజులోక్తులన్. ౧౦

క॥ పౌరాణికోత్తమా! మహో।దారగుణాభరణుఁడవు మ♦హాత్ముఁడవు కృపా
వారాశి వీవు ప్రత్యుప।కారము నీ కేమి సేయఁ♦గలము తలంపన్. ౧౧

చ॥ సరసవచోధురీణ! బహు♦జన్మజరామరణాదిరూపదు
ర్భరభవతాపమంతయును ♦ బాయఁగ శ్రీరమణీమణీమనో
హరు చరితప్రసంగముల ♦ నందఱిఁ దన్పుచు నిట్లు పెక్కువ
త్సరములు గీర్తియున్ సుఖము ♦ శాంతియుఁ జేకుఱ వృద్ధిఁ గాంచుమా.

చ॥ భవభయముం దొలంపవు శు♦భం బొనఁగూర్పవు విశ్వసింపరా
నివి మఖకర్మ లంచు మది ♦ నెంచక యజ్ఞులమై దిగంతర
ప్రవితతభూరిధూమమున ♦ భ్రమందుచునుండిన మాకు సాధుపుం
గవ! యిట నీ వొనర్చు నుప ♦ కారము నెంతని యెన్నఁజాలుదున్. ౧౨

సీ॥ కేవలముఁ గర్మజడులమై ♦ ఖేదనుండు। నట్టి మమ్మిట్లు ముకుందపా♦దారవింద
విమలమకరందరసముఁ ద్రా♦వించినట్టి। శ్రాంతిశాంతి యొనర్చితి♦ సదయహృదయ!

గీ॥ భగవదాశ్రితు లగు మిము♦వంటివారి।తోడ ద్రుటికాలమేనియు♦గూడియున్నఁ
జాలు స్వర్గంబు మోక్షంబు♦సాటిరావ।యింక సర్థకామాదుల♦నేల నుడువ. ౧౩
మ॥ పరమప్రాప్యముఁ బ్రాపకంబుగ మదిన్ ♦ భావించి సేవించుచుం
దురు ప్రావణ్యమునన్ మహాత్ము లగుసా♦ధుశ్రేష్ఠు లేయందిరా
వరు నా శ్రీహరిసత్కథామృతరసా♦స్వాదంబునం దృప్తులై
పరఁగంజాలు రసజ్ఞుఁ డెవ్వఁ డరయం ♦ బౌరాణికగ్రామణీ! ౧౪
మ॥ వినుతజ్ఞాన విరక్తిభక్తియుతులై ♦ వెల్గొందు యోగీంద్రులున్
వనజాతాసనహామదేవముఖదే♦వశ్రేష్ఠులున్ నిష్ఠ న
య్యనఘోదార మహాగుణార్ణవు గుణ♦వ్యాపారపారంబుఁ గ
న్గొనలే రంచు వచించుచుండ నిఁకఁ జే♦రోఁ నేల సామాన్యులన్॥
క. వనజాక్షుని గుణకర్మము।లనుపమము లమేయములు స♦నంతము లగుచున్
విన వినఁ గ్రొత్తరుచులు గొ।ల్పును గావున మాకుఁ దృప్తి ♦ వొడమదు తండ్రీ.
ఉ॥ యోగిజనాశ్రయుండు పురు♦షోత్తముఁ డవ్విభుదివ్యవైభవ
శ్రీగుణచేష్టితంబులు ప్ర♦సిద్ధము లద్భుతముల్ పవిత్రగా
థాగరిమంబు లట్లగుటఁ ♦ దత్పరతన్ వినఁ గోర్కి యయ్యెడిన్
భాగవతాగ్రగణ్యుఁడవు ♦ ప్రాజ్ఞుఁడ వీవు వచింపు మంతయున్. ౧౫
ఉ॥ సమ్మతవర్తనుండు గుణ♦శాలి పరీక్షితుఁ డేపురాణర
త్నమ్మును వ్యాసపుత్రువల♦నన్ విని జ్ఞానము బెంపుమీఱ మో
క్షమ్మను పేర నొప్పెడు ఖ♦గధ్వజపాదపయోజసన్నిధా
నమ్మునఁ జేరె నయ్యది వి♦నం గుతుకం బగు మాకు ధీమణీ? ౧౬
సీ॥ స్వాధికంబును స్వతు♦ల్యంబును లేమిఁ బ, రాణగత్వం బనఁ♦గ్రాలుచుండు
ననయంబు వర్ణింప♦నాలింప నిరతిశ, యం బానగణ్యపు♦ణ్యంబుఁ గూర్చు
స్పష్టంబుగ ముముక్షు♦జనుల కర్థంబు లౌ, విషయంబులన్నియు♦వెల్లడించు
భగవత్పదాంబుజ♦భక్తియోగంబు సి, ద్ధింపఁగ నిష్ఠఁ బ్రా♦ప్తింపఁజేయు
గీ॥ రూపితాపరిచ్ఛిన్నస్వ♦రూపరూప।గుణవిభూతుల వెలయు ము♦కుందు నిత్య ౧౭
నిర్మలమనోజ్ఞలీలల ♦ నిండియుండు। భాగవత మట్లగుటఁ దెల్ప♦వలయు మాకు.
వ॥ అని యిట్లు ప్రశ్నించిన శౌనకుం గని భగవద్గుణానువర్ణనంబున నియుక్తుం
డైన తన్నుం గృతార్థునిగాఁ దలంచుచు భక్తివినయంబులు దీపింప సూతుం డి
ట్లనియె. ౧౮
౧౧౭ శా॥ ఆహా! మేము విలోమజాతులము మా♦కిట్లయ్యె నీ దయాసాగరుల్
సాహార్దాంచిత దివ్యచిత్తులు వయో♦జ్ఞానాధికుల్ మీర లు
త్సాహం బేర్పడఁ జెంతఁ జేర్చుటఁ బ్రశ♦స్తం బంచు మాజన్మయున్
వ్యాహారింపఁగవచ్చు ధన్యులము నేఁ ♦ డస్మాట సారోక్తముల్.

ఉ॥ ఇట్టిమహానుభావు లగు ♦ నీరలు గారవ మార నన్ను ని
ప్పట్టునఁ జేరఁ దీసి భగ♦వత్కథలన్ వినఁగోర నద్దిరా!
యెట్టివిశిష్టకార్యముల ♦ నే నొనరించితినో సమస్తముం
గట్టడఁ జేసి చెప్పుటకుఁ ♦ గల్గెను భాగ్యము సంయమీశ్వరుల్.

క॥ మీరారు వినుచుండ భగ|వచ్చారిత్రముఁ జెప్పుటమేలు ♦ సమకూరుటచే
దీరెం దుష్కులజన్మవి|చారము సర్వంబు నేఁడు ♦ స్వాంతమునందున్.

చ॥ తమకు వచించుమాత్రమునఁ♦దద్దయు దుష్కులజన్మజాతదుః
ఖము సకలంబునుం దొలఁగఁ♦గాఁ దమకుం దగఁ బ్రాపకంబుఁ బ్రా
ప్యము నగువాసుదేవునిశు♦భావహదివ్యపవిత్రనామగా
నము నొనరింపఁ దీరెఁ న♦నం బనియుండునె తాపసోత్తముల్. ౧౯

వ॥ అని పలికి నారాయణుండె పరాత్పరుం డని సిద్ధాంతీకరించుచు సూతుండు
మెండియు ని ట్లనియె.

౧౧౦సీ॥ తననామముచ్చరిం♦చినమాత్రదోషము,ల్బడలఁ జేయుననంత♦శక్తియగుచు
జ్ఞానాదిషడ్గుణ♦సంపూర్ణుఁడై వైభ,వంబునఁ దగుభగ♦వంతుఁ డగుచు
విశ్వంబునకు సర్వ♦విధకారణము దాన,యైయొప్పునిఖిలాంత♦రాత్మయగుచు
నఖిలజగద్వ్యాప♦కానంతరూపుఁడై, యలరారుచుండు న♦నంతుఁడగుచు

గీ॥ మఱియు నాత్మగుణస♦మాజ మనంత మా|హేతువునను శ్రుతుల♦చేత నెపు డ
నంతుఁ డనుచుఁ జెప్ప♦నై చెలంగు ననంతుఁ|డగుచు వెలయుచుండు♦నచ్యుతుండు.

గీ॥ ఎల్లజగములను సృ♦జింపఁ బెంప హరింపఁ|గర్తయై ప్రశ స్త♦మూర్తినొప్పు
నబ్జనేత్రుకన్న ♦ నధికగుణుండు స|మానగుణుఁడు లేఁడు ♦ మానులార. ౨౦

మ॥ వనజాతాసనవాసవప్రముఖదే♦వశ్రేష్ఠు లర్థించుచు
న్నను వీక్షింపక త్రోసిరా జనుచుఁ దన్ ♦వాంఛింపకున్నం బ్రియం
బున శ్రీదేవి సరోజనేత్రుచరణాం ♦ భోజద్వయీరేణువుల్
మనసారన్ భజియించుచుండుటయె త♦న్మాహాత్మ్యముం దెల్పెడున్.

ఉ॥ అంబుజసంభవుం డొసఁగు ♦ నర్ఘ్యజలంబు ముకుందువామపా
దాంబురుహాంగుళిప్రసృత♦మై పదునాలుగులోకముల్ పవి
త్రంబు లొనర్చుఁ బాలకయు♦తంబుగ గంగ యనంగఁ దన్మహా
త్త్వం బతిలోక మంచుఁ దెలు♦పంబడు దీనన వేయినేటికిన్. ౨౧

మ॥ జగదేకప్రభుఁ డిందిరావిభుఁడు గం♦సధ్వంసి దక్కన్ సదా
నిగమాంతస్ఫురితంబులై పరములై♦నిత్యంబులై యొప్పుది
వ్యగుణగ్రామమునం దలిర్చెడుమహా♦దారుం బ్రశంసించునా
భగవచ్ఛబ్దముచేతఁ జెప్పఁబడు నె♦వ్వాఁ డింక లోకంబునన్.

మ॥ అనురాగంబును బూని యచ్యుతునియం ♦ దత్యంతముండ క్షణం

బున దేహంబుపయిం దదన్వితసతీ♦పుత్త్రాదిబంధంబుపై
ఘనమూలం బగుదుష్టమోహతరువుల్ ♦ ఖండించి ధన్యుల్ సుధీ
జను లప్పారమహంస్య మొందుదు రహిం♦సాబద్ధచేతస్కులై. ౨౨

గీ॥ గాఢవిజ్ఞానులయ్యును ♦ గరుణఁ జేసి । హరిమహత్త్వంబుఁ దెలుప న♦న్నడిగి తీరు
హృదయమున గోచరించెడు♦నెంతవఱకు । నంతవఱకునువిన్నప♦మాచరింతు. ౨౩

గీ॥ తనబలంబున మింట నెం♦దాఁక నెగయఁ । గలుగు నందాక నెగయుఖ♦గంబుపోలెఁ
దనమనంబునహరిమహత్త్వంబునెంత । దెలియఁజాలునుబుధుఁడంత♦దెలియుచుండు.

గీ॥ ఆకసము, మీఁద లేమిఁగా♦కాత్మబలము । భ్రష్టమగుటన మరలెడు ♦ పక్షిపోలె
హరిమహత్త్వము లేమిఁగా♦కాత్మబుద్ధి । తఱుగుకారణమున బుధుం♦డెఱుఁగ లేఁడు.

వ॥ అని పలికి భాగవతాగ్రగణ్యుం డగుటంజేసి పరీక్షిన్నరేంద్రునిచరిత్రంబు శ్లాఘాపాత్రం బాకర్ణింపుఁ డని సూతుం డిట్లనియె. ౨౪

క॥ చెలరేగినదుష్టమృగా । వలిఁ బొలియింప నొకనాఁడు ♦ పాండవపౌత్త్రుం
డలఘుపరివారములతో । విలునమ్ములు దాల్చి వెడలె ♦ వేఁటాడుటకున్.

క॥ కాఱడవిఁ జొచ్చి తిరుగుచు । నాఱనితమకమునఁ దవిలి ♦ యవనీశుఁ డెటం
బాఱఁగనీక మృగంబుల । నాఱువ వధియించెఁ గఱకు♦టమ్ముల నంతన్.

క॥ మిగిలి పిఱుతివక గుములై । యొగిఁ బైపై నుముకుచుండ ♦ నుర్వీశ్వరుఁడుం
దెగువమెయిన్ నురుమాడు చ । రిగెఁ గడుద వ్వనుసరించి ♦ మృగముల వెంటన్.

గీ. పోయిపోయి యొంటి ♦ నాయరణ్యాంతర । మందు దప్పికయును♦నాకలియును
నంత కంత కలమి ♦ యగ్గలం బగుడు దా । నాగలేక మిగుల ♦ నారటించి.

క॥ కలఁగినడెందంబున నట । సలిలాశయ మెందునైన ♦ సందర్శింపం
దలఁచి కన లేక తిరుగుచు । నలసి యలసి చనియెఁ దాప♦సాశ్రమమునకున్. ౨౫

౫౦ సీ॥ నేత్రముల్ ముకుళించి♦నిభృతసాత్త్విక తేజ, మొదవనొక్కెడఁగూరుచున్నవాని
బ్రాణేంద్రియాదులన్♦వ్యాపారములనుండి, యరికట్టి యుపరతుం♦డైనవాని
సొరిది జాగ్రత్స్వప్న♦సుప్తు లన్మూఁడవ,స్థలకుఁ బరుండయి ♦ తనరువాని
నాత్మానుసంధాన ♦ మాచరించుచు హరి,భావనాన్వితుఁడై ♦ పరఁగువాని

గీ॥ నేవికారంబులును లేక♦యెసఁగువాని । జడలు విప్పారి మైఁ గప్ప ♦ నడరువాని
గలితమృగచర్మధారియై♦గ్రాలువాని । మునివరేణ్యుశమీకుగన్గొనియెఁ దేఁడు. ౨౬-౨౭

క॥ కనుఁగొని తాలువులును మో । మును మిగులఁ గృశింపఁ దాప♦మునఁ బొందుచు న
మ్మనుజేంద్రుఁడు క్షీణస్వర । మున నల్లనఁ జేరి పలికె ♦ మునిముఖ్యునితోన్. ౨౮

ఉ॥ పాండవవంశమందుఁ బ్రభ♦వంబును గన్న పరీక్షితుండ వే
దండపురాధినాథుఁడ ను♦దగ్రమృగంబులఁ జెండ నిమ్మహో
ద్దండవనంబుఁ జేరఁ గడు ♦ దార్కొనె దప్పిక యెందుఁ గానరా
కుండె జలాశయంబు విబు♦ధోత్తమ! యించుక నీర మీఁయవే.

వ॥ అని యిట్లు జలార్థియై ప్రార్థించుచున్న పార్థివోత్తముని దెసం జూడక శమీక మునీంద్రుండు సమాధియం దుండుటం జేసి కుశలప్రశ్నంబు సేయుటయు నర్హాసనం బొసంగుటయు నర్ఘ్యపాద్యాదులం బరితృప్తుం గావించుటయు నొనర్పకుండె నంత. ౨౮

ఉ॥ కోరినఁ గాని రాని నృపకుంజరుఁ డన్నుఁ బ్రియాతిథిన్ గుణో
దారుఁ దపోంతరాయనివహప్రతిబంధమహోపకారకుం
జీరఁడు సాధువాక్యముల సేమ మెఱుంగఁ డొసంగఁ డర్ఘ్యమున్
నీర మిఁ కేల యిచ్చు ధరణీసురుఁ డం చవఁ దోఁచె నేనిన్.

చ॥ తనకుఁ బరాభవంబు నృపతల్లజుచేత ఘటిల్లినట్లుగా
మనమున నూహచేసి మునిమండనుపై జగదేకపూజ్యుపైఁ
గినుకయు ద్రోహచింతయును గీల్కొనె మున్నెపుడుం జనింపకుం
డినను మహీతలేంద్రునకు, నెక్కొన నాకలిదప్పు లొక్కటన్. ౨౯

గీ॥ ఇంద్రియంబుల నరికట్టి యే సమాధి నొప్పి ముకుళితనేత్రుఁడై యున్నవాఁడొ
క్షత్రబంధులతో నేమి కార్యమని కృపాసమాధి నటించునో జటియటంచు. ౩౦

గీ॥ ఆగ్రహావిష్టచేతస్కుఁడై నరేంద్రుఁ డంతఁ దనవింటికొప్పున నందుఁ జచ్చి
పడినయొకభూరిసర్పశవంబు నెత్తి ఋషిగళంబునఁ దగిలించి యేగెఁ బురికి. ౩౧

క॥ అంత నదియంతయుం గని భ్రాంతాత్మకులగుచు మౌని బాలకు లావృ
త్తాంతముఁ జెప్పుకొనుచుఁ దత్ప్రాంతవనాంతరముఁ జనిరి పరుగుపరుగులన్.

వ॥ చని యర్భకులతోడం గ్రీడించుచున్న యమ్మునిపుత్త్రున కెఱింగింపఁ బిత్రువిధేయుండును భక్తిపరిపూర్ణుండును బ్రహ్మతేజస్సంపన్నుండును నైన శృంగి యను నమ్మునికుమారుండు రాజకృతం బైన జనకపరాభవంబు నాకర్ణించి. ౩౨

చ॥ అమితదయాంబురాశి యఖిలాగమతత్త్వవిదుండు శ్రీరమా
రమణపదాబ్జభక్తుఁ డపరాధలవంబు నొనర్పఁ బోనియు
త్తమచరితుండు తండ్రి కిటు దారుణఘోరపరాభవంబునన్
మమతయు మచ్చరంబు నభిమానముఁ జెచ్చెరఁ బిచ్చలింపఁగన్.

క॥ కంటిరె మీరెల్ల జగత్కంటకులై భూమివిభులు ధర్మము నెల్లన్
గెంటుచు నెట్లు మహాత్ముల వెంటాడుచునున్నవారొ విపరీతముగన్. ౩౩

క॥ బలి వేసిన యన్నంబును గలకాలము మెక్కి నిక్కి కడు బలిసిన కా
కులవలెఁ గ్రిందును మీఁదును దెలియక రాజాధములు మదించిరి కట్టా!

ఉ॥ దాసులవంటివారు సతతంబు మహీవిభులైన క్షత్త్రియుల్
భూసురకోటి కట్లగుటఁ బూని యొనర్పఁదగున్ సపర్యలన్
గ్రాసము మెక్కుచుండు శునకవ్రజ మేలిక యింటిముంగిటన్
వాసముసేయుచుం గొలుచు భంగి నభంగుర మైన శ్రద్ధతోన్.

గీ॥ దాసు లైననృపులు ♦ ధరణీసురలతోడ। సామ్యమంద నెట్లు ♦ చాలువారు?
ఏకభాండమందు ♦ నేలికతోఁ దినఁ। జనునె గృహముఁ గాచు♦శునకమునకు. ౩౪

చ॥ గృహయజమానికా ల్గఱచి ♦ కీడొడునాశునకంబుఁబోలె న
న్వహమును దాసుఁ డైననర♦నాథుఁ డెవండొ దురాగ్రహంబునన్
మహితచరిత్రుఁ డుత్తముఁడు ♦ మాన్యుఁడునై తనరారుతండ్రికి
ట్లిహముఁ బరంబునుం జెడ నిశీ! యవమానముఁ గూర్చె నంధుఁడై.

శా॥ పాపదుర్భావము నొంది కృష్ణుఁ డనఁగాఁ ♦ బద్మాక్షుఁ డీక్షోణి నా
హా దర్పాంధుల గండడంచి జగదా♦హ్లాదంబుఁ గావించి షో
ఛేదంబుం బొనరించి ధర్మపదవిన్ ♦ భీతిన్ విసర్జించి మ
ర్యాదాతిక్రమణంబుఁ జేసెదరు దుష్టాత్ముల్ ప్రహృష్టాత్ములై. ౩౫

శా॥ ఆసర్వేశ్వరుఁ డాదయానిలయుఁ డా♦యబ్జాక్షుఁ డాకృష్ణుఁ డు
ల్లాసం బొందఁగ సాధుసజ్జనుల కా♦హ్లాదంబు సంధించెదన్
దోసంబుల్ బొనరించుదుష్టజనులం ♦ దోడ్తోడ శిక్షించెదన్
నాసామర్థ్యము నెందఱుం గనుఁ డికన్ ♦ నానాప్రకారంబులన్.

వ॥ అని పలుకుచుఁ గన్నొనలఁ గెంపు గదురఁ ద్వరితగమనంబుల నమ్మునికుమా
రుండు గోపంబు నాపంజాలక పాపునం గలకౌశికీనది కరిగి దుర్నిరీక్ష్యం బైన
తేజోవిశేషంబున. ౩౬

—* శృంగి పరీక్షిన్మహారాజునకు శాప మొసంగుట *—

క॥ జలములను వార్చి మిత్రులు । పలుగతుల భయంబులోడఁ ♦ బరువెత్తఁగ ను
త్తలపాటున వజ్రాయుధ। తులితం బగుశాప మొసఁగి ♦ త్రుంచెకుపూర్నికన్. ౩౬

చ॥ అవనిసురోత్తముండు మహి♦మాఢ్యుఁడు నాపితృపాదుకంఠమం
దవమతిగా భుజంగ మిటు ♦ లాఁజడి వైచినపాపచిత్తుఁ డు
ద్ధవిడి భయంకరోగ్రతర♦తక్షకఘోరవిషాగ్ని నేఁటి కేఁ
డవదివసంబునందుఁ దన ♦ ప్రాణములం ద్యజియించుఁగావుతన్. ౩౭

క॥ అని యిట్లు శాప మిడి చయ్యన నంతట మునికుమారుఁ ♦ డాశ్రమమునకుం
జనుదెంచి తండ్రికంఠం। బున వ్రేలాడెడుభుజంగ ♦ మును గని యడరెన్. ౩౮

క॥ అడరి తడఁబడుచు బాలుఁడు । బడి బడి యచ్చిలువ గఱచి ♦ పాఱు నని కడుం
గడు వెఱచి పఱచి విడఁదీ। సెడుసే ర్పెలుఁగ కెలుఁగెత్తి ♦ చిడిముడినేడ్చెన్. ౩౯

వ॥ ఏడ్చినం గుమారునివిలాపంబు నాలకించి మునీంద్రుండు సమాధిఁ జాలించి
యల్లనల్లన నేత్రంబులను విచ్చి గళంబున వ్రేలాడుచున్న కాకోదరంబు జవ్వాలం
బాఱవైచి శృంగిం జూచి యిట్లనియె. ౪౦-౪౧

ఉ॥ ఏల కుమార! యిట్లు వగ ♦ నెంతయుఁ గుందెదు మాటిమాటికిన్
ఖూలిమి ఖూలి నీకు నప♦ఖ్యాన మెవం డొనరించె నీపయిం

దాలిమిఁ దూలఁగాఁ బనియుఁ ♦ దాకొన దూఱడి దుఃఖహేతువుం
జోల వచింపుమయ్య భయ♦మున్ విడనాడి సమస్త మిత్రజిన్. ౪౦

శా॥ తీవ్రదండంబుం గనిపింపఁబో మొఱలపై ♦ దివ్యాస్త్రముల్ వేడ మే
వాంద్రున్ మానుల సాధులన్ మనల నో♦వ్వం జేయ రా రెప్పుడున్
గాంద్రింపన్ సమకట్ట వెట్టిమృగసం♦ఘంబుల్ ప్రశాంతంబులై
తండ్రీ! తెల్పగదయ్య దుఃఖవిధమున్ ♦ ధైర్యంబు దాకొల్పుచున్.

వ॥ అని యడిగి పుడమిఱేఁ డరుదెంచి భుజంగంబును దనగళంబునం దగిలించి యేగు
టయు దానిం గని శృంగి యుగ్రుండై యుదగ్రం బగు శాపంబు నొసంగుటయు
నాకర్ణించి. ౪౨

క॥ శపియింపఁ దగనివసుధాధిపు ధర్మావనధురీణు ♦ ధీమంతుఁ బరం
తపు శపియించిన సుతుఁ బని । కపు డింతయు సంతసింప♦కమ్ముని పలుకున్.

మ॥ ఒకనాఁడేనియు శాంతిఁ జేకొనవు గ♦ర్వోద్రేక మ్మం తంతకుం
బ్రకటంబయ్యెడు నల్పదోషమునకై ♦ ప్రాజ్ఞున్ మహీపాలు ని
ట్లు కఠోరం బగు ఘోరదండనముపా ♦ల్జేసియుంగ నాయుంబు గా
దకటా పుత్త్రక! భూరిపాతకము నేఁ ♦ డార్జించి తిం కే మనన్.

మ॥ పరిపాకంబును బొంద దిప్పటికి నీ♦ప్రజ్ఞావిశేషంబు భూ
వరుఁ డేదే నపకారముం జలిపినం ♦ బ్రామాదికావస్థమై
నరు లేనాఁడును మాఱుసేయ కతనిన్ ♦ మన్నించు టొప్పున్ నిరం
తరసంరక్షణదక్షు నొంచిన జగ♦ద్భద్రంబు చేకూరునే. ౪౩

శా॥ ఎన్నండున్ బ్రజలన్ నిజప్రజలయ ♦ ట్లీక్షించి రక్షించు నా
మన్నీఁ డొక్కమనుష్యమాత్రుఁడగునే? ♦ మన్నింప లేవైతి సా
క్షాన్నారాయణు రాజరూపధరు స♦త్కారుణ్యవారాశి నేఁ
డన్నా! యెంతటిఘోరసాహసము నీ♦యం దయ్యె నూహింపఁగన్.

గీ॥ గౌరవింపఁ దగిన♦కారుణ్యమూర్తిని । జావుమనుచు దిట్టఁ♦జనునె నీకు
మాళిఁదాల్పఁదగిన♦మందారకుసుమంబుఁ । గాల ద్రొచినట్లు ♦ గన్నతండ్రి!

మ॥ ఒకకష్టంబును నష్టముం గలుగనీ♦కుండన్ దయామూర్తియై
సకలారాతిభయంకరప్రథితతే♦జశ్శాలియై ప్రోలుమా
లక పాలించెడు రాజచంద్రమునిచే ♦ లక్షింప నై భూప్రజా
నికరం బెందును భీతి లేక సుఖమున్ ♦ శ్రేయంబు నందం గనున్.

శా॥ భాగ్యం బగుతేనిచే జగతికిం ♦ జేకూరుకల్యాణమున్
సౌగుణ్యంబును శాంతియున్ సుఖము వా♦చాగోచరం బెట్లగున్
బాగోగుల్ బరికింపవైతివి నృపున్ ♦ భంజించితి ట్లక్కటా
రాగద్వేషము లింక నీమదిని బు♦త్త్రా! పట్టి షల్లార్చెదున్.

మ॥ నరనాథుం డనునామ మూనిన రమానాథుండు లేనప్పు డీ
ధరణీలోక మరక్ష్యమాణమగుచున్ దస్యుప్రతానంబునన్
భరితంబై నిరతంబు నెల్లగతులన్ భ్రష్టంబు నష్టం బగున్
బారిమాలున్ వృకబద్ధమేషము గతిన్ బుంగున్ నలంగుం దుర్గతిన్. ౮౮

మ॥ అమితక్షోభకరంబు సాధుజనగర్హ్యాం బజ్ఞతాపాదకం
బు మదోన్మాదనిదానకంబు నగుచుం బొల్పారు నీశాపవా
క్యమునన్ ముంచుకొనున్ శుభేతరతరంగాఘాతమై ఘోరపా
పమహాంభోనిధి జృంభమాణమగుచున్ వంశక్షయం బేర్పడన్. ౮౯

సీ॥ ఆహారింతురు చోరులై మీఁటి యన్యోన్య,ధనధాన్యవస్తుసంతానములను
బాధింతురు మదంబుపైకొన దుష్టన,రాధముల్ మాయలసాధువులను
గ్రసియింతురు పరాపకారదుర్జీవను, లధరి యుత్తములప్రాణానిలంబు
లపహారింతురు నిర్భయస్వాంతులై పర,స్వరము బల్మిని సతీపశుగణంబుఁ

గీ॥ దొలఁగువర్ణాశ్రమాచారములునుసకల। వేదవిహితంబులగుకర్మవిధులతోడఁ
మానవులయార్యధర్మముల్ మాసిపోవు। శాసనముసేయుపతిలేనిసమయమందు. ౯౦

మ॥ అరయన్ ధర్మము మాసిపోవ వికలంబౌ నర్థకామాధికా
దరముం బూని ప్రజాసమూహము మనఃపూర్వకమ్ స్వేచ్ఛమై శ్వానసా
నరసంఘుంబు గతిం జరించు బిడపన్ వర్ణంబు సంకీర్ణమై
దురితాంభోనిధిమగ్నమై నరకమందుం గూలెడున్ క్రిందుచున్. ౯౧

మ॥ క్షితిఁ బాలించెడునట్టివానికయినం గీఁడెంచఁగారాదు పం
తతమున్ మన్ననసేయు టొప్పు నని శాస్త్రం బిట్లు దెల్పన్ బరీ
క్షితురాజేంద్రు మహాహిదంశమున భస్మీభూతుఁ గమ్మంచు డి
ట్టితి వీకట్టిడిసాహసిక్యమునఁ దండ్రీ! మేలు సేకూరునే? ౯౨

చ॥ నిరుపమకీర్తిచే దిశల నించెను జక్కఁగ నశ్వమేధముల్
నెరపెను సార్వభౌముఁడయి నీచుల నెల్లర గండడంచె నా
దరమున ధర్మమార్గము యథాయథలై చనకుండ నిల్పె న
ప్పరమపవిత్రమూర్తి నిటు ప్రాణము లీగ శపింపవచ్చునే?

సీ॥ గర్భస్థుఁడై యుండుకాలంబునను కృష్ణ,పరమాత్మునకుఁగృపాపాత్రుఁడయ్యెఁ
బరమపావను లైన పాండుకుమారుల, యన్వయాబ్ధికిఁ జంద్రుఁడై యొసంగెఁ
గలుషాత్మకుని గలిం గదలనీకుండ ని,గ్రహముఁ గావించి ధర్మంబు నిల్పె
నఖిలంబు విష్ణుమయం బని తలఁచి తా,జన్మమై ప్రఖ్యాతి నతిశయిల్లె

గీ॥ సాధుసజ్జనులందు విశ్వాసబుద్ధి। నిల్పి [illegible] నత్యంతనిర్మలాత్ముఁ
డన్న! యే మని యాతనిక్షితిన్న రేంద్రు। దంభితో [illegible]

క॥ హరిమయము సర్వమనియును। [illegible]

వరుఁ బరమభాగవతశేఖరుఁ దిట్టిన నింక మనకు ♦ గతులుం గలవే?

చ॥ అసువులకుం దెగించి మన♦కై మృగసంఘముఁ ద్రుంచువాని వె
క్కసమయి యున్న వేటతమ♦కంబున డస్సినవాని డప్పిచేఁ
బస చెడి యాశ్రమంబునకు ♦ వచ్చినవాని జలం బొసంగి సం
తసముగ సత్కరించు టుచి♦తం బగుఁగాక శపించు టొప్పునే? ౪౮

౧౮౯ వ॥ అని మందలించి మునీంద్రుండు కుమారకృతభాగవతాపచారంబున
కొంతయు నంతరంగంబున సంతాపంబు జనింప భయంపడుచు భగవంతు
నుద్దేశించి.

ఉ॥ పాపఁడు వీఁడు బుద్ధిపరి♦పాకము నొందమిఁ గోపియై మహా
పాపముఁ జేయుచుండినను ♦ భాగవతాగ్రణి కుగ్రరూప మా
శాప మొసంగె సర్వమున ♦ సంతత మొప్పెద వంతరాత్మవై
రూపరిపూర్ణ! నిత్యకరు♦ణోజ్జ్వల! కృష్ణ! క్షమింపు మొక్కెదన్.

ఉ॥ నేరక యెవ్వఁడేనియును ♦ నిందయొనర్చి కలంచినన్ దిర
స్కారముఁ జేసి మించిన ని♦కారముఁ బూని శపించినన్ నిజా
కారము దూల నొంచిన న♦ఖండసమర్థత గల్గియుం బ్రతీ
కారము సేయ రించుకయుఁ ♦ గారుణికుల్ హరిభక్తు లెప్పుడున్. ౪౯

క॥ అని యీచందమ్మున నామ్మునినాథుఁడు పరమశాంత♦మూర్తి నిజకుమా
రునిసాహసమున కొంతయు । నను తాపము నొందె నంత♦రంగమునందున్.

క॥ అవనీశ్వరుండు దన కొ౹ల్లవమానముఁ జేయుమాట♦యైనను మదిలోఁ
దవులఁగనీయఁడు మునిపుం౹గవుఁ డాత్మజుఁ దెగడు నెంత♦కరుణామయుఁడో? ౫౦

క॥ రాగద్వేషాదులచేఁ । గ్రాగనిచిత్తంబు గలుగు ♦ ఘను లగుట నొరుల్
బా గొనరించిన సంతస । మా గొనరించిన విచార♦మొందరు సుజనుల్. ౫౧

19 వ యధ్యాయము.

వ॥ అట్లు పరీక్షిన్నరేంద్రుండు నగరంబున కరిగినయనంతరంబున గర్హణీయం బైన
నిజకృత్యంబు నత్యంతంబు గర్హించుచుఁ బశ్చాత్తాపతప్తుండై యాత్మగతంబున.౧

ఉ॥ నా కపరాధ మేదియు నొ♦నర్పఁ డొకప్పుడు, గూఢ తేజుఁడై
యాకులలంబులం దిని వ♦నాంతరమందు సమాధి నుండు స
త్త్వైకమయస్వరూపుఁడు మ♦హాత్ముఁడు బ్రాహ్మణసత్తముండుఁ గ
ట్టా! కనలేక మూర్ఖజనుఁ♦డట్టు లొనర్చితిఁ బాపకృత్యమున్.

ఉ॥ చేతులుఁ గట్టుకొంచుఁ బెఱ♦చింతలు మాని సభక్తిభావ మా
చేతముతోడ సన్నిధికిఁ♦జేరి ప్రణామ మొనర్చి సేవచేఁ
బ్రీతుని జేసి తత్కరుణ♦ బెంపు వహించుట పాడి గాక యీ
రీతి మహాపరాధ మొన♦రించినఁ బాపము పోకయుండునే?

మ॥ అవనీదేవకులోత్తముండు హరిపాదాంభోజయుగ్మంబు భ
క్తివిశేషంబునఁ గొల్చుచుం దలఁచుచుం గీర్తించుచుం బొల్చువాఁ
డవుటం గేవల మొక్క బ్రాహ్మణునిగా కాత్ర్శీహరిన్ సైత మే
నవమానించితి దుష్టకృత్య మిటు లత్యంతంబుఁ గావించుటన్.
ఉ॥ క్రమ్మనమేటిగర్వమునఁ గన్నులఁ గానక విప్రజాతి కే
నమ్మెయి నాచరించినమహాఘముచే నచిరమ్మునంద దుః
ఖమ్ము దురత్యయంబగుచుఁ గల్గును, గల్గునుగాక పాపసం
ఘమ్ము సమస్తముం దొలఁచుఁ గావున నా కది మేల యయ్యెడున్.
శా॥ ఘోరాఘంబులఁ గూలఁద్రోసి శుభముం గూర్పంగ నత్యంతశీ
ఘ్రారూపంబయి తీవ్రదుఃఖము వెసన్ సంప్రాప్త మౌఁగాక యే
వారి న్నే నికమీఁదఁ జేరి ఘనగర్వగ్రస్తబుద్ధిం దిర
స్కారంబుం బొనరించి పాపములపాల్గాకుండ నద్దానిచేన్.
చ॥ తలఁపక నాయొనర్చుదురితంబున, గోపనుఁడైనమౌనియు
జ్జ్వలతరశాపవహ్ని రభసంబుగ నేఁడె ధనంబు రాజ్యముం
గులమును గూల్చుగా కెపుడు గోద్విజదైవతకోటి కీగతిం
జలకొనుపాపబుద్ధి నపచారముఁ జేయకయుండుకొఱకుతన్. 3
వ॥ అని యివ్విధంబునఁ బృథివీశ్వరుం డురగనిధానరూపం బైనయాత్మపాపంబు
నకుఁ బశ్చాత్తాపంబు నొంది యనంతరంబున. ౪
చ॥ కినుకదలిర్పఁ దండ్రిమెడఁ గీల్కొనఁజేసినపాముఁ బూచి త
త్తనయుఁడు శృంగి యుగ్రుఁడయి తక్షకఘోరవిషాగ్నికీలలన్
వనరుచు నేఁటి కేఁడవదినంబునఁ దన్మరణంబుఁ జెందు మం
చని శపియించువార్తను సమగ్రముగా విని సంతసించుచున్.
చ॥ ఎడతెగకుండుతుచ్ఛవిషయేచ్ఛల మున్గి పరం బెఱుంగ కె
ప్పుడు మరుభూములం దుదకముంబలె సంసృతియందు సౌఖ్య మ
య్యెడు నని మోహ మొందుచు భ్రమించెడు నాకు విరక్తిహేతువై
యడరు మహోగ్రతక్షకవిషానల మంచుఁ దలంచి శాంతుఁడై.
క॥ మునిసుతునిశాపమునకున్ । ఘనమోదమె చెందుచుండెఁగాని యొకింతై
నను రాఁడు నరేంద్రుఁడు।మనమందు విషాద మనెడుమాటయు నెపుడున్॥

—* పరీక్షిన్మహారాజు ప్రాయోపవేశమును గావించుట *—

౧౨౦ ఉ॥ భీష్మభవాగ్నిలోఁ బడి తపించుటకన్నను గూఢపాద్విషా
ర్చిష్మదుదారకీలికలచేఁ దను వీగుట మే లటంచు రో
చిష్మదమోఘతేజ మది చేపడ హేయము లంచు నైహికా
ముష్మికసౌఖ్యసంపదల బుద్ధిఁ దలంచి త్యజించి ధీరుఁడై. ౫

చ॥ నిరవధికంబు నిత్యము న♦నిందిత మాపురుషార్థ మొంద శ్రీ
హరిచరణారవిందయుగ♦ళైకసమర్చయె సాధనంబుగా
నరయుచు జాహ్నవీతటము♦నందు నివృత్తసమస్తసంగుఁడై
నరవరపుంగవుం డనశ♦నవ్రతదీక్షుఁడు బూనె దక్షుఁడై.

గీ॥ ఆత్మగృహమునఁగాని యు♦న్యప్రదేశ।మందుఁగాని చేరక యమ♦ర్త్యనదియందె
భూవిభుఁడు నిల్చెఁ గోర్కెఁ బు♦ట్టుటకు హేతు।వమ్మహావాహినీమహ♦త్త్వంబు సుమ్ము.

ఉ॥ శ్రీతులసీవిమిశ్రితమురారి♦పదాబ్జరేణుపవిత్రనీరమై
యేతటినీ పావనత్వము ఘ♦టించుచు లోకుల లోకపాలురం
బ్రీతమనస్కులం జేయుఁ ద్రి♦విష్ణుపదిన్ భజియింపకుండు నే
చేతనుఁ డింక దేహముఁ ద్య♦జింపఁగఁబోయెడు వేళ నేనియున్? ౬

మ॥ సముదాచారుఁ డతం డమర్త్యనది నీ♦చందానఁ బ్రాయోపవే
శమునం దప్పక ముక్తిఁ గాంచుటకునై ♦సంకల్పముం జేసి దే
హమునం దేహగతానుబంధుల నవా♦ర్యం బైనసంగంబు స
ర్వము భంగంబొనరించి చిత్త మితర♦వ్యాపారదూరంబుగాన్. ౭

వ॥ ఇట్లు పాండవపౌత్త్రుం డగుపరీక్షిన్నరేంద్రుండు పుండరీకాక్షుని చరణపుండరీకంబుల నాత్మహృదయపుండరీకంబునం బదిలపరచి యాకారత్రయసంపన్నుండై ధ్యానించుచుండె నంత.

ఉ॥ అమ్మహనీయుఁ డట్లు నియ♦మాన్వితుఁడై నివసించు గాంగతీ
రమ్మున కేగుదెంచిరి క♦రమ్ము నయమ్మునయంగ శిష్యసం
ఘమ్ములు గొల్చి రా నఘవి♦కారవిదూరులు లోకము ల్పవి
త్రమ్ము లొనర్పఁజాలినయు♦దారతపోధను లామహామునుల్. ౮

క॥ అమ్మునులు తీర్థయాత్ర నెపమ్మున సాధారణముగ ♦ వర్తించుచుఁ దీ
ర్థమ్ముల నత్యంత పవిత్రమ్ముల గావించుచుండె♦దరు దయతోడన్.

సీ॥ చ్యవనుఁడు శారద్వ♦తయముఁడు వసిష్ఠుండు, గౌతముం డార్ష్టిషేణుఁడు ♦ కశ్యపుండు
పరశురాముఁడు భర♦ద్వాజుఁ డంగిరసుండు, భృగుఁడు డిధ్మవాహుఁ డ♦రిష్టనేమి
యార్ష్టిషేణుఁడుపిప్ప♦లాదుఁ డుతథ్యుండు, దైవతమునియు నిం♦ద్రప్రమదుఁడు
ఘటసంభవుండును ♦ గవషుఁడు మేధాతి,థియును మైత్రేయుండు ♦ దేవలుండు.

గీ॥ నత్రిమునియు బరాశ♦రాహ్వయుండును శరద్వంతుఁ డాదిగాఁగఁ♦బరమమహాను
లాసమాజమందు ♦నల రారుచుండిరి।యొడఁగ్రపారసంబు♦గడలుకొనగ. ౯-౧౦

క॥ నార్షమునఁ గృష్ణపాదామృతకథనము । వర్షించుచు వచ్చి రటకు ♦ బ్రహ్మర్షులు దే
వర్షులు రాజర్షులుఁ గాండర్షు లరుణుఁ డాదిగా మ♦హార్షులు గుముత్రై. ౧౧

మ॥ తనయందున్ దయఁబూని వచ్చుమునులం ♦ దాపవృత్తులం గాంచి యా
జ్ఞనసనాథుం డెదురేగి సంభ్రమమునం♦ సాష్టాంగంబుగాన భక్తియుక్తి

వినయంబు, హృదయమున వేకము మహా♦విశ్వాసముం బైకొనఁ
ఘనపూజావిధి గౌరవించుచు నమ♦స్కారంబుఁ గావించుచున్.
వ॥ తోడ్కొని వచ్చి యుచితపూజావిధుల నాదరించి మఱియు. ౧౨
౧౨౧చ॥ అపరిమితానురాగమున ♦ నయ్యెడ వారు సుఖోపవిష్టులై
కృప నివసింపఁగా మరల ♦ నేర్పడ మ్రొక్కి వివేక మొప్ప న
త్తపసుల దాపున న్నిలిచి ♦ తద్దయు నొద్దిక దోయిలించి వి
న్నపము వచించె నిట్లు నర♦నాయకుఁ డాత్మ చికీర్షితార్థమున్.
చ॥ అలఘుతపోగరిష్ఠులు మ♦హామహు లుత్తము లూర్జితప్రభా
వులు భజనీయసద్గుణ స♦మూహులు శ్రీహరిపాదపద్మభ
క్తులు నగుమీకటాక్షమునకుం దగఁ బాత్రులమాటఁ జేసి ధ
న్యుల మన నింక మేమె ధర♦నుండెడు క్షత్రియమండలంబునన్. ౧౩
ఉ॥ చిత్రవిచిత్రమూర్తి యగు♦శ్రీహరిసేవకులైన మిమ్ముఁ దా
పత్రయబాధలన్నియును ♦ బాయఁగ భక్తి భజించి యోగ్య యో
స్తోత్రము లాచరించి పరి♦శుద్ధి గ్రహించి తరింపఁబోని యా
క్షత్రియమండలం బవయ♦శంబున మ్రిందెడు నింద్యకర్మమై.
సీ॥ హాలాహలోదగ్ర♦మై గభీరం బగా,ధంబు సౌత్పృష్ణాజ♦లంబులోడ
మదనవాయువుచేత ♦ మాటిమాటికిఁ జంచ,లించు మోహోర్మిమా♦లికలతోడ
నడరుఁజూపుచు లోనఁ♦బడఁజేసి కలఁగించు, ప్రమదాజనావర్త♦సమితితోడఁ
దనుజన్ము లనుజన్ము♦లును మిత్రులును శత్రు, లన నొప్పు ప్రబలన♦క్రాళితోడ
గీ॥ జటులభయద మైన♦సంసారకూపార।మందుఁ గాలి విసుగుఁ ♦ జెంది చెంది.
తనువుదొఱఁగు తెఱఁగుఁ♦దలఁప బ్రాహ్మణశాప।మిపుడు నాకు ముక్తి♦హేతువయ్యెఁగర.
శా॥ పారం బింతయు లేనిసంసరణకూ♦పారంబునం దిట్లహం
కారంబున్ మమకారముం బెనఁగొనం ♦ గాసిల్లు నన్నుం గృపా
సారళ్యంబున విప్రశాప మనువ్యా♦జం బొందుఁ గల్పించి ల
క్ష్మీరామాపతి ముక్తసంగు నొనరిం♦చెన్ భక్తిఁ జేకూర్చుచున్.
శా॥ ఆనిష్టాతుకధ్యాయమానకరుణా♦వ్యాపారుఁ డాదీనర
క్షానిత్యవ్రతుఁ డాభవాంబుధినిమ♦గ్నానేకదుర్జీవవి
జ్ఞానోద్ధారకుఁ డామహాప్రభువు బం♦ధంబెల్ల ఖండించి యీ
లోన న్నాకభయంబునిచ్చు నఘముల్ ♦ దూలించు మే లెంచుచున్.
మ॥ భగవత్పాదరజఃపవిత్రతమమై ♦ భాసిల్లు నీగంగయున్
భగవత్ప్రేమరసంబుఁ జూఱఁగొనుభ♦వ్యస్వాంతు లీమీరలున్
భగవద్భాగవతాంఘ్రిపంకజములే ♦ ప్రాప్యంబుగా నున్ననన్
భగవత్ప్రీతిగ భృత్యభృత్యుఁడనుచున్ ♦ భావింతురే ప్రేమతోడన్. ౧౪

క॥ పొంగారు విప్రశాపము।నం గదలి విషానలంబు♦నం బొదలుచు న
న్నుం గలచుఁగాక తక్షకుఁ। డంగీకారంబ భయము ♦ నందను దానన్.

క॥ కావింపుఁడు హరిభజనము । భావింపుఁడు వానినిత్య ♦ భాసురలీలల్
సేవింపుఁడు తద్భక్తుల । దీవింపుఁడు నన్ను ముక్తి♦ తెఱువునఁ బోవన్. ౧౬

క॥ హరిపాదపద్మసేవయు । హరిచరితశ్రవణమందు ♦ నాదరమతియున్
హరిభక్తియు నిఁక జన్మాం।తరమునను లభించువిధము♦నం దయఁగనుఁడీ.

క॥ హరిపాదంబుల భక్తియు । హరిభక్తులయందు మిగుల ♦ ననురక్తియునుం
దొరకొనువిధమున నన్నుం । గరుణింపుఁడు మీరలెల్లఁ ♦ గరములు మోడ్తున్.

వ॥ అని విన్నవించి దృఢాధ్యవసాయంబు దీపింప నాభూపాలకులోత్తముండు నిజకు
మారుం డగుజనమేజయు నఖిలభూవలయ సామ్రాజ్యపట్టభద్రుం గావించి
యచంచలుండై యుండె నివ్విధంబున. ౧౭

౧౨౨ క॥ నిగ్రహము గలిగి మనుజేం।ద్రగ్రామణి గాంగదక్షి♦ణతటంబున న
వ్యగ్రమతి నుండెఁ బ్రాచీ।నాగ్రము లగుకుశల నుత్త♦రాభిముఖుండై.

మ॥ పరమోదారుఁడు ధారుణీశ్వరుఁ డటుల్ ♦ ప్రాయోపవేశంబునం
బరఁగం గన్గొని యెంతయుం బొగడుచున్ ♦ స్వాంతంబు లుప్పొంగఁగా
నరదేవోత్తముపై నభంబున సురల్ ♦ నానాప్రసూనంబులం
గురియం జొచ్చిరి దుందుభిస్వనములుం ♦ గొల్పెన్ మహాహర్షమున్. ౧౮

చ॥ అజసదృశప్రభావులు మ♦హామహు లచ్చటఁ గూడియున్న స
ద్ద్విజులు మహర్షులెల్లఁ బృథి♦వీధవుఁ బ్రస్తుతిఁ జేసి పల్కి ర
క్కజ మెసఁగన్ దదుద్యమముఁ ♦ గన్గొని మే లని సమ్మతించుచున్
బ్రజల ననుగ్రహించుటయె ♦ వారిస్వభావము గాన నెంతయున్. ౧౯

మ॥ భగవత్పార్శ్వముఁ గోరి మీ రఖిలభూ♦పాలావళీమస్తక
స్థగితానేకచిరత్నరత్నవిలస♦త్సామ్రాజ్యసింహాసనం
బొగి వర్జించుచునున్నవారు భగవ♦ద్వ్యక్తాత్మ లౌమీకు నీ
పగిదిం జేయుట యేమియద్భుతము వి♦ద్వద్రాజచూడామణీ! ౨౦

ఉ॥ ఎన్నఁడు భక్తసేవి వగు ♦నీవు శరీరము వీడి శుద్ధస
త్త్వోన్నతమై గుణాష్టకమ♦హోదయమేదురభూమి యైన శ్రీ
మన్నళినాక్షులోకమును ♦ మన్ననఁ జేరుదు వన్నినాళ్లు నీ
సన్నిధియంద యుండుము ప్ర♦సన్నులమై భరతాన్వయాగ్రణీ! ౨౧

మ॥ క్రమగంభీరతరాశయాన్వితములై ♦ కాపట్యహీనంబులై
యమృతం బెంతయుఁ జిల్కుచున్ విషమభా♦వార్థంబులేకొప్పు సం
యమివాక్యంబుల నాలకించి హితచిం♦తాసక్తులై యున్న య
ల్లమహాభాగవతాగ్రగణ్యులకు ను♦ల్లాసంబునన్ మ్రొక్కుచున్. ౨౨

క॥ శ్రీలక్ష్మీనాథచరి। త్రాలాపసుధారసంబు ♦ నత్యంతము భూ
పాలుఁడు కర్ణాంజలులం। గ్రోలఁగ మది నెంచి పలికె ♦ గురుతరభక్తిన్.

గీ॥ సత్యలోకమందుఁ ♦ జక్కఁగా మూర్తిభ।వించి వెలయుచుండు ♦ వేదము లన
నెలమి మిగుల మీఱ ♦ లెల్ల నల్దిక్కుల।నుండి యిటకు వచ్చి♦యున్నవారు. ౨౩

చ॥ పరమతబోధనాగ్రణులు ♦ పావనవైదికధర్మతత్పరుల్
పరుల ననుగ్రహించుచు శు♦భంబులు గూర్చుచుఁ దాపమార్చుచుం
బరఁగుచునుంటయే తమస్వ♦భావ మి కెట్టిప్రయోజనంబు లే
దరయఁగ మీ కొకించుకయు ♦ నందును నిందును నిశ్చయంబుగన్.

ఉ॥ కావున నాపయిం గరుణ ♦ గ్రమ్మఁగ నిమ్మెయి నేగుదెంచుమీ
పావనపాదపద్మముల ♦ పై హృదయంబును బాదుకొల్పి ర
క్షావిషయంబునం దిపుడు ♦ సందియము న్విడి విశ్వసించి భ
ద్రావహమైనకృత్యమున♦కై యిదె మీకడ విన్నవించెదన్. ౨౪

క॥ మరణింప నున్నమనుజుఁడు। కరణత్రయశుద్ధి నెట్టి ♦ కర్మ మొనర్పం
బరమపద మందుఁ జక్కఁగ। నరసి వచింపుఁడు మహాత్ము♦లందఱు మీరల్. ౨౫

వ. అని విన్నవించుటయు నత్తాపసపుంగవులు నరేంద్రోత్తము నాదరించి ప్రత్యు
త్తరంబు లొసంగఁ దలంచుసమయంబున.

——* శుకుండు పరీక్షిన్మహారాజునొద్ద కేతెంచుట *——

సీ॥ సర్వసర్వంసహా♦చక్రంబున నిజేచ్ఛ, సంచార మెపుడు ♦ సాగించువాఁడు
తనకుఁ గావించుకోఁ ♦ దగినట్టియెట్టికృత్యమును లేకన పేక్షుఁ♦డైనవాఁడు
బ్రహ్మాత్మకస్వాను♦భవముచేతన నిరంతరము సంతృప్తు♦డై తనరువాఁడు
"ఋషి యీతఁ"డనుచుగు♦ర్తింపగాఁదగినయే, చిహ్నంబులును లేక ♦ చెలఁగువాఁడు

గీ॥ మిగులఁ బరిభవింపఁ ♦ దగునవధూతవే।షంబుతోడ నెందుఁ ♦ జనెడువాఁడు
బాలురెల్లఁ జేరి ♦ గేలిసేయుచు వెంటఁ।బడ మహాత్ముఁ డటకు♦వచ్చె శుకుఁడు.

శా॥ ఆహా స్తంబునసొంపు, నానడకయొ♦య్యారంబు నాయుల్లస
ద్బాహుద్వంద్వముతీరు నాతొడలయం♦దం బాకపోలప్రభా
బాహుళ్యంబును జూడఁజూడఁగ నని♦ర్వాచ్యప్రభావుం డటం
చాహాపుట్టఁగ నెట్టివారలు మహా♦హర్షాబ్ధి నోలాడరే? ౨౬

సీ॥ ఆయతరుచిరంబు♦లగునేత్రములతోడ, సమములై యొప్పుక♦ర్ణములతోడ
నాకర్షకం బైన ♦ యాననాబ్జముతోడ, మురిపెంబుఁ గొల్పుక♦న్బొమలతోడ
నందమై యున్నత♦మైననాసికతోడఁ ♦ గంబుసమానకం♦ఠంబుతోడ
లాలితతుంగవి♦శాలవక్షముతోడ, నవిరళగూఢజ♦త్రువులతోడ

గీ॥ రమ్యవళియుక్త మగునుద♦రంబుతోడ। నాణెమై యొప్పునావర్త♦నాభితోడ
జానుపర్యంతలంబిభు♦జములతోడ। నతఁ డలరుషోడశాబ్దవ♦యస్కుఁడగుచు. ౨౭-౨౮

క॥ అరయం గామక్రోధా ద్యరిషడ్వర్గంబు విడిచి ♦ నట్లుగ నెపుడుం
బరమము విసర్జించి మునీ శ్వరుఁ డగువ్యాసాత్మజుండు ♦ భాసిలుచుండున్. ౨౭

గీ॥ సాగి నునుపారి కేశపా♦శంబు దేహ మంతటను గ్రమ్ముకొనుచు వ్రే♦లాడుచుండ
నసదృశంబగు బ్రహ్మవ♦ర్చసముతోడ శ్యామమూర్తి మునీంద్రుఁ డొ♦ప్పారుచుండె.

క॥ కమనీయతరవయస్సం భ్రమ మగునైకాంతితోడ ♦ మందమధురహా
సముతోడ మనోహరుఁడై యమరెడు నమరోత్తమాభుఁ ♦ డతఁడింతులకున్. ౨౮

ఉ॥ కూడనివాఁడు దుర్మతుల ♦ కూటమునందు నొకప్పుడేనియున్
వీడనివాఁడు భాగవత ♦ విశ్రుతదివ్యకథానురాగమున్
వేడనివాఁడు స్వార్థము న ♦ పేక్షయొనర్చి ఫలంబు నెప్పుడున్
జూడనివాఁడు విష్ణుపరి ♦ శుద్ధకథారహితంబు లౌకృతుల్.

ఉ॥ మించినవాఁడు కామముల ♦ మేలుగ్రహించినవాఁడు క్రోధము
దంచినవాఁడు సర్వభువ ♦ నంబున కాదిమకారణంబు గు
ర్తించినవాఁడు వైదికసు ♦ ధీజనమండలియందుఁ బ్రస్తుతిం
గాంచినవాఁడు సర్వమును ♦ గాంచినవాఁడు విరాణ్మయంబుగన్.

శా॥ అత్యంతంబు నిగూఢవేషుఁడయినన్ ♦ వ్యాసాత్మజుం జూచి త
త్రిత్యుల్ తాపసవర్యులందఱును ద ♦ త్ప్రజ్ఞాప్రభావప్రభా
సత్యాకార మెఱుంగువార లగుటన్ ♦ సంభ్రాంతులై యెంతయుం
బ్రత్యుత్థానముఁ జేసి రాసనములన్ ♦ వర్జించి వైళంబుగన్.

వ॥ అట్లు నిష్కాముం డగు నప్పరమమునీంద్రుండు నిర్హేతుక కారుణ్యంబునం జేసి విచ్చేసినం గని భయవినయసంభ్రమంబులు ముప్పిరిఁగొన నప్పు డప్పుడమిఱేఁడు సాష్టాంగంబుగ దండప్రణామంబు లాచరించి సమంచితవిధివిధానంబున భక్తిభరితుండై పూజించె నంత. ౨౯

చ॥ అరమర లేక వెఱ్ఱి యని ♦ యాత్మఁ దలంచుచు గేలిసేయుచుం
బరువడి హెచ్చి యుచ్చటికి ♦ వచ్చిన యాలరిబాలబాలికల్
నరవరుచేతఁ బూజఁగొని♦నం గని వెన్కకు సేగి రీతఁ డ
ద్దిర! మహితానుభావుఁ డని ♦ దివ్యతపోధను వీడి యందఱున్.

క॥ ఆసంయమినాథుఁడు పూ జాసంతుష్టాత్ముఁ డగుచు ♦ జనపతి వినయ
శ్రీ సొంపారఁగ నొసఁగిన నాసీనుండయ్యె నుత్త♦మాసనమందున్.

చ॥ అరయ మహాత్ములందును మ♦హాత్ముఁ డనం దగు నమ్మునీంద్రుఁ డ
ప్పరమతపోధనైక పరి♦వార పరీవృతుఁడై మహాసభాం
తరమున వెల్గుచుండె వివి♦ధగ్రహసంచయతారకావళీ
పరివృతుఁడై నభంబున వి♦భాసిలుచుండు సుధాకరుం డనన్. 30

సీ॥ సాత్త్వికవేషు నా♦సనసన్నివిష్టు న,మోఘధీవిభవు న♦మ్మునిని జూచి
భయమును వినయము ♦ భక్తియు ముప్పిరి,గొన నల్లన సమీప♦మునకు నేగి
ఫాలతలంబు భూ♦భాగంబు నంటఁగా, సాష్టాంగవందన ♦ మాచరించి
దాసభావముఁ బార♦తంత్ర్యమున్ సూచింపనో యన నంజలి♦దోయిలించి
గీ॥ సంయమీశ్వరసద్వచ♦శ్శ్రవణమునకుఁ। దగినయట్టులు గడు సావ♦ధానుఁడగుచు
భాగవతశేఖరుండైన ♦ పార్థివుండు। విమలమృదులవాక్కుల నిట్లు♦విన్నవించె. ౩౧
శా॥ ఆహా చిత్రము పుత్రబంధులము మే♦మట్లయ్య మౌనీశ్వర
వ్యాహారంబుల నాలకించి భజియిం♦పం గంటి మర్త్యత్వమున్
దేహాపత్యకళత్రబద్ధమతితోఁ ♦ దీండ్రించునన్నున్ మహా!
త్సాహంబొప్పఁగ వచ్చి నీవతిథివై ♦ ధన్యాత్ముఁ గావించుటన్. ౩౨
ఉ॥ శ్రీపతిదివ్యపాదసర♦సీరుహచింతనసంతతాత్ములై
ప్రాపితసత్త్వమూర్తులుఁ గృ♦పామయు లౌతమదర్శనంబునం
బాపములన్నియుం దొలఁగె ♦ భద్రములెంతయుఁ బొందఁగంటి సం
తాపములెల్లఁ దీరె భవ♦నంబును బావనమయ్యె ధీమణీ.
మ॥ మిముఁబోంట్లన్ స్మరియించుమాత్రమున నే♦మిధ్యాప్రియుల్ పావను
ర్థము లార్యేతరులుం బవిత్రులగుచో ♦ దర్శించి సేవించి యు
త్తమపీఠం బమరించి భక్తియుతులై ♦ ధ్యానించి శ్రీపాదతీ
ర్థము నర్థిం గ్రహియించుధన్యులు పవి♦త్రస్వాంతులౌ టబ్రమే. ౩౩
క॥ మిముఁబోటిమునులసాన్ని।ధ్యమునం బాపంబు లెంత♦లైనను బురుషో
త్తముసాన్నిధ్యంబున న।య్యమరవిరోధులు నశిం♦చు♦నట్లు నశించున్. ౩౪
మ॥ చతురంభోధిపరీవృతాఖిలమహీ♦చక్రంబు మాతాతలన్
హితుఁడై క్షేమము నందిమై కరుణతో ♦ నేలించుకృష్ణుండు నేఁ
డతివాత్సల్యముఁ జూపెఁ దత్కులమునం ♦ దానాయెడం గానిచోఁ
బతితుండన్ నిను జూచుభాగ్య మెటుసం ప్రాప్తించునన్నోటికిన్. ౩౫
మ॥ అనయంబున్ భవపాశబద్ధులకు న♦వ్యక్తప్రచారుండవై
వనమందే నివసించుసిద్ధుఁడవు భ♦వ్యంబైన నీదివ్య ద
ర్శన మిట్లబ్బుటఁ జేసి మర్త్యుఁడనై ♦ చాలంగ నన్నట్టి నా
కనఘా! శౌరి ప్రసన్నతం గనుటె సా♦ఫల్యం బింక వేయేటికిన్. ౩౬
వ॥ అని సన్నుతించి యన్నరేంద్రుండు మునీంద్రునకు వెండియు ని ట్లనియె. ౩౭
ఉ॥ ఎప్పుడు దుర్లభం బగున♦యీ తమదర్శనభాగ్య మబ్బె నా
కప్పుడె యీప్సితార్థము ల♦వన్నియుఁ జేకుఱె నంచు గట్టిగాఁ
జెప్పఁగవచ్చు యోగిజన♦శేఖర! నీ వఖిలార్థతత్త్వముం
దప్పక గుర్తెఱుంగుదువు ♦ దాసునివిన్నప మాలకింపవే.

గీ॥ ఈజగములోన మోక్షము♦నిచ్చఁజేయు।పురుషుఁ,డొందును♦నేఁడో రేపో గతింప
నున్నవాఁడు త్రిశుద్ధిగ ♦ నో మహాత్మ!।యేమియాచరించిన భవ♦మెల్ల బాయు.

ఉ॥ దేని జపింపఁగావలయు ♦ దేనిని గర్ణములన్ వినందగున్
దేని నొనర్చుటొప్పు మఱి ♦ దేనిని లో మననం బొనర్పనౌ
దేనిని మాటిమాటికిని ♦ దీరని ప్రేమముతోడ నెంతయున్
ధ్యాన మొనర్చినన్ శుభము ♦ లందు నరుండు భవంబుఁ జెండుచున్. ౩౮

క॥ ఆర్తముముక్షువులకు నెటు।కర్తవ్యజ్ఞాన మటు ల♦కర్తవ్యము సం
పూర్తిగఁ దెలియఁదగు నగుటఁ। గర్తవ్యవిపర్యయంబుఁ గరుణఁ దెలుపుమీ!

గీ॥ అనఘ! సంసారిగృహముల♦యందు గోవు।పాలుఁ బిదుకునంతటిస్వల్ప♦కాలమైన
గానరా వట్టి నీ విందుఁ♦గరుణ దర్శ।నంబిడుట నాదుపూర్వపు♦ణ్యంబుగాదె. ౩౮

క॥ అనియిట్లు సన్నుతించుచు। జనవిభుఁ డడుగఁగ ముముక్షు♦జనధర్మములె
ల్ల నెఱింగినయాశుకముని। వినిచెన్ మృదుమధురవాక్య♦విన్యాసమునన్.

ఆశ్వాసాంతము.

శా॥ కొంచెంబేనియు నాత్మధీవిభవముం ♦ గుర్తింపఁబో కిమ్మహా[illegible]
దంచత్కార్యముఁ బూనితిం గ్రమముగా ♦ నారోగ్యమెల్లం బటా
పంచల్ సేయఁదొడంగెఁ గాలము మఱే♦భంగంబు రానున్నదో
మంచిం జెడ్డకు నీదె భార మిదె య♦స్మత్ప్రత్యయం బచ్యుతా!

ఉ॥ చేతులతో మహార్ణవముఁ ♦ జిమ్ముచు నవ్వలియొడ్డుఁ జేరఁగాఁ
బాతరలాడు పందవలె ♦ భాగవతం బిటు మందబుద్ధియే
యూతగఁ జేయఁ బూనితి న♦హా! యయినన్ భయమేమి? నీదు ని
ర్హేతుకజాయమానకృప♦యేకల దాశ్రితకార్యసిద్ధికిన్.

గద్యము:— ఇది శ్రీధనాచల రామచంద్ర చరణారవింద
సేవాసమాసాదిత శతవధానాది కవితావిచిత్ర, శ్రీవత్స
గోత్రపవిత్ర సింగరాచార్యపౌత్త్ర, శఠగోపాచార్య
పుత్త్ర, సమధిగత సకల భాగవతవ్యాఖ్యానుభావ
భాగధేయ సంపన్నముదుంబ సింగరాచార్య
నామధేయ ప్రణీతంబైన శ్రీ భాగవత
ప్రథమస్కంధమునందుఁ
తృతీయాశ్వాసము.

క॥ ప్రథితం బగుభక్తి దలి। ర్ప ధనాచలరామచంద్ర♦పాదములకు మ
ద్గ్రథితము శ్రీభాగవత।ప్రథమస్కంధము సుమం♦బుఁ బలె నర్పింతున్.

ఓం తత్సత్.

శ్రీమతే రామానుజాయ నమః.
శ్రీ ధనాచలరామచంద్ర పరబ్రహ్మణేనమః.

శ్రీ భా గ వ త ము.

ద్వి తీ య స్కం ధ ము.

ప్రథమాశ్వాసము - ౧ వ యధ్యాయము.

శ్రీ మహితమూర్తి యగుచుం। జేరిమామృతదృష్టి మమ్ముం ♦ బెంచుచు నెపుడుం
గామితముల నొసఁగు పరం। ధాముని భజియింతు నిన్ను ♦ ధనగిరిరామా!

వ॥ అవధరింపుము సూతపౌరాణికోత్తముండు శౌనకాదిమహర్షిసత్తముల కి ట్లనియె
నట్లు సామాన్యంబుగ నాత్మశ్రవణాదులు ముక్తిసాధనంబులగుట యెఱింగి
విశేషాకారంబున నవ్వానిం దెలియఁ గోరి య ట్లడిగిన పుడమిఱేనిం గని ముని
పుంగవుం డగు శుకుండు సంతుష్టాంతరంగుండై యి ట్లనియె. శ్లో॥ ౧

మ॥ ధరణీపాలకులావతంస మన మత్యంతంబు సంతోషసం
భరితంబై దనరారు నుత్తమము నీ ♦ ప్రశ్నంబు, సంసారసా
గరసంతారణకారణంబగుట సత్కల్యాణపారంపరిం
బరఁగం జేసెడు నీకెగాక జగతిన్ ♦ వర్తించు నెవ్వారికిన్.

గీ॥ ఆత్మవిజ్ఞానధనులైన ♦ యందఱకును। బరమసమ్మత మియ్యది ♦ పార్థివేంద్ర!
యట్లుగావున శ్రేష్ఠమై ♦ యలరునీదు। ప్రశ్న మిది తత్ప్రశంసకుఁ ♦ బాత్రమగుచు.

వ॥ నరేంద్రా! శ్రోతవ్యంబులు మంతవ్యంబులు నిదిధ్యాసితవ్యంబులు నైన యర్థం
బులతత్త్వంబు నెఱుంగం గోరి కావింపంబడుటం జేసి నీప్రశ్నంబు శ్లాఘా
పాత్రంబై యొప్పు మఱియు.

౧ మ॥ తలఁపన్ మోక్షము ఁ గోరువారలకు శ్రీ ♦ దామోదరుం డొక్కఁడే
కలఁ డెన్నోకల వాలకింపఁదగు విఖ్యాతార్థముల్ మందిరం
బుల నల్పాస్థిరలాభమందె హృదయం ♦ బు న్నిల్పి యాసించు నే
స్తుల కెల్లప్పుడు నాత్మతత్త్వవిధముల్ ♦ శోధింప లేకుండుటన్. ౨

గీ॥ అట్టులయ్యును గృహమేధు ♦ లాత్మతత్త్వ। మాత్మఁ దెలియంగఁ గోరి యుం ♦ తైనఁగాని
పూనియత్నంబొనర్పఁగాం ♦ బోక రాత్రి। యును బవలు వ్యర్థముగఁ బుచ్చు ♦ చున్నవారు. ౩

గీ॥ నిద్రచే నంగనాభోగ ♦ నిరతిచేత। రాత్రియంతయుఁ గామినీ ♦ పుత్రమిత్రాది
గాఁ గలుగువారిఁ బోషించు ♦ కడకచేతఁ। బవలు సర్వముఁ గడచు న ♦ వ్వారిఁ [illegible].

క॥ అరయు ననిత్యకుటుంబముఁ। బరిపాలించుటకుఁ బాటు ♦ పడ కెల్లపుడున్
నరు లాత్మజ్ఞానమునకుఁ। జిరముఁ బ్రయత్నింప బుద్ధి ♦ సేయరు [illegible]. ౪

౨ గీ॥ విను మనిత్యంబులైనను దనుసతీసు । తాదులం దాస్థఁ బూని యెల్లప్పుడు వాని
చావుఁగనులారఁగాంచియు జ్ఞానహీనుఁ । డవ్విధంబునుదనయందు నరయఁబోఁడు.

౩ వ॥ కావున సమస్తజీవులయం దంతర్యామియై వర్తించుచు స్వప్రాప్తిప్రతిబంధకంబు లగునుపాసకులపాపంబులను బటాపంచలు గావించుచు ననన్యార్హంబగు భగవచ్ఛబ్దంబుచేఁ జెప్పంబడుచు నారాయణుండు కార్యకారణావస్థావస్థితంబు లగుచేతనాచేతనంబులకు నియామకుండై ధ్యేయకారణంబై యొప్పుచుండు నట్లగుటం జేసి. ౪

క॥ భగవంతుఁ డె నుతిసేయం । దగువాఁడు సదా స్మరింపఁ దగువాఁడు వినం
దగువాఁడు పరమపద మం । దఁగఁ గోరెడువారికెల్ల ధరణీనాథా !

౫ చ॥ అనయము జ్ఞానయోగముననైనను గోరికలేకయుంటచే
నను వగుకర్మయోగమున నైనను మానక భక్తియోగముం
ఘనతరవిఘ్నముల్ దొలఁగఁ గాఁ గొనసాగఁగఁ జేసి యంతమం
దనఘు హరిం స్మరింపఁ దగు నందున జన్మము సార్థకం బగుం. ౬

౪ వ॥ కావున మోక్షార్థికిఁ గర్తవ్యంబు స్వరూపరూపగుణవిభూతివిశిష్టనారాయణవిషయకం బైనశ్రవణాదికంబ కాని యన్యంబు లేదు మఱియు.

౬ సీ॥ నిగమబోధితములై తగు కామ్యకర్మల , విధినిషేధాదుల న్విడిచిపుచ్చి
సతతశుభాశ్రయ సంశీలనాసక్తు, లై సనకసనంద నాదులెల్ల
సత్త్వరజస్తమ స్సంగదూరుం డైన, నారాయణునిపై మనంబు దవుల
సంశ్రితజనభవ క్షయకరం బఖిలహే, యప్రత్యనీకంబు నైన వాని

గీ॥ నిత్యమంగళగుణ నికరంబు మేన రో । మాంచ మొదవ ననువదించుకొనుచు
ననుపమంబు లైన యానందతుంగత । రంగభంగముల మునుఁగుచుందు. ౭

౭ సీ॥ భగవానుచేఁ జెప్పఁ బడియుంటఁజేసియు, రూఢి నాభగవత్స్వరూపరూప
గుణవిభూతుల నెసంగుచు నుంటఁజేసియు, భాగవతంబు నాఁ బరఁగుచుండు
సత్ప్రబంధము వేదసదృశంబు మాతండ్రి, వ్యాసముని కలియుగాదియందు
నా కుపదేశం బొనర్చె శాస్త్రములంద, పేక్షవహింప కయ్యుందిరేశు

గీ॥ నందె నిరతంబు సక్తుఁడ నయ్యు నేను । వానిదివ్యలీలలు నాదు మానసంబుఁ
గడఁగియాకర్షణమొనర్చు కారణమున । నభ్యసించితిఁదద్గ్రంథ మధికభక్తిఁ.

మ॥ అరవిందాక్షకథాసుధాకలితమా న శ్లోట నిప్పట్ల వి
స్తరపూర్వంబుగ నీ కెఱుంగ నుపదేశం బిత్తు నోధారుణీ
శ్వర! యాభాగవతంబునంతయు జనుల్ శ్రద్ధాళురై విన్నచో
బరగుం గేశవునం దహైతుకముగా భావంబు భావింపఁగ. ౧౦

క॥ ఆరూఢచిత్తులై తగు । వారికె శ్రీభాగవత ముపాదేయముగా
నారసి వచింపవలయును । భూరమణా యింక నీకు మోక్షార్థులకుం. ౧౧

మ॥ హరిపాదాంబుజభక్తియుక్తముగ నీస్వాంతం బగుం గావునన్
బరిచర్యాదులపైఁ బరీక్షి నొనరింపంబోక తద్గ్రంథముల్
సరణిం దెల్పెద, భక్తకోటికి రహస్యజ్ఞానబోధార్థమై
చిరశుశ్రూష నపేక్షసేయరుసుమీ చిత్తంబునం దుత్తముల్.

ఉ చ॥ మునుకొని మూఁడుతాపముల ముగ్గి విరక్తియు మోక్షకాంక్షయుం
దనర ఫలాభిసంధిరహితం బగుకర్మము నాచరించు నా
ఘనులకు శౌరినామమును గానమొనర్చుటయుణ్, స్వరూపముం
గని మననంబుసేయుటయుఁ గాకిఁక మార్గము లేదు ముక్తికిణ్. ౧౧

క॥ ఆయువు నా కల్పంబై । వోయెడు క్షీణించి, యెట్లు పూనుదు శ్రీనా
రాయణుని గొలిచి భవమును । బాయఁగ నని చింతసేయవలదు నరేంద్రా! ౧౨

ఉ॥ దారసుతాదులందు సతతం బనురక్తి వహించి యుండుసం
సారికిఁ బెక్కువర్షములు సాగెడునాయువు గల్గియుండుఁగా
కారయ నేమిలాభ? మది యంతయు వాని కెఱుంగరాకయే
తీరుచునుండు జన్మముఁ బడిందిబడిఁ గూర్పఁగ ముఖ్యహేతువై.

చ॥ కడచుచునుండె వ్యర్థముగఁ గాలమటంచుఁ దలంచువానికిం
గడకొని యాయు వొక్కత్రుటికాలము గల్గినఁ జాలుఁ జాలు నే
ర్పడరఁగ నాక్షణంబుననె యాత్మ విరాగముఁ బూని మోక్షముం
బడయఁగ యత్నముం జలిపి భద్రముఁ గాంచు నతండు ధన్యుఁడై. ౧౨

వ॥ అని పలికి శుకుండు వెండియు నరేంద్రున కి ట్లనియె. ౧౩

—* శుకుఁడు పరీక్షిత్తునకు ఖట్వాంగచరిత్రమును దెల్పుట *—

క॥ జననాయక సమ్మోదం । బెనయఁగ నిందులకుఁ దగిన దృష్టాంతముగా
వినిపించెద సకలంబును । విను మిదె ఖట్వాంగనృపతివృత్తాంతంబుణ్.

ఉ॥ బంగరుకొండ ధైర్యపరిపాటికి, మేటికపీంద్రకోటికిం
దంగెటిజున్ను, ఖిన్నజనతాఘనతాపనివారణంబునణ్
ముంగిలికల్పకంబు, నయమూర్తికిఁ గొంగుపసిండిమూట ఖ
ట్వాంగమహీమహేంద్రుఁ డలరారు నభంగురభూతిసాంద్రుఁడై.

ఉ॥ ధీరుఁడు పండితప్రియుఁడు దివ్యయశోభరితుండు వార్ధిగం
భీరుఁడు ఖండితారినృపవీరుఁడు దూరవిచారుఁ డార్తమం
దారుఁడు యోగ్యుఁ డుత్తముఁడు దాత మహాత్ముఁడు శూరుఁ డమ్మహా
దారునిబోలునట్టి వసుధాధిపు లుందురె యెందుఁ జూచినణ్.

వ॥ ఇట్లు ఖట్వాంగమహీపురందరుండు సప్తద్వీపపరీవృతంబైనభూచక్రంబు నేకచ్ఛ
త్రాధిపత్యంబుగఁ బరిపాలించుచుండు నక్కాలంబున రక్కసులతోఁ బోక్కం

డుక్కుమిగిలి దుర్నిరీక్ష్యతేజస్సంపన్నుండును దుష్టక్రియారంభుండును దురవధిక
చమూసమన్వితుండునై విజృంభించె నంత.

మ॥ అతులస్థైర్యపరాక్రమాదుల ఘనుం♦ డై చండదుర్వారదీ
ధితి దిక్పాలకు లెల్ల డిల్లపడురీ♦తిన్ భీతిఁ జేకూర్చి య
ర్చితనానామరవైరివీరవరుఁ డ♦క్షీణప్రభాభాసురుం
డతిరౌద్రుండు ప్రచండశాసనుఁడునా నా♦కట్టె ముల్లోకముల్.

క॥ గర్హితశిష్టులు దుష్టు ల।నర్హులు దానవులు వెంట♦ నంటఁగ నాజిన్
బర్హిర్ముఖుల నోనర్చెను। బర్హిర్ముఖులను సురారి♦ వరుఁ డుగ్రుండై.

శా॥ అవ్యాజంబుగ నావరించెను దివం♦ బవ్యాహతుండై మహా
భవ్యంబై తగు నందనంబు బలిమిం♦ బట్టెన్ హుతంబైన యా
హవ్యవ్రాతముఁ గవ్యసంచయము నా♦హారించెఁ గ్రూరాత్ముఁ డా
క్రవ్యాదుండు సుమేరుపర్వతమునం♦ గ్రాలె న్నిజేచ్ఛారతిన్.

వ॥ ఇట్లు వక్రవిక్రమంబున విజృంభించి జంభారిప్రముఖనిఖిలబర్హిర్ముఖుల నపగత
సుఖులం గావింపం దలంచి దానవేశ్వరుం డఖండచమూమండలసమేతుండై స్వర్గం
బునకు నిర్గమించి యాక్రమించిన నుభయసైన్యంబులకు సంగ్రామంబు భీషణంబయ్యె
నయ్యవసరంబున.

ఉ॥ కులశైలంబుల నుగ్గునూచమయిపోఁ♦ గొట్టంగ రంగారు న
క్కులిశంబున్ ధరియించి మించి యమితో♦గ్రుండై సురేంద్రుండు దా
నలఘుస్ఫూర్తి సురారినాయకుని నే♦యన్ శాణధారానిఘృ
ష్టలసద్రత్నముభాతి శోభిలు భుజా♦శౌర్యం బవార్యంబుగన్.

మ॥ అని నాసర్వసుపర్వజిత్పరమదీ♦వ్యచ్ఛౌర్యవైశ్వానరుం
డు నిజోద్దీప్తి నడంపఁ దద్భవసము♦ద్ధుం బాచకుండై చిరం
తనమై యొప్పు స్వపాచకాహ్వయ మహా♦స్థంబయ్యెఁ బొ మ్మంచుఁ ద
ద్ఘనకారుణ్యపయోధి ముగ్గెను బృహ♦ద్భానుండు దీనస్థితిన్.

మ॥ తత ఘోటీఖురపాటితాఖిలధరో♦ద్యద్ధూళిజాలంబు దీ
ధితిసప్తార్చి పయోధి సైకతపయో♦ధిం బొడసేయంగ సం
గతభీతిన్ వరుణుం డఖండభుజవి♦క్రాంతక్రియాస్ఫీతత
ద్దితిపుత్రోద్ధతయాపయోధినడుమం♦ దీపించె దీనాత్ముఁడై.

వ॥ ఇట్లు పురందరాదిదిక్పాలకగణంబును నిర్జించి నిరాఘాటసంచారంబున నఖిలభు-
వనభయంకరుండై యుండు పౌలసుదిండిం గాంచి కంపించి పలాయితంబులై సకల
సుర్ణసమూహంబులు భూలోకంబున కరుగుదెంచి భూపాలకులశేఖరుం డైన నఖ
ట్వాంగునిసాన్నిధ్యంబుఁ గల్పించుకొని సాహాయ్యంబు నర్థించుటయు నర్థిజన.

భాగధేయుండును, నవక్రివిక్రమకళాధౌరేయుండును నగునాథారుణేశ్వరుండు దేవ
పక్షంబు నంగీకరించి దివంబున కరిగి దానవసైన్యంబుతోడం దలఁపడె నంత

శా॥ ఆ రక్షఃకులనాథుఁ డా క్షణమునం ♦ దక్షీణశౌర్యాన్వితుం
డై రూక్షంబుగ బాణమున్ వయిచెఁ ద♦జ్జ్వావల్లరీఝల్లరీ
భూరిధ్వానము బోరుకొల్ప నృపుపైఁ ♦ బ్రోద్దండదోర్దండకం
డూరేఖోద్యదఖర్వగర్వగరిమా♦టోపంబు దీపింపఁగన్.

శా॥ భీష్మస్ఫూర్జథవక్రివిక్రమకళా♦వీర్యోదశౌర్యోల్లస
ద్గ్రీష్మాదిత్యుఁడు దైత్యలోకవిభుఁ డి♦రీతిన్ శరం బేయ రో
చిష్మంతుం డన మండి చండశరముం♦ జ్రేబూని చెండాడె శో
చిష్మత్తుం డగునమ్మహీంద్రుఁడు దిశా♦స్ఫీగ్రహప్రోథసాంద్రుఁడై.

శా॥ అంతం బోక మహోక్కెకోలఁ గొని వే♦యన్ దైత్యవీరుండు దు
ర్దాంతప్రక్రియ వచ్చు దాని గడిమిం ♦ దైవారుదేవారు ల
త్యంతంబు న్మది సంతసింపఁగ మహో♦గ్రాకారుఁడై తుంచెఁ గ
ల్పాంతానల్పగభీరభీమసమర♦వ్యాపార మేపారఁగన్.

వ॥ ఇట్లన్యోన్యజయాభిలాషం దగిలి తారకాసురషణ్ముఖులసంగరంబు తెఱంగున,
మధుదానవరమాధవులయుద్ధంబువిధంబున, వృత్రసుత్రాములసంగ్రామంబు
చందంబునం బోరుచుండునయ్యవసరంబున నవనీశ్వరుం డుగ్రుండై.

శా॥ చండక్రోధపరీవృతాత్ముఁడగుచున్ ♦ సత్త్వమ్ము సంధిల్ల ను
ద్దండాఖండతరప్రభం బగు గదా♦దండంబు దీవ్యద్భుజా
దండాగ్రంబున నిల్పి దైత్యుని గదా♦దండంబు ఖండించె బ్ర
హ్మాండంబంతయు బ్రద్దలై పగిలె నా ♦ నారావ మేపారఁగన్.

శా॥ జంభారాతి విరోధినాథుపయి శ♦స్త్రం బొండు చేఁబూని స
ప్తాంభోరాశిపరీవృతాఖిలమహా♦ద్యాచక్ర మల్లాడఁగా
దంభోళిన్ ఖగనాథుపై వయిచు సు♦త్రాముండు నా శౌర్యసం
రంభం బొప్పఁగ వైచి త్రుంచె శిరమున్ ♦ రాజేంద్రుఁ డొక్కుమ్మడిన్.

వ. ఇట్లు సంగ్రామతలంబున నిహతుండై పడినదానవేంద్రుం గని హతశేషు లూడనిం
బాడిన నత్యంతంబు సంతుష్టులై యాదిత్యు లభినందించి యిష్టం బగువరంబు వేఁడు
మిచ్చెద మని పలుకుటయు.

క॥ వాలారువినయమున భూ । పాలకులోత్తముఁడు నంత ♦ వలఁగొని యాయుః
కాలంబుఁ దెల్పుఁ డని సుర । జాలంబున్ వేఁడుకొనియె ♦ జగతీనాథా।

గీ॥ సురల నటు వేఁడుకొని మహీ♦శ్వరుఁడుతనమ। రెండుగడియలుజీవిత♦ముండుననుచు
వారివలన నెఱింగిసం♦భ్రమము మీఱ।యప్పుడె విమానమ్మున భూమి♦కడుగుదెంచి.

క॥ మనమును బంధించి మహా । ధనమును వర్జించి తనయ♦దారాదికబం
ధనమును ద్రెంచి చరమసా । ధనమును గుర్తించి మోక్ష♦తత్పరుఁ డగుచున్.

గీ॥ పరమపురుషుఁ డొకఁడె♦ప్రాప్యంబు ప్రాపకం।బని తలంచి యచ్యు♦తుని స్మరించి
మించి యభయమును గ్ర♦హించి ఖట్వాంగుఁడు।బడసెముక్తి రెండు♦గడియలందు.

గీ॥ రెండుగడియలయందె యా♦రీతి భక్తి । గలిగి ఖట్వాంగవిభుఁడు మో♦క్షములభింప
నేఁడుదినములు జీవింతు♦వింక నీవు । హరిని భజియించి ముక్తుఁడ♦వగుట యరుదె? ౧౪

శా॥ కంపం బొందకు మల్పకాలమనుచున్ ♦ గాంభీర్యమున్ ధైర్యమున్
దెంపుం దేజము నప్రమాదమును వృ♦ద్ధిం బొందఁ గామంబు ని
ర్జింపం బూనుము పారలౌకికహిత♦శ్రీయెల్ల సిద్ధింపఁగా
సంపాదింపుము సర్వసాధనములన్ ♦ సప్తాహమధ్యంబునన్.

వ॥ అని పలికి శుకయోగీంద్రుం డన్నరేంద్రునకు వెండియు నిట్లనియె. ౧౫

౯ మ॥ మనుజాధీశ్వర యంతకాల మది సం♦ప్రాప్తింప నిర్భీకుఁడై
తనదేహంబున దేహబంధు లగుపు♦త్రభ్రాతృదారాదులన్
ఘనమోహం బనుపాశమున్ నరుఁడు ని ♦ ష్కామాఖ్యశస్త్రంబుఁ గై
కొని వీకన్ మొదలంటఁ గోయవలయున్ ♦ గోవిందసక్తాత్ముఁడై.

౧౦ గీ॥ అట్లువైరాగ్యమునఁబొంది♦యంతగృహమునుండి వెల్వడిసన్న్యాసియునుజితేంద్రి
యుఁడునగుచు దేహబంధువి♦యోగమునకు। మానవుండువిచారము♦మానవలయు. ౧౬

౧౧ ఉ॥ అమ్మెయిఁ జింత వీడి హృద♦యమ్ము దృఢమ్మొనరించి పుణ్యతీ
ర్థమ్మునఁ దానమాడి విహి♦తమ్ముఁ బవిత్రము నౌ వివిక్త దే
శమ్మునఁ జేరి యందు విధి♦సమ్మతి దర్భల నాసనమ్ము మా
న్యమ్మగునట్లు కల్పన మొ ♦ నర్చి కరమ్ము సుఖోపవిష్టుఁడై.

౧౨ గీ॥ అక్షరత్రయగ్రథితంబు ♦ నఖిలభువన।పావనంబు హరిప్రతి ♦ పాదకంబు
నైనయోంకారమునుభక్తి♦నభ్యసింప। వలయుఁదనమానసంబున♦వసుమతీశ! ౧౭

౧౩ గీ॥ కోరి రేచకపూరక ♦ కుంభకాఖ్య । నలరుచుండుప్రాణాయామ♦ములనరుండు
రూఢినుచ్ఛ్వాసనిశ్వాస♦రూపవాయు। వునుజయింపఁగవలయును♦భూతలేశ

క. ఇమ్మెయి నొనర్చి పిమ్మట । నమ్మనుజుఁడు బ్రహ్మబీజ ♦ మై తగునోంకా
రమ్మును స్మరించుచు వివే । కమ్మున బంధింపవలయు ♦ గట్టిగ మనమున్.

గీ॥ ఆత్మయనురథికుఁడుదేహ ♦ మనురథంబు । నెక్కి బుద్ధి సారథిగాఁగ♦నింద్రియాశ్వ
ములవిషయవీథిఁజనకుండ♦నిలుపవలయుఁ।జిత్తమనెడుకళ్లెపుఁద్రాళ్ళ♦చేతనెపుడు. ౧౮

౧౪. చ॥ తమిఁ దొలిపుట్టువందు సత♦తం బొనరించిన పుణ్యపాపక
ర్మముల బలాత్కృతంబగుచు ♦ మాటికిమాటికి బర్వులెత్తను
త్తమసదసద్వివేకనిభృ♦తంబయియొప్పెడు బుద్ధితోడఁ జి
త్తమును జలింపకుండఁ జెడు వి♦థంబున నిమ్మగు నిల్వరింపఁగన్.

వ. నిశ్చయాత్మకం బైనబుద్ధివిశేషంబున నట్లు చిత్తంబును నిల్వరించి నిఖిలశుభాశ్రియం బైన శ్రీహరిరూపంబునఁ దిరంబుఁ గావింపవలయు మఱియు. ౧౮

గీ॥ అట్లు బద్ధంబుఁబూర్ణశు♦భాశ్రయంబు । నై నమనమునఁ బూర్ణమా♦ధ్యానమున కశక్తుఁడగునేని దొలుదొ ల్త♦జనుఁడుహరిము। ఖావయవమునుధ్యానింప♦నగున రేంద్ర.

౧౯. గీ. అవిరతముబాహ్యవిషయాను♦భవము లేని।మనమునంతటఁదిరముగా♦దనర జేసి దేవదేవుఁడై తగువాసు♦దేవుకన్న।నితరవస్తు వేదియును స్మ♦రింపఁదగదు.

గీ॥ కలుషితముగాక రాగాది♦కంబుచేత । నెమ్మనం బొప్పు దేని ధ్యా♦నించునెడల మనుజనాథసర్వోత్కృష్ట♦మును శుభాశ్రి యంబునగువిష్ణురూపమ♦య్యదియెసుమ్ము.

వ॥ మఱియు రజోగుణంబున నాక్షిప్తంబై తమోగుణంబున విమూఢం బైనమనంబును ధారణాబలంబున నారాయణునందు నియమింపవలయు. ౨౦-౨౧

క॥ కావున ముందుగ ధారణ । గావలయు రజస్తమోవి ♦ కారములు దురంతావిలములు రాగాదులు । బోవు న్నశియించి పూర్ణ♦ముగ నద్ధానక.

౧౬. గీ॥ ధారణాయోగలబ్ధి న♦నారతంబుఁ। బరమశుభమైనయాధార♦మరయుచుండు ధీరునకుఁ దోడన లభించు♦భూరిభవవి। పాటనపటిష్ఠ మగు హరి♦పాదభక్తి.

వ. అనిన విని మునితల్లజునకు మనుజవల్లభుం డి ట్లనియె. ౨౨

౧౭ క॥ ధారణ యన నెట్టిది? యా । ధారంబగు దాని కెద్ది? ♦ ధారణ మఱి యే తీరున హరింపఁజాలెడు । నారయ నరుహృదయమలిన♦మంతయు ననఘా.

వ॥ అనిన నరేంద్రునకు మునీంద్రుం డి ట్లనియె. ౨౩

౧౮ సీ॥ విధిచోదితంబయి♦వెలయునాసనయోగ, మున మేటి నై పుణ్య♦మునుగ్రహించి మునుకొని రేచక ♦ పూరకాదులచేత, ననిలనిరోధంబు ♦ నాచరించి దారపుత్రాదులం♦దారూఢమైయున్న, మోహంబును సమూల♦ముగఁ ద్యజించి దుర్విషయేచ్ఛకుం ♦ దొరకొననీక యే,కాద శేంద్రియశక్తి♦గండడంచి

గీ॥ యితరవస్తువులందాస్థ♦యీసడించి। యటు లిటులు బోవకుండెడు♦ నట్లు మనము నిశ్చలంబుగ బుద్ధిచే ♦ నిల్పవలయుఁ।బరమపురుషునిస్థూలరూ♦పంబునందు.

వచ॥ కార్యకారణాకారం బైనపృథివ్యాదిభూతమయప్రపంచంబంతయు నమ్మహాపురుషునకు శరీరంబై స్థూలతరంబులందును స్థూలతరంబై కరంబుడంబుమీఱు. భూతభవిష్యద్వర్తమానకాలగోచరం బైనసమష్టివ్యష్ట్యాత్మకపదార్థజాతంబెల్లఁ దదంతర్గతంబుగా నుపాసకు లుపాసించుచుందురు మఱియు. ౨౪

గీ॥ అవనియుజలంబుతేజంబు♦ననిల మాకా।సం బహంకారము మహత్త♦నంబరంగు నావరణసప్తకంబుచే ♦ నండకోశ। మనెడుపురుషోత్తమునిరూప♦ మమరియుండు. ౨౫

గీ॥ అట్టిరూపంబునం దల♦రారుచుండు । శ్రీవరుండె విరాట్టని♦ చెప్పఁబడును జానుమీఱు నాతఁడెభక్తి♦సాధనమగు।ధారణాయోగమునకును ♦ధారమగుచు,

వ॥ మఱియు నప్పరమపురుషుని పాదతలంబుగఁ బాతాళంబును, బాదమూల పాదాగ్రంబులుగ రసాతలంబును, గుల్ఫంబులుగ మహాతలంబును, జంఘలుగఁ దలాతలంబును, జానువులుగ సుతలంబును, నూరుద్వయంబుగ వితలాతలంబులును, జఘనంబులుగ భూర్లోకంబును, నాభీరంధ్రంబుగ భువర్లోకంబును, వక్షస్థలంబుగ సువర్లోకంబును, గ్రీవాప్రదేశంబుగ మహర్లోకంబును, వదనంబుగ జనోలోకంబును, లలాటంబుగఁ దపోలోకంబును, శీర్షంబుగ సత్యలోకంబును నుపాసకు లుపాసించుచుందురు. మఱియు. ౨౭...౨౮

సీ॥ భజియించుచుందురు ♦ పాకారిముఖసుర, వ్రాతంబు నచ్యుతు ♦ బాహువులనుచు
భావించుచుందు రా ♦ శావితానంబు నా, రాయణుకర్ణరం ♦ ధ్రంబులనుచు
ధ్యానించుచుందురు ♦ ధ్వనివర్ణరూప మా, శబ్దంబు నబ్జాక్షు ♦ శ్రవణమనుచు
స్మరియించుచుందురు ♦ స్వర్వైద్యులను మహా, పురుషుని నాసికా ♦ పుటములనుచుఁ

గీ॥ బ్రస్తుతించుచునుందురు ♦ బహువిధ ప్రసూన గంధమును గంధిశయనుని ♦ ఘ్రాణమనుచు
వినుతిఁ జేయుచునుందురు ♦ వీతిహోత్రు ననిశము నుపాసకులు హరి ♦ యాస్య[illegible]

౨౯ వ॥ మఱియు విలోకనంబులుగ ద్యులోకంబును, నేత్రేంద్రియంబుగ మిత్రుండును, పక్ష్మంబులుగ రాత్రిందివములును, భ్రూవిలాసంబుగ బ్రహ్మపదంబును, తాలువులుగ జలాభిమాని యగువరుణుండును, రసనేంద్రియంబుగ రసంబును, శిరంబుగ నిగమంబులును, దంష్ట్రలుగ దండధరుండును, దంతంబులుగ జంతుస్నేహాంశంబులును, మందహాసంబుగ సమ్మోహకారిణి యగునాశ్చర్యశక్తియు, కటాక్షవర్గంబుగ నపారసర్గంబును, ఉత్తరాధరోష్ఠంబులుగ లజ్జాలోభంబులును, పయోధరంబులుగ ధర్మంబును, పృష్ఠభాగంబుగ నధర్మంబును, గుహ్యంబుగఁ బ్రజాపతియు, నండకోశంబులుగ మిత్రావరుణులును, నుదరంబుగ నుదధియు, శల్యంబులుగ శైలంబులును, నాడీసమూహంబుగ నదీసందోహంబును, రోమంబులుగ మహీరుహంబులును, బ్రాణంబులుగఁ బవమానుండును, గమనంబుగ గాలంబును, కర్మంబులుగఁ బ్రాణిసంసారంబులును, కేశంబులుగ నంబుదంబులును, వస్త్రంబుగ సంధ్యాద్వయంబును, హృదయంబుగఁ బ్రధానంబును, మనంబుగ సమస్తౌషధికార్యకారణం బగుచంద్రుండును, విజ్ఞానసామర్థ్యంబుగ మహత్తత్త్వంబును, అహంకారంబుగ రుద్రుండును, నఖంబులుగ నశ్వాశ్వతర్యుష్ట్రగజంబులును, శ్రోణిప్రదేశంబుగ సకలపశుమృగంబులును, వ్యాహారంబుగ వేదాత్మకతిత్తిర్యాదిపక్షినివహంబును, మనీషావిశేషంబుగ మంత్రంబును, నివాసస్థానంబుగ మానవవర్గంబును, షడ్జాదిస్వరంబుగ గంధర్వవిద్యాధరచారణాప్సరోగణంబును, స్మరణంబుగఁ బ్రహ్లాదుండును, ముఖంబుగ బ్రాహ్మణులును, భుజంబులుగ క్షత్రియులును, నూరువులుగ వైశ్యులును, చరణంబులుగ శూద్రులును,

కర్మకలాపంబుగ నానావిధనామంబులం దనరి యజింపందగిన వసురుద్రాదుల గుణంబులతోడం బ్రియుక్తంబును హవిస్సాధ్యంబును నగుయజ్ఞాదిభాగం బును, నుపాసకుల కుపాస్యంబులై యొప్పుచుండు. ౩౦.... ౩౭

౨౦ మ॥ ఇది విశ్వాత్మకువిశ్వరూపము మహోత్కృష్టం బతిస్థూల మీ విదితాకారముకన్న భిన్నమగుచున్ వీక్షింపలే దింక నె య్యదియున్, దీన ననారతంబు మును లత్యంతంబు స్వాంతంబులం బదిలంబుం బొనరించుచుందురు నిజప్రజ్ఞావిశేషంబులన్. ౩౮

౨౧ వ॥ నరేంద్రా స్వప్నంబునందు జీవుం డొక్కండయ్యు స్వకీయసుకృత దుష్కృతానుసారంబుగఁ బరమాత్మచే సృష్టంబులును, దేవలస్వానుభావ్యంబు లును, దత్కాలమాత్రావసానంబులును, రాజ్యాభిషేకశిరశ్ఛేదాదిసుఖదుఃఖ మయంబులు నైనబహువిధపదార్థంబుల కధిష్ఠాతయైయుండు తెఱంగున, నారా యణుం డొక్కండయ్యుఁ బ్రత్యక్షాదిసకలవిధప్రమాణంబులచే ననుభూతం బైనపదార్థజాతంబున కంతర్బహిర్భాగంబుల నధిష్ఠాతయై యొప్పుచుండు నిట్లు దృష్టంబులును శ్రుతంబులును నగుచేతనాచేతనంబులను శరీరంబుగాఁ గలిగి యుండియు స్వరూపగుణంబులచే నిర్వికారుండును నానందాశ్రయుండును నానందస్వరూపుండునై యుండుఁగావునఁ జిదచిద్విలక్షణుం డగునప్పుండరీ కాక్షుండు మోక్షార్థి కవశ్యము భజనీయుండై ప్రకాశించుచుండు. ౩౯

గీ॥ అధిప! హరిపాదపద్మసక్తాత్ముఁ డైన । సజ్జనుండు పునఃపునస్సంసరణముఁ గలుగఁజేయు నబ్రహ్మాత్మకస్వతంత్రవస్తుమోహంబునం దగుల్వడకయుండు.

---

౨ వ య ధ్యా య ము .

౨౨ వ॥ అని పలికి మునీంద్రుండు నరేంద్రునకు వెండియు ని ట్లనియె. ౧

౨౩ సీ॥ ధరణీశ విను మట్టిధారణాబలమునఁ, బురుషోత్తమునకు సమ్ముదముఁగూర్చి పూర్వకల్పగచతుర్ముఖుతోడ నాశంబుఁ, గనినసృష్టిజ్ఞానమును లభించి నానాచరాచరానూనసృష్టిక్రియా,క్రమయత్నమున సమగ్రముగఁదనరి తత్తత్సమస్తపదార్థజాతమును య,థావస్థితంబుగ నాత్మ నెఱిఁగి

గీ॥ప్రళయమునకు ముందు భాసిల్లుచుండు నేరీతి నట్లు మున్ను సృష్టిఁజేసెఁ బూర్వకల్పవస్తువులకు సజాతీయములుగ నెల్లవస్తువుల నజుండు.

వ॥ నరేంద్రా! శబ్దస్వరూపం బగువేదంబునం దపగతపరమపురుషార్థంబులును నామమాత్రసారభూతంబులును స్వరూపంబున నసారంబులును నైనస్వర్గాది లోకంబులు ప్రతిపాదింపంబడుటంజేసి వానిం బడయుకొఱకుఁ గర్మకలాపంబున బుద్ధికిఁ బ్రావణ్యంబు సిద్ధించుచుండు. ౨

గీ॥ కాన మాయామయం బౌజ♦గంబునం ద। నాదికర్మవాసనకు లో♦నై జడుండు
మోక్షతదుపాయములఁ గానఁ♦బోఁడు కేవ।లమును స్వర్గాదిలోకము♦లం భ్రమించు.

వ॥ మఱియు మాతాపితృసహస్రంబులకన్న నతివత్సలతమం బగు వేదం బాత్మోజ్జీవకంబగాని నామమాత్రసారభూతంబు లైనస్వర్గాదిలోకంబులను దదుపాయంబు లగుకర్మకలాపంబులను బోధించి వంచింపదనియు రజస్తమోగుణప్రచురులు స్వర్గాదులను సత్త్వగుణప్రచురులు మోక్షంబు నొందుదురని ప్రత్యేకంబుగ నిట్లు బోధింపనియెడలఁ బ్రాయకంబుగ రజస్తమోగుణప్రచురులగు జనులు స్వాత్త్వికఫలంబగు మోక్షంబునందు విముఖులై తమయపేక్షితఫలంబు నెఱుంగఁ జాలక కామప్రావణ్యవివశులై యపాయంబు నుపాయంబుగ భ్రమించి నశింతురు గాన స్వర్గాదులును దత్సాధనంబులును గుణత్రయప్రచురులకుఁ బరిగ్రాహ్యంబులుగను, మోక్షార్థికిఁ బరిత్యాజ్యంబులుగను మఱియుఁ దత్ఫలత్యాగపూర్వకంబుగ సర్వకర్మంబులు, మోక్షైకఫలసాధనంబులుగా ననుష్ఠేయములుగ బోధించుననియు, వేదోక్తంబు సకలంబు నుపాదేయంబు గాదనియు నిట్లు త్యాజ్యోపాదేయవిభాగవిషయకవివేకసంపన్నుండైన పండితుండు దేహధారణార్థంబు పరిగ్రాహ్యంబులైనను బశ్వన్నాదులయందనాసక్తుండై స్వర్గాదు లల్పంబు లస్థిరంబులు నను నిశ్చయజ్ఞానంబు గలిగి నానావిధంబు లైనఫలంబులును దత్సాధనభూతంబు లగుకర్మంబులును వేదబోధితంబులైనను దేహధారణంబునకు నుపాసనాసిద్ధికి నెంతవలయు నంతమాత్రంబ పరిగ్రహించుచుండవలయు మఱియు. 3

గీ॥ సర్వమును బూర్వకర్మాను♦సారముగ ఘ।టించుచుండును గానున్న♦ దెట్లొ గాక
మానదు ప్రయత్నమునకు శ్ర♦మం బెఫలమ। టంచు యత్నింపఁదగదు ప♦దార్థములకు.

సీ॥ అతివిశాలంబు లౌ ♦ నవనిభాగము లుండ,, బర్యంకమున కింత ♦ బాధ యేల?
సహజోపపన్నముల్ ♦ మహితబాహువు లుండఁ, దలగడ కింతసం♦తాప మేల?
నత్యంత ముపయుక్త ♦ మగుకరాంజలి యుడఁ, గనకపాత్రల కింత ♦ కష్ట మేల?
నుత్తరీయములుగా ♦ నెత్తఱి దిశలుండ, వస్త్రంబులకు నింత ♦ వంత యేల?
గీ॥ వాస మొనరింప శైలగ♦హ్వరము లుండ। భవ్యసౌధాగ్రములకింత♦భ్రాంతి యేల?
పాదపంబులఁ దీయని♦ఫలము లుండ । దుష్టపక్వాన్నముల కింత♦దుఃఖ మేల? ౪-౫

గీ॥ కఱవు ప్రాప్తించె నే? వస్త్ర♦ఖండములకు । నేల కౌపీనముగ ధరి♦యింపరాదు?
యింకిపోయె నె? దివ్యవా♦హిను లపెల్ల! యేల తన్మధురజలంబుఁ♦గ్రోలరాదు?

క॥ అగతికులకెల్ల గతియై । జగదీశ్వరుఁ డచ్యుతుండు ♦ సంరక్షింపన్
బగబగ మనుధనవహ్నిం । దెగమండెడుతుచ్ఛుఁ బ్రస్తు♦తింపఁగ నేలా? ౫

వ॥ అని యిట్లు విషయాంతరంబుల నాశింపక తనచిత్తంబును భగవదనుసంధానాయత్తంబుఁ గావించి ప్రత్యగాత్మకుం బరమాత్ముండును నిరతిశయప్రీతివిషయుం

డును, నిరతిశయసుఖస్వరూపుండును, నిరతిశయపురుషార్థస్వరూపుండును, హేయప్రత్యనీకనిఖిలకల్యాణైకతానానిరవధికజ్ఞానశక్తిబలైశ్వర్యవీర్యతేజస్సంపన్నుండును, స్వప్రాప్తివిరోధిభూతావిద్యానివర్తకుండును నైనపరమపురుషుని యుపాసనావిశేషంబున నఖండసౌఖ్యంబు నొందుచు ఫలాంతరనివృత్తుండై పండితుండు భజించుచుండవలయు. ౬

క॥ నిరతిశయసుఖ మొసంగెడు। పరమాత్మునిపాదచింత ♦ వదలి పదార్థాం
తరచింతఁ బశువు దక్కఁగ। నరయఁగ నీక నెవఁడు సేయు ♦ నవనీనాథా! ౭

మ॥ భగవద్భిన్నపదార్థజాతముపయిం ♦ బ్రావణ్య మెంతేని మిం
చఁగఁ దద్వైతరణీసదృక్షు మగుసం♦సారంబునం గూలి య
న్యగతిం గానక స్వీయకర్మపరిల♦బ్ధానేకతాపంబులన్
వగపుంజెందెడువాని గాంచి యిఁక నె♦వ్వాఁ డందు వర్తించెడున్.

౨౫ గీ॥ ఇవ్విధమున ఫలాంతరం♦బీసడించు।నట్టిఘనుఁ డాత్మహృదయమ♦ధ్యావకాశ
మందుఁ బ్రాదేశమాత్రుఁడై♦యలరుచుండు।నీరజాక్షునిహరిని ధ్యా♦నించుచుండు.౮

సీ. శంఖచక్రగదాంబు♦జములఁ దాల్చినవాని,గమనీయభుజచతు♦ష్కంబువాని
బూర్ణకృపారసో♦న్ముఖముఖాబ్జమువాని, సదమలోదారద♦ర్శనమువాని
జారుకదంబకిం♦జల్కవస్త్రముఁ వాని, నళినసన్నిభలోచ♦నములవాని
శ్రీవత్సకౌస్తుభ♦స్నిగ్ధవక్షమువాని, నమ్లానవనమాల ♦ నలరువాని

గీ॥ నిత్యనిరవద్యహృద్యని♦ర్ణిద్రభద్ర।కనకకటిసూత్రకంఠికా♦కటకకంక
ణాంగుళీయకనూపురా♦ద్యఖిలభూష।ణాంచితాద్భుతవిగ్రహుం♦డైనవాని. ౯-౧౦

సీ॥ నిరతిశయోజ్జ్వల♦న్నిఖిలమహారత్న, కనకాంగదంబులఁ ♦ గ్రాలువాని
మణిఘృణీహృదయంగ♦మస్వర్ణమయవిచి, త్రకిరీటకుండల ♦ ద్వయమువాని
శోభాసమున్నిద్ర♦సుస్నిగ్ధకుంచిత, కమనీయనీలాల♦కములవాని
మునిజనాంచితహృదం♦బుజకర్ణికాంతర,వాసితపదపల్ల♦వములవాని

గీ॥ మధురసరళమనోహర♦మందహాస।భాసురముఖారవిందుఁడై ♦ పరఁగువాని
హరిని ధారణచేమనస్థిరతగలుగు।వఱ కుపాసింపఁ దగుయోగి♦వల్లభునకు.౧౧....౨౬

వ॥ ఇవ్విధంబున భగవత్స్వరూపంబును సంపూర్ణంబుగ నేకకాలంబున ధ్యానింపం జాలని పురుషుండు పాదాదిమందహాసపర్యంతంబుగఁ దదీయావయవంబులను బ్రత్యేకక్రమంబున భావింపవలయు నిట్లు భావనాప్రతిష్ఠితం బగు పాదగుల్ఫాద్యవయవస్థానంబును విశేషాకారంబునం దలంపక విడనాడి క్రమక్రమంబుగ జంఘాజాన్వాది స్థానంబును బుద్ధికిఁ బ్రసన్నత్వంబు లభించునవఱకు ధారణనవలంబించి ధ్యానించునది. బ్రహ్మరుద్రేంద్రాదుల కధీశ్వరుండును విశ్వనియామకుండును సర్వజ్ఞుండును నప్రాకృతదివ్యమంగళవిగ్రహావిశిష్టుండును నైనపురుషోత్తమునియం దఖిలశుభాశ్రయగోచరంబును బ్రీతిపూర్వకంబును నవిచ్ఛిన్నం

బును నగు భక్తియోగం బెంతకాలంబు సిద్ధింపకుండు నంతకాలంబును దివ్యాత్మస్వరూపంబుకన్న స్థూలం బైనతద్విగ్రహంబు నేకైకావయవపూర్వకంబుగ సమాహితచిత్తంబున సంస్మరించుచు సమస్తస్వరూపధ్యానంబు నభ్యసించి భక్తియోగంబును సంపాదింపవలయు మఱియు

సీ॥ యోగీశ్వరుఁడు భక్తి♦యోగంబు నివ్విధంబునఁ బూని సంపూర్ణ♦ముగ లభించి
దేహకారణముగా ♦ దీపించుప్రారబ్ధకర్మమంతంబును ♦ గనుటయెంచి
దేశకాలములకై ♦ యాశింప కతినిర్భయప్రదేశంబున ♦ నధివసించి
ప్రాణేంద్రియంబుల ♦ బంధించి భగవదుపాసనచేతఁ బా♦పము లడంచి

గీ॥ నిశ్చయాత్మికబుద్ధిచే ♦ నెమ్మనంబు। బద్ధమొనరించి జీవాత్మ♦పై ఘటించి
వాని బరమాత్మ కర్పించి♦ప్రాప్తశాంతి।యగుచుఁద్యజియింపవలయుఁగృ♦త్యంబులెల్ల

మ॥ అనఘం బాహరిరూపమందుఁ దనకా♦ర్యప్రౌఢిమం జూప న
ల్వనజాతాసనవాసవాద్యఖిలదే♦వవ్రాతముల్ నైజశా
సనబద్ధంబుగఁ జేయుకాలమునఁగా♦సామర్థ్య మింతైన లే
దనినం జెప్పఁగ నేల వేల్పులఁ దదా♦జ్ఞాధీనలోకంబులన్. ౧౭

సీ॥ మోక్షంబుఁ గాంక్షించు ♦ పురుషున కచ్యుతు, పరమపదంబొండె♦ప్రాప్యమనుచు
హరిశరీరంబుగా ♦ కరయ స్వతంత్ర మిం, కేదియు వస్తువు ♦ లేదటంచు
నద్వితీయం బైన ♦ యావిష్ణురూపంబు, గాలాదికనియామ।కంబటంచుఁ
బ్రకృతిగుణంబులఁ ♦ బ్రకృతికార్యంబుల, నది స్పృశింపంబడ ♦ కలరుననుచు

గీ॥ నఖిలనిగమాంతనిగదితం ♦ బైతలిర్చు। హరిస్వరూపంబు రాగాదు ♦ లవలఁద్రోసి
యన్యసాహ్యాదరహితమా♦నాత్మతోడ। భక్తి నాశ్లేష మొనరింప♦వలయు నెపుడు.

వ॥ ఇట్లుపరతకృత్యుం డైన యయ్యోగిపుంగవుండు దేహంబునుండి వెడలునప్పుడు "సర్వంబును బ్రహ్మాత్మకం" బనుబుద్ధిం బ్రతిష్ఠించుకొని భగవదుపాసనాత్మకంబును బ్రత్యక్షతాపన్నంబు నైనజ్ఞానసామర్థ్యంబున నిశ్శేషనివృత్తసమస్తవాసనాసంగుండై గతశ్రముండుగావుటకుం బాదమూలంబున మూలాధారంబును నిరోధించి ప్రాణంబును వక్ష్యమాణంబు లగుప్రదేశంబులం బొందింపవలయు. ౧౮

సీ॥ పొందింపఁదగు మణి♦పూరకస్థిత మైన, ప్రాణంబు నయ్యనా♦హతమునందు
నటనుండి యూర్ధ్వంగ ♦ నగు నుదానగతివి, ధంబున నవ్విశు♦ద్ధంబునందు
నంత నమ్మేము నెంచు ♦ చల్లనఁ జేర్పనౌ, గడఁగి తదగ్రభా♦గంబునందు
నాప్రదేశమునుండి♦యటమీఁద గడియింపఁ, గఁదగునాజ్ఞాఖ్యచ♦క్రంబునందు

గీ॥ స్థాపనసప్తకంబుఁ ♦ జక్కఁగ బంధించి। యితరవిషయగంధ ♦ మీసడించి
ప్రాప్యపరమపదము♦నందు సప్రతిహత।జ్ఞానయుక్తుఁడగుచుఁ♦గ్రాలవలయు.

గీ॥ అంత విష్ణ్వనుసంధాన♦మాత్మలోన । విడక భ్రూమధ్యమున నొక్క♦గడియ నిలచి
బ్రహ్మరంధ్రంబు భేదించి♦పరమయోగి । స్థూలదేహంబుఁ ద్యజియింపఁ♦బోలు నధిప!

—* శుకుఁడు పరీక్షిత్తున కర్చిరాదిమార్గం బెఱింగించుట. *—

వ॥ అని పలికి మోక్షార్థి కర్చిరాదిమార్గంబ గంతవ్యంబనియుఁ, దద్వ్యతిరిక్తం బగు ధూమాదిమార్గంబు హేయంబనియు నెఱింగింపం దలంచి శుకయోగీంద్రుం డు రాజేంద్రునకు ఖండియు ని ట్లనియె. ౨౨

క॥ విను సర్వము బ్రహ్మాత్మక । మని తలఁపక కమలసంభ♦వాదులఁ జిత్తం
బున ధ్యానించెడుపురుషుఁడు । చను ధూమాదిగతియందు ♦ జగతీనాథా!

క॥ అణిమాద్యష్టైశ్వర్య । ప్రణుతంబును సకలసిద్ధ♦వరనిలయంబున్
గణనాతీతము నైనద్రు । హిణలోకంబునకు దాన ♦ నేగుదు రెపుడున్.

౨౭ గీ॥ అవ్విధంబునఁ బోయెడు♦నపుడు స్థూల। దేహ మిట నగ్నిదగ్ధమై ♦ తీరుగాన
భూతసూక్ష్మేంద్రియాత్మకం♦బై తలిర్చు। నట్టిలింగదేహముతోన ♦ యరుగుచుండు.

వ॥ మఱియు భగవద్భక్తిభిన్నం బైన యన్యయోగంబు ననుష్ఠించు నయ్యోగీశ్వరు లబ్రహ్మాత్మకస్వతంత్రజీవోపాసకు లగుటంజేసి త్రిలోకంబుల నంతర్బహిర్భాగంబులందుఁ గలుగు జనోలోకాదులందు సమీరణసమానమహావేగవంతులై యేగుచుండు రిట్లు శాస్త్రజన్యజ్ఞానంబును, గర్మయోగంబును, యమనియమాదికంబును నవలంబించి యబ్రహ్మాత్మకస్వాత్మస్వరూపంబు ననుసంధించు వారలకు బ్రహ్మాండాంతర్గతంబులైన భువనంబులం బ్రాప్తించెడు స్వేచ్ఛావిహారంబు కామ్యకర్మానుష్ఠాతల కలభ్యంబై యొప్పు నట్లగుటంజేసి కేవలకర్మయోగనిష్ఠులకన్న యోగీంద్రులును, యోగీంద్రులకన్న భగవదుపాసకులును నధికులని యెఱుంగవలయు. ౨౩

క॥ భగవద్భక్తిపరాయణు । లగువారికిఁ గోరఁదగని ♦ దగుటన్ ధూమా
దిగతిం ద్యజింపఁదగుఁ జ।క్కఁగ విను మింక నర్చిరాది ♦ గతి నెఱిఁగింతున్. ౨౪

వ॥ నరేంద్రా! ముముక్షుం డగుపురుషుండు నిజహృదయకమలనివాసి యైన వాసుదేవుని యనుగ్రహంబునం బ్రకాశితంబై తత్పదప్రాప్తికి మార్గభూతంబై యొప్పు సుషుమ్నాఖ్య నాడీద్వారంబుగ బయలువెడలి శీర్షకపాలబహిస్థం బైన యాకాశంబువలన నర్చిశ్శబ్దవాచ్యుం డైనయాతివాహికపురుషుం బొంది యందుఁ బునర్జన్మకారణంబు లైనపుణ్యపాపంబులను విదలించి నిరంజనుండై యుండును.

క॥ పాయక ధూమాదిగతిం । బోయెడువాఁ డిట్లు పుణ్య♦మును బాపంబుం
బాయఁగఁ జాలు ననుచుఁ నా।మ్నాయంబులఁ జెప్పఁబడదు ♦ మానవనాథా!

వ. మఱియు ని ట్లర్చిర్గతుండై నివృత్తపుణ్యపాతకుండై యంతఁ గ్రమంబుగ నహ

శ్శుక్లపక్షోత్తరాయణసంవత్సరవాయ్వాదిత్యాభిమానిదేవత లగునాతివాహి
కులం గలసికొనుచుండు. ౨౪

గీ. అంత నాదిత్యునకు నూర్ధ్వ♦మందుఁగల్గు । శీతకిరణావ్యవహితంబు♦శింశుమార
చక్రమునుబొందుచుండుని♦ర్వక్రగతియు।నపగతక్లేశుఁడగుచున♦య్యనఘుఁడధిప.

వ. అనంతరంబున నిరంతరగ్రహతారకనక్షత్రాద్యాశ్రయభూతంబును, విష్ణు
స్థానంబును, బ్రహ్మవిన్నమస్కృతంబును నైనయాశింశుమారచక్రంబు నతి
క్రమించి ప్రిణష్టపుణ్యపాపంబును సూక్ష్మాతిసూక్ష్మంబునైన లింగశరీరం
బును బరిగ్రహించి యసహాయుండై వరుణేంద్రలోకంబులం గడచి కల్పపర్యం
తాయుష్కులగు వేల్పులకు విహారస్థానం బైనజనోలోకంబున కనుగమించి
యవాంతరకల్పంబున శేషముఖోద్భూతంబు లైనరుద్రగణంబులఘాలానలంబు
వలనం దందహ్యమానం బగునని త్రైకాలికజ్ఞానవంతుండగుటంచేసి ప్రత్యక్షం
బుగ నెఱింగి యం దుండనొల్లక బయలువెడలి చని చని. ౨౫ ౨౬

క॥ రెండుపరార్థంబులవఱ । కుండందగి రమ్యమగుచు ♦ యోగివిమానా
ఖండితమై చతురాననుఁ । డుండెడుస్థానంబుఁ జేరు ♦ నురువేగమునన్. ౨౬

క॥ వరుణకుబేరానిలయమ । పురుహూతాద్యమరలోక♦ములకన్న మహో
త్తరమగుటెగాక యయ్యది । చిరకాలస్థాయియగుచు ♦ జెలువొందుఁజుమీ. ౨౭

సీ॥ పొడమవచ్చుటజన్మ♦ములుజరాభారముల్,మదలోభమోహముల్♦మచ్చరములు
పొడమ వచ్చుటఁ గ్లేశ♦ములు నాశములుభావ్య,చటులదుఃఖజ్ఞాన♦సంభ్రమములు
పొడమ వచ్చుట శోక♦ములు క్షుత్పిపాసలు, హీనకర్మము లార్య♦హింసనములు
పొడమ వచ్చుట క్షోభ♦ములుఁ గ్రోధములు శీత, వాతాతపాద్యాధి♦భౌతికములు

గీ॥ గాని పరిదృశ్యమానజగ♦ద్విభిన్నుఁ । డైన శ్రీహరి నెఱిఁగిన ♦ యచటివారు
స్వకృతకర్మంబువలన న♦పారభయద । భవము సంప్రాప్తమగు నని♦పరితపింతు.

గీ॥ అట్టు లగుటఁజేసి♦యాసరోజాసను।భువనమందు నిలువఁ♦బోక ముక్త
పురుషుఁ డంత విగత♦భూరిభయుండయి । యచటనుండి వెడలి♦యతిజవమున. ౨౮

వ॥ క్రమంబునఁ గ్లేదదాహాదిశంకాదూరుండును సంభ్రమరహితుండును నై సప్తావర-
ణంబులయందు బృథివ్యప్తేజోవాయ్వాకాశంబు లనునావరణపంచకంబును బొంది
తత్తత్స్వరూపోపలక్షితుండై యొప్పుచుండు నని చెప్పి మునీంద్రుం డన్నరేంద్రు
నకు వెండియు ని ట్లనియె.

గీ॥ తనదు సూక్ష్మదేహ♦మున నొప్పుచుండెడు । నింద్రియములచేత ♦ నెట్లుతత్త
దఖిలభూతగుణము ♦ లాముక్తపురుషుండు। గొను వచింతు వినుము♦మనుజనాథ.

వ॥ చతుర్ముఖలోకపర్యంతంబ శబ్దాదు లనాదరణీయంబు లగుటంజేసియు నావరణ
భూతగుణంబు లనితరభోగ్యంబు లగుటంజేసియుఁ దత్తద్గతగంధాదులుముక్తపురుష
గ్రాహ్యంబు లగుంగావున నతండు ఘ్రాణేంద్రియంబునఁ బృథివీగతగంధంబును,

రసనేంద్రియంబున జలగతరసంబును, జక్షురింద్రియంబున నగ్నిగతరూపంబును, త్వగింద్రియంబున వాయుగతస్పర్శంబును, శ్రవణేంద్రియంబున నాకాశగతశబ్దంబును, నంతఃకరణంబున నభిప్రాయంబును గ్రహించి యరుగుచుండు నిట్లు గుణగ్రహణపూర్వకంబుగఁ బృథివ్యాద్యాకాశపర్యంతావరణపంచకంబు నతిక్రమించి దిగ్వాతాదిదేవాధిష్ఠేయంబులైనయింద్రియంబులకును,మనంబునకును, నాకాశాదిభూతంబులకును, శబ్దాదితన్మాత్రంబులకును కర్మజ్ఞానేంద్రియంబులకును గారణంబైనయహంకారావరణంబును బొంది యతిక్రాంతంబైనయయ్యహంకారంబుచే నుపలక్షితుండై మహత్తత్త్వావరణంబును జేరి సత్త్వరజస్తమోగుణసామ్యావస్థంబగుప్రకృతితత్త్వంబునం బ్రవేశించుచుండు. ౨౯

గీ॥ ఎప్పుడుస్వకీయభూతసూక్ష్మేంద్రియంబులన్నియుస్వకారణంబులయందులయము
బొందునప్పుడువిధ్వస్తపుణ్యపాపమగుచునాత్మస్వరూపమొప్పారుచుండు.

౨౯ క॥ నిరతిశయానందరసస్ఫురితుఁడు పరమాత్మసామ్యమును జేకొనుటన్
నిరతిశయానందరసస్ఫురితుండై యొప్పి ముక్తపురుషుం డంతన్. ౩౦

ఉ॥ పొందు ననంతు శాంతుఁ బరిపూర్ణు మనోహరనీలవర్ణు న
స్పందితు సూరివందితుఁ బ్రభావనిరస్తషడూర్మితాపు నా
నందఘనస్వరూపుఁ గరుణారససింధు ననాదిబంధు గో
విందు ముకుందు దివ్యదరవిందవిలోచను బంధమోచనున్.

మ॥ నరనాథోత్తమ యర్చిరాదిగతివెంటం బోయి దా నిట్లు సు
స్థిరచిత్తుండగుచున్ బ్రధానపురుషాతీతంబుగానొప్పున
ప్పరమాకాశమునందుఁ బద్మనయనుం బ్రాపించి ముక్తుండు గశ
ర్మరతుండై జనియింపఁడీప్రకృతిచక్రంబందు నిం కెప్పుడున్.

మ॥ ఇవి రెండున్ నిగమోక్తముల్ దెలిపితిం బృథ్వీశ! నీ కెంతయున్
భువనాధీశ్వరు భక్తవత్సలు హరిన్ బూర్వంబునం బద్మసం
భవుఁ డత్యంతము భక్తిభావమున సంప్రార్థించి పూజించినన్
సవిశేషం బెఱిఁగించె నచ్యుతుఁడు వాత్సల్యంబు దీపింపఁగన్. ౩౨

ఘనసంసారసముద్రం । బుననుండి తరింపఁగోరుపురుషునకు శుభం
బొనరించుపథము లే దిఁక । మనుజేశ్వర! యర్చిరాదిమార్గముకన్నన్. ౩౩

అర్చిరాదిమార్గ మాత్మఁ జింతించిన । సకలబంధములను సమయఁజేయు
పరమపురుషుదివ్యపాదపద్మంబుల । భక్తి యుద్భవించుఁ బార్థివేంద్ర!

మ॥ భగవంతుం డగువాసుదేవుఁడె పరబ్రహ్మంబు తద్భక్తియే
తగునత్యుత్తమముక్త్యుపాయ మనుచుం దర్కించి తర్కించి యి
జ్జగతిం గల్గుప్రమాణజాతము సమస్తంబున్, బ్రశస్తాత్ము లా
నిగమాంతజ్ఞులు నిశ్చయించిరిసుధీ నిశ్చింతచిత్తంబునన్. ౩౪

౩౧ క॥ విను మఱిగాన ముక్తికి। మనుజేశ్వర భక్తి సులభ♦మార్గము దానన్
జనియించు నిశ్చయంబుగ। ననురాగము నిర్వికారుఁ♦ డగుహరియందున్.

సీ॥ యోగశుద్ధంబయి ♦ యొప్పుచిత్తంబున, నఖిలభూతములఁ బ్ర♦త్యక్షమగుచు
ఘటపటాదిపదార్థ ♦ మట్టులు దృశ్యుఁడుగాక, తత్సమస్తమునకు ♦ ద్రష్టయగుచు
మహితకారణముగా ♦ మహదాదికార్యని,కాయంబుచే నను♦మేయుఁడగుచుఁ
ప్రబలప్రమాణస♦ద్వైదికస్మార్తవా,క్సంచయంబునన్ దర్శ♦నీయుఁడగుచు
గీ॥ నలరుఁగాన నతీంద్రియుం♦డైనయంబు। జాతు నెడ భక్తియును దాన ♦ నమ్మహాత్ము
నందు ననురాగమును నన♦యంబుగలుగు। ననుటకిసుమంతయును సంది♦యంబు లేదు ౩౫.

ఉ॥ కాన సుధామనోజ్ఞమయి ♦ గ్రాలెడు వానికథావిధానమే
పానమొనర్పఁగావలయుఁ ♦ బావనమై తగువానిరూపమే
ధ్యానమొనర్పఁగావలయుఁ ♦ దాపహరంబగు వానికీర్తియే
గానమొనర్పఁగావలయుఁ ♦ గల్మషమంతయు నంతరింపఁగన్. ౩౬

ఉ॥ శ్రవణపుటద్వయంబునను ♦ సారసనాభుని సత్కథామృతం [illegible]
బవిరళమైనభక్తి నన♦యంబును గ్రోలుచునుండువాఁడు దు
ష్టవిషయదూషితంబయిన ♦ స్వాంతము నిర్మలమై తలిర్పఁగా
భవమును మీఱి చేరు ♦ హరిపాదపయోరుహసన్నిధానమున్. ౩౭

౩౮ గీ॥ సాధుసేవ తొలుత,♦శ్రవణంబు నామీఁద, । యోగకలనపిదప,♦నాగమోక్త
తంబుపాయసప్త♦కంబుఁ బిమ్మట,భక్తి। యంత,ముక్తి తుదన♦టంచెఱుఁగుము.

౩వ యధ్యాయము.

—* శుకుఁడు భక్తియే మోక్షోపాయమని నిరూపించుట *—

వ॥ అని యివ్విధంబున నరేంద్రునకు మునీంద్రుండు ముముక్షువునకు భగవచ్ఛ్ర
వణాదికంబ కర్తవ్యంబుగా నుపదేశించి వ్యతిరేకముఖంబుననైన తన్మతానిం
దృఢీకరించుటకుఁగా నన్యదైవతంబులు క్షుద్రఫలదాయకంబులగుటం దెల్ప
వాఁడై పూర్వోక్తానువాదపూర్వకంబుగా నిట్లని చెప్పం దొడంగె. ౧

గీ॥ దైవవశమున మానుష♦త్వంబుఁ గన్న। యట్టిజీవులలో జ్ఞాను ♦ లైనవారి
కందుఁ జానున్నవారికి ♦ నడుగఁ జెల్పి। నాఁడఁ గర్తవ్యమును మహీ♦నాథనీకు.

సీ॥ బ్రహ్మవర్చసమును ♦ బడయఁ గోరెడువాఁడు, వేదాధిపతిని సే♦వింపవలయు
నవయవపాటవం ♦ బందఁ గోరెడువాఁడు, దేవాధినాథుఁ బ్రా♦ర్థింపవలయు
భూరిసంతానంబుఁ ♦ బొందఁ గోరెడువాఁడు, దక్షాదులను లోనఁ♦దలఁపవలయు
విపులతేజంబు ల♦భింపఁ గోరెడువాఁడు వీతిహోత్రుని భక్తి ♦ వేల్వవలయు

గీ॥ సిరిని గోరెడువాఁడు లక్ష్మిమనోజ్ఞనిలయునాశ్చర్యశక్తిని గొలువవలయు
ధనముఁగోరెడువాఁడు సంతతమువసువులనుభజింపఁగవలయుని లాతలేంద్ర! ౨-3

గీ॥ వరపరాక్రమంబు వాంఛించువాఁడు రు ద్రులను భక్తిమీఱఁ గొలువవలయు
భక్ష్యభోజ్యములను బడయఁ దలంచువాఁ డదితి నెంచవలయు నవనినాథ! 3-౪

గీ॥ స్వర్గమునుబొందఁగోరెడు వాఁడుగొలువ వలయునాదిత్యులను, రాష్ట్ర పాలకత్వ
మొందఁగోరెడువాఁడు ని రంతరంబుఁ దలఁపవలయు విశ్వేదేవ తల నరేంద్ర!

వ॥ మఱియు సాధ్యులను దిక్పాలకత్వకాముండును, నాశ్వినేయుల నాయుష్కాముండును, భూదేవతను దేహబలకాముండును, భూమ్యాకాశంబులను స్థానప్రతిష్ఠాకాముండును, గంధర్వులను సౌందర్యకాముండును, నూర్వశి నంగనాకాముండును, సరోజాసనుని సర్వాధిపత్యకాముండును, యజ్ఞరూపనారాయణుని యశస్కాముండును, వరుణుని ద్రవిణకోశకాముండును, వామదేవుని విద్యాకాముండును, గాత్యాయనిని దాంపత్యకాముండును, దామోదరుని ధర్మార్థకాముండును, బితరులను సంతానకాముండును, యక్షులను రక్షోకాముండును, మరుద్గణంబుల నోజస్కాముండును నుపాసింపవలయు మఱియు. ౪-౮

33 సీ॥ మనురూపదేవత లనుభక్తిభజియింప, వలయు రాజ్యమునొందఁ దలఁచువాఁడు
నిరృతిని లోన గణింపఁగావలయు శా, త్రవమరణంబును దలఁచువాఁడు
నిరతంబునోష ధీశ్వరునుపాసింపఁగా, వలయుభోగములొందఁ దలఁచువాఁడు
పరమపూరుషు నెదం బ్రార్థింపవలయుని, శ్చలత వైరాగ్యముఁ దలఁచువాఁడు

గీ॥ నింతయేల? ధారుణీశ్వర! సర్వంబుఁ గోరువారు నెదియుఁ గోరకుండు
వారుపరమపదముఁ గోరువారునుదీవ్ర భక్తిఁగొలువవలయుఁ బరమపురుషు.

క॥ ధరణీశ్వర! యువ్విధిఁ ద త్పరబుద్ధి ననారతంబు భజియించెడున
ప్పురుషుల కెప్పుడు శ్రీహరి పరమపదం బబ్బు ననుచుఁ బలికెద వేనిౕ. ౧౧

మ॥ కలిమధ్వంసక మైనభాగవతసాంగత్యంబునం జేసి ని
ర్మలముౕ నిత్యము నిశ్చలంబు నగుచుౕ భావంబు పద్మాక్షుసం
కలితంబయ్యెడు నెంతకాలమునక కైవల్యసంప్రాప్తిచే
నలరారౕ వినుమంతకాలమెసుమీ యంతంబు జింతింపఁగౕ.

క॥ కావున భాగవతోత్తమ సేవాభాగ్యమును బొంది శ్రీహరిపదరా
జీవములయందు నిశ్చల భావంబు లభింపవలయుఁ బ్రాజ్ఞ కెపుడుౕ.

3౪ సీ॥ సత్త్వరజస్తమో జన్యోర్మి షట్కంబుఁ, గదలించి జ్ఞానంబుఁ గలుగఁ జేయు
నాధ్యాత్మికాదిమ హాతాపము లడంచి, మానసంబునకు నైర్మల్య మొసఁగు
నైహికాముష్మిక వ్యాప్తశబ్దాదులం, దనయంబు వైరాగ్య మును ఘటించు
మోక్షసంప్రాప్తికి ముఖ్యసాధన మైన, భక్తియోగంబును బరిఢవించు

గీ॥ నట్టి శ్రీవాసుదేవుని ♦ వ్యానవద్య। పావనకథాసుధారస ♦ పానమందుఁ ౧౨
బరమసౌఖ్యాభిలాషి యా ♦ పురుషుఁడాత్మ। యందు దేవుండనురాగముఁ ♦ జెందకుండు.

3౫ వ॥ అని యివ్విధంబున యోగీంద్రుండు రాజేంద్రున కెఱింగించుచున్న విని
శౌనకుండు సూతున కిట్లనియె. ౧౩

క॥ పరమాత్మదర్శి వేదాం। తరహస్యజ్ఞుండు వ్యాస ♦ తనయుం డటు స
త్కారణం దెల్పిన విని యా। భరతాన్వయచంద్రుఁ డేమి ♦ ప్రశ్న మొనర్చెన్.

గీ॥ సాధుపురుషులసత్సభా ♦ స్థలమునందు। హరికథామృతగర్భితం ♦ బగు కథాప్ర
సంగమే ప్రస్తుతంబగు ♦ సర్వవిదుఁడ। నీవు వినఁగోరెదము తెల్పు ♦ మీమహాత్మ! ౧౪

క॥ హరిభక్తుల దివ్యసభాం। తరమున భాషింపఁబడెడు ♦ దైత్యారిలస
చ్చరితముల వినుటకన్నం। బరమఫలం బేమి గలదు? ♦ ప్రజ్ఞాననిధీ!

శా॥ క్రీడాకాలమునందు నైతము పరీ ♦ క్షిద్భూవరుం డచ్యుత
క్రీడారంగముగా సమస్తజగముం ♦ గీర్తించుచున్ శైశవ
క్రీడాసాధనముల్ త్యజించి విలస ♦ త్కృష్ణాంఘ్రిపూజాదిక
క్రీడాజాలమునందు లోలుఁడగుచున్ ♦ గ్రీడించె నుత్సాహియై. ౧౫

ఉ॥ అంబుజపత్రనేత్రుఁడు ని ♦ జాశ్రితరక్షకుఁ డొక్కరుండె ప్రా
ప్యంబును బ్రాపకంబు నని ♦ భావమునం దగ నిశ్చయించి య
న్యంబుఁ దలంపఁబోక యన ♦ యంబు భజించుచునుండు సర్వశా
స్త్రాంబుధిమంథనంబు శుకుఁ ♦ డద్భుతభక్తిరసస్వరూపుఁడై. ౧౬

ఉ॥ పిన్నటనాటనుండియును ♦ విష్ణుపరుండు నృపుండు, జ్ఞానసం
పన్నుఁడు యోగిసత్తముఁడు, ♦ ప్రాజ్ఞులు భక్తులు నిర్వ కోటచే
నెన్నిరొ ప్రస్తుతంబు లగు ♦ నీశ్వరదివ్యకథాపిధానముల్
సన్నుతశీల! మా కిఁకఁ బ్ర ♦ సన్నుఁడవై సకలంబుఁ దెల్పవే.

చ॥ కొడుకులుఁ గొమ్మలుం జెలులుఁ ♦ గొంపలు సంపదలుం దిరంబు ల
య్యెడు నని యెంచుచుండుమతి ♦ హీనునియాయువు సర్వమున్ జవం
బడరఁగ నుగ్రభానుఁ డుద ♦ యాస్తమయంబుల సంహరింపఁగా
నడలుచుఁ గాలకింకరగ ♦ దాభిహతుండయి యేడ్చుఁ బిమ్మటన్. ౧౭

క॥ హరిచరిత్రశ్రవణంబున। జరిగెడుక్షణకాలమైన ♦ సఫలంబగుచున్
స్థిరసౌఖ్యమిచ్చుచుండును। హరియింపఁగ లేఁడు దాని ♦ నర్కుం డెపుడున్.

సీ॥ బ్రతుకుటే యాయువు ♦ ఫలమైన జీవింప, వే మహోన్నతములై ♦ భూమిజములు
శ్వాసనిస్సరణమే ♦ ఫలమైనఁ బీల్చుచు, గాలిఁ బుచ్చుటలేదె ♦ తోలుతిత్తు
లాహారమే ఫలం ♦ బైనఁ గావింపవే, ఖాదనసురతముల్ ♦ గ్రామ్యపశువు
లార్జించుటే ఫలం ♦ బైనఁ గూర్చుట లేదె, కమ్మ తేనియ సర ♦ ఘాసమూహ

గీ॥ మచ్యుతునినామ మొక్కప♦ర్యాయమైన।నాలకింపనిదుష్టన♦రాధముండు
కాసరబిడాలశునకసూ♦కరఖరాది।దుష్టసంఘంబుతోఁదులఁ♦దూఁగుచుండు॥౧౮
సీ॥ దామోదరుని మహో♦దారచరిత్ర మా, లింపనిచెవ్రులు రా♦ట్నంపుఁజెవులు
గరుడ వాహానునిమం♦గళవిగ్రహంబుఁ గాం, చనికనుల్ నెమలిపిం♦ఛంపుఁగనులు
మధుసూదనునిసుధా ♦ మధురమనోహర, కథలఁ బాడనినాల్క ♦ కప్పనాల్క
తోయజాక్షునిపాద ♦ తులసీపరిమళం, బందఁజాలనిముక్కు ♦ పందిముక్కు
గీ॥ అఖిలభువనైకకారణం♦బైనదాన। వారియర్చావతారంబు ♦ నవధరించి ౨౦-౨౨
యమితకృపతోడనివసించు♦నాలయమున।కరుగనేరనిపదము లు♦తరుపదములు.౨౩
సీ॥ లలితకంకణకరం♦బులు ప్రేతహస్తముల్, శేషశాయికిఁ బూజ♦సేయకున్న
భరితపట్టకిరీట♦శిర మద్రిశిఖరంబు, శ్రీహరికి నమస్క ♦ రింపకున్న
భవ్యశరీరంబు ♦ పాడుదారువు భాగ, వతపాదరజమును ♦ బడయకున్న
కార్మికచిత్తంబు ♦ గఠినపాషాణంబు, హరికీర్తనంబులఁ ♦ గరుగకున్న
గీ॥ శ్రీమహాచక్రవర్తిస♦జీవశవము।కనులనానందబాష్పముల్ ♦గ్రమ్మ, మేనఁ ౨౧
బులకలుజనింప, మోమునం♦దలరదీప్తి,।హరిఁదలఁచితన్మయత్వంబు♦నందకున్న. ౨౪
గీ॥ భాగవతశేఖరుండవు ♦ పండితుఁడవు। హృత్ప్రియంబుగ భాషింతు ♦ వెపుడుఁగాన
నాత్మవిద్యావిశారదుం♦డాశుకుండు।నృపతికెఱిఁగించువిధమువ♦చింపుమయ్య. ౨౫

---

4 వ యధ్యాయము.

వ॥ అనిన విని యక్కథకుండు శౌనకాదిమహామునులకుఁ బరీక్షిత్ప్రశ్నంబు నుపన్య
సించువాఁడై తత్ప్రాప్తనవిధానంబు నెఱింగించుచు నిట్లనియె, ౧
గీ॥ తత్త్వనిశ్చాయకములు ను♦త్తమము లైన। వ్యాసనందనువాక్యంబు♦లాలకించి
యాత్తరేయుండుశ్రీకృష్ణు♦నంఘ్రియుగళ।మందులగ్నంబొనర్చెహృ♦దంబుజంబు.
చ॥ ధనములు మందిరంబులును ♦ దారలుఁ బుత్రులు బంధు లాప్తులుం
దనువును రాజ్యముం బశువి♦తానము నంతయు శాశ్వతంబుగా
ననయము "నేను, నాయది" య ♦ టంచు భ్రమింపఁగఁ జేయుచుండు బం
ధనము సమస్తము న్విడిచి ♦ ధ్యానమొనర్చుచునుండెఁ గృష్ణునిన్. ౨
గీ॥ అట్లు మమతం ద్యజించి మ♦హాయశుండు। మానవాధీశ్వరుండు కృ ♦ ష్ణానుభావ
సంశ్రవణసావధానుఁడై♦సంయమీంద్రు।నడిగె హరిగాథలను మీఱ లడిగినట్లు. 3
శా॥ సప్తాహంబులలోన బ్రాహ్మణమహా ♦ శాపంబునంజేసి సం
ప్రాప్తంబయ్యెడు మృత్యు వం చెఱిఁగి భూ ♦ పాలుండు ధర్మార్థకా
మాప్తిం గూర్చెడుకర్మము న్విడిచి స♦ర్వాంతర్బహిఃపూర్ణుఁ డ
వ్యాప్తుం డాహరియే మదాత్మ యనుచున్ ♦ ధ్యానించె విజ్ఞానియై. ౪

వ॥ ఇట్లు బుద్ధివిశేషంబు నార్జించి యయ్యవనీశ్వరుండు సన్యస్తసకలసంసారబంధుం డును సమీచీనజ్ఞానసంపన్నుండును సమధిగతనిరతిశయపురుషార్థస్వరూపుండు నై పరావరదర్శనుం డైనశుకయోగీంద్రుం గాంచి నమస్కరించి యి ట్లనియె. ౫

మ॥ అహిరా ట్టల్పుఁ డనంతుఁ డచ్యుతునిది ♦ వ్యానేకచారిత్రముల్
బహుచిత్రాతివిచిత్రముల్ శుభదముల్ ♦ భాషించునీవాక్యముల్
సహజోదారగభీరముల్ వినిన న♦జ్ఞానంబు నాశిల్లు స
న్మహనీయుండవు సర్వవేత్తవు మహా♦త్మా! బ్రహ్మవిద్గ్రామణీ!

మ॥ అరవిందాసనవాసవాదులకు నూ♦హాతీతమై యొప్పుచుం
బరిదృశ్యం బగు నీప్రపంచమును స♦ర్వంబుఁ హృషీకేశుఁ డే
కరణిన్ సృష్టి యొనర్చు నేవిధమునం ♦ గాపాడు నేరీతి సం
హారణంబుం బొనరించుచుండుఁ దెలుపం ♦ బ్రార్థింతు ని న్నెంతయున్. ॥౬-౭

చ॥ అనఘ! యనంతశక్తి యగు♦నమ్మధుసూదనుఁ డాత్మశక్తిచే
వనరుహసంభవప్రమథ♦పాలకరూపములం ధరించి ప
ర్జనలయముల్ బొనర్చు చని♦శంబును దాఁ దనరూపుతోన పా
లనమ్మును జేయుచుండు సక♦లంబు నటంచు వచింతు పంతయున్.॥ ౭

క॥ తాపసవర! యీభువన। వ్యాపారక్రీడ యా మ♦హాత్మునకు నిజే
చ్ఛాపరికల్పితమో క। ర్మాపూరితమో వచింపు ♦ మంతయుఁ గరుణన్.

గీ॥ లలితవిస్మయనీయ లా♦ఘనుండు। పుండరీకాక్షుచేష్టితం♦బులు దలంప
పరమవిజ్ఞానధనులగు♦వారికైన। నప్రతర్క్యంబులుగఁ దోఁచు ♦ నాత్మయందు.౮

గీ॥ తా నొకండయ్యుఁ బెక్కవ♦తారములను। దాల్చి హరి లీలలొనరించు♦తతిగుణంబు
లనుధరించుట యేక కా♦లంబుననో। క్రమంబుననో తెల్పవలయుస♦ర్వంబుననఘ!౯

క॥ జిహ్మాత్వంబు నెఱుంగవు। బ్రహ్మాత్మకముగ జగంబుఁ ♦ బలికెదు శబ్ద
బ్రహ్మంబును మఱియుఁ బర। బ్రహ్మంబును దెలియు దీప్ర♦ ప్రజ్ఞాననిధీ! ౧౦

—* శుకుఁడు భగవంతుని ధ్యానించుట *—

వ॥ మఱియు నిమిత్తోపాదానాధికరణంబులును, సంయమాధికరణంబులును వివ రింపుము. భగవంతుఁడు సృష్టిసంహారంబులట్లు రక్షణంబును జీవాంతర్యా మియై యొనరించునో లేక స్వావతారంబునన గావించునో యెఱింగింపుము. భగవదవతారంబులు త్రిగుణాత్మకంబులై యుండునో గాక యన్యతమగుణాత్మ కంబులై యొప్పునో యట్లుగాక యప్రాకృతంబులై ప్రకాశించునో తెలియం జెప్పుము. సర్వజ్ఞుండ వైననీవు నాసందేహంబు విచ్ఛేదింప నర్హుండ వని యివ్వి ధంబున హరికథాకథనంబునం బ్రార్థించుచున్న పార్థివోత్తముం గాంచి యత్తాపసోత్తముండు సర్వేంద్రియనియామకుం డైనపుండరీకాక్షునిఁ దనమనం బున ని ట్లని ధ్యానింపందొడంగె.॥ ౧౦-౧౧

సీ॥ స్థిరచరచేతనా♦చేతనసంఘంబు, నకు విలక్షణుఁడై త♦నర్చువాని
నిజరూపగుణములన్ ♦ నిఖిలవస్త్వంతర్వ, హిర్వ్యాపకుండయి♦యెసఁగువాని
జగదుద్భవస్థితి ♦ సంహారలీలచే, ముమ్మూర్తులను దాల్చి ♦ మొనయువాని
నఖిలంబునకు నంత♦రాత్మయై నివసించి, తచ్ఛాసకుండయి♦తనరువాని
గీ॥ బ్రాకృతంబైనయింద్రియ♦గ్రామమునకు।ననుపలభ్యంబు ధ్యానగ♦మ్యంబునగుచు
వెలయుశుభవిగ్రహంబున నలరువాని। బరమపురుషుని సద్భక్తిఁ బ్రస్తుతింతు. ౧౨

౩౭. చ॥ అనయముఁ గూర్మిలం దునిమి ♦ యాశ్రితులన్ గతకల్మషాత్ములం
బొనరిచి యేలువాని, బరి ♦ పూరితసత్త్వమయస్వరూపుఁడై
తనరెడువాని, భక్తివిహి ♦ తంబుగఁ గర్మ మొనర్చు మోక్షకా
మునకు ఫలప్రదుండగుచుఁ ♦ బొల్చెడువాని హరిన్ భజించెదన్. ౧౩

౩౮ ఉ॥ యాదవవంశసాగరసు ♦ ధాకరుఁడై తగువాని భక్తియో
గాదరహీను లౌజనుల ♦ కారయ దవ్వగువాని మంగళా
పాదకనిస్సమాభ్యధిక ♦ భాసురతేజమున న్వెలుంగుచుం
దాఁ దన సన్మహత్త్వమున ♦ దారెడువాని హరిన్ భజించెదన్. ౧౪

ఉ॥ అంచితభక్తియోగమున ♦ నాత్మ పవిత్రముగాఁగ వేనిఁ గీ
ర్తించిన నాలకించిన స్మ ♦ రించినఁ గాంచిన వందనంబు ల
ర్పించినఁ బూజనంబు లొన ♦ రించిన లోకులపాపముం బటా
పంచ లొనర్చు నప్పరమ ♦ పావను నచ్యుతు నాశ్రయించెదన్. ౧౫

౩౯ చ॥ అనిశము నేమహాత్ముచర ♦ ణాంబుజముల్ భజియించు చందు నిం
దును మది సంగమున్ విడిచి ♦ దుర్భరసంసరణోరుతాపముల్
గనక విచక్షణుల్ పరమ ♦ గమ్యము బ్రహ్మపదంబుఁ గాంతు ర
వ్వనరుహపత్రనేత్రునకు ♦ భద్రయశస్కున కేను మ్రొక్కెదన్. ౧౬

మ॥ తపమున్ బూనిన దానముం జలిపినన్ ♦ ధర్మంబుఁ గావించినన్
జపముం జేసినఁ గీర్తిఁగాంచిన సదా♦చారంబు సాధించినన్
విపరీతం బగు, వేని కర్పితముగా ♦ వెల్గొందకున్నన్ రమా
ధిపు నయ్యాత్మ్వరు నచ్యుతున్ మధురిపున్ ♦ దివ్యాత్ము భావించెదన్. ౧౭

౪౦ చ॥ యవనపుళిందపుల్కసులు ♦ హూణకిరాతులు మ్లేచ్ఛకంకప
ల్లవులును మున్నుగాఁగలక♦ళంకితజాతులు శుద్ధిఁ గాంతు రె
య్యవనిని వేనియాశ్రితుల♦యంఘ్రిపయోజము లాశ్రయించి యా
భువనపవిత్రు నచ్యుతుఁ బ్ర♦పూర్ణుఁ బురాపురుషున్ భజించెదన్. ౧౮

౪౧ చ. నిరుపమభక్తియోగపరి♦నిష్ఠునకుం బహుకర్మకర్తకున్
సురుచిరదానధర్మ పరి ♦ శుద్ధునకున్ ఫలమిచ్చుచున్ నిర్ధ

తరము గతాఘులై తనరు ♦ ధాతృహరాదులకే నతర్క్యుఁడై
పరఁగెడువాని జ్ఞానమయుఁ ♦ బద్మదళేక్షణుఁ బ్రస్తుతించెదన్. ౧౯

సీ॥ రమణీయవక్షస్స్థ♦లమునందు శ్రీదేవి, నానందమునఁ దాల్చి ♦ యలరువాని
భాగద్వయాత్మక♦వైదికపరమధ, ర్మజ్ఞానమర్యాద ♦ మనుచువాని
నఖిలవిశ్వమును ద♦దంతర్గతప్రజా, ప్రకరంబు నెపుడు గా♦పాడువాని
నవతరించి యధర్మ♦మడఁగించి మర్యాద, చెడకుండ ధరణి ర♦క్షించువాని
గీ॥ నరసియంధకవృష్ణ్యాదు♦లందుఁగలుగు । నుద్ధవాక్రూరముఖుల క♦త్యుత్తములకుఁ
బతియు గతియునునగువాని♦భక్తతాపహారుని హరి నెంచెదఁ బ్రసన్నుఁడగుటకొరకు.

ఉ॥ ఏవిభుపాదపద్మముల ♦ నెంతయు ధ్యాన మొనర్చుచున్ విధూ
తావిల మైనచిత్తమున ♦ నారసి పండితు లాత్మతత్త్వమున్
ధీవిభవానుసారముగఁ ♦ దెల్పుచు నుండుదు రొల్లకున్ సతం
బావిభుఁ డచ్యుతుం డభవుఁ ♦ డాద్యుఁడు నాకుఁ బ్రసన్నుఁడయ్యెడున్. ౨౧

ఉ॥ అంబుజసూతి సృష్టివిష♦యస్మృతి నొందఁగ నెవ్వనియా[illegible]
బ్జంబుననుండి మున్ వెడలె ♦ శ్రౌతసరస్వతి సుస్వరాదులన్
బంబినభక్తియోగమునఁ ♦ బ్రాపడువాని మహర్షికోటికె
ల్లం బతియైనవాని నక♦లంకచరిత్రు హరిన్ స్మరించెదన్. ౨౨

౨౩సీ॥ మొగిమహత్తత్త్వంబు♦మొదలుగఁబృథివిప, ర్యంతంబుభూతవా♦రముగ్రహించి
పురశబ్దవాచ్యమై ♦ పరిదృశ్యమానమౌ, ఘనశరీరసమూహ♦మును సృజించి
యఖిలజీవులలోన ♦ వ్యాపించి శాసింపఁ, గలుగు సామర్థ్యసం♦కలన మించి
పురములందువసించి♦నిరతంబుసర్వశా, స్త్రములలోఁబురుషనా♦మమునుగాంచి
గీ॥ షోడశాత్మకుఁడగుచుఁదా♦షోడశగుణములను గైకొని క్రీడించు♦నట్టినేతృఁ
డఖిలవాఙ్మయప్రతిపాద్యుఁ♦డస్మదీయ। వాక్యములకలంకారమై♦వఱలుఁగాక.

వ॥ అని యిట్లు భగవంతుని బ్రస్తుతించి యాచార్యుండును జనకుండు నైన వ్యాస
భట్టారకుం దలంచి యంత. ౨౪

ఉ॥ మానితసౌమ్యమూర్తు లగు♦మౌనివరేణ్యు లతృప్తచిత్తులై
యానుచునుందు రెవ్వనిము ♦ ఖాబ్జమరందము జ్ఞానరూపమున్
ధ్యానమొనర్తు నచ్యుతుని♦యంశమునం జనియించి సర్వవి
జ్ఞానముఁ గన్న యప్పరమ♦సత్త్వపరాయణుఁ బాదరాయణున్.

వ॥ అని యివ్విధంబున దేవతాగురునమస్కారం బాచరించి పరీక్షిత్ప్రశ్నంబునకుఁ
బ్రత్యుత్తర మొసంగ సంకల్పించి శుకయోగీంద్రుం డన్నరేంద్రుం గాంచి
యి ట్లనియె. ౨౫

క॥ నను నీ వడిగినచందంబున మును దన్నడుగ నమర♦మునికి సరోజా
సనుఁడు వివరించెఁ దన క వ్వనజాక్షుఁడు దెల్పినట్లు ♦ వసుధాధీశా!

వ॥ నారదునివలన మత్పితృపాదునకును, నమ్మహాత్మునివలన నాకును నయ్యాదిసర్వంబు నవగతంబయ్యె; నిట్లు సత్సంప్రదాయాగతం బైన యారహస్యార్థంబు నీకుం దెల్పెద సావధానుండవై యాకర్ణింపుమని. శుకుండు వెండియు నిట్లనియె.

---

5 వ యధ్యాయము.

గీ॥ మనజలోకనాథ ♦ విను మొక్కదినమందు । నయవిశారదుండు ♦ నారదుండు
పుండరీకభవుని♦ప్రోలఁ గేలు మొగిడ్చి। వినయ మొప్ప నిట్లు ♦ విన్నవించె. ౧

ఉ॥ వేల్పులలోనఁ బెద్దవు ప్ర♦వీణుఁడ వన్నిట నీవు, నీదుసం
కల్పముచేతనే పొడముఁ ♦ గాదె చరాచరజంతుజాలముల్
స్వల్పులు శంకరాదులును ♦ సత్యము నీకడ నట్లుగావునన్
దెల్పఁగదయ్య తత్త్వము ను♦దీరితవైభవ! పంకజోద్భవా!

క॥ అజ్ఞేయం బైన ప్రపం।చజ్ఞానము గలుగునపుడ ♦ సంభవ మగు నా
త్మజ్ఞానము గానఁ బదీ।యజ్ఞానము నాజ్ఞయొసఁగు♦ మయ్య మహాత్మా!

చ॥ ఎవనిశరీరమై త్తనరు ♦ నీజగ మంతయు ? దీనికిం గతం
బెవఁడు? నియామ్యమానమయి ♦ యేర్పడు నియ్యది యేనిచేత? లో
నవు మఱి యేనికిం ప్రళయ♦మందు? నధీశ్వరుఁ డెవ్వఁ? డంబుజో
ద్భవ! భువనప్రకారమును ♦ దప్పక సర్వము నిర్వచింపుమీ. ౨

చ॥ అరయఁగ మూఁడుకాలముల♦యందును గల్గుపదార్థకోటి కీ
శ్వరుఁడవు నీవు, నీకుఁ బ్రియ ♦ భామిని భారతి, వైదికార్థముల్
కరబదరీసమానములు ♦ గావున విశ్వవిధంబు నీకు గో
చర మగు నంతయుం, గమల♦సంభవ సందియముల్ హరింపవే. 3

క॥ భగవత్ప్రసాదలబ్ధం। బగువిజ్ఞానమునఁ జేసి ♦ యశ్రాంతంబున్
సుగమములై యొప్పెడు నెం।చఁగ నీకు సమస్తభువన ♦ సందర్భంబుల్

క॥ వనజనోద్భవ! నీ కీ। జ్ఞాన మెవం డిచ్చె? మఱియు ♦ సంశ్రయుఁ డీశుం
డా నెవ్వఁడు? నీరూపము। యేనివలనఁ గలిగె నాకు ♦ వివరింపఁగదే? ౪

మ॥ పరిభావంబు బరిశ్రమంబును స్పృశిం♦పంబోక యేకాకివై
నిరతంబు న్నిజశక్తిఁ ప్రాణిపటలీ♦నిర్మాణసంరక్షణా
హరణంబుల్ బొనరించుచుండుదు వుపా ♦ యంబై తగన్ భూతముల్
సరసీజాసన ! సూత్రనాభిపగిదిన్ ♦ సంకల్పమాత్రంబునన్. ౫

మ॥ ప్రకటోద్యద్గుణనామరూపములచే ♦ భాసిల్లుచున్ సర్వతో
ధికమధ్యాధమభావభేదమున నెం♦తేఁ జేతనాచేతనా
త్మకమై యొప్పెడునీప్రపంచము భవ♦త్కర్తృత్వముం బొందు నిం
చుకయుం దోపద యన్యకర్తృక మటం ♦ చున్ భారతీవల్లభా ! ౬

ఉ॥ ఇట్టి జగద్విధాతవు మ♦హేశుఁడ వాఢ్యుఁడ వాదిమూర్తి వే
కట్టఁగలేని నీవు నతి♦గాఢసమాధి నుదగ్రభంగిఁ గ
న్పట్టుమహాతపంబునకుఁ ♦ బాల్పడ నయ్యె నటంచు వింటిఁ బెం
దట్టఁపుఁ జింత లోఁ దవిలె ♦ దానఁ గరంబు సరోరుహాసనా! ౭

మ॥ పరుఁ డెవ్వాఁడును నీకు లేఁ డనుచు నే ♦ భావింతు నిందాఁక, దు
శ్చరమై యెప్పుడు నీతపంబువలనన్ ♦ సర్వాధికుం డైన యీ
శ్వరుఁ డిం కొక్కఁడు గల్గు నంచుఁ బొడమెన్ ♦ సందేహ, మాద్యం బరా
త్పరు నవ్వాని నుపాసనీయుఁ దెలుపం ♦ బ్రార్థింతు ని న్నంతయున్.

గీ॥ నీవు సర్వేశ్వరుండవు ♦ నీ కెఱుంగ। రాని దేదియు లేదు మ♦హానుభావ!
చక్కఁగ నెఱుంగఁదగునట్లు♦సర్వమును స।మగ్రముగ నాకుఁ దత్త్వము♦నుగ్రహింపు.

వ॥ అనిన సంతసించి నారదునకు వారిజాసనుం డి ట్లనియె. ౯

—* చతుర్ముఖుఁడు నారదునకుఁ బ్రపంచప్రకారము నెఱింగించుట *—

క॥ నారద! లోకశ్రేయోర్థముఁ। గోరక కేవలము హరిని ♦ గూర్చి యడిగి నీ
కారుణ్యంబును నాయెడ। నీరీతిన్ వెలువరించి ♦ తేమందు నినున్. ౯

మ॥ కృపతోడం బదునాల్గులోకములుఁ గ ♦ ల్గింపం బ్రసాదించె నా
కుపమాతీతమహాప్రభాభరితుఁడై ♦ యొప్పారు నారాయణుం
డుపయుక్తం బగు ప్రాభవంబు మహిమం ♦ బుత్సాహమున్ జ్ఞానమున్
నిపుణత్వంబును, దానఁ జేసి జగము ♦ న్నిర్మింతు నీతీరునన్. ౧౦

గీ॥ ఇట్టులుండఁ గాన♦ "కీ వొకండవె సృష్టిఁ। జేయుచుందు"వనుచుఁ♦జెప్పితీవు
భువనకల్పనప్ర ♦ భూతసామర్థ్యంబు। మామకంబుగాదు ♦ మానినాథ!

మ॥ గ్రహముల్ వహ్నియు సూర్యుఁడున్ శశియు న ♦ క్షత్రంబులున్, వేనిదు
స్సహతేజంబునఁ బూర్ణమై వెలుఁగు నీ♦సర్వప్రపంచంబు న
న్వహముం దాము వెలుంగఁజేయు, నటు లే ♦ నారూఢ మానమ్మహా
మహు నాజ్ఞన్ వెలిఁగింతు నింతియసుమీ♦ మానీంద్ర! మాచందముల్. ౧౧

మ॥ నిపుణుం డెవ్వఁడు లేఁడు నిశ్చయముగా ♦ నిర్వాణసంధాయకుం
డు పయోజాక్షుఁ డొకండుగాక విను మెం♦దుం గాన కేదారియున్
ద్రపచేఁ గూలుచునుండు మెల్లరము త♦న్మాయామహావర్తగ
ర్తపరీతం బగునంధకారమున నం♦ధత్వంబు జేకూరఁగన్.

ఉ॥ ఏవిభుమాయ గుర్తెఱుఁగ ♦ కెల్లరు మోహమునందు మున్గి న
న్నే విభుఁగాఁ దలంచుచు ను♦తించుచునుండుదు రట్టియీశ్వరున్
బావనపావనున్ బ్రకృతి♦బంధవిమోచకు సర్వమంగళ
శ్రీవిజయైకతానుఁ జిద♦చిన్మయరూపు హరిన్ భజించెదన్. ౧౨

ఉ॥ శ్రీరమణీమనోహరుని♦దృష్టిపథంబున నిల్చి స్వక్రియా
గౌరవముఁ బెలార్చుటకుఁ ♦ గానక లజ్జ వహించుమాయచే
నారయ "నేను" "నాయది" య♦టంచు వచించుచు మూఢమానవుల్
నారద! మోహసాగరము♦నం బడి మున్గుచునుందు రెప్పుడున్. ౧౩

సీ॥ ఆడుచుందురు గొంద ♦ అరయఁ బృథివ్యాది,భూత సంఘాత మే♦హేతు వనుచు
నాడుచుందురు గొంద ♦ అరయఁ బురాతన,కర్మసమూహమే ♦ కత మటంచు
నాడునుందురు గొంద ♦ అరయ ననంతమై, గ్రాలుకాలంబె కా♦రణమటంచు
నాడుచుందురు గొంద♦అరయఁ బ ల్మార్పులన్,వెలయుస్వభావంబె♦బీజమనుచు

గీ॥ నాడుచుంద్రుగొంద♦అరయఁ గర్మకు లొంగి । తనరుజీవుఁడే ని♦దానమనుచు
దెలియ కిట్లు భగవ♦దీయమాయావిశే।షమున నజ్ఞు లెపుడు♦సంయమీంద్ర!౧౪

క॥ హరిపరముగానియదియును । హరికి శరీరంబుగాని♦యదియును హరికిం
బరతంత్రముగానిదియును । హరిసాక్షిగ లేద యొకప♦దార్థంబైనన్.

౪౩ సీ॥ అప్రమేయుం డైన ♦ యబ్జనాభుని ప్రభా,వంబు వర్ణించు వే♦దంబులెల్ల
భువనకారణుఁ డైన ♦ పురుషోత్తముని శరీ,రమునుండి జనియించి ♦ రమరులెల్ల
సర్వేశ్వరుం డైన ♦ సరసిజాక్షున కధీ,నంబు లైయుండు లో♦కంబులెల్లఁగి-౧౬
సకలార్థదుం డైన ♦ శౌరియారాధనా,త్మకములై యలరారు♦మఖములెల్ల

గీ॥ భవ్యగుణుఁ డైనచక్రియు♦పాసనముగ।నొప్పు ధ్యానాత్మకం బైన♦యోగమెల్ల
మునివినుతుఁడైనహరియందు♦ముగియుచుండు।విపులవిద్యాంగభూతమా♦తపము దెల్ల.

గీ॥ సర్వశాస్త్రార్థజన్య మా♦జ్ఞానమునకు।ధ్యేయుఁడై యొప్పువాఁడు నా♦రాయణుండు
అఖిలయోగఫలం బైన♦యర్చిరాది । కరయ గంతవ్యుఁ డైనవాఁ♦డచ్యుతుండు.

వ॥ మఱియు సర్వాంతర్యామియు సర్వజ్ఞుండును సర్వనియంతయు సర్వవికారదూరుండు నైనపుండరీకాక్షునిసంకల్పరూపజ్ఞానంబునంజేసిసృజింపంబడిన నేను దత్ప్రేరణంబునన సృజ్యంబైనయీవిశ్వంబును వెండియు సృజించుచుండుదుం గావున మాయిరువురియందుం బ్రయోజ్యప్రయోజకభావంబులం గాననగు నిట్టిప్రయోజ్యప్రయోజకభావంబులకును, గించిజ్జ్ఞసర్వజ్ఞత్వంబులకును, మాయావశత్వంబును మాయేశ్వరత్వంబును గారణంబు లని యెఱుంగుము. ౧౭

గీ॥ నిఖిలహేయగుణప్రత్య♦నీకమూర్తి । యఖిలకల్యాణమయుఁడు నా♦నచ్యుతుండు
విశ్వమునకు సృష్టిస్థితి♦విలయములను।జేయ సంకల్ప మొనరించి♦చిత్తమందుఁ ౧౮

క॥ నిరతంబు నియామ్యములై । పరఁగువిధంబున గ్రహించెఁ ♦ బ్రాకృతములు స
త్త్వరజస్తమోగుణంబులఁ । బరమాత్ముఁడు నిజవిలాస♦పరికరములుగాన్.

వ॥ అందుఁ బ్రకాశనస్వభావంబగుసత్త్వగుణంబును, బ్రవర్తనస్వభావం బగురజోగుణంబును మోహనస్వభావం బగుతమోగుణంబును శరీరేంద్రియంబులవలనం బుణ్యపాపసంపాదనంబులనకుఁగా, స్వరూపంబున నవ్యయుండైనను బ్రకృతి

పశ్యం బగుటంజేసి జీవుని నిత్యంబు బంధించుచుండుఁ గావున నీవ్లు నిజశరీరభూత ప్రకృతిగుణంబు లగు సత్త్వాదులచే నుపలక్షితుండై యన్యదర్శితమార్గుండు గాక స్వచ్ఛందగమనుండై యధోక్షజుం డలరారుచుండు. ౧౯-౨౦

క॥ పరికింప నిట్టు లీలా। పరికల్పితమాయుఁడగుచుఁ ♦ బరఁగెడులక్ష్మీ
శ్వరుఁ డొక్కఁడె నిక్కం బీ। శ్వరుఁ డెప్పుడు నాకు నీప్ర♦పంచంబునకున్. ౨౧

౮౮ వ॥ మఱియు మాయానియామకుం డైనయమ్మాధవుండు ప్రకృతిద్వారంబుగ ననేక నామరూప సమన్వితుండగుటకు సంకల్పించి పరప్రేరితుండును గర్మ పరవశుండునుం గాక నిష్టోతుకంబుగ నాత్మసంగతంబులై గుణవైషమ్య రూపగుణక్షోభకారణం బగుకాలంబును, జీవాదృష్టం బగుకర్మంబును, ప్రకృతిపరిణామరూపం బగుస్వభావంబును నను వానిని స్వకార్యంబున కున్ముఖంబులుగా స్వీకరించె; నంతఁ గాలంబువలనను, గాలకృత సత్త్వాది గుణ వైషమ్యంబువలనను, ప్రకృతి పరిణామస్వభావంబువలనను, జీవాదృష్టంబువలనను బరమపురుషునిచే స్వకార్యజననంబునకుఁగాఁ [illegible] పర్యాలోచ కలయవ్యక్తమునుండి మహత్తత్త్వంబు జన్మించె నట్లువిక్రియమాణంబును రజస్సత్త్వగుణ సంవర్ధితంబును నగునమ్మహత్తత్త్వంబువలన మోహనప్రకాశన ప్రవర్తనస్వభావంబును దమఃప్రధానంబును నగునహంకారంబు జన్మించె. ౨౧-౨౨-౨౩

క॥ ఓజలజవల్లభ! వికృతికి। భాజనమై యదియు నంత ♦ వైకారికముం
దైజసమును దామసమును। నాఁ జెప్పంబడియెఁ గ్రమము♦నం ద్రివిధంబై. ౨౪

వ॥ సాత్త్విక రాజస తామసాహంకారంబు లనునమ్మూఁడింటికిని జ్ఞానశక్తి క్రియాశక్తి ద్రవ్యశక్తినామంబుల స్వభావంబులు నియతంబులై యుండు నందు విమూఢంబు లైన మహాభూతాఖ్య ద్రవ్యంబుల నుత్పాదించుసామర్థ్యంబు గల తామసాహంకారంబు ద్రవ్యశక్తి యనియుఁ, బ్రవర్తనమే రజఃకార్య మగుటం జేసి సాత్త్వికాహంకారగ్రాహకత్వరూపం బగుక్రియయందు సామర్థ్యంబు గలరాజసాహంకారంబు క్రియాశక్తి యనియు, నేకాదశేంద్రియంబులు సాత్త్వికాహంకారకార్యంబు లగుటవలనను, రాజసంబు తదనుగ్రాహకం బగుటవలనను, శబ్దాది విషయజ్ఞానమునకు సాధనంబులైన యింద్రియంబులం గలిగించుసామర్థ్యంబు గలసాత్త్వికాహంకారంబు జ్ఞానశక్తి యనియుం జెప్పఁబడుచుండు. ౨౪-౨౫

గీ॥ సంయమీంద్రచంద్ర! ♦ శబ్దాదితన్మాత్ర। ములక్రమంబుతోడఁ ♦ గలిగెజుమ్ము
తామస మన నొప్పు ♦ తామసాహంకార। మున నభోనిలాది ♦ భూతసృష్టి.

వ॥ వినుము, రూపాంతర మొంది భూతాదినామకం బైనయత్తామసాహంకారంబు వలన శబ్దతన్మాత్రద్వారంబుగ నాకాశంబు జన్మించె, నయ్యాకాశంబున

కాత్మాత్మలకుం బ్రమాణభూతం బైనశబ్దగుణం బసాధారణధర్మంబై యొప్పుచుండు. మఱియు రూపాంతర మొందిన యయ్యాకాశంబువలన స్పర్శతన్మాత్రద్వారంబుగ వాయువు జన్మించెఁ, గారణభూతం బైనయాకాశగుణంబు తనయం దనువర్తించుటం జేసి యవ్వాయువు శబ్దస్పర్శగుణంబులు రెండింటితోడనుం గూడియుండు. ౨౫-౨౬

గీ॥ అవ్విధంబున దేహమం దమరియుంటఁ। బ్రాణమని చెప్ప నొప్పియ వ్వాయు వెప్పు
డింద్రియంబులకును మఱి హృదయమునకు। దనువునకుఁ బాటవంబును దార్చుచుండు.

వ॥ మఱియుఁ గాలకర్మస్వభావంబులచే రూపాంతర మొందిన యవ్వాయువువలన రూపతన్మాత్ర ద్వారంబుగఁ దేజంబు జన్మించె. కారణభూతంబు లైన యాకాశవాయువుల గుణంబులు తనయం దనువర్తించుటం జేసి యత్తేజంబు శబ్దస్పర్శరూపగుణంబులు మూఁడింటితోడనుం గూడియుండు రూపాంతర మొందినయత్తేజంబువలన రసతన్మాత్రద్వారంబుగ జలంబుజన్మించె; కారణభూతంబు లైన యాకాశవాయుతేజంబులగుణంబులు తనయం దనువర్తించుటం జేసి యజ్జలంబు శబ్దస్పర్శరూపరసగుణంబులు నాల్గింటితోడనుంగూడియుండు. రూపాంతర మొందిన యజ్జలంబువలన గంధతన్మాత్రద్వారంబుగఁ బృథివి జన్మించె; కారణభూతంబు లైనయాకాశహాయుతేజోజలంబులగుణంబులు తనయం దనువర్తించుటం జేసి యప్పృథివి శబ్దస్పర్శరూపరసగంధగుణంబు లైదింటితోడనుంగూడియుండు; నివియన్నియుఁ దామసాహంకారకార్యంబులు. ౨౭-౨౮-౨౯

క॥ మునివల్లభ! వైకారిక। మన నొప్పుచునుండు సాత్త్వికాహంకారం
బున నుద్భవించె విను మొ। య్యన జిత్తం బింద్రియంబు లధిదైవతముల్. 30

వ. అధిష్ఠాత్రధిష్ఠేయంబు లైనవానియందుఁ గ్రమంబుగఁ ద్వక్చక్షుశ్శ్రోత్రజిహ్వాఘ్రాణంబు లనుజ్ఞానేంద్రియపంచకంబున, కనిలార్కదిగ్వరుణాశ్వినేయులును, వాక్పాణిపాదపాయూపస్థంబు లనుకర్మేంద్రియపంచకంబున కగ్నీంద్రోపేంద్రమిత్రప్రజాపతులును జిత్తంబునకు జంద్రుండును నధిదైవతంబులుగా నుందురు. ఇదియంతయు సాత్త్వికాహంకారకార్యంబు.

క॥ ప్రతిపాదించెద వింక ది। వ్యతపోధనవర్య! రాజసాహంకృతిసం
గత మైనసాత్త్వికాహం। కృతికార్యసమూహసృష్టి సెల్లన్ వినుమీ. 31

వ॥ విక్రియమాణంబును రాజసాహంకారానుగృహీతంబును నగుసాత్త్వికాహంకారంబువలన జ్ఞానేంద్రియకర్మేంద్రియంబు లనునింద్రియదశకంబును నంతఃకరణచతుష్టయంబును జన్మించె; నిట్లు భూతేంద్రియమనంబులును, శబ్దాదితన్మాత్రంబులును, సమ్మిళితంబులు గాకుండుటం జేసి బ్రహ్మాండం బనియెడుభగవచ్ఛరీరంబును నిర్మింపం జాలక యాభగవచ్ఛక్తిచేఁ బ్రేరితంబులై పరస్పరసమ్మేళనంబు

గాంచి పంచీకరణంబున స్థూలసూక్ష్మభావంబులను, బూర్వోక్తకాలకర్మస్వభావంబులను, బరిగ్రహించి బ్రహ్మాండంబును సృజించె; సమష్టిపురుషుం డగు చతుర్ముఖాఖ్యజీవుండు శరీరంబుగాఁ బరగు నప్పరమపురుషుం డచేతనంబై జలంబుల మునిఁగియున్న యయ్యండంబును బ్రళయకాలావసానంబునం గాలకర్మస్వభావంబుల నాశ్రయించి సచేతనంబుగావించె; మఱియును. ౩౧-౩౫

క॥ అమ్మెయిఁ జతురాననరూ। పమ్మున భాసిల్లుచుండు ♦ పరమాత్ముం డా
కుక్కమ్మడి యండమ్మది స।ర్వమ్మును భేదించి వెడలి ♦ వచ్చె మునీంద్రా! ౩౬

ఉ॥ వేలవిలోచనంబులును ♦ వేలశిరంబులు, వేలమోములున్,
వేలనితంబకంబులును, ♦ వేలగళంబులు, వేలకర్ణముల్,
వేలభుజాంతరంబులును ♦ వేలపదంబులు, వేలయూరులున్
వేలయురంబులుం గలిగి ♦ విశ్వమయుండు వెలుంగు నారదా!

వ॥ సర్వతఃపాణిపాదాదికార్యకర్త యైన యవ్విరాట్పురుషుని యూర్ధ్వాధోవయవంబులవల్లనం బొడమినలోకంబుల నాయాయవయవంబులనుగా నుపాసించుట యుక్తంబు గాన బుద్ధిమంతులగు నుపాసకులు పాతాళాదిచతుర్దశభువనంబుల యందు సప్తలోకంబులను గటిప్రదేశంబునకుఁ గ్రిందియవయవంబులుగను, సప్తలోకంబులను మీఁదియవయవంబులుగను గల్పించుచుందురు. మఱియు నప్పరమపురుషునిముఖంబునుండి బ్రహ్మకులంబును, బాహులనుండి క్షత్రియకులంబును, నూరువులనుండి వైశ్యకులంబును, బాదములనుండి శూద్రకులంబును సంభవించె. వెండియుం జతుర్దశలోకవాదు లగుకొందఱు భూర్లోకంబును బాదంబు లనియు, భువర్లోకంబును నాభి యనియు, సువర్లోకంబును హృదయంబనియు, మహర్లోకంబును వక్షం బనియు, జనోలోకంబును గంధర యనియుఁ, దపోలోకంబును గుచద్వయం బనియు, సనాతనంబును బ్రహ్మనివాసస్థానంబును నగుసత్యలోకంబును శిరం బనియు నిట్లు సప్తలోకంబులును, నతలంబును గటి యనియు, వితలంబు నూరువు లనియు, సుతలంబును జానువు లనియుఁ, దలాతలంబును జంఘ లనియు, మహాతలంబును గుల్ఫంబు లనియు, రసాతలంబును బాదాగ్రంబు లనియుఁ, బాతాళంబును బాదతలంబు లనియు, నిట్లు సప్తలోకంబులునుగాఁ జతుర్దశలోకంబులును, ద్రిలోకవాదు లగుకొందఱు భూర్లోకంబును బాదతలంబు లనియు, భువర్లోకంబును నాభి యనియు, సువర్లోకంబును మూర్ధం బనియు; నిట్లు త్రిలోకంబులును బరిగణించి పరమపురుషుని విశ్వమయునిగా నుపాసించుచుందురని యిట్లత్తాపసోత్తముం డాత్తజేయునకు విన్పించె నని సూతుండు శౌనకాదిమునీంద్రుల కెఱింగించె. ౩౭—౪౧

ఆ శ్వా సాం త ము.

చ॥ క్రమముగ నాఁడునాఁటికిని ♦ గాంతి దొఱంగి శరీరమెల్ల శు
ష్క మగుచునుండె నన్నిఁట సశ క్తి నెఱింగియు నిట్లు నాదుచి
త్తమున వసించి యాకృతికిఁ ♦ దార్చితి, వెట్టులో నీయనుజ్ఞ శీ
ర్షమున వహించి చేసెదను ♦ బ్రాణములైనను నిల్పు మచ్యుతా!

ఉ॥ కాపురుషత్వముల్ విడక ♦ కాలముఁ బుచ్చితిఁ బ్రాజ్ఞుఁడట్లు సం
తాపము నొందుదుర్ బహువిధంబుల; నందులకుర్ ఫలంబుగాఁ
బాపుఁడ నయ్యుఁ జేరితిని ♦ భాగవతంబును జేతఁ బూని నీ
పాప్రపున, నీదె భార మిఁకఁ ♦ బాలను ముంచిన నీట ముంచినర్.

గద్యము:— ఇది శ్రీధనాచల రామచంద్ర చరణారవింద
సేవాసమాసాదిత శతవధానాది కవితావిచిత్ర, శ్రీవత్స
గోత్రపవిత్ర సింగరాచార్యపౌత్ర, శఠగోపాచార్య
పుత్ర, సమధిగత సకల భాగవతదాస్యానుభావ
భాగధేయ సంపన్నుఁడుంబు సింగరాచార్య
నామధేయ ప్రణీతంబైన శ్రీ భాగవత
ద్వి తీ య స్కం ధ ము నం దుఁ
ప్ర థ మా శ్వా స ము.

శ్రీమతే రామానుజాయనమః

శ్రీ ధనాచలరామచంద్రపరబ్రహ్మణేనమః.

శ్రీ భా గ వ త ము.

ద్వితీయస్కంధము - ద్వితీయాశ్వాసము.

౬ వ అ ధ్యా య ము.

శ్రీ పూర్వాచార్యవచో|దీపితనిజతత్త్వసీమ! ♦ దివ్యానంద
ప్రాపకకారుణ్యోరుసు|ధాపూర్ణకటాక్షభూమ! ♦ ధనగిరిరామా!

వ॥ అవధరింపుము సూతుండు శౌనకాదుల కిట్లనియె; నట్లు పలికి శుకయోగీంద్రుండు పరీక్షిన్నరేంద్రునకు వెండియు నివ్విధంబునఁ జెప్పందొడంగె. ౧

గీ॥ అట్లు మహదాదులను సృష్ట♦మైన యాప్ర|పంచము విరాడ్విభూతిగాఁ♦బలికి పురుష
సూక్తసంవాదమునఁ బంక♦జోద్భవుండు| దృఢముఁగావింప వెండియు♦నిట్టులనియె.

—* శుకుఁడు పరీక్షిత్తునకు విరాడ్విభూతిని వర్ణించి చెప్పుట *—

౨౫ సీ॥ ఆగమవాక్కులు ♦ నధిదైవతం బనలంబును బొడమె ము♦ఖంబువలన
గాయత్రి మున్నుగాఁ ♦ గ్రాలు ఛందస్సులుద్భవమయ్యె సప్తధా♦తువులవలన
హవ్యకవ్యామృతా♦న్నాదులు షడ్విధ, రసములును జనించె ♦ రసనవలన
సకలజీవప్రాణ♦సమితియు వాయువుం, బ్రభవించె ఘ్రాణరం♦ధ్రములవలన

గీ॥ నోషధులు నాకలోకవై♦ద్యులును మొద|మును బ్రమోదంబు సంభవిం♦చెను సమస్త
భువనములకును గారణ♦భూతుఁడైన| యమ్మహాత్ముని నాసేంద్రి♦యమ్ము వలన. ౨

సీ॥ దిక్కులకును సర్వ♦తీర్థంబులకు నమ్మహాత్ముకర్ణబిలంబు ♦ లాకరంబు
లాకసంబునకు శ♦బ్దౌఘంబునకు నయ్యనంతరూపుని శ్రోత్ర♦మాస్పదంబు
వస్తుసారములకు ♦ వానిమనోజ్ఞత, కాయుత్తముని గాత్ర ♦ మాశ్రయంబు
స్పర్శవాయువులకు ♦ సకలయజ్ఞముల కయ్యనఘు త్వగింద్రియం♦బాలయంబు

గీ॥ నళినపత్రనేత్రు♦నయనంబు నయనంబు|దీప్తరూపములకుఁ ♦ దేజములకు
నిండువాలకములు ♦ నేత్రగోలకములు | రమ్యమూర్తి నొప్పు ♦ రవికి దివికి. ౩-౫

౨౬ సీ॥ మురవైరి రోమస♦మూహంబు గేహంబు, మఖసాధనంబు లౌ♦మహీజములకు
దామోదరుని నఖ♦స్తోమంబు ధామంబు, లోహములకు శిలా♦వ్యూహములకు
వనజనాభుని కేశ♦వారం బగారంబు, తోరంబు మేఘసం♦దోహములకు
శ్రీనాథుశ్మశ్రుసం♦తానంబు తానంబు, తళతళ మెఱయుసౌ♦దామినులకు

గీ॥ నిఖిల మూర్తిబాహు♦నివహంబు నిలయంబు | పాలకులకు లోక♦పాలకులకు
ఘనునివిక్రమ ప్ర♦కాండంబు కాండంబు| నేకములకు దివ్య ♦ లోకములకు. ౫-౬

సీ॥ శరణంబు చరణంబు ♦ శత్రుణంబులకు సదా, క్షేమములకు సత్వ ♦ కామములకు
భవనంబు గుహ్యాంబు ♦ పానీయవీర్య ప్రి, జాపతిసృష్టి ప ♦ ర్జన్యులకును
నిలయంబు బుపస్థంబు ♦ నిఖిలసంతానార్థ, సంభోగసంజాత ♦ సమ్మదమున
కయనంబు పాయ్వింద్రి ♦ యం బంతకునకు మి,త్రునకును మలవిస ♦ ర్జనమునకును
గీ॥ స్థానము గుదప్రిదేశంబు ♦ సంతతంబు। నిర్బతికిని హింసకునుమృత్యు ♦ నిరయములకు
భాజనముపృష్ఠభాగంబు ♦ పరిభవమున। కునునధర్మంబునకుదమో ♦ గుణమునకును.౯-౯
సీ॥ నాడీసమూహంబు ♦ నదులకును మహాన, దమ్ములకును నివా ♦ సమ్ముగాఁగ
శల్యసందోహంబు ♦ సకలభూమీధర,జాలంబునకుఁ బ్రదే ♦ శంబుగాఁగ
నుదరంబు ప్రకృతిర ♦ సోదధిభౌతిక, ప్రళయంబులకు నాక ♦ రంబుగాఁగ
హృదయంబు సంతతం ♦ బెల్లజీవుల మన, స్తత్వంబునకు నాస్ప ♦ దంబుగాఁగ
గీ. నాత్మహారునకును మ ♦ హత్తత్వమునకు వి। జ్ఞానమునకు నీకు ♦ నాకు ధర్మ
ములకు నక్కు-మార ♦ కులకు నెలవుగాఁగ। వెలయుచుండునిట్లు ♦ విశ్వమయుఁడు.౯-౧౧
౪౭ సీ॥ ఏను నీవును రుద్రుఁ ♦ డెల్లమునీంద్రులు,సుర లసురలు మహీ ♦ ధరగజఖగ
మృగసరీసృపపశూ ♦ రగయక్షసిద్ధ వి,ద్యాధరరాక్షసు ♦ లప్సరసలు
గంధర్వులును భూత ♦ గణమునుబితరులుం, జారణుల్ వృక్షముల్ ♦ స్థలజలనభ
ములఁజరించెడుజంతు ♦ వులుగ్రహములు గేతు, వులుదారలును మేఘ ♦ ములు మెఱుపులు
గీ॥ బెక్కు- లేల కాలత్రయిన్ ♦ వెలయుచుండు। సర్వవస్తుసమూహంబు ♦ సంతతంబు
దనశరీర-బుగాఁగాని ♦ తనరునైక్య।మున నెసంగుచునావిరా ♦ ట్పూరుషుండు.౧౨-౧౩
క॥ మఱిఁ దలఁప సమస్తాంత। ర్గతుఁడై యలరారునిండి ♦ రావిభునకు సం
తతము శరీరముగా కొక। స్వతంత్రవస్తువును లేదు ♦ సత్యము వత్సా! ౧౪
౪౯ ఉ॥ మానికులాగ్రగణ్య! విను ♦ మా యనుమానము దీర నాభికిం
జేనెడుదూర మూర్ధ్వముగఁ ♦ జెన్నలరారెడు హృత్సరోజమం
దానళినాయతాక్షుఁ డన ♦ యంబు వసించుచు నిండియున్నవాఁ
డీనిఖిలప్రపంచము న ♦ హీనమహామహిమానుభావుఁడై.
వ॥ ఇట్లు హృదయాంతర్వర్తి యగు నప్పరమాత్మ నిజనివాసస్థానంబైన శరీరంబు
నంతర్వ్యాప్తిచే శాసనాధీనంబుఁ గావించుచుఁ దద్బహిష్టం బగు వస్తుజాతంబును
నైతము దనశాసనాధీనంబుఁ గావించుచున్నవాఁడు మఱియు విరాట్ఛబ్దవా
చ్యుం డై నయనిరుద్ధునకుం గార్యభూతంబగు ప్రపంచంబును శాసనాధీనంబుఁ
గావించుచుఁ దదంతర్బహిర్భాగంబులంగల సమస్తంబును శాసనాధీనంబుఁ
గావించుచున్నవాఁ డని పలికి చతుర్ముఖుండు వెండియు నిట్లనియె. ౧౫
౫౦ గీ॥ అప్పరాత్పరుఁ డభయంబు ♦ నమృతమునగు। నట్టిమోక్షంబునొసఁగునని ♦ రంతరంబు
నస్థిరంబును భోగ్యంబు ♦ నైనకర్మ। ఫలము నంటక విలసిల్లు ♦ వాఁడు గాన. ౧౬

౧౦ గీ॥ ప్రకృతిజీవాత్మకంబౌ ప్ర♦పంచ మెల్ల । వెలుపలను లోపలను నిండి♦స్వీయ శాస
నమ్మునకధీన మొనరించు ♦ నమ్ముకుందు । మహిమ కంతంబు లేదు కు♦మారవింటె.

వ॥ అట్లపారమహిమాన్వితుం డగుటం జేసి సర్వప్రపంచరూపంబునం దనరుచున్నను దద్గతంబు లైనదోషంబుల కస్పృష్టుం డగుటయు మోక్షప్రదుం డగుటయు నుప పన్నంబు లగునని యెఱుంగునది.

౧౧ క॥ భూరాదిలోకములు దై । త్యారికిఁ బాదంబు వోలె ♦ నంశము లగు, నం
దారయ సమస్తభౌతిక। వారము గల దనుచు బుధులు ♦ భావింతు రెదన్. ౧౮

౧౨ వ॥ మఱియు నమృతాభయక్షేమశబ్దవాచ్యం బైనత్రివిధైశ్వర్యంబును లీలా విభూతి యన నొప్పు ప్రకృతిమండలమున కుపరిభాగంబున నప్పరమాత్మచే నిహితం బై యుండుటం జేసి బద్ధముక్తులప్రాప్యస్థానంబు లసంకరంబు లగుటయుఁ బరమాత్మకు విభూతిభూతంబు లగుటయు నొప్పుచుండు నని యెఱుంగ వలయు నిదియునుంగాక. ౧౯

సీ॥ బద్ధజీవులకన్నఁ ♦ బరికించిచూడ ము, క్తాత్మ లె [illegible]
వారిచేఁ బ్రాపింపఁ ♦ బడెడుస్థానంబు ల, న్నియు ననంతంబు లై ♦ నెగడుననియు,
వారును వారిప్రా♦ప్యస్థలంబులును న, ప్పురుషోత్తమునకు వి♦భూతులనియు
స్వల్పసంఖ్యాకు లౌ ♦ బద్ధులుం దత్ప్రాప్య, ములు నట్ల భగవద్వి♦భూతులనియు

గీ॥ నమృతమభయంబు క్షేమంబు♦ననఁగ ద్రివిధ । మైన యైశ్వర్యము ముముక్షు♦లగు మహా
నుభావులకుఁ బ్రాప్యమగుఁగాని♦బద్ధజీవు।లకు నలభ్యంబ యనియుఁ ద♦లంపు మనఘ!

౧౩ వ॥ మఱియు భగవంతుని చతురంశవిభూతియం దేకాంశంబు ప్రకృతిమండలంబున కంతర్గతంబయ్యును నంశత్రయం బుపరిస్థితంబయ్యును నొప్పుచుండు; నందుఁ బ్రకృత్యంతర్గతం బగు నేకపాద్విభూతియ యహంకారమమకారభరితుండును, వర్ణాశ్రమాదిసహితుండును గర్మవశ్యుండును నైనబద్ధజీవునకుం బ్రాప్య స్థానం బగుప్రపంచం బని యెఱుంగ వలయు మఱియును. ౧౯

గీ॥ ప్రకృతిమండలమున కూర్ధ్వ ♦ భాగమందు। బరఁగుచుండెడు భగవత్త్రి♦పాద్విభూతి
జననమరణాదిరహితు లై ♦ తనరు ముక్తు। లెల్లరకును లభించు ము♦నీంద్ర వింటె.

క॥ పారంబు లేని శ్రీమ। న్నారాయణుమహిమ మిట్లు♦ నారద! నీకుం
గోరి వచియించితి నవి। స్తారంబుగ నర్వ మవగ♦తం బగుసరణిన్.

౧౪ వ॥ మఱియు జీవుండు భోగవైరాగ్యలక్షణంబు లగుధూమాద్యర్చిరాదిమార్గంబుల నాశ్రయించియుండు; నందు భోగలక్షణం బైనధూమాదిమార్గంబునకుఁ గర్మరూపం బైనయవిద్యయు, వైరాగ్యలక్షణం బైనయర్చిరాదిమార్గంబునకు భగవదుపాసనరూపం బైనవిద్యయు నుపాయం బనియు నాజీవుండు సాధనద్వయనిష్ఠుఁడనియు నెఱుంగుము. ౨౦

క॥ విను మింక విభూతి యగుజగ।మునకన్నను భిన్నుఁడగుచు ♦ భువనాకారం
బునఁ బరిణమించి తద్దో।షనికాయాస్పృష్టుఁడగుచు ♦ శౌరి యలరుటన్. ౨౧

౫౫ వ॥ అండకారణభూతుండును విరాట్ఛబ్దవాచ్యుండును నైనయనిరుద్ధుండు స్వశరీరభూతంబును బ్రధానంబు నైనయుపాదానకారణంబువలన నండంబును సృష్టించి తానును దేవాదివ్యష్టిప్రపంచానురూపంబునఁ గానంబడుచు నాశ్రయభూతం బైనఘటాదిపదార్థజాతంబునుండి కిరణసమూహంబున నతిక్రమించియుండు మార్తాండునిచందంబునఁ గేవల మయ్యండంబునం దపరిచ్ఛిన్నత్వంబునం బొరంయక బహిర్భాగంబునందును నతిక్రమించి వ్యాపించియున్నవాఁ డట్లగుటం జేసి తద్విలక్షణుం డనియు స్వశరీరభూతచేతనాచేతనదోషంబులచే స్పృశింపఁబడక ప్రకాశించుచుండు ననియు నెఱుంగవలయు నని పలికి చతుర్ముఖుండు మఱియు ని ట్లనియె.

గీ॥ హరియొకండె సర్వ♦ మైన నధ్వరముఁ ద।త్సాధనము లభిన్న♦తం దలిర్చుఁ
గాన వానిచేతఁ ♦ గమలాక్షు నర్చించు।రిట్టు లనుచు సంశ♦యింపవలదు. ౨౨

౫౬. క॥ విను మేను మహాత్ముం డ।య్యనిరుద్ధునినాభికమల♦మందు జననముం
గని వానిగార్చి యాగం।బును గావింపఁగఁ దలంపుఁ ♦ బొడమినయంతన్

గీ॥ యజ్ఞమున కర్హ మైనప♦దార్థజాత।మరసితినిగాని యామారి♦యవయవములు
దక్కలభియింపదయ్యెనొం♦డొక్కఁ డెదియుఁ।నంతఁదద్రూపమునుమన♦మందునిల్పి.

౫౭ వ॥ యజ్ఞార్హంబు లైనపశుగణంబులును, ఖదిరాదిపాదపకృతంబు లైనయూపాదికంబులును, నీయాగప్రదేశంబును, బహుగుణాన్వితం బైనవసంతాదికాలంబును, బురోడాశాదిపదార్థంబులును, దదర్థంబు లైనవ్రీహ్యాద్యోషధీసమూహంబులును, ఘృతాదిస్నేహంబును, సోమాదిరసంబును, సువర్ణాదిలోహంబును, గపాలాదిమృత్పిండంబును, జలంబును ఋగ్యజుస్సామంబులును జతుర్హోత్రిశబ్దవాచ్యమంత్రప్రకాశ్యం బైనకర్మంబును జ్యోతిష్టోమాదినామధేయంబులును స్వాహాకారాదిమంత్రంబులును దక్షిణలును, దేవతానుక్రమంబును బ్రయోగవిధానంబును గర్తవ్యాధ్యవసాయం బగుసంకల్పంబును గ్రియాకల్పంబును విష్ణుక్రమాదిగతివిశేషంబులును దేవతాధ్యానంబులును గర్తవ్యవిషయకం బైనత్వరయును వైకల్యసమాధానరూపంబు లైనప్రాయశ్చిత్తంబులును దేవతాసమర్పణంబును మున్నుగాసకలయజ్ఞసంభారంబులును నప్పరమపురుషునియవయవంబులన కల్పించి సర్వనియంతయు సమస్తయజ్ఞస్వరూపుండు నైనవాని నయ్యజ్ఞంబునన యజియించితిం బిమ్మట భవద్భ్రాతలు మరీచ్యాదులు నవప్రజాపతు లత్యంతసమాహితచిత్తంబులఁ దత్తదుచితక్రమంబున నింద్రాదిరూపంబుల వ్యక్తుండును, స్వయంబుగ నవ్యక్తుండును నైనయప్పరాత్పరుం గుఱిచి యజ్ఞంబులు

గావించి రంతఁ గాలక్రమంబుగఁ దమతమయవసరంబులం బురస్కరించు
కొని మన్వాదులును దేవదానవులును మానవులును బితరులును మునీంద్రు
లును నప్పుండరీకాక్షునకుం బ్రియంబుగా యజ్ఞంబుల యజించి రని పలికి
పితామహుం డమరమునీంద్రునకు వెండియు నిట్లనియె. ౨౭...౨౯

చ॥ తనయుఁ నరాంతరాళమునఁ దద్దయు సూక్ష్మదశం దలిర్చుచుం
డినజగమున్ సృజింప హరి నెమ్మది నెంచి గుణత్రయంబుఁ గై
కొని నియమింప నన్నుఁ దదకుంఠితశాసనముం ధరించి యీ
కనఁబడువిశ్వమంతయును గల్పనఁ జేయుచునుందుఁ బుత్రకా! ౩౦

క॥ శంకరుఁడు నతనియాజ్ఞాకింకరుఁడై లోకమునకుఁ గేవలముగ నా
శంకరుఁడై యెప్పుడు నిట శంకాలేశంబు లేదు సత్యము వత్సా! ౩౧

క॥ పురుషోత్తముఁ డాతఁడు స్వస్వరూపమున నెల్లజగముఁ బాలించెడు నీ
కరణి జగదుద్భవస్థితిహారణసమర్థుం డొకండె యచ్యుతుఁ డరయన్.

గీ॥ ప్రకృతిపురుషస్వరూపమై పరఁగుచుండు విశ్వమున కొక్కరుం [illegible]
యదియునధికంబుగా నొప్పునదియు సమము గాదలిర్చెడునదియును లేదువత్స! ౩౨

మ॥ ఇది సత్యం బిది నిత్య మిం దొకలవం బే శంకయుం దావలం
బొదవం బోవదు వాసుదేవుని గుణవ్యూహంబు వర్ణించుచుం
డుదు నప్లైటఁ దదీయదివ్యమహిమన్ ముఖ్యార్థము ల్లాక మ
ద్గదితవ్యాహృతులెల్ల నమోఘములై గన్పట్టవెప్పట్టునన్. ౩౩

ఉ॥ వేదముసం దపంబునఁ బ్రవీణుఁడ సర్వవిధంబులన్ మరీ
చ్యాదులకుం బ్రభూత్తముఁడనై యభినందనముల్ గ్రహించెదన్
నాదుహృషీకముల్ మఱియు నాదుమనంబును నెప్పుడున్ మృషా
వాదమునం బడల్వడవు భక్తి ముకుందు భజించుచుండుటన్.

ఉ॥ ఇట్టివిశిష్టమూర్తినగు నేనును యోగము విఘ్నమార్గముం
బట్టకయుండఁ జేకొనియు మాయ కధీశ్వరుఁడైనయవ్విభుం
"డిట్టిగుణంబులం దనరు నిట్టిస్వరూపమునం దలిర్చు" నం
చెట్టును నిశ్చయించుటకు నింతయు నేరకయుంటిఁ బుత్రకా! ౩౪

వ॥ ఇట్లు భగవదీయమాయాపరిజ్ఞానంబునం దసమర్థుండ నగుటం జేసి.

చ॥ అరసి నివృత్తసంసరణులై నిజపాదపయోజయుగ్మమున్
శరణముగా మదింగొనెడు సాధువరేణ్యుల కెల్లభద్రముల్
గర మొనఁగూర్చి సర్వవిధకష్టములం బెడఁబాపి ప్రోచు శ్రీ
హరిచరణారవిందముల కాదటఁ దాల్చి నమస్కరించెదన్. ౩౫

క॥ మనుజాధీశ్వర! విను మాయ్యనఘుఁడు హరి దోమసంచయాస్పృశ్యుఁడున
య్యున్న దుర్గ్రహుండునయ్యును దనధారుచుమండు సంతతం బనిలు గలిగెన్.

గీ॥ తత్కృపాలబ్ధవిజ్ఞాన♦ధనుఁ డనైన। నేను నింత సమర్థుఁడఁ ♦ గాని యప్పు
డింక సామాన్యులగుజీవు♦లేవిధమున।నమ్మహాత్ముని మహిమంబు♦నరయఁగలరు. ౩౪

ఉ॥ ఆనళినాయతాక్షునిమ♦హాద్భుతరూపము నుండునట్లుగా
నేను నెఱుంగ, నీ వెఱుఁగ ♦ రీశుఁ డెఱుంగ డెఱుంగ నేర్తు రే
మానసమందు నన్యు లిఁక ♦ మౌనివరేణ్య తదీయమాయచేఁ
గానక బుద్ధి మోహమును ♦ గాంచి పడింబడి సంభ్రమించుచున్. ౩౫

గీ॥ శ్రీహరివినిర్మితంబు న♦చేతనంబు। నైనదేహంబ యాత్మగా ♦ నరయుచుందు
మిట్లు దేహాత్మభావంబ♦యెఱుఁగమింక।నప్పరాత్పరుఁ దెలిసికో♦నగునె మనకు. ౩౬

ఉ॥ ఆమ్మురవైరికృత్యవిధ ♦ మారయ లేక తదీయదివ్యనా
మామహిమంబు దాటుటకు ♦ నైన మముబోం ట్లవతారచేష్టిత
గ్రామము నద్భుతం బాదవ ♦ గాన మొనర్చుచు వందనంబులన్
వేమరు సేయుచుండుదురు ♦ విశ్రుతభక్తిపరీతచిత్తులై. ౩౭

వ॥ కర్మాయత్తం బైనప్రపంచంబున కాదికారణం బైనయప్పరమపురుషుండు తాన కర్తయై కల్పకల్పంబునందును నాధారం బైనతనయం దుపకరణభూతుం డైన తనచే నుపాదానం బైనతన్ను సృజించుచు హరించుచు రక్షించుచున్నవాఁ డీజగద్వ్యాపారం బాభగవంతునకుం బుణ్యపాపరహితుం డగుటం జేసి కర్మార్థంబుగా దనియు లీలార్థంబ యనియు నెఱుంగునది మఱియు నప్పరమాత్మస్వరూపంబు కర్మాధీనజీవస్వరూపంబునకన్న విలక్షణం బనియు, జీవవిలక్షణంబయ్యును గేవలజ్ఞానస్వరూపం బగుటం జేసి యజడంబనియుఁ గేవలజ్ఞానస్వరూపఁబయ్యును ఘటపటాద్యాకారవృత్తిజ్ఞానంబువలెం గాక స్వయంప్రకాశం బనియు, స్వయంప్రకాశంబయ్యు జీవునివలెంగాక యర్థాంతరానపేక్షంబనియు గ్రహింపు మింతియగాక స్వరూపంబునను ధర్మంబునను నిర్వికారం బగుటం జేసి స్వరూపపరిణామంబు గలయచేతనంబునకన్నను స్వభావపరిణామంబుగలచేతనంబునకన్నను విలక్షణంబై యవాప్తసమస్తకామంబై సత్త్వాదిప్రాకృతగుణరహితంబై యుత్పత్తివినాశశూన్యంబై యక్కారణంబునఁ గాలానవచ్ఛిన్నంబై నిస్సమాభ్యధికంబై యొప్పుచుండు నని చతుర్ముఖుండు వెండియు ని ట్లనియె. ౩౮-౩౯

చ॥ అనఘులు శాంతచిత్తులు మ♦హాత్ములు ధీరులు నిర్జితేంద్రియుల్
మును లనయంబు నప్పరమ♦పూరుషురూప మమోఘతర్కశ
క్తిని జిదచిద్విభిన్నముగఁ ♦ గేవలశుద్ధముగా గ్రహింతు రి
ర్జనులు కుతర్కకర్కశులు ♦ చాలరు గాంచ నొకించుకేనియున్. ౪౦

గీ॥ పుండరీకాక్షునవతార♦ములనుగృత్య।ములనుజక్కఁగనాలకిం♦పుము మునీంద్ర
యందుమత్స్యకూర్మాదుల♦కన్ననవ్వి।రాట్పురుషుఁడాదిమూలవ♦తారంబుసుమ్ము. ౪౧

వ॥ మఱియుఁ గాలంబును, బ్రకృతిగతపరిణామస్వభావంబును, జేతనాచేతనంబులును, జిత్తంబును, స్థూలసూక్ష్మరూపద్రవ్యంబులును, బృథివ్యాదివికారంబు లగుమహదహంకారాదులును, సత్త్వాదిగుణంబులును, జ్ఞానేంద్రియకర్మేంద్రియంబులును, నాకాశస్వర్గంబులును, స్థావరజంగమంబులును, జతుర్ముఖుండ నగునేనును, రుద్రుండును, పాలనానుగుణం బగువిష్ణుసామర్థ్యంబును, దక్షాది ప్రజాపతులును, భవాదృశసనకాదిమునీంద్రులును, స్వర్గలోకపాలకులును, బక్షిలోకపాలకులును, నరలోకపాలకులును, బాతాళలోకపాలకులును, గంధర్వవిద్యాధరచారణాధీశ్వరులును, యక్షరాక్షసోరగగజాధిపతులును, ఋషిశ్రేష్ఠులును, బితృవరిష్ఠులును, దైత్యదానవసిద్ధాధినాథులును, బ్రేతపిశాచభూతేశ్వరులును, జలచరమృగపశుపాలకు లాదిగాసమస్తంబును భగవద్విభూతి యని యెఱుంగునది మఱియు. ౨౧-౨౨-౨౩

గిః సీ॥ ఐశ్వర్యవంత మై ♦ యలరారునదియును, నధికతేజోన్విత ♦ మైనయదియు
నుత్సాహభరిత మై ♦ యొప్పారునదియును, నధికవేగాంచిత ♦ మైనయదియు
ధైర్యశౌర్యం బయి ♦ తనరారునదియును, మానితధారణం ♦ బైనయదియు
సమధికసహన మై ♦ జానొందునదియును, నత్యంత మూర్జితం ♦ బైనయదియు

గీ॥ నైనవస్తుజాత ♦ మనఘంబు నానావిధంబు నద్భుతాద్భు ♦ తంబుఁ బరమ
మంగళంబుఁ గీర్తి ♦ మహితంబు సర్వంబు హరివిభూతి యనుచు ♦ నరయుమయ్య. ౨౨

గీ॥ బుద్ధియు క్తవస్తు ♦ వులును, లజ్జయు శోభయును నియామ్యవర్గ ♦ మును విచిత్రతాయుతంబున నగఁ ♦ దగువస్తుసముదాయ మెల్ల హరివిభూతి ♦ యెఱుఁగుమయ్య

క॥ పరతత్త్వం బై స్వేచ్ఛా పరిధృతశుభవిగ్రహుఁడయి ♦ భాసిల్లువిరాట్పురుషునవతారములు మునివర! సంఖ్యాతీతములు ధ్రు ♦ వంబుగ వింటే. ౨౨

క॥ తత్తదవతారములయం దత్తామరసాక్షునద్భు ♦ తాద్భుతనిత్యాత్యుత్తమసత్కృత్యంబు లియత్తారహితంబు లనుచు ♦ నరయుము వత్సా!

చ॥ మునులు మహానుభావులు ప్ర ♦ భూతదయామయు లౌటఁ జేసి దుర్జనచరితావళీశ్రవణ ♦ సంజనితంబు శ్రవోమలంబు నెల్లను దొలఁగింపఁగా మదిఁ ద ♦ లంచి వచించి రనంతభద్రసాధనములు వాసుదేవునవ ♦ తారచరిత్రము లద్భుతంబుగన్. ౨౫

క॥ సవిశేషంబుగ సర్వము నవగత మొనరించువాఁడ ♦ నాలించి మునిప్రవర! సుఖింపుము శ్రీహరి యవతారకథాసుధార ♦ సాస్వాదమునన్.

౭ వ య ధ్యా య ము.

—* శుకుఁడు పరీక్షిత్తునకు భగవదవతారములను వర్ణించి చెప్పుట *—

గిః వ. తొల్లి యపరిచ్ఛిన్నస్వరూపస్వభావం బైనభగవంతుండు యజ్ఞావయవం బైన వరాహరూపంబు ధరించి మహార్ణవాంతస్సమాగతుండును దైత్య

యాగ్రజుండును నైన హిరణ్యాక్షుం గవిసి సహసాక్షుండు వజ్రంబున శైల భేదనంబు గావించునట్లు నిజదంష్ట్రాముఖంబున విదారించి భూదేవి నుద్ధరించె నియ్యది వరాహావతారంబు. మఱియు రుచిప్రజాపతివలన నాకూతిగర్భంబున నవ్విశ్వగర్భుండు సుయజ్ఞనామంబున నావిర్భవించి నిజకళత్రంబైన దక్షిణా దేవియందు యమాఖ్యగుణయుక్తులగుటం జేసి యాము లనంబరఁగు వేల్పులను బన్నిద్దఱం గని యిందుఁడై మహోత్తరంబైన త్రిభువనక్షోభంబును హరిం చుటంజేసి మాతామహుం డైన మనువువలన హరి యనియుం జెప్పం బడియె నియ్యది సుయజ్ఞావతారంబు. మఱియు నా జనార్దనుండు గర్దమ ప్రజాపతివలన దేవహూతియందు భగినీనవకంబుతోడం గపిలనామంబున బుట్టి జననికి నాత్మజ్ఞానం బుపదేశించె దానంజేసి యా దేవహూ తియు నాత్మమాలిన్యరూపం బైన గుణత్రయసంగపంకంబును విదల్చి ముక్తిం గాంచె నియ్యది కపిలావతారంబు. మఱియు నయ్యనంతుం డపత్యా కాంక్షియైన యత్రిమహర్షి వలన సంతుష్టుండై నాచే నేన నీకు దత్తుండ నని పలుకుటంజేసి దత్తనామంబునం దనరి నిజచరణకమలపరాగపవిత్ర దేహులైన యదుహైహయాదుల కైహికం బగు నణిమాద్యష్టైశ్వర్యం బును నాముష్మికం బైనమోక్షంబును గటాక్షించె నియ్యది దత్తాత్రేయావ తారంబు. మఱియు నారాయణుండు నానావిధభువననిర్మాణకుతూహలుండ నైన నామహాతపంబునకు సంతసించి కల్పాదియందు సనకసనందనసన త్కుమారసనత్సుజాతనామంబులఁ గుమారచతుష్టయంబుగా నవతరించి ప్రళయంబున విచ్ఛిన్నసంప్రదాయం బైనయాత్మతత్త్వంబును వెండియుఁ జక్కఁగా నుపదేశించె నవ్విజ్ఞానంబును మునీంద్రులు తమ మనంబులసాక్షా త్కారంబుఁ గావించుకొని రియ్యది కుమారావతారంబు. మఱియు నాధర్మ పరిపాలకుండు ధర్మమహర్షి వలన దక్షపుత్రి యగుమూర్తియందు నరనారా యణనామకం బగుమూర్తిద్వయంబుగ నవతరించి యసాధారణతపఃప్రభా వుండై మన్మథసేన లగు నచ్చరలవిలాసంబులకుం జిక్కక సుస్థిమితనియ మంబున స్వసామర్థ్యంబుం బ్రకటించె. ౧...౫

ఉ॥ క్రమ్మనయల్కమైఁ గెలిచె ♦ గామును నైన నశక్తుఁడయ్యె ని
త్యమ్మును దన్ను గాల్చెడుక్రోధానల మార్పఁగ రుద్రుఁ డట్టిక్రో
ధమ్ము మునీంద్రచిత్తమునఁ ♦ దారి చొఱంబడ భీతిఁ జెందుచున్
బమ్మెరవోవుచుండు ననఁ ♦ బల్కఁగ నేమిటి కింకఁ గామమున్. ౬

వ. ఇయ్యది నరనారాయణావతారంబు. మఱియు నుత్తానపాదుం డను భూమం డలేశ్వరుని కుమారుండు నిజజనకాంతికంబున సపత్నీమాత వల్కినపరుష వాక్యంబులు తీవ్రశుగంబులై నొవ్వంజేసిన బాలుండయ్యుఁ దపశ్చరణార్థం

బరణ్యభూములకుం జని వినుతించిన నప్పరమపురుషుండు బ్రసన్నుండగు నతనికిఁ బ్రసన్నుండై ధ్రువస్థానంబు ననుగ్రహించె నా ధ్రువపదంబునకూర్ధ్వాధఃప్రదేశంబుల నివసించి సప్తర్షిప్రభృతులు దత్ప్రభావంబును బ్రశంసించుచుందు రియ్యది ధ్రువావతారంబు. మఱియు మహర్షిప్రార్థితుండై యమ్మధుసూదనుండు పృథునామంబున నవతరించి వజ్రతుల్యం బగు బ్రాహ్మణశాపంబునఁ బౌరుషైశ్వర్యంబులు భ్రష్టంబులగుటయు నిరయంబునం బడి నవయుచున్న వేనుం బున్నామకం బగు నరకంబువలనం గాపాడి యన్వర్థం బగుపుత్రత్వంబు వహించి గోరూపధారిణి యగు ధారుణియం దన్నాదివివిధపదార్థంబుల నెల్లం బితికె నియ్యది పృథ్వవతారంబు. మఱియుఁ బరమహంస ప్రాప్యంబుగ వేదంబులం జెప్పంబడు నప్పరాత్పరుండు గపిలాద్యవతారంబులయందుం బలె నిజాంశంబున నాగ్నీధ్రిపుత్రుం డగు నాభిరాజేంద్రునివలన సుదేవి యను మేరుదేవియందు ఋషభుం డన నుద్భవించి సర్వంబును స్వాత్మకం బగుటం జేసి సమదర్శనంబున [illegible] ధార్యుండు గాక స్వీయమహిమయందు సుప్రతిష్ఠితుండై జితేంద్రియత్వంబున శబ్దాదివిషయసంగంబుఁ బరిత్యజించి జడపదార్థంబు భంగి యోగచర్యం బ్రవర్తించె నియ్యది ఋషభావతారంబు. మఱియు మత్సత్రంబున వర్ణనీయసువర్ణవర్ణుండును హయగ్రీవుండును వేదమయుండును యాగారాధ్యుండును నిఖిలదేవతాత్ముండు నై యవతరించి నిట్టూర్చిన నప్పురుషోత్తముని నాసికలవలనం బరిశుద్ధంబు లైన వేదవాక్యంబు లావిర్భవించె నియ్యది హయగ్రీవావతారంబు. మఱియు నమ్మాధవుండు మత్స్యరూపంబున వైవస్వతమనువునకుం గానంబడి సృష్ట్యుపయుక్తంబు లగు పార్థివద్రవ్యంబులకాశ్రయుండును నిఖిలజీవసమూహంబులకు నిలయుండును నై మన్ముఖవిస్రంసితము లైన వైదికప్రమాణంబులం గ్రమ్మఱ నా కొసంగి యతిభయంకరం బైన యయ్యుగాంతసలిలంబున విహరించె నియ్యది మత్స్యావతారంబు. మఱియు నమృతోత్పాదనార్థంబు సురాసురసమూహంబులు పాలకడలిం దరచ్చుచుండ నయ్యాదిదేవుండు కూర్మశరీరుండై పృష్ఠభాగంబున నిద్రాక్షణుండును నద్రిపరిభ్రమణసంఘృష్టకండువు నై గిరిఁ ధరించె నియ్యది కూర్మావతారంబు. మఱియు నాభక్తవత్సలుం డఖిలబర్హిర్ముఖభయాపహారకంబును భ్రమద్భ్రుకుటిదంష్ట్రికంబును గరాళవక్త్రంబును నైన నృసింహరూపంబును ధరించి మహాజవసంపన్నుండును గదాదండమండితుండును నగుచు నభిముఖంబుగఁ బైపయిం బరతెంచు హిరణ్యకశిపు నంకతలంబునం జేర్చి ఖరనఖరంబులం జీల్చి చెండాడె నియ్యది నృసింహావతారంబు మఱియు,

౭...౧౮

మ॥ కరినాథుండు సరోంతరంబున మహాగ్రాహంబునం జిక్కి యుం
బురుహోద్భాసితహస్త [illegible] కనుద [illegible] బాష్పపూరమ్మునం
బరిపూర్ణంబులుగా మహార్తుండు [illegible] క్రీపాత్మ [illegible]! భక్తార్తిహరా [illegible]
హర! సర్వేశ్వర! సర్వకారణ! పరమాత్మా! యనుచుం గుయ్యోడంగా [illegible]

వ॥ విని యపరిచ్ఛిన్న స్వరూపస్వభావుండైన హరి పరమకారుణ్యంబు దీపింపం
జక్రాయుధంబు [illegible] భుజాస్కంధంబులతో దధిరోహించి మహా
[illegible] ని శుండాదండంబునం బరిగ్రి
ద్వేగంబున [illegible]
[illegible] నసుదర్శనంబునం గూరిగ్రాహావదనంబుం జీల్చి
[illegible] వరావతారంబు. మఱియుద్వాదశాదిత్యులయందు యజ్ఞాధిపతి
[illegible] యంబునంగనిష్ఠుండయ్యుం గళ్యాణగుణంబుల జ్యేష్ఠుండై
[illegible] కంబుం దాల్చి ధర్మమార్గంబునం బ్రవర్తించువాని నెట్టిసమర్థుండునుం
జలింపంజేయ నసమర్థుండ యగుంగావున వినయంబుమీఱ బలిసార్వభౌముం
జేరి యర్థించి పదత్రయవ్యాజంబుల భూమ్యాకాశంబుల నాక్రమించె నంత
నయ్యసురచక్రవర్తియు నురుక్రముం డైనపుండరీకాక్షుని శ్రీపాదతీర్థంబును
శీర్షంబునం దాల్చి విబుధాధిపత్యంబును ననర్హంబుగ భావించి ప్రతిజ్ఞాతార్థం
బును బరిత్యజింపక యన్యాచరణంబున కంగీకరింపక భగవచ్ఛేమభూతునిగం ద
న్నాహారికర్పించిశుక్రనివారితుండునుశప్తుండునునయ్యుండ్తృతీయచరణపూరణంబు
నకాత్మశిరంబు నొసంగి ధన్యుండయ్యె నియ్యది వామనావతారంబు. మఱియు
స్నేహాతిరేకంబునం జేసి ప్రశ్నించినసీకు భగవంతుండు హంసరూపంబున నవభి
సంహితఫలం బగుకర్మయోగంబును నితరవస్తుప్రకాశకం బగుదీపంబుచందం
బునం బ్రకృతివివిక్తాత్మప్రకాశం బగుజ్ఞానయోగంబును సాధనసప్తకానుగృ
హీతంబును భగవదుపాసనాత్మకంబునైనభక్తియోగంబును నుపదేశించె. హం
సోక్తం బగునయ్యోగాదికంబు నుపాయోపేయంబులుగ వాసుదేవుని శరణుం
బొందిన మహాత్ములెఱింగి యనుష్ఠించుచుండు రియ్యది హంసావతారంబు. మఱి
యు మన్వంతరంబులందు మనువంశపరిపాలకుండై మధుసూదనుండు దశదిశావ
కాశంబులయం దప్రతిహతంబును స్వప్రతాపపరిబృంహితంబును నగునాజ్ఞా
రూపచక్రంబును ధరించి గర్వితు లగుదుర్విశ్వరుల దండించుచు నిజచరిత్రంబుల
చేసత్యలోకంబునం గమనీయయశోవిశేషంబును విస్తరింపం జేసె నియ్యది
మన్వంతరావతారంబు. మఱియు నాభగవంతుండు ధన్వంతరిరూపంబున నవత
రించి వ్యాధిగ్రస్తు లగుమానవులరోగంబులను నిజనామధేయస్మరణమాత్రం
బున్న హరించుచుం గీర్తిస్వరూపుండును నమృతాయుష్కుండును నై దైత్యప్రతి
షిద్ధంబైన యజ్ఞభాగంబును బరిగ్రహించి యాయుర్వేదంబును బ్రవర్తింపం
జేసె నియ్యది ధన్వంతర్యవతారంబు మఱియు నప్పరమాత్ముండు భార్గవ

రాముండై యవతరించి దైవంబుననమృత్యువునకర్పింపఁబడి బ్రాహ్మణద్రోహు
లై వైదికమర్యాదాతిక్రమణం బొనర్చి నరకార్తిం దలఁకక భువనకంటకం
బైనక్షత్రియకులంబును దీర్ఘతీక్ష్ణధారం బగుపరశ్వధంబున ముయ్యేఁడుమాఱు
లప్రతిహతప్రతాపసంపన్నుండై నష్టంబుఁ గావించె. నియ్యది పరశురామావ
తారంబు. మఱియుఁ బ్రకృతిపురుషాధినాథుం డగునారమానాథుం డస్మద్దత్త
వరావిరోధంబుగ నిక్ష్వాకువంశంబున దశరథమహీధవునకు రామరూపంబున భర
తలక్ష్మణశత్రుఘ్నాగ్రజుండై యవతరించి పితాజ్ఞాపరిపాలనార్థంబు సీతాలక్ష్మణ
సహితుండై మహాగహనప్రవేశంబుఁ గావించు. నయ్యవసరంబున నఖిలలోక
విద్రావణుండైనరావణుండు గండుమీఱి జానకి నపహరించినం దదన్వేష
ణంబుఁ గావించి వానరసైన్యంబులు గొలువం బయలువెడలి పారావారంబు దరి
యం జను. నందుం ద్రిపురదిధక్షువైనఫాలాక్షుని చందంబున నసురాధ్యక్షుని
లంకానగరంబును నిజబాణాగ్నిం గాల్పఁ జను. నారఘూత్తముని ప్రతాపంబునకుం
దలంకి యంగకంబులు గంపించుచుండ, సుదూరస్థిత [illegible]
క్షుబ్ధహృదయుం డైనవానిరోషారుణితదృష్టిం జేసి సకలమకరోరగనక్రచక్రంబు
దపించుచుండ సాగరుండు సాక్షాత్కరించి వినయంబునఁ బ్రార్థించి మార్గం
బొసంగునంత. ౧౬...౨౭

శా॥ వక్షోభగ్నమహేంద్రవారణరద • ప్రస్ఫీతదిఙ్మండలున్
రక్షోనాథుఁ బ్రియాపహారున్ విజయగ • ర్వక్రూరహాసాననున్
దక్షుండై నిశితాశుగంబుల రఘూ • త్తంసుండు హింసించి జ
న్యక్షోణిన్ విగతాసువుం బొనరుచున్ • శౌర్యం బవార్యంబుగన్. ౨౮

౨౯ వ॥ ఇయ్యది శ్రీరామావతారంబు. మఱియు నాసురులైనమహీశ్వరుల మహా
సైన్యంబులచే విమర్దిత యగుభూదేవిభారంబు నపనయింపం దలంచి సిత
కృష్ణకేశుండైనహృషీకేశుండు నిజాంశం బగుబలభద్రుతోడ నవతరించి
యనుపలక్ష్యమార్గుండై యాత్మమహిమప్రకాశకంబు లైనదివ్యచేష్టితంబులం
గావించు. నం దతిబాల్యంబునం బూతనాజీవంబు లపహరించుటయుఁ, ద్రిమా
సవయస్కుండై పాదంబున శకటాసురుని సంహరించుటయు, నులూఖల
బద్ధుండై చని యత్యున్నతార్జునవృక్షంబుల నున్మూలించుటయు, వ్రజంబున
నివసించి కరుణామృతధారలం బీతవిషాంభస్కు లగుగోగోపాలకుల నుజ్జీ
వింపంజేయుటయు, యమునాతీరంబున విహరించుచుఁ దదంతర్గతహ్రదంబును
బరిశుద్ధంబుఁ గావింపం గోరి హాలాహలవీర్యవిలోలజిహ్వుం డైనకాళియుని
బలాయితుం గావించుటయు, శుష్కారణ్యంబు దావాగ్నిదగ్ధం బగుచుండ
నిశ్చితప్రళయకాలం బైనయర్ధరాత్రంబున నిద్రాముద్రితులై యున్నగోపాల
కులు మేల్కని విలపించుచుండ వారిం గన్నులు మూయ నాజ్ఞాపించి బల

భద్రసహితంబుగ ననధిగమ్యప్రభావుండై యగ్నిం ద్రావి యుద్ధరించుటయు స్వాపరాధంబున కలిగి ముంజాదినిర్మితంబును మాతృగృహీతంబును నగు రజ్జుబంధంబున కపర్యాప్తంబుగ నిజోదరంబును బ్రవృద్ధంబుఁ గావించు టయు వదనాంతరంబునఁ జతుర్దశభువనంబులం గాన్పించి శంకిత యైన జనయిత్రిం బదంపడి జ్ఞాపితైశ్వర్యం బొనరించుటయు వరుణపాశబద్ధుం డైన నందునకును వ్యోమాసురతిరోధాపితులై బిలంబులం బడియున్న గోపాల కులకును విమోచనంబుఁ గల్పించుటయు దినమంతయు వ్యాపారంబుల నలసి రాత్రికాలంబున సుఖనిద్రం జెందుగోకులజనంబును దిలకించి స్వానువర్తన జనితం బైనకారుణ్యంబునం జేసి నిరతిశయానందం బగుపరమపదంబునకుం గొంపోవుటయు, నాత్మయాగపరిత్యాగంబునకుం గినిసి వారిధారల నతిఘో రంబుగఁ గురియునింద్రునకుం గర్వభంగంబుగా గోగోపాలకుల నెల్లరం బరి రక్షింప సంకల్పించి సప్తసంవత్సరవయస్కుండై సప్తాహోరాత్రంబు లశ్ర మంబున నాతపత్రంబునుంబోలె లీలామాత్రంబుగ గోవర్ధనాచలంబును గేలం ధరించుటయు, శరచ్చంద్రచంద్రికాధవళం బైనయొకనిశాసమయంబున వనం బునం గ్రీడించుచు నవ్యక్తమధురపదమనోహరంబును నాలాపవిశేషలాలి తంబును నైనగీతంబున ననంగతాపంబునం గలంగెడుగోపాంగనలం గుబేర భృత్యుం డగుశంఖచూడుం డపహరించినం గని వానిశిరంబును ద్రెంచు టయుఁ బ్రలంబధేనుకబకకువలయాపీడనరకద్వివిదులును, సప్తబలీవర్దంబులును గేశికంసారిష్టమల్లకాలయవనులును, బౌండ్రకసాల్వపల్వలదంతవక్త్రులును, విదూరథరుక్మిశంబరులును, గాంభోజమత్స్యకురుకేకయసంజయాదిదేశాధీశ్వ రులును మహాధనుర్ధరులై సంగ్రామరంగంబునం దలఁపడినం గవిసి బలభద్ర భీమార్జునప్రద్యుమ్నాదివ్యాజంబులం దాన సంహరించుటయు మున్నుగాఁ బరమేశ్వరత్వప్రకాశకంబు లగు కర్మంబులు బెక్కాచరించె. అది... 35

సీ॥ ఈసకలచేష్టితంబులు ♦ నీశ్వరత్వమహిమఁ బ్రకటించు గృష్ణుండు ♦ మాధవుండు
గానిచో నెట్టు లాశ్చర్య♦కరము లైన। యీవిశేషంబు లెల్ల ఘ♦టింపఁ గలవు.

వ॥ మఱియుఁ గాలక్రమంబున సంకుచితబుద్ధులును నల్పాయుష్కులును నగు మానవులకు వేదంబు దుర్గ్రాహ్యం బగుట విచారించి పరాశరమహర్షి వలన సత్యవతియం దవతరించి యయ్యచ్యుతుండు యుగానురూపంబుగ నన్నిగమ మహావృక్షంబును బహువిధశాఖాభేదంబుల విభజింపం గలం [illegible] వ్యాసావతారంబు. మఱియు వైదికమార్గంబునం బ్రవ[illegible] తంబులును నలక్ష్యవేగంబులును నగు పురంబులం గొని [illegible] నంబుఁ గావించుదైత్య మనంబులు విముగ్ధంబులును బ్రి[illegible]

షండవేషంబును ధరించి ధర్మాభాసం బైన తద్ధర్మంబు నుపదేశింపం గలఁ
డియ్యది బుద్ధావతారంబు. మఱియు. ౩౬-౩౭

సీ॥ ఎన్నఁడు సజ్జన♦గృహసీమలందును, హరికథాప్రస్తావ ♦ మంతరించు
నెన్నఁడు వర్ణత్రి♦యిం బొల్చుజనములు, పాషండధర్మసం♦పన్నులగుదు
రెన్నఁడు దోషంబు ♦ లెఱిఁగి శిక్షింపనేరని శూద్రు లుర్వికి ♦రాజులగుదు
రెన్నఁడు ద్విజజాతి ♦ యిండ్లను స్వాహాస్వ, ధావషట్కారముల్ ♦ దప్పిపోవు

గీ॥ నక్కలియుగావసానము♦నందు ధర్మ।మును బ్రతిష్ఠింప నప్పురా♦పురుషుఁడంబు
జాక్షుఁడిలఁగల్కిరూపు డై♦యవతరించి।కలినిశిక్షింపుమవిక్రమ♦క్రమము మెఱయ. ౩౮

వ॥ మఱియు సృష్టికార్యమందుఁ బూర్వజగత్పర్యాలోచనంబును నేనును నవ
ప్రజాపతులును మరీచ్యాది సంయమీంద్రులును బాలనకార్యమందు ధర్మం
బును యజ్ఞస్వరూపుం డైనహరియందలి పాలనానుగుణసామర్థ్యంబును
మనువులును నింద్రాదిదేవతలును భూపాలకులును సంహారకార్యమందు నధర్మం
బును రుద్రుండును మన్యువశులగు నహిసర్పంబులును రాక్షసాదులును నిట్లు
సమస్తంబును నపరిమితాశ్చర్యశక్తిధారి యగు నా శ్రీహరికి నియామ్యవర్గంబై
యుండు నని యు నమ్మహాత్ముని లీలావతారచేష్టితంబు లనంతంబు లనియు
నెఱుంగునది. ౩౯

ఉ॥ అణువులనైన లెక్కిడఁగ ♦ నయ్యెడుఁగాక సమస్తలోకకా
రణ మగునిందిరేశుని విరాజద♦మేయమహోద్భుతోరుస
ద్గుణనివహంబు నెంతటియ♦కుంఠితధీనిధికే నొకింతయుం
గణనముసేయఁగాఁ దరము ♦ గా దిఁక వేయి వచింప నేటికిన్. ౪౦

చ॥ ప్రతిహతిశూన్య మైననిజ♦పాదపయోరుహవిక్రమంబునన్
వితథముగాఁ బ్రకంపమున ♦ వేఁగుచు నొక్కెడ నిల్వలేక భ్రం
శిత మగుప్రాణిసంఘమును ♦ జెచ్చెరఁ గన్గొని యచ్యుతుండు స్తం
భిత మొనరించెఁ జేతముల ♦ భీతి దొలంగఁగ సత్యలోకమున్.

వ. ఏవంవిధసర్వశక్తియు నపరిచ్ఛిన్నస్వరూపస్వభావుండును నైనయవ్వాసుదేవుస
ప్రభావంబు "నిద మిత్థం" బని సాకల్యంబుగ వర్ణింప నెవండు సమర్థుం డగు
న ట్లగుటం జేసి చతుర్ముఖుండ నగునేనును నీవును నీయగ్రజు లగుసనకాదు
లును నెఱుంగం జాల రింక నన్యు లెవ్వం డప్పరమపురుషునిస్వరూపస్వభా
వంబుల పరమావధిం దెలియంజాలు నిదియునుంగాక. ౪౦-౪౧

గీ॥ వేయిశీర్షంబులునురెండు♦వేలజిహ్వ।లునుగలుగుశేషుఁడునుముకుం♦దునిగుణంబు
లనిశమునుగాన మొనరించు ♦ చంతమును గ్ర।హింపఁజాలక యున్న వాఁ♦డిప్పటికిని.

వ. కావున నిర్వ్యాజం బగుభక్తియోగంబున నిజపాదంబుల నుపాసనీయంబు
లుగ నాశ్రయించినవారి నవ్వారిజాక్షుండు గరుణించుఁ దత్కారుణ్యంబునం జేసి

౭

తత్స్వరూపస్వభా
యమ్మహాత్మ్యలు దుస్తరం బైనతదీయమాయం దరించి తత్స్వరూపస్వభా
వాదులనెల్లం గలరూపున నెఱింగి శునకసృగాలభక్షణార్హం బైనకళేబరంబునం
దహంకారమమకారాత్మకం బగు బుద్ధిం జేయకుండుదు రట్లగుటం జేసి యెట్టి
వారికేనియు నజ్ఞాతం బగుస్వరూపస్వభావపరమావధి గలవాఁడయ్యు నప్పర
మాత్మ్యని స్వరూపాదికంబును బరిచ్ఛిన్నంబుగా నెఱుంగక యపరిచ్ఛిన్నం బని
యెఱింగి భజించుమహనీయులు ముక్తు లగుదు రివ్విధంబున నేనును నీవును
సనకాదులును రుద్రుండును నెఱింగి తన్మాయం దరించితిమి మఱియుఁ బ్రహ్లా
దుండును స్వాయంభువమనువును తత్పత్నియగు శతరూపయుఁ దత్కుమారు
లగు నుత్తానపాదప్రియవ్రతులును గుమారిక లగుదేవహూత్యాదులును బాచీన
బర్హియు ఋభుండును వేనజనకుం డగునంగుండును ధ్రువుండును నిక్ష్వాకు
పురూరవుండవి దేహగాధిరఘు ... మాంధాతృలకు
శతధన్వరంతిదేవదేవవ్రతులును, బలిదిలీపసౌభర్యుదంక శిబిదేవలపిప్పలాదులును
సారస్వతోద్భవపరాశరభూరిషేణులును విభీషణహనుమదుపేంద్రదత్తపార్థార్ష్టి
షేణవిదురశ్రుతదేవులును మున్నగుభాగవతులు పూర్వోక్తక్రమంబునం
బరమపురుషు నెఱింగి తన్నియామ్య యగుమాయం దరింతు రని పలికి చతుర్ము
ఖుండు నారదునకు వెండియు నిట్లనియె.   ౭౨...౭౬

ఉ॥ పరమప్రాప్యముఁ బ్రాపకంబుగ హరిన్ భావించి సేవించునా
త్మపురుషశ్రేష్ఠుల నాశ్రయించిన పడంతుల్ శూద్రులున్ హూణాశ్వ
బరులున్మున్నగుపాపజీవులును దుర్వారోరుసంసారసా
గరముం దాఁటఁగ, ధారణప్రతిభ నింకం జెప్పగా నేటికిన్.   ౭౭

క॥ మఱియు భవదాదు లెఱింగినయాభగవత్స్వరూపం బెట్టిదనిన నాకర్ణింపుము. ౭౮

ఉ॥ శోకంబునకుఁ బ్రత్యనీకంబుగా నొప్పి, శాశ్వతానంద మొసంగుచుండు
"పరమాత్మతత్త్వంబు" "బ్రహ్మంబు" నాఁ జెప్ప, నైప్రాకృతంబులనంటకుండు
కర్మంబునకు లోను గాక యశాంతంబుఁ, జిదచిద్విభిన్నమై చెలఁగుచుండు
నఖిలంబునకు నంతరాత్మయై తగియుఁ దద్గతదోషదూరమై తనరుచుండు

గీ॥ జ్ఞానమయమజడంబూర్మిషట్కరహిత। మేకరూపంబు భూతసంస్మృతికము నని ౭౯
పద్వచోగోచరముభక్తశాంతిదంబు। నగుచుభగవత్స్వరూప మొప్పారుచుండు. ౮౦

చ॥ పరిణతశుభప్రదంబగుచు భాసిలు నాహరిరూపమందు న
ర్పణముగ నాత్మకున్ సహచరం బగుచిత్తము నిల్పి కర్మసా
ధనముఁ దృజించుచుండుదురు తాపసులెల్లరు నూయిఁ ద్రవ్వనా
ధనమును వత్సదుండు సురతల్లజుఁ, డింద్రుఁడు వీడునట్లుగన్.

గీ॥ అంతరాత్మయైయఖిలవర్ణాశ్రమాది। విహితఫలమిచ్చువాఁడు ...
యట్లుగావున స్వర్గలోకాదులకును। నమ్మహాత్ముఁ డీయ...

వ. దేహారంభకంబు లగు భూతసూక్ష్మంబుల వినాశనంబున దేహంబు నష్టం బైననుం దదంతరాత్మ యగు నప్పరమపురుషుండు కర్మాధీనజననమరణాదిశూన్యుండు గావున నభంబువిధంబున నిత్యుండ యగుం గాని వినష్టుండు గాఁ డట్లగుటం జేసి చేతనాచేతనగతదోషదూరుండై ప్రకాశించుచుండు. ౪౯

గీ॥ విష్ణు నిటు సంగ్రహముగఁ దెల్పితిని గాన।జడచిదాత్మక మగువస్తు♦వెది స్వనిష్ఠ మట్లు భాసించు నదియెల్ల♦హరిశరీర।మనియునన్యంబు గా దని♦యునుదలంపుముగం

క॥ భగవద్విభూతిసంగ్రహ । మగుభాగవతంబు భగవ♦దనుశాసితరీ
తిగఁ దెల్పినాఁడ నీ కి।మ్ముగ నీవును దీని విపుల♦ముగఁ జేయు మింక౯. ౫౦

గీ. అఖిలమునకు నంత♦రాత్మయు నాధారుఁ।డై న యిందిరేశు ♦ నందు నరుల
కచలభక్తిఁ గలుగు ♦ నట్లుసంకల్పించి । వర్ణనం బొనర్పు ♦ వలయు జుమ్మ. ౫౧

మ॥ నరజన్మంబునఁ జేయుసాధనములన్ ♦ నారాయణుం డింతయుం
బరితోషంబునఁ బొందకున్న యెడలన్ ♦ భావింప నల్పంబు న
శ్వరమై యొప్పు త్రివర్గకార్యమున లా ♦ భం బేమి? యట్లౌట నా
హరిపాదంబులయందు భక్తి యుదయం ♦ బొనట్లు వర్ణింపుమా.

వ॥ భగవద్భక్తియం దుపయుక్తంబులైన సఫలంబులును గానియెడ విఫలంబులును నగుం గావునఁ గేవలధర్మార్థకామంబులను వర్ణింపం దగ దని యెఱుంగునది యిదినుంగాక. ౫౪

మ॥ అనఘాత్ముండును దివ్యకీర్తియును మో ♦ క్షాధీశ్వరుం డైనయ
వ్వనజాతాయతపత్రనేత్రువిలస♦త్పాదారవిందంబులం
దనపాయంబగుభక్తియోగ ముదితం ♦ బైయున్నఁ గాకున్న నో
పనితప్రాభవ! నిష్ఫలంబులె యగున్ ♦ వర్ణాశ్రమాచారముల్. ౫౪

గీ॥ హరిక్రుతం బైనప్రకృతిసృ♦ష్ట్యాదికంబుఁదెలిసి వర్ణించువారు మో♦దించువారు నాలకించువారునునిర్మ♦లాత్ములగుచుఁ।ద్రిగుణమోహంబుఁగొనరుధా♦త్రీతలేంద్ర ౫౫

౮ వ య ధ్యా య ము.

—* పరీక్షిత్తుశుకుని గాంచి నానావిధప్రశ్నము లడుగుట *—

వ॥ అనిన విని మునీంద్రునకు నరేంద్రుం డిట్లనియె నట్లు పరమాత్మదర్శి యగు నారదుండు సత్త్వాదిప్రాకృతగుణరహితుం డగుభగవంతునికల్యాణగుణంబులను దెలుపరింప విరించిప్రేరితుండై యెవ్వ రెవ్వరి కెట్లెట్లుపదేశించె దానినంతయుం దెలియఁ జిత్తంబు గుతూహలాయత్తంబై యున్నయది. య ట్లగుటం జేసి. ౧-౨

క॥ పరమాశ్చర్యమయుం డగు। పురుషోత్తముదివ్యచరిత♦ ములు సర్వశుభం
కరములు సంశ్రితపాతక।హరములుఁ దాసునకుఁ దెలుపు♦మయ్య మహాత్మా।౨-3

క॥ హరికథలు వినుచు సద్భావం।తరాత్మ యగువానిపై మ♦నం బీక నెందుం
బరువెత్తకుండ నొనరిఁచి । స్మరించుచుఁ గళేబరంబుఁ♦ జాలింతుఁ దుదిన్. 3

చ॥ అనఘ! సమస్తమంగళవయంబులుఁ గల్మిషభంజకంబు లౌ
తనచరితంబు లెప్పుడును దత్పరతన్ వినినన్ బఠించినన్
గనుఁగొని యచ్యుతుం డచిరకాలములోనన వానిమానసం
బున నివసించుచుండుఁ బరిపూర్ణకృపాభరితాంతరంగుఁడై. ४

మ॥ అలఘుం డీశ్వరుఁ డిట్లు కర్ణవివరద్వారంబునం జొచ్చి ని
చ్చలు నాత్మీయకథాసుధారసము నాస్వాదించుసద్భక్తు హృ
న్మలినంబున్ హరియించుచుండు నతిసామర్థ్యంబునన్ వాహినీ
కరితాంభఃకలుషంబుఁ బాపెడుశరత్కాలంబుచందంబునన్. ५

మ॥ పరదేశంబునఁ బెక్కుకష్టములకుం బాలైనపాంథుండు స
త్వరుఁడై వచ్చి గృహంబుఁ బాయనిగతిన్ ధ్యాతాత్ముఁడై యొప్పుస
త్పురుషుం డెప్పుడు వీడకుండు భవసంభూతాఖిలక్లేశముల్
పోరిమాలన్ హరిపాదపద్మయుగళంబున్ బ్రహ్మవిద్యామణీ! ६

వ॥ అని పలికి మునీంద్రున కన్నరేంద్రుండు వెండియు నిట్లనియె. ७

గీ॥ ఋషివరేణ్య! భౌతికదోషహీనుఁ డైన యాత్మ కాభూతములతోన యగుశరీర
మందు రది స్వేచ్ఛచేతనో? యట్లుగాక కారణం బేది యేనియుఁ గలదొ? చెపుమ.

వ॥ మఱియు నియత్తాపూర్వంబుగఁ బృథక్ప్రదేశంబున కర్త్యంబు లగునవయవం
బులం గలిగియున్నలౌకికపురుషుం డగుచతుర్ముఖున కెంతప్రమాణంబు జెప్పం
బడు నంతియప్రమాణంబు త్రైలోక్యాత్మకం బగుపద్మంబును నిజగర్భంబు
న నావిర్భవింపఁజేసినయయ్యీశ్వరునకును జెప్పంబడు నిట్లు పరిచ్ఛిన్నాకారు
లగు జీవేశ్వరులలో నీశ్వరునకుం గలవిశేషం బెయ్యది? నాభీసరోరుహాసము
ద్భూతుండును స్వయంభూతారబ్ధదేహుండు నైనచతురాననుం డెవ్వనియనుగ్ర
హంబున వ్యష్టిభూతంబులను సృజించుచుండు? మఱియు ననుగ్రహకారకుం
డగువానిరూపంబు నెట్లు గాంచె? విశ్వంబునకు సృష్టిస్థితిలయంబుల నాపాదిం
చుచు మాయానియామకుం డైన యమ్మాధవుండు ప్రకృతి నతిక్రమించి జగ
ద్వ్యాపారంబునుండి యుపరమించి సంపూర్ణషాడ్గుణ్యుం డై యేప్రదేశంబున
నివసించుచుండు? బూర్వకల్పమం దనిరుద్ధజనితుం డగుచతుర్ముఖునియవయవం
బులచేతను, నీకల్పమందు విరాట్పురుషునియావయవంబులచేతను, లోకపా
లురతో లోకంబులు గల్పితంబు లైనట్లు వినంబడియె. న ట్లగునేని "ధాతా
యథా పూర్వ మకల్పయ" త్తనుశ్రుతి కెట్లు సమన్వయంబు సిద్ధించు? మహా
కల్పంబును నవాంతరకల్పంబును గియత్ప్రమాణంబు లై యుండు? భూతభవిష్య
ద్వర్తమానాదిశబ్దంబులచేఁ జెప్పంబడుకాలంబు గ్రహసంచారాద్యులచే నెట్లు
పరిగణింపంబడుచుండు? వివరింపుము.

గీ॥ దేవతలకునుమఱిపితృ♦దేవతలకు । మనుజులకుఁగల్గునాయుః ప్ర♦మాణములును
క్షణముగావత్సరంబుగా♦జరుగుచుండు। కాలగతిలక్షణంబును♦గరుణఁదెలుపు ౧౨-౧౩
సీ॥ ఏకర్మములచేత ♦ నేలోకములు గల్గు, నెన్ని తెఱంగులై ♦ యెసగుఁ గర్మ
లేదేశమందు ల♦భించుఁ గర్మఫలంబు, మఱి యెవ్విధంబున ♦ వఱలుచుండు
జీవు లేకర్మము♦ల్గావించి దేవన, రాదిదేహంబుల ♦ నందుచుంద్రు
గుణులైనజీవుల♦కును గుణంబులకును, బరిణామహేతు వే♦భంగి నొప్పు
గీ॥ గగనపాతాళపర్వత♦గ్రహసముద్ర। భూనదీద్వీపనక్షత్ర♦ములును దెసలుఁ
దత్పదస్థితప్రాణిసం♦తానములును। గలిగినవిధంబుసర్వంబుఁ♦దెలుపుమనఘ! ౧౪
వ॥ మఱియు బ్రహ్మాండతద్బాహ్యాభ్యంతరవస్తువులప్రమాణంబులును, భాగవతోత్త
ములచరిత్రంబులును, వర్ణాశ్రమంబుల స్వభావనిర్ణయంబులును, బరమాశ్చర్య
కరం బైనశ్రీహరియవతారచరిత్రంబును, యుగంబులస్వరూపపరిణామధర్మంబు
లును, మానవులకు సాధారణంబు లగుధర్మంబులును, వర్ణాశ్రమవిశేషనిబంధన
రూపంబు లగువిశేషధర్మంబులును, వ్యవహారధర్మంబులును, రాజధర్మంబు
లును, నాపద్ధర్మంబులును, మహదాదితత్త్వంబులసంఖ్యాస్వరూపంబులును,
దత్త్వకారణంబులలక్షణంబులును, బరమపురుషారాధనవిధానంబును, బ్రకృతివి
విక్తాత్మస్వరూపవిషయకం బైనజ్ఞానయోగప్రకారంబును, నష్టాంగయోగసిద్ధుల
యణిమాద్యైశ్వర్యస్వరూపశరీరపాతంబులును, ఋగాదివేదంబులును, ధనురా
ద్యుపవేదంబులును, దదుక్తధర్మంబులును, నితిహాసపురాణంబులవిధంబులు
నుం దెలియంబలుకుము. ౧౬...౨౦

౬౦ సీ॥ వివిధరూపములతో♦వెలయుభూతములకుఁ, బరగుజన్మస్థితి♦ప్రళయములును
వైదికం బైనయా♦గాదికర్మంబును, స్మార్తంబులై యొప్పు♦పూర్తములును
గర్మశేషంబు భు♦క్తంబైన స్వర్గాది,భువనవిభ్రష్టుల ♦ పుట్టువులును
ధర్మార్థకామసం♦దర్భంబును సమస్త,పాషండజనధర్మ♦పద్ధతులును
గీ॥ ప్రత్యగాత్మల కేర్పడు♦బంధమోక్ష।ములునుమఱిము క్తిదశయందు♦వెలయురూప
ములునుసర్వంబునుసమగ్ర♦ముగ వచించి।సంశయంబుహరింపుమీ♦సంయమీంద్ర!
౨౧-౨౨

వ॥ మఱియు నిరకుంశస్వతంత్రుండును సర్వాంతరుండును నగు భగవంతుండు నిజ
నియామ్య యగుమాయం గొని క్రీడించువిధంబును; నమ్మాయం ద్యజించి
కేవల సాక్షివిధంబునఁ బ్రళయకాలంబున నుదాసీనుండై యుండుతెఱంగును
దెలియం గోరెద మునీంద్రా! త్రైకాలికవస్తువిషయయథార్థజ్ఞానవంతుండ
వును భగవంతుండవును నగు నీవు ప్రసన్నుండవై ప్రపన్నుండ నైన న న్నను
గ్రహించి యడిగినవియు నజ్ఞానవశంబున నడుగనివియు నగు సర్వరహస్యార్థంబు
లను యథార్థస్వరూపంబున నుపన్యసింప సమర్థుండవు పరమాత్మసంభూతుం

డైన పరమేష్ఠియట్లు మత్ప్రష్టార్థంబులకు నీవ ప్రమాణంబవు. ఇందులకు
బ్రహ్మనారదవ్యాసానుక్రమంబుగ సంప్రదాయంబునుం గల దని పలికి
వెండియు ని ట్లనియె. ౨౩...౨౫

మ॥ భగవన్ముఖాననపద్మనిర్గళితమై ♦ భాసిల్లు శ్రీవాసుదే
వవిలాసోరుకథాసుధారసము నా♦స్వాదించుటం జేసి య
య్యవనీదేవుని తీవ్రశాపము నిరా♦హారత్వముం బ్రాణవి
ప్లవసంతాపముఁ గూర్పఁజాలవు సుమీ ♦ వాచంయమగ్రామణీ! ౨౬

వ॥ అని యివ్విధంబున నప్పరమసాత్త్వికజనసభామధ్యంబున మాధవకథావర్ణనంబు
నకుఁ బ్రేరితుండై బ్రహ్మజ్ఞానప్రదాతయగు శుకయోగీంద్రుం డానందకందళిత
హృదయారవిందుండై బ్రహ్మకల్పంబునఁ బరబ్రహ్మం బగు నారాయణునిచేఁ
జతుర్ముఖబ్రహ్మ కుపదేశింపఁబడి బ్రహ్మసదృశం బైనభాగవతమహాపురాణం
బును భరతవంశధురంధరుం డగు పరీక్షిన్నరేంద్రునిసర్వప్రశ్నంబులకు సదుత్త
రంబుగాఁ బ్రస్తావక్రమంబున ని ట్లని చెప్పం దొడంగె. ౨౭-౨౮

9 వ యధ్యాయము.

క॥ జగతీశ్వర! స్వాభావిక♦ముగ జీవుఁడు భూతదోష♦ములఁ గనకున్నన్
మొగి వానితోన దేహం♦ బగుచుండు మ గలదు హేతు ♦ వాలింపు తగన్. ౧

వ॥ స్వప్నద్రష్ట యగు పురుషునకు రథాదిపదార్థసంబంధంబు తదర్థం బైన భగవ
న్మాయావిశేషంబునం గలుగుచుండునట్లు జ్ఞానస్వరూపుండును దేహాదివిలక్ష
ణుండు నైన జీవునకు భోగ్యంబు లగు శబ్దాదివిషయంబులందుఁ గలుగు భోక్తృ
తాసంబంధం బా భగవన్మాయావిశేషంబునం గాని ఘటింపదు. కావున నిజ
స్వరూపంబు ప్రకృతితిరోహితంబగుటయే దేహారంభంబునకుఁ గారణంబుగా
నెఱుంగుము. మఱియును. ౧

చ॥ బహుపరిణామము ల్గనెడు♦పద్మదళాక్షునిమాయచేత న
న్వహము నిజస్వరూప మది♦యంతయుఁ గప్పఁబడన్ నరాదులన్
బహువిధరూపుఁ డట్లు గను♦పట్టుచు దుర్విషయోపభోగియై
తహతహఁ జెందుచుండు సత♦తంబు "మ మాహ"యటంచు బద్ధుఁడై. ౨

వ॥ ఇట్లు జ్ఞానానందస్వరూపుండయ్యు భగవన్మాయాతిరోహితాకారుం డైనజీవుం
డెప్పుడు కాలమాయాకార్యాస్పృష్టం బైనభగవన్మహిమయం దహంకారమమ
కారంబులం ద్యజించి రమించునప్పు డాప్రకృతికాలంబులకు వశ్యుండుగాక
శబ్దాదివిషయనివృత్తిం బొంది స్వస్వరూపంబునం బ్రకాశించుచుండుఁ గావున
నావిర్భూతంబు లైనయపహతపాప్మత్వాద్యష్టగుణంబులతోఁ బ్రకాశించు
టయే జీవునిస్వాభావికస్వరూపం బనియు నిరతిశయానందపరబ్రహ్మానుభ
వంబును, బరబ్రహ్మంబునకు శరీరభూతుం [illegible]

భవంబును జీవుని శబ్దాదిప్రావణ్యంబునుండి నివర్తింపఁజేయు ననియు నెఱుంగ వలయు. 3

గీ॥ అధిప! జీవునకుంబలె ♦ హరికిఁగర్మచేతఁగాక సంకల్పముచేత నెపుడు
దేహసంబంధమగుఁగానఁ ♦ దెలిసివానిపాదయుగ్మంబుభజియింపఁ ♦ బరగుముక్తి. ౪

వ॥ మఱియుఁ గాలమాయావశ్యుండై కర్మాధీనప్రాకృతదేహుం డైనజీవాత్మలక్షణంబును, గాలమాయానియామకుండై స్వేచ్ఛాపరిగృహీతంబు నప్రాకృతంబు నైనదివ్యమంగళవిగ్రహంబునం బ్రకాశించుపరమాత్మలక్షణంబును నెఱుంగవచ్చు ననినం దొల్లి నిర్దుష్టం బైనయుపాసనావిశేషంబున నారాధితుండై భగవంతుండు పరమేష్ఠికిం దనరూపంబును బ్రదర్శించుచు జీవవిలక్షణుం డైనతనయాథాత్మ్యంబు నెఱుంగుటకునై సత్యంబు లగువాక్యంబు లానతిచ్చె నయ్యితిహాసంబు వక్కాణించెద సావధానచిత్తంబున నాకర్ణింపుము.

౮౧ చ॥ జగములకుం బ్రభూత్తముఁడు ♦ సంతతధర్మమహోపదేశకుం
డగుచతురాననుండు తన ♦ కాశ్రయ మైనసరోజమూలముం
దగఁ గనుఁగోఁ దలంచి యమ్మృ ♦ తంబున ముగ్గి యలబ్ధకామనుం
డగుచు వగర్చుచున్ వినివి ♦ యంతట వెల్వడి వచ్చి వెండియున్. ౫

శా॥ సంకల్పం బొనరించి లోకములకున్ ♦ సర్గంబుఁ గావింపఁగాఁ
బంకేజాసనుఁ డంతఁ దక్కలనసా ♦ మర్థ్యంబు జేకూర్చు ని
శ్శంకప్రజ్ఞ లభింపఁజాలక పరి ♦ శ్రాంతిన్ స్వయత్నంబునం
బంకించుం, బయలాలకించు, విధులం ♦ బల్మారుఁ జింతించుచున్

ఉ॥ అంబుజగర్భుఁ డిట్లు మన ♦ మందు విచారముఁ బొందుచుండఁగా,
నంబుల నొక్కనాఁడు గన ♦ నయ్యె ద్వివారము ద్వ్యక్షరస్వరూ
పం బగు నొక్కవాక్య మది ♦ స్పర్శములం బదియాఱు నేకవిం
శంబునుగాఁ దలిర్చె ముని ♦ సంతతి కయ్యది యే ధనం బగున్. ౬

చ॥ తప తప యంచు నేర్పడిన ♦ తద్వచనంబునఁజేసి మానితో
ల్లపుఁడు దపోధనుం డనఁగ ♦ నయ్యె నరేశ్వర! వారిజాసనుం
డుపగత మైనదాని విని ♦ యొయ్యన నట్లుపదేశమిచ్చు ది
వ్యపురుషుఁ గాంచ నెంచి నలు ♦ వంకల నారసి మాటిమాటికిన్. ౭

గీ॥ అందు నెవ్వని గానక ♦ యంత మరల నాశ్రయంబునకరిగి ప్రత్యక్షముగ మ
హాత్ముఁ డొకఁడావిధంబున ♦ నానతిచ్చె నట్లు యోజించి స్వహితంబు ♦ నాత్మ నెంచి.

—* చతుర్ముఖుఁడు భగవంతుని సందర్శించుట *—

వ॥ తపోధనులకెల్లం దలమానికం బనఁ బరమనిష్ఠం బరిగ్రహించి, యమోఘం బైన సంకల్పరూపజ్ఞానంబు నవలంబించి, మనోవాయువుల నిర్బంధించి జ్ఞానకర్మేంద్రియంబుల నిగ్రహించి దేవప్రమాణంబున సహస్రసంవత్సరపర్యంతం బఖిలలోక-

ప్రకాశకం బై నతపం బాచరించిన నత్తపంబున నారాధితుండై భగవంతుం డగు గోవిందుం డానందకందళితహృదయారవిందుండై యాత్మీయంబగుపరమపదంబు నవ్విరించికిం గాన్పించె నంత. ౭-౮-౯

సీ॥ నిలువ దేపదమందు ♦ నిఖిలసంసరణశ్ర, మాపాదకం బవి♦ద్యాదికంబు
పరఁగ దేపదమందుఁ ♦ బ్రబలతరాధ్యాత్మి, కాదిజన్యంబు మ♦హాభయంబు
కలుగ దేపదమందుఁ ♦ గామక్రుధామద, ప్రముఖంబు షడ్వైరి♦సముదయంబు
ప్రబల దేపదమందు ♦ రాజసతామసా, న్వితమేళనంబు సా♦త్త్వికగుణంబు
గీ॥ నొప్ప దేపురమందుఁ గా♦లోద్గమంబు। వెలయ దేపురమం దచి♦ద్విలసనంబు
నట్టివైకుంఠధామంబు♦నవ్యయంబుఁ।గని యెంబర మేప్టికన్నుల♦క అపుదీఱ. ౯-౧౦

సీ॥ అచ్చోట స్వశరీర♦కాత్మానుభవవిహా, రులు నిత్యముక్తులు ♦ వెలయుచుందు
రచ్చోట శుకశారి♦కాదులు నచ్యుతో, న్నతచరిత్రంబుఁ గా♦నంబొనర్చు
నచ్చోట శుద్ధస♦త్త్వైకమయంబులై, నిఖిలపదార్థముల్ ♦ నెగడుచుండు
నచ్చోట భగవదు♦పాసకు లఖిలలో, కారాధనీయులై ♦ యలరుచుంద్రు
గీ॥ రపునరావృత్తిమార్గంబు♦నవ్యయంబుఁ। బరమముల కెల్లఁబరమంబుఁ♦బావనంబు
నైన వైకుంఠధామంబు♦నబ్జభవుఁడు। మఱియుమఱియు నుగాంచిత♦న్మయతఁజెందె.

సీ॥ శతపత్త్రపత్త్రవి♦శాలనేత్రములతోఁ, ఘననిభశ్యామలాం♦గములతోడ
దినకరసాహస్ర♦దివ్యతేజములతోఁ, రమణీయపీతాంబ♦రములతోడ
నవరత్నమయభూష♦ణప్రకరములతోఁ, నత్యంతసౌకుమా♦ర్యములతోడ
నాజానులంబిబా♦హాచతుష్క ములతోఁ, గమనీయవివిధవ♦ర్ణములతోడ
గీ॥ మహితకుండలమాలికా♦మకుటములను। దాల్చి లావణ్య మొప్ప ను♦ద్యద్విమాన
ములఁజరించెడునిత్యము♦క్తులనుగాంచి। యద్భుతంబొందె వారిభా♦గ్యములకజుఁడు.
౧౧-౧౨

శా॥ నీరేజాసనుఁ డంతఁ గాంత లచటం ♦ దివ్యద్వి [illegible] నంబులం
దారోహించి యుదంచితప్రభలతో ♦ నం దందు నింపొంద సం
చారంబుం బొనరించుచుండఁ గనియెన్ ♦ సౌదామినీసంయుత
స్ఫారాంభోధరపూరితాంబరము నాఁ ♦ జాన్పొందు వైకుంఠమున్. ౧౩

క॥ ఆనీరజాసనుఁడు గనె। నానందమయస్వరూప♦త్వైయిందిర దా
భూనీళాదేవులతో । శ్రీనారాయణునిపాద♦సేవ యొనర్పన్.

ఉ॥ తీయనిపల్కుపల్కునను ♦ దేనియలూర మధువ్రతంబులుం
గోయిలలున్ శుకంబులును ♦ గుంపులుగాఁ దనుఁ బాడుచుండఁ దా
నూయల నూగుచుం బ్రియుని ♦ యూర్జితదివ్యకథావిధానముం
బోయక పాడుచుండెడు ర♦మారమణిం గనె ధాత ధన్యుఁడై. ౧౪

వ॥ ఇట్లవాఙ్మానసగోచరమహావైభవసంపన్నంబైన యావైకుంఠమునందు బ్రహ్మయు.

సీ॥ యజ్ఞప్రవర్తకుఁ డారాధనీయుఁడు, నఖిలఫలప్రదుం డగు నెవండు ?
చేతనాచేతన భూతజగంబుల కన్నింటికిని శేషి యగు నెవండు ?
పంచరాత్రోక్తపావన ధర్మనిష్ఠుల, కాత్మీయపద దాత యగు నెవండు ?
పరమభక్తార్హణ ప్రబలనందసునంద నాదిపార్షద సేవ్యుఁ డగు నెవండు ?

గీ॥ ఆశ్రితులఁ బ్రోవ నభిముఖుం డగు నెవండు? అమృతరసగర్భితకటాక్షుఁ డగు నెవండు?
వేదవేద్యప్రభావున యాద్యు దేవు! గనులు చల్లఁగ నజుఁడు గనొని యెనపుడు. ౧౪-౧౫

ఉ॥ సుందరమందహాసపరిశోభితదివ్యముఖారవిందు గో
విందు రమావధూకృతనివేశనవక్షుఁ బయోరుహాక్షు నా
నందమయస్వరూపుఁ గరుణావినివారితభక్తతాపు న
స్పందకిరీటకుండలవిభాస్వరు నీశ్వరుఁ గాంచి వెండియున్. ౧౫-౧౬.

౬౨ సీ॥ వేదండరాజశుండాదండ దీర్ఘ పీ,వర సమంచితచతుర్బాహుఁ డగుచు
ననితరజ్ఞానశక్త్యాదిసమస్తక,ల్యాణమహాగుణోదారుఁ డగుచు
ననుపమానమ్ల్యానిత్యమనోజ్ఞ కాంచన,స్నిగ్ధసింహాసనాసీనుఁ డగుచు
ఘనగపదుజ్జ్వలతర ద్యుమణికోటిసహస్ర,దివ్యాద్భుతానంత తేజుఁ డగుచు

గీ॥ పంచవింశతితత్త్వసంబంధిశక్తు లన్యులం దల్లుగాక నిత్యంబులును వి
శేషణంబులు నగుచుండన్ జేరి కొలువ నాత్మమహిమను గ్రీడించు హరిని గాంచె॥

గీ॥ కాంచి హరిదర్శనంబునం గలుగు సంతసంపుమున్నీట మునిఁగి యజ్జలజభవుఁడ
గనుల నానందబాష్పము ల్గ్రమ్ముకొనఁగ నంతరోమాంచకంచుకి తాంగుఁ డగుచు. ౧౭

గీ॥ పరమభాగవతోత్తముల్ భక్తియోగమున నెవని పాదమూలము నొందుచుండ్రు
వందన మొనర్చె నయ్యరవిందనయను చరణయుగళంబునకుఁ బద్మసంభవుండు.

వ॥ ఇట్లు ప్రజాసర్గకుతూహలుండును, నిరతిశయభక్తిపరిపూర్ణుండును నిజశాస
నాస్థుండును నైనవారిజాసనుండు వందనం బొనర్చినం గని యానందకందళిత
హృదయారవిందుండై గోవిందుండు గరస్పర్శంబుఁ గావించి కించిత్స్మితపూర్వ
కంబుగ నిట్లని యనుగ్రహించె. ౧౮.

ఉ॥ స్థావరజంగమాత్మకము సర్వజగంబును సృష్టిఁ జేయఁగా
భావమునం దలంచి యతిభక్తిరసావృతచిత్తవృత్తి మ
త్సేవకు సాధనంబుగఁ బ్రసిద్ధతపంబుఁ జిరం బొనర్చి మా
కో వనజాతగర్భ! ప్రమదోదయముం గలిగించి తెంతయున్. ౧౯

చ॥ అదయులు ధర్మశూన్యులు నిజార్థపరుల్ పరహింసనక్రియా
విదులు వివేకహీనులు నపవిత్రచరిత్రు లసాధువుల్ మహా
మదు లతివంచకుల్ కపటమానులు లోనర్చెడు నత్తపంబు స
మ్మద మొనఁగూర్ప దించుకయు మాకు మనంబున నంబుజాసనా!

క॥ సంభావించి వరంబు ల । దాంభికుల కొసంగువాఁడఁ ♦ ద్వదభీష్టంబుల్
సంభాషింపు మొసంగెద । నంభోరుహగర్భ ! భద్ర ♦ మయ్యెడు నీకున్. ౨౦

గీ॥ మామకాంఘ్రియుగళ ♦ మహనీయదర్శన । మెంతవఱకుఁ దా ఘ ♦ టింపకుండు
శ్రేయములనుగూర్చి ♦ చెందు పరిశ్రమం । బంతవఱకుఁ జేయ ♦ నగుచునుండు. ౨౧

ఉ॥ కల్పనరక్షణప్రళయ ♦ కారణభూతుఁడ వైననాపదం
బల్పము లైననాకభువ ♦ నాదులవంటిదిగాదు, దీని నీ
స్వల్పతపఃప్రభావమున ♦ సాధ్యమె చూడ మదీయదివ్యసం
కల్పముచేతనే యిపుడు ♦ గన్గొనఁజాలితివంచు నెంచుమా.

చ॥ "తప తప"యంచు నట్లుఁ బ్రమ ♦ దంబు దలిర్ప రహఃప్రదేశమం
దపు డతికర్మమోహితుఁడ ♦ వైననినుం గని పల్కినాఁడ నీ
వుపగత మైనమద్వచన ♦ మొప్పుగఁ జేకొని చేసి తిమ్మహా
తపమును, నాదుశాసనముఁ ♦ దాల్చుట నీయెడ సంతసించితిన్. ౨౨

గీ॥ పూర్వభువనస్వరూపము ♦ బోధజేయు । జ్ఞానమె తపం బనంబడు ♦ దానఁ జేసి
భువనముసృజింతుఁ బాలింతు ♦ బొడవడంతు । నదియెహృదయంబుశక్తియు ♦ ననఘ!
నాకు. ౨౩

వ॥ అని యిట్లు పరమపురుషుం డనుగ్రహించిన హర్షించి విరించి యంజలిఁ
దోయిలించి వినయవినమితగాత్రుండై యిట్లని విన్నవించె. ౨౪

శా॥ దేవా! నీవు జగన్మయుండవు భవ ♦ ద్దివ్యోల్లసత్ప్రాభవం
"బేవం భూత" మటంచుఁ దెల్పుటకు నీ ♦ వే చాల వంచున్ శ్రుతుల్
భావించున్ బరమార్థమూఢులు నచి ♦ త్ప్రాయుల్ జడుల్ మమ్ముఁబోం
ట్లేవెంటం దెలియంగ నేర్తురు ప్రకృ ♦ త్యేకార్థవిభ్రాంతులై.

ఉ. ఈవ సమస్తభూతముల ♦ హృద్గుహలోన నధిష్ఠితుండవౌ
దీవ నిరంతరంబు సక ♦ లేంద్రియవృత్తికి సాక్షిభూతుఁడౌ
దీవ చికీర్షితార్థముల ♦ నెల్ల నెఱుంగుదు జ్ఞానశక్తిచే
నీ విఁకఁ గాని దేదియు గ ♦ ణింపఁగ లేమగదయ్య మాధవా!

క. వ్యగ్రమతి నైన నాయెడ । నిగ్రహమును బూనకిట్లు ♦ నిఖిలేశ! మహా
నుగ్రహముఁ జూపి తీవు స । ముగ్రంబుగ నవధరింపు ♦ మత్ప్రార్థితమున్. ౨౫

మ॥ విను, మప్రాకృతదివ్యవిగ్రహుఁడవై ♦ వెల్గొందునీకుం దలి
ర్చినదివ్యాత్మక మైనరూపము, నచి ♦ జ్జీవాత్మకాకారముల్
ఘను లూహించిపరావరంబు లనుచు ♦ న్భాషింతు రెల్లప్పుడున్
మునిరాడ్వందిత! వానిఁ గాంచఁ గల స ♦ ద్బుద్ధిం బ్రసాదింపుమా.

౬౩ వ॥ దేవా! సత్యసంకల్పుండ వైననీవు స్వాభావికజ్ఞానబలాద్యనేకశక్తిసమన్వి
తుండ వై యాత్మీయం బైనయాశ్చర్యశక్తియోగంబు నవలంబించి సూక్ష్మ

చిదచిద్విశిష్టాకారంబున నుపాదానంబ వై పూర్వసృష్టిసంహారపూర్వకంబుగ
నస్మదాదిరూపంబులం బరిగ్రహించి యూర్ణనాభి తెఱంగునం బరస్పృశ్యమా
నం బైనయీవిశ్వంబునకు సృష్టిస్థితిసంహారంబుల నాపాదించుచుఁ గ్రీడించు
చుండు వట్లుగావున. ౨౬-౨౭

క॥ జలజదళేక్షణ! నీచేఁ । గలిగెడు నీవిశ్వసృష్టిఁ ♦ గానం దగున
ట్టులు నాకుఁ బ్రసాదింపఁగ । వలయును సద్బుద్ధి సహజ ♦ వాత్సల్యమునన్.

క॥ మందుఁడనయ్యును నీదు న।మందదయామృతకటాక్ష ♦ మంది సమస్తం
బుం దగ నిర్మించెద గో। విందా! తదానందమునఁ బ్ర ♦ వీణుఁడ నగుచున్.

ఉ॥ ఏను భవత్కటాక్షమున ♦ కెంతయుఁ బాత్రుఁడనై విభేదముం
బూని నిరంతరంబు జగ♦ముల్ సృజియించెడు పట్లఁ గన్నులం
గానక హేయమార్గమును ♦ గైకొని బద్ధుఁడఁ గాకయుండు న
ట్లోనిఖిలాశ్రితార్తిహర♦ణోత్సవ! న న్గరుణింపు మొక్కెదన్. ౨౮

చ. సఖుని సఖుండువోలె నను ♦ జక్కఁగ నీవిపు డాదరించి తే[illegible]
నఖిలభవద్దయామృతము ♦ నందుట సృష్టివిధంబున న్నినున్
సుఖమయవిగ్రహుం గొలుచు♦చుం దనరారుదు నైనఁ గావవే
నిఖిలము మత్కృతంబ యని ♦ నిండుమదంబు జనింపకుండఁగన్. ౨౯

వ॥ అని యివ్విధంబునఁ బితామహుండు ప్రార్థించినం బ్రసన్నుం డై భక్తజ
వత్సలుం డగుపుండరీకాక్షుం డనుగ్రహించి పరావరస్వరూపప్రకాశకంబును
జతుశ్శ్లోక్యాత్మకంబును నైనభాగవతంబు నుపదేశింప సంకల్పించి యిట్లనియె. ౩౦

క॥ సరసీజాసన! హృదయాం। తరమున నెంతయును సమ్మ♦దం బొనఁగూర్చెన్
నిరుపమభక్తిశ్రద్ధా। చరిత భవన్మాననీయ ♦ సంప్రార్థనముల్.

వ॥ ప్రధానజ్ఞాతవ్యం బగుమత్స్వరూపజ్ఞానంబును, దదంగంబగుటంజేసి యప్రధానజ్ఞా
తవ్యంబగు చేతనాచేతనస్వరూపజ్ఞానంబును ననుగ్రహించెదఁ బరిగ్రహింపుము.

గీ॥ పరమగుహ్యంబు మంత్రిసం♦భావితంబు। శాస్త్రవిజ్ఞానసహితంబు ♦ సదమలంబు
నైనతజ్జ్ఞానమంతయు ♦ నబ్జగర్భ! నాకరుణఁజేసి సిద్ధించు♦గాక నీకు. ౩౦-౩౧

శా॥ నారూపంబును నాస్వభావమును నా♦నానాగుణవ్రాతముల్
నారమ్యోరువిలాసచేష్టితములున్ ♦ నాదివ్యకర్మంబులున్
నా రాజత్పరిణామసృష్టిలయసం♦స్థానప్రకారంబులున్
నీరేజాసన! దానఁజేసి సకల ♦ జ్ఞేయంబు జ్ఞాతంబగున్. ౩౧

—♦ భగవంతుఁడు జతుర్ముఖునకుఁ జతుశ్శ్లోకీ భాగవతము నుపదేశించుట ♦—

ఉరసీ॥ ప్రకృతి జీవులు శరీ♦రంబుగాఁ దనరార నఖిలాంతరాత్ముఁడ ♦ నగుదు నేన
యెంతయుఁ బ్రకృతిజీ♦వాంతర్గతంబౌటఁ, దద్విలక్షణుఁడనై ♦ తగుదు నేన

యరయ సృష్టికిఁ బూర్వ ♦ మవిభక్తనిజనామ రూపతన్మయశరీ♦రుండ నేన
సృష్టికాలమున భూ♦రివిభక్తనిజనామ,రూపతన్మయశరీ♦రుండ నేన

గీ॥ తచ్ఛరీరుండనయ్యు సం♦తతముఁ దద్గ । తాజ్ఞతాపరిణామితా♦ద్యఖిలదోష
పటలసంస్పర్శ లేక చో♦ప్పడుదు నేన।ప్రళయమందును శేషించు♦వాఁడ నేన. ౩౨

౫౧గీ॥ ప్రకృతిరూపంబునీక్షించు♦పట్టనాత్మ।యును,దదాత్మస్వరూపము♦న్గనెడు వేళఁ
బ్రకృతియును, బ్రకాశింపఁబో♦వదు పరస్స । రంబుఁ బొసఁగని తేజస్స
మంబులట్లు. ౩౩

౫౬గీ॥ బహు[illegible]ఘటాది♦బౌతికముల । [illegible]సనుండియు వెలుపలం♦గానుపింతు
గగ[illegible]తేజంబుల♦కరణిఁజిదచి।దంతరుఁడనయ్యు నేబహి♦ర్వ్యాపిఁ గాంతు. ౩౪

౬౭సీ॥ [illegible] నెఱుంగ ♦ గోరిన [illegible] ప్రకృతిపురుష [illegible] నేన
[illegible]గా నుంటఁ [illegible] వే♦ఱెదియు భిన్న
వస్తువు లేకుంట ♦ వలనను నన్నెఱుం, గుటచేత నంతయు♦గూడఁ దెలియ
నగుచు జ్ఞాతవ్య మే♦య్యదియును శేషింప, దట్లగావున మదీ♦యస్వరూప
మొక్కఁడె ప్రధానజిజ్ఞాస్య♦ముత్తమంబు।నదియునిత ంబునొకరీతి♦నలరుచుంటఁ
బ్రకృతిభిన్నంబుమఱిసర్వ♦వస్తుగతము।గానజీవభిన్నంబునై♦గాలుచుండు. ౩౫

౬౮ ఉ॥ ఆయత మైనేష్యామక ప♦రావరరూపము ని ట్లెఱింగి, సా
పాయశతంబు జిత్తము ను♦పాయమునం గడు నిల్వరించి, నా
యీయుపదిష్టతత్త్వవిధ♦మెల్ల సమగ్రముగా గ్రహింపు మో
తోయజగర్భ ! యట్లయిన ♦ దూరముగాఁ జను మోహమంతయున్. ౩౬

౬౯ క॥ వనజాతాసన ! నాశాసనము ననుసరించి యింక ♦ సర్గం బఖిలం
బొనరింపుము గర్వాదులు । జనియింపక యుండున ట్లొ♦సంగెద వరమున్.

వ॥ అని యిట్లు కర్మాయత్తజన్మరహితుం డైనపరమపురుషుం డఖిలవ్యష్టిభూతంబు
లకుం బరమేష్ఠి యైనపుండరీకాసనున కాదేశించి తత్సమక్షంబున నాత్మలోకం
బుతో నంతర్హితుం డయ్యె ననంతరంబున నత్యంతభక్తిభావంబునఁ దదీయమహా
మహిమానుభావంబును గొండాడుచు దండవత్ప్రణామంబు లాచరించి సృష్ట్య
మాణంబులగు దేవాదిభూతంబులు బుద్ధిస్థంబు లగుటంజేసి తద్విషయకకర్మజ్ఞాన
ప్రచురుండై ౩౭-౩౮

గీ॥ నీరజాక్షునిసత్కారు♦ణారసమున । కంతయును బాత్రభూతుఁడై♦యెసఁగుకతన
గల్పన మొనర్చెఁ బూర్వంబు ♦ కరణి నజుఁడు।జంగమస్థావరాత్మక♦సకలజగము.

గీ॥ అట్లు కల్పన మొనరించి ♦ యబ్జగర్భు।డఖిలకారణుఁ డైన శ్రీ♦హరినిగూర్చి
జగములకుమంగళముఁగోరి♦సలుపుచుండె।యమనియమరూపమైనమ♦హాతపంబు. ౩౯

ఉ. ఆసమయంబునందు మహి♦తాత్ముఁడు నారదుఁ డేగుదెంచి భ[illegible]
దాసనసంస్థితుండయి మ♦హాతపముం బొనరించు పుండరీ[illegible]

కాసనుఁ గాంచి మ్రొక్కి వినయంబు నయంబుఁ బ్రియంబు మీఱఁగాఁ
దా సకలోపచారములఁ దద్దయుఁ దృప్తు నొనర్చి వేఁడియున్. ౪౦-౪౧

గీ॥ అవనివల్లభ! నీవు నన్నడిగినట్లు విష్ణుమాయాప్రకారంబు వినుచు మనుడు
భగవదుపదిష్టమైనతత్ప్రథము నెల్ల దగ నెఱింగించె మునికిఁ బితామహుండు. ౪౨-౪౩

వ॥ నారదుండును నీరజాసనోపదిష్టం బగు భగవన్మాయాప్రకారం బెఱింగి సంతుష్టాంతరంగుండై లోకసంచారంబుఁ గావించుచుఁ బెద్దకాలంబునకు సరస్వతీతీరంబునఁ బరబ్రహ్మంబును ధ్యానించుచు నిరవధికమహాతేజోరాశియై యున్న సాత్యవతేయుం డపారవిచారసాగరంబున మునింగియుండ బ్రహ్మోపదిష్టంబును దశలక్షణాన్వితంబును జతుశ్శ్లోకాత్మకంబు నైన భాగవతపురాణంబు నుపదేశించినఁ దత్సర్వంబు నమ్మునీంద్రుం డేతద్భాగవతరూపంబున రచించి జగద్ధితంబుఁ గావించె; నమ్మహాత్మునివలన నా కనుగ్రహింపఁబడియె నిట్లీమహాపురాణంబు సత్సంప్రదాయాగతంబై యొప్పు నట్లగుటం జేసి యేతద్వ్యాఖ్యానంబునన నీసమస్తసందేహంబులును నివర్తింపంగలవు. ౪౪

గీ॥ భూతలేశ్వర! యవ్విరాట్పురుషువలన । విశ్వమంతయుఁ బొడమిన విధముఁ దెలిపి
తక్కుప్రశ్నంబులకు సదుత్తరములింకఁ । దెలియఁ జేసెద వినుము సందియము దీర. ౪౫

౧౦ వ అధ్యాయము.

—* శుకుఁడు పరీక్షిత్తునకుఁ బురాణార్థప్రకారం బెఱింగించుట *—

వ॥ అని పలికి శుకమునీంద్రుండు వెండియు సమష్టిపురుషుం డగుచతుర్ముఖునియవయవంబులచే నేర్పడిన దేవాదిసృష్టిం దెల్పువాఁడై యిట్లనియె. ౧

ఉ॥ వ్యాసమునీశ్వరోక్తమగు భాగవతంబును నేఁడు నీ కుప
న్యాసమొనర్చువాఁడ వినుమంతయు దాన సమస్తసంశయా
భాసవిరుద్ధభావములు బాయఁగఁ దత్త్వము స్పష్టమౌ మహో
ల్లాస మొసంగు, దోసము దొలంగు శుభంబుఁ బొసంగు భూవరా! ౧

గీ॥ సర్గమును విసర్గంబును స్థానపోషణంబు లూతులు మన్వంతరంబు నచ్యు
తానుకథయు నిరోధము క్త్యాశ్రయంబులనఁ బురాణంబు దశలక్షణాన్వితంబు.

వ॥ దశలక్షణాన్వితంబుగావున నీభాగవతంబు పురాణం బన నొప్పు నం దాశ్రయాఖ్యం బైన పరబ్రహ్మంబును బరిశీలించునిమిత్తంబ పరావరజ్ఞు లగుమహాత్ములు తక్కినవానిం బ్రతిపాదించుచుందు రిట్లు దశమలక్షణంబును బ్రధానంబుగను, నవలక్షణంబులను దదర్థంబుగను వర్ణించుటంజేసి ప్రతిపాద్యబాహుళ్యంబునం గలిగెడు ప్రతిపాద్యభేదంబును, బ్రతిపాద్యభేదంబుచే గలిగెడుశాస్త్రభేదంబును బరిహరింపఁబడియె నని యెఱుంగునది, యాదశలక్షణంబులకు నుపక్రమంబుగాఁ బ్రత్యేకలక్షణములు గల వాకర్ణింపుము. ౨

గీ॥ ఆకసము మున్నుగా గల ♦ యట్టిపంచ। భూతములును శబ్దాదిత♦న్మాత్రములును
నింద్రియంబులును మహత్తు♦ నెంచిమూడ। వీనిసృష్టియె సర్గంబు ♦ నానెసంగు. 3

క॥ వనజాసనరూపంబును । గొనినపరాత్పరుని చేత ♦ గుణవైషమ్యం
బునఁజేసి విరచితంబై । చనుసర్గము చెప్పఁబడు వి♦సర్గం బనుచున్.

క॥ శ్రీనాథుడు దుర్మతు లగు । [illegible] ♦ [illegible]
గాన విను మ[illegible] । [illegible] బని చెప్పఁబడును ♦ ధరణీనాథా!

క॥ విష్ణు [illegible] । [illegible] లైన ♦ సజ్జనులఁ బరి
గ్రహ [illegible] యలపోషణంబు ♦ గాఁ జెప్పఁబడున్.

క॥ [illegible] ♦ [illegible]
[illegible] బనుచుఁ జెప్పఁబడుచు నుండు నరేంద్రా!

క॥ [illegible]కాంతా । నంతకృపాలబ్ధవిభవు♦లై పరగెడుధీ
మంతులసద్ధర్మమె మ । న్వంతర మని చెప్పఁబడు ని♦రంతర మధిపా!

క॥ హరియవతారచరిత్రము । హరిపాదాశ్రితుల విస్త్ర ♦ తానేకమనో
హరచిత్రచరిత్రములును । వరవర! శ్రీశానుకథ యనం ♦ బడుచుండున్. ౫

క॥ అరయఁగ జీవాత్మలు క । ర్మరూపశక్తులను గూడి ♦ మఱి స్వాత్మదశా
స్ఫురితప్రకృతి నడంగుట । నిరోధ మని పలుకుచుందు♦ నిపుణులు భూపా! ౬

ఉ॥ అంబుజనాభపాదముల♦యం దనయంబు మనంబు నిల్పి బం
ధంబు సమస్తముం దొలఁగఁ ♦ దత్పరుఁడై మనుజామరాదిరూ
పంబుఁ ద్యజించి చేతనుఁడు ♦ భవ్యము దివ్యగుణాష్టకప్రసి
ద్ధంబుగు నైనరూపమును ♦ దాల్చుట యేసుమి ముక్తి భూవరా! ౬

క॥ ఏవానివలన నావి । ర్భావతిరోభావములు వి♦భాసిలుచుండున్
భూవర! యీవిశ్వంబున । కావిభుఁ డచ్యుతుఁడె యాశ్ర♦యం బన నొప్పున్. ౭

క॥ నిరుపమమంగళగుణమం। దిరుఁడై యాశ్రయపదాభి♦ధేయుం డగునా
హరియె పరబ్రహ్మంబును । బరమాత్మయు ననుచుఁ జెప్పఁ♦బడుచుండు నృపా!

గీ॥ ఉర్వరేశ్వర! సృష్ట్యాది♦కుపకరించు । శౌరి సార్వజ్ఞ్యము నెఱుఁగఁ♦గోరుదేని
జ్ఞాతయును జ్ఞేయమును జ్ఞాన♦కారణమును। భగవదాత్మక మగురీతిఁ♦బరగవినుము.

వ॥ సర్వాంతరాత్మ యగుపరమపురుషుండు జ్ఞాతయగు జీవాత్మయందు నియంతృత్వం
బున వర్తించుచు నాధ్యాత్మికుం డనియు, జ్ఞానకారణంబు లగు చక్షురాదీంద్రి
యముల కభిమానదేవత లగు నాదిత్యాదులయందు వర్తించుచు నాధిదైవికుం
డనియు, జ్ఞాతకన్నను జ్ఞానకారణంబుకన్నను విలక్షణంబై యాకాశాదిపంచభూత
ములయం దుండు శబ్దాదులం దంతర్యామియై వర్తించుచు నాధిభౌతికుం డనియుఁ

జెప్పఁబడుచుండు.

గీ॥ అట్లు లగుటఁ జేసి ♦ యధిప! జ్ఞాతయును జ్ఞే । యమును జ్ఞానకార ♦ ణమును భగవ
దాత్మకం బటంచు ♦ నాత్మ నిశ్చయముఁ గా । వించి సందియంబు ♦ విడువుమయ్య.

గీ॥ జ్ఞాతయును జ్ఞేయమును జ్ఞాన ♦ కారణంబు । ననెడు నిమ్మూటిలోపల ♦ నధిప! యేది
లేకయున్నను గ్రహింప ♦ లేరు నిశ్చ । యంబుగా జీవు లొకవిష ♦ యంబునైన. ౯

వ॥ కావున జీవజ్ఞానంబు చక్షురాదికరణాభావంబున సన్నిహితపదార్థంబునైన
గుర్తింపఁజాల దనియు, జ్ఞాతృజ్ఞేయజ్ఞానకారణంబుల సన్నికర్షణంబు గలుగునప్పుడ
యుపయుక్తం బగు ననియు, నంతియగాని సూక్ష్మవ్యవహితాదిపదార్థపరి
గ్రహణంబున కసమర్థం బనియుఁ గరణసాపేక్షం బనియు, నెఱుంగునది. అట్లగు
టం జేసి. ౯

క॥ అజ్ఞుఁడు జీవుఁడు హరి స । ర్వజ్ఞుఁడు సాక్షాత్కరించుఁ బ్రస్ఫుటముగ నా
ప్రజ్ఞానరూపునకు జ్ఞాతృజ్ఞేయజ్ఞానహేతు ♦ వెప్పుడు నధిపా!

౨౦ క॥ ఆశ్రితసంరక్షకుఁ డగు । నాశ్రితవల్లభుఁ డనంతుఁ ♦ డఖిలజ్ఞుఁడు దా
నాశ్రయుఁడై తనరుఁ బ్రకృ । త్యాశ్రయుఁడగు ప్రత్యగాత్మ ♦ కశ్రాంతంబున్.

క॥ నరనాథ! యింక వినుమా । విరాట్పురుషుఁ డైనయట్టి ♦ విష్ణుని వలనన్
బరిదృశ్యమాననానా । చరాచరమయప్రపంచ ♦ సంభవవిధమున్. ౧౦

౭౧ సీ॥ వనజాసనాకార ♦ మును బూనియుండి రా, ధన్యుఁడు బ్రహ్మాండభేదన మొనర్చి
యాత్మీయసంచార ♦ మనిగుద నైమొప్ప, వెలికి నొక్కుమ్మడి ♦ వెడలివచ్చి
తననివాసంబున ♦ కనునైన దేశంబు, నరయుచు స్వయముగా ♦ సతివపవిత్ర
డగుటఁ బవిత్రంబు ♦ లగుజలంబులను సృజించి పెక్కేండ్లు శ ♦ యించె నందు

గీ॥ నీరములు నారములు నాఁగ ♦ నెగడుచుండు । నట్టినారంబులయన మై ♦ యమరియుండ
గాన 'నారాయణుం'డనఁ ♦ గ్రాలుచుండు । బరమపురుషుండు నిరతంబుఁ ♦ బార్థివేంద్ర ౧౧

గీ॥ కాలమును ద్రవ్యములు జీవ ♦ కర్మములును । బ్రాకృతస్వభావముఁ బరా ♦ త్పరుని కరుణ
౭౨ నెపుడు సత్తాన్వితంబులై ♦ యొసగుచుండు । నుపేక్షయు పేక్షనడఁగుచుండు ♦ మనుజనాథ

సీ॥ అవనీశ! సూక్ష్మంబు ♦ లవిభక్తనామరూ, పంబులునై యొప్పు ♦ ప్రకృతిజీవు
లను శరీరంబుగాఁ ♦ గొని యొక్కఁడగుచు దే, వాదినానాకృతు ♦ లందఁ దలఁచి
స్వాత్మానుభవరూప ♦ మైనతల్పంబును, ద్యజియించి యుత్థితుం ♦ డై మహాత్ము
డచ్యుతుం డవ్యయుం ♦ డాత్మసంకల్పంబు, నన చతుర్ముఖరూప ♦ మును ధరించి

గీ॥ రమ్యతరమును నిజశరీ ♦ రంబు నైన । ప్రకృతిజీవాత్మ కారణ ♦ ద్రవ్యమెల్ల
జ్ఞాతయును జ్ఞేయమును జ్ఞాన ♦ కారణమును । గాసృజించెను వ్యష్టిమై ♦ గ్రాలునట్లు ౧౩

క॥ పృథివీవల్లభ! విను మి । వ్విధమున సృజియింపఁబడిన ♦ విషయంబులు మూఁ
డధిదైవం బధ్యాత్మం । బధిభూతం బనఁగనొప్పు ♦ నశ్రాంతంబున్. ౧౪

॥ అందు నధిదైవముగ నాగమాంత వేత్త । లాడుచుందురు సతము దిగాద్యధిష్ఠి
తంబు నేకాదశేంద్రియాత్మకము నైన । జ్ఞానకారణవర్గమట్ల మాను వేద్య. ౧౮

॥ పల్కుచుందురు నిరతంబుఁ బ్రకృతి కార్య । యంబయినయట్టి జ్ఞాతృవర్గంబు నాగ
మాంతపారీణు లైన సత్రావరజ్ఞ । లెల్ల నధ్యాత్మమనుచు మహితలేంద్ర !

౨౩ క॥ మేదిన్యాదులఁ దగుగం । ధాదిజ్ఞేయంబు నందు రధిభూతముగా
నాదిని సమష్టి నేకం । బాద్రవ్యము నిటు సృజించె హరి త్రివిధముగన్.

వ॥ నరేంద్రా! వ్యష్టీంద్రియసృష్టివిభాగంబునకు ముందరింద్రియాశ్రయం బైనప్రాణ
వ్యష్టిసృష్టి నాకర్ణింపు; మట్లు చతురాననుండు ప్రాణవ్యాపారముఁ గావించుచుండఁ
దదీయశరీరాంతర్గతంబును నాకాశకార్యంబు నైనప్రాణవాయువువలనఁ బ్రవృత్తి
సామర్థ్యం బగునోజంబును, వేగసామర్థ్యం బగుసహంబును, ధారణాసామర్థ్యం
బగుబలంబును జన్మించె; నట్టిప్రాణంబునుండి ముఖ్యంబులును బ్రాణనహేతువు
లును నె యన్యశరీరంబులందు వర్తించుప్రాణంబులు సంభవించె. ౧౫

గీ॥ అబ్జభవునిశరీరమం దగుసమష్టి । ప్రాణమునననుసరించియ వ్యష్టి ప్రాణ ౧౫-౧౬
ములు సతమ్ముఁ బ్రాణాపాన ముఖ్యవృత్తి । జేయు నోజస్సహోబలాంచితములగుచు.

సీ॥ నరనాథ! నడచిన నడచుచు నిలిచిన, నిలుచుచు రాజును గొలుచుచుండు
భృత్యసందోహంబు విధమునఁ బరికింప, సకలజంతువులందు సంతతంబు
వ్యాపార మొనరింప వ్యాపార మొనరించి, యాగిన నాగి ప్రాణానిలంబు
ననుసరించుచునుండు నఖిలేంద్రియంబులు, నట్లుగావునఁ దదాయత్తవృత్తు

గీ॥ లవ్విధంబున దేహమునందుఁ బ్రాణ । వాయువు చరించుచుండఁగ బ్రజ్వరిల్ల ౧౬-౧౭
మొదలిడె మొనంత జఠరాగ్ని హృదయమందు । దానను దయించెక్షుధయును దప్పికయు ను

గీ॥ అంత భోజనపానములందు మిగుల । నిచ్ఛ జనియించె వాని శమింపఁజేయఁ
దలఁపుగలిగిన యంకజోద్భవునివలనఁ । బొడమెఁ బెక్కు వ్యష్టిశరీర ముఖములధిప! ౧౭
అట్లు ముఖము జనింపఁగ నందుఁ బొడమెఁ । దాలువపు డయ్యధిష్ఠాన తాలువందు
జిహ్వ జన్మించె నద్దానఁ జేసి రసము । లాటుఁ దద్గ్రాహ్యములుగ గల్గె నవనినాథ! ౧౮

వ॥ మఱియు నిందు ముఖాద్యవయవంబులు లేక జిహ్వాద్యవయవ సంబంధంబు లేకుండ
జేసి ప్రతిస్థానంబులు ముఖోత్పత్తి వక్కాణింపబడిరి, సంతియగాని యధి
ష్ఠానంబు మాత్రము తాలువయగుటం గొన్న, దాలు వధిష్ఠానం బనియు, జిహ్వ
యింద్రియం బనియు, నానారసంబు విషయం బనియు, వరుణుండు దైవతం బనియు
నెఱుంగునది. వాగాదీంద్రియంబుల కాశ్రయంబు లైన ముఖాద్యవయవంబులు
నేర్పడినవియు దేవమనుష్యాదిసాధారణ సాధనంబులు గలవియు నగు దేవతలతో
తోడిసంతోషంగంబుఁ గల్గించుట యే జ్ఞాతృసృష్టి యగుటం జేసి యద్దియు సంతృప్తి
యంబని తెలియవలయు.

౭౮ సీ॥ వసుమతీశ్వర! విను ♦ వాగింద్రియంబును, దాని కధిష్ఠాన♦దైవత మగు
వహ్నియును ముఖంబు♦వలననుద్భవ మొందెఁ,బరఁగె నారెంటిచే ♦ భాషణములు,
బ్రహ్మగళంబున ♦ వాయునిరోధంబు, గలుగఁ బై కరుగుమా♦ర్గంబు లేమి
బ్రాణవాయువు కంఠ♦మంద నిలచి కడుం,గడు వీవ నాసిక ♦ ల్గలిగె నంత
గీ॥ గంధమాఘ్రాణ మొనరింపఁ♦గలుగుక తన। నపుడు నాసికయం దుద♦యంబుఁ గాంచి
తన రెఘ్రాణేంద్రియంబును♦దదభిమాన। దేవతయగు గంధవహుండు♦ధీరచరిత! ౧౯-౨౦
౭౯ గీ॥ తనదు దేహంబు నన్యప♦దార్థములను। గనఁ దలంప నయ్యజునిచేఁ♦గలిగె నక్షు
లెసఁగు దేవతయైవాని♦ కెపుడురూప। మును గ్రహించు నాదిత్యుఁడు♦మనుజనాథ. ౨౧
గీ॥ వేదబోధంబును గ్రహింపఁ♦గాఁ దలంచు। పంకజోద్భవువలన శ♦బ్దము గ్రహింపఁ
గారణము లైనకర్ణముల్ ♦ గలిగె వాని। కెప్పు డభిమానదేవత ♦ లెల్లదిశలు. ౨౨
వ॥ మఱియుఁ బదార్థంబుల మార్దవకాఠిన్యంబులను, గౌరవలాఘవంబులను, శీతోష్ణ భావంబులను గ్రహించుటకు సంకల్పించినంతఁ ద్వగింద్రియంబు జన్మించె. నాత్వగింద్రియంబునకు సూక్ష్మస్థూలరూపంబు లగు బాహ్యాభ్యంతరచర్మంబు లను ప్రదేశంబులు రెండును, ఆ ప్రదేశభేదంబునఁ గండూస్పర్శంబు లను విషయంబులు రెండును, ఆ విషయభేదంబున మహీరుహమారుతంబు లనుదైవతంబులు రెండును నేర్పడియెఁ గాన నొక్కత్వగింద్రియంబ బాహ్యచర్మగతంబు లగు రోమంబుల వ్యాపించి యోషధిదేవతాకంబును గండూగ్రాహకంబును నై యుండు. రెండియు నయ్యుదియ యంతర్బహిర్భాగంబుల స్పర్శంబును గ్రహించుచు వాయుదేవతాకంబై యుండు. ౨౩-౨౪
గీ॥ వివిధకర్మ లొనర్ప వా♦గ్విభుఁడు దలఁచి। నంతఁ గార్యకరణదక్ష♦హస్తయుగము
దనరెబలవంతుఁడింద్రుఁడు♦దానికనిశ। మును నధిష్ఠానదేవత♦యని యెఱుఁగుము. ౨౫
క॥ సరసిజసంభవుఁ డంతటఁ। బోరిఁబోరి స్వేచ్ఛానుసార♦ముగ నెల్లెడలం
జరియింపఁ దలఁపుఁ గైకొన। జరణంబులు సంభవించె ♦ జగతీనాథా!
౭౬ క॥ తమదవ్యంబుల గమనా। గమనంబులచే గ్రహింపఁ♦గాఁ గడు నుపయు
క్తమ లౌ నాచరణంబుల। కమరెను హరి యజ్ఞరూపుఁ ♦ డధిదేవతయై. ౨౬
సీ॥ ప్రజల నుత్పాదింపఁ ♦ బ్రమద మనుభవింపఁ, దామరసభవుండు ♦ దలఁచినంతఁ
దదుపయుక్తంబుగాఁ ♦ దగునుపస్థస్థానమందు సముద్భూత♦మయ్యె శిశ్న
మవ్వాని కధిదైవ♦మయ్యెఁ బ్రజాపతి, యంత భుక్తపదార్థ♦మందుఁ గల య
సారమలంబు వి♦సర్జింప నాత్మనెం, చఁగ గుదస్థానంబు ♦ సంభవించెఁ
గీ॥ బాయువనునింద్రియంబంతఁ♦బ్రభవ మొందె। దానికధిదైవతంబుగాఁ♦దనరె మిత్రుఁ
డొక్కదేహంబునుండి వే♦ఱొక్కదేహ। మొందఁదలఁచెనంతటఁ బంక♦జోద్భవుండు
సీ॥ అతనిసమష్టిరూ♦పాపానవాయువు,వలన వ్యష్ట్యాత్మకా♦పాననిలయ
మైననాభిద్వార♦మం దపానంబును, దాని కధిష్ఠాన♦మైనమృత్యు

వును నపానప్రాణ♦ములు నిజాధారంబు, గానొప్పుమరణంబు ♦ గలిగె నంత
నన్నపానాదుల ♦ నాసింప నుదరాంత్రి,నాడీసమూహము ♦ న్నంభవించె
గీ॥ నాంత్రినాడీచయంబున ♦ కంబునిధులు, నదు లధిష్ఠానమగుచు నా♦నావిధంబు
లైనరసస్వాదులకుఁగతం♦బగుటఁజేసి। పుష్టితుష్టులకాశ్రియం♦బులుగఁదనరె.౨౮-౨౯
గీ॥ స్వస్వరూపంబుఁగప్పెడు♦ప్రకృతినబ్జభవుఁడు ధ్యానించుచుండఁగఁ♦బద్మసదృశ
మైనహృదయస్థలంబును♦దానివలన। మనసునుద్భవమయ్యెనో♦మానవేంద్ర. ౩౦
క॥ మనసున కధిదైవతమై। చనుఁ జందుఁడు, తన్మనప్ర♦సక్తము లగుచుం
దనరెడుసంకల్పాదులు। జనియించెను గ్రమము గదుర ♦ జగతీనాథా!
వ॥ ఇట్లు సమష్టిపురుషుం డగుచతుర్ముఖునివలన వ్యష్ట్యవయవవిభాగం బేర్పడియె,
నయ్యవి సార్వభౌతికంబులైనను వానివానియం దాయాభూతంబులయంశంబు
లధికంబు లగుటంజేసి తత్తదాత్మకంబులై యుండు నాకర్ణింపుము. ౩౧
సీ॥ లో నుండుచర్మంబు ♦ దానిపై మిగుల సూ,క్ష్మం బగుచర్మంబు ♦ మాంసశోణి
తంబులు, మజ్జ, మే♦దస్సు నెమ్ములు నా నె,సంగుచుండెడు ధాతు♦సప్తకంబు
భూమిపార్థివ తే♦జోమయంబైయొప్పు, ప్రాణసప్తకము న♦భంబుచేత
సలిలంబుచేతఁ గృ♦శానువుచేత నా,రబ్ధంబులయ్యె భూ♦రమణ! యింద్రి
గీ॥యములుశబ్దాదిగుణసంచ♦యముఁబరిగ్రహించుటయెస్వభావంబుగా♦నెసఁగునాగు
ణములహంకారమునజన♦నంబుఁగాంచు।వినువికారంబులకునెల్ల♦మనసుతావు.౩౧౩౨
క॥ నిరతంబును విజ్ఞాన। స్వరూపమై బుద్ధి యొప్పు ♦ జగతీశ్వర! శ్రీ
ధరునకు నమరెడు స్థూల।స్వరూప మియ్యదియె తెలియఁ♦బల్కితి నీకుఁ. ౩౨-౩౩
సీ॥ స్థిరచరచేతనా♦చేతనాత్మక మైన,వ్యష్టిసంగతవస్తు♦వారమెల్ల
స్థిరయును సలిలంబుఁ♦దేజంబు వాయువు, గగనంబు మఱి యహం♦కారమును మ
హత్తత్త్వ మవ్యక్త♦మన నొప్పునావర,ణాష్టకంబున వ్యాప్త♦మై యెసంగుఁ
బరఁగు నీస్థూలరూ♦పముకన్న నతివిల,క్షణమును దలఁప సూ♦క్ష్మములలోన
ఆ॥ నధికసూక్ష్మతమము♦నగుచు ముక్తాత్మస్వ।రూప మైనయొండు♦రూపమమరు
విశ్వమయుఁడువిశ్వ♦విభుఁడువిశ్వాత్మయు।నైనయట్టియింది♦రాధిపునకు. ౩౩-౩౪
సీ॥ కాలత్రయమునందుఁ ♦గలిగియుండుటఁజేసి, నిత్యమై యెంతయు♦నెగడుచుండు
నిత్యమై యెంతయు ♦ నెగడుచుండుటఁజేసి, యాదిమధ్యాంతము♦లందకుండు
నాదిమధ్యాంతము ♦ లందకుండుటఁజేసి, వాఙ్మనోతీతమై ♦ వరలుచుండుఁ
వాఙ్మనోతీతమై ♦ వఱలుచుండుటఁజేసి, శబ్దాదిగుణముల ♦ జరుగకుండు
గీ॥ బరఁగు శబ్దాదిగుణముల♦జరుగకుంట। నింద్రియాగోచరంబయి♦యెసఁగుచుండు
నింద్రియాగోచరంబయి♦యెసఁగుచుంట।నాస్వరూపంబుసూక్ష్మమై♦యమరియుండు.
క॥ నరవర! యీసూక్ష్మస్థూ।లరూపములు రెండు మదిఁ ద♦లంచి యుపాసిం
పరు హరి యిచ్ఛాసృష్టిం ♦ బరఁగెడు కారణముఁ దె♦సుపాసకు లెపుడుఁ. ౩౫

వ॥ అవిద్యావేష్టితం బగుటం జేసి బద్ధస్వరూపంబును, దొలుతఁ బ్రకృతిబద్ధంబై పదంపడి విజ్ఞానసంపాదనంబున స్వస్వరూపంబుఁ గాంచు కారణంబున స్వతఃపరిశుద్ధి లేకుండుటం జేసి ముక్తస్వరూపంబును, భగవద్విభూతిభావంబునం దక్క శుభాశ్రయంబుగ నుపాసింపం దగని వనియు, "నాదిత్యవర్ణ" మిత్యాది వేదాంతప్రసిద్ధంబును స్వతఃపరిశుద్ధంబును శుభాశ్రయంబును నగు భగవత్స్వరూపంబ యుపాసకుల కుపాసింపఁదగిన దనియు నెఱుంగునది.

సీ॥ సచరాచరప్రపంచక మంతయు శరీర,మగుకారణమున వాచ్యత్వ మంది యాకాశము శరీరమగుట, నాకాశసం, గతగుణాత్మక వాచకత్వ మొంది పంకజగర్భరూపంబు ధరించి దే,వాదినామములు దేవాదిరూపములను వారలకృత్యములును గావించు సం,కల్పమాత్రమైన, నశకర్మవశ్యుఁ డగుచు సర్వేశ్వరుం డైన యచ్యుతుండు జారణుల, గుహ్యకులను బ్రజాపతులను 32-32 సరుల మనువుల మునులఁ గిన్నరుల సురల సిద్ధులను యక్షులను సృష్టిఁ జేసె మఱియు.

క॥ గరుడుల గంధర్వులఁ గిం పురుషుల మాతృకలఁ జోరకుల గ్రహముల నచ్చరల మృగంబుల విద్యాధరులఁ బిశాచముల యాతుధానులఁ జేసెన్. 32-3౮

క॥ రక్షోజనములఁ బితరుల వృక్షంబుల నసురభూత భేతాళములన్ బక్షులఁ బశువుల నద్రుల ఋక్షంబులఁ బన్నగముల సృష్టియొనర్చెన్. 3౮-3౯

గీ॥ అచ్యుతుఁడు జరాయుజాండజస్వేదజోద్భిజ్జము లన నాల్గుతెఱంగులం బొసంగి స్థావరంబు జంగమం బను రెండుగతులఁ దనరువస్తుతతి నొనర్చె. 3౯-40

క॥ ఇవి యవి యన నేమిటికిఁ యవనీశ్వర ! జలమునందు నాకసమందున్ భువియందుఁ జరించెడు సర్వవస్తువుల సృష్టిఁ జేసెఁ బరమాత్ముఁ డొగిన్. 40

గీ॥ ఏకవిధమ్ముఁ గల్పింపఁ బోక పెక్కువిధుల నీరీతి సృష్టిఁ గావింప నేమి కారణం బనుచు నెఱుంగఁ గోరుదేని దెలియఁ జెప్పెద వినుము ధాత్రీతలేంద్ర!

22 సీ॥ వసుధనేసఁగుజీవులపుణ్యపాపకర్మఫలములు త్రివిధమువుధ్యములకనొప్పి దానగ ధ్యానురూపంబు నా సృజింపఁ బెక్కువిధముల నీరీతి విశ్వమయుఁడు.

వ॥ మఱియును సాత్త్వికకర్మాచరణంబున సుఖప్రచురం బగు దేవభావంబును, రాజసకర్మాచరణంబున మిశ్రం బగుమానవభావంబును, తామసకర్మాచరణంబున నీచం బగుస్థావరాదిభావంబును బ్రాప్తించుచుండు. వెండియు నందుఁ గారణాంతరంబున రజోగుణంబు సత్త్వతమోగుణంబులకు వశ్యం బగు నేని రజోగుణప్రధానులగు మానవులు సత్త్వగుణప్రచురులై యొకప్పుడును దమోగుణప్రచురులై యొకప్పుడును రజోగుణప్రచురులై యొకప్పుడును గానంబడుదురు. సత్త్వగుణప్రధానులగు వేల్పులయందును దమోగుణప్రధానంబు లగుస్థావరాద్యుల్ల యందును నిట్లే త్రైవిధ్యంబు వర్తించు నని యెఱుంగునది. 4౧

౭౮ గీ॥ ఇట్లు [illegible] నాత్మ [illegible] ♦ యెల్ల జగము సృష్టిఁ గావించు [illegible] ♦ శ్వరుండె
[illegible] రాదు ♦ లందు నవత | రించి పోషించు ధర్మ [illegible] ♦ [illegible]. ౪౧

గీ॥ అట్లు [illegible] ♦ నా పరాత్పరుండె కల్పాంతమునఁ గాల ♦ యుగ్ర [illegible]
[illegible] ల్చెడు ప్రభ ♦ జనుఁడు [illegible]. ౪౩

క॥ జ్ఞానాదిపూర్ణుఁ డగు [illegible] మతంబు నీకు ♦ వర్ణించితి న
న్మానులు చిదచిద్ [illegible] వేఱ ♦ గాఁ గాంతు రెదన్. ౪౪

౭౯ హరి యెస్రష్టయు సృజ్యుఁడు నగుట కర్తయును నకర్తయు నగుట యెట్లొ దవునొక్క
తానె విరుద్ధధర్మముల్ దగు నెయనుచు | వలదు శంకింపవిమ యవ్య ♦ వస్థ గలదు. ౪౫

వ॥ ప్రపంచసృష్టియందుఁ బరమాత్మకు జన్మాదులు విధింపఁబడవు. అట్లు పర
మాత్మస్వరూపంబున సృజ్యుండుగాకుండుటం జేసి స్రష్ట యనియుఁ, దనచే
సృజింపఁబడిన పదార్థంబుల కంతరాత్మయై వానివానితోఁ గూడియుండుటవలన
సృజ్యుం డనియుఁ జెప్పఁబడుచుండు. కావున స్వరూపంబుచే స్రష్టయును,
సద్వారకం బగు ప్రవేశంబుచే సృజ్యుండునునై యుండు నని యెఱుంగునది.
మఱియుఁ బాకృతరబు లగు కరణకళేబరంబుల నపేక్షించి జీవులయం దేర్పడు
కర్తృత్వంబు లేకుండుటం జేసి [illegible] కర్త యనియు, సంకల్ప [illegible] తం
బునన కర్తృత్వంబును బరిగ్రహించుటవలనఁ గర్త యనియుఁ జెప్పఁబడుచుండు.
కావున నారాయణునియందు స్రష్టృత్వసృజ్యత్వంబులును, గర్తృత్వాకర్తృత్వం
బులును బొసఁగు నవియు విరుద్ధంబులు గావనియుం దెలిసికొనుము.

సీ॥ బ్రహ్మసంబంధియై ♦ పఱగునీకల్పం బ, వాంతరకల్పస ♦ మన్వితముగ
దిజ్మాత్ర మీరీతిఁ ♦ దెలియఁ జెప్పితి నీమ, హాకల్పమందె మ ♦ హత్తు మొదలు
గా భూమివఱకును ♦ గ్రలుతత్త్వంబులు, నవ్వానికార్యప ♦ దార్థములును
సృజియింపఁబడెడిను ♦ మిట్టులె ప్రతిమహా, కల్పంబునను సృష్టి ♦ గలుగుచుండు

గీ॥ మఱియు నెంతయు స్థూలసూ ♦ క్ష్మంబు లైన | కాలపరిణామములు నింకఁ ♦ గల్పలక్ష
ణములు మన్వంతరంబులు ♦ గ్రమముతోడఁ దెలియఁ జెప్పెద నుల్లంఘ్యుం ♦ దియముదీర. ౪౬

౮౦ గీ॥ విస్తరించి యప్పుడు ♦ విష్ణువక షద్మకల్పంబుఁ [illegible] నీకుఁ ♦ బలుకువాఁడ
సావధానచిత్త ♦ మమర్ [illegible] | గాక వానినెల్ల ♦ తూత్మ తెందప్ర. ౪౭

క॥ అని యాకరణిఁ బరీక్షి | న్మనుజాధీశునకు వ్యాస ♦ నందనుఁడు గృపన్
వినిచెనని చెప్పు సూతుని | గనుగొని శౌనకుఁడు బల్కెఁ ♦ గౌతుక మొదవన్. ౪౮

ఉ॥ సారవిహీనసంసరణ ♦ సంగము భంగ మొనర్చి యంచితో
దారమహాగుణౌఘమున ♦ కాస్పదమై విదురుండు దుస్త్యజం [illegible]
బైరహిమీఱు బాంధవము ♦ నంతయు వీడి ధరిత్రియందు నా
ప్పారెడు తీర్థము ల్గని కృ ♦ తార్థుఁడుగాఁ జనె నంచు వెండియున్,

గీ॥ భాగవతశేఖరుం డతఁ♦డేగి యట్లు।ధీరజనభాగధేయు మై♦త్రేయుఁ గాంచి
యమ్మునీశ్వరువలనఁ ద♦త్త్వమ్ముఁ దెలిసి।కొనియెనని చెప్పితివిమాకు♦గుణధురీణ!
క॥ అమ్మునివరు నతఁ డేస్థా।నమ్మునఁ దాఁ గాంచెఁ గాంచి♦నం దత్త్వజ్ఞా
నమ్మును విదురున కాతం।డెమ్మెయి నుపదేశమిచ్చె ♦ నెఱిఁగింపఁగదే. ౮౯
గీ॥ విదురుఁ డేటికి బంధుల ♦ విడిచెఁ? దీర్థ।యాత్ర నేరీతిఁ గావించె? ♦ నమ్మునీంద్రు
కరుణ నేతత్త్వముగ్రహించె♦మరలి యెట్టు।లరుగుదెంచె? వచింపుమా♦కిఖలపునఘ! ౯౦
క॥ అని యాచందంబున నా।మ్మునినాథుఁడు సకలశాస్త్ర♦ముఖ్యార్థవిదుం
డనఘుఁడు శౌనకుఁ డడిగిన।వినిపించెను సూతుఁడంత♦వినయముగ దురక్. ౯౧
గీ॥ మీర లడిగినవిధమున ♦ మేదినీశుఁ । డాపరీక్షిన్నరేశ్వరుం ♦ డడిగె శుకుని
మునియు నాతత్త్వమెఱిఁగించె♦వినుఁడు తెల్పు।వాఁడఁ బ్రశ్నంబు దొట్టిస♦ర్వంబు మీకు.
వ॥ అని యిట్లు సూతుండు శౌనకాదిమునీంద్రుల కెఱింగించె.

ఆశ్వాసాంతము.

శా॥ ప్రారంభంబునఁ గల్గుకౌతుకము గ్రం♦థాంభోధిమధ్యంబు[illegible]
జేరన్ మీఱినసాహసం బనుచుఁ దోఁ♦చెన్ మూలభావార్థ వి
స్ఫారోత్తుంగతరంగఘాతమునకుం ♦ బాలైతి నట్లయ్యు నీ
కారుణ్యంబునఁ బారముం బడసితిం ♦ గాకుత్థ్సవంశాగ్రణీ !
ఉ॥ ఎప్పటి కప్పుడే యసువు ♦ వేగెదున ట్లుదరాంతరంబునం
జొప్పడె నామయంబు బుణ♦శుద్ధియుఁ గల్గదు గేహమందునుం
గుప్పలు వ్యాధు లిట్టి యతి ♦ ఘోరపరిస్థితులందు నెట్టులో
యిప్పటి కిట్లు ని న్గొలువ ♦ నేర్పడె భాగ్యము భక్తవత్సలా !

గద్యము:— ఇది శ్రీధనాచల రామచంద్ర చరణారవింద
సేవాసమాసాదిత శతవధానాది కవితావిచిత్ర, శ్రీవత్స
గోత్రపవిత్ర సింగరాచార్యపౌత్ర, శఠగోపాచార్య
పుత్ర, సమధిగత సకల భాగవతదాస్యానుభావ
భాగధేయ సంపన్మదుంబ సింగరాచార్య
నామధేయ ప్రణీతంబైన శ్రీ భాగవత
ద్వితీయస్కంధమునందుఁ
ప్రథమాశ్వాసము.

గీ॥ భద్రమూర్తి శ్రీధ♦నాద్రిరామునిదివ్య।పాదపద్మములకు ♦ భాగవతము
నందు నద్వితీయ ♦ మగుద్వితీయస్కంధ । మర్పితంబొనర్తు ♦ నధికభక్తి.

ఓం తత్సత్

అనుబంధము

ప్రథమ స్కంధము

(పద్యాదియందు సూచింపబడిన అంకెలకు వివరములు)

౧. జగతి...ములను—పరబ్రహ్మ మగు నారాయణునుండి యీ ప్రపంచమునకు సృష్టిస్థితిసంహారములు గలుగుచున్నవి. లేకున్న నింకొకవిధముగాఁ గలుగు టెట్లని "యతో వా ఇమాని భూతాని జాయంతే" యను నన్యథాసప్రమాణంబును "కో హ్యేవాన్యాత్ కః ప్రాణ్యాత్ య దేష ఆకాశ ఆనందో నస్యాత్" అను వ్యతిరేకప్రమాణంబును నారాయణుఁడే జగత్కారణ మని సిద్ధాంతీకరించుచున్నవి. వివిధా...భిజ్ఞుండును—అచేతనము [illegible] మునకు గేవల ముపాదానకారణమే యగును గాని నిమిత్తకారణము గా[illegible] నారాయణుఁ [illegible] గాక సృష్టి కుపయుక్తము లగు కల్యాణగుణములు గలవాఁడగుటచే [illegible] కారణము గూడ [illegible] యందుఁ దెల్పఁబడినది. స్వయం...నేడను— జగత్కారణత్వము, నిరతిశయజ్ఞానము, స్వయంప్రకాశము, [illegible] మున్నగు కల్యాణగుణములు గలవాఁడగుట వలనఁ "బరమాత్మ నిర్గుణుఁడ" నువారివాదము నిరస్తమైనది. యద్దర్శన...రీతి—సృష్టి కుపయుక్త మగు నట్టి [illegible] (ఆకాశము, తేజము, జలము, పృథివి యను పదార్థములు [illegible] నొకదానితో [illegible]) [illegible] వేదమును మొదటఁ బరమాత్మ చతుర్ముఖున [illegible] నమంతితజ్ఞాను లగు యోగులకును, వేదతత్త్వము దుర్గ్రాహ్యము గానఁ జతుర్ముఖునకు నుపదేశ మావశ్యక మనియుఁ దాత్పర్యము. ఇందు "యో బ్రహ్మాణం విదధాతి పూర్వం యో వై వేదాంశ్చ ప్రహిణోతి తస్మై" యను శ్రుతి యనుసంధేయము. దివ్యమంగళవిగ్రహసందర్శనముచేత నెవ్వనియెడల నిత్యసూరులు ముగ్ధులగుచున్నవారో యా నారాయణుఁడు చతుర్ముఖునకు వేదము నుపదేశించె నని యీపద్యపాదమునకు మఱియొకయర్థమును జెప్పఁగొనవచ్చును. "తద్విష్ణోః పరమం పదం సదా పశ్యంతి సూరయః" అను శ్రుతి యిందులకుఁ బ్రమాణము. త్రిసర్గ...మిగులు—"పరమాత్మ తేజము జలము పృథివి యను పదార్థములచేఁ గావింపఁబడినసమస్తమునందును జీవాత్మను శరీరముగాఁ గొని ప్రవేశించి నామరూపము లేర్పరచు ననునర్థముగల 'హంతాహ మిమా స్తిస్రో దేవతాః' అను శ్రుతియందుఁ ద్రివృత్కరణపూర్వక మగు ననుప్రవేశము తెలియవచ్చుటచే భగవంతుఁడు సృష్టికి లోనగుటయు దానంజేసి యనిత్యత్వాదిదోషములు గలవాఁడగుటయుఁ దటస్థించుచున్నదిగదా" యనినచోఁ ద్రివృత్కరణపూర్వకమైనయా సృష్టి భగవంతునియెడల సత్యముగాదు. అనఁగా భగవంతుని స్పృశింప నేరదు. (సృష్టికి భగవంతుఁడు లోనుగాఁ డని భావము.) ఏలయనిన నిరతిశయ మగుతనతేజోవిశేషముచే నా పరమాత్మ సమస్తదోషాంధకారమును బటాపంచలు జేయుచున్నాఁడు గాన ననిత్యత్వాది దోషగంధమైనను వ నిని స్పృశింప దని భావము. వానిగొల్తుము...హంబు—"సత్యుని" అనుదానిచే భగవంతున కనిత్యత్వాదిదోషములు లే వనియు "పరుని" అనుదానిచే నారాయణుఁడు బ్రహ్మరుద్రేంద్రాదులకన్న విలక్షణ మగు నచింత్యప్రభావము గలవాఁడనియు "పరమభక్తిధీ" యనుదానిచే ఫలాభిసంధి లేశమైనను లేని ప్రపత్తియే మోక్షోపాయ మనియు, "ప్రత్యహంబు" అనుదానిచే "ఆప్రయాణాత్ తత్రాపి హి దృష్టం" అను మీమాంసాశాస్త్రోక్తి ప్రకారముగా భగవదుపాసన మొకమాఱు గాక ప్రాణప్రయాణపర్యంతముఁ జేయవలయు ననియు, "మహిపదమున" అనుదానిచే భూమిపై జన్మించినజీవుల కింతకన్న సులభమైనతారకమార్గము లే దనియు సూచింపఁబడినది. "పరమభక్తిధీమహిపదమున" అను వాక్యమును 'పరమభక్తి' 'ధీమహిపదమున' అని రెండుపదములుగా విభజించుకొనవచ్చును. అప్పుడు లౌకికగ్రంథములయందుఁ బ్రయోగింపరానిదైనను శ్రీభాగవతము గాయత్రీమహామంత్రముతో సరియైన దని తెలియఁజేయుటకుఁ గాను దన్మంత్రమందుఁగల "ధీమహి" యనుక్రియాపద మిందుఁ బ్రయోగింపఁబడె నని యొప్పుచున్నది. ఈపద్యమునందలి విశేషము లింకను దెలియఁగోరువారు త్రిమతవ్యాఖ్యానవిశిష్ట మగు "శ్రీభాగవత ప్రథమపద్యము" అనుగ్రంథమునందుఁ జూచుకొనునది.

౨. పైపద్యమునందు భగవద్ధ్యాన మను మంగళము జేయఁబడినది. ఇఁక నీపద్యమునందును దీనితర్వాతంగలపద్యమునందును గ్రంథప్రభావము చెప్పఁబడుచున్నది. వేదమునకుఁ "గర్మకాండము, జ్ఞానకాండ

ము" అని రెండుభాగములు గలవు. వానిలోఁ బూర్వభాగ మగుకర్మకాండమందు ధర్మార్థకామములును దత్సాధనములును జెప్పఁబడినవి. జ్యోతిష్టోమాదియాగములచే నింద్రాదిదేవతల నారాధించినయెడల ధర్మార్థకామరూప మగుఫలము లభించు నని కర్మకాండము ప్రతిపాదించుచున్నది. ఇంద్రాదు లస్థిరమును స్వల్పమును నగుఫలమునే యొసఁగశక్తిగలవారు గాన వారొసఁగుఫలముగూడ నస్థిరమును స్వల్పమునే యగును గావున నట్టియస్థిరాల్పఫలప్రదాత లగునింద్రాదులయారాధనమును జెప్పెడు కర్మకాండమునకన్న శాశ్వతమును ననంతమును నగునారాయణుని యారాధనమును జెప్పుటచే శ్రీభాగవతము మిక్కిలియుత్కృష్ట మని యిందు స్పష్టీకరింపఁబడుచున్నది. వేద...గ్రంథకర్త—దీనివలన "సవలోవాచ వ్యాసః పారాశర్యః" అని మహాప్రభావసంపన్నుఁడగు వేదవ్యాసమహర్షిచే రచింపఁబడినది గానఁ దప్పక పఠింపఁదగు నని సూచింపఁబడినది. నిత్యాః స్యుః దీనివలనఁ గర్మకాండమునందుఁ జెప్పఁబడు నింద్రాదులు నిత్యులుగా రనియు శ్రీభాగవతమునందుఁ జెప్పఁబడుపరమాత్మయే నిత్యుఁడనియు, నిత్యుఁడగు నాపరమాత్మ యిచ్చుఫలముగూడ నిత్యమే యనియు భావము. తత్...వస్తు—విశదము మనఁగా గ్రంథము నందుఁ బ్రధానముగాఁ బ్రతిపాదింపఁబడువస్తువు. ఆవస్తువును ధర్మముగా నెఱుఁగునది. ధర్మము సిద్ధ మనియు సాధ్యమనియు ద్వివిధము- "యే చ వేదవిదో విప్రా యే చాధ్యాత్మవిదో జనాః తే వదంతి మహాత్మానం కృష్ణం ధర్మం సనాతనం" అని మహాభారతమున సిద్ధవస్తువునందు ధర్మశబ్దము ప్రయోగింపఁ బడినది. అలౌకికమై శ్రేయస్సాధన మగునది ధర్మమని "ద్రవ్యక్రియాగుణాదీనాం ద్రవ్యత్వం స్థాపయిష్యతే। తేషా మైంద్రియకత్వేపి న తాద్రూప్యేణ ధర్మతా" యని పెద్దలను వాడియున్నారు గాన నిందు సిద్ధధర్మము పరమాత్మ యనియు సాధ్యధర్మము భక్తి యనియు నెఱుంగునది. మఱియు దీనివలన స్వర్గాది తుచ్ఛఫలముల నిచ్చునింద్రాదులవలెఁ గాక సమస్తతాపములను బోఁగొట్టి నారాయణుఁడు (జననమరణాది పునరావృత్తిరహిత మైనశాశ్వతపరమపదమును గృపఁజేయునని తెలియుఁగునది. ఆధ్యాత్మికాధిభౌతికాధిదైవి కము లని తాపము త్రివిధము. శారీర మనియు, మానస మనియు నాధ్యాత్మికము ద్వివిధము. జ్వరాదులు శారీరములు, కామక్రోధాదులు మానసములు నని చెప్పఁబడును. శార్దూలాదులవలనను చోరాదు లవలనను గలుగునది యాధిభౌతికము. శీతవాతాదులవలనఁ గలుగునది యాధిదైవికము.— ఎంతయు...వేద లించి- దీనివలన భగవద్భక్తి కేవలకపటమును గర్మకాండప్రతిపాదితమును నగుశ్యేనయాగాద్యభిచారక ధర్మమువంటిది గా దని సూచింపబడినది. -నిర్వాణ...ధర్మము - కర్మకాండమునందు జెప్పఁబడుజ్యోతిష్టో మాదియాగములవలెఁగాక భగవద్భక్తి యనంతస్థిరఫల మొసంగునది యని చెప్పఁబడినది. మఱియు నారా యణుఁడు కర్మకాండప్రతిపాదితు లగునింద్రాదులకన్న విలక్షణుఁ డనియు, ననంతస్థిరఫలప్రదాత యని యు "నిత్యుఁడై...వస్తువు" అనువాక్యమునందుఁ జెప్పియుండు సమస్తధర్మములకన్న భక్తియే యుత్తమ మని చెప్పుటచేఁ బరమాత్మ భక్తివలనంగాక యింకొకదానివలనఁ బ్రసన్నుఁడుగాఁ డనియుఁ దెల్పఁబడి నది.- సజ్జనుఁడు- అనఁగా బ్రహ్మనిష్ఠగలమహాత్ముఁ డని యర్థము- ఏల శాస్త్రాంతరములతో - కల్పితాతిశ యము గలగ్రంథములతో లాభములే దని భావము.-అలకించినంత... వరలు-దీనివలన భగ[illegible] దేశములందు నిలువక భక్తులహృదయములందే నియమముగా నివసించుచుండు నని [illegible] భాగవత మును బఠించి భగవంతుని వశ్యునిగఁ జేసికొనునట్లు [illegible] చేసికొనఁజాల రని సారాంశము.

3 అశ్రియిం...పొందఁగాంచి- అఖిలార్థములు, సుస్తావ్యరసాజనిసములు, సమస్తవిషయములు, ధర్మార్థకామమోక్షము లనుపురుషార్థములను, దత్సాధనములను బోధించుచు ధర్మాదిఫలములను గలిగించు నది గాన వేదము కల్పవృక్షముగాను, భగవద్విషయము నే ప్రధానముగాఁ బ్రతిపాదించుటవలన వేదసా రాంశముగాన నీగ్రంథము కల్పవృక్షఫలముగాను వర్ణింపఁబడినది. దీనిచే భాగవతము వేదముల మని సూచింపబడినది. వేదకల్పవృక్షఫల మనుటచే నిది జ్ఞానకాండమునకన్నను నుత్తమ మని తెల్పఁబడినది.- శుక...జారి - శుకముఖంబునుండి - చిలుకనోటినుండి - శుకయోగిముఖమునుండి - వృక్షమునందుఁ గొమ్మల నున్నఫలము చిలుకనోటినుండి జారి సులభమగునట్లు వేదశాఖాగ్రమున నున్న భగవద్విష యము శుకయోగిముఖమునుండి సులభమయ్యె నని భావము. జారె నని చెప్పుటచే నీభాగవతఫల [illegible] ప్రయాసమునకు, [illegible] శుకునకును నిచ్చి రనియు శుకయోగిముఖమునుండి

యనఁగా నతనిశిష్యప్రశిష్యు లనెడు చిగురుటాకులనుండి ఫలమంతయు మెల్ల మెల్లగా భూమిపై జారెను గాని మీఁదినుండి యొక్కమారే పడలే దనియు, నందువలననే చితికిపోలే దనియుఁ దాత్పర్యము. చిలుకగొరికిన పండు మిక్కిలితీయనగునట్లు శుకయోగి యనుభవించుటచే నిదియు నత్యంతమధుర మైనద నియు భావము. కేవలనివృత్తిధర్మపరుం డగు శుకుం డాస్వాదించె ననుటచే శిష్టపరిగృహీత మగుటయు, నందువలననే ప్రమాణ మగుటయు, ముముక్షువులకుఁ దప్పక పఠనీయమగుటయు మొదలుగా ననేక విషయములు సూచింపఁబడినవి. అద్భుతా...నతిశయిల్లి—మోక్షమే యిందు సారాంశముగాఁ జెప్పఁబడుటచే నీగ్రంథమే వేదకల్పవృక్షఫలముగాని స్వర్గాదులను దత్సాధనములను దెల్పెడునవియు వేదపూర్వభాగ మగు కర్మకాండమునందలి యర్థమును విశదీకరించెడు కల్పసూత్రాదులు గావని తెల్పఁబడినవి - త్యజియింపఁ...బరఁగి—పదార్థము—వస్తువు, శబ్దార్థము, చూతఫలము మొదలగువానియం దుండునట్లు కల్పవృక్షమునందు విడిచిపెట్టఁదగినపదార్థమే లే దనియు నంతయుఁ ద్రావఁ దగిన రసమే యనియు నట్లే యీ పురాణమున విడచిపెట్టఁదగిన విషయమే లేదనియు నంతయు గ్రహింపఁదగినదే యనియు భావము. భవ్య...ద్రావరయ్య - ఇఁదుఁ ద్రావుఁడు ఫల మసంగతము గాన రసశబ్దంబును, జారినరసమును బానమొనర్చుటకు వీలులేదుగాన ఫలశబ్దంబును ప్రయోగింపఁ బడినవి. కేవలరసమే ఫలరూపముగానుండుటచేఁ జక్కఁగాఁ ద్రావవచ్చు నని తెల్పఁబడినది. "అహో" "భువిని" అను నీపదములచే భూలోకవాసు లలభ్యమైన యీలాభమును వదలిపెట్టుదురు నని సూచింపఁ బడినది.

. పాఠాంతరము— గీ॥ నిగమకల్పవృక్షమునందు ♦ నొగడి శుక, ముఖచ్యుతంబై సుధారస♦గర్భిత మగు, భాగవతరసఫలము మేల్ ♦ ప్రోలువలను, రసికభావుకుల్ మాటికి ♦ ద్రావుఁ డిలను.

౪. పరమపదము "దశాశ్వమేధీ పున రేతి జన్మ కృష్ణప్రణామీ నపున ర్భవాయ" యనునది యిం దనుసంధేయము

౫. ఈశ్వరచిదచిత్స్వరూపములు నారాయణునియొక్కయు, జీవులయొక్కయుఁ, బ్రకృతియొక్కయు స్వరూపములు.

౬. దాయము, ఆపద, సంసారబంధన మని భావము. ఏద-నశింపఁగా.

౭. డిందెడు...వల్పమై-దీనిచేఁ దప్పక నూరువత్సరములు జీవింతు రనునియమము లేదుగానఁ గృతయుగాదులందుఁబలె భోగానంతరమున మోక్షప్రయత్నమున కవకాశము లేనివా రనియు, మంద... భావము దీనిచే మోక్షమునకుఁ దాము పూనిన సాధనములను ముగించుటకైన శక్తిలేనివా రనియు, అతి... బుద్ధియు-దీనిచే నట్లు దీర్ఘకాలమునకుఁగాని పనికిరానిసాధనముల నవలంబింపక యల్పకాలమునఁ బనికి వచ్చు సాధనముల నవలంబింప నెంచినను దానికిఁ దగినంతబుద్ధివికాసముకూడ లేనివా రనియు-మూడు... గడుగ-దీనిచే నట్టి బుద్ధివికాస మున్నను నడుమనడుమఁ గల్గువిఘ్నములకు లొంగి తమ ప్రయత్నములను దుదముట్టకముందే త్యజింతురనియుఁ గావుననే మందభాగ్యు లనియు సూచింపఁబడినది. తఱచుగా దీని చేత "మనుష్యాణాం సహస్రేషు కశ్చి ద్యతతి సిద్ధయే" యనున ట్లెవఁడో యొకఁడు దక్క సామాన్యముగా నందరు నిట్టివారే యనియు భావము. అకటా దీనిచే శౌనకాదులకుఁ గలభూతదయ తెల్పఁబడినది.

౮. విన...రిల్లు-దీనిచేఁ గర్మల నేకవిధములుగాన వినఁదగని వని తలంపరాదు. కర్మలన్నియు స్వరూపముచేఁగాక ఫలేచ్ఛచేఁ ద్యాజ్యము లనియు, భగవదుపాసనమున కంగములుగా శక్త్యనుసార మనుష్ఠేయము లనియుఁ గావున ముముక్షువులకు వానిని వినఁదగు ననియు నెఱుంగునది.

౯. ఆత్మ...మంద-చిత్తము రాగద్వేషాదులచేఁ గలుషితము గాకుండునట్లు దీనిచే చిత్తము ప్రసన్నమగుటకు ముముక్షువులు ప్రయత్నింపవలె ననియుఁ జిత్తము ప్రసన్నమైనయెడల "ప్రసాదే సర్వ దుఃఖానాం" అనునట్లు దుఃఖములన్నియు నివర్తింపఁగా బుద్ధి నిలకడఁ జెందు ననియు భావము. అర్థాంతరము-ఆత్మ...మంద-పరమాత్మప్రసన్నుఁ డగునట్లు, దీనిచే "కి మలభ్యం భగవతి ప్రసన్నే శ్రీనికే

తనే" యని చెప్పఁబోవునట్లు పరమాత్మయే ప్రసన్నుఁడైనయెడల నేకొంతయు లేక సర్వమును సంపన్న మగుననియు భావము.

౧౦. పిమ్మట...మనోవ్యథ· ఎమ్మెయిన్-ఏవిధముచేతనైనను.

౧౧. లీల-దీనిచే భగవదవతారములు కర్మమూలకములుగా వనియు, నాత్మీయసంకల్పమూలకంబు లనియుఁ దెల్పఁబడినది

౧౨. శుకవుఁడు ఇందు "క ఇతిబ్రహ్మణో నామ ఈశోహం సర్వదేహినాం ఆవాంతవాంగే సంభూతే తస్మాత్కేశవనామవాన్" అనునది యనుసంధేయము.

౧౩. పాఠాంతరము-క॥ నరులొనరించెడు పనులే, యరుదై మాటికిని గోర్కె యగు నాలింపన్, హరిసేవయు నద్భుతమనో, హరకృత్యములందుఁ దృప్తియగు బెట్టు లికన్.

౧౪. పాఠాంతరము—చ॥ స్థిరమతిఁ గర్మబంధములఁ జిక్కక యొంటిగ సన్న్యసించి దా, నరుగవిరోగభీతి "దనయా" యని వ్యాసుఁడు పేర బిల్వఁగాఁ, దరులు ప్రతిధ్వనుల్ సలిపెఁ దన్మయతం గొని జ్ఞానశక్తిచేఁ, నిరతము సర్వభూతములఁ నిల్చిన యోగికమౌనిగొల్చెదన్—(అఖిలభూతహృదయః- అఖిలభూతానాం హృత్ అయతే గచ్ఛతి జ్ఞానద్వారా వ్యాప్నోతి-అయ గతౌ ఇతి ధాతుః) సమస్తప్రాణుల హృదయమును ధర్మభూతజ్ఞానముచే వ్యాపించువాని (౨) (భూతానాం హృదయం యస్య జ్ఞానద్వారా వ్యాప్యం) జ్ఞానద్వారా సమస్తప్రాణులహృదయ మెవనికి వ్యాపింపఁదగినదో (౩) (అఖిలభూతేషు హృదయం ధర్మభూతం జ్ఞాన మధిష్ఠాత్ర్యయస్య) సమస్తప్రాణులయందు [illegible] కలదో. వానిని హృదయ[illegible] ధర్మభూత జ్ఞానమని చెప్పఁబడెను. ధర్మభూతజ్ఞానము [illegible]ల్ల శుకుఁ డధిష్ఠాతయై యుండుటవలన నావృ[illegible]ములన్నియు "మే మే శుకులము మే మేశుకుల"మని యతనికిఁ బ్రతిధ్వనులిచ్చెనని భావము-అరుగునెడ...పిలచుచుండ-దీనిచే వ్యాసునకన్నను శుకుఁడే యతిశయితజ్ఞానవంతుఁ డని తెలియుచున్నది. తరులు తన్మయము లగుచు "ఏషోణు రాత్మా" "ఆరాగ్రమాత్రో హ్యవరోపి దృష్టః" ఇత్యాదిశ్రుతులచే జీవస్వరూపం బణువని చెప్పఁబడుటంజేసి తత్స్వరూపంబున ననేకులం దధిష్ఠించుట పొసఁగదు గావున స్వరూపముచేఁగాక ధర్మభూతజ్ఞానముచేత నే వృక్షములు శుకాధిష్ఠితంబులయ్యె నని యెఱుంగునది. ధర్మభూతజ్ఞానము సైతము ముక్తదశయందే యనంత మగునదియైనను శుకునిబ్రహ్మోపాసము పరినిష్పన్న మగుటంజేసియు ముక్తుల కలచెడి జ్ఞానసంకోచకం బైనకర్మరూపావరణంబు నివృత్తమగుటంజేసియుఁ నపరిచ్ఛిన్నం బగుధర్మభూతజ్ఞానముచే ననేకవృక్షములం దధిష్ఠించుట పొసఁగు నని యెఱుంగునది.

౧౫. దీనిచే శ్రీభాగవతపాఠకులకు శుకవ్యాసనారదులును, సరస్వతీచతుర్ముఖులును, ననిరుద్ధనరనారాయణులులను గ్రమముగా నమస్కరింపఁదగినవా రని యాచార్యపరంపర యేర్పడుచున్నది. ఇందు "యోవై భారతవర్షేస్మిన్ క్షేమాయ స్వస్తే యే నృణాం ధర్మజ్ఞానశమోపేత ఆకల్పా దాస్థిత స్తపః" అనునది యనుసంధేయము.

౧౬. వాసుదేవునిపయిన్—ఇరిదు "సర్వత్రాసౌ సమస్తంచ వస త్యత్రేతి వై యతః తతస్స వాసుదే వేతి విద్వద్భిః పరిగీయతే" అనునది యనుసంధేయము. వాసుదేవశబ్దముచే సర్వాంతరాత్మత్వసర్వాధారత్వములును, భగవచ్ఛబ్దముచే షడ్గుణసంపూర్ణత్వమును దెల్పఁబడినవి. అత్మయే నిరతిశయప్రియము గాన సర్వాంతరాత్మత్వముచే నిరతిశయప్రియత్వమును సూచింపఁబడినది.

౧౭. దీనితర్వాత "శ్రుత మప్యౌపనిషదం దూరే హరికథామృతాత్ యన్న సంతి ద్రవచ్చిత్తకంపాశ్రుపులకోద్గమాః" (శ్రు॥ ఉపనిషత్తులన్ హృదయం బొగిం గఱఁగఁగాఁ నానందబాష్పంబులుం, గనుల వెల్వడగాఁ శరీరమునఁ బుల్కల్ నిండఁగాఁ జేసెడున్, వినినంతన్ వనజాక్షుసచ్చరితముల్ వేదాంతముల్ తద్విధంబున జ్ఞానోదయమును బొనర్పవు రుచిం బట్టించి పూర్ణంబుగన్.) అనునది పెక్కుప్రతులందుఁ గానరాదు.

౧౮. ధర్మమున కర్థమే ఫలమని లౌకికులు చెప్పుచున్నారు, వారి వాదప్రకారముగనే ధర్మము స్వతఃపురుషార్థము గా దని తేలినది ఇట్లే యర్థకామాదులయందును నెఱుంగునది.

౧౯. జ్ఞానము-జీవాత్మయాథాత్మ్యము తెలియుటకు - విరక్తి- విషయాంతరముల నాసింపకుం డుట-దీనిచే భక్తియే మోక్షసాధన మనియుఁ గర్మజ్ఞానములును శమదమాదులును దదంగంబు లనియుఁ దెల్పఁబడినవి.

౨౦. ఇంచుమించుగ-దీనిచే సంపూర్ణముగా నశింప వని సూచింపఁబడినది. భగవత్ప్రాప్తి యుపే యము పొందఁ దగినది) భగవద్భక్తి యుపాయము (పొందించునది). ఈరెంటికిని గొన్ని ప్రతిబంధకములు గలవు. నిష్కామముగాఁ జేయబడిన వర్ణాశ్రమాదిధర్మములు తత్ప్రతిబంధకములను నశింపఁజేసి భక్తిగలి గించును. ఆభక్తియు తత్ప్రతిబంధకములను నశింపఁజేసి భగవత్ప్రాప్తిని గల్గించు నని భావము. భక్తి గలుగు...తెలియఁగవచ్చు.- ఇందు "భక్త్యా త్వనన్యయా శక్య అహమేవం విధోర్జున జ్ఞాతుం ద్రష్టుంచ తత్త్వేన ప్రవేష్టుంచ పరంతప!" యనునది యనుసంధేయము.

౨౧. సంశయజ్ఞాన మనియు నన్యథాజ్ఞాన మనియు విపరీతజ్ఞాన మనియు నజ్ఞానము త్రివిధము. ఒక పదార్థము గ్రహించుటలోఁ బరస్పర విరుద్ధములు తెక్కుతోఁచుట సంశయజ్ఞానము ఉదా-ఎత్తగు పదార్థమును జూచి స్థాణువా? (మొద్దా) పురుషుఁడా? యని తలంచుట ఒకపదార్థమును గ్రహించుటలో దానికి లేని మఱియొకలక్షణము నేర్పరచుట యన్యథాజ్ఞానము. ఉదా-శంఖము పచ్చనిది యనుట. ఒక పదార్థమును గ్రహించుటలో దాని నట్లే గ్రహింపక మఱియొకదానినిగా గ్రహించుట-విపరీతజ్ఞానము. ఉదా-ముత్యపుజిప్పను వెండిగా గ్రహించుట.

౨౨. ప్రాకృ...బులు - దీనిచే సత్త్వరజస్తమోగుణములు ప్రకృతికి సంబంధించినవేగాని జీవే శ్వరులకు సంబంధించినవిగా వని యర్థము.

ఏక...తెలుగుచు - స్వరూపమున మూఁడుపదార్థములయ్యును సృష్టికిఁ బూర్వము సూక్ష్మావస్థ యందు శరీరాత్మభావ[illegible]డుగనే కన్పించును.

రమే...లొప్ప-భగవంతుఁడే బ్రహ్మరుద్రు లను జీవులరూపముతోను దన సంకల్పములచే వారి నడుమ స్వస్వరూపముతోను నుండి స్థితిసంహారాదులను జేయుచు నా యా నామరూపములను ధరించు చున్నాఁడు.

అవనాదులు-భగవత్ప్రాధాన్యమును సిద్ధాంతీకరించుటకుఁగాను "అవనము" అనగా సంరక్షణమే యిందు ముందుగా గ్రహింపబడె నని తెలియుగునది.

ఆకమ... రిత్రయై-బ్రహ్మవిష్ణురుద్రులలో సత్త్వస్వరూపుఁడుగాన విష్ణుభజనము జేయువారికే "జ్ఞా నోత్పత్తి, సంసారనివృత్తి పరమపదప్రాప్తి యనుశుభములు గల్గును. సర్వకారణుఁడగుటవలనను సర్వవిలక్ష ణుండగుటవలనను, సమ్యగ్జ్ఞానప్రవర్ధకసత్వగుణప్రవర్తకుండగుటవలనను వాసుదేవునందలి భక్తియే మోక్ష మునిచ్చు నని యర్థము.

౨౩. శుభావతారములు-శుద్ధసత్త్వమయములగుటచే మంగళప్రదములగు నవతారములు తనూమయ ములు దీనిచే విష్ణుభక్తులకు దేవతాంతరములందుగాని తద్భక్తులందుఁగాని యసహనము లే దనియు, విష్ణువు నందును విష్ణుభక్తులయందును నితరులకే యసూయ యుండుననియుఁ దెల్పఁబడినది. "ప్రేతాన్ భూత గణాంశ్చాన్యే యజంతే తామసా జనాః" అనునది యిం దనుసంధేయము.

౨౪. దీనిచే విష్ణుభక్తు లనంతస్థితిఫల మగుపరమపదమును గోరుదు రనియు, దక్షిణవా రంతము గలవియు నస్థిరములైనవియు నగుస్వర్గాదులను గోరుదు రనియు సూచింపఁబడినది.

౨౫. "అహం హి సర్వయజ్ఞానాం భోక్తాచ ప్రభురేవచ న తు మా మభిజానంతి తత్త్వే నాత శ్చ్యవంతి తే" యనుగీతావాక్యముగూడ నీయర్థమునే సమర్థించుచున్నది.

౨౬. "సదేవ సోమ్యేద మగ్ర ఆసీ దేకమే వాద్వితీయం" అను శ్రుతియందు సృష్టికిఁ బూర్వ మొకవాసుదేవుఁడే యుండె ననుటచే జీవాత్మలుగాని ప్రకృతిగాని యపుడు లేనట్లేర్పడుచున్న దనరాదు అట్లుచెప్పినయెడల "ప్రకృతిం పురుషంచైవ విద్ధ్యనాదీ ఉభావపి" యను గీతావాక్యము విరోధించును గాన శరీ రశరీరులను జేర్చి యొక్కటిగా వ్యవహరించుట కలుగుటం జేసి నామరూపవిభాగము[illegible] లేనంతటి సూక్ష్మదశలో నుండుటచే నించుమించుగ లేనట్లే యున్న చిదచిత్తు లను శరీరముగాఁగలశరీరియగువాసుదేవు

డొక్కఁడే యున్నాఁ డని యిట్లు చెప్పుటచే శ్రుతిస్మృతులకు విరోధపరిహారపూర్వకముగా సమన్వయము జీవేశ్వరప్రకృతితత్త్వములు మూఁడును నిత్యము లగుటయు సిద్ధించినవి.

౨౬. భూతములు-పృథివ్యాదులు, సూక్ష్మములు-గంధాదులు, ఇంద్రియములు. జ్ఞానేంద్రియకర్మేంద్రియములు,-ఆత్మ-అంతఃకరణము.

౨౮. పదియాఱుకళలు, 11 ఇంద్రియములును,౫ భూతములును, రూపము-భగవంతునిరూపము జీవులలోఁ గూడియున్న ప్రకృతియుఁ బ్రకృతివికారము లగుమహదాదితత్త్వసమూహములు గలిసి యొకటియు శుద్ధసత్త్వమయ మగునది యొకటియు నిట్లు రెండువిధములుగా నుండును. ఈరూపములు రెండు నిందుఁ జెప్పఁబడినవి. ఇదిగాక యనుప్రవేశావతారము స్వరూపావతారము నని భగవదవతారముగూడ ద్వివిధము. ప్రకృతియందు జీవద్వారా ప్రవేశించుట ప్రవేశావతారము. స్వస్వరూపముతో నవతరించుట స్వరూపావతారము ఈరెండును సకర్మమూలకములుగావున నవతారము లనఁబడును.

౨౯. చతుర్ముఖు ననుప్రవేశావతారముగా నేరొుఱుంగునదిగాని యోగివంద్యుఁడగుటచే స్వరూపావతారమనియు భగవంతుఁడే యనియుఁ జెప్పఁదగదు. సృష్ట్యాదియందుఁగల చతుర్ముఖుడు ధ్యేయుఁ డగు నారాయణుఁ డాత్మగాఁ గలచతుర్ముఖుఁడేగాని కేవలచతుర్ముఖుఁడుగాడు. మఱియు "ఆబ్రహ్మస్తంబపర్యంతా జగదంతర్వ్యవస్థితాః ప్రాణినః కర్మజనితసంసారవశవర్తినః యత స్తతో న తే ధ్యానే ధ్యానినా ముపకారకాః అవిద్యాంతర్గతా స్సర్వే తేహి సంసారగోచరాః పశ్చా దుద్భూతబోధాస్తే ధ్యానే నైవోపకారకాః నైసర్గికో నహిబోధ స్తేషా మ ప్యస్యతో యతః" అనియు "స్వష్టిం తతః కరిష్యామి త్వా మావిశ్య ప్రజాపతే" యనియుఁ జెప్పఁబడియుండుటచేత [illegible] శరీరభూతుండును [illegible] ప్రయోజనముగా [illegible] ఇట్లు మొదలుగాఁ దెలిసికొనునది.

30. ఇందు యజ్ఞేశ్వరశబ్దమును బ్రయోగించుటవలనను, సాధుపరిత్రాణాదులు చెప్పఁబడుటవలనను వరాహావతారమును స్వరూపావతారముగా నెఱుంగునది.

3౧. అరూపుఁడు జ్ఞానస్వరూపుఁడగుటచేత నమూర్తస్వరూపుడు, రూపై-శరీరమై,

3౨. "య ఆత్మని తిష్ఠన్ య స్యాత్మా శరీరం" "యః పృథివ్యాం తిష్ఠన్ యస్య పృథివీ శరీరం" అను శ్రుతులవలన జీవాత్మకు ధార్యమైనశరీరసమూహంబునకును వానిని ధరించుచున్న జీవాత్మలకును ముఖ్యధారకుఁడు భగవంతుఁడేగానఁ బ్రకృతియు నతనికే శరీరమనియుఁ దెలియనివారు జీవాత్మ కాదని చింతురని యీ భావము.

33. అచి...గుచు-కారణావస్థయందు సూక్ష్మమైయున్నను గార్యావస్థయందు స్థూలమైయుండును గాన నచిత్తు జీవస్వరూపముగా దనియు, కార్య...గాక- కార్యావస్థయందుఁ జూడఁబడుచు "అచేతనా పదార్థాచ నిత్యా సతతవిక్రియా"యను శాస్త్రముచే వినఁబడుచునుండు ప్రకృతివలె జీవాత్మద్రవ్యమును శ్రితమును గా దనియు- అశ్యా...ర..., రాక-ఇందులకు-"అవ్యక్తోయ"యనుభగవద్గీతావాక్యము ప్రమాణమనియు భావము.

3౪. "అజాయమానో బహుధా విజాయతే" యను శ్రుతియందుఁ బుట్టువులేనివాఁ డనియుఁ, బెక్కువిధములఁ బుట్టుచున్నాఁ డనియుఁ బరస్పరవిరుద్ధముగాఁ జెప్పఁబడియున్నది దీనికి "న హింస్యాత్సర్వభూతాని" యని హింసను నిషేధించుచు "పశు మాలభేత" యని విధించువాక్యములకు విషయభేదముచేఁ బరిహారము చెప్పఁబడినట్లు కర్మాధీనమైనపుట్టువు లేనివాఁడనియు, స్వసంకల్పముచేఁ బుట్టుచున్నాఁ డనియు నిట్లు విషయభేదముచే నర్థముఁ జెప్పుకొనిన సరిపడును. ఇదియే వేదములయందువలసిన చోట్లఁ జెప్పుకొనఁ దగినదియు, "తస్యధీరాః పరిజానంతి యోనిం" "న ముహ్యే చ్ఛ్రుతయః కవిః" అను వానికి సారభూత మైనదియు నగురహస్యార్థము-వేదరహస్యము లని చెప్పుటచే భగవంతుని జగత్సృష్ట్యాది కర్మలకును జీవులకర్మలకును మిక్కిలి భేదము గల దని తెలుపఁబడినది.

3౫. జగత్సృష్ట్యాదు లచింత్యములును, దుస్సాధ్యములును నైనను భగవంతున కవి యొకవిలాసమువలె సుకరమైయుండు ననియు "లీలామాత్ర మనుటచే సుఖదుఃఖహేతువు లగుజీవులకర్మలకును భగ

వంతునికర్మలకును జాల భేదము గల దనియు, సృష్ట్యాదికర్మలను జెప్పుటచే నవి యనల్పములును జీవకర్మ ల్పములును నని తెలుటంజేసి భగవత్కర్మలను జీవకర్మలును భిన్నము లనియుఁ దెలియుచున్నది. కావున జన్మభేదమును బట్టియుఁ, గర్మభేదమునుబట్టియు జీవబ్రహ్మలకు భేదము స్పష్టము.

౩౬. ఇందు "భక్త్యా త్వనన్యయా" యనుభగవద్గీతావాక్య మనుసంధేయము.

౩౭. సమదర్శనుఁడు-జీవేశ్వరప్రకృతు లనుమూఁడుతత్త్వములలోఁ బ్రకృతిని దేవమనుష్యాదిశరీరములు గలదానినిగాను, జీవులను జ్ఞానైకాకారులుగను, ఈశ్వరు నన్నింటిలోఁ బ్రవేశించి సత్యజ్ఞానాదికల్యాణగుణములు గలవానినిగాను సమముగాఁ జూచువాఁడు. "విద్యావినయసంపన్నే బ్రాహ్మణే గవి హస్తిని, శునిచైవ శ్వపాకేచ పండితా స్సమదర్శినః-అని భగవద్గీతయందు దీసమదర్శిత్వమే చెప్పఁబడినది.-భేదా...ర్పక-నారాయణుఁ డాత్మగాలేని స్వతంత్రపదార్థముగల దను భేదము ననుసంధింపక (అనఁగా సర్వము నారాయణాత్మకముగా ననుసంధించె నని భావము) నిర్వికల్పుఁడై- ఆత్మయందు దేవత్వమనుష్యత్వాదుల నారోపించుటలేనివాఁడై-జాగరూకుఁడై-"యా నిశా సర్వభూతానాం తస్యాం జాగర్తి సంయమీ"(ఏయధ్యాత్మవిషయ మెల్లరకు రాత్రివలె నప్రకాశమైయుండునో యందు ముని మేలుకొనియున్నాఁడు, అనఁగా నాధ్యాత్మికవిషయ మతనికిఁ బ్రకాశముఁ గొల్పు నని భావము) అని గీతలలోఁ జెప్పఁబడినట్లు చక్కఁగా నధ్యాత్మరహస్యమంతయుఁ దెలిసినవాఁ డని యర్థము—కేవలుండై-సామాన్యుఁడా ?

౩౮. పాదపద్మప్రభవులు-శూద్రులు,- ద్విజా(...)యులు-త్రైవర్ణికులయ్యును బతితు లగువారు,-భద్రము-శ్రేయస్సు,-తలపోప్ప-సంకల్పము గలుగఁగా-

౩౯. హస్త...జేయక-కమలమువంటితనహస్తములందుఁ జక్కఁగాఁ బ్రకాశించుచున్న మహతియనువీణయొక్క- ధ్వనివలనఁగల్గినవియు, తీయనివియు మంచువలెఁ జల్లనివియు నగుపల్కులు భగవత్కథలమహిమను దెల్పఁగా-(భగవదవతారగాథలను వీణచే సందఁ బల్కుచుకొనుచు వచ్చె నని భావము) భక్తి...సమ్మాని-భక్తివిషయమైనజ్ఞానమం దతఁ డధికుఁడుగాన నెల్లరు నతని నాదరింతు రని భావము. భక్తియోగమం దెడతెగనిగౌరవముగలవాఁడని శబ్దార్థము. జితాభిమాని-జయింపఁ బడినయభిమానులుగలవాఁడు (అనఁగా సంసారమే గొప్పది యని భావించి దానియం దభిమానము గల్గి వర్తించువారిని దనబోధముచే నిరభిమానులనుగావించు నని భావము.) సుకవీణాపాని-నారదుఁడు- విజ్ఞానియై-విజ్ఞానము గలవాఁడై. అనఁగా భూతభవిష్యద్వర్తమానములయందు జరుగుసంగతిం దెలిసినవాఁడుగాన వ్యాసుని హృదయసంతాప మెఱింగియే నారదుండు వచ్చె నని యెఱుంగునది.

౪౦. గుణా...క్తులు-ప్రకృతిగుణము లగుసత్త్వరజస్తమస్సులవలనఁ గల్గు రాగాదులయం దనురాగముగలవారు. నిజాత్మరూపము-ఆత్మ భగవంతునకు ధార్యమైయుండు ననుజ్ఞానము. అర్థకామములు హేయములు గానఁ బురుషార్థములుగావు. భగవద్గుణానుభవరూపమోక్షమే పరమపురుషార్థము. భగవద్విలాసముల నెఱింగి భజించుటయే దానికి సాధనము. ఇట్లొకగొప్పగ్రంథముద్వారా బోధింపు మని భావము.

౪౧. "నహి కళ్యాణకృ త్కశ్చి ద్దుర్గతిం తాత గచ్ఛతి, శుచీనాం శ్రీమతాం గేహే యోగభ్రష్టోభిజాయతే అథవా యోగినామేవ కులే భవతి ధీమతాం" అనుగీతావాక్య మిం దనుసంధేయము.

౪౨. రస...పుఁడు-రసో వై సః...భవతి- అనుశ్రుత్యనుసారముగా నిరతిశయానందాత్మక మగు రసమే స్వరూపముగాఁగలఁవాఁడు. పూర్వ...స్మృతి-"తత్ర తం బుద్ధి...కురునందన"యనుగీతావాక్య మిం దనుసంధేయము. పూర్వజన్మప్రపత్తి యనఁగాఁ గ్రిందటిజన్మమందు భగవంతునియందు రక్షకత్వబుద్ధితో భావించి చేసిన భక్తివిశేషము.

౪౩. నాచే వర్ణింపఁదగినభగవద్గుణము లెట్టి వనినచో నవి యనంతములు గాన సమగ్రముగా నేను జెప్పుటకున్ను నీవు వినుటకును జాలము. అయినను సంగ్రహముగాఁ జెప్పెద విను మని "జన్మ...కర్మల్" సృష్టిస్థితిసంహారములు, విశ్వంబయ్యు-దీనిచే "సర్వం ఖ ల్విదం బ్రహ్మ తజ్జలా నితి శాంత ఉపాసీత" యను శ్రుతివాక్య మిం దనుసంధేయము. సృష్టికారణత్వము చెప్పఁబడుటచేఁ బరమాత్మయే ప్రపంచముగ నుపా

దాననిమిత్తకారణము లనియు నాయుభయవిధకారణత్వమునకుఁ దగినసర్వజ్ఞత్వసర్వశక్తిత్వాదులు గలవాఁ డగుటయుఁ జెప్పఁబడినది. స్థితికారణత్వముఁ జెప్పుటచే సర్వాంతరాత్మత్వముఁ జిదచిద్విశిష్టత్వము ప్రపంచశరీరకత్వము, తద్విలక్షణత్వమును జెప్పఁబడినవి. సంహారకారణత్వముఁ జెప్పుటచే నుపాస్యత్వము మోక్షప్రదత్వము మున్నగా ననంతకల్యాణగుణములు జెప్పఁబడినవి. కావున నిత్యాదిగుణములను వర్ణింతుమని భావము.

౪౪. ప్రకృతి-అనాదిమూలప్రకృతి-"తథ స్యారేషు నేమి రర్పితా, నాభా వరా అర్పితా, ఏవ మే వైతా భూతమాత్రాః ప్రజ్ఞామాత్రా స్వర్పితాః ప్రజ్ఞామాత్రాః ప్రాణే ర్పితాః" అనుశ్రుతియు, "జీవభూతాం మహాబాహో యయేదం ధార్యతే జగత్" అను భగవద్గీతయు నిందులకుఁ బ్రమాణముగా నెఱుంగునది.

౪౫. ప్రధానము- ప్రకృతి. తత్పదంబు-ఆ వాసుదేవుని పరమపదమును దీనిచే నర్థపంచకజ్ఞానము నుపదేశించి రని సారాంశము. అర్థపంచక మనఁగా స్వస్వరూప-పరస్వరూప- పురుషార్థస్వరూప- ఉపాయస్వరూప-విరోధిస్వరూపము లను నైదింటిని దెలిసికొనుట. వీనివిశేషములు శ్రీమల్లోకాచార్యప్రణీత మగు నర్థపంచకగ్రంథమునఁ జూచుకొనునది.

౪౬. "ధర్మేణ పాప మపనుదతి" - "అవిద్యయా మృత్యుం తీర్త్వా" ఇత్యాదిశ్రుతులవలనను, "యజ్ఞదానతపఃకర్మ పావనాని మనీషిణాం" ఇత్యాదిస్మృతులవలనను, ఫలాభిసంధిరహితముగా వర్ణాశ్రమ ధర్మముల నాచరించినచో భక్తిప్రతిబంధక [illegible] పాపములను నశింపఁజేసి యాధర్మములు భక్తిని గల్గించి తామూలమున నాధ్యాత్మికాధిభౌతికాధిదైవికము లను తాపత్రయమును నివర్తింపఁజేయు ననియు సూచింపఁబడెను.

౪౭. దీనికి "భక్త్యా త్వనన్యయా...జ్ఞాతుం ద్రష్టుంచ" అనుగీతావాక్యము ప్రమాణము. "ద్రష్టుం" అనుదానిచే భక్తికి దర్శనసమానాకారత్వము చెప్పఁబడె నని యెఱుంగునది.

౪౮. హరి...నట్లు - "యత్కరోషి...మదర్పణం" అని గీతయందుఁ జెప్పినట్లు, హరి...ధ్యానించుచుక్ - నామములను బొగడుచు గుణములను ధ్యానించుచుండె రని క్రమము తెలియునది. దీనిచే భక్తి గల్గుటకును భగవంతుఁడు సంతోషించుటకును కేవలము కర్మాచరణమేగాక తన్నామస్తుతియు తద్గుణధ్యానమును జేయవలె నని తెల్పఁబడినది.

౪౯. ప్రణవము - ఓంకారము. ఓం అనఁగా బ్రహ్మము. "ఓం తత్సదితి నిర్దేశో బ్రహ్మణ స్త్రివిధ స్స్మృతః" అని, ఓం - తత్ - సత్ - అను పదములు బ్రహ్మను నిర్దేశించుచున్న వని గీతాప్రమాణము గలదు. పరమాత్మ కల్యాణగుణవిశిష్టుఁ డని తెల్పుచున్న "ఓం" ఇత్యాదిపదములచేతఁ బరమాత్మ సగుణుఁడేయనుట సిద్ధాంతము. "అవ రక్షణాదిషు" అనుధాతువువలన నిష్పన్న మగుచున్న దనియు నకారోకారమకారములు గలసి యాశబ్దస్వరూప మేర్పడిన దనియు నిట్లు "ఓం" అను శబ్దము రెండు విధములుగా వివక్షింపఁబడినది. అందు మొదటిదానివలన సర్వరక్షకత్వమును రెండవ దానివలన సర్వకారణత్వసర్వశేషిత్వములును సూచింపఁబడుచున్నది. ఇట్లు రెండువిధములచే సిద్ధించిన "ఓం" అనుశబ్దముచే బ్రహ్మము చెప్పఁబడుచున్నది. స్వరూపస్వభావములచేఁ బరమాత్ముని కల్యాణగుణము లనంతము లగుటయు గొప్పతనములేనివానికిని గొప్పతనము నావహింపఁజేయఁజాలు సామర్థ్యము గలిగియుండుటయు బ్రహ్మశబ్దమున కర్థముగా నెఱుంగునది.

౫౦. సమ్యగ్దర్శనుఁడు - "జ్ఞానీ త్వాత్మైవ మే మతం" అని భగవద్గీతయందుఁ జెప్పఁబడిన యధికారి యితఁడే యని యెఱుంగునది.

౫౧. దీనిచేతఁ బాపరూప మగునాధ్యాత్మికాదితాపత్రయముచే మాటిమాటికిఁ బీడింపఁబడుచుండువారి కట్టి తాపములు మఱియొకదానిచే నశింప వనియు, నీ భాగవతపఠనపాఠనశ్రవణాదులచేఁ దప్పక నశించు ననియు సిద్ధించుచున్నది.

౫౨. ఆత్మ...బొల్చు - అంతరాత్మయై జీవాత్మయందుండు శ్రీహరిని.

౫౩. వాక్కుల...వాని - ఇందులకు "యతో వాచో నివర్తంతే అప్రాప్య మనసాసహ" యను శ్రుతివాక్యము ప్రమాణము.

౫౪. కర్మసమితి - పుణ్యపాపరూపకర్మసమూహము దీనిచే భగవద్దర్శనమునకుఁ బుణ్యపాపకర్మములు ప్రతిబంధకములుగాన నవి తొలఁగకపోవుటచే (దేహావసానమునఁగాని యవి తొలఁగవుగనుక) నారదున కిప్పుడు భగవద్దర్శనము గాలే దని భావము. తద్వశమునన్ - ఆకర్మలవశమునందు.

౫౫. ఈశరీరమును విసర్జించి ప్రతిబంధములన్నియు నశించుటచేఁ గల్పాంతరమునం దుత్తమ శరీరముతోఁ గూడి నాకు భక్తుఁడవై యుందు వని యర్థము.

౫౬. గాత్రలు...విశ్వాత్మకునకు - ఇందులకు "ఆకాశశరీరం బ్రహ్మ" అను శ్రుతి ప్రమాణము.

౫౭. రిపులకు - కామక్రోధలోభమోహమదమాత్సర్యము లను శత్రువులకు, తన్మహిత...విశ్రాంతులు - ఆ భగవంతునిగొప్పప్రభావము గలయాటలు (అనఁగా భగవత్కృపచే నారదునకుఁ జింతలు వాసి యాటలు గలిగె నని యర్థము.

౫౮. గుణ...శరీరమంచు - సత్త్వరజస్తమోగుణపరిణామానురూప మగుశరీర మని జీవుఁడు భావించుచున్నాఁ డని యెఱుంగునది.

౫౯. భయము-రా నున్నదుఃఖమును గాంచి కలిగెడుప్రతికూలజ్ఞానము. శోకము - బాహ్యక్లేశము. దుఃఖము - ఆంతరక్లేశము మోహము - ఆత్మ గానిదాని నాత్మనుగాఁ దలంచుట (తనదిగానిదానిని తనది గాఁ దలంచుట.) "అనాత్మన్యాత్మబుద్ధిర్యా అస్వే స్వ మితి యా మతిః" అనునది యిందులకుఁ బ్రమాణము.

౬౦. "తన్నిత్యా...మతియుక్, - తద్భక్త...భావంబును." అను నీ రెండువాక్యములవలన ననుభావ్యము లగుభగవద్గుణములు వేదాంతములవలనఁ దెలియుచున్నను "స్వాధ్యాయా ద్యోగ మాసీత యోగాత్స్వాధ్యాయనాన్ భవేత్" అను వాక్యానుసారముగా భగవద్గుణములను బ్రతిపాదించెడు ప్రబంధము నవశ్యము పఠింపవలయు నని యేర్పడుటవలనను యిం దంతటను భగవద్గుణములే ప్రతిపాదింపఁ బడుటవలనను, భగవంతునియవతారములు, నవతారగుణములు, విభూతులును భక్తులు భక్తులగుణములును ననుభవింపఁ దగినవౌటవలనను వేదాంతములవలనఁ దెలియఁబడనివియు వేదాంతములవలనఁ దెలియఁబడిన వానికన్న నతిశయముగలవియు నగు భగవద్గుణములును భగవద్భక్తులగుణములును నిందు విశేషించి తెలియఁ బడుటవలనను, దీనిని శుకుఁ డధ్యయనముఁ జేసె నని భావము. దీనిచే వేదాంతములకన్న శ్రీ భాగవతము ప్రశస్తమైన దని సూచింపఁబడినది.

౬౧ ఇందుఁ బ్రధానముగాఁ బరీక్షిన్మహారాజు జన్మకర్మములును, వాని కుపోద్ఘాతముగాఁ బాండవులచరిత్రమును, బ్రసక్తానుప్రసక్తముగాఁ గృష్ణకథయును జెప్పబడును గావున నీ ప్రథమస్కంధమునం దయిదవ దక్కినపదునొకండుస్కంధముల కుపోద్ఘాతముగా నెఱుంగునది.

౬౨. ఇండ్లయందుఁ జిచ్చుఁబెట్టువాఁడు (1) అన్నమునందు విషముఁ బెట్టువాఁడు (2) శస్త్రముచే నిష్కారణముగా నిరపరాధులను జంపువాఁడు (3) పరద్రవ్యము నపహరించువాఁడు (4) ఇతరుల భూముల నాక్రమించువాఁడు (5) పరభార్యల నపహరించువాఁడు (6) ఈ యార్గురు నాతతాయు లని చెప్పఁబడుదురు. "అగ్నిదో గరదశ్చైవ శస్త్రపాణి ర్ధనాపహః క్షేత్రదారాపహర్తాచ షడేతే హ్యాతతాయినః" అనునది యిందులకుఁ బ్రమాణము.

౬౩. సకలలో...చుందువీవు - దీనిచే సకలలోకములకు సౌఖ్యముఁ జేయువాఁడవు గాన లోకోపద్రవకర మైనయాతేజస్సును హరింపుమనియు, ఆశ్రి...శాలివీవు - దీనిచే "బాహూ రాజన్యః కృతః" అనుపురుషసూక్తప్రకారముగా రాజులపుట్టుక కారణ మగుబాహువులు గలవాఁడవు గాన భక్తుల కభయప్రదానముఁ జేయఁజాలుదు వనియు "అద్వంతఘవు" -ఁ ఈశితవ్య పదార్థ మేదే [illegible] చిన నందఱు నీశ్వరులే యగుదురుగాన నట్లుగాక యితరులకుఁ గల్గనిధర్మములతోఁ గూడియుండుటచే నఖిలంబునకు నీవే యీశ్వరుండ వనియు నీశ్వరశబ్దము నీయందేగాని యితరులయందుఁ జెల్లదనియు, అఖి...బగుదు వీవు - దీనిచే వేదాంతములయందు సర్వజగత్కారణముగాఁ జెప్పబడుపరబ్రహ్మము నీవే యనియు, సకల...డనుచు - దీనిచే "యః సర్వేషు భూతేషు తిష్ఠన్" [illegible] యను నిరుక్తి చెప్పిన సర్వాంతరాత్మయు సర్వనియామకుఁడును సర్వాధారుఁడును నగుటయుఁ జెప్పఁబడినది.

౧౪. చేతనా.. ధరుఁడవు - దీనిచే "అపరేయం...జగత్" అని గీతలోఁ జెప్పబడినట్లు చేతనాచేతనాత్మకమైనదియు, భూమి...అష్టధా - యనునట్లచేతనమైనదియు నగు ప్రకృతికన్న వేఱైనవాఁడనియు, జ్ఞాన...నలరుదీవు - నిత్యావిర్భావముగల్గి పరిచ్ఛేదము లేనిధర్మభూతజ్ఞానముచేత నుభయవిధ ప్రకృతిధర్మములను నశింపఁజేసి పరిశుద్ధస్వరూపముతో నీవు ప్రకాశింతు వనియు జీవుఁ డట్లుగాక కర్మప్రాప్య మైనసంకుచితజ్ఞానముగలవాఁ డగుటచే నాప్రకృతిధర్మములను నశింపఁజేయఁజాలక దేహాత్మభ్రమాదికమును దనయం దారోపించుకొనుచున్నాఁ డనియు నిందుఁ దెల్పఁబడినది.

౧౫. అఖిలంబు...ఎసఁగుచుందు - దీనిచే "స్వే మహిమ్ని ప్రతిష్ఠితః" యనునట్లు నీవ సర్వాధారుఁడవు. నీ కింకొకరియాధారము లేదు. సర్వాంతరాత్మవై యుండియు వానిధర్మములచే స్పృశింపఁబడక సర్వనియామకుఁడవై యుభయవిధప్రకృతికన్నఁ బరుఁడవై యుందువుగాన నాతేజస్సెదిగొ దాని నుపశమింపఁజేయుట యెట్లో నీకే తెలియు ననియు సూచితము - దేహాత్మభ్రమము - దేహమునే యాత్మగా (జీవునిగా) భ్రమించుట - ఆదిశబ్దముచేత స్వతంత్రాత్మభ్రమమును జెప్పుకొనవలయును, స్వతంత్రాత్మభ్రమ మనఁగా జీవుఁడు స్వతంత్రుఁ డని భ్రమించుట - ప్రధానకార్యములు ప్రకృతిచేఁ గల్గు భ్రమాదులు.

౧౬. "ఆతతాయిన మాయాంతం హన్యా దే వావిచారయన్" అనునది యిందులకుఁ బ్రమాణము.

౧౭. "రాజభి ర్ధృతదండాస్తు కృత్వా పాపాని మానవాః విధూతకల్మషా యాంతి స్వర్గం సుకృతినో యథా" యనునది యిందులకుఁ బ్రమాణము.

౧౮. ఎరవు - భేదము, ఓటు - [illegible]

౧౯. విపుల...మణికి - విస్తారములైనవియు నశ్వత్థామకు రహస్యములైనవియు నగుప్రయోజనములకుఁ జింతామణివంటిదానిని, అనఁగా నశ్వత్థామకుఁ దెలియరాని యనేకప్రయోజనముల నాశిరోమణి యతని కప్పుడును జింతామణివలె సమకూర్చుచున్న దని భావము. కేశపాశముతోఁగూడ శిరోమణిని గోయుట శిరచ్ఛేదనమువంటిదేగావునను, మణిని ద్రొక్కి స్నానముఁజేయుట శిరమును ద్రొక్కి స్నానమాడుటవంటిదేగావునను, ద్రౌపదియెదుటఁ జేసినప్రతిజ్ఞయు, భీమునివాదమును, - ప్రాణహానిఁ జేయకపోవుటచే ద్రౌపదియభీష్టంబును, బ్రాహ్మణుండైనను దగినశిక్షను గావించి లోకమున నీతిఁ నిలఁబఱచిన శ్రీకృష్ణుని సమ్మతియు, నర్జునునిచే నెరవేర్పఁబడె నని యెఱుంగునది. గురుపుత్రుఁడంతటి మహావీరుఁ డశ్వత్థామయే బ్రహ్మాస్త్రము మొదలుగా నప్రతిహతము లైనయనేకదివ్యాస్త్రములు గలవాఁడయ్యు శిరశ్ఛేదనమువంటిశిక్షకుఁ బాత్రుఁ డయ్యె నని చెప్పఁబడుటచే నెంతటివారును బరుల నన్యాయముగా హింసింపఁదగ దనియు, నట్లు హింసించినయెడలఁ దగినశిక్ష ననుభవింపక తప్ప దనియు నీతి యుపదేశింపఁబడినది.

౨౦. కేశపాశము గోయఁబడుటచేఁ దలగొఱుగఁబడుటయు మణిని దీసికొనుటయు ధన మపహరింపఁబడుటయు, శిబిరమునుండి తఱుముటచే స్థానభ్రష్టత్వము నొందింపఁబడుటయు ననుమూఁడుశిక్షలను నశ్వత్థామకుఁ జేయఁబడె నని దీనివలన సూచింపఁబడినది.

౨౧. ఉదరము-గర్భము, గర్భస్థశిశు వని లాక్షణికార్థము.

౨౨. దీనిచే బ్రహ్మాస్త్రమునకు లోకచక్రముచేతనే భంగము గల దనియుఁ జక్రమునకు దేనిచేతను లే దనియుఁ దెల్పఁబడినది.

౨౩. ప్రయాణోన్ముఖుఁ డైనశ్రీకృష్ణునివిరహము నోర్వఁజాలక మరలింపఁ దలఁచి లోకములో సాధారణముగా నించుక మంచిగుణములు గలపురుషుఁడే తన్నాశ్రయించినవారిని విడచుట కుత్సహింపఁడుగదా! యట్టిచో సమస్తకల్యాణగుణపరిపూర్ణుఁడ వైననీవు కేవల మనన్యాశ్రయులమై నిన్నాశ్రయించి యున్న మమ్మెట్లు విడిచిపోయెద వని విన్నవించుచుఁ గుంతీదేవి యనితరసాధారణధర్మములతో స్తుతించుచున్నది.

౨౪. సమస్త...రారుచుందువో. దీనిచే సాంఖ్యోక్తపురుషుఁడుగాఁ డని సూచితము.

౨౫. పాశాం-తెలియఁగ వీలుగాక గణుతింపఁ బ్రధానమునందు స్థిరముం జెలఁగుట-చెలంపల...ంచుచు-దీనిచే బ్రహ్మరుద్రాదుల యీశ్వరత్వము సాపేక్ష మనియుఁ బరమపురుషు నీశ్వరత్వము నిరపేక్షమగుటచేఁ దద్విలక్షణమనియుఁ దెలియునది. ఇందువలన "యచ్చ కించిత్...స్థితః" యనుశ్రుతి

వ్యాఖ్యానము చేయఁబడినది. దీనిచే దేవాదిదేవుఁ డను దేవతావిశేషము సిద్ధించినది. "తెలియఁగ నీలుగాక"- వెలుపల నిలిచియున్నను గానరానివాఁ డనియుఁ బ్రకృతివలెఁ దెలియఁబడువాఁడును గానఁబడువాఁడును గాకపోవుటచేఁ దద్విలక్షణుఁ డనియు నర్థము. మాయ-ప్రకృతి-భక్తి...పొల్చెడునీవు-ప్రకృత్యంతర్గతుఁడై యుండుటచేఁ దెలియనివారియింద్రియములకుఁ గానరాఁ డనియు నుపాసకు లగువారికి ప్రకృతి శరీరుఁ డని నిన్ను దెలిసికొందురనియుఁ గాన వారియింద్రియములకుఁ గానఁబడుదువనియు భావము.

౨౬. దీనిచేఁ బరమాత్మ భక్తియోగమునఁ బరిశుద్ధచిత్తు లగువారికే గానఁబడునుగాని యన్యులకుఁ గానఁబడఁ డనుట సిద్ధించినది. అట్లే "నచక్షుషా పశ్యతి కశ్చనైనం" "న మాంసచక్షు రభివీక్షతే తం"- "దృశ్యతే త్వగ్ర్యయా బుద్ధ్యా సూక్ష్మయా సూక్ష్మదర్శిభిః"-"హృదా మనీషా మనసాభిక్లృప్తో య ఏనం విదు రమృతాస్తే భవంతి" యని శ్రుతియుఁ జెప్పుచున్నది. దీనిచే వివిధవికారములఁ బొందుచున్న ప్రకృతినే యజ్ఞులు తెలిసికొందురుగాని పరమపురుషుని దెలిసికొనలే రని తెలియుచున్నది. లోకములో నొక నటుఁడు తననాట్యమున కనుకూలము లగునామరూపములతో వ్యవహరించునప్పు డది [illegible] వానిని నటునిగాఁ దెలిసికొనఁజాలక యతని రామునిగనో యేసోమునిగనో తలంచున ట్లాశ్రితవాత్సల్యముచే రామకృష్ణాద్యవతారము లెత్తినభగవంతుని, భగవంతునిగా నెఱుంగఁజాలక సామాన్యమానవునిగా నజ్ఞుఁడు తలంచుచున్నాఁ డనియుఁ బ్రాజ్ఞుఁడు నటునిఁజూచి "యితఁడు వేషధారియేగాని రాముఁడును సోముఁడును గాఁ"డని తెలిసికొనునట్లు జ్ఞాని యగువాఁడు రామకృష్ణాదిమనుష్యరూపములలో నున్న భగవంతుని లీలావతారధారి యగుభగవంతుఁడేగాని సామాన్యమనుష్యుఁడుగాఁ డని తెలిసికొను నని తాత్పర్యము.

౨౮. దీనిచే భగవంతుఁడు స్వార్థమునం దపేక్ష లేకయే యితరులదుఃఖమును దొలఁగించుదయామయుఁ డనియు, నాశ్రితులయనిష్టములం బరిహరించువాఁ డనియు, నెక్కువతక్కువలఁ జూడక తన్నాశ్రయించినంతమాత్రమున నే వారియెడలఁ బక్షపాతముగల్గి యుండువాఁ డనియుఁ జెప్పఁబడినది.

౨౭. పాఠాంతరము - సీ॥ అన్నంబులో హాలాహలమును గల్పించి, భీమునిచేతఁదినిపించునపుడు। కొడుకులతో నేనకుగుల్ల వెట్టి నిద్రింపఁ, గాంక్షించి లక్కయిల్ గాల్చునపుడు। అతిభయంకరరూపులై హిడింబాదులు, ద్వంద్వయుద్ధమునకై వచ్చునపుడు। దుష్టసత్త్వాకీర్ణదుర్గమారణ్యభూములయందు వగలచేఁ జొగులునపుడు గీ॥ యుద్ధయుద్ధంబునం బ్రతియోధవీరు, లస్త్రశస్త్రంబు లూని పోరాడునపుడు, ద్రోణిబ్రహ్మాస్త్ర ముగ్రతం దాకునపుడు। గాచితివి మమ్ము సిగవ్రావు గందకుండ.

౨౯. అరిషట్కము-కామక్రోధలోభమోహమదమాత్సర్యము లనునాఱుగురుశత్రులు. షడూర్ములు ఆకలి, దప్పి, శోకము, మోహము, ముసలితనము, మృత్యువు, ననునాఱు. నిజా - భూమివి-స్వానుభవమున నను మంచిస్థానభూతుఁడవు-మోక్షదాతవు-ప్రకృతిసంబంధమునుండి విడుదలయొసంగువాఁడవు. ఇందుఁ బరమపురుషుఁడు-"గుణ...పెన్న డు॥" అనుదానిచే గుణత్రయకారణ మగుప్రకృతికన్న విలక్షణుఁడనియు "ఉద్దామ...డవు" అనుదానిచేతను "మోక్షదాతవు" అనుదానిచేతను నూర్మిషట్కరహితులయ్యును బరానుభవపరులును మోక్షప్రదానమున కసమర్థులును నగు ముక్తనిత్యజీవులకన్న విలక్షణుఁ డనియును జెప్పఁబడినది.

౩౦. సమప్రవృత్తితో-దీనిచేఁ గాలశరీరకుఁ డగు పరమాత్మకు పక్షపాతము నిర్దయ యొందదైన ప్రాకృతదుర్గుణంబుల్లే వనియు-ఓలి...భూతాళికి-దీనిచే వట్టివైషమ్యాదితహితుండైనను దమతమకర్మానుసారముగా నాయాజీవు లనుభవించుసుఖదుఃఖములకు నిమిత్తముగా మాత్ర ముండుననియు; -బ్రహ్మ...గొని-దీనిచే నట్టిపరమాత్మ నారాయణుఁడేగాని బ్రహ్మరుద్రాదులుగారనియు, కాలము నీశరీరముగ-దీనిచేఁ గాలశరీరకుఁ డగుభగవంతునకుఁ దజితరులకందఱకుఁ గల్గి చునట్లు కాలము జననమరణాదులను గల్గింపఁజాలదనియు భావము.

౩౧. ప్రీతి...నుందువు - దీనిచే మనుష్యచేష్టల ననుకరించుటమాత్రమే చెప్పవలెఁగాని [illegible]ముల భగవంతునిచేష్టలు మనుష్యచేష్టలే యని చెప్పరాదు. అట్లు చెప్పినచో "జన్మకర్మచ మే దివ్యం" అను గీతాశాస్త్రము విరోధించును.

౩౨. తిర్యగ్భేదములు - వరాహాదులు, - మునీంద్రులు- భార్గవాత్రేయ[illegible]

రాఘవయాదవాదులు, - జలజంతువులు - మత్స్యకూర్మాదులు, - అనాది... కర్మము - అనాదియైనప్రాచీన కర్మసంబంధముచేఁ బొందబడు బుద్ధులవలనఁ జేయబడుచుండు క్రియ, అనఁగా స్వేచ్ఛచేతనే భగవంతుని జన్మకర్మము లేర్పడె నని భావము.

౭౩.

౭౪. "శౌర్యం...పలాయనం" - "ధర్మాత్మ బుద్ధి...నవిద్యతే" యను భగవద్గీతావాక్య - లిందులకుఁ బ్రమాణ మని తెలియునది.

౭౫. వర్ణాశ్రమధర్మానుష్ఠానముచేఁ బాపమును బరిహరించుకొనవలయు ననుటకు "ధర్మేణ పాప మపనుదతి"-"అవిద్యయా మృత్యుం తీర్త్వా" ఇత్యాదిశ్రుతులు తెలియుంగునది.

౭౬. దీనిచేఁ గర్మమును మఱియొక కర్మముచేఁ బాపుకొనుట యయుక్త మని భావము.

౭౭. ఇందుఁ జెప్పఁబడినగుణములు గలవాఁడుగాన భగవంతునకు వైషమ్యాదులు లేవనియుఁ దద్గుణ రహితులకే యుండుననియు భావము.

౭౮. నేత్రగోచరుఁడై యున్నవాఁడే గాన ధ్యానగోచరుఁడుగూడఁ గావలయు నను నభిప్రాయముతోఁ గాని రెండుభుజములతో ధ్యానగోచరుఁడుగావలయు ననిగాని యుండున్నవారికెల్ల రెండుభుజములతోఁ గానఁబడుచున్నను దనకు నాల్గుభుజములతో నేత్రగోచరుఁడగుచుండుటచే నట్లే ధ్యానగోచరుఁడుగూడఁ గావలయు ననిగాని "చతుర్భుజుఁడు"-"ధ్యానమునందు నిల్చుతఁడా"-అను పదములు ప్రయోగింపఁబడె ననియెఱుంగునది.

౭౯. దీనికి "క్షితిభర పహరోపితుం [illegible] త విమమహా మునుప్రీత్యా ర్తిహాంఘ్రిం హృది పరిరభ్య జహామి మర్త్యనీడం" అనునది మూలము. ఇది వ్యాఖ్యానవిశిష్టప్రతిలోఁ దక్కఁ దక్కినవానిలోఁ గానరాదు. భీష్ముఁడు పదనొకండు శ్లోకములతో శ్రీకృష్ణుని స్తుతించె నని శ్రీవీరరాఘవాచార్యులవారు తమయవతారికలో వ్రాసిరిగాని యం దీశ్లోకమును వారివ్యాఖ్యానమును గానవచ్చుట లేదు. ఇది వారికి లభించి యుండినట్లును వారు వ్యాఖ్యానమునుగూడఁ జేసినట్లును బ్రకృతమునం దేకారణముననో శ్లోకవ్యాఖ్యానములు రెండును గతించినట్లు సంశయము గల్గుచున్నది. ప్రక్షిప్త మని త్రోసివేయక విచారించుట యుత్తమము.

పాఠాంతరము—సీ॥ గగనంబునం దుండు ♦ కాలంబునందు నేకస్వరూపంబునఁ ♦ గానవచ్చి
సలిలాగులనువోఁచు ♦ సమయంబునందు నానారూపములతోఁ గ ♦ నంగఁబడుచుఁ
దజ్జలగతములై ♦ తనరు న్యూనాధికత్వాది దోషములచే ♦ నంటఁబడక
యుండునూర్యుఁడువోలె ♦ నొక్కఁడయ్యును నానిర్మించి వానిక న్మనురూపముగ జీవు
గీ॥ లందు నంతరాత్మ ♦ యై చొచ్చి నానాత్వ । మంది వ్యాప్యదోష ♦ మందకుండు
నట్టికృష్ణ మోహ ♦ మఖిలంబుఁ దొలఁగఁగా । నిపుడ పొంది సుఖింతుఁగాక॥

౮౦. వ్యాధులు-శరీరరోగములు, ఆధులు-మనోరోగములు.

౮౧. ఇందు-"స దేవ...వాద్వితీయం" అనుశ్రుతి యనుసంధేయము.

౮౨. ఇందు-"బహు...యేయ"-"అనేన...వ్యాకరవాణి" - "తస్య హవా...ఋగ్వేదః"- "యో బ్రహ్మాణం...తస్మై"-యనుశ్రుతు లనుసంధేయములు.

౮౩. అజన్యము-దోషము లేనిది.

౮౪. పాఠాంతరము - విరచితపుష్పవాటులను ♦ వీడు తగుం గమలాకరం బనన్.

౮౫. సూర్యచంద్రులిద్దఱొక్కచో నుండరుగా ననిది యభూతోపమాలంకారము. వీకాలమునందేనా రుండుట తటస్థించెనేని యెట్టిసౌందర్యము గనంబడునో యట్టిసౌందర్య మప్పుడప్పురకాంతయందుఁ గానవచ్చె నని భావము. దీనిచే శ్రీకృష్ణునిసౌందర్యము నిరతిశయమును నద్వితీయమును ననితరలభ్యంబును నైన దని తెల్పఁబడినది.

౮౬. క్షీరము-దీనివలనఁ జీరము నుండి దేహముచే లేచి రనియు, స్వాశయంబు-దీనివలనఁ దమయంతఃకరణమునుండి యాత్మచే లేచి రనియు నెఱుంగునది. కృష్ణునితోఁ దమకంతఃకరణపూర్వ్య వ్యవధానముఁ

గూడ సహింపలేకున్నవా రని భావము. వ్రతకర్శను-వ్రతమనఁగా నాటలాడుట, శరీరము నలంకరించుకొనుట, గుంపులోఁ జేరి వేడుకలం జూచుట, పరిహాసము లాడుట, పరగృహముల కరుగుట మొదలగు వాని పరిత్యాగము. ఇందులకు-"శ్లో॥ క్రీడా శరీరసంస్కారం సమాజోత్సవదర్శనం హాస్యం పరగృహేయానం త్యజేత్ ప్రోషితభర్తృకా" యను యాజ్ఞవల్క్యస్మృతి ప్రమాణము. ఇట్టి వ్రతనియమములు గలవారైనను వానిని విడిచిరేమి రనిగాని వ్రతము సమాప్తముగాక పూర్వమే లేచి రనిగాని యూహింపఁగునది. సిగ్గుచే...కంచి-క్రీఁగంటిచూపులతో దానే చూచుచుండిరి గాన సిగ్గుచేఁ గన్నులు మూసికొని రనియు నవనతముఖులై రనియు [illegible] - స్వాశయము...పీఠము - భర్తృసమాగమము లభింపదంచే [illegible] చేయఁబడువ్రతమును, భర్తను జూచుటకును [illegible] శరీరమును వదలి లేచి [illegible] రని భావము. (వీరరాఘవీయాను [illegible] గమనమునకుఁగాను ప్రారంభింపఁబడినవిగాన నాభగవంతుఁడు వచ్చుటచేత [illegible] ప్రాప్తిఁ జెందినట్లే యనితరు నింక ననవసరము లనియు భావించి వ్రత[illegible] రని భావము—(చంద్రికానుసారము)

౯౭. శరీరముచే రహస్యముగాఁ గౌఁగిలింపఁ దగును గానఁ బ్రత్యక్షముగా నట్లు చేయక ప్రద్యుమ్నాది కుమారుల ద్వారమునఁ గౌఁగిలించుకొని రనునభిప్రాయముతో "కన్న...మునను" అనునదియుఁ, గన్నులచేతను మనస్సుచేతను బ్రత్యక్షముగానే కౌఁగిలించుకొని రను నభిప్రాయముతో "గనులచే నంతరాత్మతో" అనునదియుఁ బ్రయోగింపబడినవి—(వీరరాఘవీయానుసారము)—భర్తను జూడకముందు బుద్ధిచేతను, జూచినపిమ్మటఁ గన్నులచేతను, భర్తసమీపించినప్పుడు కొడుకుల నెత్తుకొని భర్తనాలింగనముఁ జేయుచున్నట్లు నటించుచు స్వయముగాను గౌఁగిలించుకొని రనియు, నందుల కగాధప్రేమముగలవారగుటయే కారణ మనియు భావము—(శ్రీధరీయానుసారము)

౯౮. పరీక్షిన్మహారాజు జన్మకర్మము లిదివరకే (అట్టి మహా-౪౮, శ్లో॥ ౭-మొదలుకొని యనిన విని ౪౮-శ్లో॥ ౧౩ వఱకు) ప్రశ్నింపఁబడినవి. వానిని జెప్పుటకే పైప్రస్తావనమంతయుఁ జరిగినది. (రాజ్యపాలనంబు-౪,౧౨-శ్లో॥ ౧) అను ప్రకృతప్రశ్నమున కింతవరకుఁ బ్రత్యుత్తరము రాలేదు. మరల నింతలోనే యట్లు ప్రశ్నించుట కవకాశము లేదు. అయినను పైపద్యముచే నడుగఁబడినదియు రాజ్యపాలనానంతరమునకు సంబంధించినదియు నగు ధర్మరాజు వృత్తాంతము పరీక్షిత్తు నిర్మించినమీఁద నేర్పడినదిగానే దానినే విననెంచి ప్రకృతమున (తనయుఁడ-౫,౭-శ్లో॥ ౧౪) యనుపద్యము మొదలుకొని క్లుప్తముగను నసంపూర్ణముగను జెప్పఁబడిన యావిషయమునే సవిస్తారముగఁ దెల్పు మని సూతుని గూర్చి శౌనకుఁ డడుగుచున్నాఁ డను సంగతి తెలియుచున్నది.

౯౯. ఇందుఁ బరీక్షిజ్జన్మవృత్తాంతమే ప్రధానముగాఁ బ్రశ్నింపఁబడుచున్నదిగాని కర్మాదివృత్తాంతము గాదు. అవి ధర్మరాజురాజ్యపాలనమునకుఁ బిమ్మటివగుటచే దానిని విన్నపిదపనే విశేషించి యడుగఁ దగినవి. అయినను జననకాలమందలి జాతకమువలన జన్మవృత్తాంతముతోఁగూడఁ గర్మాదివృత్తాంతములను సామాన్యముగాఁ దెలియవచ్చు ననియు నందువలననే ముందుముందు జాతకముమూలమున నాకర్మాదివృత్తాంతములును బ్రదర్శింపఁబడు ననియు తెలియుచున్నది.

౧౦౦. ఇరదు బ్రహ్మాస్త్రమును గదచేతను, అధ్యా(౭)లోఁ జక్రముచేతను భగవంతుఁడు శమింపఁ జేసినట్లు గానంబడుచున్నది ఇది విచారణీయము.

౧౦౧. అశ్వమేధము బ్రహ్మహత్యాదిదోషహార మనుటకు "తరతి తరతి బ్రహ్మహత్యాం యోఽశ్వమేధేన యజతే" యనుశ్రుతిప్రమాణము అశ్వమేధము నిరతిశయపుణ్యస్వరూపమనుటకు "బ్రహ్మహత్యాశ్వమేధాభ్యాం నాపరం పుణ్యపాపయోః" అనునది ప్రమాణము.

౧౦౨. జాగరూకుఁడై - మంత్రతంత్రద్రవ్యాదులలో నేలోపము వచ్చునో యని భయపడుచు జాగ్రత్తతో నుండె నని భావము.

౧౦౩. ఇందు "యే నాశ్రుతం శ్రుతం భవ త్యమతం మత మవిజ్ఞాతం విజ్ఞాతం" "ఆత్మని ఖల్వరే దృష్టే శ్రుతే మతే విదితే ఇదం సర్వం విజ్ఞాతం భవతి" యనుశ్రుతు లిం దనుసంధేయములు.

౧౦౪. దీనితర్వాత "స సంయునక్తి భూతాని సఏవ వియునక్తిచ" యను నొక యర్ధశ్లోకము గలదు. శ్రీవీరరాఘవాచార్యులవారు దీనికి వ్యాఖ్యానముఁజేయలేదు కారణ మూహ్యము-ఇందులకు పద్యము-
క॥ యోగేశ్వరేశ్వరుఁడు హరి। బాగుగ యోజింప నొక్క ♦ పర్యాయము సం।
యోగంబు నొక్కమాఱు వి।యోగంబును గూర్చుచుండు ♦ నొగి జీవులకున్.

౧౦౫. సత్త్వాది...నగుచు-పరమాత్మయుఁ బ్రపంచమును శరీరాత్మభావముచే నొకటియు స్వరూపముచే భిన్నమనియుఁ దెల్పఁబడుటచే స్వరూపైక్యవాదులవాక్యము నిరస్తము

౧౦౬. అడవియందున్నను గృహమునందున్నను నంతటను హరియే గతియగుఁడు గాన "గృహమున నా కెట్లో జీవనము జరుగును. అడవిలో వా రెట్లు జీవింతు" రని విచారించు టనవసర మని భావము.

౧౦౭. వసుదేవునితమ్ములు-దేవభాగుఁడు, దేవశ్రవుఁడు, ఆనకుఁడు, సంజయుఁడు, శ్యామకుఁడు, కంకుఁడు, శమీకుఁడు, వత్సకుఁడు, వృకుఁడు అనువారు తొమ్మండుగురు.

౧౦౮. వసుదేవునిభార్యలు దేవకి, శ్రుతదేవ, శాంతిదేవ, యుపదేవ, శ్రీదేవ, దేవరక్షిత, సహదేవ యనువారేడ్గురు.

౧౦౯. సుధర్మ-దేవసభ.

౧౧౦. ఈకథను సమగ్రముగా నెఱుంగఁదలఁచువారు భారతారణ్యపర్వంబునం జదువుకొనునది.

౧౧౧. "య ఆత్మదా బలదా" "ఏకో బహూనాం యో విదధాతి కామాన్" అనుశ్రుతి యిందులకుఁ బ్రమాణము.

౧౧౨. శ్రీకృష్ణుఁడు యాదవులకంటె విలక్షణుఁ డని యెఱుంగక వారివంటివాఁడే యని తలంచువార్లు మందబుద్ధు లనియు భగవంతుఁడు భూభారహరణార్థము మనుష్యశరీరమును ధరించె ననియుఁ దీనిచే దెల్పఁబడినది. (శ్రీధరీయానుసారము) ఱజుఁడు భగవంతునకుఁ జీవులకుఁబలెఁ గర్మాధీన మైనజన్మము లే దనియు స్వేచ్ఛామాత్రమున నే దేహమును బరిగ్రహించి పరిత్యజించు ననియుఁ దీనిచే సూచితము-యముము...కపుడు- నిఖిలజగత్కారణభూతుఁ డగుసర్వేశ్వరునకు శరీరపరిగ్రహంబుచే హర్షంబును దత్పరిత్యాగంబుచేఁ గ్లేశంబును లేవు. కర్మచేఁగాక స్వేచ్ఛచే నేర్పడుటవలన నా రెండును భగవంతునకు సమానములే. (చంద్రికానుసారము) "భగవంతుఁడు తనమనుష్యశరీరముతోడనే నిజలోకమున కరిగెనా? లేక దానిని బరిత్యజించి యరిగెనా?" యని శౌనకాదులకు సందేహము గలిగిన దెలిపి సూతుఁడు తన యభిప్రాయము నెఱింగించుచున్నాఁడు. అసాధారణము లగుచతుర్భుజాదులతోఁ గూడిన తనదివ్యమంగళ విగ్రహముతో నవతరించి దేవకీవసుదేవుల ప్రార్థనముచే భూభారమును హరించుటకుఁ బరిగ్రహించిన మనుష్యశరీరమును విడచి తనయొప్పటి యసాధారణశరీరముతోడనే యరిగె నని యర్థము. భూభారహరణకార్య మేర్పడినదిగాన నా కార్యము ముగియువరకు మనుష్యశరీరమును ధరించి పిమ్మట స్వశరీరముతో నేగె నని భావము "మనుష్యశరీరముతో నేల పోలే" దను ప్రశ్నమున కిందు దృష్టాంతపూర్వకముగా సమాధానము చెప్పఁబడినది. కంటకముగల పురుషుడు తనకంటకమును దీసికొనువరకు మఱియొక కంటకమును గొని కార్యము ముగిసినపిమ్మట నా రెండుకంటకములను విడచునట్లే పరమాత్మయుఁ దుంపఁ దగినదుష్టుల శరీరమును, దుంచుటకు సాధన మైన(అనఁగాఁ దనచేఁ బరిగ్రహింపఁబడిన) మనుష్యశరీరమును రెండును విడిచివెట్టుచుండు సమానములే. అవసరము తీరువఱకుఁ గదా మనుష్యశరీరము ధరింపఁదగినది. "రెండు నీశ్వరున కొకటే" అనుటచే భగవంతుఁడు దుష్టశరీరములయందు సైత మంతర్యామియై ప్రవేశించి నియమించు ననియు నాశరీరంబులును బరమాత్మకు సంబంధించినవే యనియు సూచితము. ఈ భయకంటకములయందుఁ గంటకత్వ మెట్లు సాధారణమో యట్లే దుష్టశరీరంబులును దనచేఁ బరిగ్రహింపఁబడు మనుష్యాది శరీరంబులును భగవంతునకు సమానశరీరములే యగు నిట్లు కంటకదృష్టాంతముచేత సూచింపఁబడినది (వీరరాఘవీయానుసారము).

౧౧౩. పాఠాంతరము - సీ॥ ధారుణీశ్వరుఁ డంత ♦ గారణంబగుట వాగ్వ్యాపారముల మనంబునందు నిల్పి ప్రాణవశంగత ♦ వ్యాపారము గుఁగాన నా మనంబును బ్రాణ♦మందు నిల్పి యుచ్ఛ్వాస నిశ్వాసరహిత మగునట్లుమునం, బ్రాణంబును నపానంబునందు నిల్పి। తన్మూలకంబయి ♦ తనరుచుండెడుఁ.

గాన, నయ్యాహ్వానముప్పత్త్యవందు నిల్పి గీ॥ యనిశమును హేతుభూతంబులగుటఁజేసి । యట్టిప్పత్త్య వృత్ భూతములందు, నిల్పి । రైదుభూతంబులను మూఁటియందు మూఁటి । నల్లమూలప్రకృతితత్త్వమందునిల్పి" గీ॥ ప్రకృతిబంధమంతయుఁ గర్మపరవశుఁడయి। తెలఁగుజీవున కగుననిజీవుఁ దెల్పు । దవ్య యుండును బ్రహ్మశబ్దాభిధేయుఁ। డైనహరికధీనుండనియరసె నృపుఁడు.— ధారు...మనమందునిల్పి - వాగ్వ్యాపారములు మనఃపూర్వము లనుటకు "మనఃపూర్వో వాగుత్తరః బుద్ధి యనసా ధ్యాయతి త ద్వాచా వదతి" యనుశ్రుతియు, యుచ్ఛ్వా...సహానమందునిల్పి.- ప్రాణము మనస్సునకుఁ గారణ మను టకు "వాఙ్మనసి సంపద్యతే. మనః ప్రాణే ప్రాణ స్తేజసి" యనుశ్రుతియు, తన్మాత్ర...వృత్త్యవందు నిల్పి - దీనిచే సువ్యాఖ్యాన... నిర్బంధ... ప్రాణము సహానమునందు నిల్పె నని సూ చితము - అనిశ...భూతములందు నిల్పి - పృథివి - జలము - తేజము - వాయువు - ఆకాశము - అను పంచ...ందు నిల్పి, - అయిదు...నిల్పి - పంచభూతములను (అనఁగా, పంచీకరణమును విడిచి) ...ములందు (అనఁగా త్రివృత్కరణమునందు) నిల్పి యీ మూఁడు... (త్రివృత్కరణ మును) గారణకళయందు (అనఁగా సృష్టికాలమందుగాక సృష్టికిఁబూర్వమందున్న కేవలకారణదశయందలి) ప్రకృతిచేఁ గలసికొనువిధము ననుసంధించె నని భావము - ప్రకృతి...నృపుఁడు - కర్మపారవశ్యము కలిగించే ప్రకృతిని విడిచి పరిశుద్ధ మగుజీవాత్మస్వరూపము సిద్ధించునట్లు తలంచెననియు "య ఆత్మని తిష్ఠన్" ఇత్యాదిశ్రుతులయందుఁ జెప్పఁబడినట్లు వస్తు పరమాత్మసత్తాధీనమ గుటవలనను జీవుఁ డాపరమాత్మకు శేష భూతుఁ డగుటవలనను, నాధారభూతుఁడును శేషియు నగునాపరమాత్మయం దాధేయముగను దన్ను, శేషముగను సమర్పించుకొనె నని భావము. తనశేషత్వాదిధర్మములను దెలిసికొనకపోవుటచేత నాచరించెడు విపరీతధర్మానుష్ఠానమువలన నేఁగదా జీవునకు సంసారబంధము సంప్రాప్తించుట.

(ఈ పద్యమును దీనివివరణములను మందిరికావ్యాఖ్యానము ననుసరించి వ్రాయఁబడినవి).

౧౧౪. సురయాగార్థంబు - దేవతలయజ్ఞపదార్థమును (హవిర్భాగమును)

౧౧౫. అవగీర్ణము— పొగడఁబడినది.

౧౧౬. పాఠాంతరము— మ॥ భగవద్వర్తనకీర్తనాంఘ్రియుగసేవాధర్మముల్ వైళమే భగవ త్ప్రీతిఘటింపఁజేయు ననుచుఁ బాపానుభావంబు లాఁకుగిదిఁ వే ఫల మీయఁజాల వనుచుఁ భంజింపఁడసౌఖ్యం గలిం బ్రతుకఁ డేఁడు మరంద మాని పువుఁ దెరిం వంజోనిభృంగంబనఁ - దీనిచేఁ గృతయుగాదుల భగవత్సేవాదికర్మలు చాల విలంబముగా ఫలమిచ్చుననియుఁ బాపకర్మలు వెంటనే ఫల మిచ్చుననియుఁ గలియం దట్లుగాక భగవత్సేవాది సత్కర్మలు వెంటనేఫలమిచ్చుననియు, బాపకర్మలు విలంబముగా ఫలమిచ్చుననియు సూచింపఁబడినది. విరవిర-తెరిల్పుటయం దగుధ్వన్యనుకరణము.

౧౧౭. విలోమజాతి-బ్రాహ్మణియందు క్షత్రియునకుఁ గల్గినజాతి. వ్యాహరింపఁగవచ్చు-చెప్ప వచ్చును. వ్యాహారము-మాట.

౧౧౮. అగ్నికి సర్వవస్తువులను దహించెడుశక్తి గల్గినట్లు నిజనామోచ్చారకుల దుష్కృతత్వాది దోషములను దొలఁగించుశక్తి సర్వేశ్వరునకుఁ గల దని భావము శ్రుతులచేత-"సత్యం జ్ఞాన మనంతం బ్రహ్మ" ఇత్యాదిశ్రుతులచేత.

౧౧౯. భాగవతాపచార మనర్థావహముగానఁ బ్రమాదమున నట్లొనర్చినవాఁడు పరమాత్ముని గూర్చి క్షమాప్రార్థన మొనర్పవలె ననియు భగవదపచారము క్షమాప్రార్థనాదులచేఁ బాపుకొనవచ్చునుగాని భాగవతాపచార మట్టిదిగా దనియు భాగవతోత్తములచేతనే నివారింపఁదగిన దనియు నపరాధులయపరాధ ములను మన్నించెడుదయామయులే భాగవతోత్తము లనియు దీనిచే సూచింపఁబడినది.

౧౨౦. ఐహికాముష్మికములు-భూలోక స్వర్గలోకములు.

౧౨౧. ఏర్పడ మ్రొక్కి— వెండటు సుమూహము నుద్దేశించి మ్రొక్కి— ననియు... ప్రత్యేక ప్రత్యేకముగా మ్రొక్కి— ననియు భావము.

౧౨౨. నిగ్రహము-పట్టుదల, పూనిక.

అనుబంధము.

ద్వితీయస్కంధము.

౧. దీనిచే "బహుశాఖా హ్యనంతాశ్చ బుద్ధయోఽవ్యవసాయినాం" అనునట్లు సాంసారికఫలసాధనంబులన తమ లగుటయుఁ దారతమ్యంబును దెల్పఁబడినది.

౨. దీనిచే "కర్తవ్యవిపర్యయంబుఁ గరుణ దెల్పుమీ" అను ప్రశ్నమునకు సమాధానము చెప్పఁబడినది.

3. అంతర్యామియై:—ఇందు "అంతః ప్రవిష్టః శాస్తా జనానాం సర్వాత్మా" అను శ్రుతి యనుసంధేయము. అనన్యా...చెప్పఁబడుచు-ఇందు "తత్ర ప్రత్యక్షపరార్థోక్తి పరిభాషా సమన్వితః శబ్దోఽయం నోపచారేణ హ్యన్యత్ర హ్యుపచారతః" అను స్మృతి యనుసంధేయము

౪. అంతమందు-మరణసమయమందు, కర్మజ్ఞానయోగములచే భగవదుపాసనమును లభించి దానిచే నంతమందు నారాయణస్మరణము సంపాదింపవలె నని యర్థము.

౫. దీనిచే "దేని జపింపఁగా నలరుము...చెందుముక్తి" అను ప్రశ్నమునకుఁ బ్రత్యుత్తరము చెప్పఁబడినది. "ఆత్మా వారే ద్రష్టవ్యః శ్రోతవ్యో మంతవ్యో నిదిధ్యాసితవ్యః" "తమేవైకం జానథ ఆత్మానమన్యా వాచో విముంచథ" యను శ్రుతు లిం దనుసంధేయములు. మఱియు శారీరకశాస్త్రప్రతిజ్ఞాపరమైన "అథాతో బ్రహ్మజిజ్ఞాసా" యను ప్రథమసూత్రార్థ మిందుఁ బ్రతిపాదింపఁబడె నని తోఁచుచున్నది.

౬. నిగమ...విడిచిపుచ్చి-దీనిచేఁ గామ్యకర్మలను మాత్రమే విడువవలయు ననియు నావశ్యకము లైన పంచమహాయజ్ఞాద్యనుష్ఠానరూపవిధులను గాని నిషిద్ధము లైన కళంజభక్షణాదినిషేధములను గాని విడువఁ దగ దని తెల్పఁబడినది. "సర్వాపేక్షా చ యజ్ఞాదిశ్రుతే రశ్వవత్" "తమేతం వేదానువచనేన బ్రాహ్మణా వివిదిషంతి" "క్రియావా నేష బ్రహ్మవిదాం వరిష్ఠః" "నావిరతో దుశ్చరితా న్నాశాంతో నాసమాహితః" ఇత్యాదివాక్యములు శాస్త్రవిహితములును నావశ్యకములును నగువిధినిషేధముల ననుసరింపనియెడల భగవదుపాసనము నిర్వర్తించుట యసంభవ మని ప్రతిపాదించుచున్నవి. మఱియు "తస్మా ద్బ్రాహ్మణః పాండిత్యం నిర్విద్య బాల్యేన తిష్ఠాసేత్" "బాల్యంచ పాండిత్యంచ నిర్విద్యాథ మునిః" అను శ్రుతియందు బాలునికామచారాదికర్మలు విద్వాంసున కుపాదేయములుగాఁ జెప్పఁబడిన వని చెప్పఁగూడదు. "అనావిష్కుర్వ న్నన్వయాత్" అను నధికరణమునందు స్వమాహాత్మ్యము వెల్లడిగాకుండునట్లు చేయుబాలునికర్మలే విద్వాంసున కుపాదేయములుగాని కామచారాదులుగా వని సిద్ధాంతీకరింపఁబడి యున్నది. ఉపాసనావంతుఁ డుపాసింపఁదగిన బ్రహ్మతత్త్వము పరిశుద్ధంబును బహిర్గ్రాహ్యంబు నని యెఱింగి యుపాసనమును లభించి స్వభావమును వెల్లడిచేయకుండునట్టి కర్మలు గావింపవలయు నని సూత్రార్థము.

౭. భగవం...బడియుండుఁ జేసియు-దీనికి మూలమైన చతుశ్శ్లోకీభాగవతమును జతుర్ముఖునకు నారాయణుఁ డుపదేశించె నని దీనిచే సూచింపఁబడినది వ్యాసముని కలియుగాదియందు-వ్యాసావతార[illegible]ము [illegible]ంతమునకు సమకాలీన మని ప్రసిద్ధము.

౮. స్వరూపముం గని-స్వరూపమును దలంచుకొని యని భావము.

౯. దీనిచే వైరాగ్యవిధానము బోధింపబడినది. "యమ, నియమ, ఆసన, ప్రాణాయామ, ప్రత్యాహార, ధ్యాన, ధారణ, సమాధు లష్టాంగము లని చెప్పఁబడును. ఇం దీపద్యముచే "యమము" చెప్పఁబడినది.

౧౦. ఈపద్యము మొదలుకొని "ధారణారూఢలబ్ధి" అనుపద్యమువఱకు నష్టాంగయోగము సంగ్రహముగాఁ జెప్పఁబడినది ఇందు "జితేంద్రియుండు" అనుదానిచేత బ్రహ్మచర్యాదినియమము చెప్పఁబడినది.

౧౧. దీనిచే స్నానాదినియమమును నాసననియమమును జెప్పఁబడినది. ఋజుకాయత్వము స్వస్తికాసనత్వము, మున్నగువాని నతిక్రమింపక యుపదేశింపవలయు ననియు సూచింపఁబడినది.

౧౨. వీనిచేఁ బ్రాణాయామము చెప్పఁబడినది.

౧౩. దీనిచే నింద్రియప్రత్యాహారము చెప్పఁబడినది.

౧౪. వీనిచే ధ్యానధారణసమాధులు తెల్పఁబడినవి. శుభాశ్రయ మగుభగవద్రూపమందు మనం బును నిల్పుట ధారణ మనియు, తద్రూపంబును మాటిమాటికిఁ జింతించుట ధ్యాన, మనియు సజాతీయ జ్ఞానము నేమాత్రము విడువకుండుట సమాధి యనియు భేదము తెలియంగునది.

౧౫. ఆనందమున లీనుఁ డగుటచే నితర మేదియు స్మరించుటయు వీక్షించుటయు సంభవింప దని తాత్పర్యము.

౧౬. హరిపాదభక్తి "ప్రీతిపూర్వ మనుధ్యానం భక్తి రిత్యభిధీయతే" యనునది యిం దనుసం ధేయము.

౧౭. ఇట్లష్టాంగయోగమును సంగ్రహముగాఁ జెప్పిన విని యెండియు సవిస్తరంబుగ విన నెంచి యడుగుచుండె నను సంగతి తెలియవలయును.

౧౮. పరమ...నందు-"ఏకం వా సంయోగ రూపచోదనాఖ్యావిశేషాత్" "నానాశబ్దాదిభేదాత్" ఇత్యాదిన్యాయము ననుసరించి యుపాస్యము లగుబ్రహ్మస్వరూపములు పెక్కు లగుటచే నుపాసనంబులు పెక్కులుగా వున ముందుగా సర్వజగచ్ఛరీరుఁ డైనపరమాత్మయుపాసనము చెప్పఁబడుచుండె నని యెఱుం గునది.

౧౯. అశ్వతరి-ముగగాడిదకును నాడు గుఱ్ఱమునకును బుట్టినది.

౨౦. ఈవిదితా...యయ్యదియుక్-సర్వంబును దచ్ఛరీరాంతర్భూతమై యుండె నని భావము.

౨౧. ఇట్లు దృష్టంబులును...ప్రకాశించుచుండు-దీనిచే "దృశ్యతే శ్రూయతేపివా" అను శ్రుత్యర్థము చెప్పఁబడినది.

౨౨. వైరాజపురుషునిగూర్చినధారణను దెల్పి ముముక్షువున కుపాస్యం బగురూపంబును దదుపాస నునకుఁ గల్గు నర్చిరాదిమార్గంబును దెల్ప నెంచి పూర్వోక్తం బైనయాధారణామాహాత్మ్యంబునే విశేషించి తెల్పుచున్నాఁ డను సంగతి తెలియంగునది.

౨౩. దీనిచేఁ బ్రపంచమను శరీరముగాఁ గలిగి తదాశ్రయుఁడై యున్నభగవంతుని ధ్యానించుట వలనఁ జతుర్ముఖునకు సృష్టిసామర్థ్యము గలె నని తెల్పఁబడినది

౨౪. ఉత్తరీయములుగా...వంత యేల-"దిక్పాలాదే సతి కిం దుకూలైః" అనిమూలము. దిగంబ రుఁడు గాఁగూడదా ? దుకూలము లేందుల కని భావము-కాని "అపవిత్రకరో నగ్నః" యనుస్మృతియందు నగ్నుఁ డపవిత్రకరుఁ డని చెప్పఁబడియుండుటంజేసి కర్మాచరణమున కనర్హుండగుటవలనను మోక్షార్థికిఁగూడ నావశ్యకము లైనకర్మ లనుష్ఠింపఁదగిన వగుటవలనను బైవాక్యమున కిట్లర్థముఁ జెప్పఁదగదు. కావున నుత్తరీయమునకు దిక్కు లుండఁగా దుకూలప్రయత్న మనవసర మని యిట్లర్థముఁ జెప్పకొనవలయును.

౨౫. ప్రాదేశమాత్రుఁడై హృదయాంతఃప్రదేశమునకు సంబంధించిన శరీరపరిమాణముగలవాఁడై—"యస్త్వేత మేవం ప్రాదేశమాత్ర మభివిమాన మాత్మానం వైశ్వానర ముపాస్తే" యనుశ్రుతియందుఁ బ్రాదేశపరిమితుండైనను ముపాసకానుగ్రహముకొఱ కుపాసనాప్రదేశమునకు సంబంధించినంత శరీరపరిమితి గలవాఁ డని చెప్పఁబడుటవలనను, హృదయకమల మంగుష్ఠమాత్రమగుటవలనను, హృదయాంతఃప్రదేశము నకు సంబంధించినంత శరీరపరిణామము గలవాఁ డని యర్థముఁ జెప్పకొనునది. దీనిచేఁ దర్జన్యంగుష్ఠవిస్తా రము ప్రాదేశ మనియు నంతియపరిమితి గలవాఁడనియు నర్థముఁ జెప్పుట యయుక్త మని యెఱుం గునది

౨౬. మెల్లగాఁ జేర్పవలె-సుషుమ్నమార్గమునుండి యాసకవిఘ్నములఁ బోవుట సంభవించునుగావున మెల్లగాఁ జేర్పవలె నని చెప్పఁబడినది- స్థానసప్తకము- 1 ముఖము, 2 చెవులు- 2 కన్నులు 2 నాసారంధ్రములు-

౨౭. ఏమానదివ్యశరీరప్రకాశంబుల కరుగువాఁడు ఘు లనూ స్మరంధ్రయాత్మకం బైనలింగదేహంబు తోడనే పోవు ననియుం బరమపదమునకుఁ బోవువారు కొందఱు స్థూలశరీరమునకు దహనం ద్యజింతు రని

[illegible]

౨౮. చతుర్ముఖస్థానమందును దుఃఖనివృత్తికి హేతువులేదు. ఆలోకమున కరిగినరాజొకఁడు తిరిగి భూలోకమునకు వచ్చి ప్రతిదినమును దనశవమునే భక్షించుట ప్రసిద్ధము. మోక్షమును బొందఁగల మను నిశ్చయ ముండుటవలనఁ జతుర్ముఖలోకమందలి యోగులకుఁ బునరావృత్తిభయము లే దనరాదు. భూలోకమునందలియోగులకును, నట్టినిశ్చయమే యుండుటవలన వారికిఁగూడ నట్టిభయము లేదనవచ్చును. అట్లైన నింక నుభయలోకంబులకును విశేష మేమి గలదు? "ఆబ్రహ్మభువనా ల్లోకాః పున రావర్తినోఽర్జున!" యని భగవద్గీతయుఁ జెప్పుచున్నది. చతుర్ముఖలోకము నిత్యము గాదని "రెండుపరార్థంబులు వర" కనుపద్యము చే నిందును సూచింపఁబడినది.

౨౯. ఇందలియానందపరమాత్మశబ్దములచే "ఆత్మన ఆకాశ స్సంభూతః" "ఆనందో బ్రహ్మేతి వ్యజానాత్" అనునుపక్రమోపసంహారములయందలి రెండువాక్యములును స్మరింపఁబడినవి.

౩౦. "ఆలోడ్య సర్వశాస్త్రాణి విచార్యచ పునఃపునః ఇద మేకం సునిష్పన్నం ధ్యేయో నారాయణ స్సదా" యనునది యిం దనుసంధేయము.

౩౧. అనురాగము - మోక్షానందము, నిరతిశయానందమయుం డగుపరమపురుషు ననుభవించుటచే, గలిగినదియు, సర్వావస్థలయందు నుచితింపఁబడనిదియు నగుశేషశేషత్వైకస్వరూప మైనయనురాగ మని తాత్పర్యము.

౩౨. ఉపాయసప్తకము-1 వివేకము. (ఉల్లిపాయ మొద లగుజాతిదుష్టపదార్థములచేతను ఛండాలాన్నము మొద లగునాశ్రయదుష్టపదార్థములచేతను, వెంట్రుక మొద లగునిమిత్త [illegible] దూషితముగాని యాహారముచే శరీరశుద్ధిం జేసికొనుట) 2 విమోకము (కామాదులను [illegible]) 3 అభ్యాసము (ధ్యేయమును మాటిమాటికి ధ్యానించుట) 4-క్రియ (పంచమహాయజ్ఞాదులను యథాశక్తి నొనర్చుట 5-కల్యాణము [సత్యము (సర్వభూతహితము) ఆర్జవము (త్రికరణము లేకరూపముగ నుండుట) దయ (స్వార్థము లేకయే పరదుఃఖముల ను సహింపకుండుట) దానము (లోభము లేకుండుట) అహింస (త్రికరణములతోను బరులను బీడింపకుండుట) అనభిధ్య (పరులొనర్చినయపకారమును దలంపకుండుట) మొదలగు గుణసముదాయము గలిగియుండుట] 6-అనవసాదము (దేశకాలములు సరిగా లేకుండుటవలనను గతించినదుఃఖములను మరలఁగలుగఁజేయువస్తువులను స్మరించుకొనుటవలనను మనస్సు దైన్యము నొందకుండునట్లు స్థిరముగా నుంచుకొనుట.) 7-అనుద్ధర్షము-(దేశకాలములు మంచి వగుటవలనను బ్రియవస్తువులను స్మరించుకొనుటవలనను నతిసంతోషమును బొందక వనోవికారదూరుఁడై యుండుట) యని యుపాయము లేడువిధములు.

౩౩. ఇంతయేల...పురుషు - సర్వాంతర్యామి యగుటచేత నింద్రాదిరూపములఁగూడఁ దానేఫలమిచ్చును గాన "యో యో యాం యాం తనుం భక్తః" అను భగవద్గీతావచనప్రకారముగా నాయాఫలములను గోరి యారాధించువారికి మోక్షమును బరమపురుషుఁ డొక్కఁడే ప్రసాదించు నని యర్థము.

౩౪. ఊర్మిషట్కము—1 ఆఁకలి. 2 దప్పిక. 3 శోకము. 4 మోహము. 5 ముసలితనము. 6 మృత్యువు.

౩౫. ఇట్లు హరికథాప్రభావముఁ జెప్పిన విని యండియుఁ బ్రపంచసృష్ట్యాదిరూప బహువిధచరిత్రంబులను విన నెంచి శుకపరీక్షిన్నరేంద్రులసంవాదము నవతరింపఁజేయుటకు శౌనకుఁ డడుగుచుండె నని సంగతి నెఱుంగునది.

౩౬. ముమ్మూర్తులను దాల్చి - చతుర్ముఖస్వావతారరుద్రులను మూఁడుమూర్తులను ధరించి, దీనిచే వైలక్షణ్యము చెప్పఁబడినది. అఖిలంబు...తనరువాని-దీనిచే భగవంతుఁ డొక్కఁడే వ్యాపకుఁ డనియుఁ దక్కినదంతయు వ్యాప్య మనియుఁ దెల్పఁబడినది. పాత్రప...నలరువాని - దీనిచేతఁగూడ వైలక్షణ్యము చెప్పఁబడినది.

౩౭. అక్షయము...యేలువాని - ఇంద్రియాగోచరుండైనను రామకృష్ణాదిరూపములం దాల్చి యెల్లరకును గోచరుండగువాఁ డని భావము. దీనిచే సౌలభ్యాతిశయము తెల్పబడినది. పరిపూర్ణ...పొల్చెడువాని - ప్రకృతిపురుషవిలక్షణుం డగుటవలనను సర్వజగత్కారణుండు గాన శుద్ధసత్త్వప్రధానుఁ డగుటవలనను మోక్షార్థుల కుపాస్యుఁ డని తెల్పబడినది.

౩౮. యాదవ...దవ్వగువాని-ఆశ్రితవాత్సల్యముచేత యాదవశ్రేష్ఠుఁడై యవతరించి సౌలభ్యంబును గనఁబఱచినను భక్తిలేనివారి కందరానివాఁ డని భావము. మంగళా...దారెడువాని-ఇందు "స్వే మహిమ్ని ప్రతిష్ఠితః" అనుశ్రుతి యనుసంధేయము.

౩౯. తాపములు - ఆధ్యాత్మికాధిదైవికాధిభౌతికములు; బ్రహ్మపదంబు - ఇందు "బ్రహ్మవి దాప్నోతి పరం" అనుశ్రుతి యనుసంధేయము. భగవత్కీర్తనస్మరణాదులచేఁ గేవలము పాపనివృత్తియే గాక చిత్తశుద్ధియు దానిచే భక్తియు నందువలన బ్రహ్మప్రాప్తియు గల్గు నని భావము

౪౦. దీనిచే హీనజాతులును భగవద్దాసులకు దాసులైనయెడల బ్రహ్మమును బొందుదు రని చెప్పఁగా నింక భగవద్దాసులనుగూర్చి చెప్ప నవసరము లే దని భావము.

౪౧. నిరం...పరఁగెడువాని-దీనిచే బ్రహ్మరుద్రాదులకును నంతరాత్మయగుటవలన వారికిఁ గూడ భగవంతుఁడే యుపాసనీయుఁ డనియుఁ దత్తద్రూపములచే భగవంతుఁడే సర్వఫలముల నిచ్చు ననియు భావము.

౪౨. షోడశాత్మకుఁడగుచు-(11) ఏకాదశేంద్రియ (5) పంచభూతాత్మకుఁడగుచు-షోడశగుణములు-(5) శబ్దాదివిషయములు (5) వాగాది వ్యాపారములు (5) ప్రాణాదివాయువృత్తులు (1) మనోగుణము (సంకల్పాదికము)-జీవాంతర్యామియై గుణములను గ్రహించుటచే భగవంతునకు గుణగ్రహణము లీలారసం బనియు, జీవునకుఁ గర్మాయత్త మగుటచేత భోగమనియు భావము- అఖిల...ప్రతిపాద్యుఁడు- "నతాస్మ్క సర్వవచసాం ప్రతిష్ఠా యత్ర శాశ్వతీ"యనున్యాయ మిం దనుసంధేయము.

౪౩. అప్రమేయుండైన...వేదంబులెల్ల - ఇందు "సర్వే వేదా యత్పద మామనంతి" అను శ్రుతియు, భువన...అమరులెల్ల-ఇందు "చంద్రమా మనసో జాతః" "స ఆత్మా అంగా న్యన్యా దేవతాః" అనుశ్రుతులును ననుసంధేయములు.

౪౪. మహత్తత్త్వము త్రిగుణాత్మకం బైనను క్రియాశక్తియు, జ్ఞానశక్తియుఁ బ్రధానంబుగాఁ గలది యగుటంజేసి రజస్సత్త్వగుణసంవర్ధిత మనియు నహంకారము తమోగుణకార్యమే ప్రధానముగాఁ గలదియగుటంజేసి తమఃప్రధాన మనియుఁ జెప్పఁబడినది. కావుననే యహంకారకార్యముల యందుఁ దామస మధికమై రాజససాత్త్వికంబులు స్వల్పంబులుగను మహత్కార్యములయందుఁ దామసము స్వల్పంబై రాజససాత్త్వికంబు లధికంబులుగను గన్పట్టుచున్న వని యెఱుంగునది.

౪౫. గాయత్రి...ఛందస్సులు-గాయత్రి, ఉష్ణిక్కు, బృహతి, పంక్తి, జగతి, త్రిష్టుప్, అనుష్టుప్ అను నేఁడు ఛందస్సులు, హవ్య...న్నాదులు-హవ్యాన్నము-దేవతాన్నము- కవ్యాన్నము-పితృదేవతాన్నము - అమృతాన్నము-తదుభయశేషమైన మనుష్యాన్నము, ఆదిశబ్దముచే నస్మదాదులరసనేంద్రియంబును, తదధిష్ఠాత యగు వరుణుఁడును జెప్పఁబడుదురు. మోదము - అనుకూలవస్తుదర్శనముచే గలిగెడుసుఖము; ప్రమోదము ఆవస్తువు తనదిగా భావించుటచేఁ గలిగెడుసుఖము.

౪౬. దివ్యలోకములు-భూర్భువ స్సువర్లోకములు.

౪౭. ఇట్లు పరమాత్మవలన జనించిన ప్రపంచమంతయు నతనికి విభూతియు శరీరంబు నగుటచేఁ దద్భిన్నంబుగా నేరదు. ఇదియే పురుషసూక్తార్థప్రతిపాదనముచేత సిద్ధాంతీకరింపఁబడుచున్నది. అందు "సహస్ర శీర్షా" అను నర్ధఋక్కునకును, "బ్రాహ్మణోఽస్య ముఖ మాసీత్" ఇత్యాది ఋక్కులకును, బూర్వాధ్యాయమునం దర్థము చెప్పఁబడినది. ప్రకృతమున "పురుష ఏవేదగ్ం సర్వం" అనుదాని కర్థము చెప్పఁబడుచున్నది. ఐక్యమున నెసంగుచు-ఏకస్వరూపముతో నుండి త్రైకాలికము లగు సకలపదార్థములును బరమాత్మకు శరీరమగుటచే నతనికి శరీరంబుగాని స్వతంత్రవస్తు వేదియు లేదనియు నామరూపవిభాగమునకు వీలుగా నంతటిసూక్ష్మదశలోనున్న ప్రకృతియుఁ జీవులును గాలమును శరీరముగాఁ గల పరమపురుషుఁడే నామరూపవిభాగమునకు వీలుగా స్థూలదశలో నున్న యాప్రకృతిపురుషకాలములను శరీరములుగాఁ గలవాఁడై జగద్రూపముగాఁ బరిణమించి యుండుటచే స్వరూపస్వభావంబులంబట్టి భిన్నత్వంబును శరీరాత్మసంబంధమునుబట్టి యేకత్వమును సిద్ధించుచున్నవి. వేదాంతములయం దంతటను "సర్వం ఖల్విదం బ్రహ్మ" "అయ మాత్మా బ్రహ్మ" "తత్త్వమసి" ఇత్యాది శ్రుతులచే నిట్టి శరీరాత్మసంబంధనిబంధన మైన యైక్యమే

తెలియుచున్నదిగాని యన్యంబు గాదనియుఁ గేవలపదార్థభేద మే లే దనువారివాదము యుక్తియుక్తముగా దనియు నెఱుంగునది.

౪౮. "ఉభే నిష్ఠ్యావిత స్త్స్యాంతే నాభ్యా ముపరితిష్ఠతి" "హృదయం త ద్విజానీయా ద్విశ్వస్యా యతనం మహత్" అనుశ్రుతు లిం దను సంధేయములు. నిండి...చము-దీనిచే నపరిచ్ఛిన్నత్వప్రతిపాదక మగు"స భూమిం విశ్వతో వృత్వా అత్యతిష్ఠ ద్దశాంగులం" అనుశ్రుత్యర్థము చెప్పఁబడినది.

౪౯. దీనిచే-"ఉతామృతత్వ స్యేశానః" అనుశ్రుత్యర్థము చెప్పఁబడినది.

౫౦. దీనిచే "ఏతావానస్య మహిమా" అనుశ్రుత్యర్థము చెప్పఁబడినది.

౫౧. దీనిచే "పాదోస్య విశ్వాభూతాని" యనుశ్రుత్యర్థము చెప్పఁబడినది.

౫౨. అమృతము - మరణాది వికారములులేకుండుట, అభయము - ఆమరణాదులవలనఁ గలుగు భయము లేకుండుట, క్షేమము - నిరతిశయానంద మనుభవమును లభించుట, "అమృతము" అనుదానిచే విజర విమృత్యు శబ్దార్థంబులును "క్షేమము" అనుదానిచే సత్యకామాది చతుశ్శబ్దార్థంబులును "అభయము" అనుదానిచే నపహతపాప్మవిశోకశబ్దార్థంబులు సంగ్రహీతంబులైనవి గాన నిట్టియూఁడు శబ్దములచేత గుణాష్టకావిర్భావరూప మైనము క్త్యైశ్వర్యము సంగ్రహింపఁబడె నని యెఱుంగునది.

౫౩. దీనిచే "త్రిపాదూర్ధ్వ ఉదైత్పురుషః" అనుశ్రుత్యర్థము చెప్పఁబడినది. అంశాంశంబు-ఇందు "ఏకాంశేన స్థితో జగత్" "య స్యాయుతాయుత శతైకకలాంశకాంశే విశ్వం విచిత్రవిధచిత్ప్రవిభాగ వృత్తం"అనునవి యనుసంధేయములు.

౫౪. దీనిచే "తతో విష్వఙ్ వ్యాక్రామత్, సాశనానశనే. అభి" అను శ్రుత్యర్థము చెప్పఁబడినది.

౫౫. దీనిచే "తస్మా ద్విరా డజాయత విరాజో అధిపూరుషః స జాతో ఒత్యరిచ్యత" యనుశ్రుత్యర్థము చెప్పఁబడినది.

౫౬. దీనిచే "యత్పురుషేణ హవిషా" యనుశ్రుత్యర్థము చెప్పఁబడినది.

౫౭. "ఈయాగ ప్రదేశంబున"నని చెప్పుటచేతఁ జతుర్ముఖుఁడు యజ్ఞార్థం బైన ప్రదేశంబునం దుపవిష్టుఁడై నారదునకుఁ జెప్పుచున్నట్లు తెలియుచున్నది.—భవదాశ్రితలగు...యజించిరి. దీనిచేత "తేన దేవా అయజంత" అనుశ్రుత్యర్థము చెప్పఁబడినది.

౫౮. ఇందు "యద్య ద్విభూతిమ త్సత్త్వం శ్రీమ దూర్జిత మేవవా త త్తదే వావగచ్ఛ త్వం మమ తేజోంశసంభవం" అనునది యనుసంధేయము.

౫౯. కుమారావతారంబు - దీనిచే జ్ఞానోత్పాదనంబును లోకత్రయార్తిహారణంబును ననుకార్యంబులు చెప్పఁబడినవి. ఇట్లే భగవదవతారంబులును తత్కృత్యంబులును నంతటం దెలియునది; - దత్తాత్రేయావతారంబు - "దత్తుఁ డను పేరుగల యత్రికుమారుండు" గాన దత్తాత్రేయుం డనం బరఁగె నని యెఱుంగునది.

౬౦. పుత్రత్వంబు వహించి - ఇందు "పున్నామనరకా ద్యస్మా త్పితరం త్రాయతే సుతః. తస్మా త్పుత్ర ఇతి ప్రోక్తః స్వయమేవ స్వయంభువా"యనుస్మృతి యనుసంధేయము, - స్వీయ... ప్రతిష్ఠితుండై—ఇందు "స్వే మహిమ్ని ప్రతిష్ఠితః" అను శ్రుతి యనుసంధేయము - నిట్టూర్చిన నప్పు డుద్భవములైన - ఇందు "తస్య హవా ఏతస్య మహతో భూతస్య నిశ్వసిత మేత ద్య దృగ్వేదః" అను శ్రుతి యనుసంధేయము.

౬౧. స్మార్తంబు...పూర్తములను-స్మృతులయందుఁ జెప్పఁబడినవాపీకూపతటాకదేవాలయవనాదులప్రతిష్ఠలు నన్నదానంబును జేయుటయు.

౬౨. అమృతము - ఉదకము.

౬౩. పంచ...శతులం. ఇరువదిరెండుగుల ద్వ్యముల కధిష్ఠానమ్ములై యున్న శతులం దీనిచే ...భావ... ప్రకారము స్మరింపఁబడినది.

౬౩. దేవా...సమన్వితుండవై-"పరాస్య శక్తిర్వివిధైవ శ్రూయతే స్వాభావికీ జ్ఞానబలక్రియా చ" యనుశ్రుతి యిం దనుసంధేయము.

౬౪. దీనిచేఁ బ్రధానముగా నెఱుంగఁదగినదియుఁ బరావరములలోఁ బరశబ్దముచేఁ జెప్పఁబడునదియు నైనభగవత్స్వరూపము స్పష్టీకరింపఁబడినది. భగవంతుఁడు చేతనాచేతనశరీరకుఁ డగుటచే నామరూపము లన్నియు నతనిపర్యంతము జెల్లుచున్నవి. జీవాత్మ తనశరీరమునకు సంబంధించిన బాలత్వ యువత్వ వృద్ధత్వాదులచే స్పృశింపఁబడకుండున ట్లుభయావస్థలయందుఁ బ్రకృతిపురుషశరీరకుఁడైనను తనకు శరీరమైన చేతనాచేతనములకుఁ గలయజ్ఞత్వదుఃఖిత్వకర్మవశ్యత్వపరిణామిత్వజడత్వాదివికారములచేఁ బరమపురుషుండు స్పృశింపఁబడక ప్రకాశించుచుండును. పరమపురుషుఁ డొక్కఁడే కార్యకారణములగుట ప్రకృతి పురుషులంబట్టి యుపపన్న మగు ననునిత్యాదివిషయములు శ్రీభాష్యాదులందు సవిస్తరముగాఁ జూచుకొనునది,

౬౫. ఇందు—"సా నిశా పశ్యతో మునేః" అనునది యనుసంధేయము. దీనిచేఁ బరావరములలో నవరస్వరూపము చెప్పఁబడినది. పరస్పరంబు...లట్లు ఇందు స్థూలత్వసూక్ష్మత్వములు, నిత్యత్వానిత్యత్వంబులు, జడత్వాజడత్వములు మొదలైన విరుద్ధవిషయములు సూచింపఁబడినవి.

౬౬. దీనిచేఁ జేతనాచేతనములయందుఁ బ్రవేశించుట శాసించుట తద్దోషములచే స్పృశింపఁబడకుండుట మొదలగునవి తెల్పఁబడినవి "అంతర్బహిశ్చ తత్సర్వం వ్యాప్య నారాయణ స్థితః" యనుశ్రుతి యిం దనుసంధేయము.

౬౭. ఇట్లు పరస్పరవిలక్షణ మగుచేతనాచేతనస్వరూపమును బ్రతిపాదించుటచే "నారూపంబును" అనునదియు, జగత్కారణత్వ సర్వజ్ఞత్వ సర్వశక్తిత్వాదులను బ్రతిపాదించుటచే "నాస్వభావమును" అనునదియు, జేతనాచేతనములు బరమాత్మకు శరీరమగుటంజేసి శరీరగతము లగుబాలత్వాదిధర్మములు జీవాత్మపర్యంతము చెల్లునట్లు చేతనాచేతనగతము లగునజ్ఞత్వాదిధర్మములు పరమాత్మపర్యంతము చెల్లు ననిప్రతిపాదించుటచే "నానానాగుణ వాగ్రతముల్" అనునదియు, సృష్టిస్థితిలయకర్తృత్వమును బ్రతిపాదించుటచే "నాదివ్యకర్మంబులున్" అనునదియు, స్పష్టీకరింపఁబడినవి. తక్కినవాని నిట్లే యూహించుకొనునది. మఱియు దీనిచే భగవత్స్వరూపమే జ్ఞేయ మని సంగ్రహముగఁ దెల్పఁబడినది. నారూపము...శేషింపదు. అయోగాన్యయోగవ్యవచ్ఛేదంబులును, నన్వయవ్యతిరేకంబులును, నభావసద్భావంబులును దీనిచే నిరూపింపఁబడినవి. సర్వ...భిన్నంబు - అచిత్పదార్థమువలె జీవాత్మ నాస్తిశబ్దార్థుఁడు గాకున్నను "వాలాగ్రశతభాగస్య" యనున ట్లచిత్పరిణామము గలవాఁడుగాన సర్వవస్తువులయం దుండు నని చెప్పుట కశక్యమైన దని తెలియుంగునది. ఇట్లు ప్రకృతివలెఁగాక యవికారి యనియు, నాత్మవలెఁగాక యనంత మనియుఁ జెప్పుటచే "సత్యం జ్ఞాన మనంతం బ్రహ్మ" యనుబ్రహ్మస్వరూపలక్షణము జెప్పఁబడినది.
౬౪-౬౫-౬౬-౬౭. గుర్తులుగల నాల్గుపద్యములను నర్థమునుబట్టి చతుశ్శ్లోకీభాగవత మని వ్రాయఁబడిరె నని తెలియుంగునది.

౬౮. ప...నరూపము-జీవాత్మస్వరూపంబును బరస్వరూపంబనియు, జేతనాచేతనాత్మకస్వరూపము నవరస్వరూప మనియు నెఱుంగునది.

౬౯. వసతా...బొనరింపుము-ఇది సంహారకర్త యగురుద్రున కుపలక్షణముగా నెఱుంగునది.

౭౦. "రథ స్యారేషు నేమి రర్పితాః నాభౌ వరా అర్పితాః ఏవమేవైతా భూతమాత్రాః ప్రజ్ఞామాత్రా స్వర్పితాః ప్రజ్ఞామాత్రాః ప్రాణేర్పితాః" అనుశ్రుతి యిం దనుసంధేయము.

౭౧. నీరములు-వేంద్ర!-"ఆపో నారా ఇతి ప్రోక్తా ఆపోవై నరసూనవః అయనం తస్య తాః పూర్వం తేన నారాయణ స్స్మృతః" అనుస్మృతి యిం దనుసంధేయము.

౭౨. కాలాదుల కన్నింటికిని భగవదనుగ్రహమున్ననే సత్తాలాభము చెప్పఁబడుటవలన నతనిప్రభావ మనిర్వాచ్య మని భావము.

౭౩. త్రివిధముగన్ - "తో యేన జీవాన్ వ్యససర్జ భూమ్యాం" అనుతాత్పర్యంబున భిన్నా మస్వభావము గల పంచభూతములచే నేర్పడినదియు, దేవమనుష్యాది శరీరములతోఁ గూడినదియు నగు సాకారము

నకు లక్షణముగాన నట్టి దేహములతో జీవులను గూర్చె నని తో యశబ్దమున కర్థము చెప్పఁబడినట్లు జ్ఞాతృ జ్ఞేయజ్ఞాతృజ్ఞానకారణములుగా సృష్టించుట యనఁగా దత్తత్కర్మానుసారముగా జీవులకు దేవమనుష్యాదిదేహములను గూర్చుటయే యని యెఱుంగునది.

౨౪. ఇట్లు సమష్టిభూతచతుర్ముఖునివలన వ్యష్టివ్యవయవవిభాగమే యిందుఁ జెప్పఁబడుచున్నది. ముందుఁ జెప్పఁబోవు "వివిధ...గుము" అనుదానింబట్టి చతుర్ముఖునకు రెండుహస్తములు లేనందువలన నీ ప్రకరణము చతుర్ముఖుని యవయవోత్పత్తిని జెప్పునది గాదనుట స్పష్టము- ప్రాణవాయువువలన నాసికలు గలుగుటకు "వాయుః ప్రాణో భూత్వా నాసికే ప్రావిశత్" అను శ్రుతిని బ్రమాణముగా నెఱుంగునది.

౨౫. "ఆదిత్య శ్చక్షు ర్భూత్వా అక్షిణీ ప్రావిశత్" అనుశ్రుతి యిం దనుసంధేయము.

౨౬. "యజ్ఞో వై విష్ణుః" అనుశ్రుతి యిం దనుసంధేయము

౨౭. వానివానినామరూపకర్మములతోఁ బరమాత్ముఁ డవాంతరభేదపూర్వకంబుగ సృష్టించె నని భావము.

౨౮. ఇట్లు...త్మరై - భగవంతుఁడు చతుర్ముఖరూపముతో సృష్టించు ననియు, రుద్రరూపముతో సంహరించు ననియు, స్వస్వరూపముతోఁ బాలించు ననియు దీనిచే సూచింపఁబడినది. తిర్య...లఁదు- తిర్యగవతారములు - మత్స్యకూర్మవరాహహంసాద్యవతారములు, నరావతారములు - రామకృష్ణాద్యవతారములు, సురావతారములు - వామనయజ్ఞాద్యవతారములు, ఆదిశబ్దముచే నితరావతారముల నూహించుకొనునది.

౨౯. ఇందు "అజాయమానో బహుధా విజాయతే" యనుశ్రుతియు, "అజోఽపి సన్నవ్యయాత్మా భూతానా మీశ్వరోఽపి సన్ ప్రకృతిం స్వా మధిష్ఠాయ సంభవా మ్యాత్మమాయయా" యను భగవద్గీతావాక్యంబును "కామాచ్చ నానుమానాపేక్షా" యనుసూత్రంబు ననుసంధేయములు.

౩౦. కాలపరిమాణములు - కల్పలక్షణములు - మన్వంతరములు - పద్మకల్పము - ఇవియన్నియు ద్వితీయస్కంధమునందుఁ జెప్పఁబడును.

తప్పొప్పుల పట్టిక

ప్రథమస్కంధము.

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
6	11	18 చ. పని	చ.పని
7	2	జెసి	డెల్సి
8	22	నర్థంబు	నరధంబు
11	25	ముడివడ్డ	మ్రుడివడ్డ
12	14	మూర్తియై ౨౪	మూర్తియై ౨౩
,,	15	పార్థివం	పార్థివం
,,	26	తారముల్ ౨౯	తారముల్ ౩౬
,,	28	రజసహో	రజస్తహో
,,	31	వ. మతియు	౨౫ వ. మతియు
13	30	౩౭ గీ. సంత	౨౭ గీ. సంత
14	5	౫౮ అన	చ. అన
15	8	౨౮ సీ. నాభి	౨౯ సీ. నాభి
16	25	పృథు	పృథు
17	4	మంథర	మంథర।
18	1	బుత్రిండు	బుత్త్రిండు
,,	26	నటుకులం	నడుకులం
,,	28	బార్ధని	బార్ధని
19	22	నందు	నందు ౨౮
20	14	నగును	నగును ౩౩
22	10	మునుగన్న	మునసొప్పు
27	27	గ్రంథము	గ్రంథము
34	5	గ్రారులు	గాఱులు
,,	30	నాకు	నాకు ౨౪
36	12	౪౯ సీ. వాను	౪౯ సీ. వాను
,,	17	కారి ౩౪౩౮	కారి ౩౪-౩౮
37	31	తత్వ	తత్త్వ
38	4	గిడిరెుక ౪౮	గిడిరెుక ౯
39	22	నంత ౧౨	నంత ౧౪
,,	32	చుచుక ౧౪-౧౮	చుచుక
43	21	వధానాది	వధానాది
44	25	గ్రాగడు	గ్రాంగడు
50	6	రథము	రథము
51	4	నాళు	నాళు

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
,,	7	విఱచి	విఱిచి
63	29	నీవు ౪	నీవు ౧౪
66	14	కముతో	కములతో
67	25	మహాత్వంబు	మహాత్త్వంబు
69	15	సమయముం	సమయము
,,	,,	మొసంగ	మొసంగు
,,	28	రామా	రమా
70	16	సూర్యోని	సూలోని
75	28	మందర	మంథర
76	22	వృథముల్	వృథముల్
,,	28	బ్రిధితా	బ్రిథితా
77	31	వైభంబున	వైభవంబున
79	3	ౘపుడు	అపుడు
,,	12	బులును	బులను
,,	30	భావంబుల	భావముల
,,	31	యాధాత్మ్య	యాథాత్మ్య
81	1	సందలు	సంపదలు
,,	25	చ్ఛేద్యుండు	చ్ఛేద్యుండు
82	1	వర్ధనుండు	వర్ధనుండు
84	2	బోరడు	బోలెడు
89	14	విహీనా	నిహీనా
,,	21	వారిన	వాటిన
90	4	పీర	ధీర
,,	7	కగురుటు	కరుగుటు
,,	11	రిని	ధిని
,,	33	దల్లిం	దల్లి
91	22	దపింయుంచుతల్లి	దపియించుచుండ
,,	26	హాహా	తహాహా
92	1	బంధనముం	బంధనము
,,	29	సమర్థ	సమర్థము
93	1	భత	[illegible]
,,	7	దారకుండు	[illegible]
95	14	భావృత	[illegible]
96	8	విడచి	విడిచి

ఫుట	పంక్తి.	తప్పు.	ఒప్పు.
,,	20	నవళకు	యవళకు
97	13	భీభత్సా	భీభత్స
,,	28	భావ్యము	భావ్యము
98	24	గార్చ్బ	[illegible]
,,	31	దేనకి	దేవకి
99	16	ధేష్ణున	ధేష్ణున
101	7	నిలచు	నిలుచు
,,	24	వేగుచు	వేగుచు
,,	25	రోత	రోత
,,	28	వన్మథో	మన్మథో
103	22	మరతు	[illegible]తు
,,	25	వేయు	లేయు
104	5	పెంందు	[illegible]
,,	6	సాగి	సాగి
,,	8	[illegible]	[illegible]
,,	21	[illegible]	లంటా
105	33	[illegible]	[illegible]
107	8	లీలం	లీనం
114	16	జూచు	జూచు
115	14	నొట్టి	నొంటి
116	22	మిత్తకి	మిత్తతి
118	14	పీపట్లు	వీపట్లు
121	2	చుండె	చుండె రళ
124	5	జెప్పుట	జెప్పు
125	22	సీ॥ సేత్రి	సీ॥ సేత్రి
126	9	నృప	మని
128	8	త్రముల్	ర్థముల్
131	28	[illegible]	ముందు
132	6	ఊతధ్యుండు	ఊచధ్యుండు
133	1	వేకము	వివేకము
134	4	[illegible]	[illegible]
[illegible]	12	నెంబిన	[illegible]
138	1	డొందును	డందును

ద్వితీయస్కంధము.

ఫుట	పంక్తి.	తప్పు.	ఒప్పు.
2	27	భక్తి	భక్తి
5	28	ప్తాంభో	ప్తాంభో
7	4	నరేంద్రి	నరేంద్రి
10	7	బాధ్రియకం	బాధ్రియుకం
,,	23	సీ॥ అతి	సీ॥ అతి
,,	24	దయండ	దయుండ
11	25	భునకు	భునకు.
12	10	లెల్ల	లెల్ల
,,	14	జెప్పగ	జెప్పగ
,,	20	పలరయు	వలయు
,,	32	వలరయు	వలయు
13	2	నధిష	నధిప
,,	14	నంత	కంత
14	13	చని	చని
,,	18	కరెండు	రెండు
15	9	చుండు	చుండు
,,	20	[illegible]	[illegible]
17	20	పురుషు	పురుషు
19	2	చుం	చుండు
21	28	శుద్ది	శుద్ధి
22	4	యాత్మక వైదిక	యస్వరూపాంగమ
,,	8	కొగకు	కొంటకు
23	28	బునకా	బునకా
26	5	నిట్లు	నిట్లు
31	28	మూర్గ	మూర్ధ్వ
,,	27	దృపిష్టం	దృపిష్టం
33	7	నందపరి	నందపరి
,,	,,	భారం	భార
40	1	ద్రాహ్మణు	ద్రుహిణు
,,	21	[illegible]	వే
48	9	పియ	ప్రియ
49	9	పేమ	పేమ
,,	18	చుందు	చుండు
50	19	[illegible]	[illegible]

పుట	పంక్తి.	తప్పు.	ఒప్పు.	పుట	పంక్తి.	తప్పు.	ఒప్పు.
53	8	ద్రోవ	ద్రోవ	,,	29	దింద్రియ	దీంద్రియ
54	7	డారే	ధారే	58	5	గంధ	గంధ
55	29	మ్రాన	మాని	,,	25	_ము	క్తము
56	18	రుద్ద	రుద్ధ	59	7	వ్మన	వ్మనః
57	12	లనునె	లనునై	,,	17	తావు. 303	తావు 30-3
,,	13	రించియు	రించిరి	62	28	ద్రిథ గా	ద్వితీయా
,,	26	ణింప	ణింపం				

అనుబంధము.

పుట	పంక్తి.	తప్పు.	ఒప్పు.	పుట	పంక్తి.	తప్పు.	ఒప్పు.
1	8	తకాళ	అకాళ	,,	37	అఖ్యంతడవు	అఖిలేశ్వరుండవు
2	6	నారా	నారాయ	,,	39	యితరెల	యితరుల
3	2	మారే	మాఱే	,,	41	స్వంజ్ఞైనె	స్వంజ్ఞైనై
,,	5	గొతికిన	గొతికిన	10	14	వాని	వాని
,,	8	పూర్ణ	పూర్వ	,,	,,	ప్రము	ప్రము
,,	24	నూరు	నూఱు	,,	28	గొనుటరయ	గొనుటచే
4	7	సంభూతే	సంభూతా	12	8	శ్రుతులు	శ్రుతులు ప్రమాణములని
,,	8	గోర్కె	గోర్కె	,,	29	సేను	సేను
,,	19	పిలచు	పిలుచు	,,	37	దేవా రుండుట	దేవా రుండుట
,,	21	మాత్రో	మాత్రో	14	25	ఆసా	ఆసా
,,	36	చిత్త	చ్చిత్త	,,	28	వరకు	వరకు
,,	37	రితముల	రితముల్	15	5	బుదియ	బుద్ధియు
5	13	యన్యథా	యన్యథా	,,	16	మగనుదన్ను	మగను
,,	15	గుణంబులు	గుణంబులు	,,	17	మగనుసేను	మగనుదన్ను సమ
,,	27	సత్వ	సత్త్వ	,,	7	పరా	పదా
,,	38	ర్వరచు	ర్వడు	,,	17	దనితెల్ప	దనియుండెల్ప
6	13	నారా	నారా	,,	,,	పేక్షా	పేక్షా
,,	20	[illegible]	పలుక	,,	21	ద్యాథ	ద్యాథ
,,	29	పురా	పురా	17	25	లాడే	లాడొ
7	2	త్కర్మలను	త్కర్మలను	18	36	దక్కిన	దక్కిన
,,	31	బాధుచే	బాధలచే	,,	38	గోచరుంగ	గోచరుం
8	35	పుట్టుక	పుట్టుకపు	20	25	ఇంబు ఇందు	[illegible]

శతావధాని సంపన్మూడుంబ సింగరాచార్య ప్రణీత

గ్రంథములు.

అమృతము:—ఇందలి పద్యములు నిజముగా నమృతమే ... 0-[illegible]

నక్షత్రమాల:—వేదాద్రి లక్ష్మీనరసింహస్వామి స్తోత్రము ... 0-1

నక్షత్రమాల:—యాదగిరి లక్ష్మీనరసింహస్వామి స్తోత్రము ... 0-1

నక్షత్రమాల:—మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి స్తోత్రము ... 0-1

గీతావళి:—ఇందు శ్రీభాగవతాంతర్గతములగు రుద్రగీత, శ్రుతిగీత, గోపికాగీత, భ్రమరగీత, అవధూతగీత, భిక్షుగీత, యమునాఖ్యగీతలు గలవు. ముముక్షువుల కవశ్యపఠనీయ గ్రంథము. ... 0-1½

ప్రహ్లాదనారాయణయుద్ధము:—రెండాశ్వాసములచక్కని ప్రబంధము. ... 0-8

శ్రీ భాగవత ప్రథమపద్యము:—మతత్రయవ్యాఖ్యాన విశిష్టము త్రిమతవిషయము లిందు చక్కఁగా వెల్లడింపఁబడినవి.

శ్రీహరిశతకము:—భక్తిరసభరితము. ... 0-1

శ్రీ భాగవత గ్రంథమండలి.

జగ్గయ్యపేట, కృష్ణాజిల్లా